SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వేంకటనరసయ్య్య, వేదము

మదరాసు ఎస్టేట్ల లాండు (భూమి) ఆక్టు
అను 1908 వ సంవత్సరపు నె 1 రు ఆక్టు

Madras, 1909

Record no. 747

Vēṅkaṭanarasayya, Vēdamu.

Madarāsu Esṭēṭla Lāṇḍu (Bhūmi) ākṭu anu 1908 va saṃvatsarapu ne 1 ru ākṭu

Madras, 1909

Record no. 747

వేంకటనరసయ్య, వేదము.

మదరాసు ఎస్టేట్ల లాండు (భూమి) ఆక్టు అను 1908 వ సంవత్సరపు నె 1 రు ఆక్టు / వేదము వేంకటనరసయ్య వలన రచియింపబడినది.-Madras : వేదం అండ్ సన్, 1909.

xii, 555, cx p. ;25 cm.

Record no. 747

Vēṅkaṭanarasayya, Vēdamu.

Madarāsu Esṭēṭla Lāṇḍu (Bhūmi) ākṭu anu 1908 va saṃvatsarapu ne 1 ru ākṭu / Vēdamu Vēṅkaṭanarasayya valana raciyimpabaḍinadi.-Madras : Vēdaṃ aṃḍ San, 1909.

xii, 555, cx p. ;25 cm.

Record no. 747

747

$$\frac{142}{5370}$$

The Madras Estates Land Act, 1 of 1908.

In Telugu.

V. VE[illegible]

మదరాసు

ఎస్టేట్సు లాండుు (భూమి) ఆక్టు.

అను

1908 వ సంవత్సరపు నె 1 రు ఆక్టు,

సెక్షనులను అన్వయించుచూ

కలకత్తా, బొంబాయి, మదరాసు, అలహాబాదు

హైకోర్టులయొక్కయు

పంజాబు చీఫ్ కోర్టుల యొక్కయు

సెంట్రల్ ప్రావిన్సెసు జ్యుడీషియల్ కమిష్నరు గారియొక్కయు

తీర్పులతోను

సెలెక్టుకమిటీ వారియొక్క రిపోర్టుతోను

శ్రీవిజయనగరము సమస్థానము

సెటిల్ మెంటుఆఫీసు, హెడ్డుక్లర్కు

వేదం-వెంకటనరసయ్యవలన

రచియింపబడి,

వేదం అండు సన్ వారివల్ల

వేదమందిరం, పి. ఆర్. చౌకములో

ప్రచురింపంబడినది.

చెన్నపురి.

1909.

[ప్రతి 1 కి వెల రు **2-8-0.**

PRINTED AT THE SREE "PARIJATHA" PRESS, MADRAS.

పీఠిక.

మదరాసు ప్రెసిడెన్సిలోని భూస్వాములకున్ను రయితులకున్ను వుండు అన్యోన్య సంబంధములు 1865సం॥ 8రు ఆక్టుప్రకారము క్రమము జరుగుతుండెను. ఈయాక్టులో చాలాకొరతలువుండెనని దానిసిరద్దుచేసి యీ 1908 సం॥ I మద్రాసు యెస్టేట్సులాండు ఆక్టును గవర్నమెంటువారుప్యాసుచేసినారు. ఈయాక్టులోని అనేకనిబంధనలు బెంగాల్ టెనెన్సి ఆక్టునుండియెత్తి ఈప్రెసిడెన్సికి అనుకూలముగావ్రాయబడినది. నార్ త్ వెస్టుప్రావిన్సెసు, పంజాబు, సెంట్రల్ ప్రావిన్సెసు టెనెన్సిఆక్టునుండి కొన్నిసెక్షనులు యీప్రెసిడెన్సి కనుకూలముగానుండునటుల వ్రాయబడినవి. రద్దుకాబడిన 1865 సం॥ 8రు ఆక్టు కంటె హెచ్చు అంశములు ఈయాక్టులోకొన్ని చేర్చబడినవి. ప్రస్తుతము వ్రాయబడిన ఈగ్రంథములో అనేక హైకోర్టు రూలింగులున్ను, పంజాబు ఛీఫుకోర్టుయొక్క రూలింగులున్ను వ్రాయబడినవి. అన్వయముకాని సెక్షనులు లను శుభ్రముగా నర్థమగునటుల వ్రాయబడినవి.

ఈగ్రంథము చాలారోజులక్రిందట వెల్లడికావలసియుండెను. అయితే కొన్ని అనివార్యములగు కారణములవల్ల కొంత ఆలస్యమయినది.

ఇందులో పొరబాట్లుండునెడల చదువరులు ఆలాటి వాటిని గ్రంథకర్తకు తెలియపరచినయెడల మరల ముద్రించునపుడు లోపములు సవరించబడును.

ఈగ్రంథములో కొన్ని అక్షరపొరబాట్లుపడినవి. వాటికి శుద్ధపత్రిక నివ్వడమైనది. ఆప్రకారము ముందుసవరించి చదువవేడెదను.

విజయనగరము
4-2-09

వేదం-వెంకటనరసయ్య,

THE MADRAS ESTATES LAND ACT, 1908.

1908 వ సంవత్సరపు మదరాసు ఎస్టేట్ల భూమి ఆక్టు

విషయసూచిక.

1908 వ సంవత్సరపు మదరాసు ఎస్టేట్ల భూమి ఆక్టు.

విషయముల సంగ్రహము.

షెడ్యూలు (పట్టీ).

పన్నును తగ్గించుట.

పన్నును (ద్రవ్యరూపముగా) మార్చుట.

విస్తీర్ణమునుబట్టి పన్ను మాఱుట.

అనుభవపు హక్కు లేని రయితులు.

4 వ అధ్యాయము.

పట్టాలును ముచ్చిలికాలును.

5 వ అధ్యాయము.

పన్ను చెల్లించుటయు పన్ను బాకీలును.

పన్నును ధరావతు ఉంచుట.

మహసూలును మదింపువేయుటయు పంపకముచేయుటయు.

7 వ అధ్యాయము.

(ఇరిగేషన్) నీటిపారుదల (వొర్కులను) పనులను మరమ్మతుచేయుట.

8 వ అధ్యాయము.

చట్టమునకు విరుద్ధమైన సెస్సులు.

9 వ అధ్యాయము.

అధీనభూములను ఎస్టేట్లను ఉపభాగములు చేయుటయు, ట్రాన్స్ఫరు చేయుటయు.

10 వ అధ్యాయము.

వదలుకొనుటయు (ఇజెక్ట్‌మెంటు) వెడలఁగొట్టుటయు.

సెక్షన్లు | 11 వ అధ్యాయము. | పుట.

సర్వే, హక్కుల రెకార్డు, పన్నుల సెటిల్మెంటు.

12 వ అధ్యాయము.

భూస్వామి యొక్క సొంతభూమి.

సెక్షన్లు | | పుట.

13 వ అధ్యాయము.

కట్టడముల కొఱకును ఇతర కార్యములకొఱకును భూస్వామి భూమి సంపాదించుట.

14 వ అధ్యాయము.

(కాంట్రాక్టు) కరారు.

15 వ అధ్యాయము.

(జూరిస్డిక్షను) విచారణాధికారపు హద్దును, చర్యయును.

Madras Act No. I of 1908.

1908 వ సంవత్సరపు మదరాసు 1 వ ఆక్టు.

మదరాసు ప్రెసిడెన్సిలోని యెస్టేట్లలో భూమిని కలిగి యుండుటను గుఱించి యున్న చట్టమును నిర్ణయించి సవరించుటకైన ఆక్టు.

పీఠిక. మదరాసు ప్రెసిడెన్సిలోని యెస్టేట్లలో భూమిని కలిగి యుండుటను గుఱించి యున్న చట్టమును సవరించి నిర్ణయించుట యుక్తముగా నున్నందున, ఇందు మూలముగ నీక్రింది విధమున విధింపబడుచున్నది:—

1 టి అధ్యాయము.

ప్రథమాంశములు.

సంగ్రహ నామము. **1.** ఈ యాక్టును 1908 వ సంవత్సరపు మదరాసు ఎస్టేట్ల భూమి ఆక్టు అని చెప్పనచ్చును,

ప్రారంభము. ఇది 1908 వ సంవత్సరము జులై మొదటి తేదిని అములు లోనికి వచ్చును.

మఱియు నిది, ప్రదేశవ్యాప్తి. మదరాసు షహరునకు మలబారుడిస్ట్రిక్టునకును సౌత్-ఈస్టు వైనాడ్ అని చెప్పబడు నీలగిరి డిస్ట్రిక్టులోని భాగమునకును తప్ప, మదరాసు ప్రెసిడెన్సికి యావత్తుకు ప్రయోగపడును.

నోట్సు.

ఈ చట్టపు వ్యాప్తిని మదరాసు రాజధాని పట్టణము, మలబారు నీలగిరి జిల్లాలోని సవుత్-ఈస్టు వైనాడుకు మినహాచేయుటయేగాక గంజాము, విశాఖపట్టణము, గోదావరి జిల్లాలోని యేజెన్సి ప్రదేశములకున్ను నదులలోను వాగులలోన యేర్పడిన లంకలకున్ను వ్యాపింపజేయ కూడదని ఆలోచన సభలోని వారిలో కొందరు వాదించినారు గాని ఆప్రకారము అంగీకరింపబడలేదు. గంజాము, విశాఖపట్టణము, గోదావరి జిల్లాలోని యేజెన్సి ప్రదేశములకున్ను, నదులలోని వాగులలోని లంకలకుకూడ ఈచట్టప్రకారము అములు జరుపబడవలయును.

రద్దు.

2. 1865 వ సంవత్సరపు 8 వ మదరాసు ఆక్టు, 1871 వ సంవత్సరపు 2 వ మదరాసు ఆక్టు, 1890 వ సంవత్సరపు 3 వ మదరాసు ఆక్టుయొక్క 7వ సెక్షను, ఇందుమూలముగ రద్దు చేయఁబడినవి.

నిర్వచనములు.

3. విషయమందుఁ గాని పూర్వోత్తర సందర్భమందు గాని విరుద్ధమైన దేదయిన నుండిననే తప్ప, యీయాక్టులో:-

"వ్యవసాయము."

(1) "వ్యవసాయము" అను మాటలోను, దాని వ్యాకరణ నిష్పన్నములైన మాటలలోను, తత్సంబంధములైన మాటలలోను, తోఁటపని చేరును.

నోట్సు.

• తోట పని యనుట వలన కూరకాయ తోటలున్ను పూలతోటలున్ను కూడ చేరునని ఆలోచన సభవారి అభిప్రాయము.

"ఎస్టేటు."

(2) "ఎస్టేటు" అనుమాటకు,—

(a) శాశ్వతముగ పైసలాయతి చేయఁబడ్డ యే యెస్టేటు అయినను లేక హంగామీగా పైసలాయతి చేయఁబడ్డ జమీందారి అయినను, అనియును ;

(b) అట్లు శాశ్వతముగ పైసలాయతి చేయఁబడ్డ యెస్టేటులోని లేక హంగామీగా పైసలాయతి చేయఁబడ్డ జమీందారిలోని యే భాగము కలెక్టరు కచ్చేరిలో ప్రత్యేకముగా రిజిస్టరు చేయఁబడి యున్నదో అట్టి యే భాగమైనను, అనియును ;

(c) పైసలాయతి కానట్టి యే పాళెమయినను లేక జాగీరయినను, అనియును ;

(d) ఏ గ్రామము విషయములో దాని కుడివారమునకు స్వాస్థ్యదారుఁడు కాకుండునట్టి యే మనుష్యునికైన భూమిశిస్తు మాత్రమే యినాముగా ఇయ్యఁబడి, అది బ్రిటిష్ గవర్నమెంటు వారిచే అట్లు ఇయ్యఁబడిగాని లేక అట్లు ఇచ్చినది కాయపఱుపఁబడిగాని అంగీకరింపఁ బడిగాని ఉన్నదో అట్టి యే గ్రామమయినను లేక అట్టి గ్రామముయొక్క ప్రత్యేకించిన భాగమేదయినను అనియును ;

(e) శాశ్వతమైన లోగుత్తకు ఉంచుగొనఁబడ్డదై, పైని (a), (b), (c), క్లాజులలో వివరింపఁబడిన యెస్టేట్లలో దేనిలోనైనను ఉండునట్టి ఒక్క గ్రామముగాని అనేక గ్రామములుగాని చేరినట్టి యే భాగము అయినను, అనియును ;

అర్థము.

నోట్సు.

పర్మనెంటు సెటిల్‌మెంటుకు దరిమిల్లాను యివ్వబడిన మొఖాసాలు, తలిపు దివానిలు, అగ్రహారములు, యినాము గ్రామములు, యినాములు, 12 సంవత్సరములు హెచ్చుకాలము నుండి యేలాటి శిస్తు చెల్లించక అనుభవించుచుండు భూములున్ను, జమీన్దారుయొక్క గాని లేదా ఆలాటి అనుభవదార్లయొక్క గాని ప్రార్థనమీదట పేష్కషుగాని లేదా క్విట్రెంటుగాని వేరుగా విభజనచేయబడి కలెక్టరు గారి ఆఫీసులో వేరుగా రిజిస్టరుకాబడినపుడు ఆలాటి మొఖాసాలు వగైరాలు యెస్టేట్లుఅని చెప్పబడును. అవి యెవరిపేరట రిజిస్టరుకాబడినవో వారు ఈ ఆక్టులోని షరతులప్రకారము అమలు జరిపించవచ్చును. ఆలాటి భూములకు అధికపుహక్కు కూడ వుంటున్నది. యావత్తు భూములను భూస్వామే స్వంతముగా వ్యవసాయము చేసుకొనినయెడల రైతులకు అనుభవపుహక్కు రాచాలదు. అనగా వ్యవసాయము చేయు మనుష్యునకు తాను పెట్టుబడి పెట్టు పశువులను యితరఖర్చులను పెట్టినయెడల అనుభవపు హక్కు లేదు. మరియువొకటే ఆసామికి అనేక గ్రామములలో దరిమిల్లాయినాములు వుండునెడల అనుభవపు హక్కు రయితుకుయివ్వను యిష్టములేనపుడు ఆలాటిప్రతిరైతును తన పాలికాపునుగా చేసికొనవలయును.

"కుడివారము" అనగా నివాసస్తులకుగాని లేక వ్యవసాయదార్లకుగాని ఫలములో గల హక్కు యొక్క భాగము.

జాగీరుదారుగా రిజిస్టరు అవుటకుపూర్వము ఆక్టుప్రకారము పట్టాను టెండరుచేసి పన్ను వసూలుకి ఆక్టుప్రకారము చర్యపుచ్చుకొనుటకు జాగీరును అనుభవించు వతనికి హక్కుకలదు. 26 మ. 589 (ఫుల్ బెంచితీర్పు).

"(హోల్డింగు) అధీనభూమి."

(3) "(హోల్డింగు) అధీనభూమి" అనఁగా, ఒకే గ్రామములో ఒకే పట్టానుబట్టిగాని కర్ణారునామా బట్టిగాని రయితు ఉంచుకొనియుండు భూఖండము లేక భూఖండములు అని అర్థము.

అయినను, భూస్వామియును రయితును వ్రాంతమూలముగా సమ్మతించినయెడల, పైని నిర్వచించినట్లుండెడి యధీన భూమియొక్క యే భాగమునయినను ప్రత్యేక మైన అధీనభూమిగా ఎంచ నగును.

నోట్సు.

సెలెక్టు కమిటివారు భూమికి నిమిత్తములేకుండ చెట్లను మాత్రము ప్రత్యేకముగా వుంచుకొని వుండునపుడు ఒక గ్రామములో ఒకపట్టా క్రింద వుంచుకొనివుండు చెట్లుకూడ అధీనభూమిగా యెంచవలసినట్లు అభిప్రాయపడినారు గాని ఈలాగువుంచడము సరియైనది కాదనిన్ని గవర్న్మెంటులో చెట్లుపట్టాను వేరుగాను ఆ భూమిపట్టాను వేరుగాను వుంచువాడుకను తొలగించుప్రకారము చేయడము తగినదని ఆలోచన సభలో తీర్మానించి చెట్లపట్టాకూడను అధీనభూమి అనునిర్వచనమునుండి తొలగించినారు.

"హోల్డింగు" అనగా అధీనభూమి అనగా ఒక పట్టాలో చేరివుండు భూములు, అధీన భూమిలో వొక కేతువుండవచ్చును, అనేక కేతులువుండవచ్చును, ఒక ఆసామికి రెండు అంతకు పైబడిపట్టాలు వుండిన యెడల ఆలాటి ప్రతిపట్టాలో వుండు భూములు వేర్వేరు హోల్డింగులు.

భూఖండము లేక భూఖండములు అనుటవలన భూఖండము లేక భూఖండములు అని అర్థముగాని భూఖండము లేక భూఖండములయొక్క విభజనలేని భాగము అని అర్థము చేయకూడదు, భూఖండము యొక్క విభజనకాని భాగము ఈ ఆక్టుయొక్క అర్థము ప్రకారము ప్రత్యేకహోల్డింగుగా యేర్పడచాలదు. (1 క. పీ. రి. 521, 680 పుటలు.)

జాయింటు భూస్వాములపైకి ఒకనితో రైతు తనగుత్తభాగమును వేరుగాచెల్లించుటానని వొప్పందము చేసికొనుటవలన అతని వద్ద నుండి ప్రత్యేక టెనెన్సి యేర్పరచుకొనినట్టు యెంచకూడదు, "హోల్డింగు" అనుటవలన పూర్తి అయిన హోల్డింగు అని అర్థము. (2 క. పీ. రి. 44).

ఈ ఆక్టులోని అధీన భూమియొక్క నిర్వచనము ప్రకారమే భూమిమాత్రము లోబడుచున్నదిగాని, తోపులు, మచలి హక్కులు, గనుల హాసీల్లు ఇందులో చేరవు (టెన్యూరు అనగా) స్వామ్యములేక ఒడంబడికెను ఐక్యపరచుటవలన అనేక భూభాగములు ఒక (హోల్డింగు) అధీన భూమిగా యేర్పడు చున్నది.

ఒక పాయకారిరైతు అతని (హోల్డింగు) అధీన భూమిని అతని వారసులకు పంచిపెట్టుటవలన ఆతని అధీన భూమి అమలు జరుగుటను రద్దుపరచజాలదు. అయితే ఒక భాగరి (బాకీపడినయెడల) తప్పుచేసినయెడల అందరియొక్క స్వామ్యమునకు భంగము కలుగును. అటుచేయుటలో పన్నును హెచ్చుచేయుటకు భూస్వామికి హక్కును కలుగ జేయును. (1 పీ. రి. 10) ఆలాటి వొక భూభాగముయొక్క పన్నును హెచ్చించినపుడు స్వామ్యపు

భూమియొక్క యావత్తు భూభాగముల మీది పన్నును హెచ్చించ వచ్చును. (ఇ. లా. రి 5, క 376).

149 వ సెక్షన్ ప్రకారము రెవిన్యూపాలమునకు తక్కువకాని అతని అధీన భూమినిగాని అందులలో యేభాగమునుగాని రయితు విడుదల చేయవచ్చును, అట్లు విడుదలయివ్వగా నిలిచిన భాగమే కొత్త అధీన భూమిగా యెంచబడును.

"అభివృద్ధిపని"

(4) (ఇంప్రూవ్మెంటు) "అభివృద్ధిపని" అనుమాట రయితుయొక్క అధీనభూమి విషయములో ప్రయోగింపఁబడినప్పుడు, ఆ యధీనభూమియొక్క కిమ్మతును విశేషించి యెక్కువ చేయునట్టియు, ఆ యధీనభూమికి తగియుండి దాని సహజస్థితికి అనుగుణమై యుండునట్టియు ఆ యధీనభూమిమీఁద చేయఁబడనప్పటికిని ప్రత్యక్షముగా దాని లాభముకొఱకై చేయఁబడునట్టియు, లేకచేసిన తర్వాత దానికి ప్రత్యక్షముగా లాభకరమయినట్టియు ఏదైన (వొర్కు) పని అని అర్థము. ముందు చెప్పిన నిబంధనలకులోనయి ఈ క్రింద చెప్పఁబడునవి "అభివృద్ధి" పనులు అనుమాటలో చేరును:—

(a) చెఱువులు, బావులు, నీటికాలువలు, వ్యవసాయ కార్యముల కొఱకు నీటిని చేర్చి పెట్టుటకుఁగాని సరఫరా చేయుటకుఁగాని పాఱించుటకుఁగాని అయినట్టి తక్కిన వొర్కులు, వీనిని నిర్మించుట;

(b) భూమిలో నీరు నిలువకుండ వడియఁగొట్టుటకు, లేక వఱదల వలన లేక కోసికొని పోవుటవలన లేక నీటిచే కలిగెడి వేఱె నష్టివలన అపాయము లేకుండ దానిని కాపాడుటకు, వొర్కులను నిర్మించుట;

(c) భూమిని వ్యవసాయయోగ్యముగా చేయుట, చెట్టుపుట్ట మొదలయినవి తీసిబాగుచేయుట, వెలుగులువేయుట, మట్టముచేయుట లేక గనిమలు ఏర్పఱుచుట, భూమిని నీటిపాఱుదలకు సిద్ధము చేయుట;

(d) అధీన భూమిమీఁదనైనను దానికి అత్యంత సమీపమునందయినను, గ్రామ కంఠములో కాకుండ వేఱె స్థలములో అధీన

భూమిని అనుకూలముగాఁగాని లాభకరముగాఁగాని ఉపయోగించుటకు లేక అనుభవించుకొనుటకు కావలసి యుండు కట్టడములను కట్టుట; రయితుకును అతని కుటుంబమునకును నౌకర్లకును ఇండ్లు కట్టుట;

(e) పై వార్కులలో వేనినైన మరల క్రొత్తగా కట్టించుట, పునర్నిర్మాణము చేయుట, లేక వానిలో మార్పులు చేయుట, లేక వానికి మఱికొన్ని జాస్తిగా చేర్చుట;

(f) ఫలవృక్షములను ఫలవృక్షముల తోఁపులను నాఁటుట;

అయినను, భూస్వామియొక్క వ్రాఁతమూలమైన అనుమతితో చేయఁబడిననే తప్ప, దానిలో భూస్వామియొక్క వేఱె యే భూమికైనను ప్రతికూలముగా నుండునట్టి యేవార్కు గాని చేరదు.

నోట్సు.

భూమి అభివృద్ధి కాబడినదని చెప్పబడినప్పుడు:—

1. భూమికిమ్మత్తు చాలాగా హెచ్చింప జేయవలయును.

2. ఆ అభివృద్ధి భూమికి (జరూరైనదిగా) కావలసినదిగా వుండవలెను.

3. భూమిమీద ఆ అభివృద్ధి చేయబడినపుడు ఆ అభివృద్ధిభూమి లాభముకొరకైనదిగా వుండవలయును.

4. ఆ అభివృద్ధి అనునది అప్పుడు లాభకరమైనది కాక పోయినను తర్వాతనైనను అది భూమికి లాభకరముగా వున్నటువంటి పనిగావుండవలయును.

బావులు ఆయాభూమిలో త్రవ్వించినయెడల భూమి ఖరీదును హెచ్చించును. ఇది ఆ భూమికి కావలశినపని, కాబట్టి యిది ఆ భూమికి అభివృద్ధిపని.

చెరువులు, కాలువలు, వ్యవసాయముకొరకు నీటిని చేర్చిపెట్టుటకు చేయబడినవర్కులు ఆయాభూముల మీద చేయుబడనప్పటికి ఆయాభూముల లాభముకు చేయుబడినవి కాబట్టి అవి అభివృద్ధిపనులు.

(b) క్లాజులోనుండు పనులు భూమికి ప్రత్యక్షలాభమును కలుగ జేయుపనులు, గనుఁ అవి అభివృద్ధి పనులు.

(c) క్లాజులో చేరిన పనులు:—

అడవిగాసు తిప్పలుగాను వుండు భూములలో అడవిని తిప్పలనుకొట్టి చక్కచేయుపని "వ్యవసాయ యోగ్యముగా జేయుట,"

"చెట్టు పుట్ట మొదలయినవి తీసిబాగుజేయుట"—అనుటవలన అదివరలో స్వల్ప పాటి చెట్లుగాను పుట్టలున్నవుండి వ్యవసాయమునకు అనుకూలము లేని ప్రదేశమును బాగుజేయుట.

"వెలుగువేయుట" అనుటవలన దుష్టజంతుజాలములు యితరులకు అవకాశములేక కలబంద యీలాటి వాటివల్ల భూమిచుట్టు కంచె వేయుట.

వంతర్లు వరకలుగావుండు భూమిని హెచ్చుతగ్గు ప్రదేశములను చక్కగాజేయుట "మట్టము జేయుట"

భూమిలో మళ్లనుగట్టి వాటిలో వ్యవసాయకాలములో నీళ్లు పార్లిపోకుండ నిలుచి వుండుటకుగాను గట్టువేయుట "గనిమెలు వేయుట"

మెరక (పుంజ, ఖుష్కి) భూములలో నీరుపారుదల భూమి అను పల్లపు (తరి, నంజ) భూములుగాజేయుట అనగా భూమి నీటిపారుదలకు సిద్ధముజేయుట.

(d) క్లాజు ప్రకారము వ్యవసాయపనిముట్లను వుంచుటకున్ను, పశువులను కట్టివేయుటకున్ను ఆయాభూమిమీదగాని, భూమిదగ్గరగాని కట్టడములను కట్టుట, అనగా పశువులకు కొఠములను కట్టుట, కపిలె తాలూకు సామానులు వుంచుటకుయిల్లు కట్టుట, ధాన్యము వగైరాలను పోసిపెట్టుటకు కణజము కట్టుట, ఈలాటివి భూమిని అనుభవించుట కొరకున్ను ఉపయోగము కొరకున్ను కావలసిన కట్టడములు.

రయితు అతని కుటుంబము వుండుటకున్ను, నవుకర్లు అనగా సేద్యగాండ్లు వుండుటకున్ను ఇండ్లుకట్టుట.— ఇది అభివృది.—

పైవాటిని మరల క్రొత్తగా కట్టించడముగాని, పడిపోయినపుడు కట్టించడముగాని, వాటికిమారుబాటు చేయుడముగాని, హెచ్చుగా చెయ్యడముగాని అభివృద్ధిపనులు.

నూతిలో మోటమొత్తము పడిపోయినపుడు దానిని నిలవనెత్తడము, మరల క్రొత్తగా కట్టించడము. బావిచుట్టువుండు రాతికట్టడము విరుగబడిపోయినపుడు దానిని మరల క్రొత్తగా కట్టించుట వంటిది—పునర్నిర్మాణము.

చెరువు ఆధారముగావుండు భూములకు కాల్వ ఆధారముగా త్రవ్వించుట, మార్పులు, చెరువుకు మట్టికట్ట (గట్టు) వుండినపుడు లోపలితట్టున రాతితో కట్టడములను కట్టించుట వంటిది జాస్తిగా మార్చుట.

ఫలవృక్షములను, ఫలతోటలను వేయుటకూడ అభివృద్ధి:—

పై అభివృద్ధులు భూస్వామియొక్క యితర భూములకు ప్రతికూలముగా వుండకూడదు. ఇందుకు వుదాహరణము.—ఒక వంకద్వారా నీరు భూస్వామి చెరువుకు వచ్చును. ఆవాగు వొకరైతు భూమిగుండా వచ్చుచున్నది. తన భూమికి అభివృద్ధిచేయుచున్నాననే కారణముతో ఆవాగుకు రైతు తన భూమిలో అడ్డుకట్ట తన భూములకు అనుకూలము చేసుకొనిన

యెడల భూస్వామియొక్క దిగువవుండు చెరువుకు నీరురాక నష్టము కలుగును. అలాటి అభివృద్ధిచేయునపుడు రైతు భూస్వామియొక్క వ్రాతమూలమైన అనుమతిని పొందవలయును.

రైతు స్వంత కష్టముమీద మెరక భూమిని పల్లమునకు తెచ్చుచుండుటవల్ల పుంజ భూమి నంజగా మార్చడము అభివృద్ధి అని అభిప్రాయపడి (c) క్లాజు చివరన "భూమిని నీటిపారుదలకు సిద్ధముచేయుట" అనుపదములను ఆక్టులో చేర్చినారు.

ఈ "ఇంప్రూవుమెంటు" అను పదముయొక్క నిర్వచనములోని "అధీనభూమికి తగియుండి" అను మాటలులేని యెడల టెనెన్సియొక్క (భూస్వామ్యపు) షరతులను అనుసరించి చాలా ఖర్చులుగావుండు అభివృద్ధి పనులకు కంపెన్సేషన్ (పరిహారము) భూస్వామి యివ్వవలసిన బాధకలుగును.

వ్యవసాయ యోగ్యముగాచేయుట అనుట వలన అటుచేయు కాలములో వ్యవసాయమునకు నాలాయఖుగా వుండి వుండవలెను.

పశువులబీటిని (గోభూమిని) వ్యవసాయమునకు తేవడము అభివృద్ధిపనికాదు. (92. ప. రి. 1876).

పరిషియన్ వీలు అను నీటియంత్రమును నిర్మాణించుట అభివృద్ధిపని. (56. ప. రి. 1880).

(f) క్లాజు ప్రకారము తోటవేయుట అభివృద్ధిపని. ఈ అభివృద్ధిపని చేసినందుకు రైతుకు తగులుబడి అయిన వాస్తవ్యమైన ఖర్చుకు అంతను హక్కుదారుడుగా వుంటాడుగాని ఆ చెట్లను కాపాడుటకు తగులుబడి అయిన ఖర్చులకు రయితుకు హక్కులేదు. అక్కడక్కడ చెట్లనువేయుట పంజాబు టెనెన్సీ ఆక్టుప్రకారము అభివృద్ధిపనికాదని అభిప్రాయపడినారు. (18 ప. రి. 1874).

15. వీ. రి. 360 పుటలో వ్యవసాయము నిమిత్తము యియ్యబడిన భూమి మీద ఇటికలగోటి యింటిని కట్టుటను ఆక్షేపణముచేయుటకు భూస్వామికి హక్కు వున్నదనిన్ని, ఆ ప్రకారము చేయకూడదని రైతును నిలుపుదలచేయుటకు వుత్తరువును పొందవచ్చునని తీర్పు కాబడినది. అయితే 2. వీ. రి. 157 లో మరియొకనిని యిటికెలు చేయగలందులకు వొక రైతు అతని స్వాధీనమందున్న భూమిలోనుండి మంటిని తీసికొనిపోవుటకు అనుమతినియిచ్చి భూమికి నష్టము కలుగజేసినందున అపరాధము విధించబడినది. అయితే (6. వీ. రి. 10 ఆక్టు 40 లో) కలకత్తా హైకోర్టువారు, అనుభవపుహక్కు కలిగిన రైతు అతని స్వాధీనమందున్న భూమిమీద పక్కా (శాశ్వతమైన) యింటిని కట్టుటకు హక్కుకలిగివున్నాడనిన్ని భూస్వామికి చెరుపు కలుగజేయకుండ, అభూమిని పనికిరానిదిగా చేయకవున్నయెడల మరియేవిధమైన పనులుచేయవచ్చుననిన్ని తీర్పు యిచ్చినారు.

ఈ సెక్షన్‌లో ఫలవృక్షములు వేయుటకూడ అభివృద్ధి అని వుదహరించిరిగాని, ఇవి గుంపుగావుండవలెనా లేక చెదుర్లుగావుండినన్ను అభివృద్ధిపని అని అనిపించుకొనునా అను విషయమై వివరములేదు.

సాగుబడి అవుచున్న భూమిలో ఫలవృక్షములను వేయుట అభివృద్ధిపనికాదు.

అభివృద్ధిపని అభివృద్ధికాతగిన భూమిమీదనే వుండ నక్కరలేదు.

అభివృద్ధిపనివల్ల అధీనము భూమియొక్క కిమ్మతును విశేషించి యెక్కువ చేయునదిగాను ఆయధీనభూమికి తగియుండి దాని సహజస్థితికి తగినట్టిదిగాను వుండవలయును. భూమియొక్క కిమ్మతును హెచ్చించు నిమిత్తము వొక కట్టడమునుకట్టిభూమియొక్క స్థితిని మార్చినపుడు అటుచేసినపని అభివృద్ధిపనికాదు. అది వ్యర్థమైనపని.

13 వ సెక్షను ప్రకారము రైతు అభివృద్ధిపనిని చేయుటకు హక్కువున్నది. ఈహక్కు 187 వ సెక్షనును అనుసరించి కంట్రాక్టువల్ల తీసివేయబడదు. లేదా ఒక మితిలోకి వుంచబడదు. 15 వ సెక్షనును అనుసరించి అభివృద్ధిపని చేయుటకు గల హక్కు విషయములో రయితుకు భూస్వామికి తకరార్లువున్న యెడల వాటినిన్ని యేదైన వొకానొకపని అభివృద్ధిపని యవునాకాదా అనువిషయమైన్ని కలెక్టరు తీర్మానించవలయును. భూస్వామి అభివృద్ధిపనులను 16 వ సెక్షనును అనుసరించి రిజిస్టరుచేయవలయును. 17 వ సెక్షనులో భూస్వామిగాని రయితుగాని అభివృద్ధిపని విషయమై సాక్ష్యమును రెకార్డుచేయించవచ్చునని కోరవచ్చును.

రయితు చేసిన అభివృద్ధిపనికిగాను హెచ్చు పన్నును కోరుటకు భూస్వామికి హక్కులేదు. 17 మ. లా. జ. రి. 511.

154 వ సెక్షనులో అధీనపు హక్కులేని రైతులను తొలగించినపుడు వారలు చేసిన అభివృద్ధిపనులకు యివ్వతగ్గ పరిహారము విషయమైన నిబంధనలు వున్నవి.

పనులు పూర్తిగా చేయబడి వుండవలయును. సగము సగముగాచేసిన పనులు ఈసెక్షను ప్రకారము పని అని భావించకూడదు.

15 వ సెక్షనుయొక్క (b) క్లాజును అనుసరించి ఒక అభివృద్ధిపని ఆరంభమున అభివృద్ధిపనిగా కనిపించనప్పటికి తర్వాత అది అభివృద్ధిపనిగా కావచ్చును.

"అధీన భూమియొక్క కిమ్మతును విశేషముగా యెక్కువ చేయుట" ఫలములోని హెచ్చు అధీనభూమియొక్క ఖరీదును హెచ్చుపరుచునటులవుంటేనే తప్ప ఇందువల్ల ఆధీన భూమిలోని ఫలమును అధికముగాజేయు పనియని అర్థముకాదు.

కిమ్మత్తుయొక్క హెచ్చు అనునది స్వల్పముగా వుండకూడదు, మరమ్మతులో పడిన చెరువుయొక్క మరమ్మతును భూస్వామిచేయడము, చెరువును పూర్వపు స్థితికి తెచ్చినట్లు అర్థమవుతున్నదిగనుకభూమికి హెచ్చుకిమ్మత్తును వచ్చునట్లుచేయు అభివృద్ధిపనికాదు. 6. మ. 311.

ఒకానొక అధీనభూమి 5 యెకరములు కలిగివుండి అందులో 1000 రూపాయిలు ఖర్చుపెట్టి గొప్ప మూడు నాలుగు మోటలును నూతిని త్రవ్వించడము అధీన భూమికి తగివుండని పని.

త్రాగుటకుగాని లేక ధర్మపనులకుగాని లేక వినోదార్థముగాని, లేదా అలంకారమునకుగాని లేదా ఒకానొకమనిషి జ్ఞాపకార్థముగాని వొక భూమిలో బావిని త్రవించడముగాని లేక చెరువును కట్టించడముగాని జరిగినపుడు ఆపని ఈక్లాజు క్రింద రావాలెను.

వ్యవసాయ రయితులు నివాసము వుండుటకు యిండ్లనుకట్టి అందువల్ల అధీన భూమియొక్క కిమ్మతు హెచ్చించిన యెడల ఆలాటిపని అభివృద్ధిపని. వ్యవసాయపనుల నిమిత్తమే యివ్వబడిన భూములను కట్టడ భూమిగా చేయుట అభివృద్ధిపనియనిపించుకొనదు. 24. వీ. రి. 220. రయితు రాతి గోడలతో యింటినికట్టవచ్చును. కాపురముండు యిల్లు హంగామి యిల్లుగా వుండకూడదు. 31 క. 1014.

రైతువల్ల చేయబడిన అభివృద్ధిపనిలో ఒట్టి స్నే సమ్మతించడముగాని లేదా అతనుచేసిన అభివృద్ధిపనిలో రైతుకు భూస్వామిచేసిన వాస్తవ్యమైన సహాయముకూడ ఒప్పందలకు చాలి వుండదు. వ్రాతమూలముగా అధికారమును కలుగజేయబడిన భూస్వామి ఏజంటుయొక్క వ్రాతమూలకమైన వొప్పందలకావలయును. 214 (3) వ సెక్షనును చూడవలయును.

నార్త్-వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుప్రకారము వ్యవసాయముచేయునపుడు చేయబడు హంగామి బావులుగాని, నీటి కాలువలుగాని, కట్టలుగాని, చదరములు చేయడముగాని, వెలుగులుగాని లేక యితరపనులుగాని, లేక ఆలాటిపనులయొక్క స్వల్పపాటి మరమ్మతులుగాని అభివృద్ధిపనియని అనిపించుకొనదు. 18 వ సెక్షనును చూడవలయును.

ఎరువులుతోలి భూమిని వృద్ధిపరచుట కూడను అభివృద్ధిగా యోచించ వలయునని ఆలోచనసభలో ఒకరి అభిప్రాయముగావుండెను. అయితే ఎరువుతోలి భూమిని వృద్ధిపరచుట అభివృద్ధిక్రింద కనుపరచకూడదని దానిని ఆక్టులో నమూదుపరచలేదు.

("లాండ్ హోల్డరు) భూస్వామి."

(5) "(లాండ్ హోల్డరు) భూస్వామి" అనుమాటకు, ఒక యెస్టేటుకుఁగాని దానిలో కొంతభాగమునకుఁగాని స్వానుదారుఁడై యుండువాఁడు అని అర్థము; మఱియు దానిలో ఆ యెస్టేటు అంతటియొక్కగాని యేదేని భాగముయొక్కగాని పన్నులను స్వానుదారుని నుండియైనను అతనికి పూర్వమున్న హక్కుదారుని నుండియయినను ఏదేని ట్రాన్స్ఫరు పొందుటను బట్టియయినను, తగిన కోర్టువారు చేసిన యే యుత్తరువును బట్టియయినను, చట్టపు సంబంధమైన యే నిబంధనను బట్టియయినను, వసూలుచేయుటకు అర్హుఁడై యుండు ప్రతిమనుష్యుఁడు చేరును.

ఇద్దఱు లేక యెక్కువమంది మనుష్యులలో ఈ యాక్టు కార్యముల కన్నిటికినిగాని వానిలో వేనికైననుగాని తమలో ఎవరు భూస్వామి అనుటను

గుఱించిగాని, లేక ఇద్దఱు లేక యెక్కువమంది ఉమ్మడి భూస్వాములలో ఎవరు ఈ యాక్టునుబట్టి అట్టి భూస్వామిగా వర్తించుటకును అట్లు గ్రహింపబడుటకును అర్హుఁడగునో ఆ విషయమును గుఱించిగాని, వివాదము కలుగునెడల, అట్టి కార్యములకుఁగాను ఏ మనుష్యుని భూస్వామిగా ఎన్నవలయుననఁగా, కలెక్టరు, తగిన సివిల్ కోర్టువారియొక్క యే డిక్రీకైనను ఉత్తరువుకైనను లోఁబడి, యీ విషయమునుగుఱించి లోకల్ గవర్నమెంటువారిచే ఏర్పఱుపఁబడు విధులప్రకారము అట్టి భూస్వామిగా అంగీకరించునట్టిగాని నేమించునట్టిగాని మనుష్యుని భూస్వామిగా ఎన్నవలయును.

(1) భూస్వామి ఒక పూరా యెస్టేటుకు స్వానుదారుడుగానైనను వుండవలెను. ఉదాహరణము- శ్రీ బొబ్బిలిమహారాజులుంగారు.

(2) ఆలాటి యెస్టేటులోని కొంతభాగమునకు స్వానుదారుడుగానైనను వుండవలెను. ఉ. శ్రీ బొబ్బిలి జమీన్దారిలో దరిమిల్లాయినాము గ్రామములు, మొఖాసాలు ప్రత్యేకముగా రిజిస్టరు కాబడి వుండుటవలన ఆలాటి గ్రామముల మొఖాసాల స్వానుదారుడు.

(3) ఆలాటి స్వానుదారు వల్లగాని అతనికి పూర్వపుహక్కుదారువల్లగాని ట్రాన్సుఫరుపొంది పన్నువసూలు చేయుటకు అర్హుడుగా వుండవలెను. ఉ. ఇదివరలో ప్రత్యేక జమీన్దారిగా వుండిన పీరివల్ల పాలెం అనుదానిని దరిమిల్లాఖరీదు చేసికొన్నవారు భూస్వామి.

(4) తగిన కోర్టు వారి వుత్తరువును బట్టియైనను పన్నువసూలు చేయుటకు తగినవాడుగా వుండునతను భూస్వామి. ఉ. కోర్టువారి వుత్తరువులప్రకారము నిడదవోలు వగైరా జమీన్దారీలకు యేర్పడిన రిసీవరు భూస్వామి.

(5) ఒకానొక చట్ట నిబంధన ప్రకారము వసూలు చేయుటకు అర్హుడైన వాడుగానుండవలయును. ఉ. కోర్టు ఆఫ్ వార్డ్సు లోనుండు యెస్టేటు యొక్క మేనేజరు భూస్వామి.

ట్రస్టు ఆక్టు ప్రకారము దేవస్థానం భూములను విచారించుచు అందుల వసూలు చేయునతను భూస్వామి.

పన్ను హెచ్చుచేయుటకు, తగ్గించుటకు, మార్చుటకుగాను వ్యాజ్యమును దాఖలుచేయవలసిన వ్యాజ్యమునకు లోఁబడవలసిన, భూస్వాములను 200 వ సెక్షనులో వుదహరించబడివున్నది.

సెటిల్కాని (పైసలుకాని) పాళెముయొక్క పాళెగారుకూడ భూస్వామి.

1865వ సం॥ నెం8 రు ఆక్టుప్రకారము మేలువారము, మిరాశివారము.హక్కులు కలిగినతడు భూస్వామి.

ఒక యెస్టేటును విచారించుకొంటూ, పన్నువసూలుచేసి, కొన్నిబటువాడాలు చేసి యెస్టేటును బాకీతీరువరకు స్వాధీనమం దుంచుకొనవలయునని అధికారమును కలుగ జేయు పత్రమును పొందినతను భూస్వామికాడు.

జాగీరుదారుయొక్క శాశ్వత కాలు దారుయొక్క బాధ్యతను వేలములో కొన్నతనివల్ల పొందినతను భూస్వామి.

జమీన్దారువద్దనుండి ఒకగ్రామమును తనఖాకువుంచుకొని, దానిని వేలమునకు తెప్పించి తానుకొని, తనపేరటనే భూమిని ప్రత్యేకముగా పన్నుకట్టించుకొని రిజిస్టరుచేయని వాడు భూస్వామికాడు.

జాగీరుదారు అని రిజిస్టరవుటకు పూర్వమే పట్టాను టెండరుచేసి ఆక్టుప్రకారము పన్ను వసూలికి జాగీరు యొక్క స్వంత కారుడు చర్య పుచ్చుకొనవచ్చును. 20 మ. 589 పుల్ బెంచి.

ఒక యినాము జాయింటు హిందూకుటుంబమునకు చెందివున్నది. అది జ్యేష్టకుటుంబ ముయొక్క జ్యేష్టుని పేర రిజిస్టరు కాబడివున్నది. అలాటి రిజిస్ట్రేషన్ వల్లనే, యీకుటుంబము లోని జూనియర్ మెంబరుకుపట్టాలు ముచ్చిలికాలుయిచ్చి వొప్పుకొంటున్న రయితులకుపట్టాలను టెండరు చేయుటకు హక్కును కలుగచాలదు. 7. మ. లా. జ. రి. 243.

కోర్టువారివల్ల నియమించబడిన రిసీవరు జప్తు కాబడిన భూములను స్వాధీన మందుంచుకొనివుండు పబ్లికు ఆఫీసరు, 30 మ 505 కోర్టువారియొక్క వుత్తరవు లేనిదే పన్ను వసూలికి దావా తేవచ్చును, 30. మ. 505.

"అనుభవపు హక్కుగల రయితు."

(6) "అనుభవపు హక్కు గల రయితు", అనుమాటకు, తన యధీనభూమియందు శాశ్వత మగు అనుభవపు హక్కు కలిగి యుండు రయితు అని అర్థము.

ఏలాటి రయితులకు అనుభవపు హక్కు వుండునదిన్ని 6 వ సెక్షనులో వివరించబడివున్నది. అనుభవపు హక్కులేనివారికి అనుభవపు హక్కు పొందు విషయమైన నిబంధనలు 46 వ సెక్షనులో యివ్వబడివున్నది.

'పాత బంజరు,'

(7) "పాత బంజరు" అనుమాటకు, ఒక యెస్టేటులో, ఖానిగీ భూమిగా నుండక,

(1) భూస్వామిచే ఇయ్యబడినప్పుడు పది సంవత్సరములకంటె తక్కువకాని కాలమువఱకు ఎడతెగకుండ అతనియొక్క లేక అతని పూర్వమున్న హక్కుదార్లయొక్క స్వాధ్యములోను అనుభవమందును ఉండి ఆకాల

మందు ఎప్పుడుగాని సాగుబడి చేయబడకుండ ఉన్నట్టియు, (అట్టి కాలము, ఈ యాక్టు జారీ కాబడుటకు పిమ్మటగ నున్ననుసరె, కొంతవఱకు ముందును కొంతవఱకు పిమ్మటను ఉన్ననుసరె, లేక యాక్టు జారీకాబడుటకు పూర్వము ఇరువది సంవత్సరములకు లోపల నున్ననుసరె), లేక

(2) ఈ యాక్టు జారీకాబడిన తర్వాత భూస్వామిచే ఇయ్యబడినప్పు డెప్పుడైన, అట్లు ఇయ్యబడుటకు చేరికగా ముందు ఎడతెగకుండ పది సంవత్సరములకంటె తక్కువకాని కాలములోగా ఎప్పుడుగాని అందు అనుభవపు హక్కులు ఏవియు కలిగియుండకుండ ఉన్నట్టియు,

ఏదేని భూమి అని అర్థము. మఱియు, ఆ మాటలో అట్టి యర్థము గూడ చేరియుండును; మఱియు ఆమాటలో, ఈ యాక్టు జారీయగుటకు ముందు ఏ రయితీ భూమి విషయములో రయితుకు అనుభవపు హక్కు లేదని స్థిరపఱుచుచు తగిన సివిల్ కోర్టువారి ఆఖరు తీర్పును భూస్వామి పొందియుండునో అట్టి రయితీ భూమి కూడ, అట్టి డిక్రీ తేదికి తర్వాత అనుభవపు హక్కు ఏదియు పొందియుండనిచో, చేరును.

నోట్సు:—పాంతభూమియను దానికర్థము (10) వ క్లాజులో చూడవలయును. రయితీ భూమియొక్క అర్థమును (16) వ క్లాజులో చూడవలయును.

పాత బంజరులో అనుభవపు హక్కును పొందు విషయములోను, ఈ క్లాజుయొక్క ఆఖరుభాగమందు వుండు షరత్తులలో జేరు భూములలోను అనుభవపు హక్కులను పొందు విషయమైన నిబంధనలను 46 వ సెక్షనులో చూడవలయును. యావత్తుభూములు రయితీ భూములేకాని పాతబంజర్లుకావనివూహ 23 వ సెక్షన్ చూడుము. పాతబంజరులో అనుభవపు హక్కును పొందు స్వాతంత్ర్యము కరారువల్ల తొలగించకూడదు, 188 వ సెక్షనును చూడవలెను.

పాతబంజరు ఖానిగి భూమిగా వుండకూడదు.

పాతబంజరు భూమియని చెప్పుటకు రెండు అంశములు మొదటి సబ్ సెక్షన్లో చెప్పబడినవి.

(1) ఆభూమి ఆక్టు అమల్లోకివచ్చిన తర్వాతగాని, కొంతకాలము ముందుగాని కొంతకాలము తర్వాతగాని 10 సంవత్సరముల లోపల లేక ఆక్టు అమల్లోకివచ్చుటకు పూర్వము 20 సంవత్సరముల లోపల (1) భూస్వామియొక్కగాని లేక అతనిముందుహక్కు

గలవారియొక్క స్వంతముగా వుండవలయును. (2) ఆకాలములో సాగుబడికాకుండను వుండవలయును.

రెండవ సబ్ సెక్షన్‌వల్ల ఆక్టు అమల్లోకి వచ్చినతరువాత భూమి అతుకుబడి అవుటకు పూర్వము చేరుకగా 10 సంవత్సరముల లోపల అధీనపు హక్కు ఆభూమిలో లేకుండ వుండవలయును.

తగిన సివిల్ కోర్టులో దావా తేవడమువల్ల ఒక భూమిలో అధీనపు హక్కును భూస్వామి పొందినాడని తీర్పు చేయుబడి అటుతర్వాత అధీనపు హక్కు యివ్వనటువంటి భూమి కూడ పాతబంజరు. పాతబంజరు భూమి కూడ రయితీ భూమి. (ఇందు విషయమై అఖరున చూడవలయును).

"చెల్లించుట, వగైరాలు."

(8) "చెల్లించు", "చెల్లింపఁదగిన", "చెల్లించుట" అనునవి పన్నువిషయములో ఉపయోగించినపుడు వానిలో "ఒప్పగించు", "ఒప్పగింపఁగల", "ఒప్పగింత" అను మాటలును చేరును.

"నిర్ణయింపఁబడ్డ."

(9) "నిర్ణయింపఁబడ్డ" అనఁగా, లోకల్ గవర్న్మెంటువారిచే అప్పుడప్పుడు అఫిషల్ గెజెటులో ప్రకటన ద్వారా నిర్ణయింపఁబడ్డ అని అర్థము.

"ఖానిగీ భూమి"

(10) "(ప్రైవేట్) ఖానిగీభూమి" అను మాటకు కంబత్తం, ఖాస్, సేరి, పణ్ణాయి, వీనివంటి యే పేరైనను గలిగినట్టి, భూస్వామియొక్క స్వామ్యపు నేల లేక (హోంఫారం) ఇంటి పొలము నేల అని అర్థము.

నోట్సు:—"కంబత్తం" అనగా కమతము.

"ఖాస్" అనగా స్వంతభూమి.

"పణ్ణాయి" అనగా భూస్వామియొక్క నవుకర్లవలన వ్యవసాయము చేయబడు భూమి.

"ఖానిగీభూమి" క్రింద అడవులు, కొండలు, గుట్టలు, రాళ్లగనులు, గ్రామస్థులయొక్క సాధారణ వుపయోగము నిమిత్తము కావలసిన పబ్లీకు పొరంబోకులుకాని సాగు నాలాయఖు భూములు, నవుకరీచేయు షరత్తుమీద యివ్వబడిన భూములను కూడ చేర్చవలయునని ఆలోచన సభలోని యొక మెంబరుగారు వుద్దేశించి తెలియపరచినారు గాని ఆలోచన సభలో యియ్యది మంజూరుకాలేదు.

ఒక భూస్వామి అతనియొక్క ఖానిగీభూమిని 181 వ సెక్షన్‌లోని షరతుప్రకారము రయితీ భూమిగా మార్చవచ్చును. భూస్వామియొక్క గాని లేదా ఆక్రమించుకొన్నతనియొక్క దరఖాస్తుమీద 183 వ సెక్షన్ ప్రకారము ఒక భూమి భూస్వామియొక్క స్వంత భూమియాకాదా అని రెవిన్యూ ఆఫీసరు నిష్కర్ష చేసి రెకార్డుచేయువచ్చును. 185 సెక్షన్‌లో యేదైనను వొకానొకభూమి భూస్వామియొక్క స్వంతభూమియా యని నిష్కర్ష చేయుటకు నిబంధనలను యివ్వబడివున్నవి. 8. (1) (2) సెక్షన్‌లప్రకారము అనుభవపు హక్కును పొందిన భూస్వామి అలాటిభూమిని స్వంతభూమిగా మార్చుకొనకూడదు.

"పన్ను."

(11) "పన్ను" అనుమాటకు, భూస్వామియొక్క యెస్టేటులో నున్నట్టి భూమిని వ్యవసాయము నిమిత్తము ఉపయోగించుకొనుటవఱకు లేక అనుభవించుకొనుటవఱకు భూస్వామికి ద్రవ్యరూపముగఁగాని ధాన్యరూపముగఁగాని యీ రెండు రూపములుగఁగాని చట్టము ప్రకారము ఏమి చెల్లింపవలయునో అట్టి దేదయినను అని అర్థము; మఱియు ఆ మాటలో, భూమియొక్క వ్యవసాయమునకయి సరఫరా చేయఁబడిన లేక పుచ్చుకోఁబడిన నీటికిఁగాను కట్టఁబడుతీర్వ భూమి తాలూకు పన్నుతోడ చేర్పఁబడి యుండనిసంగతిలో అట్టి నీటిని ఉపయోగించుకొన్నందులకును అనుభవించుకొన్నందులకును చెల్లింపఁదగినది యేదియయినను, చేరును.

59 మొదలు 72 వఱకును, 77 మొదలు 131 వఱకును, 143 మొదలు 148 వఱకును, ఉండు సెక్షన్లయొక్కయు, 165, 210, 211 సెక్షన్లయొక్కయు షెడ్యూలు (పట్టీ) యొక్కయు, కార్యములకొఱకు, పన్ను అనుమాటలో—

(a) చట్టమునుబట్టిగాని చట్టమువలెనే చెల్లుబడి యగు ఆచారమును బట్టిగాని భూమి విషయములో రయితుగా ఉండుటనుబట్టి ఒక రయితు చెల్లింపవలసియున్న పన్ను గాక అధికముగా చెల్లింపఁదగిన (లోకల్) ప్రదేశపు పన్ను, సెస్సు, రుసుము, లేక మొత్తము ఏదైనను, మఱియు పన్నుగా నుండిన ఎట్లో అట్లు త్రాగుడుగాను అయినగాని నుండికి యేపట్టము ననుసరించి యయిన రాఁబట్టుకొనఁదగియుండెడు పైకము ఏదైనను, చేరును;

(b) కంచె రుసుములు, మచిలీ పన్నులు, వీనికిఁగాను రయితుగా ఉండుటనుబట్టి ఒక రయితు చెల్లింప వలసియున్న పైకములును, చేరును;

(c) ఇనాందారుఁడుగా ఉండుటను బట్టి ఒక యినాందారుఁడు భూస్వామికి చెల్లింపవలసియున్న క్విటరెంటు, జోడీ, పొరుప్పు, మఱియు వీనివంటివియును, చేరును.

వివరణము.—పన్ను ఇజారాదారుఁడు భూస్వామికి చెల్లింపవలసిన పైకములు ఈ యాక్టునుబట్టి వసూలు చేయఁబడఁగూడదు.

నోట్సు:—ఈ ఆక్టులో పన్ను అనుమాట నుపయోగించుట వలన (1) వ్యవసాయమునకు చెల్లించవలశినద్రవ్యములేక ధాన్యము,

(2) భూమి సాగుబడి నిమిత్తము వుపయోగించబడిన నీటికిగానుయేర్పడిన నీటితీర్వ. (ఈలాటి నీటి తీర్వ భూమికిగాను చెల్లించవలశిన శిస్తులో అదివరకే చేరివుండ కూడదు),

(3) నిర్వచనములో వుదహరించబడిన సెక్షనుల వ్యవహారము కొరకుచట్టమును బట్టిన్ని ఆచారమును బట్టిన్ని రయితు చెల్లించవలసిన ప్రదేశపు పన్ను, సెస్సు, రుసుము.

(4) కంచె రుసుములు, మచిలీ పన్నులు,

(5) క్విట్రెంటు, జోడి, పొరుప్పు యీలాటివి:—

ఉదాహరణము:—

1. ఒక భూమికి వ్యవసాయమునకు చెల్లించవలశిన 4 రూపాయిలు ఇది పన్ను.

2. ఒక మెరక భూమికి యెస్టేటు జలాధారమునుండి నీరు తీసుకున్నందుకు చెల్లించవలశిన నీటి తీర్వ పన్ను,

3. ప్రదేశపు పన్ను - గ్రామచాకర్లకు యివ్వతగ్గ పన్ను, సెస్సు - ల్యాండు శెస్సు. రుసుము - ఏదైన దేవస్థానమునకు ఆచారమును బట్టి యివ్వవలశిన రుసుము.

4. కంచెరుసుములు-పుల్లరి, మచిలీపన్నులు - ఒక చెరువు, నది, లేక కోనేటిలోని మత్స్యములను తీసికొని పోవుటకుగాను గుత్త.

5. క్విట్రెంటు - ఇనాము కమీషనరు వారివల్ల యేర్పరచబడిన స్వల్ప శిస్తు,

జోడి - పూర్వపు కాలములో ఇనాము భూములమీద నిర్ణయించబడిన స్వల్ప శిస్తు. వగైరా - కట్టుబడి వంటిది.

ఇనాముదారు భూస్వామికి చెల్లించవలసిన శిస్తు యీ ఆక్టుప్రకారం అమలు జరుప కూడదనిన్ని సివిల్ కోర్టులద్వారా రాబట్టుకోవలయుననిన్ని ఆలోచన సభవారు అభిప్రాయపడినారు.

ఒక మామిడితోటలో ఫలము పంచుకొనడము అవగా సంవత్సరము వొకటింటికి యిన్ని మామిడిపండ్లు యిస్తాననడము ధాన్యరూపముగా చెల్లించడము క్రింద చేరుతున్నది.

భూమిని వుపయోగించి అనుభవించినందుకు నవుకరిచేయడమనే షరత్తు పన్ను కాదు.

పన్నుమీద కూడిన వడ్డి పన్ను కాదు. 5 వ సెక్షను ప్రకారము వడ్డి భూమి మీద చార్జిగా వున్నది.

భూస్వామి బాకీపడు ల్యాండ్ రివిన్యూకు గాను గవర్నమెంటువారికి రైతు చెల్లించుట వొప్పుకొను పైకము పన్ను కాదు.

భూమి కౌలుదారుడు బాకీపడు మొత్తము వసూలుచేయుట పన్ను. పన్ను విషయమైన సంబంధములేక ప్రత్యేక ఒడంబడికెప్రకారము చెట్లను చెరిపినందుకు పొందు నష్టము పన్ను కాదు. కౌలుయిచ్చినందుకుగాను కౌలుదారు చెల్లించవలసిన మొత్తముకూడ పన్ను కాదు. భూమిని వుపయోగించుకొని అనుభవించినందుకు చెల్లించబడు నష్టము పన్ను కాదు.

"రెవిన్యూ పొలము." (12) "రెవిన్యూ పొలము" అనఁగా సర్వే పొలము, లేక దేనిపై నిర్ణీతమైన పన్ను చెల్లింపఁదగియున్నదో, లేక యేది వివాదము సంభవించు సందర్భములో రెవిన్యూ పొలముగా కలెక్టరుచే నిర్ధారణ చేయఁబడునో అట్టి యే పొలమయినను లేక భూఖండమైనను అని అర్థము.

నోట్సు:—ముందుండు 145 వ సెక్షనును అనుసరించి ప్రస్తుతమువుండు రెవిన్యూ పొలములో విభజనకాబడిన భాగము, అటు విభజనకాబడి ప్రత్యేక శిస్తు కట్టబడినప్పటి నుండి ప్రత్యేక రెవిన్యూ పొలమనిపించుకొనును.

"రెవిన్యూ ఆఫీసరు" (13) "రెవిన్యూ ఆఫీసరు" అనుమాటకు, ఒక కలెక్టరు అని అర్థము; మఱియుదానిలో, ఈ యాక్టు ననుసరించి యొక రెవిన్యూ ఆఫీసరు యొక్క వ్యవహారములను వేనినయినను చెలాయించుటకై పేరునుబట్టిగాని ఉద్యోగ ధర్మమునుబట్టిగాని లోకల్ గవర్నమెంటువారిచే నేమింపఁబడునట్టి యే మనుష్యుఁడయినను చేరును.

నోట్సు:—రెవిన్యూ ఆఫీసరు అనుటవల్ల రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు అనగా సబ్ కలెక్టర్లు, హెడ్డు అశిస్టాంటు కలెక్టర్లు, అశిస్టాంటు కలెక్టర్లు డెపుటీకలెక్టర్లుకూడా చేరును. వీరికి రెవిన్యూ ఆఫీసర్లు అని లోకల్ గవర్నమెంటువారు అధికార మివ్వవలయును.

ఈ యాక్టులో కలెక్టరు అనిన్ని డిస్ట్రిక్టు కలెక్టరు అనిన్ని వుపయోగించబడి వున్నది. ఈ రెంటికి వుండు భేదములను చక్కగా వివరించలేదు. కలెక్టరు అనుటవలన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లుగాను, డిస్ట్రిక్టు కలెక్టరనుటవలన యావత్తు జిల్లాకు పైవిచారణ నిర్వాహకుడై ప్రస్తుతము కలెక్టరు అనబడు నతడనిన్ని భావించవలయును.

(14) "రెవిన్యూ సంవత్సరము" అనఁగా, జూన్ నెల 30 వ తేదితో ఆఖరగు సంవత్సరము అని యర్థము.

"రెవిన్యూ సంవత్సరము."

నోట్సు:—ఈ రెవిన్యూ సంవత్సరమునకే ఫసలి అని ఈ ప్రెసిడెన్సిలో వాడుదురు.

(15) "రయితు" అనుమాటకు, వ్యవసాయముకొఱకు ఒకయెస్టేటులో సాగుబడి కాఁదగిన రయితీ భూమిని, దానికి చట్టము ప్రకారము ఈయవలసియుండు పన్నును భూస్వామికిచెల్లించు పరతుమీఁద, పెట్టుకొనియుండు మనుష్యుఁడు అని అర్థము.

"రయితు"

నోట్సు:—ఈ యాక్టులో మూడు తరహాల రయితు విషయమయి చెప్పబడుచున్నది.—

1. అనుభవపు హక్కుగల రయితు.

2. అనుభవపు హక్కులేని రయితు.

3. భూస్వామియొక్క ఖానిగీభూమియొక్క రయితు.

వ్యవసాయమునకు గాక యితరతరహాను భూమిని అనుభవించు వాడు రయితుకాఁడు.

భూమి మీద చట్టప్రకారము బాకీపడిన పన్నును భూస్వామికి చెల్లించు పరతు తోటి భూమిని వుంచుకొని వుండునతడు రయితు. భూస్వామి నవుకరి చేస్తానే పరతుతోటి వుండునతడు రయితు కాడు.

జమీన్‌దారుయొక్క భూములను అనుభవించుతూ జమీన్‌దారుకు జోడి చెల్లించవలశినవాడు రయితు. భూస్వామికి రుసుములున్ను ల్యాండుసెస్సున్ను చెల్లించవలసిన యినాందారు రైతుకాడు.

(16) "రయితీ భూమి" అనఁగా ఒక యెస్టేటులో ఖానిగీ భూమి కానట్టి సాగుబడి కాఁదగిన భూమి అని అర్థము, కాని, దానిలో ఈ క్రిందివి చేరవు—

"రయితీభూమి"

(a) చెఱువుల గర్భములును,

(b) కళ్లపు మిట్టలును, పశువులు నిలిచెడి స్థలములును, గ్రామకంఠములును, గ్రామస్థులందఱి ఉపయోగార్థమై ప్రత్యేకముగ ఉంపఁబడినట్టి యేదేని యెస్టేటులోని శక్కీవ భూములును,

(c) నవుకరి పరతుమీఁద ఈ యాక్టు జారీ యగుటకు పూర్వము ఇయ్యఁబడిన యెడల పన్ను మాఫీగా లేక అనుకూలమైన పన్ను రేట్లమీఁద, లేక ఆ తేదికి తర్వాత ఇయ్యఁబడిన యెడల పన్నుమాఫీగా, సదరు నవుకరి పరతు ప్రకారము జరుపఁబడు నంతవఱకును ఉండునట్లు ఇయ్యఁబడిన భూములును.

నోట్సు:—మార్కెట్లు (అనగా సంతస్థలముల)ను కూడను రయితే భూమినుండి మినహాయించవలయునని ఆలోచన సభలోని కొందరు మెంబర్లు అభిప్రాయపడిరిగాని మార్కెట్లు రయితీ భూమి మీదగాని, ఖానిగీ భూమి మీదగాని వుండవచ్చుననిన్ని, మార్కెట్లు వున్నంతకాలము ఆలాగువుండి మార్కెటు నిలిచిపోగానే పూర్వపుస్థితికిరాతగ్గదిగా వుండుటవల్లను మార్కెట్ల స్థలము రయితీ భూమినుండి మినహాయింపు కాలేదు.

భూస్వామి అతనియొక్క సొంత (ఖానిగీ) భూమిని రయితీ భూమిగా 181వ సెక్షన్‌లోని పరతుప్రకారము మార్చవచ్చును.

ఖానిగీ భూమియొక్క అర్థమును 3 (10) సెక్షన్‌తో సంప్రతించవలెను, ఏదైన ఒక భూమి రయితీ భూమియా లేక పాత బంజరా అనువిషయమై తగాదా వుండునపుడు రుజువు అవువరకు అన్ని భూములు రయితీ భూములుగా భావించవలెనని 23 వ సెక్షన్‌లో చెప్పబడి వున్నది. 183 వ సెక్షన్‌లోకూడ అందుకు విరుద్ధముగా రుజువు అవువరకు సొంతభూమిగా భావించబడదని చెప్పబడివున్నది.

నివేశనములలో చెట్లు పెంచబడుటవల్ల భూమియొక్క తరహాను మార్చబడ లేదు. ఆ భూమి, పన్ను చెల్లించతగ్గ వ్యవసాయభూమిగా మారదు.

నవుకరి వేతనములకు బదులుగా భూములను యిచ్చినప్పుడు నవుకరి చెయ్యలేదనే కారణమున, ఆ అనుభవమునకు విరుద్ధము కలుగ నేరదు.

(17) "సంతకము చేసిన" అనుమాటకు, సంతకము చేయునట్లు భావింపఁబడెడి మనుష్యునిపేరితో స్టాంపు వేయఁబడిన అని కూడ అర్థమగును.

"సంతకము చేసిన"

(18) "తహసీల్దారు" అనుమాటలో, డెప్యుటి తహసీల్దారు అను మాట కూడ చేరును.

"తహసీల్దారు"

(19) "గ్రామము" అనుమాటకు, ఒక యెస్టేటులో నుండునట్టి లేక యొక యెస్టేటుగా యేర్పడియుండునట్టి యే ప్రదేశవిస్తీర్ణము రెవిన్యూ లెక్కలలో ఒక గ్రామముగా పేర్కొనఁబడియుండి దానికి రెవిన్యూలెక్కలు ప్రత్యేకముగా ఒక కరణముచేఁగాని యెక్కువమంది కరణములచేఁగాని ఉంపఁబడుచున్నవో, లేక అట్టి యే విస్తీ

"గ్రామము."

ర్ణము ఒక గ్రామముగ నుండునట్లు లోకల్ గవర్నమెంటువారివలన ఇప్పుడు అంగీకరింపఁబడియున్నదో లేక యీయాక్టుకార్యములకై లోకల్ గవర్నమెంటు వారివలన ఇఁకముందు అంగీకరింపఁబడునో అట్టి యే ప్రదేశ విస్తీర్ణమైనను అని అర్థము, మఱియు దానిలో, దానికి చేరియుండెడి యే పల్లెగాని పల్లెలుగాని చేరును.

---

2 వ అధ్యాయము.

సాధారణపు హక్కులు.

పన్ను వసూలు చేయుటకు భూస్వామికిఁ గల హక్కు.

4. ఈ యాక్టుయొక్క నిబంధనలకులోఁబడి, రయితుయొక్క అధీనమందుండు యావత్తు రయితీభూమి విషయములోను పన్నువసూలు చేయుటకు భూస్వామికి హక్కు గలదు.

నోట్సు:—"రయితు" అనుపదముయొక్క అర్థము 3 (15) సెక్షన్ చూడవలయును. "రయితీభూమి" యొక్క అర్థము 3 (16) సెక్షన్ చూడవలయును. "భూస్వామి" యొక్క అర్థము 3 (5) లో యివ్వబడివున్నది.

ఈ సెక్షన్‌వల్లరయితు యొక్క అధీనమందుండు రయితీ భూమి పన్ను వసూలికి మాత్రమే యీ ఆక్టులోని నిబంధనలు అన్వయించుచున్నట్టు భావించవలసి వున్నది.

భూస్వామి యొక్క అనుమతిలేనిది రయితీభూమి అనుభవమునకు రయితుకువచ్చిన యెడల 45 వ సెక్షన్ ప్రకారము భూస్వామికి పన్ను చెల్లించవలసిన వాడుగా వున్నాడు.

భూస్వామివలన గాక అతనియొక్క యితర రయితుల వలన యితరవిధమున ఒకానొక రయితు అతని అధీన భూమిలో కొంతభాగమును పోగొట్టికొనినయెడల పన్ను చెల్లించక నిలువకూడదు. 34. క. 191.

నివేశనములలో చెట్లను పెంచబడినపుడు, ఆ నివేశనములు పన్ను చెల్లించతగినట్టి వ్యవసాయార్హమైన భూములు కావు. 29 మ. 81.

59 వ సెక్షన్‌లో వొడంబడిక ప్రకారముగాని ఆలాటిది పనితో నిర్ణయమైనవాడుక ప్రకారముగాని వాయిదాలుగా బాకీపడు పన్నును చెల్లించవలయును. ఆబాకీ చెల్లించనంతట 61 వ సెక్షన్ ప్రకారం ఆబాకీమీద వడ్డీకట్టబడును. ఈవడ్డీ సంవత్సరమునకు నూటికి 6 వంతున కట్టబడును.

భూస్వామి యొక్క పన్ను మూడు విధములుగా వసూలు చేసికొనవచ్చును:—

(1) వ్యాజ్యమువల్ల. (2) జప్తువల్ల. (3) అధీన భూమి యేలమువల్ల.

పన్ను, అధీనభూమిమీఁదను దాని ఫలితముమీఁదను మొదటిచార్జియై యుండును.

5. (1) రయితీ భూమియొక్క పన్నును దాని విషయములో వడ్డీయేదైన చేరవలసి యున్నయెడల అదియును, అధీన భూమి మీఁదనైనను అధీనభూమియొక్క ఫలితము మీఁదనైనను లేక అందలి యే భాగముమీఁదనైనను మొదటి చార్జియై యుండును ; అయినను, సదరు ఫలితముకోయఁబడిన యెడల, అది రయితుయొక్క సంరక్షణలోఁగాని అధీన మందుఁగాని ఉండవలెను, లేక అధీన భూమిమీఁదఁగాని కళ్లముమీఁదఁగాని ధాన్యమును నూర్చెడు స్థలమందుఁగాని లేక అట్టి మఱియొక చోటఁగాని, పొలములలోనైననుసరే యింటి ఆవరణమునకు లోపలనైనను సరే, ఉండవలెను.

(2) ఈ సెక్షనులో నుండునది యేదియు గవర్నమెంటు వారి హక్కును దేనినిగాని బాధించినట్లు ఎంచఁగూడదు.

నోట్సు:—రయితీ భూమియొక్క అర్థమునకు 3 (16) వ సెక్షన్‌నును చూడవలెను.

పన్నుయొక్క అర్థమునకు 3 (11) వ సెక్షన్‌నును చూడవలెను.

అధీనభూమి అనుపదముయొక్క అర్థమునకు 3 (3) వ సెక్షన్‌నును చూడవలయును.

రయితు అనుపదముయొక్క అర్థమునకు 3 (15) వ సెక్షన్‌నును చూడవలెను.

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 65 వ సెక్షన్‌నును అనుసరించిన్ని, నార్త్-వెస్టు ప్రావింససుయొక్క 119 (1) సెక్షన్‌లను అనుసరించిన్నివున్నది.

భూమియొక్క పన్నున్ను అందుకు యేర్పడినవడ్డీయున్ను వసూలు చేసికొనుటకు

(1) అధీనభూమి జామీనుగా యెంచబడును.

(2) ఆ అధీనభూమిమీదిగాని ఆ భూమియొక్క యేభాగముమీదిగాని ఫలితము జామీనుగా యెంచబడును.

ఆఫలితము కోయబడినయెడల,

(a) ఆఫలితము రైతు స్వాధీనములో వుండవలెను, లేదా

(b) అధీన భూమిమీదగాని వుండవలెను, లేదా

(c) కళ్లము మీదగాని వుండవలెను, లేదా

(d) నూర్చెడు స్థలము, అనగా ధాన్యమును నులిపెడు స్థలములోగాని వుండవలెను, లేదా

(e) ఈలాటి స్థలములయందుండవలెను.

ఈలాటి స్థలములు పొలములలో నైనను వుండవచ్చును, లేక, ఇంటి ఆవరణములో నైనను వుండవచ్చును.

'మొదటిచార్జి' అనుటవలన భూస్వామికి రయితు చెల్లించవలసిన పన్నువిషయములో మొదటి జబాబుదారి అని అర్థము.

'మొదటిచార్జి యైయుండును' అనుట వలన భూస్వామికి రయితు పన్ను బాకీవుండు నెడల, సివిల్ కోర్టువారుగాని తదితరులుగాని బాకీ పన్ను చెల్లించేవరకు ఈ ఫలితములమీద గాని, లేదా, అధీనభూమిమీదగాని, అమలు జరిపించకూడదు; అటు ఒకవేళ జరిపించినను పన్ను చెల్లుబడి అవుటవరకు ఆ అములు చెల్లదు. అటుపన్ను చెల్లించక అమలు జరిపించిన యెడల ఈ ఆక్టులోని షరతులప్రకారము క్రమము జరిపించుటకు యేలాటి అడ్డిన్ని వుండ చాలదు.

ఒక అధీనభూమిమీద రయితు కట్టిన యిల్లువుండిన యెడల, ఆ యిల్లుకూడ పన్నుకు జామీనైవుండును; భూమి వొకటే కాదు.

కొన్ని సెక్షన్ల నిమిత్తము "పన్ను" అనుమాటలో ప్రదేశపుపన్ను, సెస్సు, రుసుము, కంచెరుసుములు, మచిలిగుత్తలు, క్విట్రెంటు, జోడి, పొగుప్పు కూడచేరునని ఆక్టులో చెప్పబడి వున్నది. ఆబాబతు శిస్తులకు అన్వయించెడు సెక్షన్లలో యీ 5 వ సెక్షన్నును నమూదుపరచ నందువల్ల రయితిభూమి పైనకనిన ప్రదేశపు పన్నువగైరా పన్నులకు ప్రథమచార్జిగావుండదు.

పన్ను బాకీలేనపుడు పన్నుమీదవడ్డీకి అధీన భూమి ప్రథమచార్జి కానేరదు; 25క, 371.

ఒక రైతుయొక్క పట్టాభూమి తాలూకు అనేక భూములలో కొన్నిటిని అదేపట్టా తాలూకు యితర భూములమీద యేర్పడిన పన్ను అరియర్సుకుగాను భూస్వామి విక్రయించు టకు తగినవాడుగావున్నాడు. 2 మ. లా. జ. రి. 48.

ప్రత్యేక పట్టాలుగా వుండునెడల ఒక అధీనపు భూమిబాకీకిగాను మరియొక యధీనపు భూములు పూచీపడవు.

అధీన భూమిమీద పైరువుండువరకు ఆభూమినిగాని పైరునుగాని యెవరికేగాని రైతు విక్రయించినప్పటికి భూస్వామికిఅది ప్రథమచార్జి (పూచి) గావుండును. ఆలాటిపైరు పోగుచేయ గానే రయితుయొక్క స్వాధీనములో నుండునపుడు, ఆధీన భూమిలో వుండువరకున్ను, కళ్ల ములో వుండువరకున్ను, మాత్రము ప్రథమ చార్జిగావుండును.

ఈ యాక్టు జారీ అవుటకు పూర్వము, ఆభూమి తనఖా వగైరాలకు లోబడివుండినయె డలగాని లేదా 125 వ సెక్షను ప్రకారము భూస్వామియొక్క వ్రాత మూలమైన వొప్పుదల రయితు పుచ్చుకొని భూమిని తగాయిదాలకు (తనఖావగైరాలకు) వుంచినయెడలగాని అప్పుడు ఆభూమిమీది పన్ను ప్రథమచార్జి కాచాలదు.

అనేకులు భూస్వాములుగా నుండునెడల అందరికి ప్రథమచార్జి హక్కువుంటున్నది. అందులో భాగముగల అతను మాత్రము ప్రథమచార్జిని నిర్బంధించలేదు.

అధీన భూమివిషయములో రెండు ప్రథమచార్జీలు వుండచాలవు. స్వాధీనములో వుంచు కొనిన భూస్వామియే వాస్తవమైన ప్రథమచార్జిదారుగా వుంటాడు. 31, క. 550.

బాకీ పన్నుకుగాను పత్రము వ్రాయించుకొనినపుడు ఆ పత్రముమీద దావా చేయు భూస్వామికి చార్జికి హక్కువున్నదని చెప్పుటకు వీలులేదు. 33, క. 985.

డిక్రికాలమునకు భూస్వామిగావుండి తర్వాత తనయొక్క హక్కును యితరులకు విక్రయించుట వలన అటు విక్రయించిన భూస్వామికి చార్జియందుండు హక్కు పోచాలదు. అనగా డిక్రిప్రకారము అతను ప్రథమచార్జి అమలు జరుపవచ్చును. 33, క. 566.

పన్ను బాకీకిగాను కాబడిన డిక్రీకిగాక ఇతర బాకీకిగాను అధీనభూమి యేలము వేయ బడిన యెడల యేలము కాలమువరకు ఆభూమిమీద భూస్వామికి చెల్లించవలసిన బాకీకి లోబడి యేలము వేయబడును. 17, క. 307.

బాకీపడిన రెవిన్యూ సంవత్సరములోగా బాకీమొత్తమును చెల్లించనంతట అధీన భూ మినిగాని అందులోని భాగమునుగాని విక్రయించుటకు భూస్వామి దరఖాస్తు చేయువచ్చునని 111 వ సెక్షనులో చెప్పబడివున్నది.

రొక్కముగా వుండుపన్ను తాలూకు డిక్రి 201 సెక్షను ప్రకారము అమలుజరుపుటకు సివిల్ కోర్టువారికి పంపవచ్చును. రయితుతోటి పట్టా ముచ్చిలికాలు యిచ్చిపుచ్చుకోవడము జరుగుటవరకుగాని లేదా ఆలాటి పట్టా టెండరుచేయువరకుగాని లేదా న్యాయమైన పట్టా ముచ్చిలికాలు అమల్లోనుండువరకుగాని ప్రథమ చార్జిని అమలు జరిపి, అధీనభూమిని యేల మునకు తేవడమునకు భూస్వామికి వల్లపడదు.

అధీనభూమిమీది ఫలితము అని చెప్పుటవలన పోగుచేసి కుప్పవేయ తగ్గ ఫలము అని అర్థముకాని పోగుచెయ్యబడు ఫలములయొక్క వృక్షములని అర్థముకాదు. 1, నా. వె. ప్రా. హై. కో. రి. 53.

భూమిమీద హక్కువున్నంతకాలము ఈహక్కుసంగతిని తెలిసినతను ఫలముజోలికి పోకూడదు. దానిని కొనను కూడదు. డిక్రి అమలుకుగాను దానిని విక్రయించను కూడదు. అటుచేసినయెడల జప్తుచేయుటకు హక్కుగలతను నష్టములకు వ్యాజ్యము తెచ్చిన యెడల అందుకు లోబడుతున్నాడు. 2. అ. పీ. నో. 51.

సివిల్ కోర్టు డిక్రిని అనుసరించి అములుజరుపుటలో పైరును జప్తిచేయకుండుటకు ఈ సెక్షను ఆటంకపరచదు. జప్తుకాబడుటకు పూర్వముగాని తర్వాతగాని ఆలాటి కోర్టువారివలన జప్తుకాబడినను భూస్వామియొక్క హక్కుకంటె హెచ్చు హక్కును కోర్టు జప్తుదారుకు యివ్వజాలదు. జప్తుచేయుబాకీదారు తక్కువ తగాయిదాదారుగా వుంటున్నాడు. అటు జప్తుచేయించువాడు భూస్వామియొక్క బాకీనైనను చెల్లించవలయును, లేదా పన్ను తగా యిదా చెల్లించినతరువాత మిగిలినదానిని పుచ్చుకొనియుండవలయును.

జప్తుచేయనుద్దేశించిన ఆస్తి వ్యవసాయదారుయొక్క స్వాధీనములో వుండి వుండవలెను. భూస్వామియొక్క లిఖిత మూలకమైన వొప్పందలప్రకారము అధీనభూమిని లోపాయకారి రైతులకు అతుకుబడిచేశి వార్లదైయుండు ఫలమును జప్తుచేయుటకు దరఖాస్తు చేయకూడదు. పీ. రి. స్పెషెల్ X రూలింగు. 77.

ఈ సెక్షను యొక్క షరతులు అనుభవపు హక్కుగల రయితుల స్థితిగతులలో ముఖ్యమైన మార్పులను చేయబడి వున్నది. ప్రథమతః, ఈ సెక్షను పన్నుబాకీకిగాను వెడలగొట్టుట (ఇజెక్టుమెంటు) నుండి రయితులను కాపాడుచున్నది. రెండవది, అధీనభూమిమీద పన్నుకుగాను కాబడిన డిక్రీ అములు జరిపించుటలో ఆ అధీన భూములను విక్రయించవచ్చుననిన్ని ఆ అధీనభూమిమీది పన్ను ప్రథమ చార్జిగా వుండుననిన్ని అనగా ఆలాటి బాకీలకు (అరియర్సుకు) అధీన భూములు తనఖాగా భావించవలసి వున్నట్టు స్థిరపరచుచున్నది.

ప్రస్తుతపు చట్టములో అధీనభూమినిగాని అందులోని యేభాగమునుగాని ఏలమువేయబడినపుడు బాకీపడిన రయితు యేలము అయిన పిమ్మట 30 రోజులలో బాకీపయికమున్ను మరి కొన్ని కర్చులనున్ను చెల్లించినయెడల 131 వ సెక్షను ప్రకారము యేలమును రద్దుపరచి భూమిని జప్తు నుండి వదలించుకొనవచ్చును.

ఆఫీషియల్ అసైనికి పూర్తి హక్కు చెందిన ఇన్‌సాల్‌వెంటు రయితు యొక్క లోపాయకారి పన్నుబాకీకి (అరియర్సుకు) గాను, భూస్వామి డిక్రీనిపొందినాడు. ఆభూమియొక్క హక్కును ఆభూమియొక్క బాకీకిగాను విక్రయించుటకు వుత్తరువు కావలెనని భూస్వామి బెంగాల్ టెనెన్సీ ఆక్టు (1869 సం॥ నె 8 రు ఆక్టు) యొక్క 59, 60 సెక్షనుల ప్రకారము కోరిన సందర్భములో ఋణము మొత్తమును ఇన్‌సాల్‌మెంటు విచారణప్పుడు డిక్రీపొందిన తను రుజువుపరచవలసి వున్నదని అఫీషియల్ అసైనీ వాదించినాడు; గాని ఈ వాదమును తోశివేసి, తీర్పు ఋణస్తుని ఇన్‌సాల్‌వెన్‌సికి ముందుగాగాని లేదా తర్వాతగాని బాకీపడినప్పటికీ డిక్రీపొందినతను డిక్రీ అములును జరిగించుటకుగాను భూమిలోని హక్కును విక్రయించుటకు తగిన వాడనిన్ని తీర్పుచెప్పినారు, ఇ. లా. రి. 9, క. 855.

పన్ను (అరియర్సు) బాకీయొక్క డిక్రీకిగాక ఇతరమయిన డిక్రీ అములుచేయుటకుగాను అధీనభూమి యేలమువేయబడిన యెడల, యేలముకాలమపుడు ఆ అధీనభూమిమీద భూస్వామికి చెల్లించవలసివుండు బాకీకిలోబడి అధీనభూమి విక్రయించబడును. పన్ను విషయములో భూస్వామి ప్రథమ తనఖాదారువలెవుంటున్నాడు. (ఇ. లా. రి. 17, క. 301) కాబట్టి తనఖా డిక్రీని అమలు జరిపించుటకుగాను అధీనభూమి యేలమువేయగా కొనుక్కొన్న కాలమపుడు ఆ అధీనభూమిమీద కూడిన పన్ను బాకీ (అరియర్సు) చార్జికిలోబడి, డిక్రీని అమలు జరిగించి ఆ హక్కును యేలముకు తెచ్చుటలో భూస్వామి క్రమముజరిపించిన యెడల పన్ను చెల్లించుటకు యెంత బాధ్యతవుండునో ఆభావములో, కొన్నవాడు పుచ్చుకొనుచున్నాడు. (1 క. పీ. నో. 458.) హక్కును యేలముపడకుండ కాపాడుటకు ఆమొత్తమును అతను చెల్లించిన యెడల పూర్వపురయితుమీద చర్యపుచ్చుకొనుటకు వీలువుండదు. (1, క. పీ. నో. 458).

ఒక అధీనభూమిమీదనే యేర్పడినపన్ను బాకీకిగాను కాబడిన డిక్రీని అమలు జరుపుతూ దానినే యేలము వేయబడిన యెడల, పాత అరియర్సు (బాకీకి) కు యేలాటి బాధ్యత లేకనే కొన్నవారికి చెందుతున్నది.

• 5 వ సెక్షను ప్రకారము నిర్ణింపబడిన చార్జి తగాయిదాలు అక్కరలేకుండా అధీన భూమి యేలము వలన నిర్బంధించవలయును. ఏకారణమువల్లనేగాని పన్ను యొక్క డిక్రీకి అధీనభూమిని విక్రయించుటవలన అమలు జరుపనంతటగాని, లేక అమలు జరుపుటకు వీలు లేనంతటగాని, మరియొక విధమున దానిని నిర్బంధించుటకు వీలువుండదు.

పాతచట్టప్రకారము రయితులు పన్ను చెల్లించనంతట వెడలగొట్టబడుటకు (ఇజెక్టుచేయబడుటకు) లోబడివుండిరి. భూమిలో శాశ్వతమైన హక్కుగాని లేక ట్రాన్సుఫరుచేయు నటువంటి హక్కుగాని లేని భూమిని కాలుకుతీసికొనిన సాగుదార్లున్ను కాలుదార్లున్ను కూడ ఈప్రకారము లోబడివుండిరి. ప్రస్తుతపు చట్టప్రకారము ఆలాగున కాగు. పన్ను బాకీకిగాను అధీనభూమినిగాని లేదా అధీనభూమిలోని ఫలమునుగాని జప్తుచేసి విక్రయించవచ్చును.

భూస్వామి యొక్క స్వంతచర్యల వలన యితరులకు చెందినపుడు బాకీపడిన అధీన భూమిమీద చర్యపుచ్చుకొనుటనుండి భూస్వామి నిలుపబడినాడు. మొదటి ప్రతివాది అధీన భూమిని కలిగి రొక్కమునకు కాబడిన డిక్రీని అమలు చేయుటలో విక్రయించగా తానే కొని తర్వాత యితర ప్రతివాదులతో తీర్మానము చేసికొనినపుడు, ఆలాటి అరియర్సుకు క్రమముజరిగించుటలోని విక్రయములోకొనినతనికి వొక హక్కు కలుగజేయుచూ మొదటి ప్రతివాది యివ్వతగ్గ బాకీపడిన అరియర్సుపన్నుకు సదరు అధీన భూమిమీద క్రమము జరుప కూడదు. భూస్వామి వద్దనుండి విక్రయధనమును విక్రయమునకు కొనినవాడు రీఫండు పొందవలయును.

ఈ సెక్షనులో నుండు అధీన భూమియనుట వలన అధీన భూమియొక్క పూర్తి అయిన భూఖండము లేక ఖండములు అని అర్థముగాని ఆ ఖండము లేక ఖండములలోని విభాగము కాని భాగమును చేర్చుకొనజాలదు.

ఒక భూమిని అనుభవించుతూ వుండినపుడు రయితు బాకీపడు పన్నులకుగాను భూస్వామి డిక్రీపొంది పిదప మరివకరికి ఆస్తిని భూస్వామి ట్రాన్సుఫరుచేయగా భూమిలో తనకుండిన హక్కును భూస్వామి నిర్బంధించుటకు ఆలాటి ట్రాన్సుఫరు ఆటంకముచేయజాలదు. తగాయిదా చేయబడిన పన్ను యేకాలమునకు కూడుకొన్నదో ఆకాలమునకు వారిరువురికి భూస్వామి, రయితు బాధ్యతలువుండెననిన్ని ఆకాలములో భూస్వామిగా అతను వున్నందుకు హక్కునుబట్టి అతనికి డిక్రీకాబడినది గనుక భూమిమీద అది చార్జిగావున్నది. ఏభూమియొక్క విక్రయమునకు డిక్రీ పొందబడినదో అది టెనెన్సీ ఆక్టుయొక్క షరతులు ప్రకారము డిక్రీ అమలు జరుపకుండవుండుటకు వాదించను అనుకూలము లేదు. ఇ. లా. రి. 26, క. 750.

హిందూ వితంతు మీద పన్ను (అరియర్సు) బాకీకిగాను పొందబడిన డిక్రీలు ఆమె చనిపోయినతర్వాత అమల్లోకి తెచ్చినపుడు, అలాటి డిక్రీలు స్వంత ఋణముగాక యితర విధమైన ఋణముగా భావించి దానిని చెల్లించుటకు వితంతువదలిన ఆస్తిమీదనే నిర్బంధించి చర్య పుచ్చుకోవలసిన బాబతు అయినట్లు, యెంచి ఆమె జీవిత కాలము వరకు హక్కు కలిగి ఆమె తదనంతరము దగ్గిరి వారసులకు చెందతగ్గ ఆమె తండ్రి ఆస్తిమీద అమలుజరిపించుటకు హక్కు లేనట్టు అభిప్రాయపడకూడదు. ఇ. లా. రి. 16, క. 511.

రయితుయొక్క ఆధీనభూమిని భూస్వామి తనఖాకువుంచుకున్న యెడల, తన తనఖా వలోబడి ఆ ఆధీన భూమిని విక్రయమునకు తేకూడదు. 1, క. పీ. నో. 80.

తీర్పు ఋణస్థుడు వ్యవసాయదారుగా వున్నప్పుడు వ్యవసాయమునకు అతనికి కావలసిన పనిముట్లును వ్యవసాయముచేత జీవనమును సంపాదించుకొనుటకయి అతనికి కావలసి వుండునని కోర్టువారికి తోచునట్టి పశువులను, విత్తనపుగింజలను, సివిల్ ప్రోశీజరు కోడ్డుయొక్క 266 (b) సెక్షనును అనుసరించి డిక్రి అమలు నిమిత్తము జప్తుచేసి విక్రయించుట నుండి మినహాయింపు కాబడియున్నది. అయితే అతనివలన ఆక్రమించుకొనబడివుండు యితర కట్టడములున్ను సాధారణమైన డిక్రీలను అమలు చేయుటలో జప్తు లేక యేలము వేయుటనుండి సివిల్ ప్రోశీజరు కోడ్డు 266 వ సెక్షన్ (c) క్లాజుప్రకారము మినహాయింపు కాబడినను పన్ను బాకీకిగాను కాబడిన డిక్రీలను అమల్ జరుపుటలో జప్తుచేసి విక్రయించవచ్చును. (సివిల్ ప్రోశీజరు కోడ్డులో 266వ సెక్షన్‌లోని షరా తాలూకు(a)చూడవలయును.

2 వ సబ్ సెక్షన్:— దీనిని 1864 వ సంవత్సరపు II రు రివిన్యూ వసూలి అక్టుయొక్క రెండవ సెక్షన్‌తోటి సంప్రతించవలయును.

రయితీ భూమి యందు అనుభవపు హక్కు.

6. (1) ఈయాక్టుయొక్క నిబంధనలకులోఁబడి, ఒకభూస్వామియొక్క యెస్టేటులో నుండెడు పాతబంజరు కానట్టి రయితీభూమిని ప్రస్తుతము తన యధీనమం దుంచుకొని యుండు లేక యిఁక మీఁద సదరు భూస్వామిచే స్వాధీనమును పొందు ప్రతి రయితును తన అధీన భూమి యందు శాశ్వతమైన అనుభవపు హక్కు కలిగియుండును ; కాని, యీ యాక్టు ప్రారంభ మగుటకు పూర్వము పాతబంజరుగా నుండునట్టి భూమి విషయములో సంపాదించి యుండఁగల శాశ్వతమైన అనుభవపు హక్కును దేనిని గాని ఈ సెక్షనులో నుండునది యేదియు భాధింపదు.

(2) శాశ్వతమైన అనుభవపు హక్కుగల రయితు ఉంచుకొని యుండిన భూమి విడిచి పెట్టఁబడినప్పుడుగాని వదలి వేయఁబడి నప్పుడుగాని, లేక, 8 వ సెక్షనుయొక్క (4) వ సబ్ సెక్షనుక్రిందను 8 వ సెక్షనులోని మినహాయింపు క్రిందను వచ్చు సంగతులలో తప్ప, భూస్వామియొక్క స్వాధీనములోనికి వచ్చినప్పుడుగాని, అది అట్లు విడిచి పెట్టఁబడిన వదలివేయఁబడిన లేక స్వాధీనములోనికి నచ్చిన తేదినుండి పది సంవత్సరముల కాలములోఁగా దానిని భూస్వామి ఏమనుష్యునకైన స్వాధీనము చేసినయెడల, అట్లు స్వాధీనము చేయఁబడిన మనుష్యుఁడు దానియందు శాశ్వతమైన అనుభవపు హక్కు కలిగియుండును.

వివరణము.—పాతబంజరు కానట్టి రయితీభూమిని అనుభవించుచున్నట్టి యేమనుష్యుని వద్దనైన 45 వ సెక్షను ననుసరించి పైకమేదైనను పుచ్చుకొనినట్టి లేక రాఁబట్టుకొనినట్టి ప్రతి భూస్వామియును, ఆ పైకమును గాని అది ఒకటికంటె ఎక్కువ వాయిదాలుగా నున్నయెడల మొదటి వాయిదా పైకమునుగాని పుచ్చుకొన్న లేక రాఁబట్టుకొన్న తేదినుండి రెండు సంవత్సరములలోఁగా అట్టి మనుష్యునిమీఁద (ఇజెక్టుమెంటుకు) వెడలఁగొట్టుటకు కలెక్టరునెదుట వ్యాజ్యము తెచ్చిననే తప్ప, అతఁడు అట్టి మనుష్యునికి తద్వారా స్వాధీనము కలుగఁజేసినట్లు గ్రహింపఁబడును.

(3) ఏ రయితునయిన అనాది బంజరునందు చేరనిచ్చినవుడు, భూస్వామి దానిని తాము ఉభయులు ఒప్పుకొనునట్టి షరతులమీఁద విడుచుట చట్టపు సమ్మతమై యుండును ; కాని అట్లు చేర నిచ్చుటవల్లనే, ఆ ప్రకారము విడిచిన భూమియందు అట్లుచేర నిచ్చిన రయితుకు శాశ్వతమైన అనుభవపు హక్కు కలుగదు : అయినను, ఎస్టేటుయొక్క బంజరు భూమియందు రయితులకు చట్టమును బట్టిగాని ఆచారమును బట్టిగాని ఉండఁగల ప్రత్యేకమైన హక్కులను వేనిని ఈ సబ్ సెక్షను బాధింపదు.

(4) పశువులను మేపికొనుటకయిన కరారునుబట్టి బంజరు భూమియందు చేరనిచ్చుట; భూస్వామి వాస్తవముగా అడవికిఁగాను అని సద్భావముతో నిలిపియుంచినట్టి భూమియందు వ్యవసాయ సంబంధమయిన పైర్లను తత్కాలమందు పెట్టుకొనుటకుఁగాను ఒక కరారునుబట్టి చేరనిచ్చుట, —వీని వల్లనే అట్లు చేరనిచ్చిన మనుష్యునికి శాశ్వతమైన అనుభవపుహక్కు కలుగదు.

(5) భూస్వామి తన సొంత నౌకర్లద్వారా లేక కూలివాండ్రద్వారా బంజరుభూమిని వ్యవసాయ యోగ్యముగా చేసి యున్నపుడు, అతఁడు అట్లు వ్యవసాయ యోగ్యముగా చేసినతర్వాత మొదటి దఫా సాగుబడిచేసిన తేది నుండి ముప్పది సంవత్సరముల కాలములో సదరుభూమి విషయములో ఏ మనుష్యుఁడుగాని శాశ్వతమైన అనుభవపుహక్కు పొందకుండునట్లు వ్రాఁత మూలమైన కరారు ద్వారా ఆటంక పఱుపవచ్చును.

(6) ఇజారాదారుఁడుగాఁ లేక పన్నుతాలూకు కౌలుదారుఁడుగా భూమిని కలిగియున్న మనుష్యుఁడు, అట్లు దాని కలిగి యుండు కాలమందు, సదరు ఇజారాలో లేక కౌలులో చేరియుండెడి యే భూమి యందయినను, దాయముద్వారా లేక మరణశాసనముద్వారా తప్ప, వేఱువిధముగ అనుభవపు హక్కును పొందనేరఁడు.

వివరణము.—భూమియందు అనుభవపుహక్కు గల మనుష్యుఁడు, తర్వాత ఆ భూమియందు భూస్వామిగా బాధ్యత పొందుటవలనఁగాని, లేక ఆ భూమిని ఇజారాకు లేక కౌలుకు పెట్టుకొనుట వలనఁగాని, సదరు అనుభవపు హక్కును పోఁగొట్టుకొనఁడు.

నోటుస్:—భూస్వామి అనుమాటకు అర్థమునకు 3 (5) సెక్షనును చూడవలెను.

ఎస్టేటు	,,	3 (2)	,,
పాత బంజరు	,,	3 (7)	,,
రయితీ భూమి	,,	3 (16)	,,
అధీన భూమి	,,	3 (4)	,,
వ్యవసాయ సంబంధమైన	,,	3 (1)	,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి అక్టుయొక్క 22 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను వలన పాత బంజరుకాని రయితీ భూములలో రయితులకు శాశ్వితమైన అనుభవపు హక్కు యిచ్చినట్లు యేర్పడుచున్నది.

(1) ప్రస్తుతము అనగా ఈ అక్టు అమల్లోకి వచ్చేటప్పటికి రయితు అధీనములోనుండు రయితీ భూములలోనున్ను, ముందు రయితు అధీనమునకువచ్చునటువంటిన్ని రయితీ భూములలోనున్న రయితుకు శాశ్వితమైన అనుభవపు హక్కు యివ్వబడివున్నది.

మరియు యేలాటి భూములలో రయితులకు అనుభవపు హక్కు కలదిన్ని, ఏలాటి కేసులలో అనుభవపు హక్కు కలగనిదిన్ని ఈ క్రిందవివరించడమైనది.

అనుభవపు హక్కు వచ్చు కేసులు.	అనుభవపు హక్కు లభించని కేసులు.
1. ప్రస్తుతము రయితు అధీనమందుండు రయితీ భూములలో రయితుకు శాశ్వతమైన అనుభవపు హక్కు కలదు.	1. అనాది బంజరునందు భూస్వామి ఒక రయితును చేరనిచ్చినపుడు యొడంబడికలను అనుసరించి వుభయులు నడుచుకొనుటకు వొప్పుకొనిరో ఆ షరతుల ప్రకారము నడచుకొనుటయే చట్టమునకు అనుగుణ్యమైనది. అలాటి రైతుకు శాశ్వతమైన అనుభవపు హక్కు కలుగదు. అయితే చట్టప్రకారముగాని ఆచారముబట్టిగాని ప్రత్యేక హక్కులకు యిందువల్ల యేలాటి భంగములేదు.
2. ముందు అధీనమునకు రాబోవు రయితీ భూములలో రయితులకు శాశ్వితమైన అనుభవపు హక్కు రాగలదు.	2. బంజరు భూమిలో పశువులను మేపుకొనుటకు వుండు కరారును బట్టి ఒకనిని చేరనిచ్చినపుడు అటు చేరనిచ్చినతనికి శాశ్వితమైన అనుభవపు హక్కు లేదు.
3. శాశ్వితమైన అనుభవపు హక్కు గల భూమిని విడిచిపెట్టబడినపుడు గాని లేక వదలివేయబడినపుడు గాని అట్లు విడిచి పెట్టబడిన లేక వదలివేయబడిన తారీఖులగాయతు 10 సంవత్సరముల లోపల భూస్వామి మరియొక మనుష్యునకు ఆభూమిని స్వాధీనము చేసిన యెడల అప్పుడే ఆ ఆసామికి శాశ్వితమైన అనుభవపు హక్కు వచ్చుచున్నది.	3. వాస్తవముగా అడవికి గాను సద్భావముతో భూస్వామివలన రిజర్వు చేయబడిన భూమి యందు (అనఁగా) ఫారెస్టు రిజర్వునందు) వ్యవసాయ సంబంధమైన పైర్లను టెంపరెరిగా అనగా హంగామిగా (కొంతకాలము) పెట్టుటకు చేసికొనిన వొడంబడికె ననుసరించి చేరనిచ్చిన మనుష్యునకు శాశ్వితమైన అనుభవపు హక్కు రాజాలదు.
4. 8 వ సెక్షన్ 4 వ సబ్ సెక్షన్ ప్రకారము, పన్ను బాకీకి జరిగిన విక్రయముగాక ఇతరవిధమున భూస్వామికి విక్రయము కాబడిన యెడల గాని లేదా వారసత్వముద్వారా లభ్యమైన సంగతులలో తప్ప తక్కిన విధమున భూమి భూస్వామి స్వాధీనమైనపుడు అటు స్వాధీనమైన 10 సంవత్సరముల లోపల ఒక మనుష్యుని స్వాధీనము చేసినయెడల అప్పుడే శాశ్వితమైన అనుభవపు హక్కు పొందివుండును.	4. భూస్వామి తనస్వంత నవుకర్ల వల్లగాని కూలివాండ్రవల్లగాని బంజరు భూమిని నాకీర్దు (వ్యవసాయ యోగ్యముగా) చేసికొనినపుడు అలాగు నాకీర్దు చేసికొనిన, తరువాత మొదటి దఫా సాగుబడి చేసినప్పటి నుండి 30 సంవత్సరముల వరకు ఏమనిషి నైనను శాశ్వతమైన అనుభవపు హక్కును

5. 8 వ సెక్షన్ యొక్క మినహాయింపు ప్రకారము కుడివారపు బాధ్యత ఇనాందారుకు చేరినపుడు ఆలాటిభూమి యెస్టేటు అని చెప్పబడదు. ఆలాటి భూమికి యీ యాక్టు అన్వయించదు.

6. 45 వ సెక్షన్ ప్రకారము పైకము దేనినైనను పుచ్చుకొనినపుడు లేక రాబట్టుకొనినపుడు ఆలాటి పాతబంజరు కాని రయితీభూమిని ఆలాటిమనిషి స్వాధీనము చేసినట్టు భావము, ఆలాటి భావమును పోగొట్టుటకు భూస్వామి పైకమును రాబట్టుకొనిన లేక పైకము అనేక పర్యాయములుగా రాబట్టుకొనినపుడు అలాగు మొదట రాబట్టుకొనిన తారీఖులగాయితు రెండు సంవత్సరముల లోపల ఆలాగు ఆక్రమించుకొనిన మనిషిని వెడలగొట్టుటకు కలెక్టరు యెదుట వ్యాజ్యెము (దావా) ను తేవలయును.

పొందకుండ వ్రాతమూలమైన యొడంబడికవలన అపవచ్చును, అనగా 30 సంవత్సరముల వరకు ఆలాటి భూమిలో భూస్వామి యిష్టానుసారము చేసికొనుటకు హక్కు కలదు.

5. ఇజారాలో నుండు భూముల విషయములో ఇజారా అముల్లోనుండువరకు. వారసత్వము ద్వారాగాని మరణశాసనము ద్వారాగాని తప్ప ఆ భూమిలో ఇజారాదారుకు అనుభవపు హక్కు రానేరదు.

6. పన్నుతాలూకు కౌలుదారునకు కూడ, ఇజారాదారువలెనే అనుభవపు హక్కు రానేరదు.

7. అనుభవపు హక్కుగల మనుష్యుడు తర్వాత భూస్వామిగా రావడము వల్లగాని, భూమిని యిజారాకు గాని కౌలుకుగాని పొందుటవలన అదివరలో అతనికి వుండు అనుభవపు హక్కును పోగొట్టుకొనడు.

5 వ సబ్ సెక్షను:—ఇది బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 2 వ ప్రొవైజోను అనుసరించి వున్నది.

ఎవరు అనుభవపు హక్కుపొందవచ్చును.—రైతులవలననే అనుభవపు హక్కు పొందవలయును. వ్యవసాయపనుల నిమిత్తము రయితీ భూమిని ఎస్టేటులో వుంచుకొనువాడు రయితు అనబడును. ఒకానొక రయితువలననే అనుభవపు హక్కు పొందతగ్గదిగాని ఆ అనుభవపు హక్కులను పొందు విషయములో “సంఘముల” కు గాని “వ్యాపారపొత్తు” లకుగాని ఆ హక్కులేదు, యేలననగా వాటికి సంఘముగా చేరిన లేక చట్ట ప్రకారము అయిన స్తితిలేదు.

నౌఖరీకి బదులుగా భూమిని అనుభవించు నతను “పన్ను” చెల్లించడములేదు, గనుక రయితు కాడు, అతను వుంచుకొన్న భూమి రైతీభూమి కాదు. అలాటి అతను ఆధీన భూమిలో అనుభవపు హక్కును పొందలేడు.

స్వాధీనమును పొందు.—అనుభవపు హక్కును పొందుటకు రయితు భూస్వామివలన స్వాధీనము పొంది యివ్వబడివుండవలయును. అక్రమ ప్రవేశము చేసినవాడు ఆలాటి హక్కును పొందజాలడు. 14, క. 67.

మోసముగా స్వాధీనమును పొంది ఆలాగే జరుగడము అనుభవపు హక్కును యిచ్చునంతట స్వాధీనము అని అనిపించుకొనదు. 9, వీ. 8. 449.

రైతీభూమియొక్క స్వాధీనమునకు చేర్చుకొనబడిన రయితు “అతనియొక్క ఆధీన భూమిలో” శాశ్వితపు అనుభవపు హక్కును కలిగివుండును. రయితు అతనికి మొదట వుండిన ఆధీన భూమిలో అనుభవపు హక్కును పొందివుండినయెడల, అతనియొక్క ఆధీన భూమికి చేరబడిన భూమిలో కూడ అతనికి అనుభవపు హక్కువచ్చును. 21, క. 233.

పైప్రకారము రాబడిన అనుభవపు హక్కు 10 వ సెక్షన్ ప్రకారము వంశపారంపర్యముగా పొందవచ్చుననుటయే గాక విక్రయమువల్లగాని దానమువల్లగాని లేకయితర విధమునగాని ట్రాన్సుఫరుచేయవచ్చును.

46 సెక్షను ప్రకారం పాతబంజరులో అనుభవపు హక్కును పొందవచ్చును; గాని భూస్వామియొక్క స్వంతభూమిలో ఆలాటి హక్కు పొందజాలడు. (181 సెక్షను.)

1 టి సబ్ సెక్షను ఒకటే నిర్ణయమైన పన్ను ప్రకారము అనాదిగా భూమినిస్వాధీనమందుంచుకొని యుండుటవల్ల ములుగాని హక్కువున్నదని యెంచుటకు ఊహను కలుగజేయును గాని గానీ హక్కుమీద రయితు అనుభవించుచున్నట్టు యెదురు కక్షీవార్లు రుజువుపరచవలయును. 30, మ. 528.

2 వ సబ్ సెక్షను.—ఈ సెక్షన్ వలన వుద్దేశించబడిన “విడిచిపెట్టడము” 149 సెక్షను ప్రకారం వుండవలయును. భూమి విడిచి పెట్టబడినతర్వాత 10 సంవత్సరముల వరకు యెవరికేగాని ఆభూమిని అనుకుబడి చెయ్యనియెడల ఆలాటిభూమి 3 సెక్షను 7వ క్లాజు యొక్క 2 వ సబ్ క్లాజు ప్రకారము పాతబంజరనిపించుకొనును. రెండవ సబ్ సెక్షన్ యొక్క వివరణములో ఉద్దేశించబడిన ఇజెక్టు మెంటు దావా కలెక్టరు యెదుట దాఖలు చెయ్యవలయును. పన్నుపుచ్చుకోవడము రీత్యా ఆధీనమును ఒప్పుకొనంతట 163 సెక్షన్ ప్రకారము దావా సివిల్ కోర్టు దాఖలు చెయ్యవలయును.

3 వ సబ్ సెక్షను—46 సెక్షన్ ప్రకారము పాతబంజరులో అనుభవపు హక్కును పొందవచ్చును ఆలాటిహక్కు పొందడము కంట్రాక్టు (కరారు) వల్లతప్పించబడదు. 188 వ సెక్షన్ చూడుము.

అప్పీలు—ఇజెక్టు మెంటు వ్యాజ్యములలో కాబడిన డిక్రీలమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీల్లు చేయవలయును. షెడ్యూలు, A భాగములో లో నెం. 1 రు,

గనులుత్రవ్వు హక్కులను నిలుపుకొనుట.

7. రయితీ భూమి యొక్క స్వాధీనమును ఏ మనుష్యుని కయినను కలుగఁ జేయునప్పుడు గనులు త్రవ్వు హక్కులను నిలుపుకొనుటకు భూస్వామికిఁ గల యే హక్కు నయినను ఈ యాక్టులో నుండునదేదియు బాధింపదు.

నోట్సు:—రయితిభూమి అనుమాటకు అర్థము 3 (16) సెక్షనులో చూడవలయును
భూస్వామి. ,, ,, 3 (5) ,, ,,

గనులు త్రవ్వువిషయములో భూస్వామి అతనియిష్టానుసారము రయితీ భూమిని యిచ్చివేయుటకు పూర్వము రయితుతో యొడంబడికను చేసికొనవచ్చును.

అనుభవపుహక్కు ఐక్యమవుట.

8. (1) ఈ యాక్టుయొక్క ప్రారంభమునకు ముందుగాని వెనుకగాని యెప్పుడయినను అధీనభూమియందలి యే నేలవిషయములో నయినను భూస్వామికిని అనుభవపు హక్కుగల రయితుకును ఉండు యావత్తు బాధ్యతలు ట్రాన్స్ఫరువలనఁగాని ఉత్తరవారసత్వమువలనగాని, వేఱువిధమునఁగాని ఒకనియందే చేరినపుడు, అట్టిమనుష్యుడు ఆభూమిని రయితుగా పెట్టుకొనియుండుటకు హక్కును కలిగియుండఁడుగాని దానిని అతఁడు భూస్వామిగా పెట్టుకోవలెను ; కాని యీ సబ్ సెక్షనులో నుండునది యేదియు మూఁడవ మనుష్యునికి ఎవనికైనను గల హక్కులను బాధింపదు.

(2) ఈ యాక్టు యొక్క ప్రారంభమునకు ముందుగాని వెనుకగాని యెప్పుడయినను, ఏ భూమియందైనను గల అనుభవపు హక్కు, సగరుభూమి విషయములో భూస్వామిగా ఉమ్మడి బాధ్యత గల మనుష్యునికి ట్రాన్స్ఫరు చేయఁబడినపుడు, అతఁడు తన ఉమ్మడి భూస్వాములకు అప్పుడప్పుడు చెల్లింపవలసిన పన్ను తాలూకు భాగములను వారికి చెల్లింపవలసిన వాఁడై ఆభూమిని పెట్టుకోవలయును ; మఱియు అట్లు ట్రాన్స్ఫరు పొందినవాఁడు ఆ భూమిని మూఁడవ మనుష్యున కెవనికైన విడిచినయెడల, అట్టి మూఁడవ మనుష్యుఁడు ఆ భూమి విషయములో అనుభవపు హక్కుగల రయితుగా ఎన్నఁబడును.

(3) సబ్ సెక్షన్లు (1), (2)ను బట్టి అనుభవపుహక్కు ఐక్యమగుటచే రయితీ భూమి సొంత భూమిగా మాఱఁజాలదు.

(4) అధీన భూమియందు రయితుకుఁ గల బాధ్యతయైనది, యీ యాక్టు జారీయగుటకు పూర్వము, పన్ను బాకీకిఁగాను జరిగిన విక్రయములో కాకుండ వేఱువిధముగా, విలువ గల ప్రతి ఫలమునకు భూస్వామికి ట్రాన్స్ఫరుద్వారా చెందినట్టి లేక దాయముద్వారా చెందినట్టి సంగతులలో, భూస్వామి అట్టి భూమియొక్క స్వాధీనమునందు ఏమనుష్యునైన, తాము ఉభయులు ఒప్పుకొనునట్టి షరతులమీఁద, చేరనిచ్చుటకు ఈ యాక్టు జారీయైనది మొదలు పండ్రెండు సంవత్సరముల కాలమువఱకు అతనికి హక్కు ఉండును ; అట్లు చేర్పఁబడిన మనుష్యుఁడు అట్టి కాలమందు 46 వ సెక్షనుయొక్క నిబంధనలలో చెప్పియున్న ప్రయోజనమునకు అర్హుఁడు కాఁడు.

అట్టి బాధ్యతయైనది, యీ యాక్టు జారీయైనతర్వాత భూస్వామికి దాయముద్వారా చెందెడి సంగతులలో, భూస్వామి అది యేహక్కునతాను ఉత్తర వారసు అయిన తేదినుండి పండ్రెండు సంవత్సరముల కాలమువఱకు కలిగియుండును.

మినహాయింపు.— ఈ సెక్షనులో ఏమి చెప్పియున్నను నిమిత్తము లేకుండ, 3 వ సెక్షను యొక్క (2) వ సబ్ సెక్షనిలోని (d) క్లాజుకు లోఁబడినట్టి ఒక యెస్టేటులో చేరి యుండెడి యే భూమియందయినను గల కుడివారపు బాధ్యత ఈ యాక్టు ప్రారంభమగుటకు పూర్వముగాని తర్వాతఁగాని ఇనాందారుఁడు పొందియున్నపుడు లేక పొందినపుడు, అట్టి భూమి ఆ యెస్టేటు యొక్క భాగముగా నుండక నిలిచిపోవును.

నోట్సు:—భూస్వామి అనుమాటకు అర్థము 3 (5) సెక్షనులో చూడవలయును.

అనుభవపు హక్కుగల రయితు	,,	,,	3 (6)	,,	,,
అధీనభూమి	,,	,,	3 (3)	,,	,,
రయితు	,,	,,	3 (15)	,,	,,
చెల్లింపవలసిన	,,	,,	3 (8)	,,	,,
రయితీభూమి	,,	,,	3 (16)	,,	,,
సొంతభూమి	,,	,,	3 (10)	,,	,,
పన్ను	,,	,,	3 (11)	,,	,,
యెస్టేటు	,,	,,	3 (2)	,,	,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 22 వ సెక్షనును అనుసరించియున్నది.

ఈ సెక్షనులో యేలాటి సందర్భములలో శాశ్వతమైన అనుభవపు హక్కు ఐక్యమవునో ఆవివరములను తెలియపరచివున్నది.

అనుభవపు హక్కుగల రైతు యొక్క ఆధీనభూమిలో యేభాగమైనను భూస్వామికి, ట్రాన్సుఫరు వల్లగాని, ఉత్తర వారసత్వము వలనగాని యితర విధమునకుగాని భూస్వామికి చెందినయెడలగాని, ఆలాటి భూమియొక్క భూస్వామిహక్కు పైకారణములవల్ల రయితుకు చెందినయెడలగాని యెవరికి ఆలాటి భూమి చెందుతున్నదో అతను భూస్వామిగా వున్నాడు గాని రైతుకాడు. ఆలాటి భూమిని అతుకుబడి చేసిన యెడల మరియొక రైతుకు అనుభవపు హక్కు వచ్చును.

అనేక భూస్వాములుండునెడల అందులో యెవరికైనను కొందరికి మాత్రము ఒక భూమిలోని అనుభవపుహక్కు ట్రాన్సుఫరు కాబడు నెడల ఆలాగు ట్రాన్సుఫరుపొందినతనుతక్కిన వారికి యివ్వవలశినపన్ను విషయములో రయితు వంటివాడు. ఆలాగు ట్రాన్సుఫరు పొందిన భాగరి యితరులకు ఆ భూమిని అతుకుబడి చేసినయెడల అటుక్రొత్తగా అతుకుబడి కాబడినతడు అనుభవపు హక్కుగల రయితు అని అనిపించుకొనును.

పై రెండువిధములుగా ఒక భూమిలోని అనుభవపుహక్కు భూస్వామికి చెందినపుడు ఆలాటి భూమి సొంతభూమిగా మారనేరదు.

ఆధీన భూమిలోనిహక్కు పన్ను యేలములో గాక యితరవిధమున అనగా క్రయమునకు కొనుటవల్లగాని, లేదా వారసత్వము వలనగాని భూస్వామికి చెందినపుడు అతనికి ఈ ఆక్టు అమల్లోకి వచ్చిన తర్వాత 12 సంవత్సరముల వరకు అతని యిష్టానుసారము రయితుకు అతుకుబడి చేయవచ్చును. ఆ 12 సంవత్సరములలోగా 46వ సెక్షనుప్రకారము వుండులాభమును ఆరయితు పొందజాలడు.

ఈ ఆక్టు అమల్లోకి వచ్చిన తరువాత ఆలాటి హక్కు వారసత్వముద్వారా లభ్యమైనపుడు కూడ అటువారసత్వముద్వారా లభ్యమైన తారీఖు లాగాయతు 12 సంవత్సరముల వరకు భూస్వామికి అదే హక్కువుండును.

అనగా పై రెండు కేసులలోను భూస్వామి అతని యిష్టానుసారం యీభూమిని హక్కు లభ్యమైన 12 సంవత్సరములవరకు అతుకుబడి చేసికొనవచ్చును. ఆక్టుకు పూర్వము విక్రయము, వారసత్వమువల్ల లభ్యమైవుండవలెను. ఆక్టు అమల్లోకి వచ్చిన తరువాత వారసత్వమే వుండవలయును. క్రయమునకుకొన్న యెడల అది వుపయోగములేదు.

రయితు భూస్వామియొక్క హక్కును పొందినప్పటికి గాని, లేదా భూస్వామిరయితుయొక్క హక్కును పొందినప్పటికిగాని ఐక్యమగుతున్నది. మూడవమనిషిపేర బినామిగా ఆధీనపు భూమిని భూస్వామి కొన్నప్పటికి కూడను ఐక్యమువున్నది. 12 క. 82.

ఈ సెక్షనులో "అట్టిమనుష్యుడు ......యుండడుగాని" అని వున్నది. అందువల్లనే టెనెన్సి సంపూర్ణముగానిలిచి పోచాలదు. ఆధీనభూమి వుండక నిలిచిపోవునని అర్థముచేయకూడదు. అనుభవపు హక్కు లేకనే ఆధీనపు భూమి జారీలోవుంటున్నది. అందువల్ల ఆధీన భూమిని యెవరికైనను ట్రాన్సుఫరుచేసినయెడల అతను అందులో అనుభవపు హక్కును పొందుచున్నాడు. 24, క. 521, 24, క. 143; 27, క. 473.

ప్రొప్రయిటరుగా హక్కుకలిగిన తనికి అనుభవపు హక్కు ట్రాన్సుఫరు చేసినపుడు ఆధీనభూమివుండకుండ నిలిచిపోదుగాని, అనుభవపు హక్కు అంత్యమవుచున్నది. 32 క. 386 (నిండుకోర్టుతీర్పు).

ఈ సెక్షనులో చెప్పబడిన మూడవమనిష్యుడు ట్రాన్సుఫరుచేయువాడు, ట్రాన్సుఫరు పొందువాడుగాక హక్కు కలిగిన ప్రతి ఒక్కడినిన్ని చేర్చుకొనుచున్నది. 21 క. 869. అందులోని హక్కులు చెల్లతగ్గ హక్కులుగా వుండవలయును. 28 క. 208. పన్ను బాకీ వుండినపుడు కాబడు విక్రయములో అనుభవపు ఆధీనభూమిని కొనుటకున్ను, ఖానిగి (సొంత) విక్రయమువల్ల ఒక అనుభవపు ఆధీనపు భూమిని పొందుటకున్ను వుండు భేదమును కనిపెట్టవలయును. సొంత విక్రయములో పొందినపుడు అనుభవపు హక్కుదారుడు కలిగిన హక్కు కంటె హెచ్చు హక్కును కొన్నవాడు కోరలేడు 34 క. 104.

రైతుయొక్క అనుభవపు అధీనభూమిని జాయింటు భాగరైన భూస్వామి కొనుగొనుటయొక్క ఫలము యేమనగా టెనెన్సిహక్కు అందువల్ల సంపూర్ణముగా అంత్యము కాదుగాని, ఆ అధీనభూమిలోని అనుభవపు హక్కు మాత్రము అంత్యమగును. 9 క, పీం నో. 249.

ఒకడు ఒకటే సమయమందు భూస్వామిగాను రయితుగాను వుండడు.

అనుభవపు హక్కు గల అధీనభూమి భూస్వామిపొందిన యెడల ఆహక్కు పోతున్నదిగాని భూమిపోచాలదు. అనగా అనుభవపు హక్కు లేకనే అధీనభూమి అయివున్నది. 24 క. 521.

రయితును వెడలఁగొట్టుటకు భూస్వామికిహక్కు.

9. భూస్వామిగా నుండుటనుబట్టి యే భూస్వామికయినను, రయితును వాని అధీనభూమినుండిగాని దానిలో నే భాగమందుండి గాని యీ యాక్టు నిబంధనల ననుసరించి తప్ప వేఱు విధముగా వెడలఁగొట్టుట హక్కు లేదు.

నోట్సు:—భూస్వామి యిందుకు అర్థము 3 (5) లో చూడవలయును.

రయితు „ „ 3 (15) „

ఆధీనభూమి „ „ 3 (3) „

ఈ సెక్షను మదరాసు రెంటురికవరి ఆక్టు VIII ఆప్ 1865 యొక్క 12 సెక్షనును అనుసరించిన్ని, నార్త్-వెస్టు ప్రావిన్సను టెనెన్సి ఆక్టుయొక్క 56వ సెక్షనను అనుసరించియువున్నది.

ఇజెక్టుమెంటు విషయమై ఈ ఆక్టులోని నిబంధనలు 6 వ సెక్షన్ (2) వ సబ్ సెక్షను యొక్క వివరణములోను లోను, 151, 163 సెక్షన్లలోను చెప్పబడివున్నది. 187వ సెక్షన్ (g) క్లాజు ప్రకారము ఈ యాక్టు జారీకాబడుటకు పూర్వమందుగాని తర్వాత గాని భూస్వామియును రయితును చేసుకొనిన కరారులోనుండినది యేదియు, ఈ యాక్టు నిబంధనలకంటె, ఇతరవిధముగా, రయితును(ఇజెక్టు) వెడలగొట్టుటకు భూస్వామికి అధికారమియ్యదు.

అనుభవపు హక్కుగలరయితు అతని అధీన భూమిలో వాస్తవ్యమైన హక్కును కలిగి వున్నాడు. ఆలాటి హక్కు ఈ ఆక్టు ప్రకారము ట్రాన్సుఫరు కాతగ్గదిగావున్నది. ఈ హక్కును అందుకు సంమంధించిన చట్టముయొక్క షరతుల ప్రకారము తప్ప మరివేరువిధముగ తీసివేయకూడదు. అతనుకలిగియుండు హక్కుదేశముయొక్క చట్టప్రకారము ఏర్పడినదికాబట్టి భూస్వామి యొక్క ఇష్టప్రకారము తొలగించుటకు వల్లపడదు. చట్టములలో విధించబడిన స్పెషల్ కారణములనుబట్టి మాత్రమే ఆహక్కు లేకుండచేయవచ్చును.

కవులుకు భిన్నముగానడుచుకొన్నందుకు పరిహారముగా అపరాధము లేక పునః ప్రవేశమును గల షరత్తును ఆధారముచేసికొని అనుభవపు హక్కు గల రయితును వెడలగొట్టుటకు ప్రస్తుతపు ఆక్టువల్ల భూస్వామికి యేలాటి హక్కున్ను లేదు. ఈ ఆక్టులోని షరత్తుల ప్రకారము తప్ప రయితు వెడలగొట్టబడడు. ఆలాటి కేసులలో రయితు చేసిన నష్టికి పరిహారమును యివ్వవలయునని కూడ కోరుతూ కలెక్టరు యెదుట వెడలగొట్టుటకు వ్యాజ్యమును తేవచ్చును. మఱియును, ఆలాటి నష్టికి పరిహారము చాలినదిగా వున్న యెడల పరిహారము మాత్రమే యివ్వడముగాని, లేదా నష్టిని సరిచేయవలయుననిన్ని కలెక్టరు తీర్పు చేయవచ్చును. ఈ ప్రకారము కలెక్టరు యిచ్చిన నోటీసు ననుసరించి జరుపనంతట వెడలగొట్టబడును. 151, 153 సెక్షనులను చూడవలయును.

"ఆధీనములోనుండు భూమి దానికిమ్మత్తు వస్తుతః హానికలుగజేయునట్టి లేక దానిని వ్యవసాయకార్యములకు అనర్హముగా జేయునట్టి యేకార్యమైనను" అనుట వలన ఆయా సందర్భానుసారము విశేషకారణములమీద ప్రతి కేసును తీర్మానము చేయవలయును.

రయితును ఆనవసరముగా వెడలగొట్టకుండా కాపాడుట ఈ సెక్షనుయొక్క ముఖ్యమైన వుద్దేశ్యము.

అక్రమముగా వెడలగొట్టబడిన రయితు నష్టములకుగాను కలెక్టరు యెదుట వ్యాజ్యము తేవచ్చును.

ఆచారములేనంతట సాగుబడి అవుతూవుండిన భూమిలో మామిడితోపు వేయుటకు రయితుకు హక్కు లేదు. 10. మ. 351. ప్రథమమందు సాగుబడికి యిచ్చిన భూమిని రయితు నివేశనముగా మార్చుకొనుటకు అధికారములేదు. వ్యవసాయభూమి అని చెప్పుటకు అనుకూలముగా వుండు నటుల కట్టడములను మాత్రము కట్టవచ్చును. 16. మ. 407. 17. మ. 548.

అనుభవపు హక్కు గల రయితులను, అనుభవపు హక్కు లేని రయితులను వెడలగొట్టు విషయమై విచక్షణముగా వుండగలందులకు 151, 153 వ సెక్షనులు వేర్వేరుగా వ్రాయబడినది.

అనుభవపు హక్కు గల రయితు స్వాధీనములోనుండిన వ్యవసాయయోగ్యమైన భూమి మీద అతను గోడలతో కట్టబడిన దొడ్డినిన్ని, పశువుల కొఠమునున్ను తీసివేయవలయునని తగాయిదాచేస్తూ భూస్వామి తెచ్చిన వ్యాజ్యములో, ఆలాగు కట్టడము వలన వారి యొక్క అధీనభూమిని వ్యవసాయ యోగ్యమైనదానినుండి నివేశనము క్రింద రయితులు మార్చినట్టు యెంచుటకు వల్లలేదనిన్ని, సదరు కట్టడములు వ్యవసాయమునకు చాలాగా చేరినవై వున్నదనిన్ని, వ్యవసాయరయితులకు యే వుద్దేశ్యముతో యివ్వబడినదో ఆవుద్దేశ్యమునుండి తగనిదిగా చేయుటకు సదరు భూమి వుపయోగించబడలేదనిన్ని, సదరు వ్యాజ్యము త్రోసివేయబడెను. రయితులయొక్క యీలాటిపనివలన, (రయితులు రొక్కముగా పన్నును చెల్లించుతూ ధాన్యరూపముగా పన్ను చెల్లించని యీలాటి కేసులో కూడ) వ్యక్తమయిన నష్టమును పొందుననిన్ని చెప్పవల్లలేదు. 22. ప. రి. 1888.

చాలాకాలపు వుపయోగమువల్లనున్ను, చిరకాలానుభవము ననుసరించి కలిగిన హక్కువల్లనున్ను, సర్వజనవుపయోగమయిన భూమిన్ని వ్యవసాయపనికి (అనగా ఆలాటి సర్వజన వుపయోగమయిన భూమిలో పశువుల నీళ్లకు వుపయోగించు త్రొట్టిని కట్టడము) వుపయోగపరచుటకు హక్కును పొందుతున్నాడు. ఆలాటి వుపయోగమనునది, రయితు అభూమి స్వాధీనములోనుండు నంతకాలమున్ను, రయితు వుపయోగపరచునటుల సదరు పశువుల నీటి త్రొట్టిని క్రమముగా వుపయోగపరచిన యెడల, సర్వజన వుపయోగమైన భూమిని వుండునటులనే చేయును. 34. ప. రి. 1877. 3. 4. ప. రి. 1877; 36. ప. రి. 1882. 152. ప. రి. 1882; 65. ప. రి. 1885.

మంచి వ్యవసాయ సంబంధమయిన పనులకు అనుగుణ్యముగా సాధారణ వ్యవసాయ పనులకు తప్ప ఇతరపనులకు సాగుబడి అవుతుండు భూమిని వుపయోగించ కూడదు. భూస్వామియొక్క అనుమతి లేనిది తోళ్లు కఱ్ఱవేయుట, ఇటికె బట్టీలు పెట్లుప్ప మట్లు కంకర గోతులు భూమిమీద చేయకూడదు. ఇ. లా. రి. 7. అ. 691. 9. అ. 244, 12, అ. 419.

ప్రథమమందుండు వుద్దేశ్యమునుండి టెనెన్సిలోని భూమిని తప్పించినయెడల(పంజాబు టెనెన్సి ఆక్టుయొక్క) 39 (a) సెక్షనుప్రకారము రయితు వెడలగొట్టబడుటకు తగినవాడు. అయితే భూస్వామియొక్క మరియొక తరహాను ఒప్పుకొనబడిన యెడల రయితును (ఇజెక్టు) వెడలగొట్ట నవశ్యములేదు. ఈలాటికేసులో భూస్వామికి పన్నులో వొక భాగమును పరిహారముగా యివ్వడము చాలివున్నది. 79. ప. లా. రి. 1903. 3. ప. రి. 1904.

అనుభవపు హక్కు వంశపారంపర్యముగా పొందఁదగినదిగాను ట్రాన్స్ఫరు చేయుఁదగినదిగానుఉండును.

10. (1) అనుభవపుహక్కు లన్నియు వంశ పారంపర్యముగా పొందఁదగి యుండును,మఱియు ఆ హక్కులు విక్రయ మూలముగాఁగాని దానమూలముగాఁగాని మఱి యొక విధముగాఁగాని ట్రాన్స్ఫరు చేయఁదగి యుండును.

(2) ఒకరయితు అనుభవపుహక్కు విషయములో మరణశాసనమేదియు వ్రాయకుండను శ్రీ చక్రవర్తిగారు తప్ప వారసు లెవరును లేకుండను చనిపోయినట్లయిన, అతని అనుభవపు హక్కు అంతమగును గాని అట్టి అనుభవపు హక్కు అతనికి ఏ భూమివిషయములో నుండెనో ఆ భూమియైనది రయితీభూమిగా నుండక నిలిచిపోదు.

నోట్సు:—రయితు దీనిఅర్థము 3 (15) సెక్షన్‌లో వుదహరించబడివున్నది.

రయితీభూమి ,, 3 (16) ,, ,,

ఈ సెక్షను వలన 1 వ సబ్ సెక్షను ప్రకారము ఒక రైతు తన హక్కు యేవిధముగనైనను ట్రాన్సుఫరు చేయవచ్చును, వంశపారంపర్యముగా పొందవచ్చును. మరణశాసనము ద్వారాయితరులకు చెందపరచవచ్చును. సివిల్ కోర్టువారు యేలము కూడ వేయవచ్చును.

రెండవసబ్ సెక్షను ప్రకారం బేవార్సుగా చనిపోయినయెడల భూమియొక్క అనుభవపు హక్కు అక్కడికి అంత్యమగును భూమిమాత్రము రయితీ భూమిగానే వుండును. తర్వాత అతుకు బడి అయినపుడు అనుభవపుహక్కు తత్‌క్షణమే వచ్చును.

రయితుకు అనుభవపుహక్కు వున్నది కాబట్టి దానిని గవర్న్మెంటువారు వదలుకొంటారు. అందువల్ల ఆ హక్కు అంత్యమగును.

ఈ సెక్షన్‌లోనుండునది యేదియు 181వ సెక్షను ప్రకారము వుండు భూస్వామియొక్క సొంతభూమిలో అనుభవపు హక్కును కలుగజేయదు. అది సదరు భూమికి ప్రయోగపడదు. అధీనభూముల ట్రాన్సుఫరు విషయములోను అలాటి ట్రాన్సుఫర్లను వొప్పుకొను విషయములోను పదియవ అధ్యాయమును చూడవలయును.

ట్రాన్సుఫరు చాటుగాను, బినామిగాను వుండునపుడు ట్రాన్సుఫరు చేయుండు పన్నుకు హక్కుదారుడుగా వున్నాడు. 33 క. 580. అనుభవపు హక్కుగలరయితులు వారి భూములలో శాశ్వితమయిన వంశపారం పర్యముగా పొంద తగినటువంటిన్ని పరస్వాధీనము చేయతగినటువంటిన్ని హక్కును కలిగియున్నారు; గాని పూర్వమయిన హక్కును కలిగివుండలేదు. అధీనభూమియొక్క విక్రయ తత్వమును వుంచుటలో భూస్వామికి హక్కు వున్నది. అలాటిహక్కును కాపాడుటలో ఫలమునుయిచ్చునటువంటి చెట్లను నరకకుండా రయితును భూస్వామి ఆటంకపరచవచ్చును. 30 మ. 155.

పాత అయిన అనుభవపు హక్కుగల రయితు యొక్కవారసులు, అధీన భూమిని వదలి వేయువరకుగాని లేక (బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క) 86 వ సెక్షను ప్రకారము వదలి వేయునటుల యేపని వల్లనైనను చేయువరకుగాని ఆ అధీనభూమిని అనుభవించినను లేనంతటయును ఆ అధీనభూమిమీది పన్నును చెల్లించవలసిన వారుగా వుంటున్నారని కలకత్తా హైకోర్టువారు అభిప్రాయపడినారు. ఇ. లా. రి 19 క. 790. అయితే ఈఅభిప్రాయము అలహాబాదు హైకోర్టువారు 14 అ. 381 రు లో కనుపరచిన అభిప్రాయమునకు వ్యతిరేకముగావున్నది. అదియేమనగా అనుభవపు హక్కు గలరయితుయొక్క వారసులను పన్నుకుజవాబుదారిచేయుటకు పూర్వము వారు టెనెన్సిని వొప్పుకొన్నట్టుగాని, లేదా భూస్వామి వొప్పుకొని నటుల తెలియపరచవలయును.

హనుభవపు హక్కుగల రయితు వారసులు లేక చనిపోయిన యెడల, చక్రవర్తిగారు వారసుగా వస్తున్నారు. అనుభవపు హక్కు నిలిచి పోతున్నది. అనగా చక్రవర్తి గారికి అనుభవపు హక్కుపొందడము లేదు.

భూస్వామి యొపరిష్టా (లెఖ) లో నమూదుకాబడిన అనుభవపు హక్కుగల రయితు యొక్క వారసులు (బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క) 26 వ సెక్షనులోని నిబంధనల ప్రకారము ఒప్పుకొనునటుల చేయుటకు హక్కు వున్నది. అలాగు చేయక నిరాకరించబడిన యెడల అందుకుగాను వ్యాజ్యెమును తెచ్చి స్థిరపరచుకొనవచ్చును. ఇ. లా. రి. 27 క. 545.

అనుభవపు అధీనభూమి స్పష్టముగ తెలిసిన స్థిర ఆస్తి; ఆచారము ప్రకారము ఆహక్కు ట్రాన్సుఫరు కాబడిన యెడల, అందుల విక్రయముగాని లేక ట్రాన్సుఫరుగాని రిజిస్టరు కాబడిన దస్తావేజు మూలముగా గాని లేదా స్వాధీనము చెయ్యడమువల్లగాని అమలు జరుపవలయును. (1882 వ సంవత్సరపు నెం. 400) ట్రాన్సుఫరు ఆఫ్ ప్రాపర్టి ఆక్టుయొక్క 54 వ సెక్షనును చూడవలయును.

పేర్లనుమార్చుట ట్రాన్సుఫరు అని అభిప్రాయము. 6 అ. వీ. నో. 305.

అనుభవపుహక్కులను పేర్లతబ్దీళ్లవల్ల ట్రాన్సుఫరు కావలసివచ్చినపుడు వాస్తవ్యముగా ట్రాన్సుఫరుజరిగినపుడు, భూస్వామి అందుకు అతని వప్పుదల నిరాకరించినందువల్లగాని లేదా పంజాబు టెనెన్సి ఆక్టుయొక్క 53, 56 వ సెక్షనులలోని షరతుల ప్రకారము అమలు జరుపబడలేదనే కారణమువల్ల అలాటి ట్రాన్సుఫరు నిరాకరించబడదు. 44ప. లా. రి. 1903.

అనేక భూస్వాములవలన జాయింటుగా అనుభవించుచుండిన ఒకానొక భూమి యందుండు అనుభవపు హక్కును, కొందరు రయితులు, అలాటి అనుభవపు హక్కును ఇతర భూస్వాములయొక్క అనుమతిలేనిది, భూస్వాములలో నొకరికి విక్రయించబడినది. అందు మీద తక్కిన భూస్వాములు అభూమియొక్క జాయింటు అనుభవమునకు గాను విక్రయములో కొన్న భూస్వామిమీద వ్యాజ్యెము తెచ్చినారు. ఈలాటి ట్రాన్సుఫరు (పంజాబు

టెనెన్సి ఆక్టుయొక్క) 34 వ సెక్షనుయొక్క ఆఖరు పారాప్రకారము వున్నదనిన్ని, అన్యుడికి ట్రాన్సుఫరుచేసిన యెడల యేప్రకారము అమలు జరుగునో ఆప్రకారము రయితు ట్రాన్సుఫరుచేసి రయితు హక్కును కొన్నవాడికి పనిచేయుననిన్ని అభిప్రాయపడినారు.

అనుభవపు హక్కుగల రయితు తనభూమిని తనఖీవుంచి, వారసులు లేక చనిపోయిన యెడల, ఆలాటి అనుభవపు హక్కుగల రయితుయొక్క హక్కు యేరయితువద్దనుండి, తనఖాదారుడు పొందెనో, అంతకంటెయెక్కువగాను, ఆ అనుభవపు రయితు కాలమున కంటెయెక్కువకాలముగాని సదరు తనఖాదారుకు వుండచాలదు. అనగా అనుభవపుహక్కుగలరయితు వారసులులేక చనిపొయినతోడనే తనఖాదారుకు అనుభవపు హక్కులేక నిలిచిపోవును. 79ప.రి. 1878; 8. ప. ప. రి. 1905., 67. ప. లా. రి. 1906.

అధీన భూమిమీద పెరుగుతుండు చెట్లలో అనుభవపు హక్కు గల రయితుయొక్క హక్కు, భూమిలో అతనికి గల హక్కునుండి ప్రత్యేకించబడవు. కాబట్టి భూమిని యెవరు వుత్తరవారసులుగా అనుభవించుదురో వారలే చెట్లనుకూడ అనుభవింతురు. 102. ప. లా. రి. 106; 52. ప. రి. 1906.

• అనుభవపు హక్కులను (భూస్వాముల పైకి కొందరికి తనఖా పెట్టినప్పటికి చెల్లదు. 38. ప. రి. 98.

11. రయితు తన అధీనములో నుండు భూమిని, దాని కిమ్మతుకు వస్తుతః హాని కలుగజేయనట్టి లేక దానిని వ్యవసాయకార్యములకు అనర్హముగా చేయనట్టి ఏవిధముననైన నుపయోగించుకొనవచ్చును.

రయితు భూమిని ఉపయోగించుకొనుట.

నోట్సు:—రయితు ఇందుల అర్థమునకు 3 (15) సెక్షనును చూడవలయును.
అధీనములో నుండుభూమి 3 (3) ,, ,,

ఈసెక్షను బెంగాలు టెనెన్సి ఆక్టుయొక్క 23 వ సెక్షనును అనుసరించి వున్నది.

రయితు తన అధీనములోనుండు భూమిని అతని యిష్టప్రకారము వుపయోగించవచ్చును. అటుచేయుట వలన (1) ఆభూమియొక్క కిమ్మతుకు హాని కలుగకూడదు. (2) వ్యవసాయకార్యములకు అనుపయోగముగా చేయకూడదు.

ఈసెక్షనులో వుదహరించినప్రకారము భూమిని వుపయోగపరచుటకు రయితుకువుండు హక్కు కరారు మూలముగా తొలగించబడదు. 181 సె. క్లాజు (b) వ్యవసాయపనుల నిమిత్తము అధీనభూమియొక్క కిమ్మత్తును వస్తుతఃహాని కలుగచేసినట్టిన్ని, ఆలాటి పనులకు వ్యక్తముగా అనుపయోగముగా చేసినట్టి రయితు 151 వ సెక్షన్ ప్రకారము ఇజెక్టుచేయబడవచ్చును. అధీన భూమిలోనుండు చెట్లను అనుభవించి వుపయోగించుకొని వాటిని నరుకుటకు రయితుకు వుండుహక్కు 12 వ సెక్షనులో నిర్ణయింపబడివున్నది. అభివృద్ధిపనులను చేయుటకు అతనికి వుండు హక్కు 13 వ సెక్షనులో వుదహరించబడివున్నది.

ఒక అనుభవపు హక్కుగల రయితు తన అధీనభూమియొక్క వొక భాగముమీద వ్యవసాయ పనుల నిమిత్తము వుపయోగపడు తన పశువులకు ఉనికిస్థానముగాను వాటిని కాపాడుటకుగాను నియమించిన కాపలా మనిషికిగాను కొఠమునుకట్టడమువల్ల వ్యవసాయ పనుల నిమిత్తము ఆధీనభూమియొక్క కిమ్మతుకు హాని కలుగజేయడు. అ. పి. నో. 188. పుట. 120.

నీలి పైరు వ్యవసాయముచేయుట వ్యవసాయ సంమ్మంధమైనపని నీలి పైరునుండి నీలిమందు చేయడము వ్యవసాయ సంమ్మంధమైనపని అని చెప్ప కూడదు. ఆలాటి భూమిమీద నీలిమందు పాట్టోరిని కట్టుట యనునది టెనెన్సి పనులకు బేలాయఖూచేయుచున్నది. 31 క. 174. ఈ తీర్పును ప్రివికవున్సిల్ వారు తిప్పివేసినారు. ఒక్కొక కేసుయొక్క సంగతులనుబట్టిన్ని గాని అధీన భూమియొక్క వైశాల్యమునుబట్టిన్ని గాని లేదా వాస్తవ్యముగా సాగుకాకుండ నిలిచిపోయిన విస్తీర్నమునుబట్టి అటునిలిచిపోవుటవల్ల లాభకరమైన వ్యవసాయము మొత్తముగా అధీనభూమి తగినదిగా వుండుదానినిబట్టిన్ని ఈ విషయము తీర్మానించవలయును. 34 క. 718. శాశ్వితమైన నివాసమునకు వుపయోగమైన యింటిని కట్టవచ్చును 31 క. 1014. వ్యవసాయము అనుమాటలో తోట పైరుకూడను చేరుతున్నది. భూముల పైకి కొన్ని ప్రదేశములలో, కొంతజాగాలో ఇంటి కప్పుకుగాను గడ్డి పెంచుస్థలముగా యేర్పాటుచేసి, తక్కిన స్థలములో వంటకు అనుకూలించు కూర పయిర్లను వ్యవసాయము చేసినపుడు 27 క. 205. లో ఆలాటిభూమి వ్యవసాయపనులకు యివ్వబడినట్లు యెంచబడదని అభిప్రాయపడినారు. 24 మ. 421. లో తమలపాకు తోటకుగాను యివ్వబడినగుత్త వ్యవసాయ సంమ్మంధమయిన గుత్త అనిన్ని అభిప్రాయపడినారు.

టెండరు చేయుటవలన, రయితుయొక్క అధీనభూమిలో భాగమయిన భూమిని భూఖామందు టెండరు చేసిన పట్టాను ఒప్పుకొనుటకు నిరాకరించినందువల్ల ఆ టెండరు చేసిన భూములను తనదని దావాపరచుటకు రయితుకు హక్కులేదు 28 మ. 553.

చేయబడిన పనివల్ల లేక చేయక తప్పిపోవుటవల్ల వ్యవసాయపనులకు భూమిని అనర్హముగాచేయుట అని అర్థము. అనగా, భూమియొక్క కిమ్మతు ఇతర విధమున హెచ్చుకాబడినప్పటికి ఆలాటిపని వృధా. ఉదాహరణము:—వ్యవసాయయోగ్యమైన భూమిని ఇట్టికొలకుగాను వుపయోగపరచుటవలన ఆభూమిని వుపయోగపరచిన తనికి చాలా ఖరీదువచ్చినప్పటికి ఆపని వ్యవసాయభూమియొక్క గుణమును చెడుపును. అదేప్రకారమే భూమి పూర్తి భాగముగాని లేక అందులో కొంత గరిష్టమైన భూమిమీద యిల్లు కట్టడము కూడ యిదే వూహకులోబడును. అధీనభూమిలో కొంత భాగముమీద వ్యవసాయపనుల నిమిత్తమువుపయోగించబడు పశువుల నిమిత్తమున్ను, వాటిని కాపాడు నిమిత్తమువుండుకాప వాడి నిమిత్తము కొఠము కట్టించడమున్న ఈసెక్షనుక్రింద రాచ్చాలదు. 8 అ. పి. నో. 120. అదేప్రకారమే అధీనభూమిమీద పక్కా బావిని కట్టించిన యెడల అది భూమిని అనర్హముగా విధాయకముగా చేయజాలదు. 1. అ. పి. నో. 2; 2. లా. రి. 253; 4. అ. 174; 1. అ. పి. నో. 140.

ఇందుకు పరీక్ష యేమనగా:—ఆయాసందర్భానుసారము అధీన భూమిని మరి యొక మోస్తరుగా వాస్తవ్యముగా మార్చునా అనియును, లేదా ఆభూమి యేపని నిమిత్తము యివ్వబడినదో ఆపనికి అనుగుణ్యముగా వున్నదా అనియును కనుక్కొనవలయును. 7. అ. 691; 5. అ. పీ. నో. 205.

వ్యవసాయపనులకు నష్టకరమగునటుల, అతని భూమిని నాటకములను ఆడునిమిత్తము నాటక సభవారికి అద్దెకుయిచ్చుటకు రయితు తగినవాడుకాడు. భూమి మీద పైర్లు లేనపుడున్ను, రాబోవు చల్లకము ఋతువుకు విరివిగా వచ్చుటకు పూర్వము నాటకములకుగాను హంగామిగా భూమిని స్వల్పపాటిసొమ్ముకు యిచ్చి దానిని సంపాదించుకొనుటకు యేమియును ఆటంకములేదు. 20. అ. 469; 18. అ. పీ. నో. 114.

అధీన భూమిలోపల చెట్లను నాటుట అభివృద్ధిపని; దీనిని చేయవచ్చును.

ప్రస్తుతము భూమిమీదవుండు చెట్లను నరుకుట వృధా. అటు రయితు చేసిన యెడల ఇజెక్టుమెంటు నిమిత్తముగాని లేక నష్టములకుగాని దావా తెచ్చుటకు భూస్వామికి హక్కు వున్నది. 7, ఎ. పీ. నో. 30.

ఆయాసంగతులు స్పెషిల్ గావుంటేనే తప్ప, సాగుబడిచేయబడిన పైర్లను మార్చుట, భూమిని యేకారణమునిమిత్తము యివ్వబడినదో దానికి అనానుగుణ్యమైనపనికాదు.

ఒక పనిలో తనకుగల బలమును వదలుకొనుటవలనగాని, లేదా ఆపనికి వొప్పుకొన్న యెడలగాని ఇజెక్టుమెంటు (వెడలగొట్టుట) అను చికిత్సను భూస్వామి పోగొట్టుకొనుచున్నాడు. అయినను దరిమిలా చేయబడిన మరియొకనష్టమైనపని వల్లగాని లేదా ఒకానొక పనిని చేయకపోవుటవల్లగాని వ్యాజ్యము తేకుండ యేమియును బాధింపగు. వ్యాజ్యము తెచ్చుటలో సాధారణ ఆలస్యము, ఒప్పుదలకాకపోయినను, యిజెక్టుమెంటును యివ్వను నిరాకరించుటకు కోర్టువారిని ప్రేరేపింపజేయును. స. ది. అ. (1865) వాల్యూము 2. పుట. 184.

భూస్వామి యొక్క ప్రవేశములేకనే రయితు ఖరీదు చేయగల యింటిని కట్టినపుడు, భూస్వామి యేమియుచేయక వుండుటవలన అతనికి జరుగువలసిన చికిత్సపోగొట్టుకొనినాడని చెప్పుటకు తగినదిగాలేదని ప్రివికవున్సిలువారు అభిప్రాయపడినారు. ఏల ననగా ఆలాటి పనినిచేయుటకు రయితుకు హక్కులేదని రయితులకు తెలుసును. అతను అతిని నటితవలన తాను ఆక్షేపణ చేయననేదిగా నమ్మినటుల రయితును ప్రోత్సాహ పరచి వుండవలయును, 21 అ. 496. భూస్వామి యొక్క వొప్పుదలమీద పని చేయుటగాని లేక తప్పిపోవుటగాని వున్నట్టు చెప్పబడినపుడు దానిని రుజువు పరచవలయును, అనేకులు ప్రొప్రయిటర్లు వుండు సందర్భములో, వారిలో వొకడు, అందుకు అధికార మివ్వబడితేనే గాని, అందరికిగాను ఒప్పుదలను యివ్వకూడదు. 2. ఆగ్రా రిపోర్టు 344.

152 వ సెక్షను ప్రకారము రయితును నష్టమును బాగుచేయుటకు గాని లేదా ద్రవ్య ప్రతీహారమును యిచ్చునటుల చేయుటకు కలెక్టరుకు అధికారము వున్నది.

అధీన భూమియొక్క రయితు సదరు భూమిని దానికిమ్మత్తు తక్కువకాకుండ వ్యవసాయపనులకు తప్పకుండ వుపయోగించవలయును, వ్యవసాయముకాని పనులకు వుపయోగించినయెడల రయితు ఇజెక్టుచేయబడును.

"వ్యవసాయ కార్యములకు అనర్హముగా జేయునట్టి యే కార్యమైనను" అనుట చాలా విస్తారమైన అర్థమును కనుపరచుచున్నది. ఈ లాటి విషయములో టెనెన్సి యొక్క ప్రారంభమున్ను విధమున్ను విచారించినమీద క్రమముగా తీర్మానించ వలయును.

అధీనభూమి వొక ప్రదేశమున గాక అనేక చోట్లయందుండి రయితు ఒక్కొ నొక ప్రదేశమునకుగాక యావత్తు అధీనభూమికి పన్ను చెల్లించుచుండిన యెడల, వృధా చేయబడిన భాగమునుండి మాత్రమేగాక, అతనియొక్క యావత్తు అధీన భూమినుండి అతనిని వెడలగొట్ట బడుటకు అర్హుడైవున్నాడు, ఇ. లా. రి. 4 అ 174.

రయితు తన అధీనములో నుండు భూమిని దానికిమ్మతుకు వస్తుతః హానికలుగ జేయునట్టి లేక వ్యవసాయ కార్యములకు అనర్హముగా చేయునట్టి యే విధమునైనను భూమిని వుపయోగించు కొనినయెడల జనరల్ చట్టము ప్రకారము నష్టములకు దావా తెచ్చుటకున్ను, భూమిని పూర్వపు స్థితికి తెచ్చుటకు రయితును నిర్బంధించుటకున్ను భూస్వామికి హక్కు వున్నది. ఇంకను భూమికి నష్టము చేయకుండునటుల నిలుపునటుల ఇన్ జంక్షనును కూడ అతను పొందవచ్చును.

ఈలాగు భూమిని దానికిమ్మతుకు వస్తుతః హాని కలుగజేయునట్టు లేక వ్యయసాయ కార్యములకు అనర్హముగా చేయునట్టి యే కేసులలోనైనను, వ్యాజ్యమును తెచ్చినప్పుడు కలెక్టరు రైతుకు 152 వ సెక్షను ప్రకారము వొక నెల వాయిదానుయిచ్చి యీ కాలము లోపుగా నష్టమును సరిచేయవలయుననిగాని లేదా ద్రవ్యమూలమైన పరిహారమును యివ్వవలయునని గాని వుత్తరవు చేయవచ్చును, ఆవాయిదా లోపల నష్టిని సరిచేయనంతటగాని లేదా ద్రవ్యమూలముగా పరిహారమును చెల్లించ నంతటగాని రైతును కలెక్టరు ఇజెక్టు చేయవచ్చును.

చెట్లను ఉపయోగించు కొనుటకు హక్కు.

12. ఆచారమును బట్టిగాని ఈ యాక్టు జారీయగుటకు పూర్వము రయితు వ్రాంత మూలముగా చేసికొన్న కరారును బట్టిగాని భూస్వామికిఁ గల యేవైన హక్కులకు లోఁబడి, అనుభవపు హక్కు గల ప్రతి రయితును తన అధీనభూమిలో ఇప్పుడున్నట్టి చెట్ల నన్నిటిని ఉపయోగించు కొనుటకును అనుభవించుటకును మఱియు వానిని నఱికి వేయుటకును హక్కు కలిగి యుండును; మఱియు ఈ యాక్టు జారీఅయిన తర్వాత రయితుచే నాటఁబడునట్టి గాని, లేక అతని యధీనభూమిలో తమంతట పెరుఁగునట్టిగాని చెట్ల విషయములో,

అందుకు విరుద్ధమయిన కరారులేక ఆచారము ఏదైన నున్నప్పటికిని అతఁడు వానిని ఉపయో గించుటకును అనుభ వించుటకును నఱికివేయుటకును హక్కు కలిగియుండును.

నోట్సు:—రయితు ఇందుల అర్థముకు 3 (15) సెక్షనును చూడవలయును.
భూస్వామి ,, 3 (5) ,, ,,
అధీన భూమి ,, 3 (4) ,, ,,

ఈ సెక్షనులో ఇది బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 23 వ సెక్షనును అనుసరించి వున్నది. ఈ సెక్షన్ ఈ ఆక్టు జారీ అగుటకు పూర్వమువుండు చెట్ల విషయములోను ఈ యాక్టుజారీ అయిన పిదప అధీనభూమిలో నాటబడునట్టిగాని పెరుగునట్టిగాని చెట్లవిషయమైన హక్కును వివరించ బడి వున్నది.

1. ఈ యాక్టుజారీ అవుటకు పూర్వము వుండు చెట్లు విషయములో ఆచారమును బట్టిగాని వ్రాతమూలముగా చేసికొన్న కరారులోని హక్కులకులోబడి అనుభవపు హక్కుగల ప్రతిరయితు చెట్లను వుపయో గించవలయును.

2. ఈ యాక్టు జారీఅయినపిదప అధీనభూములో నాట బడునట్టిగాని లేక పెరుగునట్టిగాని చెట్ల విషయములో కరారు, ఆచారము యెలాగున వుండినను వాటిని రయితు తనయిష్టానుసారము వుపయోగించ వచ్చును, అనగా అందులో అతనికి సర్వస్వతంత్రము వున్నది.

ఈ సెక్షనులో చెట్లను ఉపయోగ పరచుకొని అనుభవించి నరుకుటకు మాత్రము చెప్పబడివున్నది. 3 వ సెక్షను యొక్క (4) వ క్లాజును లోపల చెట్లును నాటుట ఒక అభివృద్ధి పని అని చెప్పబడి వున్నది. 9 మ. లా. జ. రి. 146 లో యేలాటి చెట్లనేగాని నాటకూడదని షరత్తుగల పట్టా సరియైనదిగాదని అభిప్రాయపడి నట్లు చెప్పబడివున్నది. 13 మ. 249 లో ఫలవృక్షములును యితర కొన్నిచెట్లను రయితు వ్యవసాయపనులకు గాక యితర పనులకు నరకకూడదని షరత్తులు గలిగిన పట్టాలు న్యాయమైనవని తెలియ పరచబడి వున్నది.

విశేషయొడంబడికె లేనపుడు రయితుయొక్క అధీన భూమిమీద వుండు చెట్లను టెనెన్సీ వుండువరకు కొట్టకుండ నిర్బంధించు హక్కు భూస్వామి మీద రయితుకు కలదు. 29 అ. 484. రయితుయొక్క అధీన భూమిమీద పెరిగెడు చెట్లు అనుసొత్తు-జనరల్ చట్టప్రకారము జమీన్‌దారుదిగా వున్నది. విశేష ఆచారమును ఋజువు పరెచనపుడు రయితు వాటిని నరుకుహక్కు లేదు. 21 అ. 297. 32 క. 742. లో ఆచారమును ఋజువు పరచు జవాబుదారి భూస్వామిదియని యెంచబడినది స్వయముగా వుండబడిన చెట్లుపడిపోయినపుడు 13 అ. 571 ప్రకారము జరుగ వలయును.

ఒడంబడికె వలన చెట్లలోని భూస్వామియొక్క హక్కులు నిలిచి పోగలవు. 23 క. 209. రొక్కముగా పన్ను చెల్లించెడు అధీనభూమి మీదవుండు చెట్లకు రయితుకు ప్రత్యక్షముగా హక్కువున్నది రయితుకున్ను జమీన్‌దారుకున్ను పంటపంచుకొబడినపుడు, అలాంటి చెట్లలో వారిరువురికి జాయింటుగా హక్కు వుంటున్నది.

అయితే అలాటివ్యూహ అందు వ్యతిరేకముగావుండు వాడుక, ఒడంబడికెలను ఋజువు పరచి త్రిప్పివేయవచ్చును. 29 మ 24. చెట్లనుబట్టినసే నరుకుటకు వుండు హక్కున్ను, అలాగు నరికినతరువాత వాటినివుపయోగించుటకున్ను భేదమువున్నది. 22 క. 742. నిర్ణయమైన చట్టమునకు వ్యతిరేకముగా లేకుండ వుండువరకు ఆచారమువొప్పబడును. 28. మ. 444.

పాత చట్టము ప్రకారము చెట్లు భూస్వామిదిగా వుండెను. ప్రత్యేకముగా కరార్లు వుండినపుడు అందులోని షరతులప్రకారము జరుగవలయును, క్రొత్త ఆక్టుప్రకారము ఆక్టు అమల్లోకివచ్చుటకు పూర్వము వేయబడివుండిన చెట్లు వ్రాతమూలమైన కరారునుబట్టి భూస్వామికిగల హక్కులకు లోబడివుంటున్నది.

ఆక్టు అమల్లోకివచ్చిన తరువాత అధీనభూమిలో నాటబడెడు చెట్లుగాని, స్వతహాగా అధీనభూమిలో పెరిగెడు చెట్లుయొక్క సర్వస్వతంత్రమైన హక్కు అనుభవపు హక్కుగల రయితునందున్నది.

ఇంగ్లీషు చట్టప్రకారము యేభూమిమీద చెట్లువున్నవో ఆభూమికికామందుగా వుండునతనియందు అందులోని చెట్ల హక్కుకూడ వున్నది. కలప చెట్లుగా రాబోవు చెట్లయొక్క హక్కు భూస్వామియందున్నది. పొదలుగావుండు చెట్లయొక్క హక్కు రయితుది.

రయితుయొక్క అనుభవ కాలమపుడు రయితు భూమిమీద పెంచిన చెట్లు భూమితో చేరుతున్నది. టెనెన్సీ అమల్లోనుండునపుడు వాటిని వుపయోగపరచనంతట, కరారు ప్రకారము హక్కు పొందనంతట టెనెన్సీ అంత్యముకాగానే ఆచెట్లు భూస్వామి యొక్క సొత్తు అవుతున్నది. 11 మ. రి. 226.

13 (1) ఒక రయితుకు తన అధీనభూమియందు శాశ్వతమైన అనుభవపు హక్కు ఉన్నయెడల, ఆ యధీనభూమి విషయములో ఆ రయితుగాని భూస్వామిగాని తానే అభివృద్ధిపని యేదైన చేయుటకు తనకు ఇష్టముండు కారణమునుబట్టి తప్ప ఆ యధీన భూమి విషయమున అట్టి అభివృద్ధిపని జరిగించుటలో నొకరి నొకరు ఆటంకపఱుచుటకు ఆ రయితుకుఁ గాని భూస్వామికిఁ గాని తన హోదానుబట్టి హక్కు ఉండదు.

అభివృద్ధి చేయుటకు అనుభవపుహక్కుగల రయితుకుండు హక్కు.

(2) రయితు, భూస్వామి, వీరిద్దఱును ఒకే అభివృద్ధి పని చేయఁగోరునెడల, అట్టి అభివృద్ధిపని అదే భూస్వామిక్రింద నుండు ఇంకొక

రయితుయొక్క అధీనభూమిని బాధించునపుడు తప్ప, అట్టి యభివృద్ధిపని చేయుటకు రయితుకు మొదటి హక్కు ఉండును; అట్లు బాధించునపుడు భూస్వామికి అట్టి మొదటి హక్కు ఉండును.

(3) విరుద్ధముగానుండు వాడుకగాని కరారుగాని ఏదైన నున్నప్పటికిని నిమిత్తములేకుండ, ఒక రయితు, తానే కర్చు యావత్తు పెట్టి అభివృద్ధిపని చేసిన కారణమును బట్టి అట్టి అభివృద్ధి పని వలన ఫలితము ఏ మాత్రమైన ఎక్కువ యైనందువలనఁగాని, వేసిన పైరుయొక్క స్వభావము ఏమాత్రమయిన మాఱినందువలనఁగాని, ఎక్కువ రేటు గల పన్ను చెల్లించుటకు పాత్రుఁడు కాఁడు.

నోట్సు:—రయితు-దీని అర్థము క	3 (15)	సెక్షన్	చూడవలయును.
అధీనభూమి ,,	3 (3)	,,	,,
భూస్వామి ,,	3 (5)	,,	,,
అభివృద్ధిపని ,,	3 (4)	,,	,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 77 వ సెక్షనును అనుసరించివున్నది.

(1) ఒక అధీనభూమికి అభివృద్ధిపనిని రైతు చేయవచ్చును; భూస్వామియును చేయవచ్చును. ఒకరిని మరియొకరు ఆటంకపరచకూడదు.

(2) ఒక అభివృద్ధిపని విషయములో రైతు, భూస్వామి తకరారుపడు నెడల రైతుకు తన అధీనభూమియందు అభివృద్ధిపనిని చేయుటకు మొదటి హక్కు కలదు.

అలాటి అభివృద్ధిపని మరియొక రైతుయొక్క అధీనభూమిని బాధించునప్పుడు దానిని భూస్వామిచేయవచ్చును.

(3) రైతు తనస్వంత కర్చుమీదచేసిన అభివృద్ధివలన లభ్యమైన అనుకూలములకు అతను యేకారణమువలనే గాని హెచ్చు పన్ను చెల్లించనక్కరలేదు.

ఈ సెక్షను 18 వ సెక్షనుకు లోబడివున్నది.

189 వ సెక్షను (a) క్లాజును అనుసరించి ఈ ఆక్టుయొక్క నిబంధనలను అనుసరించి అభివృద్ధులను చేయుటకు రయితుకు వుండు హక్కు కరారువలన తొలగించబడవు; లేక మితి యేర్పరచబడవు.

3 క్లాజు. రయితువలన చేయబడిన అభివృద్ధిపనికి పన్ను హెచ్చించబడదు. 17. మ. ల. జ. రి. 511. పుంజభూమిలో రయితు భావిని త్రొవ్వించిన యెడల రెండవ పంటకు చార్జిచేయకూడదు. 17. మ. ల. జ. రి. 513.

రయితులయొక్క అభివృద్ధిపనులకు శిస్తు కట్టుటవిషయములోని భూస్వామికి వుండు హక్కు విషయమై 30 మ. 516 పుట చూడవలయును. శాశ్వతపు అనుభవపు హక్కు కలిగిన రయితులు భూస్వామియొక్క అనుమతిలేనిది బావులను త్రొవ్వించుటకు హక్కు వున్నది. 28 మ. 444.

అనుభవపు హక్కు కలిగిన రయితు అనుభవములోవుండు అధీనభూమికి అభివృద్ధిపనులనుచేయుటకు అనుభవపు హక్కుగల రయితు, భూస్వామితోపాటి సమాన హక్కు గలవాడుగా వున్నాడు. "తానే అభివృద్ధిపని యేదైన చేయుటకు తనకు యిష్టముండు కారణమును బట్టి తప్ప" "ఆ హోదానుబట్టి" అభివృద్ధిపనినిచేయక ఆటంకపరచుటకు భూస్వామికిగాని రయితుకుగాని హక్కు వుండదు. అయితే ఆపనిని రయితు చేయను ఇష్టపడిన యెడల ఆ దేభూస్వామియొక్క మరియొక అధీనభూమిలేక యితర అధీనభూములను బాధించునపుడు తప్ప గాని లేదా అలాటిపని జనరల్ స్వభావముగావుండు నెడల తప్పగాని అతనిది మొదటి హక్కుగావుండును. అలాగు బాధించునపుడుగాని లేదా పని జనరల్ స్వభావముగా వుండునపుడుగాని ఆపనిని భూస్వామియే చేయవలయును.

అభివృద్ధిపనులు చేయుటకు అనుభవపుహక్కు లేనిరయితు కుండు హక్కు.

14. అనుభవపు హక్కు లేనిరయితు, వ్యవసాయపు పనులు సహజముగా చేయునప్పుడు తన యధీన భూమిని వ్యవసాయ యోగ్యముగ చేయుటకును, చెట్టుపుట్ట మొదలయినవి తీసి బాగుచేయుటకును, వెలుగు వేయుటకును, మట్టము చేయుటకును, గనిమలు ఏర్పఱుచుటకును, అడుసు తీసి వేయుటకును, మఱియు సదరు అధీన భూమియొక్క నీటిపాఱు దలకయి ఒక బావిని నిర్మించి కాపాడి మరమ్మత్తు చేయుటకును దానితో సంబంధించిన పనుల నన్నిటిని చేయుటకును హక్కు కలిగియుండును గాని తన యధీనభూమి విషయములో ఇతర యభివృద్ధిపని యేదియు భూస్వామియొక్క అనుమతి లేకుండ చేయుటకు హక్కు గలిగి యుండఁడు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాలు టెనెన్సీ ఆక్టుయొక్క 79 వ సెక్షనను అనుసరించి యున్నది.

వ్యవసాయపు అనుమాటకు అర్థము	3 (1)	సెక్షన్‌లో చూడ వలయును.	
అధీన భూమి	,,	3 (3)	,,
అభివృద్ధి పని	,,	3 (4)	,,
భూస్వామి	,,	3 (5)	,,

అనుభవపు హక్కుగల రయితుకు అభివృద్ధి పనులు చేయుటలో యివ్వబడిన అన్ని సదుపాయములు అనుభవపు హక్కులేని రయితుకు యివ్వబడలేదు. అనుభవపు హక్కులేని

రయితును వెడలగొట్ట బడినపుడు (ఇజెక్టు చేయబడినపుడు) అతను చేశిన అభివృద్ధిపనికి పరిహారము అతనికి యివ్వవలయును గనుక గొప్ప అభివృద్ధిపనులు అతడు స్వతహాగా చేయకూడదు, అటు చేయవలశివచ్చిన యెడల భూస్వామియొక్క అనుమతిని పొంద వలయును.

ఈ సెక్షనును 18 వ సెక్షనుకు లోబడివున్నది.

ఈ సెక్షనులో "అధీన భూమియొక్క నీటిపారుదలకైన బావిని నిర్మించి (త్రొవ్వించి) కాపాడి, మరమ్మతుచేయుట" అని చెప్పబడి యుండుటవల్ల వ్యవసాయ కార్యములకే ఆబావి వుపయోగమయినదిగా వుండవలయును గాని తదితర పనులకు బావి త్రొవ్వించినయెడల అది అభివృద్ధిపని యనిపించు కొనదు.

సొంత భూమియొక్క పాయకారిరైతు, భూస్వామియొక్క అనుమతి లేనిది యేలాటి అభివృద్ధిపనిన్ని చేయకూడదు. చెట్టుపుట్ట మొదలయినవి తీసి బాగుచేయుట, వెలుగువేయుట, మట్టముచేయుట, గనిమలు యేర్పఱుచుట, అడుసు తీసివేయుట, ఈ పనులుకూడ అభివృద్ధి పనులు, కాబట్టి అనుభవపు హక్కు లేని రయితు యీపనులను చేసినపుడు అతనిని ఇజెక్టుచేయవలసి వచ్చినయెడల ఆ రయితునకు 154 వ సెక్షను ప్రకారము కంపెన్శేషన్ భూస్వామి యివ్వ వలయును.

అభివృద్ధిపనికి సంబంధించినవిషయములను తీర్మానించుటకు కలెక్టరుకుం గల అధికారము.

15. రయితుకును భూస్వామికిని,

(a) అభివృద్ధిపని చేయుటకుం గల హక్కు విషయమైగాని, లేక

(b) ఒక పని యయినది అభివృద్ధిపనియో కాదో లేక అభివృద్ధిపనిగా ఉండునో ఉండదో అను విషయమును గుఱించిగాని,

వివాదము కలుగునెడల, కలెక్టరు, వారిలో నొకరు దరఖాస్తు పెట్టుకొన్న మీఁదట, సదరు వివాదమును తీర్చవచ్చును.

నోట్సు:—రయితు అనుపదమునకు అర్థము 3 (15) సెక్షన్‌నును చూడవలయును.
భూస్వామి ,, 3 (5) ,, ,,
అభివృద్ధిపని ,, 3 (4) ,, ,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 78 వ సెక్షనుకు లోబడి వున్నది.

ఆధీనపనికి చేయవలసిన అభివృద్ధిపని యొక్క హక్కును గుఱించిగాని, అటుచేయబడిన పని అభివృద్ధిపని అవునో కాదో, అన్ని, అటువంటిదిగా వుండునో వుండదో అను విషయమైన్ని, రాగల తకరార్లను కలెక్టరు తీర్చవలయును, అటు తీర్చవలయునని కలెక్టరు సంబంధించిన పార్టీలు అర్జీగాని మనివినిగాని పెట్టకొన వలయును.

ఇందులకు క్రమముగా కలెక్టరు విచారణ చేసి, రెకార్డు చేయవలయును.

ఈ సెక్షను 18 వ సెక్షనుకులో బడి వున్నది. ఈ సెక్షనును అనుసరించి దరఖాస్తు చేయుటకు కాల నిర్ణయము యేర్పాటు చేయబడలేదు. షెడ్యూలు యొక్క B భాగము నె 1 ర్టు ప్రకారము డిస్ట్రిక్టు కలెక్టరుకు అప్పీలు చేయవచ్చును. డిస్ట్రిక్టు కలెక్టరు యొక్క మీద 190 వ సెక్షను ప్రకారము రివిన్యూ బోర్డుకు రెండవ అప్పీలు వున్నది.

భూస్వామి చేసిన అభివృద్ధి పనులను రిజిస్టరుచేయుట.

16. (1) భూస్వామి, తాను చట్టము ప్రకారము చేసినట్టిగాని, తన కర్చున చట్టము ప్రకారము చేయఁబడినట్టిగాని, అట్లు చేయుటకు ఒక రయితుకు తాను సాహాయ్యము చేసినట్టిగాని, యే యభివృద్ధిపనినైనను రిజస్టరుచేయు మని లోకల్ గవర్న్మెంటు వారు నేమించునట్టి రెవిన్యూ ఆఫీసరునకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

(2) సదరు దరఖాస్తు లోకల్ గవర్న్మెంటువారు విధిమూలముగా ఆజ్ఞాపించెడి నమూనాప్రకారము, సంగతులు గలిగి, ఉండవలెను; మఱియు అది, అట్లు ఆజ్ఞాపించెడి విధముగా ప్రదేశ విచారణ ద్వారాగాని వేఱు విధముగాఁగాని నిరూపింపఁబడవలెను.

(3) దరఖాస్తు ఎవరికి అందుచున్నదో ఆ యాఫీసరు, అది ఆ పని పూర్తియయిన తేదినుండి పండ్రెండు మాసములలోఁగా పెట్టుకోఁబడి యుండనియెడల, దానిని నిరాకరింపవచ్చును.

నోట్సు:—భూస్వామి అను పదమునకు 3 (5) సెక్షన్‌ను చూడవలయును.
రయితు ,, 3 (15) ,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 80 వ సెక్షనును అనుసరించి వున్నది.

ముందు తగాయిదాలు రాకుండుటకు, భూమికి భూస్వామి తాను చేసిన అభివృద్ధి పనిని, తనవల్ల సహాయముచేయబడిన అభివృద్ధిపనినిన్ని రివిన్యూ ఆఫీసరు ఆఫీసులో రిజిస్టరు చేయుటకు దరఖాస్తు (అర్జి) ద్వారా కోరవలయును. సాధారణముగా యీ రెవిన్యూ ఆఫీసరు రెవిన్యూడివిజనల్ ఆఫీసరుగావుందురు; లేదా క్రొత్తగా యేర్పాటుకాబడుదురు.

ఈలాటి దరఖాస్తులకు కోర్టు ఫీజు ఆక్టుప్రకారము స్టాంపు అంటిచవలయును.

ఈ దరఖాస్తు లోకల్ గవర్న్మెంటువారు నిర్ణయించెడు నమూనా ప్రకారము వుండవలయునని చెప్పబడివున్నది. ఇంకను ఆలాటినిబంధనలను వారు యేర్పాటు చేయలేదు. ఆలాటి దరఖాస్తు వచ్చిన మీదట అర్జి (దరఖాస్తు) లోని అంశములను గవర్న్మెంటు వారి వలన

యేర్పరచబడినప్రకారము సరిపై చేయవలయును. అనగా, అట్టి దరఖాస్తులో కనివ సంగతుల వాస్తవ్యతను దృఢపరచుకొనవలయును.

(3) అయితే యీ అభివృద్ధిపని పూర్తి అయిన పండ్రెండు నెలలలోపల రిజిస్టరు చేయుటకు దరఖాస్తుచేయవలయును. అటుచేయనంతట దరఖాస్తును పుచ్చుకొను ఆఫీసరు అర్జిని నిరాకరించవచ్చును.

ఈ యాక్టు అమల్లోకివచ్చుటకు పండ్రెండు నెలలకు పూర్వము ముగింపు అయిన, అభివృద్ధిపనుల విషయములో పైవాయిదా నిర్ణయించబడి వున్నది. అంతకు పూర్వము కాబడిన అభివృద్ధిపనులకు రిజిస్టరుచేయ నక్కరలేదన్నట్టు ఎంచతగివున్నది. 32 వ సెక్షన్ యొక్క (a) క్లాజులో భూస్వామిచేసిన అభివృద్ధిపని అనేకారణమున పన్ను హెచ్చుచేయను కోరునపుడు అభివృద్ధిపని రిజిస్టరుకాబడివుండవలయుననిన్ని లేదా సదరు అభివృద్ధిపని ఈ యాక్టుయొక్క ప్రారంభమునకు పూర్వము పదునైదు సంవత్సరములలో చేయబడియుండినదై యుండవలెనని చెప్పబడియున్నది; కాబట్టి ఈ ఆక్టు అమల్లోకివచ్చుటకు పూర్వము మొదటి సంవత్సరములో కాబడిన అభివృద్ధిపనిని తప్పక రిజిస్టరు చేయించవలయును. అంతకు పూర్వపు వాటిని రిజిస్టరు చేయించనక్కరలేకనే హెచ్చుబన్నును కోరవచ్చును.

భూస్వామిచేసిన అభివృద్ధిపనిని అతను మాత్రమె రిజిస్టరుచేయవచ్చునని ఈసెక్షనులో చెప్పబడివున్నది. రయితుచేసిన అభివృద్ధిపనిని రిజిస్టరుచేయు విషయములో యీలాటిహక్కు అతనికి కలుగచేయలేదు. అయితే 17 వ సెక్షను ప్రకారము అభివృద్ధి విషయమైన సాక్ష్యమును అతను రెకార్డు చేయించవచ్చును.

అభివృద్ధిపనిని రిజిస్టరు చేయించుటవలన భూస్వామి 32వ సెక్షన్ ప్రకారము హెచ్చు పన్నుకు వ్యాజ్యము దాఖలుచేయుటకు అనుకూలముగావుంటున్నది. అలాటి రెజిస్ట్రేషను అభివృద్ధిపనియొక్క కిమ్మతును తెలుపుటకుగాని లేదా అందువలన హెచ్చు పన్ను కోరుటకు సాక్ష్యముగాగాని వుండచాలదు. రెజిస్ట్రేషన్ చేయడములేదని నిరాకరించినపుడు అలాగు నిరాకరించిన వుత్తరువుమీద డిస్ట్రిక్టు కలెక్టరుకు, షెడ్యూలులోని (B) భాగమ్మ్యుయొక్క నె2రు ప్రకారము అప్పీలుచేయవచ్చును.

రెజిస్ట్రేషన్‌కు దరఖాస్తుచేయబడినపుడు రయితుకు నోటీసు యివ్వవలయునా అక్కరలేదా అనువిషయమై యీ సెక్షనులో యేమియు చెప్పబడియుండలేదు. 32 వ సెక్షను ప్రకారము హెచ్చు శిస్తుకు భూస్వామి దరఖాస్తుచేయుటకు రెజిస్ట్రేషన్ హక్కును కలుగజేయుచున్నది. గనుకనున్ను, అభివృద్ధిపని చట్టప్రకారముగాని లేదా భూస్వామియొక్క స్వంత ఖర్చువల్లగాని లేదా రయితుకు సహాయముచేయుటవల్లగాని అభివృద్ధిపని జరిగినయెడలనే రెజిస్టరుకాబడును గనుక రయితుకు నోటీసు యివ్వడము ధర్మము. 17 వ సెక్షనుప్రకారము అభివృద్ధిపని విషయమై సాక్ష్యమును రెకార్డుచేయుటకు చేయబడు దరఖాస్తు విషయములో రయితుకు నోటీసును యివ్వవలయునని చెప్పబడివున్నది.

అభివృద్ధిపని విషయమై సాక్ష్యమును రెకార్డుచేయుటకై దరఖాస్తు.

17. (1) ఒక అధీనభూమి విషయములో ఈ యాక్టు జారీ అయిన తర్వాత చేయబడిన యేదేని యభివృద్ధి పనినిగురించి సాక్ష్యమును రెకార్డు చేయవలయునని యే భూస్వామి యైనను అధీనభూమి తాలూకు రయితయినను కోరునెడల, అతడు కలెక్టరునకు దరఖాస్తు పెట్టుకోవచ్చును; అంతట సదరు కలెక్టరు, రెకార్డు చేయనగు కారణములనుబట్టి సదరు దరఖాస్తు పెట్టుకొనుటకు న్యాయమైన సబబులు లేవని తలంచిననే తప్ప, ఇరు పార్టీలకును ఎరుక చేయబడు కాలమందును స్థలమందును సదరు సాక్ష్యమును రెకార్డు చేయవలెను.

(2) ఈ సెక్షను ననుసరించి యే సంగతియైనను రెకార్డు చేయబడినపుడు, ఆ రెకార్డును, భూస్వామికిని రయితుకును లేక వారిననుసరించి దావా చేసెడి యేమనుష్యులకైనను అటుపిమ్మట జరిగెడు ప్రతిచర్యలోను సాక్ష్యముగా అంగీకరింపనగును.

నోట్సు:--అధీనభూమి అనుపదమునకు అర్థము 3 (3) సెక్షన్‌లో చూడవలయును.

అభివృద్ధిపని	,,	3 (4)	,,
భూస్వామి	,,	3 (5)	,,
రయితు	,,	3 (15)	,,

ఇది బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 81 వ సెక్షనును అనుసరించివున్నది.

16 వ సెక్షన్‌లో భూస్వామియే అభివృద్ధిపనిని రిజిస్టరు చేయించవలయునని చెప్పబడివున్నది. 17 వ సెక్షలో భూస్వామిగాని అధీనభూమియొక్క రయితు అయినను భూమికి చేయబడిన అభివృద్ధిపనిచేయించినట్టు సాక్ష్యమును రెకార్డుచేయుమని కోరవచ్చును.

ఈదరఖాస్తును కలెక్టరుకు దాఖలుచేసికొనవలయును. కలెక్టరును మాటకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరని యెంచవలయును.

18 వ సెక్షనుప్రకారము చేయబడు అభివృద్ధిపనులకు యిది అన్వయించదు. సాక్ష్యమును రెకార్డుచేయక నిరాకరించిన సందర్భములో షెడ్యూలుయొక్క B భాగము నె 3 రు, ప్రకారము డిస్ట్రిక్టు కలెక్టరుకు అప్పీలుచేయవచ్చును. ఇందుకు కాలము నిర్ణయించబడలేదు.

సాధారణముగా వ్యవసాయము చేయునప్పుడు చేసెడి యభివృద్ధి పనుల విషయములో మినహాయింపు.

18. 13 వ, 14 వ, 15 వ సెక్షన్లలో ఏమి చెప్పియున్నను నిమిత్తము లేకయే, రయితు, తాత్కాలికమైన బావులను, నీటికాలువలను, కట్టలను, సరదడవు పనులను, ఆవరణములను, లేక యితరమైన పనులను, సాధారణముగా వ్యవసాయము చేయునప్పుడు అట్టి పనుల విషయములో చేయఁబడు చిల్లరమార్పులను లేక మరమ్మతులను చేయుటకు హక్కు కలిగియుండును; మఱియు 17 వ సెక్షనులోని నిబంధనలు అట్టి పనులకు గాని మరమ్మతులకుఁగాని ప్రయోగింపవు.

నోట్సు:—రయితు అనుమాటకు అర్థము 3 (15) సెక్షనును చూడవలయును.

ఈ సెక్షనువలన రయితు తనయిష్టప్రకారము కొన్ని అభివృద్ధిపనులను చేయవచ్చును. అట్లాగు చేయుటలో భూస్వామికి రయితుకు అభివృద్ధిపని చేయువిషయమైన తగాయిదాలను గురించిన 13, 14, 15 వ సెక్షనులలోని షరతుల ప్రకారము జరుప నగత్యములేదు. 17 వ సెక్షనులోనుండి ప్రకారము సాక్ష్యమును రికార్డు చేయడముకూడా జరూరులేదు.

ఈ అభివృద్ధిపనులు సాధారణముగా వ్యవసాయము చేయునప్పుడు కావలసినదిగా వుండవలయును మరియు ఈలాటి స్వల్ప అభివృద్ధిచేయునపుడును 11 వ సెక్షనును గమనమందుంచుకొని భూమిని వ్యవసాయమునకు అనర్హముగా చేయకూడదు.

రయితులకును భూస్వాములకును వారి పాయకారీ రయితులతోఁ గల సంబంధములు.

19. ఈ యాక్టులో మఱియొక విధముగా ప్రత్యేకించి నిబంధింపఁబడి యున్ననే తప్ప, రయితుకును ఆతని పాయకారీ రయితులకును లేక భూస్వామికిని అతని సొంత భూమియొక్క పాయకారీ రయితుకును గల సంబంధములను, భూమియొక్క వేఱయే సొంత గాంౘ్రదయొక్కయైన హక్కులను, ఈ యాక్టుయొక్క నిబంధనలు దిట్టపఱుపవు.

నోట్సు:—రయితు ఈమాటకర్థము 3 (15) సెక్షనులో యివ్వబడివున్నది.

భూస్వామి ,, 3 (5) ,, ,,

సొంతభూమి ,, 3 (10) ,, ,,

134, 158 వ సెక్షనులను చూడవలయును.

సముదాయపు భూములు ఒకరికి ఇయ్యఁగూడదు.

20. కళ్లములు, పశువులు నిలిచెడి స్థలములు, గ్రామకంఠములు, ఏ యెస్టేటులోఁగాని అందఱి గ్రామస్థుల ఉపయోగార్థమై ప్రత్యేకించి యుంపఁబడినట్టి యితర భూములు, ఇవి, లోకల్ గవర్న్మెంటువారు ఈ విషయమై చేసెడి విధులకు లోనై డిస్ట్రిక్టు కలెక్టరుయొక్క వ్రాఁతమూలమైన హుకుము లేకయే వేఱయే యితర కార్యముకొఱకైనను ఇయ్యఁ గూడదు, లేక ఉపయోగింపఁ గూడదు.

వివరణము.—శాశ్వతపు ఫయిసలాయితికి తర్వాత భూస్వామి అట్లు ప్రత్యేకించి యుంచినట్టి యే భూమియైనను సముదాయపు పనులకు వేనికిని ఇఁక ముందు అగత్యము లేదని కలెక్టరు అభిప్రాయపడునపుడు అదిభూస్వామికి మరల చెందును.

చెఱువు గర్భముల విషయములో మినహాయింపు.

ఈ సెక్షనులో నుండు నది యేదియు, ఏ యెస్టేటులోనయిన నుండెడి చెఱువు గర్భములకు ప్రయోగపడదు, లేక దానిపైని భూస్వాములకు ఉండెడి హక్కులను బాధింపదు.

నోట్సు:—భూస్వామి ఈపదమున కర్థము 3 (5) సెక్షనును చూడవలయును.

ఈ సెక్షను రద్దుకాబడిన 1865 సం॥ VIII రు మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 11 వ సెక్షను iv షరాను అనుసరించి వున్నది.

ఇవి అనగా కళ్లములు, పశువులు నిలిచెడు స్థలములు, గ్రామకంఠములు, గ్రామస్థులందరికి ఉపయోగార్థమై ప్రత్యేకించి యుంచబడినట్టి యితర భూములు ఈ సెక్షనువలన జిల్లా కలెక్టరుయొక్క అధీనమునకు లోబడినట్లు స్పష్టమగుచున్నది. 1865 సం॥ 8 రు ఆక్టులో ఈ అంశము వ్యక్తముగా లేదు.

నివేశనములు గ్రామకంఠముల క్రిందవచ్చుచున్నది. ఆలాటి నివేశనములలో యిండ్లు లేక వ్యవసాయము ప్రస్తుతము జరుగుచున్నది. వాటి విషయములో యెవరు చర్యపుచ్చుకొనవలసివుండునది తీర్మానింపవలెను. పర్మనెంటు సెటిల్ మెంటుకు దరిమిలాని వేశనములుగా వుండినయెడల (జమీన్ దారుకు) భూస్వామికి చెందవలయును, అటులేనంతట ఆలాటి నివేశనములకు 1905 సంవత్సరము III రు మదరాసు భూమి ఆక్రమణ ఆక్టుప్రకారము డిస్ట్రిక్టు కలెక్టరు క్రమముజరుపవలయును.

ఈ సెక్షనులో పర్మనెంటు సెటిల మెంటుకు దరిమిలాను భూస్వామివలన పై పనులకు ప్రత్యేకించబడిన భూములు ఆయాపనులకు అగత్యము లేదని కలెక్టరు అభిప్రాయపడినయెడల భూస్వామికి చెందునని వివరణములో చెప్పబడియున్నది. పర్మనెంటు సెటిల్ మెంటు కాల

మపుడు వుండు మైతరహా భూములు యిపుడు ఆయాపనులకు వుపయోగించబడని యెడలగాని లేదా ఆయాపనులకు అగత్యములేని యెడల గాని యేమిచెయ్యవలసినదిన్ని ఆక్టులో లేదు.

ఈసెక్షలో నుండనదేదియు ఏయెస్టేటులోనుండు చెరువు గర్భములకు ప్రయోగపడవు అని వున్నది. చెరువు గర్భములే గాక అనేకములైన యితర పొరంబోకులువున్నవి. ఈపొరంబోకులు గ్రామస్తుల కందరికి వుపయోగమైనదికాదు. ఆలాటి పొరంబోకు భూములను యెవరైనను ఆక్రమించి సాగుబడిచేసిన యెడల అందుల శిస్తు యేలాగున వసూలుచేయవలసినదనుకు ఆక్టులో లేదు. రయితీ భూములను భూస్వామియొక్క అనుమతిలేనిదే ఆక్రమించుకొనినయెడల 45 వ సెక్షను ప్రకారము క్రమము జరిపి కలెక్టరు విధించు హెచ్చు పన్నును వసూలుచేసుకొని 163 వ సెక్షక్ ప్రకారము అతనిని వెడలగొట్టవచ్చును. ఈ సెక్షక్‌లోవుదహరించబడిన బాబతు భూములున్ను చెరువు గర్భమును, నవుకరినిమిత్తము యివ్వబడిన భూములున్ను సొంతభూములున్ను, గాక తక్కిన సాగుకాదగిన భూములురయితీభూములని చెప్పబడివున్నది.

అయితే సాగుబడికిలాయఖు అయిన భూములు సాగుబడికిలాయఖుకాని పొరంబోకులనెడు భూములు బంజరు భూములుగా భావించవలయునని ఆలోచన సభలోనిం దములవల్ల కనిపించుచున్నది గాని వ్యక్తముగా లేదు.

సముదాయపు భూములను విధులకు విరుద్ధముగా అధీనమందు కలిగియుండు వారిని తొలగించుట.

21. 20వ సెక్షనులో ఉదారింపబడిన భూములలో దేనినిగాని సదరు భూమి యేపనికిగాను ప్రత్యేకించి యుంపబడినదో ఆ పనికి కాకుండ వేతే యే పనికైనను, లేక లోకల్ గవర్న్మెంటు వారిచే చేయబడిన విధులకు విరుద్ధముగానైనను అధీనపర్చుకొనునట్టి యే మనుష్యునైనను అట్లు అధీన పర్చుకొనుటకు ప్రారంభించినది మొదలు ముప్పది సంవత్సరములోగా ఎప్పుడయినను కలెక్టరు 1905 వ సంవత్సరపు మదరాసు భూమి ఆక్రమణ ఆక్టులో నిబంధించి యుండు విధమున సమ్మరీగా తొలగింపవచ్చును ; మరియు ఆ భూములమీద పెట్టియుండు, కట్టియుండు, లేక వేసియుండు ఏపైరుగాని ఫలితముగాని, కట్టడముగాని లేక వస్తువుగాని డిస్ట్రిక్టు కలెక్టరు తీర్మానించునట్టి సముదాయపు పనులకు వినియోగింపబడవలయును.

నోట్సు:— 1905 వ సంవత్సరపు మదరాసు భూమి ఆక్రమణ నె. III. రు ఆక్టుయొక్క 6, 7 సెక్షనులు యీక్రింద వుదహరించడమైనది. ఈ సెక్షనులలోనుండు నిబందనలప్రకారము అమలు జరుపవలయును.

1905 మదరాసు భూమి ఆక్రమణ నె III. రు ఆక్టు.

ఈ 1905 సంవత్సరపు మదరాసు భూమి ఆక్రమణ ఆక్టును అనుసరించి చేయబడిన నిబంధనలు యీ క్రింద వుదహరించడమైనది.

దీనిని 22 వ సెక్షనులో చేర్చిచదువవలయును.

భూమి ఆక్రమణఆక్టుయొక్క నిబంధనలు20వ, 21 వ సెక్షననను సరించిన ఉత్తరువులకు ప్రయోగించుట.

22. 1905 వ సంవత్సరపు మదరాసు భూమి ఆక్రమణ ఆక్టులో 10 మొదలు 14 వరకుండు సెక్షన్లయందలి నిబంధనలు, సాధ్యమైనంతమట్టుకు, ఈ యాక్టుయొక్క 20 వ 21 వ సెక్షన్లననుసరించిన ఉత్తరువులకు ప్రయోగించును.

నోట్సు:—1905 వ సంవత్సరపు మదరాసు భూమి ఆక్రమణ III. రు ఆక్టుయొక్క 10 మొదలు 14 వరకుండు సెక్షనులను యీ క్రిందవుదహరించడమైనది.

రయితీభూమివిషయములో ఊహ.

23. ఏ వ్యాజ్యెమందుగాని, చర్యయందుగాని, ఏభూమియైనను పాతబంజరయినదియు లేకపాతబంజరు కానట్టి రయితీ భూమి అయినదియు నిర్ధారణ చేయవలసియున్నపుడు, వేఱువిధముగా ఋజువుచేయబడువఱకు అది పాతబంజరు కానట్టి రయితీభూమి యనిఊహింపబడవలయును.

నోట్సు:—పాతబంజరు అనుపదములకు అర్థము 3 (7) సెక్షక్ నునుచూడవలయును
రయితీభూమి ,, 3 (16) ,,

భూమియొక్క విచక్షణ తెలియనంతట ఆలాటిభూమి పాతబంజరుకానట్టి రయితీభూమి అనియెంచబడును. అది పాతబంజరు అని నిర్ధారణచేసికొనవలసినది ఆయాపార్టీలయందుండును.

3 వ అధ్యాయము.

రయితులు చెల్లింపవలసిన పన్నుయొక్క రేట్లనుగుఱించి సామాన్య నిబంధనలు.

(పన్ను) హెచ్చించుటను మట్టుచేయుట.

24. ఈ యాక్టుచే నిబంధింపబడినట్లు తప్ప రయితుయొక్క శిస్తును హెచ్చింపగూడదు.

నోట్సు:—రయితు అనుమాటకు అర్థము 3 (15) సెక్షనును చూడవలయును.
పన్ను ,, 3 (11) ,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 28 వ సెక్షనును అనుసరించివున్నది.

"వారము" రేట్లు హెచ్చించబడవు (29 సెక్షక్ నుచూడుము) 40 వ సెక్షను ప్రకారము ధాన్యరూపముగా చెల్లించవలసినపన్నును ఒక నిర్ణయమైన రొక్కరూపమయిన పన్నుగా మార్చుటకు భూస్వామి దరఖాస్తుచేయవచ్చును. ఇందుకు నిబంధనలు 40 వ సెక్షనులో యివ్వబడి వున్నది.

ఈ ప్రెసిడెంసిలో జమీన్దారీలలో యిష్టమువచ్చినప్రకారము పన్నును హెచ్చించు ఆచారమును నిలుకడచేయగలందులకు ఈ సెక్షను యేర్పాటుచేయబడివున్నది. పన్ను హెచ్చించు విషయములో 26, 29, 30, 31, 32, 33, 34, 35, 36 సెక్షనులలో నిబంధనలను యేర్పాటుచేయబడివున్నది. ఈనింబధనుల రొక్కరూపముగా పన్ను చెల్లించెడు సందర్భములలో అన్వయించుచున్నదిగాని ధాన్యరూపముగా చెల్లించుపన్నులకు అన్వయించవు, అయితే రాబోవు 46 వ సెక్షనుప్రకారము ధాన్యరూపముగా చెల్లించు పన్నులను రొక్కరూపముగా మార్చుకొనవచ్చును.

ఆక్టు ప్రారంభమైన తర్వాత రయితీభూమిని స్వాధీనము చేసినపుడు చెల్లింప వలసిన పన్ను.

25. ఈ యాక్టు ప్రారంభమయిన తర్వాత భూస్వామి పాతబంజరు కాకుండ వేఱే రయితీభూమిని ఎవని స్వాధీనము చేయునో అట్టి ప్రతి రయితును, ఇరుగు పొరుగున నుండెడు అదే విధమయినట్టియు అట్టి ఆనుకూల్యము లేకలిగినట్టియు భూములకు ఉండునట్టి రేటుకు మించని రేటు ప్రకారముగాని, లేక అట్టి రేటు తెలిసికొనుటకు సాధ్యము కానియెడల, మనవి చేసికొనినమీదట క్రమమయిన దనియు న్యాయమయిన దనియు కలెక్టరు తీర్మానించునట్టి రేటుప్రకారముగాని, శిస్తు చెల్లించుటకు బద్ధుడై యుండును.

(ప్రీమియము) బహుమానము పుచ్చుకొను విషయమై మినహాయింపు.

ఈ సెక్షనులో నుండున దేదియు, (భూమిని) రయితుస్వాధీనము చేయునపుడు భూస్వామి (ప్రీమియము) బహుమానము దేనినయినను పుచ్చుకొనుటను నిషేధించదు ; అట్లు స్వాధీన మియ్యబడిన రయితు, ఎట్టి సందర్భములయందుగాని, తనకు భూమి స్వాధీన మియ్యబడిన తర్వాత, అట్లు స్వాధీన మిచ్చినందుకు బహుమానముద్వారాగాని లేక వేఱే ప్రతిఫలము రూపముగాగాని పైకము నేమైన చెల్లించుటకు బద్ధుడు కాడు. మఱియును, రయితుయొక్క యే యధీనభూమిగాని, అట్టి యే బహుమానము విషమయిగాని లేక ప్రతి ఫలము విషయమయిగాని లేక దానియొక్క యే భాగము విషయమయిగాని యే చార్జికిని లోబఱుపగూడదు.

నోట్సు:—భూస్వామియను పదమునకు కర్థము 3 (5) సెక్షనులో వివరించబడివున్నది.

పాతబంజరు	,,	3 (7)	,,
రయితు	,,	3 (15)	,,
అధీనభూమి	,,	3 (3)	,,

రయితీభూమి స్వాధీనము చేయబడిన ప్రతిరయితున్ను ఆజుబాజులోనుండు అదేవిధమైన అదే అనుకూలములు గలిగిన భూమికివుండునట్టి రేటుకుమించని రేటు ప్రకారము పన్ను చెల్లించవలయును.

(1). భూమిని రయితు స్వాధీనముచేయునపుడు భూస్వామి బహుమానము అనగా నజరానా పుచ్చుకొనవచ్చును.

(2). అటు స్వాధీనముచేయబడిన తరువాత బహుమానమునుగాని (నజరాగాని) వేరే ప్రతిఫలమునుగాని రయితు చెల్లించుటకు బద్ధుడుకాడు.

(3) ఆలాటి బహుమానమునకుగాని ప్రతిఫలమునకుగాని లేక దానియొక్క యే భాగమునకుగాని రయితుయొక్క అధీనభూమి పూచిపడదు. అనగా భూమిమీదగాని ఫలము మీదగాని సదరు ప్రతిఫలమును వసూలు చేయుటకు క్రమము జరుపకూడదు.

అనుభవపుహక్కుగల రయితులు క్రమమయినట్టి, న్యాయమైనట్టి రేట్ల ప్రకారము పట్టాలను పుచ్చుకొనుటకు హక్కుదార్లుగావున్నారు. ఆలాటివిషయములో తకరార్లువుండిన యెడల, ఈ ఆక్టుయొక్క నిబంధనప్రకారము వ్యాజ్యెమువలన ఇరు కక్షిదార్లలో యెవరైన వొకరు దానికి వ్యతిరేకముగా చూపెట్టిన నేతప్ప లేనంతట రయితు అంతకుపూర్వము చెల్లించుచుండిన రేటు క్రమమయినదనియు న్యాయమైనదనియు యెంచబడును. ఈ ఆక్టుయొక్క 25 సెక్షనుయొక్క నియమము యేమనగా, ఈ సెక్షనును 28 వ సెక్షనుతో కలిపి చదివినపుడు అనుభవపు హక్కుగల రయితు క్రమమయిన న్యాయమైన రేట్లప్రకారము పన్నును చెల్లించవలయుననియు, తత్కాలములో చెల్లించవలసిన పన్ను, అనగా ప్రస్తుతము అమల్లోవుండు పన్ను సరియైనదనియు, న్యాయమైనదనియు, రుజుపుకాబడువరకు అది సరియైనదనియు, న్యాయమైనదనియు వూహించబడును.

ఆచారమును అనుసరించియు, సాంప్రదాయమునుబట్టియు, అనుభవముబట్టియు, పూర్వపు కాలములయందు తొందరచేయుటనుబట్టియు యేర్పడినపన్ను ప్రస్తుతమువుండునది. ప్రస్తుతపు పన్నులు మార్చవలయునని కోరెడు అతను అతని తగాయిదాను రుజువు పరచుకొనుటకు సాక్ష్యమును తేవలయును. ప్రస్తుతము అమల్లోవుండుపన్నులు, ఈయాక్టుయొక్క 26, 29 లగాయతు 39వ సెక్షనులలోనుండు విధులను అనుసరించి యేర్పరచబడినకారణములనుబట్టియే కలెక్టరువలన తబ్దీలుచేయబడును. ఒకానొక నిర్ణయమైనకాలమున చెల్లించ వలసివుండెడు పన్నును, అనుభవపుహక్కుగల రయితులు అనుభవసిద్ధమైన నిశ్చయముతో వుండగలందులకు ఈ నిబంధనలయొక్క వుద్దేశ్యము. ప్రస్తుతము అమల్లోనుండుపన్ను (1) క్రమమైనదని వూహయున్ను (2) కొన్ని నిర్ణయమైన కారణములవల్లనే వాటి తబ్దీలుకు అనుమతిని యిచ్చుటయున్ను, (3) పన్ను యిష్టానుసారమున్ను అనిశ్చయముగానున్ను మార్చుటలో రైతులను కాపాడుటయున్ను ఈయాక్టువల్ల ముఖ్యమైనకాపుగావుంటున్నది. క్రమమైన పన్నులన్ను పైసలు చేయుటలో కలెక్టర్లకు ప్రస్తుతపు పన్ను లంగరువంటిది. ఆలాటిపన్నులను 26,29 లాగాయతు 39 వ

సెక్షనులలోనుండు నిబంధనలవల్లనే మార్చవలయును. "క్రమమయిన, న్యాయమయిన" అను మాటలకు ఈయాక్టులోగాని, మరియింతకు పూర్వమున్న యాక్టులోగాని యెక్కడను అర్థము యివ్వబడివుండలేదు. 28 వ సెక్షనును 30, 38 సెక్షనులనుకలిపి చదువుటవలన ఈపదముల యొక్క అర్థమును గ్రహించవలయును.

ఫలముయొక్క ధరలు హెచ్చుయిన్ని, భూమియొక్క పంట బలము తగ్గిపోయిన్ని, వ్యవసాయఖర్చులు హెచ్చుయిన్ని వున్న సందర్భములో ఈదిగువవుండు పద్ధతిని అవలంబించవచ్చును.

ఫలము పండించుటకు అయిన హెచ్చు కర్చు మినహాగా భూమియొక్క పంట బలము తగ్గిపోవుటకు పూర్వపు ఫలముయొక్క సరాసరిధరయను నది ప్రస్తుతపు పంటయొక్క ఆవరేజి (సగాసరి) ధరకు యేదామాషానవుండునో, పూర్వము చెల్లించినపన్ను ఇప్పుడు చెల్లించవలసిన పన్నుకు దామాషావుండవలయును. 7. వీ. రి. 94.

తక్కినవిషయములనుకూడ కోర్టువారు ఆలోచించవలయును, 3. వీ. రి. 10 ఆక్టు.29. 7 వీ. రి. 94.

ఈచట్టముప్రకారము తత్కాలములో చెల్లింపవలసిన పన్నుగాని పన్నురేటుగాని సరియైనదనియు న్యాయమైనదనియు కాదని రుజువుపరుపబడువరకు అదిసరియైనదనియు, న్యాయమైనదనియు వూహింపబడును.

ఎపుడు రయితు పన్నును తగ్గించవలయునని కోరవచ్చునో ఆకారణములను 39 వ సెక్షనులో వుదహరించబడివున్నది. (a) ప్రస్తుతము చెలామణి కాలములో ఆహారపు పంట ధాన్యముల సరాసరి ధర హెచ్చినదనియు, భూస్వామిచేత ఆతని తగులుబడిమీద చేయబడిన అభివృద్ధిపని మూలముగా రయితు పెట్టుకొనియున్నట్టిభూమియొక్క పంట బలము వృద్ధియయినదనియు, నీటి పారుదలపనిగాని లేక వేరే అభివృద్ధిపనిగాని గవర్నమెంటువారి కర్చున చేయబడియుండి ఆకారణమువలన ఆ యధీనభూమి విషయమయి గవర్నమెంటువారికి ఎక్కువ రివిన్యూగాని రేటుగాని చెల్లింపవలసినదిగా భూస్వామి న్యాయముగా కోరబడియుండినను రయితువుంచుకొన్న భూమియొక్క పంట బలము ప్రవాహముల పారుదలచే వృద్ధిచెందియుండినపుడును, 30 వ సెక్షను ప్రకారము ప్రస్తుతము వుండు పన్ను హెచ్చించడము తర్వాతక్రమమయిన, న్యాయమైనపన్నుకు వచ్చుటకు ఎదురువాదము చేయవచ్చును. లేదా (b) అధీన భూమిలో రయితుయొక్క తప్పు లేకుండ ఇసుక చేరుటవల్లగాని లేక వేరే నిర్దిష్టమయిన హేతువువలనగాని స్థిరముగా హీనదశకువచ్చినగాని, నీరు పారుదలగల భూమివిషయములో జలాధారమునుండి నీటిసప్లై శాశ్వితముగా నిలచిపోయినను గాని, ప్రస్తుతము పన్ను యొక్క చెలామణికాలములో ముఖ్యమైన ఆహారపు పంటధాన్యములయొక్క సరాసరి ప్రదేశపు ధరలు తత్కాల హేతువునుబట్టి కాకుండ తగినపుడుగాని, ప్రస్తుతము వుండు పన్నును, ఈ యాక్టుప్రకారము సరియైనట్టియు, న్యాయమైనట్టియుపన్నుకు తెచ్చుటకు ఎదురువాదము చేయవచ్చును.

30 లగాయతు 34 వ సెక్షనుల అమలు 35 వ సెక్షనుప్రకారము ఒక హద్దుకు తేబడి వున్నది. సదరు 35 వ సెక్షనులో "పై సెక్షనులో ఏమి చెప్పియున్నను సరే ఆయాసంగతి యొక్క సందర్భములనుబట్టి అయుక్తముగాగాని అన్యాయముగా గాని ఉండునట్టి యేపన్ను హెచ్చునుగానయినను * * * కలెక్టరు యేసంగతిలోను డిక్రీయియ్యకూడదు."

ఉండునట్టిరేటు:—ఇది బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 31(a) సెక్షనులోనుండి నమూనాపర్చబడినది. ఈపదములకర్థము ఆయాక్టులో వ్యక్తముగ చెప్పబడివున్నది. ఈపదములకర్థము యేమనగా సాధారణముగా అమల్లోవుండునట్టిరేటు అని అర్థము, లేదా ఆజుబాజులోనుండు రయితులలో మెజారిటిగావుండువారు చెల్లించురేటు అని అర్థము. (9. వీ. రి. 83). ఆమాటలవలన సరాసరి రేటు అని అర్థమివ్వకుగాని గ్రామములో వాస్తవ్యముగా యివ్వబడుచున్న అమల్లోనున్న వుండు రేటు. (21 క. 983.) సాధారణముగా అమల్లోనుండు రేట్లు దొరకనంతట, అమల్లోనుండు రేట్లు కొంచము హెచ్చుతక్కువగా సమీపముగా వుండుట వలన ఏది అమల్లోనుండు రేటు అనిచెప్పుటకు అనుకూలములేనపుడు, గ్రామములో అమలోవుండు అన్నిరేట్లు సరాసరిని అమల్లోవుండురేటుగా భావించవచ్చును. (21. వీ. రి.157). ఆజుబాజులో అమల్లోనుండు హెచ్చుతక్కువ రేట్లయొక్క సరాసరిని అనుసరించి అమల్లోనుండు రేట్లను తీర్మానించకూడదు. కొన్నిభూముల పన్నుయొక్క నిర్ణయమైన సాధారణరేటును తీర్మానముచేయుటకు అదేవిధమైనట్టియు, అట్టి అనుకూల్యముగలిగినట్టియు ఆజుబాజుభూములమీది పన్నుయొక్క నిర్ణయమైన సాధారణరేటు వుండవలయుననుట జరూరులేదు. 6. మ. హై.కో. రి. 239. 43.)

అదే విధమైనట్టి భూమియనుట వలన ఆ భూమియొక్క సారమునకు తత్వమునకు అన్వయించవలయును.

రయితుయొక్క కర్చు లేక భూస్వామియొక్క స్వంత కర్చుతోటి పుంజ భూమిని నంజగా మార్చినయెడల, ఆ భూమికి ఆజుబాజునవుండు అట్టి అనుకూల్యముగల, ఆలాటి యితర రయితులు చెల్లించుచుండు రేట్ల ప్రకారము పన్ను చెల్లించవలయును. (1 నా. వె. ప్రా హై. కో. 5, 178.)

ఇరుగుపొరుగు అనుటవలన తగాయిదా భూమిని ఆనుకొని వుండవలయునన్నమాటగా గాని లేక ఆభూమికి చాలాదగ్గరవున్నభూమి అనిగాని అర్థముచేయకూడదు. (1 అగ్రారిపోర్టు).

సరియైన న్యాయమైన పన్నును యేర్పాటు చేయవలయునని భూమి స్వాధీనము చేసిన తారీఖు లగాయతు వొక సంవత్సరములోగా కలెక్టరువద్ద వ్యాజ్యము తేవచ్చును. ఇందుమీద అప్పీలు డిస్ట్రిక్టు కలెక్టరుకు చేయవలయును.

బంజరుభూమిని సాగుబడికి తెచ్చు నిమిత్తమైగాని ఆధీనభూమి మీాద అభివృద్ధిని చేయు నిమిత్తమైగాని మొదట తక్కువ రేటున నిర్ణయింపఁబడిన పన్నును హెచ్చించుట.

26. (1) ఎస్టేటులోని బంజరుభూమిని చక్కఁబెట్టి సాగుబడికి లాయకగునట్లు చేయుటకుగానయినను, లేక దానియందు శాశ్వతమగు అభివృద్ధిపని నేదయిన చేయుటకుఁగానయినను, లేక అధీనభూమిలో చెట్లు నాఁటుటకుఁ గానయినను, లేక యీ యాక్టు ప్రారంభ మగుటకు పూర్వము ఏదేని ప్రీమియము నకుఁ గాని, ఋణమునకుఁగాని, వేఱె వెలకుఁగాని చేసికొన్న యొక కరారు ననుసరించియయినను, రయితు, ఆభూమికిఁ గాను అంతకు పూర్వము చెల్లింపఁదగియుండి నట్టి న్యాయమయిన రేటుకన్నను లేక యిరుగుపొరుగున నుండెడు అదే విధమయినట్టియు అట్టి అనుకూల్యములే కలిగినట్టియు భూమికి న్యాయముగా చెల్లింపఁదగినట్టి రేటుకన్నను, తక్కువపన్ను రేటుకు తన భూస్వామివద్ద పట్టా పుచ్చుకొన్నపుడుగాని లేక అతనితో ఒడంబడిక చేసికొన్నపుడుగాని, అట్టితక్కువ రేటు ఏషరతులమీాదను ఏకార్యములకొఱకును ఇయ్యఁబడినదో ఆ షరతులను ఆ కార్యములను రయితు సరిగా నెఱవేర్చుచుండు నంతవఱకును, అట్టి తక్కువ రేటు ఎంతకాలమువఱకు కరారును బట్టిగాని ఆచారమునుబట్టిగాని చెల్లింపనగునో అంతకాలమువఱకును, అట్టిపన్ను హెచ్చింపఁదగినదిగా నుండదు.

(2) ఎంతకాలమువఱకు అట్టి తక్కువ రేటు గల శిస్తుచెల్లింపనగునో ఆ కాలము గడచిన తర్వాత, లేక అట్టి తక్కువ రేటు ఏషరతులమీాదను ఏ కార్యములకొఱకును ఇయ్యఁబడినదో ఆషరతులను ఆకార్యములను సరిగా నెఱవేర్చనియెడల, భూస్వామి నిండు రేటుచెందుటకు హక్కుకలిగియుండును.

(3) సబ్ సెక్షను (1) లో నిబంధించియున్న ప్రకారము తప్ప, భూస్వామి భూమిని ఏ రేటుకు పన్నుకు ఇచ్చియుండునో అట్టి రేటు ఏదయినను, ఆ భూమికిఁగాని లేక యిరుగు పొరుగున నుండెడు అదే విధమయి నట్టియు అట్టి అనుకూల్యములే కలిగినట్టియు భూమికిఁగాని అట్లు ఇచ్చుటకుపూర్వము రయితు చెల్లింపఁదగియుండినట్టి న్యాయమైన రేటుకన్నను తక్కువగానున్న పక్షమందు, అట్టి రేటును, సదరు భూస్వామియొక్క జీవిత కాలమునకు

తర్వాత సదరు పన్నును పొందుటకు అర్హుఁడగు మనుష్యుఁడు అంగీకరింపవలసిన దనెడి నిర్బంధము లేదు.

నోటుసు:—ఎస్టేటు అనుపదమున కర్థము 3 (2) సెక్షనులో వివరించబడివున్నది.
అభివృద్ధిపని ,, 3 (4) ,,
రయితు ,, 3 (15) ,,
పన్ను ,, 3 (11) ,,
భూస్వామి ,, 3 (5) ,,

ఈ సెక్షనులోని మూడవ సబ్ సెక్షను రద్దు కాబడిన 1865 వ సంవత్సరపు VIII రు మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 11 సెక్షను (iv) సబ్ సెక్షనును అనుసరించివున్నది.

ఈ క్రిందవివరించిన సందర్భములలో కంట్రాక్టులోని షరతుల విరుద్ధమగు పన్ను హెచ్చింపదగదు.

ఎంతకాలము అమల్లోవుండును.

1. బంజరు భూమిని చక్కబెట్టి సాగుకు లాయకగునట్లు చేయుటకు. 2. అధీన భూమియందు శాశ్వితమయిన అభివృద్ధిపని నేదయినను చేయుటకు.	తక్కువ రేట్లు, ఏషరతులమీాద, ఏకార్యములకొరకు ఇయ్యబడినదో ఆషరతులు ఆకార్యములు రయితుసరిగా నెరవేర్చుచుండువరకు.
3. ఈయాక్టు ప్రారంభమగుటకుపూర్వము (a) ప్రీమియమునకుగాని, ఋణమునకుగాని, వేరే వెలకు గాని చేసికొన్న కరారునుబట్టిన్ని.	తక్కువరేట్లు ఎంతకాలము వరకు కరారును బట్టిగాని ఆచారమునుబట్టిగాని చెల్లింపనగునో అంతకాలమువరకు.

పన్ను హెచ్చింప తగదు.—

రెండవ సబ్ సెక్షనులో పూర్తి శిస్తు యెపుడు చెల్లించవలసినదిన్ని వివరించబడివున్నది.

భూస్వామి ఈసెక్షనుయొక్క (1) వ సబ్ సెక్షను ప్రకారము గాక యితర కారణములవలన తక్కువరేట్లకు రయితుకు అమరకము చేసిన యెడల, భూస్వామిజీవితకాలమువరకు సదరు తక్కువ రేట్ల అమల్లోవుండును. అటుపిమ్మట ఆయాభూములమీాద పూర్తి శిస్తు మూడవ సబ్ సెక్షను ప్రకారము కట్టబడును.

పూర్వపు జమీాన్‌దారువల్ల అనుకూలమైన రేట్లప్రకారము యివ్వబడిన భూముల మీాది పన్ను జమీాన్‌దారు హెచ్చించవచ్చునా అనువిషయమైన దావా సమ్మెరిగావిచారించకూడదు. దానికి క్రమవ్యాజ్యము తేవలయును. (1 మ. లా. రి. 12.)

హక్కుగల భూస్వామియొక్క పూర్వపు అతను మోసముగాచేయు కేసులకుమాత్రమే మూడవసబ్ సెక్షను అన్వయించునట్లు యెంచకూడదు. (17 మ. లా. జ. రి. 86.)

పన్ను మొత్తమును గుఱించియు, అధీన భూమి యొక్క పరతులను గుఱించియు ఊహ.

27. ఏ రెవిన్యూ సంవత్సరములోఁగాని రయితు చెల్లించవలసియుండు పన్ను మొత్తమును గుఱించియైనను లేక అతఁడు ఏపరతులకు లోఁబడి భూమిని పెట్టుకొనియున్నాఁడో ఆ పరతులను గుఱించియైనను వివాదము కలుగు నపుడు, విరుద్ధముగా రుజువు చేయునంతవఱకు, అంతకు ముందటి రెవిన్యూ సంవత్సరమందు ఏ రేటువంతునను ఏ పరతులప్రకారమును కలిగి యుండెనో ఆ రేటువంతునను ఆ పరతుల ప్రకారమునే అతఁడు కలిగి యున్నట్లు ఎన్నఁబడును.

నోట్సు:—రెవిన్యూ సంవత్సరము అను మాట కర్థము 3 (14) సెక్షనును చూడవలయును.
రయితు ,, 3 (15) ,,
పన్ను ,, 3 (11) ,,

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 51 వ సెక్షనును అనుసరించివున్నది.

చెల్లించవలసినపన్ను విషయములో తగాయిదావున్న యెడల అంతకుముందటి రెవిన్యూ సంవత్సరమందు యేరేటువంతున రయితు చెల్లించినాఁడో ఆప్రకారము అంతకు విరుద్ధముగా రుజువు అవువరకు చెల్లించవలసివుండును:

భూమిని యేపరతులప్రకారము పెట్టుకొనియున్నాఁడో అను విషయమై తగాయిదా వచ్చిన యెడల విరుద్ధముగా రుజువు అవువరకు అంతకు ముందటి సంవత్సరములో యేపరతుల మీద వుంచుకున్నాఁడో ఆపరతులప్రకారము వున్నట్లు యెంచబడును.

ఈసెక్షన్ వొకతరహ వూహలను వివరించుచున్నది. అందులోను వ్రాత మూలకమైన కంట్రాక్టు (కరారు) లేనిది టెనెన్సి అనుభవించుచుండు సంగతులనుగురించి తెలియ చేయుచున్నది. ఒక రయితు అతనియొక్క టెనెన్సి పూర్తి అయినతర్వాతయింకనుభూమిని అతను అనుభవవించుచుండు కేసులకు ఈ సెక్షను అన్వయించు చున్నట్లు వూహను కలుగ జేయుచున్నది.

అయితే ఈవూహ సాధారణముగా అన్ని కేసులకు అన్వయించునటుల యెంచనగును.

ఇంగ్లీషు చట్టముప్రకారము కొంతకాలమువరకు రయితుగా అనుభవించవలసినరయితు వాయిదా అయినతర్వాతకూడ అనుభవించుచుండునెడల, ఆక్షేపణచేయకపోవుటవలన అతను రయితు అవుతున్నాడు. అయితే దరిమిల్లా చెల్లించవలసినపన్నును అతను పాతరేటుప్రకారము చెల్లించినయెడలగాని లేదా చెల్లించుటకు స్పష్టముగా వొప్పుకొన్నయెడలగాని అందువలన క్రొత్తటెనెన్సి సంవత్సర ప్రతిసంవత్సరము యేర్పడి జరిగిపోయిన వీలులోని పరతుల వొడంబడికలప్రకారము అమలు జరుపవలసివచ్చుచున్నది.

భూస్వామికిన్ని రయితుకున్ను యిదే నిబంధన ఈ దేశములోనున్ను అన్వయించుచున్నది. రయితుయొక్క కాలు వాయిదా అయినతర్వాత రయితు అధీనభూమిని అధీనమందుంచుకొనినయెడల, భూమిని వదలవలయునను క్రమమయిన వెడలగొట్టు నోటీసు భూస్వామి యిచ్చుటకు హక్కును కలుగజేయునంతటి అక్రమ ప్రవేశముచేసిన వాఁడు కాచాలడు. (ఇం. లా. రి. 7 క. 710). పార్టి మరల ఒక యేర్పాటుకు వచ్చేవరకు, జరిగిపోయిన కాలులోని పరతులప్రకారమేమున్ను అందులోని పన్నుకున్ను సంవత్సరపురయితుగా భూమిని అనుభవించుచున్నాఁడు. (2 క. పి. నో. 303).

అయితే 1908 సంవత్సరము 1 రు ఆక్టు అమల్లోకివచ్చినతర్వాత అధీన భూమి అనుభవము జరుగుతూవుండినయెడల, ఆ ఆక్టుయొక్క నిబంధనలప్రకారము ఆ ఒడంబడికయొక్క న్యాయము అమలు జరుగవలయును.

52 వ సెక్షన్‌యొక్క 3 వ సబ్‌సెక్షన్‌ప్రకారము క్రొత్తపట్టాలు ముచ్చిలికాలు ఒప్పుకోబడు, మార్చుకోబడు, డిక్రికాబడు రెవిన్యూ సంవత్సరముయొక్క ప్రారంభమువరకు యే రెవిన్యూ సంవత్సరములోనైనను ఒప్పుకొనబడిన పట్టా ముచ్చిలికాలు, అమల్లోవుండును.

పన్ను రేటు సరియైన దని ఊహించుట.

28. ఈ యాక్టు ననుసరించి జరిపించెడి చర్యలలో నెల్ల రయితు చట్టముప్రకారము తత్కాలములో చెల్లింపవలసిన పన్ను గాని పన్ను రేటు గాని సరియైనదియు న్యాయమైనదియు కాదని రుజువు పఱుపఁబడువఱకు అది సరియైనదనియు న్యాయమైన దనియునే ఊహింపఁబడును.

నోట్సు:—రయితు, ఈమాటకర్థము 3 (15) సెక్షన్‌లో వివరించబడియున్నది.
పన్ను ,, 3 (11) ,, ,,

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 27 వ సెక్షన్ అనుసరించివున్నది.

ప్రస్తుతము అమల్లోనుండు పన్ను, రేటు సరియైనదనియు న్యాయమైనదనియు వూహించవలయును, అది సరియైనదనియు న్యాయమైనదనియు రుజువుపరచేవరకు యిదివరలోనుండు నదియే సరియనియు న్యాయమనియు యెంచవలయును.

పార్టీలకు వొకరికొకరికివుండు అన్యోన్యసంబంధమును అనుసరించి, రైతు అతని అధీనభూమికి సరయైన న్యాయమైన రేట్లప్రకారము పన్ను చెల్లించుటకుబద్ధుఁడుగావున్నాడు. సరియైనదియు న్యాయమైనదియు కాదని రుజువుపఱుపబడువరకు తత్కాలము అమల్లోవుండు పన్ను సరియైనదనియు న్యాయమైనదనియు వూహించతగినట్టు 27 సెక్షన్‌లో నిర్ణయింపబడివున్నది. ఈ వూహయనునది రయితుకు అనుకూల్యముగా వున్నది. ఇష్టమువచ్చినటుల పన్నులను హెచ్చించుటనుండి రయితులను కాపాడుట చట్టముయొక్క వుద్దేశ్యముగా వున్నది.

"సరియైన న్యాయమైనపన్ను" అనుటవలన బహిరంగమై పోటాపోటీవలన వచ్చెడు రేటుకాదనిన్ని ఇరుగుపొరుగునవుండు భూములలో అదే విధమయినట్టియు, అట్టి అనుకూలము లయినట్టి భూమికి అదే క్లాసురయితులవలన చెల్లించబడు అమల్లోవుండు రేటు (3. పీ. రి. 10 ఆక్టు పుట 29., యస్. సి. బెం. లా. రి. నిండుబెంచి 202.) మఱియును ఫలముయొక్క ధరయున్ను, వాటిని పండించుటకు తగులుబడి అవు ఖర్చుమీదను "సరియైన న్యాయమైన పన్నులు" అర్థము యేర్పడుచున్నది. (1 పీ. రి. 3.)

ఈలాగు పన్ను సరియైనది, న్యాయమైనది కాదని రుజువుపరచుటకు గల కారణములు పన్ను హెచ్చించుటకు 30 లగాయతు 35 వరకున్ను 42 సెక్షనులలో వుండు కారణములు. పన్నుతగ్గించుటకు 38 వ సెక్షనులోవుండు కారణములవల్ల రుజువుపరచవలయును.

ఈ సెక్షనును 46 వ సెక్షనుయొక్క 4 వ సబ్ సెక్షనుతో సంప్రతించవలయును.

168 వ సెక్షను మొదలు 170 వరకు తీర్మానించబడిన పన్నులు 176 వ సెక్షను ప్రకారము సరియైనదనిన్ని న్యాయమైనదనిన్ని భావించవలయును.

29. అనుభవపు హక్కు గల ఒకరయితు తన యధీనభూమిలోని యే నేలకైనను "వారము" (అనఁగా భూస్వామికిని రయితుకును పంటను పంచుకొనుటకొఱకు గ్రామముయొక్క నిర్ణీతమైనరేటు) ప్రకారము పన్నును రొక్కముతోఁగూడ చేర్చిగాని అట్లు చేర్చకుండఁగాని, లేక వేఱువిధముగా ధాన్యరూపముగాఁగాని పంటలో నొక భాగముయొక్క మదింపువేసిన విలువనుబట్టిగాని లేక పంటనుబట్టి మాఱు చుండెడి రేట్లప్రకారముగాని, కొంతవఱకు వీనిలో నొక విధమునను కొంత వఱకు మఱియొక విధమునను లేక ఇతర విధములనుగాని చెల్లించునపుడు, అట్టి పన్ను హెచ్చింపఁదగియుండదు.

వారము రేట్లు హెచ్చింపఁదగి యుండవు.

నోట్సు—అనుభవపు హక్కుగల రయితు అను మాటకు. అర్థము—

		3 (6)	సెక్షనులో వివరించబడివున్నది.
రయితు	,,	3 (15)	,,
భూస్వామి	,,	3 (5)	,,
గ్రామము	,,	3 (19)	,,

ఈ సెక్షను రద్దు కాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుఅనెడు 1865 వ సంవత్సరము VIII వ ఆక్టు యొక్క II సెక్షను III వ సబ్ సెక్షనును అనుసరించి వున్నది.

"వారము" ను అనుసరించి పన్ను నిర్ణయమై వుండు సందర్భములో పన్నును హెచ్చించకూడదు.

"నిర్ణీత మైనరేటు" అనుమాటలు ద్వంద్వముగావున్నది. ఆచారమువల్లనిర్ణయమైన దనిగాని లేదా పోటాపోటీవల్ల నిర్ణయమైన రేట్లు అనిగాని అర్థము చేయవచ్చును. (7. మ 365, 69. ఫుల్ బెంచి).

ధాన్యపు పన్నును రొక్కపుపన్నుగా 40 వ సెక్షను ప్రకారము మార్చుకొనవచ్చును.

30. ఏ రయితైనను తన యధీనభూమియందలి యే నేలకైన ద్రవ్య రూపమైన పన్ను చెల్లించుచున్నయెడల, భూస్వామి యీ క్రింది కారణములలో ఒక దానినిబట్టిగాని ఎక్కువవానిని బట్టి గాని పన్నును హెచ్చించుటకుఁగాను కలెక్టరు నెదుట వ్యాజ్యమును దాఖలు చేయవచ్చును. కాని, వేఱెయే కారణములనుబట్టియు దాఖలుచేయఁగూడదు.

వ్యాజ్యము మూలముగా పన్నును హెచ్చించుట.

(i) ప్రస్తుతపు పన్నుయొక్క చెలామణికాలములోని తాలూకాలోని లేక జమీందారి డివిజనులోని ముఖ్యమైన ఆహారపు పంటధాన్యముల ధరలు తత్ప్రదేశమందు సగటున హెచ్చియుండుట :

(a) అయినను పన్ను ఒక నిర్ణీతమయిన రేటు లేక రేట్లవంతున శాశ్వత ముగా చెల్లింపదగి యుండునెడల, ఈ క్లాజు ననుసరించి ధరలు హెచ్చినవను కారణమునుబట్టి, అది హెచ్చింపఁదగియుండదు.

(b) మఱియును ఈ క్లాజు ననుసరించి హెచ్చించుటలో, భూమికిఁగాను పూర్వము చెల్లింపఁదగియుండు పన్నులలో రూపాయ ఒకటింటికి రెండణాల కంటె ఎక్కువగా పన్ను హెచ్చింపఁగూడదు.

(ii) ప్రస్తుతపు పన్నుయొక్క చెలామణికాలములో భూస్వామి చేతఁ గాని అతని తగులుబడి మీఁదఁగాని చేయఁబడిన అభివృద్ధిపని మూలముగా రయితు పెట్టుకొనియున్నట్టి భూమియొక్క పంటబలము వృద్ధియయియుండుట.

(iii) నీటిపాఱుదలపనిగాని లేక వేఱె అభివృద్ధిపనిగాని గవర్న్మెంటు వారి కర్చున చేయఁబడియుండి ఆ కారణమువలన ఆ యధీనభూమి విషయ మయి గవర్న్మెంటువారికి ఎక్కువ రెవిన్యూగాని రేటుగాని చెల్లింపవలసిన దిగా భూస్వామి న్యాయముగా కోరఁబడి యుండుట:

(iv) రయితు ఉంచుకొనియున్న భూమియొక్క పంటబలము ప్రవా హాదుల పాఱుదలచే వృద్ధిచెంది యుండుట.

వివరణము.—"ప్రవాహాదుల పాఱుదల" అను దానిలో, ఏటిలో నుండి నీటిపాఱుదల అదివఱకు సాధ్యము కాకుండి అపుడు అది సాధ్యపడునట్లు చేయునట్టి ఏటిమార్గములోని యేదేని మార్పు చేరును.

నోట్సు—రయితు అనుమాటకు అర్థము 3 (15) సెక్షనులో వివరించబడివున్నది.

అధీనభూమి	,,	3 (3)	,,	,,
పన్ను	,,	3 (11)	,,	,,
అభివృద్ధిపని	,,	3 (4)	,,	,,
భూస్వామి	,,	3 (5)	,,	,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 30 వ సెక్షనును అనుసరించినది.

ఈ సెక్షనులోని నాలుగు అంశములలోతప్ప తక్కిన అంశములను బట్టి పన్ను హెచ్చించబడదు. ప్రతి సబ్ సెక్షనును ననుసరించి హెచ్చించబడు సందర్భములో వేర్వేరు కారణములు వుండవలయును.

అనగా

30 (I) సబ్ సెక్షన్ ప్రకారము పన్ను హెచ్చించ వలసివచ్చినయెడల 31 వ సెక్షను ప్రకారము అమలువుండవలయును.

30 (II) సబ్ సెక్షను ప్రకారము పన్ను హెచ్చించవలసి వచ్చినయెడల 32 వ సెక్షనులోని షరతులను అనుసరించవలయును.

30 (III) సబ్ సెక్షను ప్రకారము పన్ను హెచ్చించవలసివచ్చినపుడు 33 వ సెక్షనులోని నిబంధనలను గమనించవలయును.

30 (IV) సబ్ సెక్షన్ ప్రకారము పన్ను హెచ్చించ వలసినపుడు 34 వ సెక్షనులోని రూల్సు ప్రకారము జరుగవలయును.

రైతు అధీనమందుండు భూమిమీద హెచ్చు పన్నుకు దావా తెచ్చునపుడు ఈసెక్షలోని కేసులకే వ్యాజ్యము తేవలయును. ఇతరతరహా కేసులకు వొప్పబడవు.

అధీనముభూములమీద సాధారణముగా ప్రస్తుతమువుండు పన్నును యాతాలూకా లేక జమీందారి డివిజనులోని ఆహారపు పంటధాన్యముల ధరలుసగటున హెచ్చియుండునపుడు హెచ్చించబడును, ఇదేసాధారణపద్ధతి. ఈపద్ధతిప్రకారము పన్ను హెచ్చుకాబడినప్పటికి (II), (III), (IV) సబ్ సెక్షనులప్రకారం మరల పన్ను హెచ్చుచేయువచ్చునని కూడ దావా తేవచ్చును.

ఒకానొక భూమికి ధరలుహెచ్చుకావడము ననుసరించి పన్నుహెచ్చుచేశిన వెంటనే ఆ అధీనభూమికి కొంత అభివృద్ధిపనిని భూస్వామిచేయించినయెడల మరల పన్నును హెచ్చించుటకు దావా తేవచ్చును. అదేప్రకారమే గవర్నమెంటువారు యేదైనను వొక జలాధారమునకు అభివృద్ధిపనిచేయించి అంగను అనుసరించి యీ భూస్వామియొక్క భూములమీదిపన్నును హెచ్చుచేసినయెడల అపుడు భూమిమీదిపన్నును హెచ్చించవచ్చును. మొదటి కారణమును అనుసరించి హెచ్చించినను తక్కిన మూడువిధములైన కారణములను అనుసరించి పన్ను హెచ్చించుటకు దావా తేవచ్చును. అది చెల్లును.

మొదటి సబ్ సెక్షన్ ప్రకారము తాలూకా లేక జమీన్ దారి డివిజనులోని ముఖ్యమైన ఆహారపంటధాన్యముల ధరలు హెచ్చుకాబడిన కారణము ననుసరించి పన్నును హెచ్చుచేయవలశినపుడు,

(1) శాశ్వత పన్ను యేర్పాటు చేయబడి వుండినపుడు పన్ను హెచ్చించబడదు,

(2) భూమిమీదచెల్లించతగ్గ శిస్తులో రూపాయి 1కి రెండు అణాలకంటె హెచ్చు చేయకూడదు.

(పంజాబు టెనెన్సిఆక్టుయొక్క) 22 వ సెక్షన్ ప్రకారము ప్రతికేసులోను పూర్తి అయిన అనుమతియివ్వబడిన హెచ్చునుతీర్పుయిచ్చుటకు కోర్టువారు బద్ధులుకారు, అభివృద్ధి పనిని రయితు చేసినయెడల అతనికి కంపెన్ శేషన్ పరిహారమును యిచ్చువరకు పన్నును హెచ్చించకూడదు. 7 ప. రి. 1902; 15 ప. ల. రి. 1903.

పన్నును హెచ్చించుటకు తేబడినదావాలో, ప్రతివాది తాను ప్రొప్రయిటరుఅనిన్ని రయితుకాదనిన్ని వాదించినాడు, సివిల్ కోర్టులలో వారివారికి వుండుస్వామ్యపు హక్కులను తీర్మానించు కొనవలయునని చెప్పుతూ, కమీషనరు హెచ్చుపన్నుకు డిక్రీయిచ్చినారు. కమీషనరు హక్కునుగురించిన తగాదాను తీర్మానించుటకు బద్ధుడుగావున్నట్టు అభిప్రాయపడినారు. 2 ప. రి. 1890.

అనేకభూస్వాములలో వొకడు అతని యిష్టానుసారము ఈ పన్నును హెచ్చించుటకుగాని రయితులను వెడలగొట్టుటకుగాని అధికారములేదు. ఇ. లా. రి. 3 బా. 23., ఇ. లా. రి. 3 బా. 25., 2 అగ్రా 282.

జాయింటు భూస్వాముల అనుటవలన వారివారికి రావలసిన దామాషాపన్ను జాయింటుగాగాని లేదా వేర్వేరుగాగాని వసూలుచేసుకొను యావన్మంది భాగర్లు అని అర్థము. (ఇ. లా. రి. 19 క. 593), భూస్వాములు వారివారి భాగములను వేర్వేరుగా ఒకయేర్పాటు ప్రకారము వసూలుచేసుకొనుటవలన వేర్వేరు టెనెన్సీలువున్నట్టు యెంచకూడదు. (ఇ. లా. రి. 4 క. 96. ఫుల్ బెంచి) అయితే అనేక భాగర్లయిన భూస్వాముల పైకి ఒకనికి ఇతర భాగర్లయొక్క హక్కుకు నిమిత్తములేక అతనియొక్క రయితుగావున్నట్టు ఆరయితు అనుమతినియిచ్చి అతనియొక్క స్వంతరయితువలెనే నడచుకుంటూవుండినయెడల ఆలాటి భాగరునిక్రింద ప్రత్యేక టెనెన్సి యేర్పాటుచేసుకొనుట వుద్దేశ్యముగా వుంటున్నది. (ఇ. లా. రి. 19 క, 610.)

పన్ను ప్రత్యేకముగా వసూలుచేయడము జరుగనంతట, భాగరి తనకు రాతగ్గపన్నుకు దావా తెచ్చుటకు అర్హుడుకాడు. (ఇ. లా. రి. 4 క. 96. ఫుల్ బెంచి)

ఈ లాటిసందర్భములో బాకీపడు పూర్తిపన్నుకు తక్కిన భాగర్లు వాదులుగా చేరనంతట వార్లనందరిని ప్రతివాదులుగాచేర్చి మొత్తము పన్నుకు భాగరి దావా తేవలయును. (ఇ. లా. రి. 20 క. 107.)

ఒకభాగరి అతనియొక్క భాగముమీద మాత్రము పన్నును హెచ్చించలేడు (ఇ. లా. రి. 4 క, 96, ఇ. లా. రి. 6 క. 149, ఇ. లా. రి. 8 క. 353, ఇ. లా. రి. 11 క, 644.)

ఈ సెక్షనుయొక్క పదములవలన పన్ను ధాన్యరూపముగా వుండునెడల కలెక్టరు అలాటిపన్నులను హెచ్చించుటకుగానుచేయబడిన దరఖాస్తులను పట్టకూడదు. ధాన్యరూపముగా పన్ను చెల్లించుసందర్భములో దానిని ద్రవ్యరూపముగా మార్చవలయునని 40 వ సెక్షను ప్రకారము కలెక్టరువద్ద భూస్వామిగాని రయితుగాని దావా తేవచ్చును. అటుపన్ను ద్రవ్యరూపముగా మార్చబడిన యెడల ఆ పిమ్మట దానిని హెచ్చించ వలయునని ఇరువది సంవత్సరములవరకు వ్యాజ్యము తేకూడదు. 41 సెక్షనును చూడవలయును.

అధీన భూమి యొక్క పంటబలము హెచ్చయినదనే కారణమువల్ల పన్నును హెచ్చచేయుటకు దావా తేవచ్చును. చేయబడిన అభివృద్ధిపని వలన నేరుగా అధీన భూమియొక్క పంటలో హెచ్చువచ్చి అందువలన రయితు లాభమును పొందినట్టు స్పష్టమయిన రుజువు వుండవలయును. స్వతహాగా భూసారముయొక్క శ్రేష్టత్వమును అనుసరించి పంట హెచ్చినదనే కారణమువల్ల రయితుయొక్క పన్నును హెచ్చించకూడదు.

అనేకజాయింటు భూస్వాముల క్రింద ఒక రయితుగా వుండినయెడల అభూస్వాములలో వొకరు, యితరులవలన అధికార మివ్వబడువరకు, పన్నును హెచ్చించుటకు దరఖాస్తు చేయను అనుమతిని యివ్వబడదు. అదేప్రకారమే జాయింటు రయితులలో ఒకనికిన్ని భూస్వాములకున్ను హెచ్చుపన్నును చెల్లించుటకు ఒడంబడికె వుండునెడల, తక్కిన జాయింటు రయితులందరు ఆ ఒడంబడికెకు వొప్పుకొనినటుల చూపబడువరకు వారిని అందులో బద్ధులనుగా చేయచాలదు.

అనేక జాయింటు రయితులపైకి వొకడు హెచ్చుపన్నును చెల్లించునటుల ఒడంబడికె వ్రాశియిచ్చి అలాటి హెచ్చుపన్నును యెడతెగకుండను, ఎడతెగకుండను చాలా సంవత్సరములుగా చెల్లించబడిన యెడల జాయింటు భాగరులు ఆయేర్పాటులో వొప్పుకొనినందు వలన జాయింటు రయితులు బద్ధులుగా వున్నారని అభిప్రాయము. (8 సెం. లా. రి. 511.)

రయితుకు సంబంధములేనిభూమియొక్క పంటబలము హెచ్చు లేక తగ్గు పన్ను తగ్గించుటకు గాని లేక హెచ్చించుటకుగాని మంచికారణము. పన్ను హెచ్చుచేయవలశివచ్చినపుడు, ప్రస్తుతమువుండుపన్ను అముల్లోవుండునపుడు రయితుద్వారాగాని లేదా అతనిఖర్చుతో గాని కాక, ఇతరవిధమున అభివృద్ధిపనిచేయుట వలన పంటబలము హెచ్చుకాబడి వుండవలయును.

"పంటబలమువృద్ధియయివుండుట" అనుటవలన కట్టడములు లేక ఇతర కారణములవలన హెచ్చు పన్ను వసూలు కాబడుస్థితియని అర్థముకాదు. భూమియొక్క పంటబలముయొక్క, వృద్ధియని అర్థము (19 పీ. రి. 122.) హెచ్చు శాశ్వితస్థితిగా నైనను వుండవలయును, లేదా. చాలాకాలమువరకువుండు నట్టైన వుండవలయును. అది దైవికమువలననైనను వుండవచ్చును (22. పీ. రి.350., 5 క. 56.) లేదా గవర్న్మెంటు వారివలన నైనను రయిల్వే కంపెని వారివల్లనైనను కట్టబడిన కట్టవలననైనను వుండవచ్చును. (2 ఆ గ్రా, 346,) వ్యాజ్యేకాలమునకు పంటబలముయొక్క వృద్ధివుండవలయును, తర్వాతకూడ కొంతకాలము జరుగునటుల వుండవలయును. (22 పీ. రి. 13).

ప్రస్తుతపు ఆక్టులోని 30 వ సెక్షను ప్రకారము హెచ్చు (పన్ను) నిమిత్తము తేవలసిన దావా భూస్వామి వల్లనేగాని లేదా అనేక భూస్వాములు వుండినయెడల భూస్వాములు అందరును కలిసి తేవలయును, భాగరి భూస్వామికి అతనియొక్కపన్ను ప్రత్యేకముగా చెల్లించునటుల కబూలియతును, రయితు వ్రాశి యిచ్చినప్పటికికూడ, ఈలాటి వ్యాజ్యమును భాగర్లుగా వుండువారలు తెచ్చిన యెడల చెల్లదు. ఈ హెచ్చు (పన్ను) చట్టప్రకారము చేయవలయును; క్రమముగా తేబడినదావా ద్వారానున్ను (హెచ్చు) చేయవలయును. (ఇ. లా. రి. 17. క. 695.)

ఇజారాదారు యొక్కకాలులో పన్నును హెచ్చించ కూడదను షరతుగానిలేదా ఏర్పాటుగాని లేనంతట, ఇజారాదారు క్రింద అనుభవించు రయితులయొక్క పన్నులను హెచ్చించుటకు అతను స్వతంత్రుడుగావున్నాడు. (ఇ. లా.రి.2క.474. 23 .వ. పీ.రి. 228)

హిందూవిధవరాలు తనపెనిమిటి ఆస్తిని స్వాధీనమందుంచుకొనినపుడు అటు స్వాధీనమందుంచుకొనడము ఆమె హక్కు ననుసరించి ఆమెగాని లేదా ఆమెయొక్క మైనరు కొడుకుతరపున సంరక్షణ కర్తగాగాని వుండునపుడు ఆమె పన్నును హెచ్చించవలయునని వ్యాజ్యము తేవచ్చును (20 క. ప్రి. క. 498).

ఏటిప్రవాహమువలన ఒక గ్రామముయొక్క చాలాభాగము కొట్టుకొని పాయి అందువలన భూమియొక్క ధర హెచ్చినపుడు అదిచట్టప్రకారము భూమియొక్క పంటబలముయొక్క "హెచ్చు" కాదని అభిప్రాయము (8. పీ. రి, 330).

రయితుయొక్కపని లేకనే భూమియొక్క పంట బలము హెచ్చయినదను సంగతిని రుజువుచేయవలసినది భూస్వామియొక్కపూచి. (9. వ. రి. 190).

(ii) సబ్ క్లాజుప్రకారము భూస్వామియొక్క అభివృద్ధిపని ఈయాక్టుప్రకారము రిజిస్టరుకాబడువరకు హెచ్చుపన్ను మంజూరుచేయబడదు. పన్ను హెచ్చు చేయుటకున్ను, పన్ను బాకీకిన్ని వ్యాజ్యమును తెచ్చుటలో చట్టవిరుద్ధమైనది యేదియునులేదు. ఈ రెండు దావాలలోను వ్యాజ్యకారణము వేరుగాను, స్పష్టముగాను వుండినను సివిల్ ప్రొసీజర్ కోడ్డుయొక్క 45 వ సెక్షనుప్రకారము ఒకటిగాచేయవచ్చును. (5 క. పీ. నో. 880.)

పన్ను హెచ్చించుటకుగాను తెచ్చిన దావాలో "స్థిరమైనరేట్ల" ప్రకారము అనుభవించుచుండు రయితు అనువాదమును రుజువుపరచుట ప్రతివాదియందున్నది. (5 క. పీ నో. 880).

పాతబంజరుయొక్క పన్నును హెచ్చించువిషయమై 47 వ సెక్షనును చూడవలయును. 189వ సెక్షనులో పన్ను హెచ్చించుటకుగాను దావాను సివిల్ కోర్టులో దాఖలు చేయకూడదని వున్నది. 193 వ సెక్షనులో ఒక గ్రామములోని అధీనభూమిని గల యెందరి రయితుల మీదనయినను వ్యాజ్యెము దాఖలుచేయవచ్చును. సరియైనది కానటువంటిన్ని, న్యాయమైనది కానటువంటిన్ని విధముననగాని, లేక 40వ సెక్షనుప్రకారముమార్చుటలో అధీనభూమివుండేని గ్రామములోని ఏర్పాటుకాబడిన "వారము"కు మించినట్టు పన్నును హెచ్చించు నటుల పన్నును హెచ్చించను కలెక్టరు డిక్రిని చేయకూడదు. 36 వ సెక్షను ప్రకారము కలెక్టరు క్రమంగా పన్నును హెచ్చించునటుల వుత్తరువుచేయవచ్చును. వరుసగా పన్నును హెచ్చించుటకు వ్యాజ్యెము తేవడము 37 వ సెక్షనుప్రకారము మితిలోవుంచబడివున్నది. బంజరు భూమిని వ్యవసాయయోగ్యముగా తెచ్చినపుడుగాని లేక అభివృద్ధిపనులు చేయుటకుగాని తక్కువరేటుమీద పూర్వము ఏర్పాటుకాబడినపన్నున్ను హెచ్చించువిషయమై 26వ సెక్షనును చూడవలయును. 168 వ సెక్షన్ ప్రకారము దరఖాస్తు చేయబడినపుడు ఈసెక్షన్ ప్రకారము వ్యాజ్యము ప్రారంభించడముగాని లేదా జరిపించడముగాని కూడదు. (178 సెక్షనును చూడవలయును).

44 వ సెక్షను ప్రకారము పన్నును చేర్చడము ఈ ఆక్టుప్రకారము పన్ను "హెచ్చించుట" యని అనిపించుకొనదు. 44 సెక్షన్ (6) వ క్లాజును చూడవలయును.

రయితు ద్రవ్యరూపముగా పన్ను చెల్లించుచుండు కేసులలోమాత్రము ఈ సెక్షను అన్వయించును. అధీనభూమియొక్క విభాగముకాని భాగముయొక్క పన్ను హెచ్చుచేయుటకు అన్వయించదు. (2 క. పీ. నో. 680., 1 క. పీ. నో. 521).

భూమిని కౌలుకు పుచ్చుకొన్నదనుపన్ను హెచ్చించవలయునని వ్యాజ్యము తేవచ్చును (23 పీ. ి. 228).

ఈయాక్టుయొక్క 200 సెక్షనులో పన్ను హెచ్చించుటకు యెవరు వ్యాజ్యము తేవలయునో ఆ వివరము యివ్వబడివున్నది.

ధర అనగాకిమ్మతు, వెల. 31 సెక్షన్ (C) క్లాజులో సరాసరి ధరలను గవర్నమెంటువారు ప్రచురపరచవలయునని వున్నది. "ముఖ్యమైన ఆహారపంటలధాన్యము" లో చెరుకు, తమలపాకు, పొగాకు, కాఫీ యీలాటివి చేరవు. (ధరల) హెచ్చు శాశ్వితముగా వుండవలయునుగాని, ఆకస్మికమైన, అనిశ్చయమై కారణమువల్ల హెచ్చుతగ్గులు అయ్యేవిగా వుండకూడదు. మరిన్ని చాలాకాలము వుండకుండ వుండువాటివలె వుండకూడదు. (6 పీ. 2. ఆక్టు 10, రూలింగులు 34). 31 వ సెక్షనులో ధరలు హెచ్చుకావడమువల్ల (పన్ను) హెచ్చించుటకు నిబంధనలను యేర్పాటుచేయబడివున్నది. 215 (6) వ సెక్షను ప్రకారము ముఖ్యమైన ఆహారపంట ధాన్యములు యేవైనదిన్ని, ధరల జాబితాలు (నిరఖునామాలు) తయారుచేయుటలో ఆఫీసర్లు అనుసరించ వలసిన నిబంధనలనున్ను లోకల్ గవర్నమెంటు వారు చేయవచ్చును.

అభివృద్ధిపని అయినదను కారణమును అనుసరించి హెచ్చుచేయుటకు పూర్వము 16వ సెక్షన్ ప్రకారము రిజిస్టరుకాబడివుండవలయును, లేదా ఆక్టు అమల్లోకి వచ్చుటకు చేరుకగా 15 సంవత్సరములకు లోపుగానైనను ఆ అభివృద్ధి పని చేయబడివుండవలెను. భూమి పంట బలమువలన హెచ్చు అయినదని తీర్మానించుటలో 4 లేక 5 సంవత్సరముల సరాసరిని లెక్కించవలయును. విశేషముగా చెడుగావుండు కాలము యొక్క ఫలమును యోచించకూడదు. (7. పీ. ి. 234).

భూమియొక్క ఫలితము యెప్పుడైన నొకప్పుడు హెచ్చుగావుండడము పన్ను హెచ్చించుటకు తగుమైనకారణముకాదు. (7 పీ. ి. 235).

రయితు యొక్క ఖర్చుతోటి అభివృద్ధిపని జరిగినయెడల, పన్ను హెచ్చించమని కోరుటకు భూస్వామికి హక్కులేద. (28 మ. 328., 28 మ. 444.)

మూడవక్లాజు, రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క II (iv) సెక్షనుయొక్క మరాను అనుసరించివున్నది. ఈక్లాజులో వుదహరించిన కారణములనుబట్టి పన్ను హెచ్చించడపు విషయమైన నిబంధనలకు 33 వ సెక్షనును చూడవలయును. జలాధారమువల్లగాని లేదా యితర అభివృద్ధిపనివల్లగాని భూమియొక్క పంట బలము హెచ్చయినట్టు రుజువుపరచనక్కరలేదు.

ప్రవాహోగుల పొరుదలను కారణముగాగిలిగి పన్ను హెచ్చించు విషయమైన నిబంధనలు 34 వ సెక్షనులో యివ్వబడివున్నవి.

కలెక్టరువద్ద ఈబాబతు వ్యాజ్యము దాఖలుచేయవలసినటుల ఈసెక్షనులో వుదహరించబడివుండినను, 178 వ సెక్షనుయొక్క మాటలవలన సివిల్ కోర్టులోనుకూడ ఈ వ్యాజ్యము దాఖలుచేయవచ్చునని సూచించుచున్నది.

37, 41, 177 వ సెక్షనులలో నిర్ణయించబడిన కాలం విధితప్ప, ఈసెక్షనును అనుసరించి తేబడు వ్యాజ్యములకు కాలావధిలేదు.

కలెక్టరుచేసిన తీర్పుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలు చేయవలయును. షెడ్యూలులోని A భాగము, నెం 2 రును చూడవలయును.

ధరలు హెచ్చినకారణమున పన్ను హెచ్చుచేయుటను గురించి విధులు.

31. 30 వ సెక్షను (i)వ క్లాజునుబట్టి హెచ్చుపన్ను కోరబడు సందర్భములో—

(a) కలెక్టరు, వ్యాజ్యము దాఖలగుటకు పూర్వము మున్ముందటి పది సంవత్సరముల కాలములోనుండు సగటుధరలను, వ్యాజ్యము దాఖలగుటకు పూర్వము మున్ముందటి యిరువది సంవత్సరములపుడు అంతమగు పదిసంవత్సరముల కాలములోని సగటు ధరలతోడ పోల్చి చూడవలయును;

(b) (a) క్లాజులో చెప్పియున్న పది సంవత్సరముల కాలములను గ్రహించడము కలెక్టరు అభిప్రాయములో సాధ్యము కాని పక్షమున, కలెక్టరు తన బుద్ధికి యుక్తమని తోఁచినట్లు వానికి బదులుగా అంతకంటె తక్కువ కాలములను గ్రహింపవచ్చును;

(c) లోకల్ గవర్న్మెంటువారి యధికారముక్రింద ప్రకటింపఁబడిన సగటు ధరలే కలెక్టరు (పోల్చిచూచుటకు) ఆధారముగా నుంచుకొనవలసిన సగటుధరలుగా నుండును; మఱియు ఈయాక్టు జారీ యయినతర్వాత వచ్చెడి య్యే సంవత్సరమునకయినను తయారుచేయఁబడు జాబితాలలో చూపఁబడి యుండునట్టి ధరలు సరియైనవిగా కలెక్టరు గ్రహింపవలయును; ఇదిగాక ఈ యాక్టు జారీ యగుటకు పూర్వము ఏ సంవత్సరమునకయినను తయారు చేయఁబడియుండిన జాబితాలలో చూపఁబడి యుండునట్టి ధరలు సరియైనవి కావని రుజువుచేయఁబడిననే తప్ప, మఱియు అట్లు రుజువు చేయఁబడు వఱకును, ఆధరలే సరియైనవని గ్రహింపవచ్చును.

(d) సగటు ధరలను పోల్చిచూచుటకు గ్రహించిన పది సంవత్సరముల కాలములు, లోకల్ గవర్న్మెంటువారు ఏప్రదేశవిషయములోనైనను ఏసంవత్సరములు కరువు సంవత్సరములుగా ఉన్నట్లు లేక ఉండి యున్నట్లు ప్రకటింతురో అట్టియావత్తు సంవత్సరములను మినహాయించఁగా మిగిలిన పది సంవత్సరములకాలముగా ఉండవలయును ;

(e) పోల్చిచూచుటకై గ్రహింపఁబడినట్టి కడపటి పది సంవత్సరముల కాలములో నుండిన సగటు ధరలకును ముందటి పదిసంవత్సరముల కాలములోనుండిన సగటు ధరలకును ఏ దామాషా యున్నదో అంత దామాషానే హెచ్చుచేసిన పన్నుకును అంతకు పూర్వమున్న పన్నుకును ఉండవలయును. అయినను, ఈ దామాషాను లెక్కించి చూచుటలో, ముందటికాలపు సగటు ధరలకంటె వెనుకటికాలపు సగటుధరలు ఎంత హెచ్చో ఆ హెచ్చులోసగము తగ్గించి గణించవలయును.

నోట్సు:—పన్ను అనుమాటకు అర్థము 3 (11) సెక్షనులో వివరించబడి వున్నది.

ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 32, 36 (b) వ సెక్షనుల ననుసరించి వున్నది.

ఈ సెక్షను 35 వ సెక్షనుకు లోబడివున్నది.

(c) క్లాజులలో నమూదు పరచబడిన నిబంధన 7 మీ. రి. 94. అనుసరించి వున్నది. మరియును, బెంగాల్. లా. రి. ఫుల్ బెంచి 202 ను కూడను చూడవలయును.

ఈ సెక్షనులో ధరలు హెచ్చినందుకుగాను పన్నును హెచ్చించుటకు నిబంధనలను యేర్పరచబడివున్నవి.

ధరలను పోల్చువిధమును (a) క్లాజులో చెప్పబడివున్నది. వ్యాజ్యము 1908 వ సంవత్సరమున దాఖలు అయిన యెడల 1898 మొదలు 1908 వరకు వుండు ధరలయొక్క సరాసరిని వ్యాజ్యము దాఖలవుటకు 20 సంవత్సరములకు మున్ముందటి 10 సంవత్సరముల సరాసరితో పోల్చిచూడవలయును. వ్యాజ్యము దాఖలవుటకు ముందటి 20 సంవత్సరములు అనగా 1888 అంతకు ముందటి 10 సంవత్సరముల సరాసరి ధరలు అనగా 1878 సంవత్సరము లగాయతు 1888 సంవత్సరమువరకు ధరల సరాసరితో పోల్చిచూడవలయును.

ఈ ప్రకారముచేయుటకు సాధ్యము లేనంత కలెక్టరు అంతకంటె తక్కువకాలమును తీసికొని సరాసరినిపోల్చవచ్చును.

లోకల్ గవర్న్మెంటువారి వలన ప్రచురపరచబడిన ధరలను ఎత్తుకొని పోల్చవలయును. ఈ ఆక్టు అమల్లోకివచ్చినతర్వాత కూడ గవర్న్మెంటువారు ప్రచురపరచు ధరలనే అవలంబించవలయును. అవి యదార్థమైనవని అభిప్రాయము. అవిసరియైనవి కావని రుజువుకాబడు వరకు వాటినే అవలంబించబడును.

(a) క్లాజు ప్రకారము పోల్చు 10 సంవత్సరముల ధరలను వుదహరించుటలో ఆ యా స్థలములోని కరువు సంవత్సరముల ధరలను వదలి దాని బదులు ఆ పదిసంవత్సరములకు ముందుండు సంవత్సరముల ధరల నమూదుచేసుకొని సరాసరి చేయవలయును. గవర్న్మెంటువారు కరువు సంవత్సరములు ఫలానివి అని ప్రచురపరతురు.

పన్ను హెచ్చించుటలో యేదామాషాను వుండవలసినది. (e) క్లాజులో వుదహరించడమైనది.

పన్ను ధరల ననుసరించి హెచ్చించుటలో గమనించవలసిన అంశములు:—

(1) పోల్చుటనిమిత్తము 10 సంవత్సరముల ధరను కలెక్టరు సాధారణముగా ఆలోచించవలయును; (2) ఈనిబంధన అన్నితరహా రొక్కరూపమైన పన్నులకు అన్వయించుచున్నది. (3) వ్యవసాయఖర్చులు వగైరాలు హెచ్చుకు కావలసివుండును, కాబట్టి ఆఖరు సరాసరిలో సగము తగ్గించడము విధాయకమైవున్నది. (7. మీ. రి. 94కూడచూడవలయును).

ఈ యాక్టుజారీ అయినతరువాత తయారుకాబడు ధరలజాబితాలు సరియైనవి కావని రుజువుకాబడువరకు వాటినే అవలంబించవలయునని వున్నది. ఈలాటి వూహాలో ఆక్టుప్యాసు అవుటకుముందుండు వాటికి లేదు. ప్రతి తాలూకా కసుబాలోని, డిప్టితహశీల్దార్ కసుబాలోని ధరలను ప్రచురపరచబడుచున్నది. ఆయాభూస్వాములువారివారి కసుబాలలోగాని, తాలూకా హెడ్డుక్వార్టర్లలోగాని ధరల జాబితాలను తయారుచేయించిన యెడల గవర్నమెంటువారు ప్రచురపరచు ధరల వాస్తవ్యతను కనుక్కొని ఆక్షేపించుటకు అనుకూలముగా వుండును. బంగాళాలో యీధరలవిషయమై వొక ఆక్షేపణనైనను 1885 వ సంవత్సరము లగాయతు యిప్పటివరకు దాఖలుచేయలేదు. ఈ జాబితాలు ఆక్షేపణార్హనీయమైనవి గాక యదార్థమైనవైనట్టు వుండుటవలనగాదు; గాని ఈధరల జాబితాలయొక్క ఆవశ్యకత భూస్వాములకుగాని రయితులకుగాని తెలియమివల్లగాని లేదా వాటిని తనిఖిచేయుటవల్ల వారియొక్క హక్కులకు వుండు లోభనష్టములు తెలియనందువల్లగాని వారు శ్రద్ధపుచ్చుకోనట్టు యెంచదగియున్నది.

భూస్వామి చేసిన అభివృద్ధిపనికారణమునపన్నుహెచ్చు చేయుటను గురించి విధులు.

32. (1) 30 వ సెక్షను, (ii) వ క్లాజునుబట్టి హెచ్చు పన్ను కోరఁబడు సందర్భములో—

(a) ఈ యాక్టునకు అనుగుణముగా ఆ యభివృద్ధిపని రిజిస్టరయి యుండిననే తప్ప, లేక ఈ యాక్టు యొక్క ప్రారంభమునకు పూర్వము పదునైదు సంవత్సరములలోపల చేయఁబడి యుండిననే తప్ప, కలెక్టరు పన్ను హెచ్చుకు ఆమోదింపఁగూడదు ;

(b) (పన్ను) హెచ్చుయొక్క మొత్తమును నిర్ణయించుటలో కలెక్టరు-

(i) ఆ యభివృద్ధిపని వలన కలిగినట్టి లేక బహుశః కలుగునట్టి పంటబలములో వృద్ధి ;

(ii) ఆ యభివృద్ధిపనికి అయిన తగులుబడి ;

(iii) ఆ యభివృద్ధిపనిని ఉపయోగించు కొనుటకు చేయువలయు ప్రయత్నమునకును సాగుబడికిని అగు తగులుబడి; మఱియు

(iv) ఇప్పుడున్న పన్ను, అంతకంటె ఎక్కువ పన్నును ఆ భూమి భరింపఁగల శక్తి ; వీనినిగుఱించి యోచింపవలయును.

(2) ఆ యభివృద్ధి పనివలన అంచనా వేయఁబడ్డ ఫలము కలుగని పక్షమునఁగాని కలుగుట నిలిచిపోయిన పక్షమునఁగాని. యీ సెక్షనును

అనుసరించి డిక్రీ యిచ్చిన (పన్ను) హెచ్చు అయినది, రయితు అయినను అతనికి తర్వాత అతని హక్కుగలవారు అయినను దరఖాస్తు పెట్టుకొన్న మీఁదట, కలెక్టరుచే సవరణకు లోనై యుండును.

నోట్సు:—పన్ను అనుమాటకు అర్థము 3 (11) సెక్షనులో వివరించబడివున్నది.
అభివృద్ధిపని ,, 3 (4) ,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 33 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను 35 వ సెక్షనుకు లోబడి వున్నది.

అభివృద్ధి పనులను రిజిస్టరు చేయడము విషయమై 12 వ సెక్షనులో వుదహరించ బడి వున్నది. ఈ సెక్షను యొక్క రెండవ సబ్ సెక్షను మొదటి సబ్ సెక్షనును మితిలోవుంచుతున్నది. ఎట్లనగా, రెండవ సబ్ సెక్షనులో రయితుగాని హక్కుకలిగి అతని వుత్తరవారసులుగాని కలెక్టరు చేసిన వుత్తరువును పునర్యోచన చేయవలయునని కోరుటకు హక్కును యిచ్చుచున్నది. పునర్ విమర్శకుగాను దరఖాస్తు చేయుటకు కాలావధి నిర్ణయించ బడలేదు. రెండవ సబ్ సెక్షను క్రిందచేయు బడిన వుత్తరువు మీాద డిస్ట్రిక్టు కోర్టుకు అప్పీలు చేయవచ్చును. షెడ్యూలు A భాగము నెం. 5 రు. 32 వ సెక్షనులో భూస్వామివల్ల చెయ్యబడిన అభివృద్ధి పనులవల్ల పన్ను హెచ్చించవలసిన విధులను నిరూపించుచున్నది.

పాత చట్టములో భూమికి అభివృద్ధిపనిని అతని స్వంతఖర్చుతో చేసి అందులకిమ్మత్తును హెచ్చించినయెడల హెచ్చుపన్నును పొందుటకు భూస్వామి అర్హుడుగావుండెను. ప్రస్తుతపు 32 వ సెక్షనులో ఆలాటి కేసులలో హెచ్చించు మొత్తమును తీర్మానించుటకు నిష్కర్ష అయిన నిబంధనలు యేర్పాటుకాబడినవి. మొదటిదేమనగా:—(a) క్లాజు ప్రకారము ఈ యాక్టుకు అనుగుణముగా అభివృద్ధిపని రిజస్టరు అయియుండిననే తప్ప లేక ఈయాక్టుయొక్క ప్రారంభమునకు పూర్వము 15 సంవత్సరములలోపల అభివృద్ధిపని చేయబడియుండిననే తప్ప కలెక్టరు పన్ను హెచ్చించుటకు చేయుబడు దరఖాస్తును ఆమోదింపకూడదు.

రెండవది—ఈలాగు (పన్ను) హెచ్చుయొక్క మొత్తమును నిర్ణయించుటలో కలెక్టరు

(1) ఆ యభివృద్ధిపని వలన కలగినట్టి లేక బహుశఃకలుగునట్టి పంటబలములో వృద్ధి; అదివరలోనే చేబడిన హెచ్చుకు ఈ కారణము మతిలోవుంచలేదు. హెచ్చు బహుశఃకావచ్చునను వూహావుండినయెడలకూడా దావా చేయవచ్చును. ఈ వూహ అనుమానమైనదిగా వుండకూడదు. కొంతమట్టుకు నమ్మకముతో నిశ్చయించతగివుండవలయును.

(ii) ఆ యభివృద్ధిపనికి అయిన కర్చు.

(iii) ఆ యభివృద్ధిపనిని వుపయోగించు కొనుటకు చేయవలసిన ప్రయత్నమునకును సాగుబడికిని అయినకర్చు;

(iv) ఇప్పుడున్న పన్నును అంతకంటె హెచ్చుపన్నును ఆభూమి భరించునా అను విషయమునున్ను; వీటిని గురించి యోచించవలయును.

కొన్ని కేసులలో అభివృద్ధిపనియొక్క కర్చుస్వల్పముగా వుండును. మరికొన్ని కేసులలో అభివృద్ధిపనిని వుపయోగించుకొనుటకు రైతు చాలా కర్చులను చేయవలసివుండును. ఈ రెంట యేదైనను వొకటిగాని లేదా రెండును గాని హెచ్చుమొత్తమును తీర్మానించుటలో ముఖ్యమైన అంశముగా వుండును. మరియును, పన్ను అదివరకే చాలా హెచ్చుగావుండును, అభివృద్ధిపని చేసిననుకూడ భూమికి అదివరలో వుండుభారీ పన్నుకంటె హెచ్చుపన్నును భరింప నవకాశము లేకవుండును.

మొదటి సబ్ సెక్షనుయొక్క నిబంధనలు రెండవ సబ్ సెక్షనుయొక్క నిబంధనల వలనమితిలోవుంచబడినవి. ఏలననగా రైతుగాని అతని తర్వాత హక్కుగల వారుగాని అభివృద్ధిపని వలన అంచనా వేయబడిన ఫలము కలుగని పక్షమునగాని లేక ఆలాటి ఫలముకలుగుట నిలిచిపోయిన పక్షమునగాని, కలెక్టరును అతను చేసిన డిక్రీని మరల ఆలోచించవలయునని అర్జిపెట్టవచ్చును. డిక్రీయొక్క రివిన్యూసు పొందు హక్కు మొదటి రైతునకే వుండలేదు. అతనికి తర్వాత రైతుగా వచ్చువారలు, వారల వారసులుగా వుండినను లేక అస్సైనీలకును లేక ట్రాన్సుఫరు ద్వారా అధీన భూమి పొందిన అతనికి కూడా హక్కుగలదు. పన్ను డిక్రి చేయించుటలో ఉద్దేశించిన ఫలము అవవృద్ధి పనివల్ల రాలేదనిగాని రావడము లేదనిగాని రివ్యూకు లేక పునరాలోచనకు కారణముగా వున్నది.

3 (4) సెక్షన్‌లో, అధీనభూమియొక్క కిమ్మత్తుకు వస్తుతః హెచ్చుచేయువుపయోగమయిన పనులు అభివృద్ధిపని అని చెప్పబడియున్నది. అధీనభూమియొక్క స్థితికి అనానుగుణ్యముగాను భూమికి తిన్నగా లాభకరమైనదిగా లేనిపని అభివృద్ధిపనికాదు. చేయబడి అభివృద్ధిపనివలన అధీనభూమియొక్క ఫలము హెచ్చి రయితు లాభముపొందినట్టు స్పష్టమైన రుజువు వుండవలెను,

గవర్న్మెంటు వారుచేసిన అభివృద్ధి పని కారణమున పన్ను హెచ్చు చేయుటను గురించి విధులు.

33. 30 వ సెక్షను (iii) వ క్లాజును బట్టి హెచ్చుకోరఁబడు సందర్భములో, పన్నును, గవర్న్మెంటు వారు చేసిన అభివృద్ధి పనికై వారికి భూస్వామి న్యాయముగా చెల్లింప వలసిన మొత్తమునకు లేక అట్టి మొత్తములో దామాషా భాగమునకు హెచ్చింపవచ్చును.

నోట్సు:—పన్ను అనుమాటకు అర్థము 3 (11) సెక్షన్‌లో వివరించబడివున్నది.
అభివృద్ధిపని ,, 3 (4) ,,
భూస్వామి ,, 3 (5) ,,

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 11 (iv) సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను కూడ 35 వ సెక్షనుకు లోబడి వున్నది.

ప్రవాహోదుల పారుదల కారణమున పన్ను హెచ్చుచేయుటనుగురించి విధులు.

34. 30 వ సెక్షను (iv) క్లాజునుబట్టి హెచ్చుకోరఁబడు సందర్భములో:—

(a) కలెక్టరు, తాత్కాలిక మయినదిగా మాత్రమే యుండునట్టిలేక ఆకస్మికమయినదిగా మాత్రమె యుండునట్టి యే వృద్ధిని గాని లక్ష్యపెట్టఁగూడదు;

(b) కలెక్టరు, తనకు యుక్తముగను న్యాయముగను ఉండునట్లు తోఁచునట్టి మొత్తమువఱకు పన్నును, హెచ్చు చేయవచ్చునుగాని భూమిలోని పంట నికరముగా ఎంత వృద్ధియయినదో దాని కిమ్మతులో సగమునకంటె హెచ్చుగా భూస్వామికి చెందునట్లు చేఁయగూడదు.

నోట్సు:—పన్ను అనుమాటకు అర్థము 3 (11) సెక్షన్‌లో వుదహరించిబడివున్నది.
భూస్వామి ,, 3 (5)

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 34 వ సెక్షన్‌ను అనుసరించివున్నది.

ఈ సెక్షన్‌ను 35 వ సెక్షనుకులోబడి వున్నది. 7 వీ. రి. 235; 22 వీ. రి. 350 లను అనుసరించి పై (a) క్లాజువున్నది.

ఈసెక్షన్‌లో ప్రవాహోదుల పారుదల కారణమువలన పన్ను హెచ్చించు విషయమైన నిబంధనలు అదియును సహజమైన కారణములలో వొక కారణము, అనగా ప్రవాహోదుల పారుదలవలన పంట బలము హెచ్చు అయినదనే కారణమువలన పన్ను హెచ్చించవచ్చును.

కలెక్టరుపన్ను సరియైనమట్టుకున్ను, న్యాయమైనమట్టుకున్ను హెచ్చించ వచ్చునని అధికారము వున్నప్పటికి, (b) క్లాజులో ఆ అధికారమును మట్టుపరచి భూమియొక్క ఫలములోని నికర హెచ్చు అయినదో ఆ "ధరలో సగముకంటె హెచ్చుగా" పన్నును జాస్తి చేయకూడదు.

పన్ను హెచ్చు యుక్తమైనదిగాను న్యాయమైనదిగాను ఉండవలయును.

35. 31 నుండి 34 వఱకుండు సెక్షనులలో ఏమి చెప్పియున్నను సరే, ఆయాసంగతియొక్క సందర్భములను బట్టి **అయుక్తముగాఁగాని అన్యాయముగాఁగాని ఉండునట్టి** యే పన్ను హెచ్చుకుఁగా నయినను లేక అధీనభూమి యందు గ్రామమందు ఏర్పడి యున్నట్టియు 40 వ సెక్షను నిబంధనలప్రకారము రొక్కముగా మాఱఁబడినట్టియు వారముయొక్క కిమ్మతుకు మించి పన్నును హెచ్చించునట్లుగా ఏర్పడునట్టి యే పన్ను హెచ్చుకుఁగానయినను, కలెక్టరు ఏ సంగతిలోను డిక్రీ ఇవ్వఁగూడదు.

నోట్సు:—పన్ను అనుమాట కర్థము 3 (11) సెక్షన్ లోవివరించబడివున్నది.
అధీనభూమి ,, 3 (3) ,, ,,
గ్రామము ,, 3 (19) ,, ,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 35 వ సెక్షనును అనుసరించివున్నది.

31 లగాయతు 34 వరకు సెక్షన్ లలో వుండు నిబంధనలు ఈ సెక్షనుకు లోబడివున్నది. 28 వ సెక్షనును అనుసరించి తత్కాలమునకు చెల్లించ తగ్గ పన్నుగానిలేదా పన్నుయొక్క రేటుగాని యింకుకు వ్యతిరేకముగా రుజువు కాబడువరకు సరియైనదని వూహించవలయును.

ఈ సెక్షను వల్ల ఆయాసందర్భాను సారము దావా న్యాయమైనది కాదనియు, సరియైనది కాదనియు కలెక్టరు అభిప్రాయపడినయెడల పన్ను హెచ్చుచేయక నిరాకరించుటకు అధికారమును యిచ్చుచున్నది.

క్రమక్రమముగా (పన్ను) హెచ్చు చేయునట్లు ఉత్తరవు చేయుటకు అధికారము.

36. 30 వ సెక్షన్ యొక్క (i),(ii),(iv) క్లాజుల ననుసరించి (పన్ను) హెచ్చుకుఁగాను డిక్రీ యిచ్చునట్టి కలెక్టరు ఆడిక్రీని తత్క్షణమే పూర్ణముగా అమలులోనికి తెచ్చినయెడల రయితునకు సంకటము కలుగు నని తలఁచిన పక్షమున, దానిని క్రమక్రమముగా హెచ్చు చేయవలయునని, అనఁగా డిక్రీ అయిన హెచ్చుయొక్క పరిమితివఱకు, అయిదు సంవత్సరములకంటె మించక యెన్ని సంవత్సరములదాఁకయిన ప్రతి సంవత్సరమును క్రమక్రమముగా పన్నును అధికము చేయవలయునని అతఁడు ఉత్తరువు చేయవచ్చును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) సెక్షన్ లో వివరించబడివున్నది.
రయితు ,, 3 (15) ,,

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 36 వ సెక్షనును అనుసరించివున్నది.

30 వ సెక్షన్ యొక్క మూడవ క్లాజు ప్రకారము పన్ను హెచ్చుచేయ బడినపుడు క్రమక్రమముగా పన్ను హెచ్చించునట్లు వుత్తరువుచేయకూడదు.

(పన్ను) హెచ్చు చేయుటకయినట్టి వ్యాజ్యెములువరుసగా తెచ్చుటకు గల హక్కుయొక్క పరిమితి.

37. (1) ధరలు హెచ్చిన వను కారణముమీఁద పన్ను హెచ్చించుటకుఁగాను తెచ్చిన వ్యాజ్యెమును, దానిని దాఖలుచేయుటకు పూర్వము ఇరువది సంవత్సరముల లోఁగా ఆ పన్ను ఈ యాక్టును జారీచేయక ముందుగాని లేక జారీచేసిన వెనుకఁగాని రొక్కముగా మార్పఁబడి యుండినపక్షమున లేక హెచ్చింపబడియుండిన పక్షమున లేక హెచ్చించుటకు గాను తెచ్చిన వ్యాజ్యెము దాని సారాంశములనుబట్టి కొట్టివేయఁబడి యుండిన పక్షమున, పట్టఁకూడదు.

(2) ఈ సెక్షనులో నుండున దేదియు సివిల్ ప్రొసీజరు కోడుయొక్క 373 వ సెక్షను నిబంధనలను బాధింపదు.

నోట్సు:—పన్ను అనుమాటకు అర్థము 3 (11) సెక్షనులో వుదహరించబడి వున్నది.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 37 వ సెక్షనును అనుసరించివున్నది.

హెచ్చు చేయుకాలము కూడ 177 వ సెక్షను ప్రకారము నిర్ణయించబడివున్నది.

ప్రతివాదియొక్క పన్నును హెచ్చించ వలయునని ఒక వ్యాజ్యములో వాది డిక్రీ పొందినపిదప, పాతరేటు ప్రకారము పన్నును ఒప్పుకొనినను, వాదికి డిక్రీ కాబడిన హెచ్చు పన్నుయొక్క హక్కును అతను పరిత్యజించుకొనలేరు. (6.వీ.రి.ఆక్టు 10,రూలింగులు,37).

కలక్టరు యొక్క డిక్రి ననుసరించి రయితు యొక్క పన్ను ఆదివరలోనె హెచ్చించబడిన యెడల, న్యాయమయిన కాలము వరకు రయితును తొందరచేయకుండా వుండుట స్పష్టముగా ధర్మమైనపని. అదేప్రకారమే భూస్వామి పన్ను హెచ్చించవలయునని దావా తెచ్చి దావా తోసివేయబడిన యెడలకూడా ఇదేప్రకారము వుండవలయును కాబట్టి చట్టములోరయితు యొక్క పన్ను హెచ్చించబడినపుడుగాని, లేక 40 వ సెక్షన్ ప్రకారం పన్ను మార్చబడినపుడుగాని, లేక 30 వ సెక్షన్ 1 వ క్లాజు ప్రకారం పన్ను హెచ్చించుటకు డిక్రీకాబడిన యెడలగాని ఆలాటి మార్పుదల హెచ్చించుట జరిగిన తేదీ లగాయితు 20 సంవత్సరములవరకు పన్ను హెచ్చించుటకు దావా తేకూడదు.

ఇదే కారణమునుబట్టి తీర్పుచెప్పుటకు బదులు అందుల సాగాంశములను అనుసరించి వ్యాజ్యము తోసివేయబడిన యెడల ఆలాగు వ్యాజ్యము తోశివేయబడిన తేదీ లగాయతు 20 సంవత్సరములవరకు రయితుయొక్క పన్ను హెచ్చించబడదు. కోర్టువారియొక్క అనుమతి మీద సివిల ప్రొసీజర్ కోడ్డుయొక్క 363 వ సెక్షన్‌లోని నిబంధనలప్రకారము వ్యాజ్యము ఉపసంహరించుకొనబడినయెడల అదివేరు విధముగావుండును.

పన్నును తగ్గించుట.

వ్యాజ్యముమూలముగ పన్నును తగ్గించుట.

38. (1) అనుభవపు హక్కుగల రయితు, తన అధీన భూమిలో ఏ నేలకైనను ద్రవ్యపు పన్ను చెల్లించునపుడు, అతఁడు ఈ క్రింది కారణములలో నొకదానినిబట్టిగాని ఎక్కువ వానిని, గాని పన్ను తగ్గించుటకుఁగాను కలెక్టరు నెదుట వ్యాజ్యము తేవచ్చును. కాని వేఱె యేకారణములనుబట్టియు వ్యాజ్యము తేఁగూడదు.—

(a) అధీన భూమిలోని నేల, రయితుయొక్క తప్పు లేకుండ, ఇసుక చేరుటవలనఁగాని లేక ఆకస్మికమయినట్టిగాని క్రమక్రమమైనట్టి గాని వేఱె నిర్దిష్టమైన హేతువువలనఁగాని స్థిరముగా హీనదశకు వచ్చియుండుట; లేక

(b) నీటిపాఱుదల గల భూమి విషయములో దానికి ఆధారమైనట్టి ఇరిగేషన్ వొర్కునుండి సరపరా శాశ్వతముగా నిలిచిపోయియుండుట; లేక

(c) ప్రస్తుతపు పన్నుయొక్క చెలామణికాలములో తాలూకాలో లేక జమీందారి డివిజనులో ముఖ్యమయిన ఆహారపు పంట ధాన్యములయొక్క సగటు ప్రదేశపు ధరలు, తత్కాల హేతువునుబట్టి కాకుండ, తగ్గియుండుట.

(2) ఈ సెక్షను ననుసరించి తేఁబడిన యే వ్యాజ్యములోఁగాని, కలెక్టరు, తనకు యుక్తముగను న్యాయముగను తోఁచునట్లు పన్నునుతగ్గించుటకు ఆజ్ఞాపింపవచ్చును; మఱియు (1) టి సబ్ సెక్షనుయొక్క (c) క్లాజు ననుసరించి తగ్గింపు మొత్తమును నిశ్చయించుటలో 31 వ సెక్షనుయొక్క (a), (b), (c), (d) క్లాజులలో చెప్పియుండెడి సలహాలను గమనింపవలయును.

నోట్సు:— పన్ను అనుమాట కర్థము	3 (11)	సెక్షలో వుదహరించబడివున్నది.	
అనుభవపుహక్కుగల రయితు	3 (6)	,,	,,
అధీనభూమి	3 (3)	,,	,,
రయితు	3 (15)	,,	,,

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 38 వ సెక్షనును అనుసరించి వున్నది. 168 వ సెక్షన్ ప్రకారము దరఖాస్తుచేసినయెడల, ఈ సెక్షన్ ప్రకారము వ్యాజ్యము ప్రారంభించకూడదు) లేదా వ్యాజ్యము జరుపకూడదు. (178 సెక్షనును చూడుము). ఈ సెక్షన్‌లో కలెక్టరు యెదుట వ్యాజ్యముదాఖలుచేయవచ్చునని నమూదువుండినప్పటికిన్ని, 178వ సెక్షన్‌లో డిస్ట్రిక్టుకోర్టులో వ్యాజ్యము దాఖలుచేయు విషయమై నమూదుపరచబడివున్నది. 44 వ సెక్షన్ ప్రకారము పన్ను కమ్మిచేయుట, ఈ ఆక్టుయొక్క నిబంధనప్రకారము పన్ను తగ్గించుటకాదు. (44 సెక్షన్ 6 క్లాజుచూడుము). 193 వ సెక్షన్‌లో, ఒకటే భూమియొక్క రయితులుగాను, దావాకు సమ్మంధించిన అన్ని అధీనభూములున్ను ఒకటే గ్రామములో వుండినయెడల యెందరు రయితులయినను ఒకటిగాచేరి పన్ను తగ్గించవలయునని దావా తేవచ్చును. 200 సెక్షన్‌లో యేలాటిభూస్వామిమీద వ్యాజ్యము తేవలసినది చెప్పబడివున్నది. ఈ సెక్షన్ ప్రకారము పన్ను తగ్గించుటకుగాను దరఖాస్తుచేయుటయొక్క హక్కును భూస్వామికిన్ని రయితుకున్ను వుండు యేకాంట్రాక్టువల్లనేగాని తీసివేయదు. (187 వ సెక్షనును చూడవలయును). భూస్వామివలన పన్నువిషయమై తేబడిన దావాలో పన్ను తగ్గించవలయునని రైతు తగాయిదా చేయకూడదు.

అమల్లోవుండిన రేటు కంటె పన్ను హెచ్చుగా వున్నదనే కారణముతో పన్నును తగ్గించుటకుగాను రయితు దావా తేవచ్చును. (21 పి. ర. 404).

ఈ సెక్షను ప్రకారము దావా తెచ్చుటకు కాలావధి యేమియు నిర్ణయింపబడలేదు. షెడ్యూలు యొక్క, A భాగము, నె 3 రును చూడవలయును. వరుసగా వ్యాజ్యమును తేవడము 39 సెక్షను వలన మట్టుపరచబడివున్నది. 41, 177 సెక్షనులను చూడవలయును.

కలెక్టరుయొక్క తీర్పుమీద డిస్ట్రిక్టు కోర్టుకు అప్పీలు చేయవలయును, (షెడ్యూలు యొక్క A భాగమునె 3 రు).

పన్నును తగ్గించుటకు వ్యాజ్యమునకు వుండవలసిన కారణములు—

(*a*) (1) అధీనభూమిలో యిసుకవల్లమేట వేయుట.

(2) అందులో అకస్మాత్తయినగా లేదా క్రమ క్రమమైనట్టిగాని నిర్దిష్టమైన హేతువువల్ల శాశ్వతముగా తక్కువ దశకువచ్చుట.

(పైరెండు కేసులలోను రయితు యొక్కతప్పువుండ కూడదు.)

(*b*) నంజె (పల్లపు) భూముల విషయములో నీరాధారమునుండి శాశ్వతముగా అధీన భూమికి నీరురాక నిలిచిపోవుట.

ఇది భూస్వామియొక్క పనివల్లనైనను వుండవచ్చును. లేక ఇతర కారణములవల్లనైనను వుండవచ్చును.

(*c*) ఆహారపు పంట ధాన్యములయొక్క అవరేజి (సరాసరి) ధరలు తగ్గుట.

ఇటు తగ్గుట ఆగ్రామము వుండు తాలూకాలో గాని జమీన్‌దారి డివిజన్‌లో గాని వుండి, హంగామి హేతువును బట్టి వుండకూడదు.

రొక్కరూపముగా పన్ను చెల్లించు అనుభవపు హక్కుగల రయితులకు ఇది అన్వయించుచున్నది. ఈలాగు పన్ను తగ్గించడము న్యాయమునుబట్టి వున్నది.

భూస్వామి కొన్ని కారణములనుబట్టి పన్నును హెచ్చించ వలయునని కోరవచ్చునని ఈ యాక్టులోవున్నది అదేప్రకారమే రయితున్ను కొన్ని కారణములబట్టి బరువైన పన్నును తగ్గించవలయునని కోరవచ్చును.

38 వ సెక్షనుయొక్క (a) క్లాజును అనుసరించి హీనదశకు వచ్చుట శాశ్వితముగా వుండవలయును. ద్రవ్యఖర్చువలనను, యుక్తి నుపయోగించుట వలనను హీనదశను తొలగించుటకు అనుకూలముపుండినయెడల హీనదశ శాశ్వితమైనదికాదని చెప్పుటకు అవకాశము లేదు. (ఇ. లా. రి. 20. క. 579). "శాశ్వితముగా" అనుమాటకు ధారాళమైన అర్థమును చేయుటా ఆయా సందర్భానుసారము నుపయోగించవలయును. (ఇ. లా. రి. 20 క. 579).

హీనదశకురావడము అకస్మాత్తుగావుండడము గాని, లేక క్రమక్రమముగా వుండునది గాని జరూరులేదు, అది యెట్లాగైనను వుండవచ్చును. ఇందులో ముఖ్యమైనది ఆలాటి హీనదశకు రావడము రయితుయొక్క తప్పుగాకుండ వుండవలయును. ఇటు హీనదశకు రావడము రయితు యొక్క పనులవల్ల తటస్థించినయెడల ఈ సెక్షను ప్రకారము అతను యేలాటి పరిహారమున్ను పొందజాలడు.

ప్రస్తుతపు చట్టప్రకారము పన్నుతగ్గించడము వ్యాజ్యము మూలముగానే చేయవలయును. ఇందులకు కారణము వ్యక్తముగావున్నది. భూస్వామి తెచ్చిన దావాలో రెండు అంశములు మాత్రమే తీర్మానించవలసి వున్నది. (1) రయితు చెల్లించవలసిన పన్ను యెంత; (2) అది చెల్లించబడినదా. 38 వ సెక్షన్‌లో చెప్పబడిన కారణముల మీద పన్నుతగ్గించు తగాయిదాను చేయుటకు రయితుకు అవకాశమివ్వడము మిక్కిలి అసంభావితమైనది. ఏలననగా అటుయిచ్చినయెడల ప్రత్యేకమైన అంశములకు అది కారణమగును.

విస్తీర్ణము తగ్గినదను కారణమున పన్నును తగ్గించుటకు దావా తేవడము విషయమైన నిబంధనలు 42 వ సెక్షనులో చూడవలయును.

ఈ సెక్షనువలన అభివృద్ధిపని విషయమైన వుత్తరువు యొక్క తారీఖు లగాయితు అభివృద్ధిపని అమల్ జరుగక పోయినదను కారణమున పన్ను తగ్గించ వలయుననియు కోరవచ్చును. ఇది వాస్తవ్యముగా లాభకరముగా రయితులకు వుపయోగించునా లేక చట్టమును భర్తిచేయుటకు వ్రాయబడినదో తెలియలేదు. 11 పీ. రి. 291 లో రయితుయొక్క తప్పులేనిది కాబడిన కేసులకు అతనుకోరిన ప్రకారము పన్ను ముజరాయివ్వవలసి వున్నదని అభిప్రాయ పడినారు.

రోడ్డు పనుల నిమిత్తము గవర్నమెంటు వారివలన భూమికి కాబడినపన్నును చెల్లు క్రింద వేయవచ్చునని పన్నుబాకీ దావాలో తీర్పు చేశినారు, (6. పీ. రి. 10 ఆక్టు, 24.) మరియును, పన్ను బాకి వసూలు చేసికొనుటకు తేబడిన దావాలో తగ్గి పోవలయునను (ప్లీ) వాదముమీద తీర్మానించుటకు కోర్టువారికి అధికారమువున్నది. (23. పీ. రి. 117.)

పన్ను తగ్గించుటకు దరఖాస్తును రయితు కలెక్టరువద్ద చేసికొనవలయును.

రయితు యెంత పన్ను తగ్గించుటకు లోబడి వుంటున్నాడో అనిన్ని, యెంతభూమి నీటి ప్రవాహము వలన కొట్టుకొని పోయిదనిన్ని రుజువు వుంచవలసిన పూచి రయితుమీద వున్నది. (2 పీ. రి. 10 ఆక్టు. 27.) విస్తీర్ణములో తగ్గిపోవడము వాస్తవముగా వుండవలెను. అనేక కాలములయందు వుపయోగించబడిన కర్రలయొక్క పొడవుల తేడను అనుసరించిన భేదములను వొప్పకూడదు. (21 పీ. రి. 404. పీకె 82. పుట 212.)

పన్ను తగ్గించుటకుగాను వ్యాజ్యెములు వరుసగా తెచ్చుటకుగల హక్కు యొక్క పరిమితి.

39. 38 వ సెక్షను (1) టి (C) సబ్ సెక్షను ననుసరించి దాఖలు చేయబడిన వ్యాజ్యెములో, పన్నును తగ్గించుచు, లేక వ్యాజ్యెముయొక్క సారాంశములనుబట్టి వ్యాజ్యెమును కొట్టివేయుచు డిక్రీ చేయబడినపుడు, ఏ క్రొత్తవ్యాజ్యెమును గాని, అట్టి డిక్రీ తేదినుండి ఇరువది సంవత్సరములలోపల దాఖలు చేయబడినయెడల, అదే సబ్ సెక్షను ననుసరించి పట్టగూడదు. అయినను, ఈసెక్షనులో నుండునదేదియును, సివిల్ ప్రొసీజరు కోడ్డుయొక్క 373 వ సెక్షను నిబంధనలను బాధింపదు.

నోట్సు:—పన్ను అనుమాట కర్థము 3. (11) సెక్షన్‌లో వివరించబడియున్నది. 37 వ సెక్షనును చూడవలయును.

పన్నును (ద్రవ్యరూపముగా) మార్చుట.

మహసూలు రూపముగ చెల్లింపదగు పన్నును వ్యాజ్యెము ద్వారామార్చుట.

40. (1) అనుభవపు హక్కుగల రయితు తన యధీన భూమిలో ఏ నేలకయిన శిస్తును మహసూలు రూపమ్ముగగాని పంటలోని భాగమునకు మతింపువేసిన కిమ్మతును బట్టిగాని పంటనుబట్టి మాఱునట్టి రేట్లవంతునగాని లేక కొంతవఱకు వానిలో నొకవిధమునను మఱికొంతవఱకు వేఱె విధమునను గాని, లేక కొంతవఱకు ఈ విధములలో ఒక విధమునను లేక ఎక్కువ విధములను మఱికొంతవఱకు నగదుగను, చెల్లించు సందర్భములో, రయితుగాని భూస్వామి

గాని ఆ పన్నును ఒక నియమమైన ద్రవ్యరూపపు పన్నుగా మార్చుటకుఁ గాను కలెక్టరు నెదుట వ్యాజ్యెము తేవచ్చును.

(2) అట్టి వ్యాజ్యెములో కలెక్టరు, సదరుమార్పు చేయవలయునా అను సంగతిని తీర్మానింపవలయును, మఱియు అతఁడు అట్లు మార్చుటకు అంగీకరించునెడల, మహాసూలు రూపముగఁగాని మఱియొక విధముగఁగాని ఉండు పన్నుకు బదులుగా ద్రవ్యరూపపు పన్నుగా చెల్లించవలసిన మొత్తమును, సదరు ద్రవ్యరూపపు మార్పు అమలులోనికి వచ్చెడి కాలమును, నిర్ధారణ చేయుచు ఒక డిక్రీని జారీచేయవలయును.

(3) ఆ నిర్ధారణ చేయుటలో కలెక్టరు ఈ క్రింది సలహాలలో ఒక్కొకదానిని గుఱించి తగినట్టుగా యోచింపవలయును:—

(a) ఏదేని యొక ప్రదేశ విషయములో క్షామ సంవత్సరములుగా ఉన్నట్లు లేక ఉండినట్లు లోకల్ గవర్న్మెంటువారు ప్రకటించునట్టి సంవత్సరములు కాక తక్కిన కడచిన పది సంవత్సరముల కాలములోఁగాని లేక అట్టి కాలమునకు కిమ్మతును కనిపెట్టుటకు వీలు కానియెడల, క్షామ సంవత్సరములను మినహాయించి ఆ పది సంవత్సరములకంటె ఎంత తక్కువ కాలమునకు సాక్ష్యము దొరకునో ఆ కాలములోఁగాని భూస్వామికి వాస్తవముగా బాకీగా చేరవలసియున్న పన్నుయొక్క సగటు కిమ్మతును;

(b) అదే గ్రామమందుఁగాని ప్రక్కన నుండు గ్రామములందుఁగాని సమాన విధమైనట్టియు సమానమైన ఆనుకూల్యములు కలిగియున్నట్టియు భూమికి అనుభవపు హక్కుగల రయితులు చెల్లించు ద్రవ్యరూపపు పన్నును;

(c) అధీనభూమి విషయమై భూస్వామిగాని రయితుగాని చేసిన అభివృద్ధులును, 32 వ సెక్షనులో చెప్పియున్న విధులును.

నోట్సు:—అనుభవపుహక్కుగల రైతుకు అర్థము 3 (6)వ సెక్షనులో వివరించబడివున్నది.

రయితు	,,	3 (15)	,,
అధీనభూమి	,,	3 (3)	,,
భూస్వామి	,,	3 (5)	,,
పన్ను	,,	3 (11)	,,
గ్రామము	,,	3 (19)	,,
అభివృద్ధులు	,,	3 (4)	,,

ఈ సెక్షనులో మహసూలు రూపముగా చెల్లించబడు పన్నును ద్రవ్యరూపముగా మార్చుటకు నిబంధనలను చెప్పబడి వున్నది.

ద్రవ్యరూపముగా పన్ను చెల్లించనప్పుడు యీ క్రిందితరహాల ప్రకారము పన్ను చెల్లించబడును:—

(i) మహసూలు రూపముగా గాని, లేదా,

(ii) పంటలోని భాగమునకు మతింపువేసిన కిమ్మతును బట్టిగాని, లేదా,

(iii) పంటను బట్టి మారునట్టి రేట్లవంతునగాని, లేదా,

(iv) కొంతవరకు వానిలో వొక విధమునను, మరికొంతవరకు వేరే విధమునను గాని, లేదా,

(v) కొంతవరకు ఈ విధములలో ఒకవిధమునను మరికొంతవరకు నగదు ద్రవ్య రూపముగను.

పై అయిదు తరహాలుగా చెల్లించు సందర్భములో సదరు పన్నును ద్రవ్యరూపపు పన్నుగా మార్చుటకు రయితుగాని భూస్వామిగాని, కలెక్టరు యెదుట దావా తేవచ్చును.

ఈలాగు వ్యాజ్యము తేవడముతోనే కలెక్టరు పన్నును అటు ద్రవ్యరూపముగా మార్చుటకు వుత్తరువు యివ్వవలయునను నిర్బంధములేదు గాని, అటు మార్పు చేయవలయునా అను సంగతిని తీర్మానించ వలయును.

అటు తీర్మానించిన పిమ్మట (1) మహసూలు పన్నుకు బదులుగాని లేక ఇతర తరహా పన్నుకు బదులుగాని ద్రవ్యరూపమైన పన్నును నిర్ణయించ వలయును. (2) అటు ద్రవ్య రూపముగా మార్పబడిన పన్ను యే తారీఖునుండి అమల్లోకి రావలసినదిన్ని తీర్మానించ వలయును.

మహసూలు వగైరాల మూలముగా చెల్లించబడు పన్ను ద్రవ్యరూపముగా కలెక్టరు మార్చునపుడు గమనించవలసిన విషయము:—

(a) భూస్వామికి గత 10 సంవత్సరములలో వాస్తవముగా బాకీగా చేరవలసియున్న పన్నుయొక్క సరాసరి కిమ్మత్తు; ఈ 10 సంవత్సరములలో గవర్న్మెంటువారి వలన క్షామ సంవత్సరములని ఏర్పరచబడిన సంవత్సరముల ధరవుండకూడదు. అటు 10 సంవత్సరముల యొక్క కిమ్మతుకనిపెట్టుటకు వీలు కానంతట క్షామ సంవత్సరములు కాని యెన్ని తక్కువ కాలములకు సాక్ష్యము దొరకునో ఆకాలము.

(b) అలాటి భూములు, అదేసదుపాయముగల భూములకు ఆగ్రామములోగాని ఆగ్రామమును అత్తిగానివుండు గ్రామములలో అధీన హక్కుగల రయితులు చెల్లించతగ్గ ద్రవ్యరూపమైన పన్ను.

(c) భూస్వామి వలనగాని రయితువలనగాని అధీనభూమికి చేయబడిన అభివృద్ధి పనులు, అందు విషయమై చేయబడిన నిబంధనలు.

ఈ సెక్షను భూస్వామికిన్ని రయితుకున్ను ఈ యిద్దరికి సమానముగా లాభమును యిచ్చునటుల కనిపించుచున్నది. ఈ యిరుపార్టీలలో యెవరైనను మహాసూలు పన్నును ద్రవ్యరూపమైన పన్నుగా మార్చుకొనుటకు దరఖాస్తును చేయను అనుమతిని యిచ్చుచున్నది. ఈ పని చేయగలందులకు ఒకానొక నిర్ణయ కాలములోనే దరఖాస్తు చేయవలయునను నిర్ణయము లేదుగాని కలెక్టరును ఎప్పుడయినను కోరవచ్చును. చెల్లించవలసిన ధాన్యరూపమైన పన్ను మొత్తమును నిర్ణయించుటలో (1) ఈలాటి భూములు ఆజుబాజును కలిగిన రయితుల భూములయొక్క సరాసరి ద్రవ్యరూపమైన పన్నునున్ను, (2) వివరమున్ను, పంటఫలమున్ను, (3) యోచించి గత 10 సంవత్సరములలో భూస్వామి వాస్తవముగా పుచ్చుకొనిన పన్ను కిమ్మతుయొక్క సరాసరిని నిర్ణయించవలయును. ఈవిషయమును తీర్మానించుటలో కాల వైపరీత్యములనున్ను, ధాన్యపు ధరలయొక్క హెచ్చుతగ్గులనున్ను కూడ యోచించవలయును. ఈ సెక్షను ప్రకారము కలెక్టరువలన చేయబడిన యేవుత్తరువు అయినను డిక్రీవలె భావించబడి అమలు జరుపబడును.

మహాసూలు మూలముగా పన్ను చెల్లించడపు పద్ధతి చెడుదైనదనిన్ని, హింసకరమైనదనిన్ని తలచి, భూస్వామి యొక్కగాని రయితుయొక్కగాని దరఖాస్తుమీద ఆలాటి మహాసూలు మూలముగా చెల్లించడపు పన్నులను ద్రవ్యమూలముగా చెల్లించునటుల చేసి ఈ సెక్షను వలన సులువు చేయడమైనది.

ఈ సెక్షనుయొక్క షరతులు అందరికి బాగుగా వెల్లడి పరచవలయును.

మొదటి సబ్ సెక్షనులో యేలాటి వారు మార్చుటకు దావా తేవలసినది, ఆటు యెవరి వద్ద దావా తేవలసినది తెలుపు చున్నది. రెండవ సబ్ సెక్షనులో విచారణయును, అందుమీద చేయబడిన వుత్తరువును, అది యేపద్ధతిని చేయవలసినదిన్ని, అది యెప్పటినుండి అమల్లోకి రావలసినదిన్ని తెలియపరచు చున్నది. మూడవ సబ్ సెక్షనులో మార్పుదలకు వుత్తరువు చేయు ఆఫీసరు ద్రవ్యమూలముగా మార్చుటకు యేయే అంశములను యోచించదగునో వాటిని తెలియపరచుచున్నది.

168 వ సెక్షను అనుసరించి పన్ను సెటిల్ మెంటు చేయవలయునని దరఖాస్తు చేసినపుడు ఈసెక్షనుప్రకారము వ్యాజ్యముప్రారంభించబడదు, లేదా వ్యాజ్యము జరుపబడదు. (178 వ సెక్షనును చూడవలయును). ఈసెక్షనువలన యివ్వబడిన హక్కు కరారు వలన తీసివేయబడదు. (187 వ సెక్షనును చూడవలయును.) ఈసెక్షనులో కలెక్టరు యెదుటవ్యాజ్యము దాఖలుచేయవలయునని వుండినప్పటికి, 178 వ సెక్షన్ ప్రకారము వ్యాజ్యము సివిల్ కోర్టులో తేవచ్చునని వుదహరించబడివున్నది. 200 సెక్షన్‌లో యేలాటి భూస్వాములమీద మార్పుదల వ్యాజ్యము తేవలయునో దానిని వుదహరించబడివున్నది.

రెండవ సబ్ సెక్షన్ యొక విధ్యుక్తమైనదిగావున్నది. (కలెక్టరుయొక్క) వుత్తరువులో తారీఖును నిరూపించకపోవుటవలన, ఆవుత్తరువు నిష్ఫలమైనట్టు యెంచవలయును; లేదా ఆవుత్తరువు అమల్లోకి వచ్చుకాలము వుదహరించుతూ దానిని సవరించువరకు దానిని నిలిపివుంచవలయును. (18 క. 467).

ధాన్యమూలముగా పన్ను చెల్లించడములేదనే కారణముతో, ఈసెక్షన్ ప్రకారము చేయబడిన దరఖాస్తును ఆక్షేపణచేసిన (వాదించిన) యెడల, ఏ ఆఫీసరుకు అయితే దరఖాస్తు చేయబడినదో ఆ ఆఫీసరు పన్ను ధాన్యరూపముగా చెల్లించబడుతున్నదా లేదా అనువిషయమై విచారించవలయును. పన్ను ధాన్యరూపముగా చెల్లించబడుతున్నదా లేదా అను విషయమై వాస్తవ్యముగా తగాయిదావున్న యెడల, ఈసెక్షన్ ప్రకారము వుత్తరువు చేయుటకు కలెక్టరుకు అధికారమువున్నదా అనువిషయము సందేహముగావున్నది. బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 69 వ సెక్షన్ (ఈఆక్టుయొక్క 74 వ సెక్షన్‌ను అనుసరించి తేబడిన దావాలో పన్ను ధాన్యరూపముగాగాని లేదా ద్రవ్యరూపముగాగాని చెల్లించబడుచుండెనా అని తీర్మానించుటకు కలెక్టరుకు అధికారములేదని అభిప్రాయపడినారు. (క. పీ. నో 239). (75 సెక్షనును 7 వ సబ్ సెక్షన్ యొక్క 2 వ క్లాజును చూడవలయును.)

దాక్షిణ్యమువలన, కొన్ని సంవత్సరములు పన్ను ద్రవ్యమూలముగా చెల్లించినందువనే అన్యుల కంట్రాక్టుకు బాధనుకలుగజేయ నేరదు. (3 క. పీ. నో. 151).

''సమానవిధమైనట్టిభూమి'' ''సమానమైన ఆనుకూల్యములు గలిగినభూమి'' అను పదముల కర్థము 25 వ సెక్షన్‌లో చూడవలయును. 3 (b) క్లాజులో వుదహరించబడిన భూములు లేనంతట, పన్ను మార్పుదలకాకూడదని భావముకాదు. (27. క. 476).

ఈసెక్షన్ ప్రకారము తేబడు వ్యాజ్యముకు కాలావధియేమియున్ను లేదు. షెడ్యూలుయొక్క A భాగము నెం 4 రును చూడవలయును.

ఈసెక్షన్ ప్రకారము చేయబడిన వుత్తరువులమీద చేయబడు ప్రథమ అప్పీలు, ద్వితీయ అప్పీళ్లవిషయమై షెడ్యూలుయొక్క A భాగము నెం 4 రునున్ను 196వ సెక్షన్ నున్ను చూడవలయును.

41. (1) 40 వ సెక్షను ననుసరించి ఒక యధీన భూమియొక్క పన్నును ద్రవ్యరూపముగ మార్చినపుడు, దానిని 30 వ సెక్షను (ii), (iii) వ క్లాజులలోని నిర్ణయింపబడిన కారణములనుబట్టి తప్ప, లేక, అధీనభూమియొక్క విస్తీర్ణము దరిమిలాను మార్పబడినదనెడి కారణమునుబట్టి తప్ప, ఇరువది సంవత్సరములవఱకు హెచ్చింపగూడదు, మఱియ్యునుదానిని అధీనభూమియొక్క విస్తీర్ణములో మార్పు కలిగిన దను

(పన్నును) ద్రవ్యరూపముగమార్చినవెనుక ఇరువది సంవత్సరములవఱకు పన్నును హెచ్చింపకయు నుతగ్గింపకయు నునిషేధించుట.

కారణమునుబట్టి లేక 38 వ సెక్షను (1) టి సబ్ సెక్షను (a) (b) క్లాజులలో నిర్ణయింప బడిన కారణమునుబట్టి తప్ప, తగ్గింపఁగూడదు.

(2) సదరు ఇరువదిసంవత్సరముల కాలమయినది, ద్రవ్యరూపముగ మార్చుట ఏ తేదిని అములులోనికి వచ్చునో ఆ తేదినుండి లెక్కింపవలయును.

నోట్సు:—అధీనభూమి అనుమాట కర్థము 3 (3) సెక్షన్ చూడవలయును.

పన్ను	,,	3 (11)	,,

ఈసెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క, 40 A సెక్షనును అనుసరించివున్నది.

విస్తీర్ణమునుబట్టి పన్నుమాఱుట.

విస్తీర్ణములోఁగలిగినమార్పును బట్టి పన్నులో మార్పు కలుగుట.

42. (1) ప్రతి రయితును—

(a) తాను పూర్వము ఎంతవిస్తీర్ణమునకు పన్ను చెల్లించుచుండెనో దానికంటె అధికముగ నుండునట్లు ఏర్పడునట్టి యే భూమియైనను, తనయధీనభూమిలో అంతకు పూర్వమే చేరియుండి, వెల్లువవలనగాని వేఱువిధముఁగాని పోయి పన్ను ఏ మాత్రము తగ్గింపఁబడకుండినట్టి భూమి సదరు అధీనభూమికి చేర్పఁబడుటవలన కలిగినదని రుజువు చేయఁబడిననేతప్ప, అట్లు అధికముగ నుండునట్టి భూమి కంతటికిని హెచ్చుగా పన్నుచెల్లించుటకు పాత్రుఁడగును; మఱియు.

(b) తాను పూర్వము ఎంత విస్తీర్ణమునకు పన్ను చెల్లించుచుండెనో ఆ విస్తీర్ణముతో పోల్చిచూడగా తనయధీనభూమిలో తక్కువగానుండు నట్లు ఏర్పడునట్టి యే భూమియైనను, అధీనభూమియొక్క విస్తీర్ణములో వండలి వలనఁగాని వేఱువిధముగగాని చేర్పఁబడినట్టి భూమిలోపించి పోవుటవలన కలిగినదనియు అట్టి విస్తీర్ణములో క్రొత్తగా చేరిన భాగమునకుఁగాను పన్ను హెచ్చింపఁబడ లేదనియురుజువు చేయఁబడిననే తప్ప, అట్లు తక్కువగ నుండునట్టి భూమివిషయమైపన్ను తగ్గింపఁబడుటకు వానికి హక్కు కలదు.

(2) అయినను, వివాదము కలుగు సంగతులలో, ఇలాకా గల భూస్వామియైనను రయితైనను కలెక్టరుకు దరఖాస్తు చేసుకొన్న మీాదట అతఁడు చేయునట్టి యుత్తరువు ననుసరించి తప్ప, ఈ సెక్షనునుబట్టి పన్ను మొత్తమును ఎంతమాత్రము మార్చఁగూడదు.

నోట్సు:—రయితు అనుమాట కర్థము 3 (15) సెక్షలో చూడవలయును.

అధీనభూమి	,,	3 (3)	,,
భూస్వామి	,,	3 (5)	,,
పన్ను	,,	3 (11)	,,

ఈ సెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 52 (1) సెక్షనును అనుసరించి వున్నది. అన్నితరహాల టెనెన్సీలలో విస్తీర్ణములో కలిగిన మార్పునుబట్టి పన్నును మార్పుదలను క్రమపరచుటకు నిబంధనలను యీాసెక్షనులో యివ్వబడివున్నది.

ఈసెక్షను అనుసరించి పన్ను తగ్గించుటకుగాను కోరు రయితుయొక్క హక్కు కంట్రాక్టువలన తొలగించబడదు. (187 వ సెక్షనునుచూడవలయును). 164 వ సెక్షనుప్రకారము హక్కుల రెకార్డులను తయారుచేయుటకు వుత్తరవుకాబడినపుడు ఈ సెక్షన్ ప్రకారము దరఖాస్తును పట్టకూడదు. (178 (2) సెక్షనును చూడవలయును).

30-38 వ సెక్షనులలోనుండు "ద్రవ్యరూపమైన పన్ను" అనుమాటలు ఈ సెక్షనులో కనుబడవు. కాబట్టి పన్ను ద్రవ్యరూపముగా చెల్లించబడినను లేక మహసూలు రూపముగా చెల్లించినను ఈసెక్షను అన్వయించును. ఈసెక్షనును అనుసరించి హెచ్చునకును, 30వ సెక్షన్ అనుసరించి పన్ను హెచ్చుచేయుటకును కలిపి దావాను తేవచ్చును. (11 క.వి. నో. 1154). 200 వ సెక్షనులో యేభూస్వామిమీాద ఈ సెక్షనుప్రకారము వ్యాజ్యము తేవలసినది వివరించబడివున్నది. ఈ సెక్షనులో కలెక్టరుయెుగుట వ్యాజ్యము తేవలయునని వుండినను, 178 వ సెక్షనులో సివిల్ కోర్టులో వ్యాజ్యము తేవడము విషయమై వసూాదువున్నది.

ఈసెక్షనుప్రకారము చేయుబడిన దరఖాస్తుమీాద జరిగించవలసినచర్య 44 వ సెక్షనులో వివరించబడి వున్నది. ఈ సెక్షనుప్రకారము చేయుబడిన పన్ను హెచ్చుగాని తక్కువ గాని ఈయాక్టుననుసరించి చేయుబడిన పన్ను హెచ్చు లేక తక్కువగా యెంచబడదు. (44-6 సెక్షనును చూడవలయును).

అధికముగా వుండు విస్తీర్ణము వాస్తవ్యమైనదిగా నైనను లేక కల్పితమైనదిగా నైనను వుండవచ్చును. అధీనభూమిలో వాస్తవ్యముగా హెచ్చు వుండిన యెడల, అటు చేర్చబడిన విస్తీర్ణము అధిక విస్తీర్ణము. ఇందుకు పన్ను న్యాయముగాను, చట్టప్రకారమున్ను చెల్లించవలయును. అయితే విస్తీర్ణమునకు వాస్తవ్యముగా హెచ్చులేనంతటను ముందు వుపయోగించిన దానికంటె మరియొక మానమువల్లగాని లేక మరియొక పద్ధతివల్లగాని మరల కొలతచేయుడము వలన పర్యవసానముగా కాకితము మీాద మాత్రము నామకౌవిస్తీర్ణము జాస్తిగా వున్నప్పుడు అలాటి హెచ్చు కల్పితమైనది. దీనియొక్క పద్ధతియేమనగా-ఒకానొక రూఢియైన పన్ను మొత్తమునకుగాని, లేదా రూఢియయిన పన్ను రేటుకుగాని రూఢియయిన పరిమాణము గల భూమిని అనుభవనిమిత్తము వొకరయితుకుయిచ్చి, అటు మొదట యిచ్చిన భూమికంటేపైగా హెచ్చుభూమిని అతను తర్వాత గ్రహించినయెడల, అటుపైగావచ్చినభూమి అధికవిస్తీర్ణము,

అందుకుగాను హెచ్చు పన్నును చెల్లించుటకు రయితు బద్ధుడుగావున్నాడు. ఈలాటికారణమునసే పై కారణమునకు వ్యతిరేకము వుండిన యెడల పన్ను తగ్గించుకొనుటకు అతనికి హక్కు కలదు.

పూర్వము పన్ను యివ్వబడుచుండిన విస్తీర్ణమునకంటె హెచ్చుభూమి క్రింద వివరించిన విధమున రయితుకు లభ్యమగును:—

(a) తనయొక్క భూస్వామిదైన అదే యెస్టేటులోని బంజరు లేక అనాధీనముభూమి మీద ఆక్రమించుటవల్ల, లేక

(b) ప్రవాహాదులయొక్క వండువల్ల లేక

(c) మూడవ మనుష్యునియొక్క భూములలో ఆక్రమించుకొనుటవల్ల,

ఈమూడుకేసులలోను ఆక్రమణ వాస్తవ్యమైనది. ఏలననగా, రయితుయొక్క అధీన భూమికి వాస్తవ్యముగా హెచ్చువున్నది. ఇందుకుగాను కొలతవలనగాని, లేక యితరవిధమున గాని రుజువు పరచినపుడు గాని, లేక వొప్పుకొనినపుడు గాని, భూస్వామికి రయితు హెచ్చు పన్నును న్యాయముగా చెల్లించవలసినవాడుగా వుంటున్నాడు. (c) క్లాసు దాఖలా భూములకు మూడవ మనిషియొక్క భూములను రయితు ఆక్రమించుకొనినపుడు, అతనియొక్క టెనెన్సి (కౌలు) ఆఖరవుటవరకు తన భూమితోటి ఆభూమినికూడ అనుభవించుచుండినయెడల, ఆలాగు ఆక్రమణచేయడము తన స్వలాభముకొరకు కాదనిన్ని, భూస్వామియొక్క లాభము కొరకు చేసి నట్టును యెంచబడును. విరోధమైన స్వాధీనమువలన హక్కును రయితుపొందిన యెడల ఆలాటి హక్కు భూస్వామిదిగాని రయితుదికాదనిన్ని ఇ. లా. రి 10 క 820లో అభిప్రాయపడినారు.

రయితు తన భూస్వామియొక్క భూమిని ఆక్రమించుకొని నపుడు, ఆలాగు ఆక్రమించుకొనిన భూమి విషయములలో భూస్వామి ఆక్రమించుకొనినతనిని రయితుగా భావించుటకు అతనికి స్వతంత్రము వుండినను, ఆలాటి భూమి విషయములో తన్ను రయితుగా వొప్పుకొను నటుల భూస్వామిని నిర్బంధించుటకు హక్కులేదు. (25 క. 302.) భూస్వామికి ఆలాటి స్వతంత్రము వున్నదనే కారణమువల్ల, ఆక్రమించుకొని నతనిని కొంతకాలమువరకు రయితుగా భావించి తర్వాత ఎప్పుడైనను వానిని, ఆక్రమించుకొనినతనిని చేసినట్టు చేయకూడదు. (4 క. పీ. నో. 508.)

అధికవిస్తీర్ణముకు గాను హెచ్చుపన్నును చెల్లించవలయునని కోరెడు రెండవ తరహాకేసుగావుండి, అందులోని అధికవిస్తీర్ణము కల్పితమని చెప్పబడు సందర్భము, అధీనభూమిలో కొన్ని యెకరములు వుండునని తలచి నిర్ణయమై కనుక్కొనబడిన హద్దులతోటి, ఒక మొత్తముపన్నుకు అధీనభూమిని రయితుయొక్క స్వాధీనము చేసినపుడు, తర్వాత కొలత చేయగా ఆభూమియొక్క విస్తీర్ణము అదివరలో వూహించి కనుపరచిన విస్తీర్ణమునకంటె హెచ్చు వున్నట్టు కనుక్కొనబడిన యెడల, ఆలాటి నామకావుండు విస్తీర్ణము యెంతవుండినను, హద్దులలోపల యిమిడి వుండుభూమికి పన్నువొప్పుకొన బడినందువలన హెచ్చుపన్ను చెల్లించతగిన అధికమైన విస్తీర్ణములేదని స్పష్టమగుచున్నది.

ఒక ఎకరముకు ఒకానొక రేటుప్రకారము భూమిని అమరకముచేసి, అటు అమరకము చేయునపుడు కొన్నియెకరములు వున్నట్టు కనిపెట్టబడిన యెడల, అదే మానముతోను అదేవిధమునను కొలతచేసితే నేతప్ప, తర్వాత కొలత చేయడమువలన హెచ్చు తగ్గుగావుండు విస్తీర్ణముకు పన్ను మారుబాటుకు తగిన కారణముకాదు.

అధీనభూమికి చేరిన వృద్ధి అయిన భూమి రయితుది. (22 క. 233 ఫుల్ బెంచి.) 1 టిలో సబ్ సెక్షన్ యొక్క క్లాజులోని ఆఖరు భాగములో చేరు కేసులలోతప్ప, ఆలాటి వృద్ధిఅయిన భూమికి హెచ్చుపన్నును పొందుటకు భూస్వామికి హక్కుకలదు. జరిగిపోయిన కాలముల పన్నుకున్ను, వుపయోగించి నందుకున్ను అనుభవమునకున్ను, పరిహారమునకు భూస్వామికి యేమిన్ని హక్కులేదు. (26 క. 739.)

భూస్వామి లోబడిన కారణములకు మించిన కారణమువల్ల అధీనభూమిలో హెచ్చు భూములు చేరినందుకు నిజస్థితులను, సంగతులను రుజువు పరచవలయును. హద్దులలో యేలాటి మార్పులులేక అదే భూములను రయితు అనుభవించుచుండునపుడు మొదట కౌలుకుయెంత విస్తీర్ణమును యిచ్చినదిన్ని రుజువు చేయుటకు తప్పిపోయిన యెడల హెచ్చు పన్నును యివ్వబడదు. (10 క. పీ. నో. 46.)

పన్ను చెల్లించుచుండు భూములకంటే ప్రతివాది హెచ్చుభూములను అనుభవించుచుండినటుల వాది కనుపరచ వలయును. ఇటుచేయుటకు, ప్రతివాది యెంత పరిమితముగల భూమికిపన్ను చెల్లించునదియును కనుపరచ వలయును. (24 క. పీ. 251.)

రయితుకు మొదట అమరకముచేసిన భూమికంటె ఆక్రమణవల్లగాని లేక వండువృద్ధి కావడమువల్లగాని, అధికముగా భూమిని అనుభవించుచున్నాడనిన్ని, ఇదివరలో చేసిన యేర్పాటుయొక్క కొలత సరిగాలేక పోవుటవలన అదేమానముతో మరల కొలతచేయగా హెచ్చు భూమివున్నట్టున్ను, రుజువు పరచవలసినది భూస్వామికి విధాయకముగా వున్నది. (20 క. 579.) (1 క. పీ. నో. 310.) హెచ్చుగా రయితుపొందిన భూమియొక్క ప్రదేశము నిర్ధారణగా భూస్వామి రుజువు పరచుటగాని చూపించుటగాని జరూరు వుండదు.

ఏదైన వొకానొక సంవత్సరమునకు మాత్రమే పన్నుతగ్గించవలయునని కోరకూడదు. ప్రవాహాదులు కారణమువలన నీటిముంపు వల్లగాని, లేక ఇసకమేట వేయడమువల్లగాని ఒకానొక సంవత్సరములో రయితుయొక్క అధీనభూమి వ్యవసాయమునకు నాలాయఖు అయిన యెడల, పన్ను తగ్గించుటకు గాను దరఖాస్తు చేయకూడదు. ఏలననగా ఆలాటి ముంపుశాశ్వితముగా వుండునట్టి వెల్లువకాదు. (23 అ. 270.) శాశ్వితకాలును అనుసరించి అనుభవించు రయితుయొక్క భూమిపైకి కొంత ప్రదేశమును నది ప్రవాహమువలన కొట్టుకొనిపోయినయెడల ఆలాటి కారణమువలన పన్ను తగ్గించవలయునని కోరతగినవాడు కాడు.

(9. క. వీ. నో. 886.) నార్త్ వెస్టు ప్రావిన్సను టెనెన్సి ఆక్టుయొక్క 40 వ సెక్షను ప్రకారము ప్రవాహమువలన అధీనభూమి తగ్గిపోయి నపుడే గాక, పబ్లికు పని నిమిత్తము గాని, పబ్లికు ఉపయోగము నిమిత్తము గాని భూమి గ్రహింపబడి నపుడు కూడపన్ను తగ్గించుటకు దావా తేవచ్చునని వున్నది. కట్టడములకు ఇతర పనులకు భూమిని భూస్వామి గ్రహించు విషయమైన నిబంధనలు 16 వ అధ్యాయములో వివరించబడి వున్నవి. రయిల్వే పనుల నిమిత్తము గ్రహింపబడిన భూమియొక్క భాగమునకు పన్నుతగ్గించ వలయునని కూడ దావా తేవచ్చును. (9 క. 571., 10 క. 544.) మరియు, రోడ్డుకు గ్రహింపబడిన భూమికికూడ పన్నుతగ్గించుటకు దావా తేవచ్చును. (6 పీ. రి. ఆక్టు 10 రూలింగులు 24).

ఈ సెక్షను ప్రకారము భాగరిరయితు పన్నుతగ్గించుటకు దావా తేలేదు. (27 క. 417). రయితుతనయొక్క పట్టాభూమిలో నమూదువుండు భూమియొక్క విస్తీర్ణమునకంటె తనకు కౌలుకిచ్చిన విస్తీర్ణము తక్కువ అని తెలిసినపుడు ఆకారణము వలన పన్ను తగ్గించునిమిత్తం దావా తెచ్చు హక్కులేదు. ఇదేప్రకారము రయితుయొక్క తప్పువలన నే అతని భూమితక్కువ అయిన యెడల పన్ను తగ్గించ బడదు. (17 పీ. రి. 418). పన్ను ఎదురు చెల్లుకుగాను పన్ను తగ్గించుటకు దావా తేకూడదు. (27 క. 417).

రెండవ సబ్ సెక్షనును అనుసరించిన దరఖాస్తుకు కాలావధి యేమియును లేదు. (షెడ్యూలు, B భాగము నె 5 రు. చూడవలయును).

రెండవ సబ్ సెక్షను అనుసరించి కలెక్టరు యొక్క వుత్తరవుమీద డిస్ట్రిక్టు కలెక్టరుకు అప్పీలు చేయువలయును.(షెడ్యూలు. B భాగము నె 6 రు. చూడవలయును).

భూమినికొలుచుటకు భూస్వామికిఁగల హక్కు.

43. ప్రతి భూస్వామియును, పైకడపటి సెక్షను కార్యముల కొఱకు తన యెస్టేటుతో చేరిన యేభూమిలోనైన తాను స్వయముగాఁగాని ఇందువిషయమై తనవలన అధికారము పొందిన మనుష్యని మూలముగాఁగాని ఎప్పుడైనను ప్రవేశించి కొలువవచ్చును.

నోట్సు—భూస్వామియను మాట కర్థము 3 (5) వ సెక్షనులో చూడవలయును.
ఎస్టేటు ,, 3 (2) ,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 90 (1) సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావింసను టెనెన్సి ఆక్టుయొక్క 98 వ సెక్షనును అనుసరించియును వున్నది.

కొలతచేయుటకు హక్కును పైకడపటి సెక్షను కార్యములకొఱకు అములుచెలాయించ వచ్చును. మూఢమనుష్యులకు అధీనభూమిలో పాయకారిన అతుకుబడి కాబడిన కారణము వల్లనే ఆహక్కునిలిచి పోవాలదు. (9 పీ. రి. 151; 9 పీ. రి. 331).

కొలుచుటకుగాను భూస్వామి వ్యాజ్యమును తేవచ్చును.(7 క. వీ. నో. 93).

రివిన్యూమాఫిగావుండి రివిన్యూ చెల్లించు ఎస్టేటులోగా వుండు భూములను ఏ యెస్టేటులో వున్నదో ఆ ఎస్టేటు భూస్వామి కొలతచేయుటకు హక్కులేదు, ఆ రివిన్యూమాఫిగా వుండు భూమి స్వాక్దారుడే దానిని కొలవవచ్చును.

భూస్వామి అతని ఎస్టేటులో చేరిన యావత్తు, తరహా రయితుల భూములను కొలత చేయువచ్చును.:—

(1) అనుభవపు హక్కు గల రయితుదయినను సరే, (2) అధీనపు హక్కు లేని రయితు భూమి అయినను సరే, (3) భూస్వామియొక్క సొంతభూమి తాలూకు పాయకారి రయితుయొక్క భూమినైనను సరే.

విస్తీర్ణముతోపన్నుయొక్క పూర్వనునిశ్చయించుటకుగాను విధులు.

44. (1) 42 వ సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షను ననుసరించి దరఖాస్తు చేసికొనిన మీదటను ఎదుటి పార్టీకి నోటీసు ఇచ్చిన మీదఁటను, కలెక్టరు, తనకు యుక్తమని తోఁచునట్టి కొలతలు కొలిపించి, మఱియు పార్టీలు హాజరు చేయునట్టి సాక్ష్యమును విమర్శించి, పూర్వము పన్ను ఏ విస్తీర్ణమునకు చెల్లింపఁబడి యుండినదో ఆ విస్తీర్ణమును, ఆ పన్నుకు ఏదైన చేర్చవలసియున్నయెడల లేక దానినుండి యేదైన తీసివేయవలసి యున్నయెడల ఆ మొత్తమును నిశ్చయింప వలయును.

(2) పూర్వము దేనికి పన్ను చెల్లింపఁబడి యుండినదో ఆవిస్తీర్ణమును నిశ్చయించునపుడు కలెక్టరు ఈ క్రింది సలహాలలో ఒక్కొకదాని విషయమై గమనించి యోచింప వలయును:—

(a) అనుభవము ఎట్లు ఉత్పత్తియైనదియు దాని షరతులును—దృష్టాంతముగా, పన్ను అధీనభూమికి యావత్తుకును ఐక్యపఱుపఁబడినపన్నుగా నున్నదా అనుసంశము;

(b) రయితుయొక్క మొత్తపు పన్నుతోఁగూడ మఱి కొంత మొత్తము హెచ్చుగా చెల్లించు న్యాయమును బట్టిగాని, వేఱె న్యాయమును బట్టిగాని రయితు ఆ హెచ్చుగా నుండుభూమిని అనుభవించునట్లు భూస్వామి సెలవిచ్చుటకు ఆస్పదమయినట్టి యేదేని కారణమును;

(c) రయితు తన పన్నులో దామాషాప్రకారము తగ్గింపఁబడకయే తక్కువ విస్తీర్ణమును అనుభవించునట్లు సమ్మతించుటకు ఆస్పదమైనయేదేనికారణము;

వివరణము.—సదరు హెచ్చుగా నుండు భూమిని అనుభవించుటకు రయితుకు భూస్వామి సెలవిచ్చినాఁడా అను అంశమునుగాని, సదరు తక్కువ విస్తీర్ణమును శిస్తు దామాషాప్రకారము తగ్గింపఁబడకయే అనుభవించుటకు రయితు సమ్మతించినాఁడా అను అంశమునుగాని నిశ్చయించుటలో, కలెక్టరు, పన్నును గుఱించిగాని విస్తీర్ణమును గుఱించిగాని వివాదము లేకుండ అనుభవము ఎంతకాలము జరుగుచుండినదో యోచించవలయును;

(d) దరఖాస్తు చేయుకాలములో ఉపయోగింపఁబడుచుండునట్టిగాని అట్టికాలములో ఆప్రదేశమందు వాడఁబడుచుండునట్టిగాని కొలిచెడి సాధనముతో, (భూమి) అనుభవముప్రారంభమైన కాలమందు ఉపయోగింపఁబడినట్టిగాని అట్టికాలములో ఆప్రదేశమందు వాఁడబడినట్టిగాని కొలిచెడి సాధమును పోల్చిచూడఁగా ఏర్పడు కొలత.

(3) పన్నుకు చేరవలసిన మొత్తమును నిశ్చయించునపుడు, కలెక్టరు, ఆ గ్రామములోఁ గాని చుట్టు ప్రక్కల నుండెడు గ్రామములలోఁగాని ఉండెడు అదే విధమై అట్టి ఆనుకూల్యములే గలిగినట్టి భూములకు రయితులు చెల్లించవలసిన రేట్లను యోచించి చూడవలయును, కాని ఆయాసంగతియొక్క సందర్భములను బట్టి అయుక్తముగ లేక అన్యాయముగ ఉండునట్టి యే పన్నును గాని ఏ సంగతిలోను నిర్ణయింపఁగూడదు.

(4) భూస్వామిగాని రయితుగాని పలానినేల అధికముగా ఉంచుకోఁబడిన దని తెలుపలేనప్పుడు, అట్టి అధికమైన విస్తీర్ణమునకుఁగాను చేర్చవలసిన పన్నును, అట్టి అధికమైన విస్తీర్ణమును చేర్చకుండ సదరు అధీనభూమిలోని యావత్తు నేలలకును చెల్లింపఁబడు సగటు పన్ను రేటు చొప్పున లెక్కింపవచ్చును.

(5) తగ్గింపఁబడు సంగతిలో, ఆ పన్నుయొక్క త్రోపుడయినది అధీన భూమియొక్క సంవత్సరవారి మొత్తపు ఫలితములో తగ్గినట్టి భాగ

మునకు తగినదిగా ఉండవలయును, లేక దానిని గుఱించి సమాధానమయిన రుజువేదియు లేనిచో, సదరు త్రోపుడు అధీనభూమియొక్క విస్తీర్ణములో తగ్గినట్టి భాగమునకు తగినంతగా ఉండవలయును.

(6) ఈ సెక్షను ననుసరించి పన్నుకు ఏదైన చేర్చడముగాని దాని నుండి యేదైన తగ్గించడముగాని, ఈ యాక్టుయొక్క తాత్పర్యప్రకారము పన్నును హెచ్చించడముగా లేక తగ్గించడముగా ఎన్నఁబడదు.

నోట్సు.—పన్ను అను మాట కర్థము	3 (11)	సెక్షనులో యివ్వబడివున్నది.	
అధీనభూమి	,,	3 (3)	,,
రయితు	,,	3 (15)	,,
భూస్వామి	,,	3 (5)	,,

ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 52 (2) మొదలు(5) వరకు, 91 వ సెక్షనులను అనుసరించివున్నది. 6 వ సబ్ సెక్షను 26 క. 233, 35లలో కాబడిన తీర్పును అనుసరించివున్నది.

ఈసెక్షనులో విస్తీర్ణముయొక్క మార్పును అనుసరించి పన్ను మార్పువిషయమైన నిబంధనలు యివ్వబడివున్నది.

భూమిని 43 వ సెక్షనుప్రకారము కొలతచేయగానే భూమియొక్క పన్నును మార్చుటకు కలెక్టరుకు దరఖాస్తుచేయవచ్చును. ఈప్రకారము దరఖాస్తుచేసిన మీదట కలెక్టరు ఈ 44 వ సెక్షను ప్రకారము:—

(1) ఎదటి పార్టికి నోటీసును జారీచేయవలయును;

(2) కలెక్టరు తనకు యుక్తమనితోచెడు కొలతలను చేయవలయును;

(3) పార్టిలు హాజరుచేయు సాక్ష్యములును విమర్శించవలయును;

(4) పూర్వము చెల్లించుచుండు పన్ను తాలూకు విస్తీర్ణమును నిర్ధారణపరచవలయును;

(5) పూర్వపు పన్నుతో చేర్చవలసినపన్నునుగాని, లేదా దానినుండి తగ్గించవలసిన పన్నునుగాని తీర్మానించవలయును.

మొదటి సబ్ సెక్షను ప్రకారము పూర్వము ఎంతవిస్తీర్ణమునకు పన్ను చెల్లింపబడినదో ఆవిస్తీర్ణమును నిశ్చయించుటలో సెక్షనుయొక్క 4 నిబంధనలు అనుసరించి తీర్మానించవలెను.

43 వ సెక్షనులో భూస్వామి అతని ఎస్టేటులో చేరినభూమిని కొలత చేయవచ్చునని వున్నది. ఎస్టేటులోని భూములను కొలతచేయవచ్చునని వుండుటవలన ఇనాము భూములను కొలతచేయకూడదని భావము.

అన్నితరహాలయిన ఎస్టేటు అనుభవములలో విస్తీర్ణము మార్పును అనుసరించి పన్ను మార్చేవిషయమై నిబంధనలను యేర్పాటుచేయుట ఈ సెక్షనుయొక్క వుద్దేశ్యముగా వున్నది.

ఈ సెక్షను (a) సబ్ సెక్షన్ ననుసరించి కలెక్టరువల్ల కొలిపించుటకు యిచ్చిన వుత్తరువు డిక్రీకాదు, కాబట్టి అప్పీలుకులోబడదు. అటుకొలిపించునపుడు యిరు పార్టీలు హాజరుండవలయుననిన్ని, స్థలమును చూపవలయుననిన్ని వుత్తరువులో నమూదు వుండవలయును.

రయితీభూమిని భూస్వామి అనుమతి లేకయేఅనుభవించుటకుఁగాను చెల్లింపనగు రేట్లు.

45. దాయభాధ్యత మూలముగాఁగాని, చట్టపు సమ్మతమైన ట్రాన్స్ఫరు మూలముగాఁగాని తాను పొందనట్టిదిగా నుండు రయితీభూమిని భూస్వామియొక్క అనుమతిలేకయే వ్యవసాయకార్యముల కొఱకు అనుభవించునట్టి మనుష్యుఁడు, ఆ భూమికి నిర్ణయింపఁబడి యుండు పన్నునుగాని, లేకపన్ను ఏదియు నిర్ణయింపఁబడి యుండనిపక్షమున, దరఖాస్తు చేసికొన్నమీఁదట కలెక్టరు యుక్తమనియు న్యాయమనియు తీర్మానించు మొత్తమునుగాని, అట్లు అనుమతి లేక అనుభవించినందుకుఁగాను, నిర్ణయింపఁబడిన లేక నిశ్చయింపఁబడిన పన్నును మించకుండ, నష్టము కట్టియిచ్చునట్లు కలెక్టరు తీర్మానించునట్టి మొత్తముతో సహా ప్రతి రెవిన్యూ సంవత్సరమునకు లేక అట్టి సంవత్సర భాగమునకు చెల్లించుటకు బద్ధుఁడయి యుండును. మఱియు సదరు భూమిమీఁద రావలసి యుండు పన్నును రాఁబట్టుకొనుటకు ఈ యాక్టుచే నిబంధింపఁబడి యుండు పరిహారముల నన్నిటిని భూస్వామి అతనిమీఁదకలిగియుండును.

నోట్సు—రయితీ భూమి అను దాని కర్థము 3 (16) వ సెక్షన్‌లో యివ్వబడివున్నది.

భూస్వామి	,,	3 (5)	,,
వ్యవసాయకార్యము	,,	3 (1)	,,
పన్ను	,,	3 (11)	,,
రెవిన్యూ సంవత్సరము	,,	3 (14)	,,

ఈ సెక్షన్‌ను నార్త్ వెస్టు ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 34 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షనులో చెప్పబడిన కారణములనుబట్టి భూమిని ఆక్రమించుకొనివుండు రైతును వెడలగొట్టుటకు దావా తేవచ్చును. మొదట పన్ను పుచ్చుకొన్న రెండుసంవత్సరములలోగాని ఇజెక్టుమెంటు దావా తేబడునంతట రయితును స్వాధీనముచేర్చుకొనినటుల యెంచబడును.

6 (2) వివరణమున్ను, 143 వ సెక్షనునున్ను చూడవలయును. 163 వ సెక్షన్ ప్రకారము ఇజెక్టుచేయబడిన మనుష్యుడు మరల ఆభూమిని ఆక్రమించుకొనిన యెడల 212 (d) సెక్షన్‌లో విధించబడిన శిక్షకులోబడును.

ఈ సెక్షన్ వ్యవసాయకార్యములకు ఆక్రమించుకొనిన సందర్భములకే అన్వయించుచున్నది. ఒప్పందల వ్యక్తముగాగాని, గూఢముగాగాని వుండవచ్చును. ఆక్రమణ భూస్వామియొక్క అనుమతిలేకవుండవలెనుగాని అతని అనుమతికి వ్యతిరేకముగావుండకూడదు.

భూమిని ఆక్రమించుకొను మనుష్యుడు చెల్లించవలసిన మొత్తమును తీర్మానించుటకు దరఖాస్తును, ఆక్రమణ తేది లగాయతు ఒక సంవత్సరములోపల చేయవలయును. ఇందుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలు వున్నది. (షెడ్యూలు, B భాగము, నె 7 రు).

ఈ సెక్షన్ రయితు భూమి ఆక్రమణకు అన్వయించుచున్నది. సర్వజనులు వుపయోగము నిమిత్తము వుండు భూములను ఆక్రమించుకొనిన యెడల వాటిమీద పన్ను విధించు విషయమై 20—22 వ సెక్షనులలో నిబంధనలు యేర్పాటు చేయబడివున్నవి. రయితీ భూములలో (1) సర్వజనులకు వుపయోగమైన పొరంబోకు కాని యితర పొరంబోకులు అనగా వాగు, కొండ, ఈలాటివిన్ని (2) వ్యవసాయమునకు నాలాయఖు అయిన యితరభూములున్ను, (3) వ్యవసాయమునకు లాయఖు అయిన భూములున్ను రయితీ భూములని ఆలోచన సభలో అభిప్రాయపడినారు. కాబట్టి, ఆలాటి పొరంబోకులు ఆక్రమించుకున్న యెడల ఈ సెక్షను ప్రకారము అమలు జరుపవలయును.

భూస్వామియొక్క అనుమతి లేనిది ఆక్రమించుకొన్న భూమికి పన్ను అదివరలో యేర్పడివుండిన యెడల సరే, అటులేనంతట కలెక్టరును సదరు పన్నును యేర్పాటుచేయవలయునని భూస్వామి కోరవలయును. అటుకోరినమీదట కలెక్టరు యుక్తమైన, న్యాయమైన పన్నును యేర్పాటుచేయవలయును. సదరు పన్ను మొత్తము చెల్లించనంతట ఈ యాక్టులో విధించిన నిబంధనల ప్రకారం అమలు జరిపించి వసూలుచేయవచ్చును.

భూమికి నిర్ణయింపబడివుండు పన్ను అనగా, (1) ఇదివరలోనే ఆభూమి రయితు స్వాధీనములోవుండి విడుదలకాబడిన యెడల అప్పుడు వుండు పన్ను, (2) సెటిల్‌మెంటులో ఏర్పడిన పన్ను అని. యెంచవలయును. ఆలాటివి లేని సందర్భములో కలెక్టరును ఏర్పాటు చేయవలయునని కోరవలయును.

బాకీ పన్నునున్ను భూమిని వుపయోగించి ఆక్రమించినందుకు పరిహారమునున్ను, ఆ ఆక్రమించిన మనిషి భూమిని విడిచిన తర్వాత కూడ రాబట్టుకొనుటకు అధికారమును కలుగజేయుచున్నది. మరియును భూమిమీదవుండు ఫలము ఈ పన్నుకు మొదటి చార్జీగా వుండును. ఆక్రమించుకొనినతనిని ఆలాగు భావించి పరిహారము నిమిత్తము అతనిమీద కలెక్టరు ఎదుటి భూస్వామి దావా తెచ్చుటకు ఈ సెక్షన్ హక్కును యిచ్చుచున్నది. అతను ఆక్రమించుకొనినతనిని రయితుగా భావించి ఈ చట్టముయొక్క షరతులప్రకారం వ్యాజ్య

ము తేవచ్చును; లేదా ఆక్రమించినవానినిగా భావించి కలెక్టరు యెదుట వ్యవహరించవచ్చును. కలెక్టరు యేర్పర్చినపన్ను చెల్లించువరకు 6 సెక్షను ప్రకారము సదరు భూమిని అనుభవించు నటుల యెంచబడడు.

ఈ సెక్షను వల్ల భూస్వామి యొక్క అనుమతిలేనిది భూమిని ఆక్రమించుకొనినతను రయితుకాడు. అందువల్ల భూస్వామిక్రింద భూమిని కలిగివుండడు. అతను వుపయోగించి అనుభవించు భూమికి (పైకము) చెల్లించవలసిన ఘాడుగా వుంటున్నాడు. అలాటి పయికముపన్ను కాదు, గాని ఈలాటి పైకమును ఈ చట్టములో నిబంధనల ప్రకారము వసూలుచేయవలెను.

భూమి యందు హక్కు లేనతడు అనుభవపు హక్కును పొందగలిగివుండినప్పటికిన్ని, అక్రమముగా ఆక్రమించుకొనినతను అలాటిహక్కును పొందలేడు. (ఇ. లా. రి. 14 క. 67). ఈచట్టము యొక్క లాభమును పొందగలందులకు పన్నుచెల్లించుతూ నమ్మతగిన అనుభవములో వుండవలయును. అందువలననే భూమిని రహస్యముగా అనుభవించి అందుకుపన్ను చెల్లించని రయితు ఆ భూమిలో అనుభవపు హక్కు కలిగివుండడు.(2. పీ. రి. 10 ఆక్టు 85).

మోసముగా భూమిని ఆక్రమించుకొని అనుభవమును జరిగించుచూ వుండినప్పటికి అనుభవ హక్కు యేమాత్రము కలుగ నేరదు. (9. పీ. రి. 449). హక్కుతో కూడుకొనినటువంటి అనుమతిని అనుసరించి అనుభవమును కలిగిన లైసెన్సుదారుడు గాని (17. పీ. రి. 383), లేక పండ్రెండు సంవత్సరములు ఆక్రమించుకొనినటుల ఏర్పడివుండినతనుగాని అలాటి (అనుభవపు) హక్కుకు దావా తేచాలడు. (13. పీ. రి. 333).

జమీందారుయొక్క. అస్సైనీగా భూమిని అనుభవించుచుండి అలాటి అనుకూలము వుండుటవలన భూమిని సాగుబడి చేసుకొంటూవున్నతనికిన్ని(19. పీ. రి. 177), మధ్యవాడికిన్ని (1. పీ. రి. 68), శేల్ దారుకున్ను (25. పీ. రి. 503), పయికమును యిచ్చినందుకు తన ఖాగావుంచిన తనఖా అధీనభూమికిన్ని, (ఇ. లా. రి. 24. క. 272). (యన్. సి. యల్. ఆర్. 23. ఇ. అ. 158; 1 క. పీ. నో. 83) ఆదేనిబంధన అన్వయించుచున్నది.

భూస్వామియొక్క భూమిని రయితు ఆక్రమించుకొనిన యెడల అలాటి ఆక్రమణ వలననే భూస్వామియొక్క వొప్పందలకు విరుద్ధముగా ఆక్రమించుకోబడిన భూమిలోరయితు యొక్క స్వామ్యమును పొందజాలడు. (ఇ. లా. రి. 25. క.302). మూడవ మనిషియొక్క భూములను ఒక రయితు ఆక్రమించుకొని అతనియొక్క స్వామ్యము పూర్తి అవుట వరకు ఆభూమిని అనుభవించుచుండిన యెడల అలాగు ఆక్రమించుకొనడము అతనిస్వంత లాభము కొరకు చేయబడినట్టు యెంచబడుననిన్ని, విరుద్ధమైన స్వాధీనమువల్ల మూడవ మనిషియొక్క భూమిలో హక్కు రయితు పొందిన యెడల ఆహక్కు రయితు పొందలేదనిన్ని భూస్వామి పొందినట్టున్ను అభిప్రాయపడినారు (ఇ. లా. రి. 10). ఒక కాలు వాయిదా కావడముతోనే భూస్వామియొక్క అనుమతిలేనిదీ అధీనభూమిని రయితు ఆక్రమించుకొనినయెడల అతను అక్రమముగా ఆక్రమించుకొన్నట్టు యెంచబడదు. లైసెన్సిని తీర్మానమునుచేయ

తగినటువంటిన్ని న్యాయమైనటువంటిన్ని నోటీసును యిచ్చువరకు ఆ ఆక్రమించుకొనినతనిని ఇజెక్టుచేయకూడదు. (9. పీ. రి. 123).

ఒకరయితు అతని భూమిని ఆనుకొనివుండు అతనిస్వంతభూస్వామియొక్క భూమిలో కొంతమట్టుకు ఆక్రమించుకొనిన యెడల భూస్వామి అతనికి యిష్టమువుండిన యెడల అట్లు ఆక్రమించుకోబడిన భూమికి యితనిని రయితుగా యెంచవచ్చును. అలాటి హెచ్చుభూమి విషయములో తన్ను రయితుగా యెంచునటుల భూస్వామియొక్క యిష్టమునకు విరోధముగా నిర్బంధించుటకు రయితుకు హక్కులేదు. ఆభూస్వామి అతనికివుండు స్వతంత్రమును వుపయోగించి ఆక్రమించుకొనిన వానిని కొంతకాలము రయితుగా యెంచిన యెడల తర్వాత అతనిని ఆక్రమించుకొనిన వానినిగా యెంచకూడదు (4. క. పీ. రి. నో. 508). పాత అధీన భూమికి సంబంధించిన లైసెన్సిగా యెంచక రయితుయొక్క కొత్త అధీనభూమిగా దీనిని భావించవలయును.

ఈ సెక్షనున్ను 163 వ సెక్షనున్ను 6 వ సెక్షను 2 వ సబ్ సెక్షనుయొక్క వివరణమున్ను కలిపి చదువ వలయును. ఈసెక్షనులో భూస్వామియొక్క అనుమతి లేనిది రయితీ భూమిని ఆక్రమించుకొనిన యెడల ఆభూమిమీద నిర్ణయమైన పన్నునున్ను లేక కలెక్టరు వలన ఈసెక్షను ప్రకారము నిర్ణయించబడు పన్నునున్ను వీటిలో పరిహారమునకు గాను ఆపన్నుకు మించని మొత్తమున్ను, కలెక్టరు, ఆక్రమించుకొని నతనిని యివ్వవలయునని వుత్తరువుచేయవచ్చును. అటు పన్నును చెల్లించిన రెండు సంవత్సరములలోపల భూస్వామి ఆక్రమించుకొని నతనిని వెడలగొట్టవలయునని దరఖాస్తుచేయవచ్చును. 163వ సెక్షను ప్రకారము ఆక్రమించుకొని నతనిని వెడలగొట్టించవచ్చును. అటు పన్ను పుచ్చుకొనిన రెండుసంవత్సరములలోపల ఆక్రమించుకొని నతనిని వెడలగొట్టుటకు ప్రయత్నపడని యెడల అతనిని రయితుగా చేర్చుకొనినటులభావము కాబట్టి భూస్వామిగూఢముగా ఆక్రమించు కొనినతనిని రైతుగా చేసుకొనవచ్చును.

ఈసెక్షను వ్యవసాయనిమిత్తము ఆక్రమించుకొనిన భూములకు అన్వయించుచున్నది, గాని ఇతరపనులకు ఆక్రమించుకున్న భూములకు అన్వయించదు. ఇతరపనులకు ఆక్రమించుకొనిన వారిని సివిల్ కోర్టులో వ్యాజ్యము దాఖలుచేసిక్రమము జరుపవలయును.

కలకత్తా హైకోర్టు చీఫ్ జడ్జిగారైన గార్త్ దొరగారు, లైసెన్సివిషయమై ఈ క్రిందవ్రాసినప్రకారము చెప్పినారు.

"ఈదేశములో లైసెన్సి కంట్రాక్టు మూలముననేగాక, వ్యవసాయ భూముల విషయములో, భూమిని ఆక్రమించుకొనుటవలన కూడను యేర్పడుచున్నది.

ఇక్కడ కొంతభూమిని ఒకమనుష్యుడు ఆక్రమించుకోవడముగాని లేదా, అనాధీనము భూమివిగాని లేదా బంజరుభూమినిగాని వ్యవసాయమునకు తీసుకొనడము గాని మిక్కిలి మామూలుపని, బంగాళాలోని అనేక జిల్లాలలో లైసెన్సి యీ ప్రకారము ప్రారంభమవుతు

న్నది; ఈప్రకారము ఎక్కడనైతే ప్రారంభించుచున్నదో అక్కడ భూస్వామియొక్క అనుమతి మీఁద వ్యవసాయదారుఁడు సాగుబడిచేయుచున్నట్టున్ను, న్యాయమైనపన్నును భూస్వామి అతనిని అడుగునపుడు అతను చెల్లించు షరతుతోటి వున్నట్టున్ను వూహించతగి వున్నది. కాబట్టి ఈదేశములో స్థిరముగా యేర్పడియుండు వాడుక ఈ పార్టీలను భూస్వామిగాను, రయితు గాను భావించుచున్నది. భూస్వామి అతనిని యీ ప్రకారము భావించితేనే, ఇంగ్లాండులో యీలాటివారిని అక్రమప్రవేశము చేసినవారని చెప్పబడునట్లు యెంచబడక, వ్యవసాయదారును రయితు అనియెంచబడును, మరియును భూస్వామియొక్క హక్కును ఆలాటిమనుష్యుడు వొప్పుకొనకపోయినప్పటికిని గాని, లేదా పన్ను చెల్లించువిషయమై అతనిలో యేదైన స్పష్టమయిన ఒడంబడికను చేసికొనకపోయినను గాని, రయితుగా యెంచబడును. జమీన్‌దారుయొక్క భూములను అతను వ్యవసాయముచేయుటకు యిష్టపడిన యెడలను, జమీన్‌దారు అతనికి భూములను యిచ్చినయెడలను, భూస్వామికి రయితుకు వుండు అన్యోన్యసంబంధముల విషయములను తెలియపరచు, వూహించతగినకరారు వారి యిరువురిలో పుట్టుచున్నది.

“అప్పుడు జమీన్‌దారి వాస్తవ్యముగా యెవరి స్వాధీనములోవుండెనో ఆమనుష్యుల వద్దనుండి వారివలన అనేక సంవత్సరములక్రిందట జమీన్‌దారిలోనుండు దావా భూముని స్వాధీనముచేసుకొని పొందినాడు. ఆలాటివారే బమీన్‌దారి భూములను వ్యవసాయదార్లను స్వాధీనముచేయతగినవారుగా వుండిరి. రయితులువారి భూస్వాములయొక్క హక్కు వాస్తవముగా నమ్మకముతో రయితులుగా ప్రతివాదుల స్వాధీనమును పొందలేదనిన్ని యెవరు వాదించలేరు. అయితే దరిమిలాను న్యాయస్థానముయొక్క జడ్జిమెంటువలన, జమీన్‌దారి వీరిదికానట్టున్ను, వాదులదైనట్టున్ను తెలిసికొనబడినది. జమీన్‌దారికి వాదులు హక్కుదార్లుగా స్థిరపడినందువలన, స్వాధీనములోనుండి తప్పించిన మనుష్యులవలన భూమిలో స్థిరపడిన యావన్మంది వ్యవసాయదార్లను ఆక్రమప్రవేశముచేసినవారలు అని యెంచి, యేలాటి నోటీసులేకనున్ను, భూమిమీఁదవుండు పైర్లకు యేలాటి పరిహారముకూడ యివ్వకనున్ను, ఏ నిమిషములోగాని వారివద్దనుండి రయితీ భూములను యావత్తును స్వంత స్వాధీనములోకి తెచ్చుకోవచ్చునా అనునది ఇపుడు పైసలుకావలసివున్నది. వారు ఆప్రకారం చేయకూడదని నా అభిప్రాయము.”

అనుభవపుహక్కు లేని రయితులు.

46. (1) 6 వ సెక్షనులోని (4), (5) సబ్ సెక్షన్లక్రిందను, 8 వ సెక్షనులోని (4) వ సబ్ సెక్షనుక్రిందను వచ్చు కేసులలో తప్ప, భూస్వామి, విరుద్ధముగా ఏ కాంట్రాక్టు చేసికొనియుండినను లేక చేసే కౌలు ఏర్పడియుండినను నిమిత్తము లేకుండ, అనుభవపుహక్కు లేనిరయితు దరఖాస్తు చేసికొని

శాశ్వితపు అనుభవపు హక్కు ఇచ్చుటకుఁ గాను చర్య.

నమీఁదటను, భూమివిషయమై చెల్లింపఁదగిన సంవత్సరవారి పన్నుకు రెండున్నరింతల పైకపుమొత్తమును, అందుకొఱకు కావలసియుండు ఏ పత్రమునైన తయారుచేయుటకు తగులు కర్చుతోసహా అతఁడు టెండరుచేసినమీఁదటను, అట్టి భూమి విషయమై శాశ్వతపు అనుభవపు హక్కును రయితుకు ఇయ్యవలయును.

అయినను, రయితు, అట్టి యే దరఖాస్తుయొక్కయు టెండరుయొక్కయు కార్యములకుఁగాని, భూస్వామి, తనకు ఏదైన దరఖాస్తును టెండరును చేసికొనిన మీఁదటను, ఈ సెక్షనుకార్యము నకుఁగానుపన్నును నిర్ణయించుటకు కలెక్టరుకు మనవి చేసికొనవచ్చును. అట్టి భూమి విషయమై చెల్లింపఁదగిన పన్ను రేటు, ఇరుగు పొరుగున అట్టి ఆనుకూల్యములే కలిగిన అదే విధమయినట్టి భూమికి అనుభవపు హక్కు గల రయితులు మామూలుగా చెల్లించు రేటుకంటె హెచ్చుగా లేక తక్కువగా నున్నదని కలెక్టరుకు తృప్తికరముగా ఋజువు పర్చినయెడల, కలెక్టరు, 26 వ సెక్షనులో నేదియున్నను నిమిత్తము లేకుండ, పైనిచెప్పిన ఇరుగుపొరుగుభూములు చెల్లించు రేటువంతున పన్నును నిర్ణయింపవలెను. అట్లు నిర్ణయింపఁబడిన పన్ను, ఈ సెక్షనుయొక్క కార్యమునకుఁగాను, రయితు చెల్లింపఁదగునట్టి పన్నుగానెంచవలసినదేగాక దరఖాస్తుయొక్కయు టెండరుయొక్కయు తేదినిరయితు చెల్లింపఁదగినట్టి పన్నుగా నుండినట్లు ఎంచవలెను.

(2) ఒక రయితుచే దరఖాస్తును టెండరును చేసికొనఁబడిన భూస్వామి ఒక నెలవఱకు, శాశ్వతపు అనుభవపు హక్కును ఇయ్యక తప్పిపోయినయెడల, రయితు పైని చెప్పినమొత్తమును కలెక్టరు ఆఫీసులో ధరావతుగా నుంచి, ఆ భూమివిషయమై శాశ్వతపు అనుభవపుహక్కును తనకిచ్చుటకు కలెక్టరుకు మనవి చేసికొనవచ్చును.

(3) అందు మీఁదట కలెక్టరు సదరు మనవినిగుఱించి నోటీసును భూస్వామి కియ్యవలెను. భూస్వామి హాజరగునెడల, అతఁడు చెప్పుదానిని విని, కలెక్టరు, తాను ఆవశ్యకమని తలఁచునట్టి విచారణ చేసినతర్వాత, సదరు భూమి విషయమై పాయకారిరయితుకు శాశ్వతపు అనుభవపుహక్కు

నిచ్చుటకుఁగాను కావలసియుండు ఏ పత్రమునుగాని వ్రాసి యియ్యవచ్చును; అట్లు వ్రాసియిచ్చుట, భూస్వామి వ్రాసియిచ్చిన ఏ ఫలము గలది యగునో ఆ ఫలమే గలది యగును.

(4) పైని చెప్పినట్లు అనుభవపు హక్కు ఇయ్యబడినపుడు, పైని చెప్పినట్లు అనుభవపు హక్కును పొందుటకుఁగాను రయితు ఏ రేటువంతున పన్ను చెల్లింపవలసి యుండునో ఆ రేటు, 28 వ సెక్షనుయొక్క అర్థముప్రకారము అతఁడు న్యాయముగా చెల్లింపవలసిన రేటుగా ఎన్నవలెను. ఆ రేటు, ధరలు హెచ్చిన వను లేక తగ్గిన వను కారణమునుబట్టి, ఇరువది సంవత్సరములవఱకు హెచ్చింపఁదగినదిగాని లేక తగ్గింపఁదగిగాని యుండదు.

(5) అనుభవపు హక్కును పొందుటకుఁగాను ఈ సెక్షనునుబట్టి చెల్లింపఁదగిన మొత్తములు ఎస్టేటుయొక్క లేక దానిభాగముయొక్క సొంతగాఁడయిన భూస్వామికి చెల్లింపవలయును. ఈ సెక్షను ననుసరించిన యే దరఖాస్తుగాని లేక చర్యగాని అట్టిభూస్వామికే చేసికొనవలయును లేక అట్టి భూస్వామికి విరుద్ధముగానే చేసికొనవలయును.

నోట్సు:—భూస్వామి అనుమాటకు కర్థము	3 (5)	సెక్షనులో చూడవలయును.
పన్ను	,,	3 (11)	,,
రయితు	,,	3 (15)	,,
అనుభవపు హక్కుగలరయితు	,,	3 (6)	,,
ఎస్టేటు	,,	3 (2)	,,

ఈ సెక్షను సెంట్రల్ ప్రావెన్ససు టెనెన్సి ఆక్టుయొక్క 73 వ సెక్షనును అనుసరించివున్నది. శాశ్విత అనుభవపు హక్కును పొందు స్వతంత్రము ఒడంబడిక వలననిలిచిపోచాలదు. 188 వ సెక్షనును చూడవలయును.

సబ్ సెక్షను (1) యొక్క షరా ప్రకారము చేయబడు దరఖాస్తుకు కాలావధి లేదు. కలెక్టరుయొక్క తీర్పుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలుచేయవచ్చును. (షెడ్యూలు, 3 భాగము నెం 800ను చూడవలయును.)

6 వ సెక్షనుయొక్క 4 వ సబ్ సెక్షను పశువులు మేత నిమిత్తము బంజరు భూమిలోను పారెస్టునిమిత్తము వుంచుకోబడిన భూమిలో హంగామిగా వ్యవసాయమునకు రయితును చేర్చువిషయములో శాశ్వతమయిన హక్కు రయితు కోరచాలడు.

6 వ సెక్షనుయొక్క 5 వ సబ్ సెక్షనులో భూస్వామి స్వంత ఖర్చుతోటి భూమిని వ్యవసాయయోగ్యముగా చేసుకొన్నయెడల అందులో యేమనుష్యునకైనను అటు వ్యవసాయ యోగ్యముగా చేసిన తారీఖు లగాయతు 30 సంవత్సరములవరకు శాశ్విత అనుభవపు హక్కు రాచాలదు.

8 వ సెక్షనుయొక్క 4 వ సబ్ సెక్షను పన్ను బాకీకి తప్ప యితరవిధమున ఖరీదుకుగాని లేక దాయబాధ్యత (వారసత్వము) వల్లగాని భూస్వామికి భూమి లభ్యమైనపుడు అందులో 12 సంవత్సరములవరకు అతను యిష్టానుసారం రయితుకు అమరకంచేయవచ్చును.

6 వ సెక్షను (4), (5), 8 వ సెక్షను (5)వ సెక్షనులు తప్ప తక్కువ కేసులలో:—ప్రస్తుతము ఏ ఒడంబడికగాని లేదా కవులుగాని అముల్లోవుండినను అనుభవపు హక్కు లేని రయితు దరఖాస్తుచేసి భూమికి చెల్లించవలసిన పన్నుకు 2½ రింతలు పైకమున్ను అందుకుగాను ఏదైనా పత్రమువ్రాసి యిచ్చుటకు కావలసిన కర్చులను యిచ్చిన యెడల, ఆలాటి మనుష్యునకు శాశ్విత అనుభవపు హక్కును భూస్వామి యివ్వవలయును.

ఆలాటి భూమికి పన్నును నిర్ణయించవలెనని రయితు కలెక్టరుకుదరఖాస్తుచేయవచ్చును. 26 వ సెక్షనులోవుండు షరతులను గమనించకుండ కలెక్టరు ఆజుబాజు భూములకు వుండు పన్ను రేటును నిర్ణయించవలయును. ఆలాటి రేటుప్రకారము అయిన పన్ను మొత్తము దరఖాస్తు కాలమపుడు వున్న మొత్తముగా యెంచి ఆపన్నుకు 2½ వంతున రయితు యివ్వవలయును.

రెండవ సబ్ సెక్షనును అనుసరించి రయితు కలెక్టరయెదుట దావా తెచ్చిన యెడల కలెక్టరు మూడవ సెక్షనులోని నిబంధనలప్రకారము భూస్వామికి నోటీసు యిచ్చి విచారణ జరిపి ఆలాటి పత్రమును తాను వ్రాసియివ్వవచ్చును.

మూడవ సబ్ సెక్షనులో ఈలాటిభూమిమీది పన్ను యెంతకాలమువరకు హెచ్చించకూడదో కాలమునుకూడా నిర్ణయించుచున్నది.

పన్ను హెచ్చించు విషయములో కొన్ని అసంభావితములు వున్నవి.

అధీనభూమిమీద పన్నును 20 సంవత్సరములవరకు ధరలు హెచ్చినవనే కారణముమీద హెచ్చించకూడదు అని 37 సెక్షనులో వున్నది. అయితే ఈమధ్య అభివృద్ధిపని భూస్వామిచేయుటవల్లగాని, గవర్నమెంటువారివలన చేయబడిన అభివృద్ధిపనివల్లగాని, లేక ప్రవాహముల పనులవలనగాని పన్ను హెచ్చించవచ్చును. అటు హెచ్చించినవుడు ఆలాగు పన్ను హెచ్చించిన తారీఖు లాగాయతు 20 సంవత్సరములవరకు మరల పన్ను హెచ్చించకూడదు. మరియును 46 వ సెక్షను 1 సబ్ సెక్షను ప్రకారం 2½ అంతలు శిస్తు యిచ్చి భూమి అనుభవపు హక్కును యిచ్చినపుడు ఆసెక్షనుయొక్క 4 వ సబ్ సెక్షనుప్రకారము అటుశాశ్వితపు హక్కును యిచ్చినతేది లాగాయతు 20 సంవత్సరములవరకు ధరలు హెచ్చినవనే కారణ

మున పన్ను హెచ్చించకూడదని వున్నది. ఇందువలన వుండు యిబ్బంగులు, ధరలు హెచ్చిన వనే కారణమున గ్రామములోని యావత్తు భూములకు ఒకపర్యాయమునసే పన్ను హెచ్చించుటకు వీలులేకవున్నది.

ఒక గ్రామములో:—

1-2-3-4-5 నెంబర్లు గల భూములువుండిన యెడల 1-2-3-4 నెంబర్లు అధీన భూములు, 5 బంజరు భూమి 31 వ సెక్షనుప్రకారము 1909 వ సంవత్సరమున ధరలు హెచ్చినవనే కారణమున వాటియొక్క పన్ను హెచ్చుచేయబడినది కాబట్టి 37 వ సెక్షను ప్రకారం 1929 వరకు ధరలు హెచ్చిన వనే కారణమున వాటిపన్నును హెచ్చించకూడదు. ఈమధ్య 1912 వ సంవత్సరము 2 రుకు అభివృద్ధిపని జరిగినదనే కారణమువల్ల 37 సెక్షను ప్రకారము పన్ను హెచ్చించడము జరిగినయెడల ఆనెంబరుకు 1912 + 20 సంవత్సరములవరకు 37 వ సెక్షను ప్రకారము పన్ను హెచ్చించకూడదు. మరల 3వ నెంబరు గవర్నమెంటు వారివల్లచేయబడిన అభివృద్ధివలన పన్ను 1914 వ సంపత్సరములోను 4 వ నెంబరు 1920 వ సంవత్సరమున ప్రవాహోదుల పనులవలనను పన్ను హెచ్చించబడినపుడు ఆరెండునెంబర్లకు వరుసగా 1934, 1940 వ సం॥ రము వరకు హెచ్చుచేయకూడదు. ఈలాగుండగా 5 వ నెంబరుకు పన్నుకు రెండున్నర అంతలుయిచ్చి 1911 సంవత్సరమున శాశ్వితపు హక్కును పొందినపుడు ఆతారీఖులు లగాయతు 20 సంవత్సరములు అనగా 1931 వ సంవత్సరము వరకు పన్ను హెచ్చించకూడదు. అనగా ఒకగ్రామములో 1 రు యొక్క పన్ను 1929 వ సం॥ వరకును,

2 రు	,,	1932	డిటో
3 రు	,,	1934	డిటో
4 రు	,,	1940	డిటో
5 రు	,,	1931	డిటో

హెచ్చించకూడదు. కాబట్టి గ్రామమొత్తముమీద పన్ను హెచ్చించడపు ఆచారము వుండవలసి నటుల కనిపించదు, ఆయాకేసును అనుసరించి హెచ్చించవలసివున్నది. వీటిని ఐక్యపరుచుతూ నింబంధనలు యేర్పాటు కావలసి వుంటున్నది.

46 (1) వ సబ్ సెక్షను ప్రకారము అనుభవపు హక్కుపొందిన యెడల ఆలాటి భూమిని 10 వ సెక్షను ప్రకారం వారసత్వము రీత్యాపొందవచ్చును, ట్రాన్సుఫర్ చేయువచ్చును.

పాతబంజరుగల రయితుకు, పన్ను హెచ్చింపఁబడిన విషయమును గురించిన నోటీసును అందఁజేయుట.

47. ఏ రయితు చెల్లింపవలసిన పన్ను వ్రాఁతమూలమైన యొడంబడికచే నిర్ణయింపఁబడలేదో, లేక యే రయితు సంవత్సర సంవత్సరము ఒడంబడిక చేసికొను పాయకారిరయితయి యున్నాఁడో, లేక ఏ రయితు తన కౌలుకాలము ముగిసిన తర్వాతను భూమిన్నితన స్వాధీనమందుంచుకొని యున్నాఁడో ఆ రయితు ఏ పాతబంజరు విషయములోఁగా చెల్లింపఁదగిన

పన్నును హెచ్చింపవలె నని భూస్వామి కోరినపుడు, రయితు అట్లు పన్ను హెచ్చింపఁబడుటకు సమ్మతింపనియెడల, భూస్వామి ఏ రెవిన్యూ సంవత్సరమందు ఆ హెచ్చుపన్ను అములులోనికి రావలెనని కోరునో ఆ రెవిన్యూ సంవత్సరము ప్రారంభించుటకు పూర్వము ఆఱునెలలకు తక్కువకాకుండను పంద్రెండు నెలలకు ఎక్కువకాకుండను నోటీసును కలెక్టరుద్వారా రయితుకు అందింపఁజేయవలెను.

నోట్సు:—రయితు ఈమాట కర్థము 3 (15) సెక్షనులో యివ్వబడివున్నది.

పన్ను	,,	3 (11)	,,	,,
పాతబంజరు	,,	3 (7)	,,	,,
భూస్వామి	,,	3 (5)	,,	,,
రివిన్యూసంవత్సరము	,,	3 (14)	,,	,,

ఈసెక్షను సెంట్రల్ ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 64 వ సెక్షనును అనుసరించివున్నది.

ఈసెక్షను వ్రాతమూలకమైన వొడంబడికవల్ల పన్ను నిర్ణయించుకొనని నటువంటిరయితుకు గాని, లేదా సంవత్సర ప్రతి సంవత్సరము క్రొత్తగావుండు పాయకారి రయితుకుగాని అన్వయించుచున్నది. రయితీ భూమిని కలిగినవాడు రయితు, 157 వ సెక్షనులో పాత బంజరుయొక్క పాయకారి రయితు అనిన్ని 154 వ సెక్షనులో పాత బంజరుయొక్క రయితు అనిన్ని నమూదువున్నది. 6 వ సెక్షనుయొక్క (3) వ క్లాజులో పాతబంజరు అనుభవమునకు రయితును చేర్చుకోవడము అని చెప్పబడివున్నది.

హెచ్చుపన్ను చెల్లించుటకు తప్పిపోవుటవలన నిలుకడలేని తొలిగింపుయొక్క తొందరలనుండి రయితులను కాపాడుటయును ప్రత్యేకవుద్దేశ్యముతోటి ఈసెక్షను నిర్మింపబడినది. రయితును తొలగించుటకుగాని లేక అతనియొక్క పన్నును హెచ్చించుటకు గాని చట్టప్రకారము అమలు జరూరుగాచేయబడినది. ఇందువల్ల హెచ్చుపన్నును ఇచ్చుటకు తీర్మానించుటకుగాని లేదా ఈయాక్టుయొక్క 153, 154 వ సెక్షనులలో నిర్ణయించినప్రకారము అభివృద్ధిపనులకు పరిహారమును పుచ్చుకొని తొలగింపబడుటకు లోబడున్నా అను విషయమై తీర్మానించుటకు కావలసినంత అవకాశమును యివ్వబడినది. హెచ్చు పన్ను యేరివిన్యూ సంవత్సరమునకు కోరబడుతున్నదో ఆసంవత్సరము ప్రారంభమవుటకు పూర్తి ఆరు నెలలకు ముందు రయితుకు నోటీసు జారీకానంతట ఆలాటి నోటీసు చెల్లదు. క్రమమైన నోటీసు జారీ అయినట్టు సాక్ష్యమును తెచ్చిన యెడలనే తప్ప, భూస్వామి హెచ్చు పన్నుకు హక్కును పొందినవాడు కాడని ఈసెక్షనుయొక్క పదముల వల్లన వ్యక్తమగుచున్నది. ఈ నోటీసు ఎక్కడ యెపుడు జారీచేయవలసినది ఈసెక్షనులో వుదహరించలేదు. క్రమమైన పని చేయుకాలములో

ఈయాక్టుయొక్క 78 (2) సెక్షనుప్రకారము నోటీసు జారీచేసిన యెడలనే నోటీసు క్రమముగా జారీచేసినటుల భావించ బడును. నోటీసు సరియైన ఆసామికిగాని లేదా పై 78 (2) వ సెక్షనులో వుదహరించిన ఆసాములకు సంభంధించినవారికిగాని, ఏజంటుకుగాని, జారీచేయవలయును లేదా ఆగ్రామములో బహిరంగమయిన స్థలమందుగాని, ఆభూమియందు అందరికి తెలియు స్థలమందు అంటించవలయును. మరియును ఎవరివల్లనయితే హెచ్చురావలయునని దావా చేయబడుతున్నదో అతను అధీనభూమియొక్క రైతుగావుండవలయును. అధీనభూమి స్వాధీనముకలిగి, వ్యవసాయమునుచేయు మనుష్యుని విషయమై భూస్వామికి సందేహమువున్నయెడలగాని, లేక తప్పు ఆసామీకిగాని, లేదా రైతుతో వ్యవసాయములో భాగరిగావుండు నతనికిగాని అతనితో పాయకారి రయితునకుగాని లేక అతని నవుకరుకుగాని నోటీసును జారీచేసిన యెడల నోటీసు క్రమముగా జారీచేసినట్టున్ను, వొప్పు తగ్గదైనట్టున్ను ఎంచబడదు.

పి. రి. 1864 సం॥ 10 ఆక్టు 118 లో పన్ను హెచ్చించుటకు గాను యివ్వబడు నోటీసు సరిగానున్ను, కొంచమైనను హెచ్చు తగ్గు లేకనున్ను వుండవలయునని వున్నది. 18. పి. రి. 203 లో నోటీసు జారీకావడము సరిగా రుజువు కాలేదనే కారణము నోటిన్ని నోటీసు జారీకాబడినపుడు వాదికి ఆలాటి నోటీసును యిచ్చుటకు హక్కులేదనిన్ని, ఆలాగు నోటీసు జారీకాబడినప్పటికి అంగులో చాలినంతవివరములు లేవనే కారణములచేత ప్రథమ కోర్టువారు దావాను త్రోసివేయగా, స్పెషల్ అప్పీలులో "చట్టములోవుండు యావత్తు సంగతులు నోటీసులో లేకపోయినను, దావాయొక్క వివరణమునున్ను, కోరబడిన మొత్తమునున్ను, ఆలాటి హెచ్చు ఏకారణమువలన కోరబడుచున్నదో ఆకారణమున్ను వివరించి, రయితును భ్రమింపజేయక, రయితు తాను జబాబు చెప్పవలసినకేసుయొక్క సంగతులను చక్కగా భోధపరచునటుల చేయగలిగిన నోటీసు సరియైననోటీసు" అని అభిప్రాయపడినారు. 8 పి.రి. 252 లో అనేక వేర్వేరు అధీనభూములను రయితుయొక్క అనుమతిలేనిది వొకటిగా చేర్చుటకు భూస్వామికి అధికారములేదనిన్ని. రయితు స్వాధీనములోవుండు ఆయా అధీన భూములనున్ను, ఆలాటి ప్రతి ఒక్కొకదానికి అతను చెల్లించవలసివచ్చు హెచ్చు పన్ను మొత్తమునున్ను, ప్రతి వొక్కొక కేసులోను కోరబడిన హెచ్చు పన్నుకు కారణమును నోటీసులలో వేర్వేరుగా వుదహరించుతూ రయితుకు నోటీసును జారీచేయవలయునని అభిప్రాయపడినారు. 20. పి. రి. 479 లో ప్రతి అధీనభూమికి వేర్వేరు కాకితములమీదపన్ను హెచ్చించునోటీసు వుండనక్కరలేదనిన్ని, రయితు హెచ్చుపన్నును చెల్లించుటకు వొప్పుకొను అధీనభూములనున్ను, అటు చెల్లించను వొప్పుకోనని భూములనున్ను వేర్వేరుగాను విచక్షణగాను కనుక్కొనుటకు చాలినంత వివరమును ప్రతి అధీనభూమికి తెలియపరుస్తు నోటీసు వుండినయెడల చట్టము ప్రకారము నడచుకొనినటుల భావించబడుననని అభిప్రాయపడినారు. 20. పి. రి. 146 లో ఒక అధీన భూమికంటె హెచ్చు అధీనభూములకు పన్ను హెచ్చించవలయునని దావా తెచ్చినపుడు ప్రతి అధీనభూమికి వేర్వేరు నోటీసు వుండవలయునని చెప్పబడివున్నది.

20 పి. రి. 442 లో రెండు (వేర్వేరు) అధీనభూముల విషయములో పన్ను హెచ్చించుటకు దావా తేబడి ఒకటినోటీసు యివ్వబడినపుడు "ఈలాటి కేసులో ఒకటే నోటీసు యివ్వడమును గురించి ప్రతివాది ఆక్షేపణ చేయకపోవడము వల్లనే అతను ఒప్పుకొనినట్టుభావించకూడదనిన్ని; నోటీసులోని అంశములు వివరముగాను, స్పష్టముగాను, ద్వంద్వార్థముగానున్ను వుండకూడదు. సందేహములేకనున్ను కష్టములేకనున్ను నోటీసుయెవరికైతే వుద్దేశించబడినదో అతను అర్థముచేసుకొనునంతటి స్పష్టగాను వుండవలయును. సరికాని, స్పష్టముకాని పదములను వుపయోగించుట వలనగాని సాధారణమైన బుద్ధికి, అభిప్రాయమును వుపయోగించుట వలన గ్రహించుటకు అనుకూలములేని కారణమువలన నోటీసు లోపమైనయెడల, ఎవరికైతే నోటీసు జారీకాబడినదో ఆపార్టీయొక్క కోరికమీద ఆనోటీసు నిరర్థకమైనదిగా చేయ్యబడును. అయితే హెచ్చుపన్ను కోరిన కారణమును ప్రతివాదికి చక్కగా తెలిసినయెడల, నోటీసులో గుమస్తా పొరబాటువలన యేదైనను వదలివేయుట అటువదలి వేయుటవలన ప్రతివాదికి విరుద్ధముగా జరుగునట్టు రుజువుకాబడినపుడు, ఆలాటి నోటీసును నిరర్థకముగా చేయజాలదు, (17 పి. రి. 354).

రికార్డులోని సాక్ష్యమువలన చక్కచేయబడులోపము గలకేసులోనున్ను, నోటీసును పుచ్చుకొనుపార్టీ తాను ఎదిరించవలసిన తగాయిదాయొక్క విధమున్ను స్వభావమున్ను చక్కగా తెలిసికొనుటకు కారణభూతమైన సందేహములేక వుండుకేసులోను నోటీసులోని అక్రమము చెల్లునటుల అనుమతి యివ్వకూడదు. (18 పి. రి. 532). అక్రమునుగాని, లేక ముఖ్యమైన విడిచిపెట్టుటగాని లేకలోపముగాని వాదించినయెడల ఆలాగుడిఫెన్సుగా వాదించునతను, అందువలన తనకు నష్టమువచ్చినదనిన్నిగాని, లేదా యేవిషయములోనైతే జవాబు చెప్పబడుటకుపిలిపించెనో ఆవిషయమై సందేహమును కలిగినట్టుగాని రుజువు పర్చవలయును. 5 ఐ, ఇ 350లో వాదమునకు సరియైనట్టు పదములను నోటీసులో వ్రాయవలసినంత జరూరు లేదనిన్ని అభిప్రాయమును తెలుపబడెను.

హెచ్చింపబడిన పన్నును చెల్లించుటకు రయితు ఇష్టమును తెలుపునపుడు చర్య.

48. (1) పై కడపటిసెక్షను ననుసరించి నోటీసు అందజేసినప్పటి నుండి ఒక నెలకాలములోగా, ఏ రయితుకు నోటీసు అందజేయబడెనో ఆ రయితు, నోటీసు జారీచేసిన కలెక్టరుకు, హెచ్చింపబడినపన్నును చెల్లించుటకు తన కిష్టమున్నదని వ్రాతమూలముగా ఒక స్టేట్మెంటును హాజరుపర్చినయెడల, వెనుక చేరికగా వచ్చు రెవిన్యూ సంవత్సరపు ప్రారంభము నుండి రయితు ఆ పన్నును చెల్లించుటకు సమ్మతించినట్లు ఎన్నవలెను.

రయితు అట్లు తెలుపక తప్పిపోయినపుడు చర్య.

(2) సదరు ఒకనెల కాలములోఁగా రయితు పైనిచెప్పఁబడినట్లు ఒక స్టేట్మెంటును కలెక్టరుకు హాజరుపఱుపనియెడల, భూస్వామి, వెనుక చేరికగావచ్చు రెవిన్యూ సంవత్సరము ప్రారంభించుటకు పూర్వము పదివారములకు తక్కువకాకుండ, రయితును వెడలఁగొట్టించుటకు కలెక్టరుకు మనవిచేసికొనవచ్చును.

నోట్సు:—రయితు అనుమాట కర్థము	3	(15)	సెక్షనులో యివ్వబడియున్నది.
రెవిన్యూ సంవత్సరము	,, 3	(14)	,,
పన్ను	,, 3	(11)	,,
భూస్వామి	,, 3	(5)	,,

ఈ సెక్షను సెంట్రల్ ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 65 వ సెక్షనును అనుసరించి వున్నది.

రెండవ సబ్ సెక్షనును ప్రకారము చేయబడిన ఇజెక్టుమెంటు వుత్తరువుమీద డిస్ట్రిక్టు కలెక్టరుకు అప్పీలు చేయవచ్చును, షెడ్యూలు, B భాగము, నె 9 రు, ఒక నెల రోజుల లోపల 154 వ సెక్షను ప్రకారము నిర్ణయించ బడిన కంపెన్ శేషన్ (పరిహారద్రవ్యమును) డిపాజిటు చేయనంతట ఇజెక్టుమెంటు వుత్తరువు వుపయోగములేనిదవుతున్నది. (49 సెక్షన్ 4 వ క్లాజును చూడవలయును.) మొదటి సెక్షను నోటీసు జారీకాబడిన రయితు నోటీసుజారీ అయిన వొక నెలలోపుగా అతనియొక్క ఇష్టమును వ్రాతమూలముగా కలెక్టరుకు తెలుపవలయును అటువ్రాతమూలముగా తెలుపుట స్టేటుమెంటనబడును, ఆస్టేటుమెంటులో రయితు హెచ్చుపన్ను నిచ్చుటకు వొప్పుకొనినయెడల స్టేటుమెంటు దాఖలుకాబడిన సంవత్సరమునకు చెరుకగా వెనుకవచ్చు రెవిన్యూసంవత్సరమునుండి హెచ్చుపన్ను అమల్లోకి వచ్చును.

ఆ నెల వాయిదాలోపల రయితు స్టేటుమెంటును హాజరుపరచనియెడల భూస్వామి రయితును వెడలగొట్టుటకు కలెక్టరుకు దరఖాస్తు చేసుకొనవలయును. ఈ దరఖాస్తును వెనుక చేరికగా వచ్చు రెవిన్యూ సంవత్సరమునకు పది వారములు ముందుగా కలెక్టరుకు దాఖలు చేసి కొనవలయును.

వెడలగొట్టించుటకుమనవిచేసికొనినతర్వాత, హెచ్చింపఁబడిన పన్నును చెల్లించుటకు ఇష్టమున్నదని రయితు తెలిసినపుడులేక తెలుపక తప్పిపోయినపుడు చర్య.

49. (1) పై కడపటి సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షనును ననుసరించి మనవి చేసికోఁబడినపుడు, రయితు హాజరై, అడుగఁబడినట్టి హెచ్చుపన్నును చెల్లించుటకు సమ్మతించినయెడల, అతని సమ్మతిని రెకార్డు చేయవలెను; మఱియును అతఁడు వెడలఁగొట్టఁబడగూడదు; కాని, సదరు సబ్ సెక్షను ననుసరించి భూస్వామి మనవి చేసికొన్న తేదికి తర్వాత చేరికగా వచ్చు రెవిన్యూ సంవత్సరపు ప్రారంభమునుండి ఆ రయితు ఆపన్నును చెల్లింపఁదగి యుండును.

(2) రయితు హాజరుకాక తప్పినయెడలఁగాని, లేక హాజరై అడుగఁబడినట్టి హెచ్చుపన్నును చెల్లించుటకు సమ్మతించినయెడలఁగాని, కలెక్టరు, ఏదైన హెచ్చింపఁబడిన యెడల సదరు భూమికిఁగాను ఎంత హెచ్చింపు యుక్తముగాను న్యాయముగాను ఉండునో దానిని నిర్ణయింపవలెను. అయినను, ఏదైన హెచ్చింపునకు సెలవియ్యవచ్చునా అను విషయమును, ఎంత హెచ్చింపునకు సెలవియ్యవచ్చునో అను విషయమును నిర్ణయించుటలో, కలెక్టరు ఈ యాక్టుయొక్క 30 నుండి 37 వఱకుండు సెక్షన్లలోని నిబంధనల ప్రకారము నడుచుకోవలెను.

(3) అట్లు నిర్ణయింపఁబడిన పన్నును చెల్లించుటకు రయితు సమ్మతించుయెడల, 48 వ సెక్షను (2) వ సబ్ సెక్షను ననుసరించి భూస్వామి మనవి చేసికొన్న తేదికి వెనుక చేరికగా వచ్చు రెవిన్యూ సంవత్సరముయొక్క ప్రారంభమునుండి ఆ పన్నుకు భూమిని తన అనుభవములో నుంచుకొనియుండుటకు హక్కు గలిగి యుండును.

(4) (2) వ సబ్ సెక్షను ననుసరించి అట్లు నిర్ణయింపఁబడిన పన్నును చెల్లించుటకు రయితు సమ్మతించినయెడల, కలెక్టరు, 155,156 సెక్షన్లలోని నిబంధనలకు లోఁబడియును, 154 వ సెక్షను ననుసరించి రయితుకు చేరవలసియున్నట్లు నిర్ణయింపఁబడిన పరిహార మేదైన నున్నయెడల ఆ మొత్తమును, ఉత్తరువు తేదినుండి ఒక నెలలోఁగా భూస్వామి డిపాజిటు చేయవలసిన దానికి లోఁబడియును, రయితును వెడలఁగొట్టుటకు ఉత్తరువు చేయవచ్చును. అట్టి మొత్తము అట్లు డిపాజిటు చేయనియెడల, వెడలఁగొట్టుటకు చేసిన ఉత్తరువు చెల్లక పోవును.

నోట్సు:—రయితు అనుమాట కర్థము	3	(15)	సెక్షనులో చూడవలయును.
పన్ను	,, 3	(11)	,,
భూస్వామి	,, 3	(5)	,,
రెవిన్యూ సంవత్సరము	,, 3	(14)	,,

ఈ సెక్షను సెంట్రల్ ప్రావెంసను, టెనెన్సి ఆక్టుయొక్క 66వ సెక్షనును అనుసరించివున్నది.

4 వ అధ్యాయము.

పట్టాలు ముచ్చిలికాలును.

అధ్యాయము ఏ రయితులకు ప్రయోగించునో ఆ రయితులు.

50. (1) ఈ యధ్యాయముయొక్క నిబంధనలు, శాశ్వతపు అనుభవపు హక్కు గల రయితుల కందఱికి ప్రయోగించును; మఱియును అవి ఎంతవఱకు ప్రయోగపడఁ గలవో అంతవఱకు వ్రాతమూలమైన కౌలునుబట్టి కాకుండ వేఱువిధముగా ఒక భూస్వామిక్రింద పాఁత బంజరును కలిగియుండు రయితులకును ప్రయోగించును.

పట్టాముచ్చిలికాలను పొందుటకు రయితుకును భూస్వామికిని గల హక్కు.

(2) ప్రతి రయితుకును జరుగుచుండెడి యే రెవిన్యూ సంవత్సరమునకుఁగానైన తనకుపట్టా యిమ్మని తన భూస్వామిని కోరుటకు హక్కు కలదు, మఱియు ప్రతి భూస్వామికిని, జరుగుచుండెడి యే రెవిన్యూ సంవత్సరమునకుఁగానైన పట్టాపుచ్చుకొని తనకు ముచ్చిలికా యిమ్మని తన రయితును కోరుటకు హక్కు కలుదు.

నోట్సు:-అనుభవపు హక్కుగల రయితు అనుమాటకు		3 ( )	సెక్షనును చూడవలయును.
రయితు	,,	3 (15)	,,
భూస్వామి	,,	3 (5)	,,
పాతబంజరు	,,	3 (7)	,,
రెవిన్యూసంవత్సరము	,,	3 (14)	,,

1. వ సబ్ సెక్షను:—పాతబంజరు విషయములో వ్రాతమూలమైన కౌలువున్నయెడల అందులో వుండు షరతుల ప్రకారము నడవవలయును వాటి పట్టాలు ముచ్చిలికాలకు యీ అధ్యాయములో నిర్ణయించిన విధులు అన్వయించవు ఆలాటి వ్రాతమూలకమైన కౌళ్లులేనిపాత బంజరు భూములకున్ను, శాశ్వితపు అనుభవపుహక్కు గలరయితుల కందరికిన్ని యీ అధ్యాయములోని నిబంధనలను అన్వయించును.

2 వ సబ్ సెక్షను:—రయతు జరిగెడు రెవిన్యూ సంవత్సరమునకు పట్టాను తనకు యియ్యవలయునని కోరవచ్చును.

భూస్వామియును తనపట్టాను పుచ్చుకొని ముచ్చిలికాను వ్రాసియివ్వవలయునని రయితును అడుగవచ్చును. కొన్నిప్రదేశములలో ముచ్చిలికా అనుమాటలకు బదులు "కదపా"

అన్ని "కమ్మ" అనిన్ని వాడబడును. అదేప్రకారము కొన్ని ప్రదేశములయందు పట్టాకు "కౌలు" అనివాడుదురు.

ఈసెక్షను భూమిని సాగుబడిచేయు రయితులకున్ను వారియొక్క తిన్నని భూస్వాములకున్ను వుండు అన్యోన్యసంబంధములకుమాత్రము అన్వయించుచున్నది. (2మ67, 72.పి క)

- గవర్నమెంటువారికి చెల్లించతగ్గ ఇనాముభూములమీది కట్టుబడిలేక క్విట్రెంటున్ను రోడ్డు సెస్సును వసూలుచేయుటకు హక్కుగల జమీన్‌దారియొక్క గుత్తదారు పట్టాలను పుచ్చుకొని ముచ్చిలికాలను వ్రాసియివ్వవలయునని యినాముదార్లును నిర్బంధ పెట్టకూడదు. ఇనాముదార్లు వ్యవసాయరయితుకారుగనుక పట్టాను పుచ్చుకొనుటకు నిర్బంధము లేదు. (8 మ 576).

జమీన్‌దారీలో మొఖాసా యినాముదార్లుగావుండి, జమీన్‌దారుకు కట్టుబడిచెల్లించుచుండి వ్యవసాయ రైతులు కానివారు జమీన్‌దారువద్దనుండి పట్టానుపొందుటకుబద్ధులుకారు (21. మ 116).

పట్టాలో సాక్షిసంతకములు లేనపుడు నేరుగా రుజువు అవుటకు అనుకూలపడనపుడు క్రమమైన సంరక్షణ స్థలములోనుండి రావడవముల్లను, యితర దస్తావేజులలోనుండు వొప్పబడిన జారీదారుయొక్క సంతకము, తద్వత్తుయొక్క బలపరచుటవలనను స్థిరపడినట్టు యెంచబడినది. (15. స. వీ. స. క. కి. 494).

పట్టా ముచ్చిలికాలు, భూస్వామికి రయితుకువుండు అన్యోన్యసంబంధము ననుసరించి ఒకానొక సంవత్సరములో రైతుచెల్లించవలసిన మొత్తమును తెలియజేయు రికార్డుగావున్నది (16 మ. 271, 74). పట్టాకున్ను, ఇజారాకున్ను వుండుటకున్న భేదమువిషయమై 5 మ. 345, 52 రూలింగును చూడవలయును.

శిస్తు కట్టబడని నివేశనముల భాగముగానుండు దొడ్లలో చెట్లను పెంచడమువల్లసదరు దొడ్లను వ్యవసాయముకాబడు భూములుగా మారదు, కాబట్టి ఆలాటి భూములవిషయములో పట్టాను టెండరు చేయకూడదు. (20 మ. 81).

ఇంతకు పూర్వము ఒకపట్టా టెండరుకాబడి, ఒప్పుకొనబడి ముచ్చలికా వ్రాసియివ్వబడినపుడు రెండవ పట్టాను టెండరుచేయకూడదు. (20. మ. 253).

ఒక శ్రోత్రియదారుకు విరోధముగా మూడవమనిషియొక్క తగాయిదాను తెలిసి ఆశ్రోత్రియదారువద్దనుండి రయితు పట్టాను పుచ్చుకొనినయెడల, ఆలాటి మూడవ మనిషివద్దనుండి పట్టానుపుచ్చుకొను జవాబుదారి రయితుకు తప్పిపోచాలదు. (16మ.గా. జ.రి. 143).

రెండవసబ్ సెక్షను:— ఈసబ్ సెక్షనున్ను, 52, 54, 55 సెక్షనులతోటి కలిపిచదువవలయును. ఈ సబ్ సెక్షను ప్రకారము "జరుగుచుండు రివిన్యూసంవత్సరమునకు" ముచ్చలికాను వ్రాసియివ్వవలయునని రయితును భూస్వామి కోరవచ్చును. 52 (1) సెక్షనుప్రకారము ఒక రివిన్యూ సంవత్సరమునకంటె యెక్కువకాలమునకు పట్టాను వొప్పుకొనుటకు రయితు

బద్ధుడుకాడు. 52 వ సెక్షను (3) సబ్ సెక్షనుయొక్క షరావల్ల ఒకరివిన్యూ సంవత్సరమునకంటె హెచ్చుకాలమువరకు పట్టాలు ముచ్చిలికాలు అమల్లోవుండవచ్చునని వున్నది. అనేక సంవత్సరములకు ఒకపట్టా అమల్లోవుండవచ్చునుగాని అలాటి పట్టా యేఫసలిలో అమల్లోకి రావలయునో ఆఫసలిలో ప్రారంభించవలయును. ఫసలికి పూర్వము పట్టాను టెండరు చేయవచ్చునా అను విషయమై సందేహమువున్నది.

ఈ సెక్షనుయొక్క రెండవ సబ్ సెక్షనువల్ల యివ్వబడిన హక్కును 55, 56వ సెక్షనుల ప్రకారము తేబడు వ్యాజ్యములవలన నిర్బంధ పెట్టవచ్చును. 52 వ సెక్షను ననుసరించి వొక రివిన్యూ సంవత్సరమునకంటె హెచ్చుకాలమునకు భూస్వామి పట్టా టెండరుచేయుటకున్ను, రయితు ఒక రివిన్యూ సంవత్సరమునకంటె హెచ్చుకాలమునకు పట్టాను వొప్పుకొనుటకున్ను బద్ధులుకారు.

పట్టా ముచ్చికాలలోని విషయములు.

51. (1) పట్టాలో (పార్టీల) ఆసామీలపేర్లను, భూమియొక్క ప్రదేశ వివరణమును విస్తీర్ణమును, పైకముమూలముననో ధాన్యమూలముననో లేక పంటలోని భాగముమూలముననో దానిని చెల్లింపఁదగినట్టి పన్నుయొక్క రేటును లేక మొత్తమును దాని స్వభావమును, చట్టమునుబట్టిగాని చట్టబలము కలిగినట్టి వాడుకనుబట్టిగాని ఆ పన్నుతోడ చెల్లింపనగు నేదైనలోకల్ పన్ను, సెస్సు, రుసుము లేక చార్జి ఉన్నయెడల అదియు అట్టి పన్నుగాని లోకల్ ఫన్నుగాని సెస్సునుగాని రుసుమునుగాని చార్జినిగానియెప్పుడు చెల్లింపవలయునో ఆ గడువుకాలమును లేక గడువుకాలములును, పట్టా తేదియు, పార్టీలుబద్ధులై యుండునట్లు ఉద్దేశింపఁబడిన విశేషషరతులన్నియు, నమూదు చేయఁబడి భూస్వామిచే సంతకము చేయఁబడి యుండవలయును. ముచ్చిలికా అయినది, భూస్వామి యిష్టప్రకారము, పట్టాకు ఎదురుప్రతిగానో లేక దాని షరతులనుబట్టి యుంచుకొనుటకయినట్టి సామాన్యమైన యొడంబడికగానో ఉండవచ్చును. దానిలో రయితు సంతకము చేయవలెను.

(2) రయితు సాగుబడిచేయు విషయములోఁగాని మహసూలును కోఁతకోయు విషయములోఁగాని యొక నిర్బంధము కలిగియున్నట్టి, లేక అనుభవపుహక్కు గల రయితు ఒక యుదాహరింపఁబడ్డ కాలములో భూమియొక్క స్వాధీనమును ఇచ్చివేయుటను గుఱించినట్టి, యే షరతయినను చెల్లుబడికాదు, మఱియు దానివలన ప్రయోజనము లేదు.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) వ సెక్షనులో వుదహారించబడివున్నది.

భూస్వామి	,,	3 (5)	,,	,,
రయితు	,,	3 (15)	,,	,
అనుభవపుహక్కుగల రయితు	,,	3 (10)	,,	,,

ఈ సెక్షను రద్దుకాబడిన 1865 వ సెం 8 రు మదరాసు "రెంటు" రికవరి ఆక్టు యొక్క 4 వ సెక్షనును అనుసరించి వున్నది.

పట్టాలోవుండవలసిన విషయములను ఈసెక్షనులో చెప్పబడివున్నది.

(1) ఆసామీల పేర్లు అనగా.
- (a) పట్టా యిచ్చునతని పేరు.
- (b) పట్టా యెవరికి యివ్వబడుతున్నదో అతని పేరు.

(2) భూమి యొక్క ప్రదేశ వివరణమును విస్తీర్ణమును.
- (a) ప్రదేశవివరణము.—ఉ॥ రాగిమాను చేను.
- (b) విస్తీర్ణము.—3 గ. 4పు-2కుం, లేక య 5. 42 సెంట్లు.

(3) పన్ను యొక్క రేటు,
- (a) పైకము మూలములనో లేక — యకరం 1కి రూ. 4లప్రకారము.
- (b) ధాన్యము మూలముననో లేక — య 1కి 5 పుట్లు వరిధాన్యము.
- (c) పంటలోని భాగము మూలముననో — వరి ఫలమైనయెడల ⅓ భాగము పుంజసస్యములు వాటికి ¼ భాగము.

అయిన పన్నుయొక్క రేటు ప్రకారము మొత్తము.
- (a) యివ్వవలసిన రొక్కము మొత్తము పై రేటు ప్రకారము. రూ. అ. పై.
- (b) ఇయ్యవలసిన ధాన్యము మొత్తము పై రేటుప్రకారము ధాన్యమునుకూడ వివరించవలయును.
- (c) భాగము-యిందుకు యెంత మొత్తము వేయ్యుటకువీలువుండదు పంటకోసి కళ్లములోనులిపినతర్వాత కొలుచుకోవడము దీనికే అంచనాపద్ధతియని పేరు.

(4) చట్టమును బట్టిగాని, చట్టమువంటి బలమును కలిగనట్టి వాడుకనుబట్టిగాని, ఆపన్నుతోడ చెల్లింపనగు యేదైన లోకల్ పన్ను, సెస్సు, రుసుము, చార్జి.
- (a) ల్యాండు సెస్సు.
- (b) విలేజి సెస్సు.

(5) పన్నుగాని, లోకల్ పన్నుగాని సెస్సులుగాని, రుసుమునుగాని చార్జినిగాని యెపుడు చెల్లించవలయునో ఆ గడువు కాలము లేక గడవుకాలములు. — అనగా కిస్తు బందివాయిదాలు.

(6) పట్టా తారీఖు.	పట్టాను జారీ చేసిన తారీఖు.
(7) పార్టీలు బద్ధులై వుండునట్టి వుద్దేసించబడిన విశేష షరతులు.	భూమిని చెడపకూడదనియు, శేలాపతులు యేలాగువుండినను పన్నులు చెల్లించవలయుననియు, ఈభూమిలో వుండు కాల్వలు, ప్రవాహంచే జలాధారములకు తొందర చేయుడము లేదనియు, మెరకకు భూస్వామియొక్క జలాధారమునుండి నీరుపారించుకున్న యెడల నీటి పన్నుయిచ్చునట్లు ఈలాటి షరతులు కలిగివుండవలయును.
(8) భూస్వామి సంతకము.	ఇందులో భూస్వామి సంతకముగాని లేదా అతని యేజంటు యొక్క సంతకముగాని వుండవచ్చును.

ముచ్చిలికాలో పైసంగతులంతయువుండి భూస్వామి సంతకములకు బదులు రయితు యొక్క సంతకము వుండవలెను. లేదా పట్టాలోని షరతులప్రకారము నడచుకొనునట్టి ఒక సామాన్య ఒడంబడికెగానైనను వుండవలెను. ఇందులోకూడ రైతుయొక్క సంతకమువుండవలయును. 58 వ సెక్షనుప్రకారము పట్టాలలోను ముచ్చిలికాలలోను ఆగ్రామ కరణము సంతకముచేసి రిజిస్టరు చేయవలయును.

ఈ సెక్షనుయొక్క రెండవ సబ్ సెక్షనులో కొన్ని అసందర్భమయిన షరతులను యీ ముచ్చిలికాలలోను, పట్టాలోను నమూదుపర్చకూడదనిన్ని అటు నమూదు పరచిన యెడల అవి చెల్లదనిన్ని చెప్పబడివున్నది.

పాత ఆక్టు యొక్క 4 వ సెక్షనులో వుదహరించిన తపసీళ్లును వివరించనటువంటి పట్టాను రయితుపుచ్చుకొని అందుకు బదులుగా ముచ్చిలికాను రిజిస్టరు చేసివ్రాసియిచ్చినపుడు పన్ను బాకీకిగాను కాబడిన జప్తును రద్దుచేయవలెనని రయితు సమ్మెరివ్యాజ్యములో వుత్తరువును పొందుటకు హక్కులేదు.

A తండ్రిపేరట వుండినపట్టాకుగాను, A అనునతనికి ఆ భూమికి పట్టా టెండరు కాబడినది: ఏఫసలికిపట్టా టెండరుకాబడినదో ఆఫసలికి A తండ్రి యేవాస్తవ్యమైన పట్టాదారుగా వుండి భూస్వామివల్ల పట్టాతయారుకాబడి, భూస్వామిసంతకము అయినపిమ్మట చనిపోయినాడు:—పట్టా టెండరు న్యాయమైనదని అభిప్రాయపడినారు. ఒక భూమి విక్రయమును రద్దు చేయవలెనని తేబడినదావాలో ప్లెయింటులోగాని సారాంశములు పైసలు చేయుకాలములోగాని పూర్వపు రెంటురికవరి ఆక్టుయొక్క 39 వ సెక్షను ప్రకారము అతనిమీద జారీకాతగ్గ విక్రయపునోటీసు సదరు సెక్షనులో వుదహరించిన ప్రకారము జారీకాలేదని ఆక్షేపించుటకు తప్పిపోయినపుడు ఆలాటి ఆక్షేపణను అప్పీలు కాలములో వాదించుటకు అనుమతియివ్వకూడదు. 26 మ 363. రయితులయొక్క విక్రయదార్ల పేర్లను పట్టాలో నమూదుపరచి ఆలాటి పట్టాలను గతించినసంవత్సరములలో యేలాటి ఆక్షేపణమును లేక పుచ్చుకోబడిన యెడల,

రయితుతనయొక్క పేరును మాత్రము నమూదుపరచవలయునని భూస్వామికి సకాలములో నోటీసుయిచ్చినట్టు కనుపరచబడినయెడల నే తప్ప, రయితు అటువంటి పట్టాకు ఆక్షేపణచేయకూడదు. (27 మ 483-88.) మూడవ ఆసామీకి తానుచేసిన ట్రాన్సుఫరును చెల్లువిషయమై తగాయిదాపడుతున్నపుడు, ట్రాన్సుఫరు పొందినతని హక్కులను వొప్పుతూ, రయితుకు మాటలను నమూదుపరుస్తు టెండరు చేసిన పట్టా న్యాయమైనదికాదు. (29 మ. 83).

అనుభవములోవుండు నటువంటిన్ని అనుభములో లేనటువంటిన్ని భూములను నమూదు పరుస్తూ వాటియొక్క పన్నుకు ఆలాటిమనిషిని జవాబుదారి చేయుబడుపట్టా అక్రమమైన పట్టా. 3 మ. 127.

ధాన్యమూలముగాగాని లేక ఫలములోని భాగము మూలముగాగాని పన్ను చెల్లించవలయునని ఈ సెక్షనులో వుదహరించ బడి వున్నది. ఈలాటి సందర్భములో ఫలము యొక్క రేటున్ను, ఫలముయొక్క దామాషానున్ను పట్టాలో నమోదుపరచవలయునుగాని నిర్ణయమైన పరిమితముగాని లేక కోతఅయినతర్వాత 'నిర్ణయించ తగిన యిన్ని శేర్ల లేక పళ్లధాన్యమని పట్టాలోనమోదుపర్చకూడదు. (1 మ. 146.)

పట్టాలో భూస్వామి సంతకము చేయకపోయినందు వలననే అది చెల్లకపోవాలదు. (22 మ. 353); ముచ్చిలికాకు ఇదేనిబంధన అన్వయించునా అనువిషయము సందేహముగావున్నది. ముచ్చిలికా "షరతులనుబట్టియుంచుకొనుటకయినట్టి సామాన్యమైనయొడంబడికగా" వున్నట్టుభావించినపుడు, ఆ ఒడంబడిక ప్రకారము బద్ధుడుగావుండుపార్టీ అందులో సంతకము చేయుడము జరురుగావుండును.

వ్యవసాయసదుపాయమును అనుసరించిగాని లేక వ్యవసాయ జహూరును అనుసరించిగాని రేటుమారునపుడును, అధీన భూమియొక్క హెచ్చుతగ్గు విస్తీర్ణమును అనుసరించి చెల్లించవలసిన పన్ను తగ్గులను అనుసరించిరేటుమారు సందర్భములోను పన్నుయొక్క రేటునునిశ్చయపరచుకొని తీర్మానించవలయునని ఈ యాక్టుయొక్క వుద్దేశ్యముగావున్నది. (7.మ.150).

సర్కారు నీటిత్రాటి పుంజ (మెరక) భూమిమీద నంజ (పల్లపు) పైరును రయితు పెంచినయెడల అజుబాజు నంజభూములకు చెల్లించవలసిన నంజ రేటును చెల్లించవలయునని వుండు షరానిష్కర్ష కానిదికాదు. ఈ షరతులు నిశ్చయమా అనునది విచారించవలసినది కాదుగాని వాటిని నిశ్చయమగునట్లు చేయవచ్చునా అనుదానిని విచారించవలయును, (13 మ. లా. జ. రి. 429.) రయితు పుచ్చుకొను శిస్తుకట్టనియే భూమికి భూస్వామి యెంత పన్ను విధించినను చెల్లించవలయునని పట్టాలోవొడంబడిక వుండినయెడల వాస్తవముగా వుండుట వలన చెల్లదు. (11 మ. 200,). చాల్తిఫసలిలో చెల్లించతగ్గపన్ను యొక్క లెక్కను కలుగిన దస్తావేజుసరియైన పట్టా. (10 మ. 363).

పొరబాటున కొట్టివేయుకుండు వుండు ఆప్పు పటాలో పుంజభూముల విషయమై వుండుషరాగల పట్టా చెల్లకపోదు. (22 మ. 353).

పట్టాలో భూస్వామియొక్క సంతకము లేకపోయినను చెల్లకపోదు (22 మ. 356). పట్టాలలో సంతకమును చేయుటకుగాను అధికారము కలుగ జేయబడిన యేజంటుకూడ సంతకము చేయవచ్చును.

యాకత్తు పట్టా యెపుడేగాని నిరర్థకమైనదిగా పోవాలదు. ఎంతవరకు అయితే సరిగావున్నదో అంతవరకు చెల్లును. పుంజభూమిలో శాశ్వతముగా నంజకుమార్చబడి నంజవ్యవసాయము చేయబడినపుడు ఆలాటివ్యవసాయముకు నిర్ణయించబడిన రేటుప్రకారము నంజతీర్వను చెల్లించవలయునను షరతుకలిగిన పట్టాప్రకారము అమలుజరుపవచ్చును.(17 మ. 1., 27 మ. 332., 10మ. ల. జ. రి. 398).

భూమిమీద చార్జిగా యేర్పడువరకుగాని లేదా నిర్ణయమైన చట్టమును అనుసరించిగాని ఆచారమును అనుసరించిగాని పన్నుతోటి చెల్లించతగిన చెల్లించడములుతప్పతక్కిన స్వాయముగాచెల్లించ దగిన చెల్లించడము పట్టాలో చేర్చకూడదు. (30 మ. 498.) నిర్ధారణఅయిన వాడుక లేకచట్టము ప్రకారము వుండినదేగాని దేవాలయమునకుచెల్లించవలసిన రుసుము పట్టాలో చేర్చకూడదు. (17 మ. 43-5) ఆయాప్రదేశ ఆచారమును అనుసరించి పన్నుతో కూడ చెల్లించబడని రుసుమును పట్టాలోచేర్చిన యెడల ఆలాటి పట్టానుపుచ్చుకొనుటకు రయితు బద్ధుకాడు, (13 మ. 361, 64).

143 వ సెక్షను ప్రకారము రయితుల వద్దనుండి న్యాయమైన పన్నుగాకయితరపన్నును యేకారణములవల్లనే గానివసూలు చేయకూడదు. ఇందులకు శిక్షలు 144 వ సెక్షనులోవున్నవి.

పట్టాలును ముచ్చిలికాలునుమార్చుకొనఁగూడినకాలపరిమాణము.

52. (1) పట్టాలను ముచ్చిలికాలను ఒక రెవిన్యూ సంవత్సరము దాఁకఁగాని యెక్కువ రెవిన్యూ సంవత్సరముల దాఁకఁగాని వ్యాపించు కాలములకు మార్చుకొనవచ్చును; కాని, ఒక రెవిన్యూ సంవత్సంమునకంటె అధికమయిన కాలమువఱకు ఏ భూస్వామిగాని పట్టాను (టెండరుచేయు) ఇచ్చుటకును, ఏ రయితుగాని దానిని గ్రహించుటకును బద్ధుఁడయి యుండఁడు.

(2) సబ్ సెక్షను (3) యొక్క నిబంధనలకు లోనై, పట్టాగాని ముచ్చిలికాగాని యేగడువుకాలమునకు సంబంధించినదిగా నుండునో ఆకాలము ప్రారంభమైన తర్వాత పండ్రెండుమాసములలోఁగానే పట్టానైనను ముచ్చిలికానైనను టెండరు చేయవలయును, మఱియు అట్టి కాలములోఁగానే ముచ్చిలికానైనను ఇమ్మని కోరవలయును.

(3) ఏ రెవిన్యూ సంవత్సరమునకుఁగానైన అంగీకరింపఁబడినట్టి, మార్చుకోఁబడినట్టి లేక డిక్రీచేయఁబడినట్టి పట్టాలును ముచ్చిలికాలును క్రొత్త పట్టాలును ముచ్చిలికాలును ఏ రెవిన్యూ సంవత్సరమునకుఁగాను అంగీకరింపఁబడినవో, మార్చుకోఁబడినవో లేక డిక్రీచేయఁబడినవో ఆ సంవత్సరము ప్రారంభమగువఱకును అమలులో నుండును; అయినను, పట్టాగాని ముచ్చిలికాగాని ఒకటికంటె నెక్కువ రెవిన్యూ సంవత్సరములదాఁక అములులో ఉండియున్నపుడు, అది యే నంవత్సరములో టెండరు చేయబడినదో, అంగీకరింపఁబడినదో, మార్చుకోఁబడినదో లేక డిక్రీచేయఁబడినదో ఆ రెవిన్యూ సంవత్సరమునకు వెంటనే వచ్చెడు రెవిన్యూ సంవత్సరము ప్రారంభమగువఱకు అదే అధీనభూమికిఁగాను క్రొత్త పట్టా లేక ముచ్చిలికా యేదియు చెల్లదు.

నోట్సు:-రెవిన్యూసంవత్సరము అనుమాటలకర్థము 3 (14)వ సెక్షనులోవుదహరింపబడివునది.
భూస్వామి ,, 3 (5) ,,
రయితు ,, 3(15) ,,

ఈసెక్షనులో పట్టాలు ముచ్చిలికాలు మార్చుకొనగూడినకాలమును చెప్పబడివున్నది.

పాతఆక్టు (1865 వ సంవత్సరము 8 రు ఆక్టు) ప్రకారము సంవత్సరము పట్టాలు ముచ్చిలికాలు మార్చుకొనబడుచుండెను.

క్రొత్తఆక్టు యొక్క 52 వ సెక్షను దాఖలా మొదటి సబ్ సెక్షనులో పట్టాలు ముచ్చిలికాలు యెన్నిరెవిన్యూ సంవత్సరములకైనను మార్చుకొనవచ్చునని వున్నది. ఇది ఉభయ పార్టీలు వొప్పిన సందర్భములో రుగవలయును.

అటులేక పట్టాను భూస్వామి టెండరు చేయవలసి వచ్చినపుడు ఒక రెవిన్యూ సంవత్సరమునకంటెహెచ్చుకాలమునకు టెండరు చేయుటకుబద్ధుడుకాడు. అదేప్రకారము రయితు ఓక రెవిన్యూసంవత్సరమునకంటె ఎక్కువ సంవత్సరములకు ముచ్చలికాను వ్రాశి యివ్వను బద్ధుడుకాడు.

రెండవ సబుసెక్షనులో:—

ఏరెవిన్యూసంవత్సరమునకు పట్టాలు ముచ్చలికాలు అముల్లో వుండవలయునో ఆ సంవత్సరము ప్రారంభమైన పండ్రెండునెలలోపల అనగా సంవత్సరము ఆఖరులోపల పట్టాను టెండరుచేసి ముచ్చలికాను వ్రాసియియ్యవలయునని కోరవలయును. మరియు అదేకాలములో ముచ్చలికాను టెండరుచేసి పట్టానుయివ్వవలయునని కోరవలయును. ఇది యనువది మూడవ సబు సెక్షనులోనిషరత్తులకు లోబడివున్నది.

మూడవసబ్ సెక్షను:—

ఒకపర్యాయము పట్టాలు, ముచ్చిలికాలు అంగీకరింపబడి, డిక్రికాబడిన సందర్భములలో అవిమరియొక రివిన్యూ సంవత్సరమునకు కొత్తపట్టాలు ముచ్చలికాలు అంగీకరింపబడు, మార్చుకొనబడు, డిక్రికాబడువరకు అమల్లో వుంటున్నది. అనగా, ఒకపర్యాయము పట్టాలుముచ్చలికాలు వొక సంవత్సరమునకు మార్పుదలకాబడినపుడు మరల అటువంటివి మార్పుదలకాబడువరకు అని అమల్లో వుంటున్నవి. అయితే ఒక పట్టా లేక ముచ్చలికా ఒక రివిన్యూ సంవత్సరమునకంటె హెచ్చు కాలము అమల్లోవుండినపుడు, తర్వాత యేదైన వొక రివిన్యూ సంవత్సరములో పట్టాలు లేక ముచ్చలికాలు టెండరుచేయబడిన యెడలగాని, అంకీకరింపబడినయెడలగాని, మార్చుకొనబడినయెడలగాని లేక డిక్రి కాబడినయెడలగాని అటువంటి పట్టాలు ముచ్చలికాలు యేరివిన్యూ సంవత్సరములో పై ప్రకారము జరిగినదో ఆసంవత్సరమునకు చేరుకగా వచ్చేడు రివిన్యూసంవత్సరము ప్రారంభమువరకు చెల్లదు. అనగా, పట్టాలు ముచ్చిలికాలు టెండరు వగైరాకాబడిన రివిన్యూ సంవత్సరమునకు తర్వాత వచ్చేడు రివిన్యూ సంవత్సరము నుండి అమల్లోకి వచ్చును. ఈమధ్య కొత్తపట్టాలుగాని ముచ్చలికాలుగాని చెల్లవు.

పట్టాలు లేక ముచ్చలికాలు నాలుగు విధమున యిచ్చి పుచ్చుకోవడములుజరుగవలెను.

(1) పట్టాలు లేక ముచ్చలికాలు టెండరు చేయుట.	ఇచ్చుట అనగా ఒక దానిని యిచ్చి రెండవదానిని వ్రాసి యిమ్మని కోరుట,
(2) అంగీకరించుట,	అట్లు టెండరుచేయగా ఒక బాబతును ఒప్పుకొని మరియొక బాబతును వ్రాసియిచ్చుట,
(3) మార్చుకొనుట.	మామూలుగా యేటువంటి తకరలులేక ఇచ్చి పుచ్చుకోవడములు జరుగుట,
(4) డిక్రిచేయబడుట.	భూస్వామి, రయితు ఒకరికొకరు పట్టా ముచ్చలికాల విషయములో తగాయిదాపడి కోర్టుకు వెళ్లినతర్వాత అక్కడ తీర్పుకాబడుట.

క్రమంజరుపు నిమిత్తము పట్టా ముచ్చిలికాలు యిచ్చుట టెండరుచేయుటకు; అందు మీదట వొప్పుకోవడము, అంగీకరించడము సహజముగా యిచ్చిపుచ్చుకోవడము మార్పుదల; తకరారుమీద కోర్టుకువెళ్లి పైసలుచేసికొనడము డిక్రిచేసికొనుట.

ఫసలిలోపల భూస్వామి పట్టాను టెండరు చేయవలయును (7మ. హై.కో.రి.359).

ప్రదేశముయొక్క ఆచారమును అనుసరించి ఫసలీ ఆఖరులోగా టెండరుచేయబడిన యెడల అది వొప్పతగిన టెండరు, (10 మ. 363.) ఫసలిలోగా పట్టా టెండరుకాబడి, ఫసలి అంత్యమైనతరువాత దాని వొప్పుదలకు దావా తేబడినపుడు పట్టా సవరణకాబడినది. అటువంటి సందర్భములో సరియైన పట్టా ఫసలిలోగా టెండరుకాలేదని రయితు చెప్పకూడదు. (23 మ, 616., 27 మ, 4 ఫుల్ బెంచి). 1865 వ సం॥ని VIIIవ ఆక్టుయొక్క 9 వ సెక్షను ప్రకారము తేబడిన వ్యాజ్యములో జడ్జిమెంటు చెప్పబడిన తరువాత మరియొకపట్టాను టెండరు చేయుటకు భూస్వామిబద్ధుడుకాడు. (8 మ. 2). ఈ అభిప్రాయమును పూర్తిగా 25 మ. 613 (ఫుల్ బెంచి తీర్పులో) ఒప్పుకోబడలేదు. 3 వ సబ్ సెక్షనులోని ఏసంవత్సరమునకుగాని డిక్రికాబడినట్టి అను మాటలవలన జడ్జిమెంటు అయిన పిదప కొత్త టెండరు జరూరులేదు.

మొదట భూస్వామి టెండరుచేసిన పట్టా సరియైనదికాదని తలచినపుడు రెండవ పట్టాను టెండరుచేయవచ్చును. (9. మ లా. జ. రి, 183., 30 మ. 253).

పట్టాను టెండరు చేసిననే, అధీన భూమిని జప్తు చేయుటకును విక్రయించుటకు భూస్వామికి హక్కు కల దనుట.

53. (1) ఏ భూస్వామిగాని ఒక రయితుకు పట్టా యిచ్చి ముచ్చిలికా పుచ్చుకొని యున్ననే తప్ప, లేక సదరు రయితు పుచ్చుకొనుటకు బద్ధుఁడై యున్నటువంటి పట్టాను టెండరు చేసియున్ననే తప్ప, లేక చెల్లదగినట్టి పట్టాగాని ముచ్చిలికాగాని అములులో నున్ననే తప్ప, పన్నురాఁబట్టుకొనుటకుఁగాను 6 వ అధ్యాయము ననుసరించి వాని చరాస్తి జప్తుచేసి విక్రయించుటవలనఁగాని లేక వాని యధీనభూమిని విక్రయించుటవలనఁగాని వాని మీఁద చర్య జరిగించుటకు సదరు భూస్వామికి అధికార ముండదు.

(2) కలెక్టరు అభిప్రాయములో కొంతమట్టుకు మాత్రమే సరిగా నుండి యావత్తు సరిగా నుండనిదైనట్టి భూస్వామి టెండరు చేసిన పట్టా అయినది, అట్లున్నప్పటికిని, అది యెంతవఱకు సరిగా నున్నదని కనుగొనఁబడునో అంతవఱకు అములు జరిగింపఁదగినదిగా నుండును.

నోట్సు:—భూస్వామియనుమాటకర్థము 3 (5) వ సెక్షనులో వివరించబడివున్నది.

రయితు	,,	3 (15)	,,
పన్ను	,,	3 (11)	,,
అధీనభూమి	,,	3 (3)	,,

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 2, 3, 7 సెక్షనులను అనుసరించివున్నది.

ఆరవ అధ్యాయములో పన్ను వసూలికి నిబంధనలు యివ్వబడి వున్నది.

ఈ సెక్షనుయొక్క మొదటి సబ్ సెక్షను:—రయితు యొక్క చరాస్తిని జప్తుచేసి విక్రయముద్వారాగాని లేదా అతనియొక్క అధీనభూమిని విక్రయించుట ద్వారా రయితు వద్దనుండి పన్నును రాబట్టుకొనుటకు ఈక్రింది మూడువిషయములలో వొకటి జరూరుగా వున్నది అవియేవనగా;—

(1) భూస్వామి రయితుకు పట్టాయిచ్చి ముచ్చిలికా పుచ్చుకొని యుండవలెను, లేదా.

(2) సదరు రయితు పుచ్చుకొనుటకు బద్ధుడై యున్నటువంటి పట్టాను టెండరు చేసి యుండవలెను లేదా.

(3) చెల్లదగిన పట్టాగాని ముచ్చిలికాగాని అమల్లో వుండవలెను.

రెండవ సబుసెక్షను:—పట్టాలు.

(1) యావత్తుసరిగావుండునవి,

(2) కొంతవరకు సరిగావుండి కొంతవరకుసరిగాలేనివి,

(3) పూర్తిగా సరిగాలేనివి,

అని మూడువిధములు.

(1) యావత్తు విషయలలో సరిగావుండు పట్టాను పూర్తిగా కలెక్టరు అమలు జరిపించ వలయును.

(2) కొంతమట్టుకు మాత్రమే సరిగాలేనట్టి పట్టాలు, ఆపట్టాలు యెంతట్టుకు సరిగావున్న దని కనుగొనబడునో అంతవఱకుకలెక్టరుఅమలు జరుపవలయును.

(3) పూర్తిగా సరిగాలేని పట్టాలను కలెక్టరు అమలుజరుపనక్కరలేదు.

ఈయాక్టువలన పట్టా ముచ్చిలికాలు మార్పుదలలు కాకపోయినప్పటికి వ్యాజ్యము ద్వారాపన్నువసూలు చేసుకొనుటకు రయితుమీద భూస్వామి క్రమము జరుపవచ్చును. 54 వ సెక్షనులో పట్టా యేప్రకారము టెండరు చేయవసినది వివరించివున్నది. చెల్లతగిన పట్టాన్ను ముచ్చిలికాయున్ను యెంతకాలము అమల్లో వుండవలసినది 52 వ సెక్షను యొక్క రెండవసబు సెక్షనులోవుదహరించబడివున్నది. పట్టాముచ్చిలికాడు అక్కరలేదని భూస్వామియును రయితున్ను వొడంబడిక చేసుకొనినపుడు, జప్తువిక్రయమువలన పన్నువసూలికి భూస్వామి రయితు మీద ప్రస్తుతపు ఆక్టుప్రకారము చర్యపుచ్చుకొనుటకు హక్కులేదు. 1865 సం॥ 8 వ మదరాసు ఆక్టుయొక్క 7 వ సెక్షన్ ప్రకారము వేరువిధముగా వుండెను.

పన్నువసూలు చేసుకొనుటకు దాఖలు రాబడిన వాజ్యములో ఒక ఒప్పందమును ప్రకారము వున్నకరారు పట్టిపన్ను చెల్లించవలెనవచ్చునప్పుడున్ను, అలాటి ఒప్పందములేనపుడు ఆచారమును బట్టిన్ని దావాకు కారణమవుతున్నది. (10 వ లా. జ. రి. 26).

వ్రాతమూలమైన ఒడంబడికవ్రాయుట జరూరైవుండుటవల్ల, మైనరుగా వుండు రయితు ముచ్చిలికాను వ్రాశియివ్వవచ్చునా అనువిషయమైన్ని అలాగు ముచ్చిలికాను వ్రాశి యిచ్చిన తర్వాత అందుమీద జరుపవలశిన చర్యకు మైనారటిని అడ్డుగా పెట్టవచ్చునా అను సందేహము కలుగుచున్నవి. ఈ సెక్షనులో రయితు ముచ్చలికాను వ్రాసియివ్వవలసినట్టువుద హరించబడివున్నది. అయితే యీసెక్షనులో గాని మరియెక్కడనైనను మైనరు తరపున మైనరుగావుండు రైతుకుగాను సంరక్షణకర్త ముచ్చలికాను వ్రాసియివ్వవచ్చునను నిబంధన లేదు. రయితు అనుపదమునకు యివ్వబడిన నిర్వచనములో మైనరు రయితుకు సంరక్షణకర్త కూడా చేరునని యెక్కడయును చెప్పలేదు.

భూస్వామి రయితు అను సంమ్మంధములు కలుగనంతట ఈసెక్షను అన్వయించదు.

ఒకానొక జమీందారిలో ఒక జమీన్దారుపైన మరియొకజమీన్దారు దావాతెచ్చి నపుడు వ్యాజ్యములో చేరిక కాలములో జమీన్దారిని స్వాధీనములో వుంచుకొని అంతకు ముందు అనుభవించుచుండిన జమీన్దారు అక్రమముగా అటు అనుభవించుచుండినట్టు తీర్పుకాబడిన సందర్భములో, అలాటి జమీన్దారుయొక్క రయితు వద్దనుండి ఫలమునకు దావా తెచ్చినపుడు అపార్టీలలో పట్టాలు ముచ్చలికాలు మార్చుకోబడినప్పటికి అలాటిదావా పట్ట తగ్గదిగావున్నది. (IV మ. హై. కో. రి. 302).

ఈసెక్షను (మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 7 వ సెక్షను) భూస్వామి, రయితు సంమ్మంధములు వుండినపుడే అన్వయించునుగాని అనుభవము అక్రమముగావున్నప్పుడు అన్వయించదు. (4 మ. హై. కో. రి. 302).

పట్టాను సవరణచేస్తు, ముచ్చలికాను యేషరతులప్రకారము రయితు వ్రాసి యివ్వవలసి నది రయితుకు తెలుపుతూ కలెక్టరుచేసిన జడ్జిమెంటు సరియైన టెండరు, జడ్జిమెంటు చెప్పిన పిమ్మట భూస్వామి పట్టాను టెండరు చేయవలయునను నిర్బంధము చట్టములో లేదు. (8మ.?)

ఫసలిలోగా భూస్వామి పట్టా టెండరుచేసి, పట్టా సవరణకాబడినపుడు, జప్తు రద్దు చేయవలయునని తేబడిన దావాలో, ఫసలిలోగా క్రమమయిన పట్టా టెండరు కాలేదని రయితు ఆక్షేపణచేయకూడదు. (23 మ 616).

క్రమమైన, అక్రమమైన పట్టాలు,

(1) తోటపైర్లు సాగుబడిచేసిన యెడల హెచ్చుపన్ను యివ్వవలయునను షరతున్ను రెండవ పంట పెట్టబడినపుడు పన్ను యివ్వవలయునని షరతుగల పట్టా క్రమమైన పట్టా, అయితే (మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క)11వ సెక్షనుకు లోబడుతున్నది. (3మ.116)

(2) పూర్వము పుంజగావుండు భూమిమీద గవర్నమెంటు జలాధారమువల్ల నీరు పారుదలకాబడుటవల్ల, అభూమికి అజుబాజునవుండు భూములమీద చెల్లించతగ్గ పన్నులో చాలా హెచ్చయిన రేట్లప్రకారము పన్ను చెల్లించవలయునను షరతుగల పట్టా అక్రమమైన పట్టాగావున్నది. (7 మ. 150).

(3) చాల్తి ఫసలిలో చెల్లించతగ్గపన్నుకు లెక్క తెలుపుతూ యిచ్చిన పట్టా సరియైనపట్టాగావున్నది. (10 మ. 363).

రయితు పుచ్చుకొనెడు శిస్తుపడని భూమికి భూస్వామి విధించు యే మాత్రపు పన్నునయినను చెల్లించునట్టి వొడంబడికెగల పట్టా, నిశ్చయమును తెలుపదు గనుక సరియైన పట్టా కాదు. (11 మ. 206).

(4) రయితు వలన అక్రమముగా అనుభవించుచుండిన భూములు అదివరలోని టెనెన్సికి చేరుకగా పూర్వపు పట్టాలో చేర్చుటకు భూస్వామి బద్ధుడుకాడు, భూస్వామియొక్క అనుమతిని ముందుగా పొందనిది రయితు పైర్లను కోయకూడదను షరతుగల పట్టా సరియైన పట్టాకాదు. (13 మ. 249).

(5) స్వదేశ ఆచారము ప్రకారము పన్నుతో చెల్లించ తగని వొక రుసుమును చేర్చబడిన పట్టాను రయితు ఒప్పుకొనుటకు బద్ధుడుకాడు. (13 మ. 361, 64).

(6) భూస్వామియొక్క అనుమతిలేనిది రయితు చెట్లు నరుక కూడదను షరతును పట్టాలో నమూదుచేయుట చెట్లయందు హక్కుగల భూస్వామికి చెల్లును.

(7) "శాశ్వతముగా నంజగా మార్చబడిన పుంజ భూమిలో భూస్వామియొక్క చెరువు నీటితోగాని ఆలాటి నీటి అనుకూలముతోకగాని నంజ సాగుబడిచేసినయెడల, ఆలాటి సాగుబడికి నిర్ణయించిన రేటు ప్రకారము నంజ తీర్వ చెల్లించవలయును" అను షరతుకలిగిన పట్టా, ఆయాస్థలములోని ఆచారమును అనుసరించి సదరు షరతు అమలులోకి తేవలయును. (17 మ. 1).

(8) గ్రామచాకర్లకు రుసుములు యివ్వబడు ఆచారముగా వుండునపుడు ఆలాటి షరతును పట్టాలో నమూదుపరచుటవల్ల పట్టా అమలు జరుపక నిలుపుటకు అనుకూలము కాక పోలేదు. (17 మ. 173).

(9) జమీన్‌దారి నవుకర్లకు గడ్డిన్ని కూరకాయలున్ను సప్లైచేయవలయునని వుండు షరతులు గల పట్టా సరియైన పట్టాకాదు. (18 మ. 216).

(10) పట్టాలో భూస్వామి సంతకముచేయని హేతువవల్లనే సదరు పట్టా చెల్లక పోచాలదు. అచ్చువేయబడి పట్టాలో పుంజభూములవిషయమై వుండు షరతును పొరపాటున కొట్టివేయకవుండు పట్టా చెల్లకపోచాలదు. (22 మ. 353).

పట్టాలున్ను ముచ్చలికాలున్ను "గుత్త" అను మాటలోచేరి ఇండియన్ రిజిస్ట్రేషన్ ఆక్టులో నిర్వచనము యివ్వబడివున్నది. (4. రు. 381). ఆలాటి దస్తావేజులు, 5 సంవత్సరములకు యెక్కువ కాలమునకు అన్వయించు యెడలనున్ను, అందులో వుదహరించబడు పన్ను మొత్తము 50 రూపాయలకు మించి వుండిన యెడలనున్ను రిజిస్టరుకావలసివున్నది.

యావన్మంది జాయింటు యినాముదార్లు కలసి పట్టాను యివ్వవలయును. (13 మ. లా. జ. 8. 222).

"అటువంటిపట్టా" అనుటవలన పన్ను సరిగావుండి, రయితును ఇతరవిధమున నిర్బంధించని షరతులుగలపట్టా అని అర్థముకాదు. (27 మ. 420).

ఒక జమీన్‌దారిలోని పూర్వపురయితుయొక్క హక్కును కొన్నతని హక్కువిక్రయముకాయపరిచిన తారీఖు లగాయతు లెక్కించవలయును, ఆతారీఖుతర్వాత బాకీపడు మొత్తమును అతను చెల్లించుటకు బాధ్యుడుగావుంటున్నాడు. ఆకాలమునకు ముందు బాకీవుండు పన్నులను నమూదుపరచబడిన పట్టా సరియైనదికాదు. (25 మ. 454).

మామూలుగా గ్రామవుద్యోగస్థులకు చెల్లించబడు రుసుములను సమైరిగా వసూలు చేయబడునను షరతుగలపట్టా చెల్లతగినదిగావున్నది. (27 మ. 332, 36.) మరియుపన్ను చెల్లించినతరువాతనే వరిసస్యమును తీసికొనిపోవలయునను షరాగల పట్టాకూడ చెల్లును. (27 మ. 337.) ఆలాటి పట్టాలో పయిర్లు దొంగిలించుకొనినపుడు అందుకు పూచీ పడవలయునను షరతుకలిగిన పట్టా చెల్లతగ్గదికాదు (27 మ. 543).

రెండవసబ్ సెక్షను:—జప్తుకాబడినపట్టాను తర్వాత అప్పీలులో సవరణకాబడినపుడు, సవరణకాబడినంతవరకు వుండుపన్ను బాకీకికూడ జప్తుచాయపడదు. (27 మ. 75).

పట్టానుఎట్లు టెండరు చేయవలయును.

54. (1) పట్టాను రయితుకు, 78 వ సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షను ననుసరించినోటీసు జారీచేయుటకై నిబంధించియుండు విధముననైనను, లేక భూస్వామి దరఖాస్తు చేసికొన్నమీందట ఏయెస్టేటును గురించి గాని లేక యేయెస్టేటు భాగమునుగురించిగాని కలెక్టరు సెలవిచ్చినయెడల దానిని కలెక్టరు ఆఫీసులోనైన లేక లోకల్ గవర్నమెంటువారు సామాన్యముగా లేక ప్రత్యేకముగా ఉత్తరువు చేయునట్టి వేఱె ఆఫిసరు ఆఫీసులోనైన దాఖలు చేసియయినను, టెండరు చేయవచ్చును; మఱియు అట్లుదాఖలు చేయంబడినయెడల, సదరు కలెక్టరుగాని అట్టి వేఱె ఆఫిసరుగాని, ఆ పట్టాను భూస్వామి కర్చున రయితుకు పైని చెప్పిన విధమున అందజేయింప వలయును.

(2) సదరు దరఖాస్తు, ప్లెయింటువలెనే సంతకము చేయంబడి నిరూపింపబడియుండవలయును; మఱియు సదరు దరఖాస్తుతోంగూడ, జారీ చేయుట కగుకర్చుల నిమిత్తమై లోకల్ గవర్నమెంటువారు విధిమూలముగా నిర్ణయించునట్టి పైకమును పంపవలయును.

నోట్సు:— రయితుఅనుమాటకర్థము 3 (15) వ సెక్షనులో వివరించబడివున్నది.
భూస్వామి ,, 3 (5) ,,
ఎస్టేటు ,, 3 (2) ,,

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి అక్టుయొక్క 7, 39 సెక్షనులను అనుసరించివున్నది.

పట్టాను రయితుకు జారీచేయించువిదము ఈక్రింద వుదహరించడమైనది:—

(1) 78 వ సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షను ప్రకారము పట్టాను రయితుకు జారీచేయవలయునని వున్నది. అదియెట్లనగా:—

రయితునకుగాని, అతని మామూలు వాసస్థలమయినది, పట్టా ఏభూమికి సంమ్మంధించియున్నదో ఆభూమికి సమీపమందుండు పక్షమున అట్టివాసస్థలమందుండు అతని కుటుంభములో యుక్తవయస్సువచ్చిన యేమగవానికయినగాని, ముచ్చిలికా యివ్వక తప్పిపోయిన వానిచే అధికారమునుపొందిన యేజంటుకుగాని, అందచేయవలయును. అట్లు అందచేయుటకు సాధ్యముకాని పక్షమందు పట్టా నకలును, సదరు పట్టా యే అధీనభూమికి సంమ్మంధించినదో ఆభూమిలో వెల్లడియయిన తావులో అంటించుట ద్వారా టెండరుచేయవలెను, లేక

(2) భూస్వామి దరఖాస్తుమీద కలెక్టరు సెలవిచ్చినయెడల ఆపట్టాను కలెక్టరు ఆఫీసులోనైనను దాఖలుచేసి టెండరుచేయవలెను, లేక

(3) లోకల్ గవర్న్మెంటువారు సామాన్యముగా లేక స్పెషల్ గా వుత్తరువు చేయునట్టి వేరే ఆఫీసరు ఆఫీసులోనైనను దాఖలుచేసి టెండరుచేయవలెను.

ఈలాగు దాఖలుచేయబడినపుడు (1) కలెక్టరుగాని, లేదా (2) ఇతర ఆఫీసరుగాని రయితుకు 78 (2) సెక్షను ప్రకారము అందచేయవచ్చును.

కలెక్టరుద్వారాగాని లేక యితర ఆఫీసరుద్వారాగాని రయితుపట్టాను అందచేసినపుడు అందుకు అయినకర్చులను భూస్వామి భరించవలయును.

రెండవసబ్ సెక్షనులో ఈలాటి పట్టాలను టెండరుచేయుటకు దాఖలు చేయవలసిన కర్చులవిషయమై లోకల్ గవర్న్మెంటువారు నిబంధనలను యింకా చేయలేదు.

పోస్టుద్వారా పట్టా టెండరుచేసినయెడల అదిచెల్లదు. (4 మ. 145.)

భూస్వామివల్లగాని లేక అతని తరఫునగాని రయితుకు క్రమముగా చూపబడినపుడును, భూస్వామి నిర్ణయించువిధమును రయితు తెలిసికొనునంతటి విధముగను క్రమముగా రయితుకు చూపబడినప్పుడే పట్టా క్రమముగా టెండరు కాబడినట్టు యెంచబడును. (13 మ. 42, 43). అవిభక్త హిందు కుటుంబముయొక్క యితర మెంబర్లకంటె ఆకుటుంబముయొక్క విచారణకర్తకు పట్టాను టెండరుచేయడము సరియైన టెండరు (17 మ. ల. జ. రి. 251). పట్టాను రెండు వేర్వేరుకాకితములమీద వ్రాయవచ్చును. ఆలాటి రెండు కాకితములను వొకటి ఫసలిలో టెండరుచేయుట ఆక్షేపణకరమైనది. (13. మ. ల. జ. రి. 371). ఒక ఫసలిలో మొదట టెండరు చేసిన పట్టా సరియైనదికాదని తలచినపుడు రెండవ పట్టాను టెండరుచేయవచ్చును. (9 మ. ల. జ. రి. 183). అయితే పట్టా వొప్పుకోబడి ముచ్చలికా వ్రాసియివ్వబడినపుడు ఆలాటి రెండవ టెండరు వుపయోగము లేదు. (30 మ. 253). 56 వ సెక్షను ప్రకారము వ్యాజ్యమునకు ఆధారముగా వుండుటకు భూస్వామిపట్టాలోవుండు వివరములను యిస్తూ ఆలాటిపట్టా తయారుకాబడినదనిన్ని జమీన్దారి కచ్చేరికి వొక నెలలోపల హాజరయి పట్టానుపుచ్చుకొని ముచ్చలికాను వ్రాసియివ్వవలయునని రయితుకు నోటీసుమూలముగా తెలియపరచిన యెడల ఆలాటిది చాలినంత టెండరుగావున్నది. (12 మ. 253).

55. ఏభూస్వామియైనను, రయితు పట్టాను ఏ షరతుల ప్రకారము పొందుటకు అర్హుడయి యున్నాడో ఆషరతుల ప్రకారము దానినిఅడిగినమీదట మూడు నెలలదాక ఇయ్యక తప్పిపోయినయెడల, అట్టిపట్టాకొరకు కలెక్టరు నెదుట రయితు వ్యాజ్యెము తెచ్చుట చట్టపుసమ్మతమయి యుండును.

పట్టాపొందుటకు వ్యాజ్యెము.

నోట్సు:—భూస్వామియనుమాటకర్థము 3 (5) వ సెక్షనులో వివరించబడివున్నది.
రయితు ,, 3 (15) ,,

54, 56 వ సెక్షనలో పట్టాను రయితు పుచ్చుకొనునట్లు భూస్వామి చేయుటకు నిబంధనలువున్నవి.

55 వ సెక్షనులో రయితుకు భూస్వామిని పట్టాను యిచ్చునట్లు చేయుటకునిబంధనలువున్నవి. రయితుపట్టాను యివ్వవలయునని భూస్వామిని కోరిన మూడునెలలోపల యివ్వవలయును. ఆవాయిదా లోపల యివ్వనంతట కలెక్టరు ఎదుట రయితుపట్టా నిమిత్తము వ్యాజ్యము తేవచ్చును.

55, 56 వ సెక్షనులోవుండు చికిత్సలు భూస్వామి, రయితుకువుండు అన్యోన్య సంమ్మంధములు వుండినయెడలగాని లేదా భూస్వామిగాని లేక రయితుగాని ఆయా సందర్భానుసారము కోర్టుకువెళ్లి, ఇవ్వబడిన కాలుప్రకారము అమలుజరుపగలందులకు దావాచేయుటకు ఆధారము అదివరలోనే యేదైనవుండు యేదైనవొక వొడంబడికవుండిన యెడలగాని జరుపుటకువీలువుండదు. (6 మ. 67, 73. ప్రి. కౌ.)

రయితువలన తేయబడిన సమ్మరి దావాలో భూస్వామి వాది తన రయితు కాదని వాదించినయెడల్ల కలెక్టరు ఈ విషయమును విమర్శించవలెనుగాని ఆవిషయము తీర్మానించగలందులకు రిగ్యులరు వ్యాజ్యెము తెచ్చుకొనవలయునని రిఫరుచేయకూడదు.

(15 మ. 223:., 9 మ. ల. జ. రి.,162.) చట్టములో విచారణ అధికారమును యివ్వనపుడు పార్టీలువొప్పందులకావడమువలననే రివిన్యూకోర్టుకు విచారణ అధికారము కలుగదు. (10 మ. 229, 31).

పట్టాను యివ్వవలయునని కోరురయితు అలాగుకోరుట వ్రాతమూలకమై దరఖాస్తుగా వుండవలెననిన్ని అందులో అతని పట్టా కావలయునని కోరుభూములున్ను, యేఫసలికి కావలయును ఆఫసలిని తెలుపవలయుననిన్ని ఆక్టు 1864 సంవత్సరము 8 దో ఆక్టులో యేమియును లేదు. (8 మ 1., 12 మ. 253).

పట్టాను ఇచ్చునటుల యేలాగున నిర్బంధించవలసినది 55, 57 వ సెక్షనులలో వుదహరించబడి వున్నది.

పట్టాను యివ్వనంతట సెక్షనుప్రకారము తేబడిన వ్యాజ్యములో కాబడిన డిక్రీ నేపట్టా యిచ్చినట్టు భావించవలయును, అనగా వేరేపట్టా యివ్వను జరూరులేదు.

కోర్టుయొక్క తీర్పును అనుసరించి శాశ్వితపట్టాను టెండరుచేసినపుడు ప్రతిసంవత్సరమునకు కొత్తగా టెండరుచేయు నగత్యములేదు, (13 మ. ల. జ. రి. 485). ఇనాముదార్లకు వడివారపుహక్కు వుండినను వారితో పట్టాలు ముచ్చిలికాలు మార్చుకొనుటకు జమీందారులు బద్ధులుకారు. (17 మ. ల. జ. రి. 473).

ఏఫసలికి పట్టా సంబంధించి వున్నదో ఆ ఫసలి అయినతరువాత పట్టాను టెండరుచేసి రయితుమీద వ్యాజ్యము తేకూడదు. (21 మ. 148). పట్టాను పుచ్చుకోవలయునని కోరిన తారీఖులగాయితు మూడునెలలు కాలావధి. (షెడ్యూలు A భాగము నె 5 రు). కోరిన తేదిలగాయితు మూడునెలలు అయినతరువాత వ్యాజ్యము తేవలసినది లేక టెండరుచేయుబడి తీరుబాటుకాబడిన తక్షణమే వ్యాజ్యము తేవచ్చునా అనువిషయమై సందేహమువున్నది. కోరిన తేదిలగాయితు వొకనెల గడిచినతర్వాతనే రాబోవు సెక్షను ప్రకారము వ్యాజ్యకారణము అవుతున్నది అని అభిప్రాయపడినారు (23 మ. 474).

అప్పీలు డిస్ట్రిక్టుకోర్టుకు వున్నది. షెడ్యూలు, A భాగము, నె 5 రు.

పట్టాను అంగీకరించునట్లు బలవంత బెట్టుటకు వ్యాజ్యెము.

56. టెండరు చేయఁబడిన తర్వాత ఒకనెలవఱకు, రయితు తనకు టెండరు చేయఁబడిన పట్టాను అంగీకరింపకుండను దానికి బదులు ముచ్చిలికా యియ్యకుండను తప్పిపోవునపుడు, అట్టి పట్టాను అంగీకరించునట్లు బలవంతపెట్టుటకు కలెక్టరు నెదుట భూస్వామి వ్యాజ్యెము తేవచ్చును.

నోట్సు:—రయితు అనుమాటకర్థము 3 (15) వ సెక్షనులో చూడవలెను,
భూస్వామి ,, 3 (5) ,,

55వ సెక్షనులో పట్టాను యివ్వవలయునని రయితుకోరిన మూడునెలలోగా భూస్వామి పట్టాయివ్వనంతట కలెక్టరు నెదుట వ్యాజ్యము తేవచ్చునని వున్నది.

56 వ సెక్షనులో భూస్వామిరయితుకు పట్టాను టెండరుచేసిన నెలవరకు పట్టాను అంగీకరింపకుండిన యెడలను, దానికిబదులు ముచ్చిలికా వ్రాసియివ్వకపోయినను పట్టాను అంగీకరించునటుల చేయుటకు కలెక్టరునెదుట భూస్వామి వ్యాజ్యము తేవచ్చును.

ప్రతిసంవత్సరమున్ను కట్టుబడి చెల్లించునటువంటిన్ని, వ్యవసాయదారయితుకాని మొఖాసాయినానుదార్లు పట్టాను వొప్పుకొనుటకు బద్ధులుకారు. (21 మ 116 పుల్ బెంచి).

కలెక్టరుయొక్క విచారణవల్ల కోరినపట్టాగాని లేక టెండరు చేసిన పట్టాగాని క్రమముయినట్టు రుజువుపడిన యెడల రయితు యిచ్చిన ముచ్చిలికాను పుచ్చుకొని భూస్వామిని పట్టాను యివ్వవలయుననిన్ని, టెండరు చేయుబడిన పట్టాను అంగీకరించి దానికి బదులుగా ముచ్చిలికాను యిమ్మనిగాని కలెక్టరు ప్రతివాదికి వుత్తరువు యిస్తు డిక్రీచేయువలయును.

కోరినట్టి పట్టాగాని లేక టెండరుచేసినట్టు పట్టాగాని సరియైనదికాదని కలెక్టరు అభిప్రాయపడిన యెడల పట్టాలో యేషరత్తులు వుండవలయునో ఆప్రకారము తీర్మానించి అందును అనుసరించి డిక్రీచేయువలయును.

ఈలాగు సవరణ కాబడిన షరతులప్రకారము పట్టాలు ముచ్చిలికాలు మార్చుకొనబడును. ఆడిక్రీవల్లనే సవరణకాబడిన షరతులప్రకారము పట్టాలు ముచ్చిలికాలు మార్చుకొనబడినటుల భావించి, అమలును, ప్రయోజనమును కలిగివుండును.

ఈ సెక్షనును రద్దుకాబడిన మదరాసు గెంటురికవరి ఆక్టుయొక్క 9 వ సెక్షనుతో సంప్రతించవలయును.

ఈ సెక్షనులోనుండు చికిత్సలు భూస్వామి, రయితు సంబంధములు గాని లేక అధీన భూమి ఆధారముమీద భూస్వామిగాని రయితుగాని కోర్టుకువచ్చి కౌలును యివ్వవలయునని దావాచేయుటకు అనుకూలమువుండవలయును. (2 మ. 67, 73 ప్రివికవున్సిల్). ఈ సెక్షనులో వుద్దేశించబడిన వ్యాజ్యము వాస్తవ్యమైన రయితుమీద తేవలయును. రయితు అతనియొక్క అధీనభూమిని ట్రాన్సుఫరు చేసినయెడల, అతను భూస్వామియొక్క రయితు హోదానుండి తొలగిపోవును. అతనికి బదులు ట్రాన్స్పుఫరు పొందినవాడు రయితు అవుచున్నాడు. (27 మ. 406). 146, 147 సెక్షనులను చూడవలయును. ఒకానొక ఫసలికి పట్టానువొప్పుకొనుటకుగాను తేబడిన వ్యాజ్యము కొట్టివేయుబడిన పిమ్మట, అదే ఫసలిలో మరియొక పట్టాను వొప్పుకొనుటకు వ్యాజ్యము తేవచ్చు అను విషయము చర్చకు వచ్చినదిగాని 3 మ. 116 లో తీర్మానముకాలేదు. (విచారణాధికారపు హద్దు) జూరిస్డిక్షనుయిచ్చుటకు కావలసినట్టు అన్నివిధముల పట్టా సంపూర్ణమై క్రమముగావుండవలసినట్టు ఈ సెక్షనుయొక్క శైలికాదు. ఈ సెక్షనుయొక్కయు, 57 వ సెక్షనుయొక్కయు శైలివలన, ఒక పట్టా అన్నివిధములను సరియైనది కానట్టు కనిపెట్టబడిన యెడల, యేది సరియైనపట్టా అయినదిన్ని

విమర్శించి తీర్మానించుటకున్ను దానిని సవరణకాబడిన నమూనా ప్రకారము వుపయోగపడు చునటుల పార్టీలకు వుత్తరువు చేయుటకున్ను రివిన్యూ కోర్టువారికి అధికారము వున్నది. (1 మ. 389). టెండరు కాబడిన పట్టా సరియైన పట్టా కాదనే కారణముతోటి అప్పీలు కోర్టువారు వ్యాజ్యమును తోసివేయకూడదుగాని ప్రథమ కోర్టువారు చేయవలసిన డిక్రీని చేయవలయును. (11 మ. 23).

వ్యాజ్యములోని పార్టీలవిషయమై 200 సెక్షనును చూడవలయును.

ఆక్టు ప్రకారము శ్రోత్రియందారు యొక్క హక్కులను చెలాయించవలయునను పరత్తుగల (పవర్ ఆఫ్ అటర్ని) ముక్త్యారునామా ఒక శ్రోత్రియందారువలన B అనునతనికి యివ్వబడినపుడు. ఈలాటి అధికారము శ్రోత్రియందారు యొక్క యిష్టప్రకారము తప్పించకూడదు అటుతప్పించి నప్పటికిన్ని పట్టాను పుచ్చుకొను నిమిత్తము B అను అతను రయితులమీద దావా తేవచ్చును, (28 మ. 301) వ్యాజ్యమునకు పార్టీలుగావుండువారికి అన్యోన్య సంబంధములు జరుగుతుండిన యెడలనేగాని పార్టీలలో యెవరైనను వ్రాతమూలకమైన పట్టాకుగాను దరఖాస్తుచేయుటకు తగివుందురు. (2 మ 67 ప్రివి కవున్సిల్).

ప్రతిసంవత్సరమున్ను జమీన్దారుకు కట్టుబడిన చెల్లించునటువంటిన్ని వ్యవసాయము చేయునటువంటి రయితులున్ను అయిన మొఖాసాదార్లు పట్టాను వొప్పుకొనుటకు బద్ధులుకారు (21 మ. 116. ఫుల్ బెంచి).

సెటిల్మెంటుకాని పాళెముయొక్క పాళెగారు వ్యాజ్యము తేవచ్చును. (5 మ. హై కో. రి. 208). ఇద్దరు శ్రోత్రియదార్లలో నొకరు రయితులవద్దనుండి అతనితాలూకు తీర్వ (పన్ను) ను ప్రత్యేకముగా తీసుకుంటూవుండి, శ్రోత్రియందారు యొక్క తీర్వ భాగమును చెల్లించుటకు రయితువలన అగ్రిమెంటు (ఒడంబడిక) వున్నపుడు పట్టాను పుచ్చుకొనుటను నిర్బంధించుటకు వొక్క శ్రోత్రియందారు మాత్రమే వ్యాజ్యము తేవచ్చును (11 మ. 11) ఒక జమీన్దారు అతనియొక్క జమీన్దారిలో వొక భాగమునకు స్వాధీన అడుమానము వుంచి ఆతనఖా (అడుమానము) దస్తావేజువల్లనే తనఖాదారుకు ఆక్టుప్రకారము తనకు వుండు అధికారమును యిచ్చినయెడల తనఖాదారు పట్టాను పుచ్చుకొనునటుల నిర్బంధించుటకు హక్కువున్నది. (5 మ. 87 ఫుల్ బెంచి). ఒక శ్రోత్రియగ్రామము యొక్క భాగర్లు, వారియొక్క భాగములప్రకారము రయితులవద్దనుండి వేర్వేరుగా పన్నులనుపుచ్చుకొన్నప్పుడు గాని లేక పుచ్చుకొనుటకు ఒప్పుకొన్నప్పుడుగాని ఆక్టుప్రకారము ఆయా భాగరులు అందరు వొకే భూస్వామిగావున్నారు, అందులో ఒక భాగరితనకు చెల్లించతగిన దామాషా పన్నును గురించి రయితును పట్టాను పుచ్చుకొనునట్లు చేయుటకు ఒకభాగరు హక్కుదారుడుకాడు. (5 మ. 229).

యెామియ్యాదారుయొక్క అసైనీ అతని అధీనభూమికి ఒక ఫసలికి పట్టాలను టెండరు చేసెను. అసైనరు (యిచ్చినవాడు) చనిపోయిన తర్వాత అతనియొక్క సహోదరుడు, జారీ విషయమై తగాయిదా పడువరకు రయితులవద్దనుండి పన్నును వసూలుచేసికొను హక్కు

అసైనీకివున్నదను రయితులయొక్క నమ్మకము అతని నడతవలన న్యాయమైనదని తెలియవచ్చినను అదే ఫసలికి పట్టాను పుచ్చుకొనునటుల నిర్బంధించలేరు. (11 మ. 12).

పట్టా యేప్రకారము టెండరు చేయవలసినది 54 వ సెక్షనును చూడవలయును. పట్టా ముచ్చలికాల రీత్యా వ్రాతమూలమైన వొడంబడికెలను పార్టీలు మార్చుకొనడము విధాయకముగా వుండునపుడు, పట్టాను పుచ్చుకొనుటకు నిర్బంధించుటయును వ్యాజ్యమును స్థిరపరచుటకు భూస్వామి తాను చట్టప్రకారము యేమియేమిచేయవలయునో వాటిని చేసినట్టు చూపెట్టవలయును. వ్యాజ్యము నిలువగలందులకు వ్రాతమూలమైన గాని లేక వ్రాతమూలము కానటువంటిగాని స్థిరముకాని డిమ్యాండుగాని నోటీసుగాని చాలినదికాదు. పట్టారయితుయొక్క వొప్పుదలనిమిత్తము టెండరుచేయవలయును. అతను దానిని వొప్పడములేదని తిరుగుబాటు చేసినయెడల, దానిని వొప్పునట్లుచేయుటకు వ్యాజ్యకారణము అగుచున్నది. (1 మ. 45).

తనపట్టా తయారుకాబడినదనిన్ని, జమీన్కచ్చేరికి వొకనెలలోపల హాజరై పట్టాను పుచ్చుకొని ముచ్చిలికాను వ్రాసియివ్వవలయునని రయితుకు భూస్వామి వివరముగల నోటీసు ద్వారా టెండరు చేసినపుడు అది ఈ సెక్షనుప్రకారము వ్యాజ్యమును తెచ్చుటకు చాలినంత పట్టా టెండరుగావున్నది. (12 మ. 253). ఈకేసులో జమీన్ కచ్చేరికి రయితు వెళ్లవలెనా అనుప్రశ్నవచ్చినదిగాని తీర్మానముకాలేదు. చట్టప్రకారము కావలసిన షరతులు టెండరుకాబడిన నోటీసువల్ల పూర్తిచేయబడినదనిన్ని, అలాటిపట్టాను వొప్పుకొనవలెనా లేక నిరాకరించవలెనా అనువిషయమును రయితు తీర్మానించుకొనుటకు చాలినంత సమాచారము టెండరుకాబడిన నోటీసులో వుండినందువలన ఈకారణములనుబట్టి తీర్మానముయివ్వబడినది. ఈసెక్షనుప్రకారము వ్యాజ్యము తెచ్చుటకు పోస్టుద్వారా పట్టా టెండరు చేయుడము చాలినదికాదు. భూస్వామివల్లగాని లేక అతనితరపున నడచుకొను ఆసామివల్లగాని క్రమముగాను భూస్వామి విధించుటకు హక్కు కలిగిన విధమునవున్నదా అని రయితు తెలిసికొనుటకుకీలువుండునటుల ఒకమనుష్యునకు కనుపరచబడినయెడలనే పట్టా టెండరు క్రమముగా చేయబడినట్టుభావము. (13 మ. 42, 3). మొదట టెండరుచేసిన పట్టా సరియైనదికానిదని భూస్వామితలచినయెడల అతను రెండవపట్టాను టెండరుచేయవచ్చును. (9. మ. ల. జ. రి. 183). అనేక పట్టాదార్లపైకి వొకరికి పట్టా టెండరుచేయుట చాలినంత టెండరుకాదు. (28 మ. 393).

పట్టాను వొప్పుకొనుటకుగాను రయితుమీద సమ్మెరి వ్యాజ్యము తెచ్చినపుడు, పట్టాలోని కొన్నిషరతులకు ఆక్షేపణచేయకపోవుటవల్ల అలాటిషరతులతోకూడిన పట్టాను పుచ్చుకొనవలయునని అతనికి వుత్తరువుచేస్తూ తీర్పుచెప్పినపుడు, మరియొక సంవత్సరములో పట్టాను పుచ్చుకొనుటకు నిర్బంధించుటకు తేబడిన వ్యాజ్యములో అలాటి ఆక్షేపణలనుచేయుటకు రయితుకు సదరు తీర్పు అడ్డుగావుంటున్నది. (30 మ. 498).

పట్టాను పనులుజరుగుతుండగా టెండరుచేసిన యెడల, ఆపనులు గడచినపిదపకూడ పట్టా వొప్పుకోగలందులకు వ్యాజ్యమును తేవచ్చును. (22 మ. 518). ఫసలి అంత్యములోగా దావా దాఖలుచేయవలసినట్టు ఆక్టులోలేదు. (26 మ. 616,20). రయితు తిరుగుబాటు చేసిన

తత్షణమే వ్యాజ్యకారణము యేర్పడలేదు. రయితు తిరుగుబాటు చేసేవరకున్ను భూస్వామిచేసిన డిమ్యాండుతారీఖు లగాయతు వొక నెల అయ్యేవరకున్ను, సమ్మెరి వ్యాజ్యమూలముగా చర్య పుచ్చుకొనుటకు భూస్వామికి హక్కు లేదు. పట్టానుపుచ్చుకొనుటకు రయితు యెపుడు తిరుగుబాటుచేసినను, భూస్వామిచేసిన డిమాండు తేదినుండి వొక నెల అవుటవరకు వ్యాజ్యకారణము లేదు. (23 మ. 474).

సవరించబడినపట్టా గురించినదావాను దానియొక్క తేది లగాయతు వొక నెలలోపుగా తేబడినయెడల ఆలాటిదావాను కాలమునకు తేబడినట్టు యెంచవలయును. (9 మ. లా. జ. రి. 183).

మొదట టెండరుచేసినపట్టాకున్ను రెండవ పట్టాకును ముఖ్యముగా భేదములు వుండినయెడల రెండవ పట్టాతారీఖు లగాయతు కాలావధిప్రారంభించుచున్నది. (28 మ. 379).

ఈయాక్టు షెడ్యూలుయొక్క A భాగము నె 6 రు ప్రకారము ఈసెక్షను ననుసరించి తేబడువ్యాజ్యముకు కాలావధి మూడు నెలలు. పట్టావొప్పుకొనుటకు తప్పిపోయినతర్వాతవొక నెల అయిన తారీఖు లగాయతునుండి కాలావధిని లెక్కించబడును.

ఇందుమీద అప్పీలు డిస్ట్రిక్టుకోర్టుకు చేయవలయును, షెడ్యూలులోని, A భాగము, నె 6 రు.

పట్టా ఇచ్చునట్లు లేక అంగీకరించునట్లు బలవంతపెట్టుటకై తెచ్చెడి వ్యాజ్యమును తీర్పు చేయుటలో చర్య.

57. 55 వ, 56 వ సెక్షన్ల ననుసరించిన వ్యాజ్యములను తీర్పుచేయుటలో, ఎవరిమీద వ్యాజ్యము తేబడినదో ఆ యాసామి పట్టా ఇచ్చుటకు లేక అంగీకరించుటకు బద్ధుడా అని కలెక్టరు మొదట విచారింపవలయును, మఱియు నిది రుజువు అయిననే తప్ప ఆ వ్యాజ్యమును త్రోసివేయ వలయును. ఎవరిపై వ్యాజ్యము తేబడినదో ఆయాసామి పట్టా ఇచ్చుటకు లేక అంగీకరించుటకు బద్ధుడని వాది స్థాపించినయెడల, కోరిన లేక టెండరుచేసిన పట్టా క్రమమయినదా యని కలెక్టరు విచారింపవలయును. అది ఆప్రకార ముండినట్లు అగపడినపక్షమున, ముచ్చిలికా పుచ్చుకొని దానికి బదులుగా పట్టా యిమ్మనిగాని, లేక పట్టాను అంగీకరించి దానికి బదులుగా ముచ్చిలికా యిమ్మనిగాని కలెక్టరు ప్రతివాదిని ఆజ్ఞాపించుచు డిక్రీచేయవలయును. అడిగినట్టి లేక టెండరు చేసినట్టి పట్టా క్రమమయినది కాదని కలెక్టరు అభిప్రాయపడినయెడల అతడు పట్టా షరతులు ఏవై యుండవలయునో

తీర్మానించి, అట్టి షరతులను తనడిక్రీలో చేర్పవలయును; ఆ డిక్రీ, పట్టా ముచ్చిలికాలు మార్చుకొనబడి యుండిన నెట్లో అట్లే సమానబలమును ప్రయోజనమును కలదయి యుండును.

నోట్సు:—55 వ సెక్షనుప్రకారము పట్టాను యిప్పించవలయునని రయితు భూస్వామిమీద వ్యాజ్యము తెచ్చినకేసులోను;

56 వ సెక్షనుప్రకారము టెండరుచేయబడిన పట్టాను అనుసరించి ముచ్చిలికావ్రాసియివ్వకుండతప్పిపోయినయెడలను రయితుమీద వ్యాజ్యము తెచ్చినకేసులోను;

ఈరెండుసందర్భములలో కలెక్టరు మొట్టమొదట ఆయా ఆసామి పట్టాయిచ్చుటకుగాని లేదా పట్టానుపుచ్చుకొనుటకుగాని బద్ధుడా అనుఅంశమును విచారించవలయును.

ఈవిషయము రుజువుకానంతట వ్యాజ్యమునుత్రోసివేయవలయును.

పట్టాయిచ్చుటకు లేక అంగీకరించుటకు బద్ధుడని వాది సాక్ష్యమువలన రుజువుపరచి తనయొక్క వాదమును స్థాపించినయెడల కోరిన లేక టెండరుచేసినపట్టాక్రమమైనది యవునా కాదాఅని విచారణచేయవలయును. పట్టానుపుచ్చుకొనుటకు నిర్బంధించుటకు భూస్వామివలన తేబడిన సమ్మెరివ్యాజ్యముమీద కాబడినఅప్పీలులో, అప్పీలు కోర్టువారు టెండరుకాబడిన పట్టా సరియైనదికాదని అభిప్రాయపడినయెడల దావాను కొట్టివేయకూడదుగాని ప్రథమకోర్టువారు యేలాగుననయితేడిక్రినియిచ్చునో ఆప్రకారము డిక్రినియివ్వవలయును. (11 మ. 23).

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 10, 72 సెక్షనులను అనుసరించివున్నది.

కలెక్టరుయొక్క తీర్పుగాక అప్పీలుకోర్టుయొక్క తీర్పుగావుండు కేసులకు ఈసెక్షనుయొక్కనిబంధనలు వుపయోగబడజాలవు. (7 మ. 572). ఒకానొకచట్టప్రకారమైన సంబంధము వుండుటనుగురించి తీర్మానించుటకు ఒకకోర్టుకు అధికారము కలుగజేయబడి వుండునపుడు, ఆలాటితీర్పుకుసంబంధించిన ప్రతినిజస్థితిని గురించినవిషయమునుగాని లేకప్రతిచట్టముకుసంబంధించిన విషయమునుగురించిగాని తీర్పుచెప్పుటకు అధికారముకలుగజేయబడినట్టు అభిప్రాయము. (17 మ. 140.) ఈసెక్షనుప్రకారము తేబడిన వ్యాజ్యములలో ఆటంకపరుచుట అను ఎదురువాదము చేయకూడదు. (27 మ. 332).

55 వ సెక్షనుప్రకారము పట్టాను పొందుటకు రయితువలన తేబడినవ్యాజ్యముగా వుండినను సరే లేదా 56 వ సెక్షనుప్రకారము పట్టాను పుచ్చుకొనుటకుగాను భూస్వామివలన వ్యాజ్యము తేబడిననుసరే, ఆయా ఆసామిపట్టాయిచ్చుటకు లేక అంగీకరించుటకు బద్ధుడుగా వున్నాడా అనువిషయము స్థిరపరచవలసినది వాదిపనిగావున్నది. ఇందుకుగాను ఆపార్టీలలో భూస్వామియొక్కయు రయితుయొక్కయుసంబంధము వున్నదా అనితీర్మానించడము జరూరుగావున్నది. వ్యవసాయరయితులు గాని జమీను దారుకు ప్రతిసంవత్సరమున్ను కట్టుబడినిమాత్రము చెల్లించు మొఖాసాయినాముదార్లు పట్టానుఅంగీకరించుటకుబద్ధులుకారు. (21మ. 116.

పుల్ బెంచి). ఒకరయితు తనయొక్క అధీనభూమిని ట్రాన్సుఫరుచేసినపుడు భూస్వామియొక్క రయితు హోదాలోనుండి నిలిచిపోవును; వాస్తవ్యమైనరయితుమీద పట్టాపుచ్చుకొనుటను బలవంతపెట్టుటకు వ్యాజ్యము తేవలయును. (27 మ. 406). పార్టీలు భూస్వామిరయితు సంబంధములో వుండిరనిగాని లేకవారిలోవారు ఆప్రకారమునడచుకుంటూవుండిరనిగాని ఒకపర్యాయము స్థిరపడినపుడు, ఆలాటిసంబంధము నిలిచిపోయెనని రుజువుపరచువరకు దానిని రూఢిగా చెప్పవలెనని యెందున్నది. (ఇండియా సాక్ష్యపుచట్టముయొక్క 109 వ సెక్షనున్ను, 4 క. 314 న్ను చూడవలయును.)

పన్నువిషయమై టెండరుచేయబడిన పట్టా తప్పుగావుండినయెడల, దానిని సవరించుటకున్ను పట్టాయొక్క షరతులు తీర్మానించుతూ డిక్రీనిచెప్పుటకును కోర్టుకు అధికారమువున్నది. (27 మ. 44).

పట్టాయొక్కషరతులను వుదహరించబడిన డిక్రీ "పట్టాముచ్చిలికాలు మార్పుదలలు అయినయెడల యెట్లో అట్లే సమానబలమును ప్రయోజనమును కలదైయుండును" తీర్పుకు తర్వాత పట్టాను క్రొత్తగా టెండరు చేయనక్కరలేదని అభిప్రాయపడినారు. (8 మ. 2). ఈకేసు ప్రకారము 13 మ. ల. జ. రి. 469 లో అనుసరించక 25 మ. 613 ను అనుసరించినారు. ఈసెక్షనులో చివరనవుండుపదములవల్లను 52 వ సెక్షనుయొక్క (3) వ సబ్ సెక్షనులోవుండు "క్రొత్తపట్టావొప్పుకోబడి లేకడిక్రీకాబడు రెవిన్యూ సంవత్సరము ప్రారంభమువరకు డిక్రీకాబడిన పట్టా అమల్లోవుండును" అనుదానివలన తీర్పుకాబడిన తర్వాత క్రొత్తగా టెండరు చేయనక్కరలేదు.

ప్రతివాది వాదియొక్కరయితు అనిన్ని అందువలన వివాదాభూమికి అతనివద్దనుండి పట్టాను వొప్పుకొనుటకు బద్ధులుగావున్నట్టు ఒక టెపార్టీలకు మునుపటికేసులో ఒక రివిన్యూ కోర్టువారు చేసినతీర్పు, పట్టానువొప్పుకొనుటకు తర్వాత తేబడిన వొకకేసులో ముందేతీర్పు చేయబడియున్నవిషయముగా వుంటున్నది. (13 మ. 287). ఈసెక్షనుప్రకారము తీర్పుపొందినయెడల, మొదటటెండరుచేయబడినపట్టాలోని పన్ను సరియైనదికాదని పన్నువిషయమై తర్వాత రయితుమీద తేబడిన వ్యాజ్యములో వాదించకూడదు. (13 మ. 616, 20.)

పట్టాలలోను ముచ్చిలికాలలోను కరణము చేవ్రాలుచేసి రిజిస్టరుచేయవలయును.

58. అధీనభూమివిషయమైన పట్టాలలోను ముచ్చిలికాలలోను, అధీనభూమి యుండు గ్రామకరణము క్రమప్రకారము చేవ్రాలు చేసి వానిని రిజిస్టరుచేయవలయును.

నోట్సు:--అధీనభూమి యనుమాటకర్థము 3 (3) వ సెక్షనులోవుదహరించబడివున్నది.
గ్రామము „ 3 (19) „

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 6 వ సెక్షనును అనుసరించి వున్నది.

ప్రతిపట్టాలోను, ముచ్చిలికాలోను కరణము చేవ్రాలుచేయవలయును వాటిని రిజిస్టరు చేయవలయును.

ఈ సెక్షనువలన కరణములకు సంతకమున్ను రిజిస్టరున్ను చేయవలసినపనిని యేర్పాటుచేయబడినది గాని అంతకంటె హెచ్చుయేమియు వారుచేయనక్కరలేదు. కరణమువలన సంతకముచేయబడని లేక రిజిస్టరుకాబడని ముచ్చిలికానుసరించి గుత్తకు తేబడిన వ్యాజ్యము ఒప్పబడును. (4 మ. హై. కో. రి. 243). సంతకము అనుటవలన గురుతువేయడము కూడాచేర్చుకొనును. (6 మ. ల. జ. రి. 209).

---

5 వ అధ్యాయము.

పన్ను చెల్లించుటయు, పన్ను బాకీలును.

పన్నును వాయిదాలుగా చెల్లించుట.

59. పన్ను, ఒడంబడికెను బట్టికాని, లేక ఒడంబడిక లేనిచో, స్థిరముగా ఏర్పడియుండు వాడుకనుబట్టిగాని వాయిదాలుగా చెల్లించదగి యుండును.

నోట్సు:--పన్నుఅనుమాటకర్థము 3 (11) వ సెక్షనులో చూడవలయును.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 53 వ సెక్షనును అనుసరించియున్ను, నార్త్ వెస్టు ప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 99 వ సెక్షను అనుసరించియును వున్నది.

"చెల్లించవలసిన స్థలము" విషయములో 66 వ సెక్షనును చూడవలయును.

పన్ను రెండువిధములయిన వాయిదాలుగా చెల్లించవలయును.

(1) ఒడంబడిక వుండినయెడల ఆవొడంబడికలోని వాయిదాలు.

(2) ఆలాటివొడంబడికె లేనంతట స్థిరముగా ఆస్థలములో వుండువాడుకను బట్టిన వాయిదాలు.

జమీందారిలోని పూర్వపురయితుయొక్క హక్కును కోర్టువేలములోకొన్న వానియొక్క హక్కు విక్రయము ఖాయపడిన తేదీలగాయతు లెక్కించబడుతున్నది. కాబట్టి ఆతారీఖు మొదలుకొనే అతడు పన్ను చెల్లించుటకు బద్ధుడుగావుంటున్నాడు. ఆతారీఖు తరువాత బాకీపడు కిస్తీలను మాత్రమే అతను చెల్లించుటకు పూచీగావున్నాడు. (25మ.454.,21క383.)

స్థిరముగా ఏర్పడివుండు వాడుక అనుటవలన అంతకుముందు ఆపార్టీలలో జరుగుతూవుండువాడుక కాదు.

గాని ఆస్తివుండు పరగణాలలో స్థిరముగా ఏర్పడివుండువాడుక అని అర్థము. (15 క., 714., 21 క., 132)

చెల్లించవలసిన పన్ను యొక్క ఆయావాయిదా తారీఖులను తెలియచేస్తూ రయితు ముచ్చలికా వ్రాసియిచ్చినయెడల, పన్ను నిమిత్తము భూస్వామివల్ల వ్యాజ్యము తెచ్చుటకు కాలావధి ఆతారీఖు లగాయితు లెక్కించవలయును. (21 మ. 413).

59 వ సెక్షను మొదలు 72,77 మొదలు 131,143 మొదలు 148, 165,210, 211ల లో వుపయోగించబడిన 'పన్ను' అనుపదములో (1) చట్టమునుబట్టిగాని, చట్టమువలె చెల్లుబడియగు ఆచారమునుబట్టిగాని భూమివిషయములో రయితుగా వుండుటవలన ఒక రయితు చెల్లించవలసిన పన్ను గాక అధికముగా చెల్లించవలసిన ప్రదేశపుపన్ను, సెస్సు రుసుము లేక మొత్తముయేదైనను, మరియుపన్నుగానుండిన ఎట్లో ఆట్లు తత్కాలమందు అములులోనుండెడి చట్టమునసుసరించియయిన రాబట్టుకొనదగియుండెడి పైకము ఏదైనను, (2) కంచె రుసుములు, మచిలీపన్నులు, వీనికిగాను రయితుగా వుండుటనుబట్టి ఒక రయితు చెల్లించవలసియున్న పైకము (3) ఇనాందారులుగావుండుటనుబట్టి ఒక యినాందారుడు భూస్వామికి చెల్లించవలసియున్న క్విట్రెంటు, జోడి, పొరుప్పు మరియు వీనివంటివియు చేరునని 3 (15)వ సెక్షనులో వుదహరించబడివున్నది.

పన్ను చెల్లించతగిన వాయిదాలు అనగా కిస్తీలు పట్టాలేక ఒడంబడికె వుండిన యెడల వాటిలోని షరతులవలన గాని ఆలాటి దేదియు లేనియెడల స్థిరముగాయేర్పడియుండు వాడుకను బట్టిగాని ఏర్పాటుచేయబడును. రయితు నెలసరి వాయిదాలుగాపన్నును చెల్లించుతాననివొడంబడికెను చేసుకొనినయెడల ఆప్రకారము నడచుకొనుటకు అతను బద్ధుడుగావుంటాడు. పన్ను బాకీమీద వడ్డీని బాకీపడిన తేది లగాయతు వసూలు చేయవచ్చును. కరారువలనగాని లేక ఆచారమువలనగాని నెలసరి వాయిదాలు యేర్పాటు కాబడినయెడల ప్రతినెల ఆఖరున చెల్లింపబడక బాకీవుండు వాయిదా మొత్తముమీద వడ్డీని తగాయిదాచేయుటకు భూస్వామికి యేలాటి ఆక్షేపణ యున్నలేదు.

ఒక కేసులో "స్థిరముగాయేర్పడియుండువాడుక" అనుటవలన ఆస్తిభూమివుండు పరగణాయొక్క స్థిరముగా యేర్పడియుండు వాడుక అని అర్థముగాని, భూస్వామికిన్ని అతని రయితుకున్న అదివరలో జరుగుతుండువాడుక అని అర్థముకాదు. (ఇ.లా. రి. 15 క.714). మరియొక కేసులో అస్సలములోని స్థిరమైనవాడుక అని అర్థమిచ్చుచున్నట్టు చెప్పబడెను. (ఇ. లా. రి. 21 క. 132).

ప్రతిదినమున్ను పన్నుకూడడములేదు కాబట్టిన్ని, టెనెన్సియొక్క వొడంబడికె ప్రకారము కొన్ని నిర్ణయమైన కాలములలోగాని, ఆలాటికంట్రాక్టులేనపుడు ఈసెక్షనులో వుదహరించబడి సాధారణచట్టప్రకారమును బాకీపడుతున్నది, కాబట్టి ఒక అధీనభూమిని విక్రయములోకొన్న తారీఖుతర్వాత దానిమీద బాకీపడు పూర్తివాయిదాయొక్క పన్నును, బాకీపడిన వాయిదా కాలమంతయును అతనిస్వాధీనములో భూమిలేనప్పటికిన్ని సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 314 వ సెక్షనుప్రకారము విక్రయముకాయపరచిన తేది లగాయతు అతనిహక్కు పూర్తిఅయినట్టువుండినప్పటికి, ఏలములోకొన్నతను పన్నును చెల్లించుటకు బద్ధుడుగావున్నాడు. (ఇ. లా. రి. 21 క. 383). అటువంటిసందర్భములో కొన్నతను ఆఆస్తిలోబడియుండు యితరతాకట్టులు తీసికొని దానియొక్క కరీదునుమాత్రమే చెల్లించవలసివుండెను. అనగా తాను చెల్లించవలసిన తాకట్టులు యోచించుకొని ఆ ఆస్తికి తనకులోచెడు ధరనుపెట్టవలెను.

పన్నుబాకీయొక్క డిక్రి అమలుచేయుటలో ఒక టెన్యూరు (స్వామ్యము)ను భూస్వామి విక్రయమునకు తెచ్చినపుడు, కొనుక్కొన్నవాడు విక్రయము కాయపరచిన తేదిలగాయితి మాత్రమే భూస్వామియొక్క రయితు అవుతున్నాడు. విక్రయ తేదికిన్ని కాయబర్చబడిన తేదికిన్ని మధ్యవుండు బాకీకి పూర్వపురయితు బాధ్యుడుగవుంటున్నాడు. (1898 (2) క. వీ. నో. 327).

పన్నువలెనే చెల్లించతగ్గ మొత్తములు, చట్టప్రకారము వేరువిధముగా చెల్లించవలసి వున్నయెడలదప్ప పన్ను యేవాయిదాలుగా చెల్లించబడునో ఆప్రకారమే చెల్లించవలయును.

53 వ సెక్షను సాధారణముగా మహసూలు రూపముగా చెల్లించబడు వాటికి అన్వయించదు. ఆలాటి పన్నులు, ఫలముకోయబడి నులిపినపుడుగాని లేక తర్వాత కొంతకాలములోగాని చెల్లించవలయును.

ఒకటే మొత్తముగా చెల్లించుటను నిర్బంధించుటవలన తొందరనున్ను ఆనానుకూలమునున్ను కలుగకుండ వుండగలందులకు ఈ సెక్షను యేర్పాటుచేయబడినది. సులభమైన వాయిదా ననుసరించి పన్ను చెల్లించుట భూస్వామికిన్ని రయితుకున్న అనుకూలమైనది. ఈసెక్షనులోని నిబంధనలవలన భూస్వామి వొకటే మొత్తముగా పూరాపన్నును చెల్లించవలయునని నిర్బంధించకూడదు. రయితయితేనో అనుకూలమైన స్థితిలో వుంచబడినాడు. పన్ను ఎక్కడ చెల్లించవలసినది 66, 67 సెక్షనులో వివరించబడివున్నది.

పన్ను బాకీ.

60. పన్నువాయిదా ఏ దినమందు చెల్లింపవలసియుండునో ఆదినమున చెల్లింపబడనియెడల, మఱుసటి దినము పన్ను బాకీగా ఏర్పడును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) వ సెక్షనును చూడవలయును.

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటరికవరి ఆక్టుయొక్క 14 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్, టెనెన్సిఆక్టుయొక్క 54 (3) వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 101 వ సెక్షనును అనుసరించియును వున్నది.

ఈ సెక్షనులో 'బాకీ' అనుమాటకు నిర్వచనమును యివ్వబడివున్నది.

పన్నుయొక్క వాయిదా ఒడంబడికెనుబట్టిగాని, లేక "ఒడంబడికెలేనిచో స్థిరముగా ఏర్పడియుండువాడుకను బట్టిగాని" చెల్లించవలసిన తారీఖున చెల్లించనంతట 59 వ సెక్షను

ప్రకారము బాకీపడుతున్నది. పన్ను అయితేనో చెల్లించుటకు రయితుకు యివ్వబడినకాలము యొక్క ఆఖరు నిమిషము ” అయినతర్వాత బాకీగా యేర్పడుతున్నది. (6 క. 325).

క్రమముగా టెండరుకాబడి అక్రమముగా నిరాకరించబడిన పన్నుయొక్క వడ్డీ కోర్టు ఫ్రిరివల్ల తీర్పుయివ్వవలశి నటువంటి బాకీగా యెంచబడదు. (35 క. 53).

ఋణస్థుడు తనయొక్క ఋణమును అప్పులవానిని వెతుక్కొని అతనిఋణమును యే లాగున చెల్లించవలయునో ఆలాగే రయితుకూడ భూస్వామివద్దకు వెళ్లి పన్ను బాకీపడినపుడు చెల్లించవలయును. (5 పీ. రి. ఆక్టు 10 పుట 69). ఆ భూస్వామియొక్క గ్రామ ఆఫీసులోగాని, లేక భూస్వామివలన ఏర్పాటుచేయబడు అనుకూలమయిన స్థలములోగాని ఆలాగు చెల్లించుటకు పైకమును హాజరుచేయవలయును. ఈలాటిపైకమును గవర్నమెంటువారు వుత్తరువు చేసినయెడల పోస్టల్ మణిఆర్డరు ద్వారాకూడ పంపించవచ్చును. ఈలాటిస్థలమును 66వ సెక్షనును ప్రకారము నిర్ణయించనియెడలకూడ భూస్వామివద్దకు రయితు పన్నునుతీసుకొనివెళ్లి బాకీపడునపుడు పన్నును చెల్లించవలయును.

పన్నుబాకీ అనుమాటలో బాకీపడినవుడు చెల్లించనిపంటయొక్క ద్రవ్యరూపమైన కరీదునుకూడ చేర్చుకొనును (25 పీ. రి. 307). భూస్వామియొక్క వుత్తరువుల మీద మరియొకరికిగాని లేదా ఒకానొకనిర్ణయమైన పనికిగాని, పన్నుగా తగాయిదా చేయబడుమొత్తమునకు సమానమైన మొత్తమును రయితుచెల్లించడము భూస్వామికి చెల్లించినటువలెనే సమానముగా వుండును. పన్నునిమిత్తము భూస్వామి తెచ్చిన దావాలో సరియైనచెల్లుగాను వుండును. (పీ. రి. స్పెషల్ ఆక్టు X, 112). జాయింటు స్వంతదార్లపైకి లేక జాయింటు భూస్వాములపైకి ఒకరికి చెల్లించినయెడల అది అందరికి చెల్లించినటులనే అని భావము. (7 పీ.రి. 493; 2. పీ. రి. ఆక్టు X, 15). మూడవపార్టీకిపన్ను చెల్లించినందువలననే భూస్వామికి రయితుకు వుండు అన్యోన్య సంబంధము నిలిచిపోయినటుల యెప్పుడు రుజువుయివ్వవాలను. (10. పీ. రి. 495). పన్నువసూలికి డిమ్యాండుగాని వ్యాజ్యముగాని యితరవిధమైన చర్యగాని జరుపకమునుపు చెల్లించవలసిన జాయింటుగా వ్యవసాయముచేయు రయితులపైకి వొకడు, తనయొక్క తనజాయింటు రయితులయొక్క బాకీపన్నును, చెల్లించినపుడు అది బుద్ధిపూర్వకమైనది, గనుక, వ్యాజ్యముద్వారా వసూలు చేసుకొనుటకు అనుకూలములేదనిన్ని స్పష్టముగా తీర్పుచెప్పబడివున్నది. (12 పీ. రి. 462).

61. బాకీమీఁద, ఆది యే తేదిని బాకీ యేర్పడినదో ఆ తేదినుండి అదిచెల్లింపఁబడువఱకు నెలకు నూటికి అర్ధవంతున అసలుకు వడ్డీ కట్టఁబడును.

బాకీలమీఁదవడ్డి.

నోట్సు:—“బాకీ” అనుమాటకర్థము 60 వ సెక్షనులో వుదహరించబడివున్నది.

ఈసెక్షను రద్దుకాబడిన రెంటరికవరి ఆక్టుయొక్క 37 వ సెక్షనును అనుసరించియును బెంగాల్ టెనెన్సిఆక్టుయొక్క 67 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 101 సెక్షనును అనుసరించియును వున్నది.

ఈసెక్షను ధాన్యరూపముగా పన్ను చెల్లించబడు కేసులలో సహా అన్వయించుచున్నది. (8. క, పీ, నో. 284). ఈసెక్షనుయొక్క నిబంధనలు కంట్రాక్టువలన బాధింపబడచాలవు. 187 వ సెక్షనును చూడవలయును. (28 క. 227). ఈసెక్షనులో నిర్ణయించిన సెక్షనుకంటె తక్కువ వంతునవడ్డిని తీర్పుచేయుటకు కోర్టులకు స్వతంత్రములేదు. వడ్డిమీద వడ్డికూడకోర్టువారుయివ్వకూడదు. అనేక సంవత్సరములవరకు పన్నుబాకీమీది వడ్డియొక్క హక్కును భూస్వామి నిర్భంధించకపోవుటవల్లనే ఆలాటిహక్కును వదులుకొనినటుల యెంచకూడదు. (5 క. 102., 26 క. 160). వరుసగాగాక కొంతకాలములకు వడ్డితగాయిదా చేయనపుడు వడ్డికి తగాయిదా చేయహక్కుచాలదు. (ఇ. లా. రి. 5క. 64). భూస్వామికి గ్రామకచ్చేరి లేకపోయినప్పటికిన్ని, (పన్నుకు) చెల్లించుటకు తగినఅనుకూలమైన స్థలమును 66 వ సెక్షను ప్రకారము యేర్పాటుచేయకపోయినను బాకీమీదవడ్డి కూడును. (4 క. పీ. నో. 324). నెలవాయిదాలుగా పన్ను చెల్లించబడుతుండునపుడు వడ్డియును నెలవాయిదాలుగానే లెక్కించవలయును. (22 క. 214).

పన్నుమీద వడ్డిని నిలుపగలందులకు, పన్ను టెండరుచేయుటయున్ను, దానిని అక్రమముగా నిరాకరించుటయున్ను చాలును. అందుపిమ్మట 68 వ సెక్షను ప్రకారము సదరుమొత్తమును డిపాజటులో వుంచవలసిన అవరసరములేదు. ఆలాటి టెండరుసరిగావుండినయెడల, టెండరుచేసిన తేదిలగాయతు కూడుకొనువడ్డిని ఆచర్యనిలుపను చాలివుండును. (11 క. పీ. నో. 983 ఫుల్ బెంచి., 35 క. 34).

పాతరెంటురికవరి ఆక్టుయొక్క 37వ సెక్షను ప్రకారము వడ్డి 100కి నెల 1 కి వొకటి చొప్పున వుండెను. ఈ క్రొత్త ఆక్టులో నూటికి నెల 1 కి అర్ధవంతున అసలుకువడ్డికట్టబడును. 1864 వ సంవత్స II రు మదరాసు రివిన్యూవసూలు ఆక్టులోకూడ ఈక్రొత్త ఆక్టు ప్రకారమే వడ్డికట్టవలయుననివున్నది.

పన్నుయివ్వకుండ నిలిపిపెట్టినయెడల పట్టాలో వడ్డియేర్పాటుకాబడినను లేకపోయినను బాకీదారువడ్డిని చెల్లించవలయును (3 పీ.రి. ఆక్టుX 69). హెచ్చురేటుప్రకారము వుండుబాకీకిగాను తేబడినవ్యాజ్యములో బాకీపడినతారీఖు లగాయతు వడ్డి యివ్వబడును. (ఇ.లా. రి. 4 క. 594). కంతులు (వాయిదాల) ప్రకారము చెల్లించవలసినటుల కాబడిన డిక్రిలో వడ్డి చెల్లించడము నమూదుపరచనంతట కొన్నికాలములయందు వడ్డితగాయిదాచేసి, అనుమతినియివ్వబడినప్పటికి, అమలుజరిపించుటలో వడ్డికి అనుమతి యివ్వకూడదు. (14 పీ. రి. 324). వాయిదాలుగా చెల్లించవలయునని డిక్రికాబడినప్పుడు, ఒప్పుకోబడిన వడ్డిరేటుప్రకారము జరుపవలయునని వుత్తరవు చేయుటకు కోర్టువారు బద్ధులుకారు, (3 బొం. 202). పన్నుహెచ్చు

చేయుటకు తేబడినవ్యాజ్యము జరుగుతూవుండునపుడు వడ్డి చెల్లించుటకు రయితులోబడడు. వ్యాజ్యము తీర్మానము అయినపుడు వడ్డిని చెల్లించుటకు లోబడును (15 వీ.రి. 166). హెచ్చురేటు ప్రకారముపన్ను బాకీకి డిక్రియిచ్చినపుడు డిక్రితేదిలగాయతు వడ్డికి అనుమతి యివ్వవలశినదేగాక బాకీపడిన తేది లగాయతు వడ్డిని యివ్వవలయును. (3 క. లా. రి. 382). నష్టములకు తీర్పుయిచ్చినయెడల వడ్డికి అనుమతి యివ్వకూడదు. వ్యాజ్యము దాఖలు కాబడిన తర్వాత యివ్వబడు వడ్డి విషయములో తీర్పుయేమియును అడ్డిపరచదు. (ఇ. లా. రి. క 132). గోడ్డుక్కు సెస్సుపబ్లికువర్క్సు సెస్సులు చెల్లించక పోవుటవలన రయితులు నష్టముకులోబడుతున్నారు (ఇ. లా. రి. 8 క. 290).

ఈచట్టమువలన యేర్పరచిన వడ్డికంటె హెచ్చువడ్డిని గానిలేక తక్కువ వడ్డిని గానివొప్పబడదు. 187 వ సెక్షనుయొక్క 2 వ సబ్ సెక్షనులో "ఈయాక్టు జారీచేయబడినతర్వాతభూస్వామియునురయితునుచేసికొనినకరారులో వుండునది యేదియు, చెల్లింపవలసినవడ్డి మొత్తము హెచ్చునట్లు పన్నుబాకీలుమీద చెల్లింపవలసి యుండువడ్డికి సంబంధించునట్టి 61 వ సెక్షనుయొక్క నిబంధనలను బాధింపదు" అని చెప్పబడివున్నది. ఈయాక్టు అమలోకివచ్చినతర్వాత వ్రాయబడిన కౌలులో నూటికి నెల 1 కి 6 కంటె హెచ్చు వడ్డినమూగు పరచబడిన యెడల అది చెల్లతగ్గదికాదు. ఈయాక్టుజారీ అయిన తరువాత 61 వ సెక్షనులోని నిబంధనలకు వ్యతిరేకముగా భూస్వామిగాని రయితుగాని వొప్పందము చేసుకోకూడదు.

పన్నుకురసీదు పొందుటకు రయితుకుగల హక్కు.

62. (1) ఒక భూస్వామికిపన్నుకుంగాను పైకము చెల్లించునట్టిప్రతి రయితును తాను చెల్లించిన మొత్తమునకుంగాను భూస్వామిచేంగానిభూస్వామియొక్కయుత్తరువు పొందిన యేజెంటుచేంగాని సంతకము చేయంబడిన వ్రాంతరసీదును వెంటనేపొందుటకు వానికి హక్కు కలదు.

(2) భూస్వామిగాని అతనియేజెంటుగాసిఅరసీదుకు (కౌంటర్ ఫాయిల్) ఎరుసకలు తయారు చేసి యుంచుకొనవలయును.

నోటుసు:—భూస్వామియను మాటకర్థము 3 (5) వ సెక్షనులో వుదహరించబడి వున్నది.

పన్ను	,,	3 (11)	,,	,,
రయితు	,,	3 (15)	,,	,,

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 8 వ సెక్షను ననుసరించి యును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 56 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 107 వ సెక్షనును అనుసరించియునువున్నది.

పన్నుచెల్లించినందుకు పైకమును చెల్లించునతనికి రశీదును భూస్వామి గాని లేదా భూస్వామియొక్క అధికారమును పొందిన యేజంటుగాని సంతకమునుచేసి యివ్వవలయును.

ఈలాటి రశీదుయొక్క నకలును భూస్వామియొకటిని తయారుచేసి యుంచవలయును.

రశీదులోవుండువిషయములు 63 వ సెక్షనులోవున్నవి.

ఏపన్నునేగాని రయితు చెల్లించడముతోనే అందుకు రశీదును పొందు హక్కును ఈ సెక్షను అతనికి కలుగజేయుచున్నది. (1. పి. నో. 19).

రశీదును "వెంటనే" యివ్వవలయును. తగుమైనకారణములేకనే దీనిని నిరాకరించిన యెడల పరిహారమునిమిత్తము 65వ సెక్షను ప్రకారము భూస్వామిని దావాలో దింపవచ్చును. రశీదును భూస్వామిగాని లేక అతనివలన అధికారమునుపొందిన యేజంటుగాని సంతకము చేయవలయును. ఇటువంటి యేజంటుకు యివ్వబడిన అధికారము వ్రాతమూలముగా వుండవలయును. 214 (3) సెక్షనును చూడవలయును. యావన్మందిభాగరులయిన భూస్వాములకు పన్ను చెల్లించవలయును. వారిలోకొందరికి రయితుచెల్లించిన యెడల యితరులకు చెల్లించవలసిన పూచి తప్పిపోచాలదు. (25 క. 324).

సంతకము అనుమాటలో గురుతువేయడముకూడచేరును. (6 మ. ల. జ. రి. 209).

రివిన్యూమాఫీగావుండు ఆస్తియొక్క సొంతదార్లువ్యవసాయదార్లకు యివ్వబడురశీదు దాఖలా మొత్తములు ఇరువదిరూపాయలకు మించినయెడల 1899 సం॥ II వ ఆక్టుయొక్క I షెడ్యూలులోని 53 వ ఆర్టికులు ప్రకారము స్టాంపు అంటించవలయును. గవర్నమెంటు రివిన్యూకుగాను కిస్తుకట్టబడిన భూమిమీద పన్నుకుగాను రశీదుయివ్వబడిన యెడల అది స్టాంపుడ్యూటి మినహాయింపు అయివున్నది.

పోస్టులు మణిఆర్డరుద్వారా పన్ను చెల్లించువిషయమై నిబంధనలను లోకల్ గవర్నమెంటువారు యేర్పాటుచేయవచ్చునని 66 వ సెక్షనులో చెప్పబడివున్నది. ఆలాటి కేసులలోభూస్వామి "తత్క్షణమే" తిరుగుటపాలో రశీదును రయితుకుపంపవలయును.

నగదుగా పన్ను చెల్లించవలసినపుడు రశీదునునిరాకరించిన సందర్భములో పన్నును కలెక్టరువద్ద 68 వ సెక్షనును ప్రకారము డిపాజటువుంచవచ్చును. ఇద్దరు లేక అంతకు పైబడిన జాయింటు ఆసాములకు పన్ను చెల్లించవలసినపుడును, ఆలాటిమనుష్యులందరియొక్క జాయింటు రశీదునుపొందుటకు రయితుకు వీలులేనప్పుడుకూడ కలెక్టరువద్ద పైకమును డిపాజటుచేయవచ్చును.

214 వ సెక్షనుయొక్క 3 వ సబ్ సెక్షనులో "ఏజెంటునునియమించునట్టి లేక వానికి అధికారమిచ్చునట్టి దస్తావేజుతప్ప, భూస్వామిచేవ్రాలు చేయవలయునని లేక సర్టిఫై చేయవలయునని ఈయాక్టుచే కోరబడిన ప్రతిదస్తావేజులోను, ఆవిషయమై వ్రాతమూలముగా అధికారమునుపొందిన భూస్వామియొక్క ఏజెంటుచేవ్రాలుచేయవచ్చును లేక సర్టిఫైచేయవచ్చును"

అనివున్నది. ఇందువలన "ఆవిషయమై వ్రాతమూలముగా అధికారమును పొందిన" భూస్వామి యొక్క ఏజెంటువలన సంతకము చేయబడిన రశీదు చట్టనిబంధనల ప్రకారము కావలసినదిగా వున్నది. ఈప్రకారము చేసినయెడల భూస్వామిని స్వయముగా రశీదును సంతకము చేయుమని నిర్బంధించకూడదు. మాటలమూలముగా పన్నును భూస్వామితరపున వసూలు చేయవలయునని అధికారమునుకలిగి నతనివలన యివ్వబడినరశీదు, రయితుయొక్క చట్టప్రకారము చెల్లించు జవాబుదారీకిచాలినదికాదను అర్థముకాదు. కాబట్టి రశీదులను యిచ్చుటకు గాను యివ్వబడు అధికారమును వ్రాతమూలముగానైనను నోటిమాటమూలముగానైనను వుండవచ్చునని అభిప్రాయము. (ఇ. లా. రి. 24 క. 169).

ఈసెక్షనులోని నిబంధనలున్ను, 214 వ సెక్షనుయొక్క 3 వ సబ్ సెక్షనుయొక్క నిబంధనలున్ను అంతరాయముకు సంమ్మందించిన నిబంధనకు భాదింపవు. ఉదాహరణము, భూస్వామియొక్క వాస్తవ్యమైన లేక వూహనుకలుగజేసెడు విచారణకులోబడి భూస్వామి తరపున పన్నును మామూలుగా పుచ్చుకుంటూ వుండునతనికి పన్ను చెల్లించినట్టు రయితు రుజువుపరచినయెడల. ఆలాటి మనుష్యుఁడు యిచ్చినరశీదు చెల్లదగిన చెల్లుచీటిగావుండును.

భూస్వామియొక్క ఏజెంటువలన సంతకము చేయబడిన రశీదులు యదార్థమైనదిగా చూపపడినయెడల, పన్ను చెల్లించినందుకు ప్రథమ సాక్ష్యముగా వుంటున్నదిగాని ముగింపు ఆయినసాక్ష్యముకాదు. (22 పి. రి. 489). రశీదువలన కలిగించబడిన వూహను తొలగించుటకు యెంతసాక్ష్యముకావలసినది ఆయాకేసుయొక్క సంగతులననుసరించి వుండును. ఉదాహరణము, భూస్వామియొక్క నవుకరిలో యింకను వుండు నతనివల్ల యివ్వబడిన రశీదువిషయమై రయితుయొక్క మిషను ఎదురువాదము చేయుటకు కావలసిన సాక్ష్యమునకంటె తక్కువసాక్ష్యము రశీదులో తారీఖులేనంతటను, భూస్వామి నవుకరిలోనుండితొలగించబడిన నవుకరువల్ల రశీదు సంతకముకాబడిన యెడల కావలసివుండును.

కాపువాండ్ల తరగతిలోవుండు రయితులు చాలామట్టుకు విద్య రానివారుగా వుండుట వలన, రసీదునుయిచ్చినట్టు చెప్పబడిన మనుష్యునియొక్క దస్తూరి (వ్రాత)విషయమైసాక్ష్యము దొరకనంతట ఆవితేబడిన స్థలమునుగురించి తృప్తి అయిన సమాచారము కావలయునని కోర్టువారు అభిప్రాయపడినారు. (7 పి. రి. 15). హాజరుచేయబడిన దస్తావేజులు యదార్థమైనదని వూహించుటకు కావలసినంతి రుజువు రయితుకనుపరచిన యెడల, వ్రాసిన తను బ్రతికివుండినప్పటికి అతనిని సాక్షిగా రయితువిచారించ నక్కరలేదు. (12 పి. రి. 30).

చెల్లించినసంగతియొక్క సాక్ష్యమును పొస్వకొనుటకు ముందు రశీదులయొక్క యదార్థము విషయమై సాక్ష్యముకావలయును (13 పి. రి. 462).

ప్రమాణిక మైన రసీదులోని విషయములు.

63. (1) పైకముచెల్లించెడి కాలమందు రసీదులో ఈ క్రింది వివరణములలో భూస్వామి ఉదాహరింపఁగలవి నమూదయి యుండవలయును, అవి యేవనఁగా,—

(a) చెల్లించువానియొక్కయు పుచ్చుకొను వానియొక్కయు పేళ్లు ;

(b) అధీనభూమి యే గ్రామమందున్నదో దాని పేరు ;

(c) చెల్లించిన మొత్తము ;

(d) ఏ యధీన భూమికిఁగాను పన్ను చెల్లింపఁబడెనో అ భూమియొక్క వివరము ;

(e) ఏ సంవత్సరమునకు ఏ వాయిదాకు పైకము జమ కట్టుకొనఁబడెనో ఆ సంవత్సరమును వాయిదాయును ;

(f) ఆ పైకము పూరాగా చెల్లించినట్లు ఎన్నఁబడినదియు లేక కొంత భాగముగా మాత్రమే చెల్లించినట్లు ఎన్నఁబడినదియు ;

(g) పన్ను చెల్లించిన తేది.

అయినను, లోకల్ గవర్నమెంటువారు, సామాన్యముగాఁగాని ఏదేని ఒక ప్రదేశమున కనిగాని లేక తరగతి సంగతుల కనిగాని, సవరించిన యొక నమూనాను అప్పుడప్పుడు నిర్ణయింప వచ్చును.

(2) ఈ సెక్షనులో కోరియుండు వివరములు ఒక రసీదులో సరిగా ఉండనియెడల, ఆ రసీదు ఏ తేదిని ఆ తేదివఱకును పన్ను బాకీలు అన్నియు పూర్తిగా చెల్లించినందుకు అది చెల్లుచీటిగా నున్నట్లు ఊహింపవచ్చును.

నోట్సు:—భూస్వామి అనుమాటకర్థము 3 (5)వ సెక్షనులో వుదహరించబడివున్నది.

అధీనభూమి	,,	3 (3)	,,	,,
పన్ను	,,	3 (11)	,,	,,

ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావెన్ససు టెనెన్సిఆక్టుయొక్క 108వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సిఆక్టుయొక్క 56 (3), (4) క్లాజులను అనుసరించియును వున్నది.

ఒప్పతగ్గరసీదులో వుండవలసిన విషయములను ఈ శెక్షనులో విహరించబడి వున్నవి. ఈ వివరములలో యేతారీఖునపన్నుకు రశీదుయిచ్చినది నమూదులేదుగాని, పన్ను చెల్లించిన తారీఖుమాత్రమున ముందువున్నది. 62 వ సెక్షనుప్రకారము పన్ను చెల్లించిన "వెంటనే" రశీదు యివ్వవలసినట్టు వుండుటవలన పన్ను చెల్లించిన తారీఖునురశీదు యిచ్చినతారీఖుగా భావించవలశి వుంటున్నది.

"చెల్లించెడికాలమందు ఉదహరింపగలవి" అనుటవలన, రెండవ సబ్ సెక్షనులోని వూహకు అవకాశమును యిచ్చుటకుముందు, పన్నుచెల్లించుకాలమందు అతనికి తెలిసినంత వరకు 1వ సబ్ సెక్షనులో వుదహరింపబడిన వివరములను రసీదులో వివరించుటకు భూస్వామి తప్పిపోయినట్లు కోర్టువారు తృప్తి చెందవలయును. అనేకులుజాయింటు భూస్వాములువుండి, వారిపైకి వొకరుమాత్రమే రశీదునుయిచ్చినయెడల, రెండవసబ్ సెక్షను ప్రకారము వూహకు యెడమిచ్చుటకుముందు ఆలాటి రశీదునుయిచ్చుటకు వ్రాతమూలముగాగాని లేక నోటిమాటల మూలముగాగాని, అతనికి అధికారముకలదా అనువిషయమై స్థిరముగా కోర్టువారు కనుక్కొనవలయును. (24 క. 169).

పాతచట్టము ప్రకారమువుండిన రశీదుపారము నమూనలోవుండవలసిన వివరములకంటె ఈ క్రొత్తఆక్టుప్రకారము యివ్వవలసిన నమూనలో కొన్నివివరములు హెచ్చుగావున్నవి.

(f) పద్దు చాలాముఖ్యమైనది. అది "పైకమువూరాగా చెల్లించబడినట్లు ఎన్నబడినదియు లేక కొంతభాగముగా మాత్రమే చెల్లించినట్లు ఎన్నబడినదియు" అనువివరమును తెలియపరచవలయును. ఈతపశీలు సరిగా రశీదులో వ్రాయనంతట పన్ను బాగీపూర్తిగా చెల్లించినట్టు వుహించవలసినదని రెండవసబ్ సెక్షనులోవున్నది. కాబట్టి యీవిషయమును, భూస్వామిజాగ్రతతో గమనించవలయును. పన్నుపైకి కొంతభాగమునకుమాత్రము యిచ్చినట్టు రశీదులోవుదహరించి పూర్తిపన్ను భర్తికాబడిన అప్పుడు రశీదుఅసందర్భముగా వుంటున్నది.

(e) వివరములో "ఏసంవత్సరమునకు ఏవాయిదాకు పైకమును జమకట్టుకోబడెనో ఆ సంవత్సరమును వాయిదాయును" అనివున్నది. చాల్తిసంవత్సరముగావుండిన వాయిదాలు నామూదుపరచడము బాగుగావుంటున్నది. అరియర్సుగా వుండినపుడు యావత్తు ఆఫసలి బాకీ క్రిందనేవుండవలయును. కాబట్టివాయిదాల తపశీలుయివ్వడముకు అనానుకూలముగావుండును. అయినను వాయిదాల తపశీల్లతోటి లెఖలనువుంచవలయునని వూహగా వున్నది.

ఈ సెక్షనుయొక్క 1 (e), (f), పద్దులు 64 వ సెక్షనుతో కలిపి చదువవలయును.

వాయిదాలకయి చెల్లించు పైకములనుజమ పెట్టుట.

64. (1) పన్నుకుగాను రయితు పైకము చెల్లించునపుడు, అతడు తాను ఆపైకమును ఏ సంవత్సరమునకు ఏ వాయిదాకు జమ పెట్టవలసినదిగా కోరుచున్నాడో .దానిని చెప్పవలయును ; అంతట ఆపైకమును అదేప్రకారమే జమపెట్టవలయును.

(2) అతడు అట్లు చెప్పనియెడల, ఆపైకమును, భూస్వామి యిష్టప్రకారముకాలావధీదాటనియే బాకీకిగానైనను జమపెట్టుకొనవచ్చును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) వ సెక్షనులో వుదహరించడమైనది.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 55 వ సెక్షనును అనుసరించియును నార్త్ వెస్టుప్రావిన్సెసు టెనెన్సిఆక్టుయొక్క 109వ సెక్షనును అనుసరించియును వున్నది.

ఈ సెక్షనువలన రయితు ఏసంవత్సరమునకు ఏవాయిదాకు చెల్లువేయవలయునని కోరుతాడో ఆ ప్రకారము భూస్వామితప్ప చెల్లువేయవలయునుగాని భూస్వామి యిష్టప్రకారము చెల్లుపెట్టకూడదు.

రయితు వాయిదాలు చెప్పకనే పైకము తెచ్చినయెడల కాలదోషముపట్టని యేబాకీకైనను జమకట్టవలయునుగాని కాలదోషముపట్టిన బాకీకి చెల్లుపెట్టకూడదు.

పన్నుబాకీని వ్యాజ్యముద్వారా వసూలుజేయుటకు కాలవిధి మూడుసంవత్సరములు. ఇదియనునది బాకీపడినతారీఖులగాయతు లెక్కించబడును. (షెడ్యూలు A భాగము నె. 8 రు చూడుము). పన్నుపలానా వాయిదాకు చెల్లువేయవలయునని, పన్నును చెల్లించుకాలమునందు రయితు తెలియచేయవలయును. ఆలాగు తెలియపరచుట స్పష్టముగావుండనక్కరలేదు గాని ఆయా సందర్భానుసారము వూహించవచ్చును. (13 క. 164). భూస్వామికిన్ని రయితుకున్ను వుండువొడంబడికప్రకారము, భూస్వామితరుపున గవర్నమెంటుకు సాలినా (ప్రతిసంవత్సరము) కొంతపైకమును రయితుచెల్లించినయెడల ప్రతిసంవత్సరము చెల్లించినమొత్తము ఆసంవత్సరపుపన్ను వుపయోగించబడదు. (11 క. వీ. నో. 939).

అనేక సంవత్సరములకు వుండురశీదులన్ను బట్టిన్ని ఆయారశీదులలో వుండుమొత్తములి యేసంవత్సరములకు చేరినది వివరములులేని సందర్భమునుబట్టిన్ని, యేరశీదులోనైనను వుదహరించబడిన మొత్తములు కొంతమట్టుకు ఆసంవత్సరమునకుగానున్ను కొంతమట్టుకు అంతకు పూర్వపు సంవత్సరములకుగానున్ను కోర్టువారు ఆయాకేసుయొక్క సందర్భమును అనుసరించి చెప్పవచ్చును. (24 క. 251).

ఒకనిర్ణయమైన వాయిదాకు తాను చెల్లించినాను మాటను అతను రుజువుపరచవలయును 7 క. 582.

పన్నునిమిత్తము చెల్లించబడి భూస్వామివలన పుచ్చుకొనబడిన పయికమును, అపుడు బాకీవుండు ఏవడ్డీకైనను వుపయోగించుటకు అతనికి అధికారములేదు. (11 క. వీ. నో. 110) (25 క. 575) ప్రతిసంవత్సరములో చెల్లించబడుమొత్తము చాల్తి (కరెంటు) సంవత్సరమునకని వూహించవలయును. హెచ్చుగా చెల్లించబడినపుడు ఆమొత్తములుగలించిన సంవత్సరములకు గాను అనుకొనవలయునుగాని రాబోవు సంవత్సరములకని వూహించకూడదు. (వీ. రి. 1864. ఆక్టు 10. రూలింగులు 14).

చెల్లించబడినపన్నును ఏసంవత్సరమునకును వాయిదాకును జమపెట్టవలయునని సదరు రయితుకోరెనో ఆసంవత్సరమునకును వాయిదాకును జమపెట్టుటకు భూస్వామితగిన కార

రణములేకుండ నిరాకరించినయెడల కంపెన్‌శేషన్ (ప్రతీకారము) నిమిత్తము వ్యాజ్యమును 65 వ సెక్షనుప్రకారము తేవచ్చును.

సాధారణముగా ఒకనికి మరియొకడు అనేకబాకీలు యివ్వవలసినదిగా వున్న యెడల బాకీనిచెల్లించునతను తానుచెల్లించుబాకీని తనయిష్టప్రకారము చెల్లువెయ్యమని చెప్పవచ్చును. అలాటివివరణ ప్రత్యక్షముగా వుండనక్కరలేదు. ఆయాసందర్భానుసారము దీనిని వూహించవచ్చును. (ఇ. లా. రి. 13 క. 164) ఈనిబంధన ఇండియన్ కంట్రాక్టు ఆక్టుయొక్క 59, 60 సెక్షనులను అనుసరించివున్నది. అందులసారాంశముయేమనగా, ఒక బాకీదారు తనకు ఋణమియిచ్చినతనికి అనేకబాకీలువుండి బాకీదారుపైకము చెల్లించుటకు వచ్చిన యెడల ఏబాకీకి సదరు మొత్తమును చెల్లువేయవలయునో దానిని బాకీదారు చెప్పవచ్చును, బాకీదారుడు ఆప్రకారముచెప్పనంతట, అప్పిచ్చినవాడు తనకు న్యాయముగా అతను బాకీవుండు యేబాకీకైనను, అలాటిబాకీకాలదోషముపట్టినను, అటులేక పోయినను, చెల్లువేయవచ్చును. ఈసెక్షనులో స్వల్పమారుబాటుచేయబడివున్నది. ఏసంవత్సరము, ఏవాయిదాకు చెల్లువేయవలయుననే సంగతిని రయితు తెలియపరచనంతట కాలదోషము పట్టని యేబాకీకైనను చెల్లువేయవలయునని ఈసెక్షనులో యేర్పాటుచేయబడివున్నది.

ఈ దేశముయొక్క కొన్నిప్రదేశములలో ఆమలు జరుగుతుండు అనగా, రశీదులలో ఆమలు జరుగుతుండు అనగా, రశీదులలో యేసంవత్సరమునకు యేకిస్తివాయిదాకు ఒకానొక మొత్తమును జమకట్టిన వివరము రశీదులలో కనుపరచకుండ బకాయికున్ను, చాల్తిడిమ్యాండుకు మాత్రము జమకట్టినట్టు తెలియపరుచు వాడుకను అప్పటకు ఈ అధ్యాయములోని 62 మొదలు 67 వ సెక్షన్లను యేర్పాటుచేసినారు. పైచెప్పిన వాడుకవలన, భూస్వామియొక్క లెక్కలలో ఏదైన నొకానొక కాలమపుడు రయితు చెల్లించవలశిన పన్ను యేస్థితిలో వుండినది తెలిసికొనుటకు వీలులేక వుండెను.

రయితు ప్రవేశము పుచుకొనువరకు 65 వ సెక్షను నిష్ఫలమైనది.

రయితు జమకట్టవలయునని చెప్పేడి సంవత్సరము విషయమై భూస్వామివొప్పకొనిన యెడల ఆప్రకారము చెల్లువేయ వలయును. తెచ్చిన పైకమును అలాగు జమకట్టుకొనుటకు భూస్వామి యిష్టపడని యెడల 68 లగాయితు 72 సెక్షనులప్రకారము ధరావతుగా వుంచవచ్చును. ఒకానొక సంవత్సరములో. ఆసంవత్సరమునకు చెల్లించబడిన పన్ను అని రుజువు లేక జనరల్‌గా చెల్లించబడిన మొత్తము భూస్వామియొక్క ఇష్టానుసారము పాతసంవత్సరముల(అరియర్సు)బాకీలకుగాను జమకట్టవచ్చును.1872వ సంవత్సరము ఇండియన్ కంట్రాక్టు ఆక్టుప్రకారమున్ను, ఇతరసాదారణ చట్టముల వల్లనున్ను ఋణగ్రస్థునివల్లగాని లేకయితర విషయములవల్లగాని, చెల్లించబడిన పైకము యేబాకీకి చెల్లుపెట్టవలసినందుకు వివరము తెలియరానంతట ఋణగ్రస్థుడు వాస్తవముగా బాకీవుండి అప్పులవానికి చెల్లించవలసిన యేబాకీకైనను అతని యిష్టానుసారము చెల్లుపెట్టవచ్చును. (ఇ. లా. రి. 26 క. 39 ప్రి. కౌన్సిల్; సం. క. ల. రి. 25 ఇం. అ. 179). పన్నుకుగాను చెల్లించినమొత్తములను దానిని చెల్లించి

పార్టీవిచక్షణగాచెప్పు సందర్భములోతప్ప తక్కిన కాలములందు మొదట పాతపన్నులకు చెల్లువేయవలయునుగాని, చాల్తిపన్నులకు జమకట్టకూడదు. (సె. రి. స్పెషల్ ఆక్టు X 134).

ఒకచెల్లును వొప్పతగినట్టు సార్థకముచేయుటకు అధికారము వ్యక్తముగాగాని లేదా గూఢముగాగాని వుండవచ్చును. వ్యక్తముగా వుండినయెడల అది వ్రాతమూలముగా గాని లేదా నోటిమాట మూలముగాగాని వుండవచ్చును. నడతవలన వూహించవచ్చును లేదా సందర్భానుసారము స్థిరపరచవచ్చును.

రసీదు ఇయ్యనందులకు (కాంపెన్సేషను) ప్రతీకారము.

65. రయితు చెల్లించినట్టియే పన్నుకైనను 62 వ 63 వ సెక్షనులయొక్క నిబంధనల ప్రకారము ఉన్న ఒకరసీదును అతనికి ఇచ్చుటకుగాని, చెల్లింపబడిన పన్నును ఏ సంవత్సరమునకును వాయిదాకును జమపెట్టవలయు నని సదరు రయితుకోరెనో ఆ సంవత్సరమునకును వాయిదాకును జమపెట్టుటకుగాని, భూస్వామి. తగిన హేతువులేకుండ, నిరాకరించిన యెడల, కలెక్టరు నెదుట వ్యాజ్యముతెచ్చి చెల్లింపబడిన పన్ను మొత్తమునకులేక కిమ్మతుకు ఇబ్బడికి మించకుండ (కాంపెన్సేషను) ప్రతీకారమును అతనివద్దనుండి రాబట్టుకొనుటకు సదరు రయితుకు హక్కుకలదు.

నోట్సు:—రయితు అనుమాటకర్థము 3 (15) వ సెక్షనును చూడవలయును.
పన్ను ,, 3 (11) ,, ,,
భూస్వామి ,, 3 (5) ,, ,,

ఈ సెక్షను రయితుకు చాలాస్వతంత్రమును కలుగజేయు చున్నది. చెల్లించిన పైకమునకు రయితుచెప్పే వాయిదాకు భూస్వామి రశీదును యివ్వవలయును. నాలుగు వాయిదాలు వుండునపుడు అతని అనుకూలమైన వాయిదాకు చెల్లించిన పైకమును జమకట్టుకో వలయునని చెప్పినపుడు ఆప్రకారము చెల్లుపెట్టుటకు భూస్వామిబద్ధుడుగా వుంటాడు. ఆప్రకారము చెల్లుపెట్టనంతట కలెక్టరువద్ద రయితుదావాతెచ్చి కంపెన్‌శేషన్ పొందుటకు హక్కును కలిగివున్నాడు. ఈలాటి పరతుపూర్వపు ఆక్టులో లేనందువలన బకాయిబాకీలకు రయితులు చెల్లించినపైకమును జమకట్టి కొందరు భూస్వాములు రయితులను పీడించు కొని తింటుండిరి. ఆపేపుకోవడము యిందువలన నిలకకావచ్చును. ఇందులో ఒకచిక్కు వున్నది. గొప్ప ఎస్టేట్లలో భూస్వామి యేగ్రామగ్రామములలోనువెళ్లి పన్ను వసూలుచేసి రసీదుయివ్వబోడు. అతని తాబేదార్లవల్ల వసూలిపనిచేయబడును. తాబేదార్లు సహజముగా సలీసుగా ప్రవర్తనచేయక పొరబాటుగాగాని లేదా బుద్ధి పూర్వముగాగాని రశీదులో రయితుచెప్పినప్రకారము వాయిదాకు చెల్లువ్రాయక వుండినయెడల అందుకుగాను భూస్వామివద్ద ప్రతీకారము నిమిత్తమువ్యాజ్యము తేవడమువల్ల భూస్వామికి చాలాయిబ్బందిని కలుగజేయును, రయితులలో సగముమంది పేచీ

కోరులుగా వుంటారు లేదా, పేచీకోరులయొక్క మాటనువిధిలేక అనుసరించ వలసినవారుగా వుంటారు. ఆలాటికేసులలో చాలాగా యీ సెక్షను భూస్వామిని బాధించును.

ఈ సెక్షనులో రయితుకు ''తగినకారణములేకుండా'' (1) రసీదును యివ్వకపోయిన యెడలగాని లేదా (2) చెల్లించబడినపన్ను ఏ సంవత్సరమునకును, వాయిదాకును జమపెట్ట వలయునని రయితుకోరెనో ఆప్రకారము జమపెట్టకపోయినయెడల భూస్వామికి ప్రతీకారము (కంపెన్ సేషన్) యిచ్చునటుల యేర్పాటుచేయబడి వున్నది.

''తగిన కారణము లేకుండ'' అనుటవలన ఆయా సందర్భముయొక్క స్థితులను అనుసరించి తీర్మానించ వలయును, అట్టి కారణములేనపుడు కలెక్టరునష్టములను తీర్పుచేయుటకు స్వతంత్రములేదు. మొత్తము విషయములోమాత్రము అతనికిస్వతంత్రము వున్నది. (18పి.8.25)

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 81 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 58 (1) సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావిన్ససు టెనెన్సి ఆక్టుయొక్క 110 వ సెక్షనును అనుసరించియును వున్నది.

రిజిష్టరుకాబడని రయితువద్దనుండి ఒక భూస్వామిపన్నును పుచ్చుకొని అతనిని రయితుగా వొప్పుకొనుచున్నాడు; తగిన కారణములేకుండ రశీదును అతనికియివ్వక తిరుగుబాటు చేసినయెడల ఈ సెక్షనులో నిర్ణయించబడిన శిక్షకు భూస్వామి పాత్రుడవు చున్నాడు. (1 క. పి. నో. 19).

ఇవ్వబడిన రశీదు 62, 63 సెక్షనులలోని నిబంధనల ప్రకారమువుండుటయేగాక 63వ సెక్షనుయొక్క (1) వ సబ్ సెక్షనులోనుండు వివరములను కలగివుండవలెను. పన్ను చెల్లించు కాలమందు భూస్వామివలన నమూదుపరచుటకు అనుకూలముగావుండు వివరములనుమాత్రమే అతను నమూదుపరచుటకు బద్ధుడుగా వుంటున్నాడు.

ఈసెక్షను ప్రకారము తేబడు వ్యాజ్యము మూడునెలల లోపల తేవలయును. పైకము చెల్లించిన తేదిమొదలు ఈకాలమును లెక్కించవలయును. (షెడ్యూలు, A భాగము. నెం 7రు).

అప్పీలు డిస్ట్రిక్టుకోర్టుకు చేయవలయును. (షెడ్యూలు, A భాగము నెం 7 రు).

చెల్లింప వలసిన స్థలము.

66. రయితు తన పన్నును ఈయాక్టు ననుసరించి ధరావతు చేయం గూడిన సంగతులలో తప్ప పైకమును భూస్వామి యొక్క గ్రామపు కచ్చేరియందైనను, లేక అధీనభూమి ఉండెడి గ్రామమునకు అయిదుమైళ్లకులోంగా నుండునట్టియు భూస్వామి అందుకని నేమించునట్టియు వేఱొక అనుకూలమైన స్థలమందైనను, చెల్లింప వలయును;

అయినను, లోకల్ గవర్నమెంటువారు నిర్ణయించునట్టి విధుల ననుసరించి రయితులు తమపన్నును పోస్టల్ మనియార్డర్ల ద్వారా భూస్వామికి చెల్లింప వచ్చును.

మఱియును, పన్ను ధాన్యరూపముగా చెల్లింపవలసి యుండునపుడు, అది యధీనభూమియుండు గ్రామములోని భూస్వామియొక్క కణిజమువద్దనయినను లేక గ్రామమునకు పదిమయిళ్లకు లోంగా భూస్వామి అందువిషయమై ఏర్పాటు చేయునటువంటి వేఱె కణిజమువద్ద నయినను ఒప్పగింప వలయును.

నోట్సు:—రయితు అనుమాటకర్థము	3 (15)	సెక్షనులో చూడవలయును.
పన్ను	,	3 (11)	,,
గ్రామము	,,	3 (19)	,,
అధీనభూమి	,,	3 (3)	,,

ఈ సెక్షనును బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 54 (2) వ సెక్షనుతో సంప్రతించ వలయును.

ఈ సెక్షనులో భూమియొక్కపన్నును రయితు ఎచ్చట చెల్లించవలసి నదిన్ని తెలియ పరచు చున్నది.

ఈ పన్నును రొక్కరూపముగా వుండు నెడల:—

(1) భూస్వామి యొక్క గ్రామపు కచ్చేరి యందైనను.

(2) అధీన భూమివుండెడి గ్రామమునకు అయిదు మైళ్లలోగా భూస్వామిపన్నువసూలికి నియమించు అనుకూలమైన స్థలమందైనను చెల్లించవలయును. మరియును,

(3) ఈ పన్నును పోస్టలుమణి ఆర్డరు ద్వారాకూడను పంపవచ్చును.

పన్ను ధాన్యరూపముగానుండునెడల, దానిని చెల్లించవలసినపుడు,

(1) అధీనభూమివుండు గ్రామములో కణిజమువద్దనయినను,

(2) అధీనభూమి వుండు గ్రామమునకు పదిమయిళ్లకులోగా భూస్వామి అందుకయి ఏర్పాటుచేయునటువంటి కణిజమువద్దనయినను, చెల్లించవలయును.

ద్రవ్యరూపముగాపన్నువుండి ఆయా గ్రామములో యెవరికైనను వసూలు చేయునటుల అధికారమును భూస్వామియివ్వనియెడల గాని అటుభూస్వామి వసూలికి తగు గ్రామమును గాని మనుష్యునిగాని నిర్ణయమైనఫాసలాలోగా యేర్పాటుచేయనియెడలగాని యేమి ఫలమైనదిన్ని ఈయాక్టులో తెలియపరచ లేదు,

పన్నువాయిదా ఏదినమందు చెల్లింపవలసియుండునో ఆదినమందు చెల్లింపబడనియెడల, అదిమరుసటిదినము పన్ను బాకీగా యేర్పడునని 60 వ సెక్షనులో చెప్పబడియున్నది. బాకీమీద, అది యేతేదిని బాకీయేర్పడినదో ఆతేదినుండి చెల్లింపబడువరకు నెలకు నూటికిఅర్థవంతున అసలుకువడ్డి కట్టబడునని 61 వ సెక్షనులో వున్నది. 66వ సెక్షనులోపన్ను చెల్లించుటకు గ్రామములోగాని లేదా అధీనభూమివుండుగ్రామమునకు అయిదుమయిళ్లలోగా భూస్వామి అందుకయి నియమించువేరొక అనుకూలమైనస్థలమందైనను పన్నురయితు చెల్లించవలయునని వున్నది. వాయిదాకాలమువరకు రయితుపైకము చెల్లించక వాయిదా ఆఖరురోజున నిర్ణయమైనస్థలనుందుపైకమును చెల్లించుటకు తెచ్చునపుడు భూస్వామియొక్క ఏజంటుపైకమును పుచ్చుకొనుటకు ఆస్థలమందు లేనపుడు రయితు అతనిని వెతుకుచుండవలయును. అలాటిసందర్భములో బాకీగాయేర్పడిన తర్వాత బాకీపన్నుమీద యేర్పడినవడ్డి యెవరు భరించవలసినదన్నితెలియదు. 66 వ సెక్షనుప్రకారము పైకము చెల్లించుస్థలమును నిర్ధారణచేయునంతట భూస్వామి ప్రతీకారము చెల్లించవలసినట్టు యేమియును లేదు. పోస్టలు మణిఆర్డరుద్వారా పైకము పంపబడినపుడు అందులఖర్చు యెవరుభరించవలసినది వివరములేదు. ధాన్యమూలముగా చెల్లించబడు పన్నును అధీనభూమివుండు గ్రామములో కణజము వుండినయెడల అక్కడచెల్లించవలయుననివున్నది. లేదా అధీనభూమి వుండుగ్రామమునకు 10 మైళ్లలోపుగావుండుగ్రామములోని కణజములో చెల్లించపవలయుననివున్నది. అలాగు కణజములను యేర్పాటుచేయక జమీన్దార్లు రైతులవద్దనే ధాన్యమునువుంచుకొమ్మనిన్ని వార్లకు (జమీన్దార్లకు) యిష్టమువచ్చి అడిగినపుడు చెల్లించవచ్చుననిన్ని భూస్వాములు ప్రోత్సాహపరచు వాడుకవున్నది. ఈ వాడుక రయితులమేలుకొరకుగాదు. అలాగు ఆచారమువుండినయెడల రయితులు దానినిమానుకొని యెప్పుడు చెల్లించవలసిన ధాన్యపు పన్నును అప్పుడే అనగా వాయిదాలప్రకారమే చెల్లించినయెడల వారు సుఖపడుటయేగాక ఈ అక్టుయొక్క వుద్దేశ్యమును క్రమముగాజరిపినవారలవుదురు.

బాకీదారు తానుబాకీవుండు దానిని తన ఋణముయిచ్చిన వానిని వెతుక్కొని, బాకీవుండుదానిని చెల్లించవలయునో అదేప్రకారము రయితు భూస్వామిని వెతుక్కొనివెళ్లి తాను బాకీవుండుపన్నును చెల్లించవలయును. భూస్వామికిగ్రామ ఆఫీసులేకపోయినప్పటికి, చెల్లించుకొనుటకు అనుకూలమైన స్థలమును యేర్పాటుచేయనప్పటికి, రయితు అతనివద్దకువెళ్లి బాకీవుండుపన్నును యివ్వవలయును. (4. క. వీ. నో. 324).

కలెక్టరు ఆఫీసులో యేకారణమువలన పైకమును దరావతుగావుంచవచ్చునో దానిని 68 వ సెక్షనులో చెప్పబడియున్నది.

పన్నును పుచ్చుకొనుటకు భూస్వామిగా అంగీకరింపఁబడినలేక నియమింపఁబడిన మనుష్యుని రసీదు యొక్క ఫలము.

67. భూస్వామికి పన్ను చేరవలసి యుండునెడల, పన్నును పుచ్చుకొనుటకుగాను 3 వ సెక్షనుయొక్క (5) వ సబ్ సెక్షనును బట్టి భూస్వామిగా అంగీకరింపఁబడిన లేక నియమింపఁబడిన మనుష్యుఁడు, ఆవిషయమై చెల్లింపఁబడిన యే పైకమునకుగానయినను ఇచ్చినరసీదు, ఆపన్ను చెల్లించివేయఁబడినదనుటకు చాలినంత రుజువుగా నుండును. పన్ను చెల్లింపవలసియుండు మనుష్యుఁడు, అట్లు అంగీకరింపఁబడిన లేక నియమింపఁబడిన మనుష్యుఁడు తెచ్చినదావాకు, పన్ను ఒక మూఁడవ మనుష్యునికి చేరవలసియున్నదని ఎదురువాదముచేయుటకు అతనికి హక్కు వుండదు. అయినను, ఈ సెక్షనులో నుండునదేదియును అట్లు అంగీకరింపబడిన లేక నియమింపఁబడిన భూస్వామిమీఁద అట్టి మూఁడవ మనుష్యునికిఁ గల యే పరిహారమునుగాని బాధింపదు.

నోట్సు:—భూస్వామియనుమాట కర్థము 3 (5) వ సెక్షనును చూడవలయును,
పన్ను ,, 3 (3) ,,

భూస్వామిగాని లేక అతనివలననియమింపబడినతనుగాని భూస్వామికి రయితు చెల్లించిన పన్నునకు రశీదును యివ్వవలయునని 62 సెక్షనులో చెప్పబడియున్నది. ఆరశీదులో వుదహరించినపన్నును చెల్లించినదనుటకు అది రుజువుగావుండును. బాకీనిమిత్తముభూస్వామిగాని లేక అతనివలన నియమింపబడినతడుగాని పన్ను చెల్లించవలసినతనిమీద దావా తెచ్చినపుడు ఆ పాటిపన్ను చెల్లించవలసినతను మూఁడవమనుష్యునికి సదరుమొత్తము చెల్లించవలసినదని వాదముచేసినయెడల అదిచెల్లదు.

62 వ సెక్షనుకు నోట్సుగావుదహరించిన 24 క. 169. ని చూడవలయును.

పన్నును ధరావతు ఉంచుట.

పన్నును ధరావతు ఉంచుటకు దరఖాస్తు.

68. (1) ఈక్రిందివిషయములో ఎందులోనయినను, పన్ను బాకీయుండి దానిని ద్రవ్యరూపముగా చెల్లింపవలసియున్నపుడు, అనఁగా—

(a) రయితు తాను బాకీగా నున్న పన్నుకుఁగాను పైకమును ఇయ్యవచ్చినపుడు భూస్వామి దానిని తీసికొనకగాని దానికి రసీదును ఇయ్యకగాని నిరాకరించినపుడు;

(b) ఆపన్ను ఇద్దఱికి లేక యెక్కువమంది మనుష్యులకు ఉమ్మడిగా చెల్లింపఁదగియుండి ఆపైకమునకు ఆ మనుష్యుల ఉమ్మడిరసీదును రయితు పొందఁజాలక యున్నపుడును, వారి తరఫున పన్నును పుచ్చుకొనుటకు ఏమనుష్యుఁడును అధికారము పొంది యుండనపుడును; లేక

(c) ఆ పన్నును వసూలుచేయుటకు హక్కు తనకున్నదని యిద్దఱు గాని యెక్కువమందిగాని ప్రత్యేకము ప్రత్యేకముగ అడుగునపుడు, లేక బాకీ యయినపన్నును పుచ్చుకొనుటకు ఎవనికి హక్కు ఉన్నదో దాని విషయమై రయితుకు వాస్తవమైన సందేహము కలుగునపుడు ;

అప్పుడు బాకీగానున్న ఆపన్నుమొత్తమును యావత్తు సదరుకలెక్టరు ఆఫీసులోఁగాని లోకల్ గవర్న్మెంటువారు నేమించునట్టి వేఱె ఆఫిసరు యొక్క ఆఫీసులోఁగాని ధరావతు ఉంచుటకు సెలవుకుఁగాను సదరు రయితు సదరు కలెక్టరుకుఁగాని ఆవేఱె ఆఫీసరుకుఁగాని ఒక వ్రాఁతమూలమైన దరఖాస్తును పెట్టుకొనవచ్చును.

(2) ఆదరఖాస్తులో అదియే కారణములమీఁద చేయబడినదో వాని వివరణము తెలిపి యుండవలయును. మఱియు చెల్లించెడి ఆ పైకమును పలానిపద్దుకు లేక పద్దులకు జమపెట్టవలయునని తెలుపవలయును ; అదిగాక దానిలో.—

సంగతి (a) లో, ఆ ధరావతు ఎవని లెక్కలో జమ వ్రాయవలెనో వాని పేరు తెలుపవలయును;

సంగతి (b) లో, ఎవరికి పన్ను బాకీగానున్నదో ఆమనుష్యులయొక్క లేక వారిలో ఎన్నిమందిని రయితు ఉదాహరింపఁగలిగి యుండునో అన్నిమందియొక్క పేళ్లు తెలుపవలయును; మఱియు

సంగతి (c) లో, పన్ను కడపట ఎవరికి చెల్లింపఁబడినదో ఆ మనుష్యుని లేక మనుష్యులయొక్కయు, ఇప్పుడు దాని అడుగునట్టి మనుష్యుని లేక మనుష్యులయొక్కయు, పేళ్లు, తెలుపవలయును.

(3) ఆదరఖాస్తు ప్లెయింటువలెనే చేవ్రాలు చేయఁబడి నిరూపింపఁబడవలయును, మఱియు దానితోఁగూడ కర్చులకుఁగాను లోకల్ గవర్న్మెంటువారు విధిద్వారా నిర్ణయించునట్టి పైకమును పంపవలయును.

నోట్సు:—రయితు అనుమాటకు అర్థము 3 (15) వ సెక్షన్‌లో చూడవలయును.

పన్ను	,,	3 (11)	,,
బాకీ	,,	(60)	,,
భూస్వామి	,,	3 (5)	,,

ఈ సెక్షనులో పన్నును ధరావతుగా వుంచుటకుగాను చేయుబడు దరఖాస్తువిషయమైన నిబంధనలను వివరించుచున్నది.

ఈ సెక్షను ద్రవ్యరూపముగా పన్ను చెల్లుతుండు సందర్భములో అన్వయించుచున్నది. పన్నును యే సందర్భములలో ధరావతుగా వుంచవలయును:—

(a) 1. రయితు తనబాకీపన్నును చెల్లించుటకు పైకమును యివ్వవచ్చినదును భూస్వామి తీసికొనక నిరాకరించిన యెడలను.

2. రయితు తనబాకీపన్నును చెల్లించుటకు పైకమునుయిచ్చి భూస్వామిని రసీదును యివ్వవలయుననికోరగా ఆప్రకారము అతనురసీదునుయివ్వక నిరాకరించినపుడును, లేక

(b) పన్ను ఇద్దరికిగాని లేక ఎక్కువమందికిగాని ఉమ్మడిగా చెల్లించవలసిన వుండి.

1. అటు పైకమును చెల్లించినందుకు అందరు ఉమ్మడి భూస్వాముల జాయింటు రశీదును పొందజాలక వుండునపుడు, లేక,

2. ఉమ్మడి భూస్వాముల తరుపున పన్నును పుచ్చుకొనుటకు యెవరును అధికారమును పొందనపుడు, లేక.

(c) 1. ఇద్దరు మనుష్యులుగాని అంతకు ఎక్కువమందిగా పన్నును తానువసూలు చేసుకొనుటకు హక్కువున్నదని ప్రతేక ప్రత్యేకముగ అడుగునపుడు, లేక,

2. బాకీవుండు పైకమును పుచ్చుకొనుటకు హక్కుకలిగిన మనుష్యునివిషయమై రయితుకు సందేహము వుండునపుడును.

పన్నును. 1. కలెక్టరు ఆఫీసులోగాని.

2. లోకల్ గవర్న్మెంటువారు నియమించు వేరే ఆఫీసరుయొక్క ఆఫీసులోగాని.

ధరావతుగా వుంచుటకు పైరెండు ఆఫీసర్లలోయెవరికి దరఖాస్తుచేయవలయునని ఉత్తరువులువున్నవో ఆ ఆఫీసరుకు దర్ఖాస్తుచేయవలయును.

ఈదరఖాస్తు వ్రాతమూలముగా వుండవలయును.

ఈధరఖాస్తులో పైకారణములలో దేనినసుసరించి ధరావతుగా వుంచతలచినది ఆకారణమును వ్రాయవలయును.

ధరావతుగా వుంచవలయునని కోరిన మొత్తము యేపద్దుజమకు తేవలయునో ఆవివరము కూడ ఆ దరఖాస్తులో వుండవలయును.

(a) అను సబ్ క్లాజు ప్రకారముండు నపుడు యెవరి లెఖకు సదరు ధరావతు జమకు తేవలయునో ఆతని పేరు వ్రాయువలయును.

(b) పన్ను యిద్దరికి లేక అంతకు యెక్కువమందికి ఉమ్మడిగా చెల్లించవలసిన సందర్భములో ఎవరిపన్ను బాకీగా నున్నదో వారియొక్క లేక వారిలో ఎందరిని రయితువుదహరింప గలిగివుండునో వారందరి పేర్లను తెలుపవలయును.

(c) పన్ను వసూలు చేయుటకు హక్కుతమకున్నదని కొందరు వేర్వేరుగా అడుగుచున్నపుడు లేక యెవరికి చెల్లించవలసినది రయితుకు సందేహము వుండునపుడు దరఖాస్తులో కడపటయెవరికి చెల్లింపబడినదో వారి పేర్లున్ను ఇపుడుపన్నును అడుగునట్టి ఆసాములపేర్లున్ను నమూదు పరచవలయును.

ఈ దరఖాస్తు ప్లెయింటువలె సంతకముచేసి వెరిఫై చేయువలయును. ఈదరఖాస్తు కోటి ఆయాపార్టీలకు నోటీసులు జారిచేయగలందులకు కర్చులను గవర్నమెంటువారి వుత్తరవుల ప్రకారము డిపాజటు చేయువలయును.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 61వ సెక్షనును అనుసరించిన్ని, నార్త్ వెస్టు ప్రావెన్ససు టెనెన్సిఆక్టుయొక్క 111, 112 సెక్షనులను అనుసరించియును వున్నది.

ఈ సెక్షను ప్రకారముచేయబడిన దరఖాస్తును పార్టీకి నోటీసు నమూలముగా తెలియపరచనిది ఫైసలు చేయువచ్చును. (192 వ సెక్షనుయొక్క (b) క్లాజును చూడవలయును).

పన్ను ద్రవ్యరూపముగాను, ధాన్యరూపముగాను చెల్లించబడు సందర్భములో, ద్రవ్యరూపముగా చెల్లించతగ్గపన్నును మాత్రమే ధరావతుగా రయితువుంచ వచ్చునా అనువిషయమై సందేహము వున్నది. బాకీపడిన పన్నును మాత్రమే ధరావతుగా వుంచవచ్చును. (29 క. 283).

పన్ను టెండరు చేయబడి దానిని పుచ్చుకొనక తిరుగబాటు జరిగినపుడు రయితుపన్నును ధరావతుగా వుంచవచ్చును లేక వుంచకపోనువచ్చును. కలెక్టరువద్ద డిపాజటు చేయకపోయినను చెల్లతగినట్టు (పన్ను) టెండరు చేసినయెడల ఆమొత్తము వసూలికి తెచ్చిన వ్యాజ్యములో ఆటు చెల్లించకపోయినందుకు యివ్వవలశిన వడ్డికిన్ని ఖర్చులకున్ను తేబడుదావాకు అడ్డుగా వుండును. (4 క. 572). చెల్లతగిన టెండరు మంచిదని వప్పుకొనబడినపుడు, 61 వ సెక్షనుననుసరించి లెక్కించవలశివుండు వడ్డి ఆఘటుకుగాను కలెక్టరువద్ద టెండరు అయినవెంటనే పన్నును ధరావతుగా వుంచుట రయితుకు జరూరువుండదు. (35 క. 34 ఫుల్ బెంచి).

టెండరు చేయుటకు ముఖ్యమైనవి.

(1) ఆ టెండరులో షరతులు యేమియును వుండకూడదు.

(2) ఏ మనుష్యునకైతే టెండరు చేయనుద్దేశించ బడినదో ఆతను వ్యక్తముగాగాని ముఖావముగాగాని పైకమును హాజరుపరచుట జరూరులేదని చెప్పినపుడు తప్ప తక్కినపుడంతయు పైకమును ప్రత్యక్షముగా హాజరుపరచ వలయును;

(3)]అటు టెండరుచేయడము క్రమమైనస్థలమందును, కాలమందునుజరుగవలయును.

(4) ఆసామ్మును పుచ్చుకొనుటకు అధికారమును కలిగిన తనికి చెల్లించవలయును. రయితు పన్నును టెండరు చేసినది సరిగావుండగలందులకు దానిని సరియైన స్థలమునందును, ఆపన్నును పుచ్చుకొనుటకు అధికారముకలిగి నతనివద్దను తేవలయును. (10 వీ. రి. 101).

క్లాజు (a) భూస్వామియొక్క తిరుగబాటుకు అన్వయించినప్పటికి టెండరు నేరుగా అతనికే చేయవలయునను జరూరు లేదు. ఈవిషయము 67 వ సెక్షనువలన తెలియవచ్చును.

"అపుడు బాకీగావున్న ఆపన్నుమొత్తము యావత్తు" అనుటవలన బాకీదారు యివ్వవలసిన పన్ను పూరా మొత్తము యెంతైనది యోచించవలయును. డిపాజటు (ధరావతు) చేసి రసీదుయిచ్చినపిమ్మట, రయితువిషయములో కలెక్టరుగావున్నాడు. భూస్వామిచేసిన దరఖాస్తు మీద పైకమును అతనికి వాపసుచేయకూడదు. (15 క. 166). ధరావతు రయితు చేయకపోయినను, అతనివలన అధీనభూమిని ట్రాన్సుఫరుపొంది నతను రయితుకుగాను అటుచేసిన యెడల అదిచెల్లును. (25 క. 289).

ఈ సెక్షనుననుసరించి వుంచబడిన ధరావతుచెల్లు చీటివలె అమలువుండును, పన్ను వ్యాజ్యములో డిఫెన్సులో ఈలాటి డిపాజటు (ధరావతును) రుజువుపరచిన యెడల వ్యాజ్యమును తోసివెయ్యవలయును. (21 క. 680).

భూస్వామికి బాకీవుండు పన్నును ధరావతుగా మామూలుగావుంచు నతని పేర నేవుంచు రయితులు జాయింటుగా వుంచుట నోటీసుగాని, వుత్తరువుగాని వచ్చువరకు ఆభూస్వామి పేరటను మరియొకని పేరటను జాయింటుగా ధరావతువుంచకూడదు. (24 వీ. రి. 128).

ప్లెయింటు యేప్రకారము సంతకముచే నిరూపింపబడవలసినందుకు సివిల్ ప్రొశీడ్యురికోడ్డుయొక్క 52 వ సెక్షనును చూడవలయును.

పన్ను బాకీపడిన తేది మొదలు ఆరునెలలోపల ఈ సెక్షను ప్రకారము దరఖాస్తు చేయువలయును. డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలుచేయువలయును. (షెడ్యూలు, B భాగము, నెం 11రు).

అనేక భూస్వాములువుండినపుడు ధరావతు నోటీసు అందరికి అందచేయువలయునని తీర్పుకాబడినది. సరిభాగపు భూస్వాములు జాయింటుగాను, వేర్వేరుగాను పన్నుకు బాధ్యులుగావుండుటవలన ఒకరికి నోటీసు జారీకాబడిన యెడల, 1877వ సంవత్సరపు నెం 15 రు కాలనిర్ణయపు ఆక్టులో నిర్ణయించబడిన కాలావధిని ఈ ఆక్టుయొక్క షెడ్యూలు B భాగము నెం 11 రు లో వుండు ఆరు నెలల స్పెషెల్ కాలముకు తగ్గించుటకు చాలినంత ఆధారము వుండదు.

పన్ను మొత్తమునుగురించి తగాయిదావుండునపుడు భూస్వామి పన్నును పుచ్చుకొనుటకు తిరుగబాటుచేసినయెడలగాని, యేజెంటుగా యెవరికైనా వొకమనుష్యుని నియామకము విషయమై జాయింటు భూస్వాములలో తగాయిదాలుపడునపుడుగాని మరి యితరతరహా కారణములవలనగాని పన్ను చెల్లింపబడకపోయిన కేసులకు ఈ సెక్షను అన్వయించుచున్నది. ఒకే

భూస్వామి జబ్బుపడడమువలనగాని లేదా గ్రామమునుండి గైరుహాజరైనప్పుడు పన్నునుపుచ్చుకొనుటకు శక్తిలేకవుండు కేసును చేర్చుకొనుటకు అనుకూలమైనంత విస్తారముగా లేదు. పన్ను యొచ్చట చెల్లించవలసినది 66 సెక్షనులో వుదహరించబడివున్నది.

ఈ అక్టుయొక్క 69 (2) సెక్షనువలన కలెక్టరువద్ద ధరావతువుంచినందువలనరయితు ఆతనిభూస్వామికి చెల్లించిన పన్నువలె భావించబడును. చెల్లించక తప్పిపోయినందుకున్ను తర్వాత యెప్పుడైనను భూస్వామివలన రయితుమీద తేబడు దావాలో కోర్టుఖర్చులనుండియు నష్టములనుండియు తొలగించును, రయితుయొక్క దరఖాస్తును పట్టుటకు కలెక్టరుకు తగిన కారణము వున్నట్టు తెలియవలయును. [69 (1) సెక్షనును చూడవలయును]. స్పష్టమైన కేసు యేర్పడువరకు ఈ సెక్షను ప్రకారము అములుజరుపకూడదు, భూస్వామియొక్కయు, రయితుయొక్కయు హక్కులను అనుకూలములను కాపాడుటకుగాను ఈ సెక్షను నిర్మింపబడినది. ఈ సెక్షనులో యివ్వబడిన స్వతంత్రము తప్పుగా ప్రయోగము చేసినయెడల అంత్యములేని విరోధమునకు, వ్యాజ్యకారణమునకు చాలా అనానుకూలమునకు కారణమవును. వాయిదా పైకమును పుచ్చుకొనుటకు భూస్వామి తిరుగుబాటు చేసినతర్వాత ఆరునెలలలోగా రయితు ధరావతు వుంచను దరఖాస్తు చేయవలయును.

లోకల్ గవర్న్మెంటువారు నిర్ణయించునట్టి పైకమును కర్చులనిమిత్తము పంపవలయునని వున్నది. ఈ సెక్షనుప్రకారము దాఖలుచేయుబడు దరఖాస్తుకు క్రమమైనస్టాంపు అంటించవలయును. సివిల్ కోర్టులోగాని రివిన్యూకోర్టులోగాని కలెక్టరువద్దగాని లేక కలెక్టరుసమాన హోదా కలిగిన లేక అతనితాబేగా వుండురివిన్యూ ఆఫీసరు వద్దగాని పన్నునుగాని రెవిన్యూను గానిధరావతుగావుంచుటకు చేయుబడుదరఖాస్తుకు 1870వ. సం. సె 7రు. కోర్టుఫీజు ఆక్టుయొక్క II. షెడ్యూలు 1 (b) ఆర్టికలు ప్రకారము యెనిమిది అణాలు కోర్టు ఫీజుస్టాంపు అంటించవలయును.

పన్నునుపుచ్చుకొనుటకు క్రమమయినఅధికారమును పొందినతనికి దానిని (పన్నును) రయితు క్రమముగా టెండరుచేసినయెడలనున్ను దానిని పుచ్చుకొనుటకు ఆమనుష్యుడు తిరుగబాటుచేసినయెడలనున్ను ఈ సెక్షనుప్రకారము కలెక్టరువద్ద పన్నునుధరావతుగానుంచను కారణమవును. రయితుగాని అతనియొక్క అధికారమునుపొందిన యేజంటుగానిగాక యితరమనుష్యునివద్దనుండిపన్నును తీసుకొనక తిరుగబాటు చేయుటకు భూస్వామికి న్యాయముగావుండును. అధికారము లేనిమనుష్యునిద్వారా అధికారము లేని స్థలములో రయితు పన్నును టెండరుచేసినయెడల, భూస్వామి న్యాయముగానే పన్నును పుచ్చుకొనుటకు తిరుగబాట చేసినాడని తీరు. చెప్పినారు. (8 వీ. రి. 138). ఇదే ప్రకారమే న్యాయమైన చెల్లదగిన టెండరుగా వుండు నట్లు చేయగలందులకు సరియైనస్థలములో సరియైన అధికారముగల మనుష్యునకు పన్నును పుచ్చుకొనగలందులకు రయితు టెండరుచేయవలయునని 16 వీ. రి. 79లో తీర్పు చెప్పబడినది.

బాకీపడుటకు పూర్వముభూస్వామికి యిచ్చుటకు తెచ్చిన పన్నును కలెక్టరుడిపాజటు చేయుటకు వుత్తరువు యిచ్చినయెడలఅది వొప్పతగినదిగావుండదు. బాకీ పడుటకుపూర్వము

పన్నును పుచ్చుకొనుటకు భూస్వామిచట్టప్రకారము బద్ధుడు కాడు. ఆలాగుబాకీ అవుటకు పూర్వము పన్నునుడిపాజటు చేసినయెడల, ఆలాటిదరఖాస్తును కలెక్టరుతోసివేయవచ్చును. ఏమనగా ఈ సెక్షనులోడిపాజటులోవుంచను వుద్దేశించబడి అనుమతియివ్వబడిన పన్ను బాకీపడిన పన్నుగాని. బాకీగాయేర్పడని పన్నుకాదు.

69. (1) కలెక్టరుగాని పైకడపటి సెక్షనునుబట్టి యెవరికి దరఖాస్తు చేసికొనఁబడునో అట్టి వేఱే ఆఫీసరుకుఁగాని దరఖాస్తుదారుఁడు ఆసెక్షనును అనుసరించి పన్నును ధరావతుగా ఉంచుటకు హక్కు కలిగియున్నట్లు అగపడిన పక్షమున, అతడు ఆమొత్తమును పుచ్చుకొని దానికి ఒక రసీదు ఇయ్యవలయును.

రెవిన్యూ ఆఫీసులో ధరావతుగా ఉంచి నందుకు రసీదు సరియైన చెల్లుచీటీ అగుట.

(2) పైని చెప్పినట్లు ధరావతుగా ఉంచినట్టి పన్ను మొత్తమునకు, ఈ సెక్షనునుబట్టి యియ్యఁబడిన రసీదు చెల్లుచీటిగానుండి—

పైకడపటి సెక్షనుయొక్క (a) సంగతిలో, ఆధరావతు ఎవనిలెక్కలో జమవ్రాయఁబడవలయునని దరఖాస్తులో ఉదాహరింపఁబడియున్నదో ఆమనుష్యుఁడు,

ఆ సెక్షనుయొక్క (b) సంగతిలో, ఎవరికి ఆ పన్ను బాకీగానున్నదో ఆమనుష్యులు, మఱియు

ఆ సెక్షనుయొక్క(c)సంగతిలో, ఆపన్ను పుచ్చుకొనుటకుహక్కు కలిగిన మనుష్యుఁడు, ఆపన్ను మొత్తమును పుచ్చుకొనిన ఎట్లో ఆ విధమునను అంతవఱకును చెల్లును.

నోట్సు:— ఈ సెక్షనులో ధరావతువుంచినందుకు కలెక్టరుగాని లేక 68 వ సెక్షనులో వుదహరించిన వేరే ఆఫీసరుగాని దరఖాస్తుదారు ధరావతువుంచుటకు హక్కువున్నదా అను విషయమై తృప్తిచెందవలయును, అటుతృప్తిచెందినయెడల ఆమొత్తమును పుచ్చుకొని అందుకురసీదును యివ్వవలయును, ఈ ప్రకారము యియ్యబడిన రసీదు చెల్లు చీటిగావుండి 68 వ సెక్షనులోని (a) (b) (c) క్లాజులలో క్రమమైనవారికి చెల్లించి వారు రసీదు వ్రాసియిచ్చినయెడల యేలాగుననుండునో అదే ప్రకారము చెల్లును.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 62 వ సెక్షనులోను నార్త్ వెస్టు ప్రావింసుసు టెనెన్సి ఆక్టుయొక్క 113, 114 సెక్షన్లలోను సంప్రతించవలయును. 68 వ సెక్షనుప్రకారము చేయుబడిన డిపాజటు చెల్లుగా వుపయోగించుచున్నది. పన్ను వ్యాజ్యములో డిఫెన్సుగా రుజువుపరచబడినపుడు వ్యాజ్యమును తోసివేయవలయును, (21 క. 680).

పన్నును పుచ్చుకొనుటకు యెవరు హక్కుదారుడని రయితు సద్భావంతోటి సందేహమును కలిగి పనున్న ధరావతుగా వుంచినయెడల, అలాటిధరావతు చెల్లుబడియేర్పడిపన్నుకు గాను తేబడువ్యాజ్యములో మంచివాదముగా యేర్పడుచున్నది. (ఇ. లా. రి. 21 క. 680).

బాకీపడినపన్నుమాత్రమే ధరావతుగావుంచవచ్చును. (6 వి. రి. ఆక్టు 10, రూలింగులు 99). ఈ నిబంధన పాతబెంగాల్ టెనెన్సిఆక్టులోవున్నది. అయిననుదీనిని ప్రస్తుతపు బెంగాల్ టెనెన్సిఆక్టుకుకూడ అన్వయముచేసికొనవచ్చును. (ఇ. లా. రి. 25 క. 289).

రిజష్టరుకాబడినరయితే ధరావతువుంచవలసిన జరూరులేదు. అధీనభూమిని ట్రాన్సుఫరుపొంది వతను రయితుతరఫునచేసినపన్ను ధరావతు చెల్లతగ్గదిగా తీర్పుకాబడినది. (ఇ. లా. రి. 25 క. 289). రయితు ఖుద్దునసే ధరావతు దరఖాస్తుచేయవలయుననిచట్టములోలేదు.

దరావతువిషయమైన బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 61, 62, 63, 64, సెక్షనులను గురించి కలకత్తాహైకోర్టువారు వివరించిన నిబంధనలను ఈక్రింద వుదహరించడమైనది. ఈ మదరాసు యెస్టేటులాండు ఆక్టుయొక్క 68, 69, 70, 71, 72 సెక్షనులుపై బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 61, 62, 63, 64 సెక్షనులను అనుసరించివున్నది. ఇందులో మదరాసు యెస్టేటు లాండు ఆక్టుయొక్క సెక్షనులనువుదాహరించడమైనది.

పన్నుధరావతుగావుంచుటకు అనుమతినికోరుతూ కలెక్టరుకు రయితుయేసందర్భములో దరఖాస్తును చేయవలసినదిన్ని, ఆ అర్జిలోవుండవలసిన వివరములనుకూడ 61 వ సెక్షనులో వివరించబడివున్నది. దరఖాస్తుదారు ధరావతువుంచుటకు హక్కుకలిగిన వాడుగా వుండునట్టుల కలెక్టరుకు కనుపడినయెడల అతనుపన్నునుపుచ్చుకొని రశీదునుయివ్వవలయునని 69 వ సెక్షనులో వుదహరించబడివున్నది. ఈ రెండుసెక్షనుల యోచించగా నిరూపింపబడిన (వెరిఫైచేయబడిన) దరఖాస్తును కలెక్టరుకు యిచ్చినయెడలను, 61వ సెక్షనుప్రకారము దరఖాస్తు చేయుటకుతగిన కారణములను చూపెట్టబడినయెడలను, అందులోవుండవలసిన వివరములు కూడ వుండినయెడలను, పన్నుపుచ్చుకొని, రయితుకురశీదును యిచ్చుటకుకలెక్టరు బద్ధుడుగావున్నాడు. ఈలాటితరుణములోగాని, తర్వాతయేపుడేగాని ధరావతునువుంచుటకు రయితుకు హక్కువున్నట్టు చట్టప్రకారముచాలినంత కారణములువున్నవాఅని కలెక్టరు జ్యూడిషియల్ విచారణ చేయుటకు అధికారము లేదు. పైకమును పుచ్చుకొనిన పిమ్మట కలెక్టరులేక యితర ఆఫీసరుయొక్క ఆఫీసులో 70వ. సెక్షనుప్రకారము ఒకప్రకటనను అంటించవలయును, ధరావతుగా వుంచబడినసొమ్ము 15 రోజులలోపల యిచ్చివేయబడనంతట పైధరావతువచ్చినట్లు జమీన్దారుకు(భూస్వామికి)నోటీసును జారీచేయవలయును. ధరావతుగా వుంచబడినసొమ్మును పుచ్చుకొనుటకు అతనికియిష్టమువుండినయెడల జమీన్దారు 71వ. సెక్షనుప్రకారము దరఖాస్తు చేయవచ్చును.

ఈధరావతువిషయమై జ్యూడిషియల్ విచారణచేయువిషయములో యేలాటిసాధనములుగాని కలెక్టరుకుయివ్వబడలేదు. మరియును, జమీన్దారువచ్చి ఈవిషయమై అతనికి వుండుహంగాములను చెప్పుకొనుటకు యేలాటినిబంధనలున్ను యీయాక్టులోలేవు.

ధరావతు తీసికొన్నట్లు ప్రకటన.

70. (1) ఆ ధరావతును తీసికొన్న కలెక్టరుగాని వేరే ఆఫీసరుగాని దానిని పుచ్చుకొన్న దానిగురించి ఒక ప్రకటనను ముఖ్యమయిన విషయము లన్నిటిని అందులో వివరించి తన ఆఫీసులో వెల్లడియయిన స్థలమందు ఆ డిస్ట్రిక్టుయొక్క దేశభాషలో వెంటనే అంటింపించవలయును.

(2) ఏతేదిని అట్టి ప్రకటన అంటింపఁబడినదో దానివెంబడి పదునేనుదినముల కాలములోఁగా దీనివెంబడి తర్వాత సెక్షనును అనుసరించి ధరావతుమొత్తమును ఇచ్చివేయని పక్షమున సదరు కలెక్టరుగాని వేరే ఆఫీసరుగాని వెంటనే,—

68 వ సెక్షనుయొక్క (a) సంగతిలో, ఆ ధరావతు ఎవని పేర జమ వ్రాయవలయునని దరఖాస్తులో నుదాహరింపఁబడినదో ఆ మనుష్యునకు ఆ ధరావతు పుచ్చుకొన్నట్లు నోటీసును జారీచేయించ వలయును;

ఆ సెక్షనుయొక్క (b) సంగతిలో, ధరావతు పుచ్చుకొన్నట్లు ఒక నోటీసు, భూస్వామియొక్క గ్రామపు ఆఫీసునందు లేక వాసస్థలమందును, మఱియు ఏగ్రామములో ఆ యధీనభూమి యున్నదో అందులో వెల్లడియైన ఒక స్థలమందును దానిని తగిలింపించవలయును; మఱియు

ఆ సెక్షనుయొక్క (c) సంగతిలో, ఎవరికి ధరావతుకు దావాకలదని లేక ఆ ధరావతును పుచ్చుకొనుటకు హక్కు కలదని కలెక్టరు లేక వేరే ఆఫీసరు నమ్మటకు కారణ మున్నదో అట్టి ప్రతి మనుష్యునకు అదేవిధమగు నోటీసును జారీ చేయించవలయును.

నోట్సు:—భూస్వామి యనుమాటకర్థము	3	(5)	వ సెక్షనులో	యివ్వబడివున్నది.
గ్రామము	,,	3	(19)	,,
అధీనభూమి	,,	3	(8)	,,

ఈ సెక్షనులో ధరావతు కలెక్టరుగాని లేక 68వ. సెక్షనులో వుదహరించిన ఆఫీసరుగాని పుచ్చుకొనినతిరువాత జరిగించవలసినచర్యను వివరించబడివున్నది. ధరావతును తీసికొనినవెంటనే ఒకప్రకటనను జారీచేయవలయును. (1)ఇది ఆడిస్ట్రిక్టుయొక్క దేశభాషయందుండవలయును. (2)ఈ ప్రకటనలో దరఖాస్తులోనుండుముఖ్యమైన విషయములనన్నిటిని

వమూదుపరచవలయును. (3) దీనిని కలెక్టరుయొక్క లేక 68వ. సెక్షనులో పుదహరించబడిన వేరే ఆఫీసరుయొక్క ఆఫీసులో వెల్లడిఅయిన స్థలములో అంటించవలయును.

ఈ సెక్షనుకు వెంబడి తర్వాత సెక్షనుఅనగా 71 సెక్షనులో ఇందులో ధరావతుచెల్లించుటలేకమరల వాఫసుచేయుటవిషయమైన నిబంధవలువున్నవి). చెప్పబడినప్రకారముధరావతుప్రకటన అంటించిన తేదిమొదలు 15 దినములలో వాఫసుచేయవంతట కలెక్టరుగాని 68వ సెక్షనుప్రకారము నియమింపబడిన ఆఫీసరుగాని:—

68 (a) సెక్షనుప్రకారము ధరావతువుంచబడినయెడల, ఆధరావతుయెవరికివాస్తవముగా చెల్లించవలయునో అటురసీదుయివ్వక యేభూస్వామి తిరుగబాటుచేసెనో లేకయేభూస్వామి పన్నుపుచ్చుకొనుటకు తిరుగబాటుచేసెనో, ఆభూస్వామికిగాను ధరావతుచెల్లించినట్టు ఆ ఆసామీలకు నోటీసుజారీచేయవలయును.

68 (b) సెక్షప్రకారము యిద్దరుమనుష్యులకు జాయింటుగా రయితు పన్నను చెల్లించవలసివుండి వారిజాయింటురసీదును పొందుటకు అనుకూలించని పక్షమందుగాని లేకవారితరుపున పన్ననుపుచ్చుకొని ఏమనుష్యునికిగాని అధికారముకలుగజేయని పక్షమందుగాని ధరావతు వుంచివుండుసందర్భములో ఆభూస్వాముల (1) గ్రామ ఆఫీసునందును, (2) వాసస్థలమందును నోటీసును అంటించుటయేగాక అధీనభూమివుండు గ్రామములో అందరికి తెలియునటుల వెల్లడి అయిన స్థలమునందుకూడను అంటించవలయును.

68 (c) సెక్షనును అనుసరించియిద్దరు లేక అంతకుపైబడినమనుష్యులు పన్నను పసూలు చేసుకొనుటకు హక్కువున్నట్టు వేర్వేరుగా తగాయిదాచేయు సందర్భములోగాని లేకబాకీ పడినపన్నను పుచ్చుకొనుటకు యెవరుహక్కుదారుడో ఆవిషయమై సత్భావముతో సందేహముగయితుకు కలిగివుండునెడల పన్నడిపాజటు కాబడిన సందర్భములో కూడ భూస్వామి యొక్క గ్రామఆఫీసునందును, అధీనభూమివుండుగ్రామములో అందరికితెలియునటుల వెల్లడి అయినస్థలమునందును నోటీసును అంటించవలయును మరియును ఎవరికిధరావతుకు దావాకలదనిలేక ఆధరావతునుపుచ్చుకొనుటకు హక్కుకలదని కలెక్టరు లేక వేరే ఆఫీసరునమ్ముటకు కారణమున్నదో అట్టి ప్రతిమనుష్యునకును నోటీసును జారీచేయవలయును, అతను నివాసము వుండుస్థలమందును నోటీసునుఅంటించవలయును.

ఈ సెక్షనును బెంగాల్ టెనెన్సిఅక్టుయొక్క 63వ సెక్షనునుఅనుసరించియును, నార్తువెస్టు ప్రావింసుయొక్క 115, 116 సెక్షనులను అనుసరించియును వున్నది. అనేకులు భూస్వాములు వుండినయెడల డిపాజటు విషయమైననోటీసు వారలందరికుజారీకావలయును. (29 క. 283).

నోటీసును భూస్వామియొక్క యేజంటుకును జారీచేయవచ్చును. 214 (2) సెక్షనును చూడవలయును. 78 (2)వ సెక్షనుప్రకారము నోటీసుబహుశః జారీకావలయును.

ధరావతును చెల్లించుట లేక మరల వాపసు చేయుట.

71. (1) ఆధరావతు మొత్తమును కలెక్టరుగాని వేరె ఆఫీసరుగాని, యెవఁడు దానికిహక్కు కలిగియున్నాఁడని తనకుకనిపించునో అట్టి యే మనుష్యునకైన ఇచ్చి వేయవచ్చును, లేక తనకు యుక్తమని తోఁచునెడల, అట్లు హక్కుగల మనుష్యుఁడెవఁడైనది సివిల్ కోర్టువారు తీర్పు చేయువఱకు ఆమొత్తమును ఉంచుకొనవచ్చును; మఱియు, ఆధరావతు 68వ సెక్షను యొక్క (1) టి సబ్ సెక్షనులోని (c) క్లాజు ననుసరించి చేయఁబడియుండి, వివాదపడు పార్టీలు పైకము చెల్లించునట్లు ఉమ్మడిగా దరఖాస్తు చేసికొననిసంగతిలో, అట్లు తీర్పుచేయువఱకు ఆమొత్తమును ఉంచుకొనవలయును.

(2) ఆపైకమును మని ఆర్డర్ కమిషను త్రోసి కొని లోకల్ గవర్మెంటువారు నిర్ణయించెడు విధుల ననుసరించి పోస్టల్ మని ఆర్డరు ద్వారా చెల్లించవచ్చును.

(3) ధరావతు ఎప్పుడు చేయఁబడెనో ఆ తేదినుండి మూఁడు సంవత్సరములు గడచి పోక మునుపు ఈ సెక్షనును అనుసరించి పైకము ఏదియు ఇచ్చి వేయఁబడని పక్షమున, తగిన కోర్టువారి విరుద్ధమైన హుకుము ఏదియు లేనిచో, ధరావతు ఉంచినవాఁడు దరఖాస్తు పెట్టుకొని యెవరివద్దపన్నుధరావతు ఉంపఁబడ్డదో ఆ కలెక్టరుగాని వేరె ఆఫీసరుగాని యిచ్చిన రసీదును మరల ఇచ్చి వేసినమీఁదట, లేక ధరావతు చేసినందులకై కలెక్టరుకుచాలినంతటిదిగ తోఁచునట్టి వేరె ఆధారమును చూపినమీఁదట, అతనికి ఆధరావతు మొత్తమును మరల వాపసు చేయవచ్చును.

అట్టి యేధరావతు మొత్తమునైన పుచ్చుకొనుటకు హక్కు కలిగిన యే మనుష్యుఁడైనను ఈ సెక్షనును అనుసరించి అది యెవనికి ఇచ్చి వేయఁబడినదో ఆమనుష్యునివద్దనుండి సివిల్ కోర్టులోవ్యాజ్యెము ద్వారా రాఁబట్టుకొనుటకు ఈసెక్షనులో నుండునది యేదియు ఆటంకపఱచదు.

నోట్సు:— ఈ సెక్షనులో ధరావతుచెల్లించుటకులేక మరలవాఫసుచేయుటకు నిబంధనలను విధించబడివున్నది.

ధరావతువుంచబడిన పైకమును కలెక్టరుగానిలేక 68 వ సెక్షనుప్రకారము నియమించబడు ఆఫీసరుగాని:—

(1) అతనికియెవడు హక్కుదారుడని కనిపించునో అట్టి మనుష్యునకు యిచ్చివేయవచ్చును;

(2) అతనికియుక్తమని తోచెడుయెడల అట్లు హక్కుగలవాడెవడైనది సివిల్ కోర్టువారు తీర్పుచేయువరకు ఆమొత్తమును ధరవతుగావుంచవచ్చును; లేక

(3) 68వ సెక్షను 1 సబ్ సెక్షను (c) క్లాజు ననుసరించి ధరావతువుంచబడినయెడల అనగా ఇద్దరులేక అంతకుపైబడినమనుష్యులు వసూలుచేసుకొనుటకుహక్కుదార్లుగావున్నట్టు వేర్వేరుగాతగాయిదాచేయుసందర్భములోగానిలేక బాకీపడినపన్నును పుచ్చుకొనుటకు యెవరుహక్కుదారుడో ఆవిషయమై వాస్తవ్యమైనసందేహము రయితుకుకలిగివుండి పన్నును డిపాజటు చేయబడినపుడుగాని తగాయిదాపడు పార్టీలుపైకము చెల్లించునట్లు జాయింటుగా దరఖాస్తుచేసికొనినసంగతిలో అట్లుహక్కుగల మనుష్యుడెవడైనది సివిల్ కోర్టువారు తీర్పుచేయువరకు ఆ మొత్తమును ధరావతుగావుంచవలయును. రెండవసబ్ సెక్షనుప్రకారముపైకము చెల్లించవలసినయెడల గవర్న్మెంటువారు నిర్ణయించునిబంధనలను అనుసరించి చెల్లించవలసినమొత్తములో మణిఆర్డరుకమీషనుపోగా నిలిచినమొత్తమునుమాత్రము ఆయా ఆసామికి పంపవలయును.

3వ. సెక్షను డిపాజట్లు(ధరావతులు)యావత్తు డిపాజిటుచేసినతారీఖులగాయితు మూడు సంవత్సరిములలోపల ఆయా ఆసామీలకు యిచ్చివేయ వలయును. ఆలాగున యివ్వబడనిపక్షముకు ధరావతువుంచి నతనుదరఖాస్తు పెట్టికొనినగూడట ధరావతు మొత్తమును కొన్నిషరతులకులోబడియిచ్చివేయవలయును. ఆషరతులుయేమనగా:—

(1) తగినకోర్టువారి వుత్తరువుయిటుయివ్వకూడదని వుండకూడదు; లేదా,

(2) కలెక్టరువల్లగాని యితరఆఫీసరువల్లగాని యివ్వబడినరశీదు మరలయిచ్చివేయవలయును; లేదా,

(3) ధరావతుచేసినసందులకై కలెక్టరుకు చాలినంతటిదిగ తోచునట్టివేరే ఆధారమును చూపవలయును.

ధరావతుమొత్తమును పుచ్చుకొనుటకు హక్కుగలమనుష్యుడు, ఈసెక్షను ప్రకారము మరియొకనికి యిచ్చివేయబడినపుడు ఆలాటిమనుష్యునివద్దనుండి సదరుమొత్తమును రాబట్టుటకు వ్యాజ్యము తేవచ్చును. ఈసెక్షనులోవుండునది యేదియు దానికిఅడ్డురాచాలదు.

రయితువలన పన్నుధరావతుగా వుంచబడినపుడు తగాయిదాలోవుండు స్వామ్యము విషయమై బాకీవున్నట్టు అర్జీద్వారా తెలుపుతూ దానిని ఆమిషమీద పుచ్చుకొనినయెడల స్వామ్యము యింకనువున్నట్టు ప్రత్యక్షవొప్పుదలగా వున్నట్టున్ను, ఆలాటి స్వామ్యమును

చెల్లతగినదిగా భూస్వామి వొప్పుకొనినటులనున్ను తీర్పుకాబడినది. (1. క. వీ. నో. 433).

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 64 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెన్ససు టెనెన్సి ఆక్టుయొక్క 117 వ సెక్షనును అనుసరించియును వున్నది.

ఈ సెక్షనుప్రకారము చేయబడినదరఖాస్తు యెదటిపార్టీకినోటీసు జారీచేయనిదే పైసలు చేయవచ్చును. 192 (b) సెక్షనును చూడవలయును.

ధరావతును భూస్వామి పుచ్చుకొనినయెడల, అటుపుచ్చుకొనుటకు అతనుచేయుదరఖాస్తులో ధరావతువుంచిన మనిషితన రయితు అని తెలియపరచినయెడల, స్వామ్యమును వుర్జితపరచుటకు వొప్పుకొనినటుల యెంచబడును.

మూడవసబ్ సెక్షను ప్రకారము చేయుబడుదరఖాస్తుకు కాలావధి యేమియులేదు, కలెక్టరుచేసిన వుత్తరువుమీద అప్పీలులేదు. (షెడ్యూలు, (B) భాగము, నె 12 రు).

చెల్లించబడిన పైకమును, అటుపుచ్చుకొనిన మనుష్యునివద్దనుండి రాబట్టుటకు కాలనిర్ణయము లిమిటేషన్ ఆక్టుయొక్క రెండవ షెడ్యూలులోని 12 వ ఆర్టికలులో నిర్ణయించబడివున్నది. (16 మ. 361. 11 అ. 372). వ్యవహిరించబడు పార్టీకి మరియొకవిధమున పైకముచేరినదను సంగతి పార్టీలయొక్క హక్కుబాధ్యతులకు బాధకలుగజేయదు. (21. మ. 398).

వ్యాజ్యెములు తెచ్చుటను ఆటంకపఱచుట.

72. 68 నుండి 71 వఱకుఁగల సెక్షన్ల ననుసరించి ధరావతును గుఱించి కలెక్టరుగాని వేఱె ఆఫీసరుగాని చేసిన యేసంగతిని గుఱించియైనను, ఆలోచనసభలోని యిండియా స్టేట్ సెక్రిటరిగారి మీఁదఁగాని యేగవర్న్మెంటు ఉద్యోగస్థుని మీఁదఁగాని వ్యాజ్యెములేక యితర చర్యయేదియు జరిగింపఁగూడదు.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సిఆక్టుయొక్క 64 (4) సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 118 వ సెక్షనును అనుసరించియును వున్నది.

మహసూలును మదింపు వేయుటయు పంపకము చేయుటయు.

పంటయొక్క స్వాధీనమునుగుఱించి హక్కులును జవాబుదారీలును.

73, (1) పొలములో నున్నపంటను మదింపువేసి పన్ను పుచ్చుకొనునపుడు, రయితుకు ఆ పంటను తన యధీనములోనె ఉంచుకొనుటకు స్వాతంత్ర్య ముండును.

(2) మహాసూలును పంపకముచేసి పన్ను పుచ్చుకొనునపుడు, ఆ మహాసూలుపంపకము చేయఁబడువఱకు రయితు దానిని యావత్తుతనయధీనములో నుంచుకొనుటకు హక్కుదారుఁడగును; కాని, సదరు మహాసూలును సరియైనకాలములో క్రమముగా పంపకము చేయుటను ఆటంక పఱుపనగు కాలములోఁగాని విధముగాఁగాని ఆ మహాసూలులోని యే భాగమునయినను ఊడ్పుకళ్లములోనుండి తీసికొనిపోవుటకు వానికి హక్కు ఉండదు.

(3) భూస్వామియొక్క ఆటంక మేమియు లేకుండనే ఈ రెండు సందర్భములలో దేనిలోనైనను కృషివిషయముల క్రమపద్ధతినిబట్టి మహసూలును కోసి నుఱిపిడి చేయుటకు రయితుకు హక్కుకలదు. కాని, పంటను కోయుటకు లేక సేకరించుటకు ఆరంభించుటకు పూర్వము రయితు తానట్టు చేయఁదలఁచి యున్నానని భూస్వామికిఁగాని అతని యుత్తరువు పొందిన యేజెంటుకుఁగాని యుక్తమైన వర్తమానము తెలియఁజేయవలయును.

(4) పంటనులేక మహసూలును క్రమముగా మదింపువేయుటను గాని పంపకము చేయుటనుగాని ఆటంకపఱుచునట్టి కాలములో లేక అట్టివిధమున పంటలోఁగాని మహసూలులోఁగాని ఏమాత్రమునయిన రయితుకోయు పక్షమున లేక తీసికొనిపోవు పక్షమున, పొరుగున నుండు అదే మాదిరి భూమిలో ఆ కోఁతకే యెంతపూర్ణ ఫలము ఆయెనో అంతపూర్ణముగా ఆ మహసూలు ఉండియున్నట్లు గ్రహింపఁబడును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) వ సెక్షనులో యివ్వబడివున్నది.
రయితు ,, 3 (15) ,,
భూస్వామి ,, 3 (5) ,,

73 మొదలు 76 వ సెక్షనులవరకు మహసూలును మదింపువేయుటకును పంపకము చేయుటకును యేర్పరచబడిన నిబంధనలు వున్నవి.

పన్నునుమహసూలుపంపకరూపముగా చెల్లించబడినసందర్భములో, పంపకముఅవువరకు రయితుస్వాధీనములోనే ఫలమువుండవలయును. అటు అతని(రయితుయొక్క)స్వాధీనములో వుండవలయునని చెప్పబడినప్పటికి ఫలమునురయితు ఊడ్పుకళ్లము(అనగానురిపిడికళ్లము, ఫలమును రాలగొట్టుకళ్లము)లోనే కొంతకాలము, కొన్నివిధములుగావుంచవలయును.

ఎంతకాలమువరకు ఏవిధముగా—సరియైనకాలములోగాని విధమునుగాని క్రమముగా పంపకముచేయువరకు ఫలమును తీసికొనిపోకూడదు. ఫలమును నురిపినతరువాత సరియైన కాలము (అనగాభూస్వామికి యీసంగతిని తెలియపరచి అతనుగాని అతనియేజంటుగాని వచ్చి ఫలముయొక్కకుప్పను కొలుచుకొనువరకు ఫలమునుతీసికొని పోకూడదు.

2, 3 కేసులలో భూస్వామియొక్క జోక్యములేకనే రయితు వ్యవసాయ క్రమము ప్రకారముఫలమునుకోసి నురిపిడిచేయవచ్చును. అటుచేయుటకుఅనగాపంటనుకోయుటకు లేక సేకరించుటకుపూర్వముభూస్వామికిగాని లేకఅతనివల్లఅధికారమును పొందినయేజంటుకుగాని తానుచేయబోవుపనిని తెలియపరచవలయును.

క్రమంగా మదింపువేయువరకుగాని లేక పంపకము చేయువరకురయితు పంటనుగాని ఫలమునుగానికోయగూడదు. ఆలాగుకోశినయెడల ఆజుబాజున వుండుభూములలో యేలాగు ఫలమయినదో అంతపూర్ణమైనఫలమువుండినట్లుయెంచబడును.

ఈ సెక్షనుప్రకారము ఫలముకోతఅవువరకు రయితు స్వాధీనములోనే వుండవలయును. దానినికోయడము నురిపిడిచేయడము రయితుచేయవలయును. ఆలాగుచేయుటకు పూర్వముభూస్వామికిగానిలేదా యేజంటుకుగానితాను కోసినురిపిడి చేయబోతున్నానని సరియైనకాలములో తెలియపరచవలయును. పంటనుగాని ఫలమునుగాని మదింపువేసి పంపకము చేసికొనుటకు పూర్వము దానిని కోసినయెడలగాని తీసుకొనిపోయినయెడలగాని ఆభూమిప్రక్కనవుండు అదే తరహాగల భూమిలోఫలించిన పూర్తిగాఫలించిన అదేతరహాగల పైరువున్నట్టుయెంచబడును.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి అక్టుయొక్క 71 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావెంససు టెనెన్సిఅక్టుయొక్క 104 వ సెక్షనును అనుసరించియునువున్నది.

ఈయాక్టుయొక్క 212(c) సెక్షనులో రయితుయొక్కఅధికారమునుగాని సమ్మతినిగాని పొందియుండిననేతప్ప అధీనభూమిలోని మహసూలును దేనినయినకోయుటలోగాని, సేకరించుటలోగాని, చేర్చిపెట్టుటలోగాని, తీసికొనిపోవుటలోగాని లేకమరియొక విధముగా వ్యవహరించుటలోగాని అన్యాయముగా ఆటంకపెట్టుపక్షమునగాని ఆటంకపెట్టుటకు ప్రయత్నించినపక్షమునగాని ఆలాటిమనుష్యుడు శిక్షకులోబడునని వున్నది.

రయితు మహసూలుకోయువిషయమై సరియైనకాలములో భూస్వామికిగాని అతనివలన అధికారమునుపొందినయేజంటుకుగాని తెలియపరచవలయునని సెక్షనులోవుండినను భూస్వామియొక్కఅనుమతిని పొందవలసిన జరూరులేదు. భూ స్వామియొక్క అనుమతినిముందుగా పొందనిది రయితు పైర్లనుకోయకూడదను షరతువంటిషరతు పట్టాలోచేర్చడముసరియైనదికాదని 13 మ, 249లోతీర్మానించినారు. 27మ. 332, 337లో పన్నుచెల్లించినతర్వాతనే ఫలమును రయితుతీసికొనిపోవలయునను నటువంటిషరతుగల పట్టాచెల్లతగ్గదని తీర్పుచెప్పబడినది.

"వారము" అనుస్వామ్యముమీద అనుభవించురయితు భూస్వామియొక్క భాగమును చెల్లించకనే ఫలమునుతీసుకొని వెళ్ళినయెడల చోరి నేరముచేసినవాడుకాడు. (26మ. 281).

(4) వ సబ్ సెక్షనులోనుండు వూహ పూర్ణమయినదికాదు. ఏలననగా "గ్రహింపవలెను" అనివుపయోగించక "గ్రహింపబడును" అనివుపయోగించినందువలన ఎదురువాదము

చేయవచ్చును. పూర్ణమయినపంట ఏలాటిదిఅను విషయమై తగాయిదావుండునపుడు దానిని తీర్మానించుటకు కలెక్టరుకు 74వ సెక్షనుయొక్క (b) క్లాజుప్రకారము దరఖాస్తుచేయవచ్చును "అదేమాదిరిభూమిలో" యనుటవలన భూసారము విషయములోను స్థితివిషయములోను అదే గుణముగల భూమి అని అర్థము.

ఈ సెక్షనువలన మహసూలును తనస్వాధీనములోనే వుంచుకొనుటకు స్వాతంత్ర్యము వున్నది. కొన్ని మహసూలుమూలముగా పన్ను చెల్లించు భూములయొక్క శరదృతువు పంటను "కోర్టుయొక్క ఆఫీసరుద్వారా" కోయించి నురిపిడిచేయించి, కూలివారికియివ్వవలసిన వేతనమును మినహాయించిమిగిలినధాన్యమునువాది(రయితు)కిన్ని ప్రతివాదులు(భూస్వాములు)కున్ను సమానభాగములుగా పంచిపెట్టవలయునని కొందరు రయితులు తెచ్చినదావాలో, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 69, 70 సెక్షనులప్రకారము కలెక్టరుకు అదివరకేదరఖాస్తుచేసివున్నట్టు ప్రతివాదలతరుపున ఆక్షేపణచేయబడినదికాబట్టి ఈవ్యాజ్యమును పట్టకూడదనివాదించబడెను. ప్రతివాదులయొక్క ఆక్షేపణను హైకోర్టువారు త్రోశివేయుచు బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 69 70 సెక్షనులప్రకారము కలెక్టరుకువుండుఅధికారమునకంటె సివిల్ కోర్టువారికివుండు అధికారముహెచ్చుగావున్నదనిన్ని, ఆసెక్షనులప్రకారము తేబడినదావాలలోకలెక్టరు ఫైసలువుత్తరువులను యివ్వనపుడు అదేవిషయము తీర్మానించుటకుగల వ్యాజ్యమును విమర్శజేయుటకు సివిల్ కోర్టువారు తగినవారుగావున్నారని అభిప్రాయపడినారు. మరియును తగాయిదాలోవుండు ఆస్తిని కాపాడుటకొరకు స్వాధీనముచేసుకొను విషయములోను, రిసీవరును నియమించువిషయములోను సివిల్ ప్రొశీడ్యుర్ కోర్డులోని నిబంధనలు భూస్వామికిన్ని రయితుకున్ను వుండువ్యాజ్యములకు బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 143 వ సెక్షనుప్రకారం అన్వయించవని చెప్పుటకు యేమియును లేదని తీర్పుచెప్పబడెను. (యిన్. ఎ. 1888 సం॥ 1580 మొదలు 1582 వరకు, వ్యాజ్యములు).

మదింపుచేయుటకుగాని లేదా పంపకమునకుగాని ఆటంకపరచునటుల మోసముగా రయితు నడచి, భూస్వామిసాధ్యమయినంత త్వరగా పయిరును క్రమముగా పంచుకొనుటకు న్యాయమయిన ప్రయత్నముపడినట్టు వుంటేనే ఈసెక్షనుయొక్క 4 వ సబ్ సెక్షనులో వుండు పంటస్థితియొక్క వూహ అన్వయించును.

మహసూలును మదింపువేయుటకుగానులేక పంపకము చేయుటకుగానులేక తీర్మానించుటకుగానుకలెక్టరుకు దరఖాస్తుపెట్టుకొనుట.

74. పన్నును పంటమదింపు మూలముగఁగాని మహసూలు పంపకము మూలముగఁగాని తీసికొనునపుడు—

(a) మదింపు వేయుటకుఁ గాని పంపకము చేయుటకుఁగాని సరియయినకాలములో భూస్వామియైనను రయితైనను తానుగఁగాన్ని లేక యేజెంటు మూలముగఁగాని హాజరుగాక తప్పిపోయిన పక్షమున; లేక

(b) పంటయొక్క పరిమితిని గురించియును కిమ్మతును గురించియును లేక 73 వ సెక్షనుయొక్క (4) వ సబ్ సెక్షను ననుసరించి పూర్ణమైనపంట యింతమాత్ర మనుటను గురించియు, లేక మహసూలుయొక్క పంపకమును గురించియును, వివాదము ఉన్నపక్షమున,

మహసూలును పంపకము చేయుటకుఁగాని మదింపు వేయుటకుఁగాని తీర్మానించుటకుఁగాని, ఒకయుద్యోగస్థుని నేమించుమని యిరు పార్టీలలో నొకరు కలెక్టరుకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

సదరు దరఖాస్తుతోడ దరఖాస్తుదారుఁడు, లోకల్ గవర్నమెంటువారు ఇందువిషయమైచేయఁబడు విధులలో నిర్ణయించునట్టి రుసుమును ధరావతు చేయవలయును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము	3 (11) వ సెక్షనులోవుదహరించబడివున్నది.		
భూస్వామి	,,	3 (5)	,,
యేజంటు	,,	214	,,

మహసూలుమదింపువేయుటకుగాని లేకపంపకముచేయుటకుగాని లేకతీర్మానించుటకుగాని భూస్వామిగాని లేక రయితుగాని హాజరుకాక తప్పిపోయినపుడు అనుసరించ వలసిన పద్ధతి ఈసెక్షనులో యివ్వబడివున్నది.

భూస్వామి, లేక రయితుమదింపువేయునపుడు లేకపంపకముచేయునపుడు రయితుగాని లేకభూస్వామిగాని హాజరులేనంతట లేక వారితరపున యేజంటును పంపనంతట కలెక్టరును అటుమదింపువేయుటకు ఒకఆఫీసరును యేర్పాటుచేయవలయునని దరఖాస్తుచేయవచ్చును.

73 వ సెక్షనుయొక్క 4వ సబ్ సెక్షనును ప్రకారము రయితు పంటను లేక మహసూలును క్రమముగా మదింపు వేయుటనుగాని పంపకమునుచేయుటనుగాని ఆటంకపరచునట్టి కాలములో లేక అట్టివిధమున పంటలోగాని మహసూలులోగాని ఏమాత్రమయిన రయితు కోసినయెడలగాని లేక తీసికొనిపోయిన యెడలగాని, ప్రక్కనుండు అదేమాదిరి భూమిలో అనోతకే యెంతపూర్ణఫలము ఆయెనో అంతపూర్ణముగా ఆమహసూలు ఉండినట్లు తీర్మానించుటకున్ను, లేక పంపకపు వివాదమును తీర్మానించుటకున్ను ఒక ఆఫీసరును నియమించవలెనని కలెక్టరుకు రయితుగాని భూస్వామిగాని దరఖాస్తుచేయవచ్చును. ఈవిషయమై ముందుజరుపవలసినచర్యకుగాను దరఖాస్తుదారు గవర్నమెంటువారి నిబంధనలలో యేర్పరుచబడు రుసుము కూడ దాఖలుచేయవలయును. ఈనిబంధనలు యింకను యేర్పాటుకాలేదు.

ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 69వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావిన్ససు టెనెన్సి ఆక్టుయొక్క 105 వ సెక్షనును అనుసరించియునువున్నది.

ఈ సెక్షనుప్రకారము చేయబడిన దరఖాస్తును ఎదురు పార్టీకి నోటీసునుయివ్వనిదే పైసలు చేయవచ్చును. 192 (1) సెక్షనునుచూడవలయును. ఈ సెక్షనును అనుసరించి దరఖాస్తును పుచ్చుకొనినప్పుడు సే జరుపవలసిన చర్య 75 వ సెక్షనులో యివ్వబడివున్నది.

ఈ సెక్షనుప్రకారము దరఖాస్తుచేయుటకు కాలము నిర్ణయించబడలేదు. కలెక్టరుయొక్క వుత్తరువుమీద అప్పీలులేదు. (షెడ్యూలు, B భాగము, సె 13 రును చూడవలయును).

ఈ సెక్షనుప్రకారము అమలుజరుపు కలెక్టరు, క్రిమినల్ ప్రొసీడ్యూరు కోడ్డుయొక్క 195 వ సెక్షనుప్రకారము కోర్టు అనుపించుకొనును. (17 క, 872); గాని ఈ సెక్షనును అనుసరించి పంచిపెట్టుటకు, మదింపువేయుటకు, తీర్మానముచేయుటకు కలెక్టరువలన యేర్పాటుచేయబడు ఆఫీసరు ఇండియన్ పినల్‌కోడ్డుయొక్క 186 సెక్షను ననుసరించి ''పబ్లీకు నవుకరు'' కాడు. (18 క, 518).

ఈ సెక్షను భూస్వామి, రయితులవిషయమైన చర్యలనుగురించి చెప్పుచున్నదిగాని, ఈ చర్యలలో భద్రపరచువాడుగాగాని లేక ఉంచుకొన్న వాడుగాగాని వుండు మూడవమనుష్యునకు యేలాటి సంబంధములేదు. (22 క. 480).

భూస్వామికి చెల్లించవలసినపన్నును తీర్మానించుటకుగాను ఫలమునుమదింపువేయుటకు స్టాంపు అక్కరలేదు. (ఇండియాస్టాంపు ఆక్టుయొక్క 1 షెడ్యూలు 8 ఆర్టికలులోని 8 వ మినహాయింపు చూడవలయును).

మహసూలుమూలముగావచ్చు చెల్లించడపుపద్ధతి అమల్లోవుండుటవలన చాలా అక్రమములకు కారణముగావున్నది. ఇటుతో౦దరచేయడము జమీన్‌దారుయొక్క చేతులోవున్నది ఆదియెట్లనగా, అతనుపంపకమునకుగాని మదింపుకుగాని హాజరుకాక ఫలమును కళ్లములో గాని లేక పొలములో వుంచునట్లుచేయును. ఫలముయొక్క భాగమువిషయములు జమీన్‌దారుచెప్పినప్రకారము రయితు వొప్పుకొనంతట జమీన్‌దారు అతనియొక్క భాగమును తీసుకొని వెళ్లుటకు వొప్పుకొనడు. జమీన్‌దారుకు వొక సంవత్సరపు పన్నుపోగొట్టుకొన్నను అతనికి చింతలేదు. అయితే రయితుకు యిదిపస్తువంటిది. (ఫ్యామిన్) కరువు కమీషనర్లు రిపోర్టుయొక్క 7 వ పారాను చూడవలయును. జమీన్‌దార్లయొక్క ఈలాటిదుర్మార్గమునుండి రయితును కాపాడగలందులకు ఈ సెక్షనును నమూదుపరచబడినది. మదింపుచేయుటకు గాని లేదా పంపకముచేయుటకుగాను పయిరు భూమిమీదవుండునపుడు దరఖాస్తుచేయవలయును. పయిరుకోయుటకు పూర్వము చర్య పుచ్చుకొనవలయును. ఈపనికి నియమించిన కౌన్‌గో (రివిన్యూ యిన్‌స్పెక్టరు) గాని లేక ఇతర ఆఫీసరుగాని అతని పనిని అశ్రద్ధచేసినయెడల మదింపువేయక తిరుగుబాటుచేయుటకు అదికారణముకాదు. ఏకపార్టీగా ఈవిషయము పైసలుచేయవచ్చును.

మహసూలుమూలముగా పన్నుచెల్లించుపద్ధతి ఈప్రసిడెన్సీలో చాలా స్థలములయందు అమల్లోవున్నది. ఇందులో రెండు విధములైన పద్ధతులువున్నవి:—

(1) ఫలమును పంచుకొనడము, అనగా భూస్వామికి అతనిదామాషాప్రకారము సాధారణముగా పంటలో సగము ధాన్యమూలముగా పంచిపెట్టుట.

(2) పైరును మదింపువేసి భూస్వామికి యివ్వతగ్గ భాగమును ఖరీదుకట్టి ఆఖరీదును ద్రవ్యమూలముగా అతనికి యిచ్చుట.

ఈవాడుకచాలా అక్రమములకు ఆకరణమవుచున్నదిగాన 73-76 సెక్షనులను ఈ యాక్టులో యేర్పాటుచేసినారు.

73—74 సెక్షనులప్రకారము అమలుచేలాయించు కలెక్టరు క్రిమినల్ ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క 195 వ సెక్షనుప్రకారము కోర్టు. అతనియెదట మదింపుకేసులలో తప్పు సంతకములుచేసిన గుత్తరసీదులను దాఖలుచేసినట్టు చార్జీచేయబడిన రయితులను ఇండియన్ పీనల్ కోడ్డుయొక్క 465, 471 వ సెక్షనులప్రకారము ప్రాసిక్యూషన్ చెయ్యవలసివచ్చిన యెడల కలెక్టరుయొక్క శాంక్షన్ జరూరయివున్నది.

సామ్యముయొక్క తరహానుగురించిన తగాయిదాలు (అనగా, మహసూలు పన్ను చెల్లించుస్వామ్యమా, లేక రొక్కముగా పన్నుచెల్లించు స్వామ్యమా అనువిషయములు) తీర్మానించుటకు కలెక్టరుకు అధికారములేదు. పన్నుమహసూలు రూపకమయినదా లేక నగదురూపకమయినదా అనువిషయమై సద్భావముతోటి తగాయిదావుండునపుడు 73,74 సెక్షనులప్రకారము చర్యపుచ్చుకొనుటకు డిప్యూటికలెక్టరుకు అధికారములేదు. (4 క. పీ. నో 239.)

భూస్వాములు అనేకులు వుండునెడల 73 వ సెక్షనుప్రకారము దరఖాస్తును అందరును చేయవలయునుగాని వారిలోకొందరు చేసినయెడల వొప్పకూడదు. (4. క. పీ. నో 239).

రయితుకు భూమి అమరకముచేయడమువల్ల దానిని వుపయోగించి అనుభవించినందుకు అతను పన్నును మహసూలురూపముగా చెల్లించవచ్చునని ఈ యాక్టుయొక్క 3 (11) వ సెక్షనులో వొప్పుకొనబడివున్నది. ఫలములలోని వొకానొక భాగమును గానిలేక అంగుకు సమానమైన ద్రవ్యమును గాని భూస్వామి పుచ్చుకొనునపుడు కొన్ని నిర్ణయ కాలములలో కొన్నినిర్ణయించబడిన ఆచారము లేక వాడుక నిబంధనల ప్రకారముగాని లేదా స్వామ్యముయొక్క ఖరారులోని షరతుల ప్రకారముగాని పైర్లను మదింపువేసి పన్నును తీర్మానముచేయబడుచున్నది. పైరు కోతకోయబడి పోగు చేయబడినపుడుగాని, లేదా, పోగుచేయబడినపుడు మదింపువేయుటకు అనుకూలముగా వుండునపుడును మదింపుచేయవచ్చును. ప్రత్యేయేర్పాటులు లేని సందర్భములో, పయిరుపండి సిద్ధముగావుండి కోతకోసి తీసుకొని పోవుటకును అనుకూలముగావుండుతిరుణము మదింపువేయుటకు తగినకాలము. రెండవపార్టీయావత్తు ఫలమును నెమ్మదిగాపంచుకొనుటకు ఇష్టపడనపుడు మరియొకపార్టీ ఆలాటిఫలమును మదింపువేసి భాగించను వుత్తరవు కావలయునని కలెక్టరుకు దరఖాస్తుచేయుటకు ఈ సెక్షను అధికారమిచ్చుచున్నది. ఇరు పార్టీలకు వుండుకలతలవలన వారియొక్క భాగములను తీసుకొని పోవుటకు అనుకూలము లేకపోయి ఫలముచెడిపోకుండ ఆపగలందులకు కూడ ఈ సెక్షనుయొక్క వుద్దేశ్యము. మూడవమనిషి హాజరయిభూస్వామిలోను. రయితుతో జాయింటుగా

భాగమును కావలెనని కోరు సందర్భములలోను లేక యావత్తుతనదని దావాచేయునపుడును, మూడవమనుష్యుడు పొందినడిక్రీని అనుసరించి ఫలముజప్తుకాబడి వుండునపుడున్ను యేళాగు జరగవలసినదిన్ని ఈ సెక్షనులోను 75 వ సెక్షనులోను లేవు. ఆలాటి సందర్భములో కలెక్టరువల్లనియమింపబడిన ఆఫీసరు తాను చెయ్యవలసిన చర్యను నిలపవలయునుగాని తగాయిదాపడు పార్టీలయొక్క వివాదాలో ప్రవేసించకూడదు, ఇరు పార్టీలలో యెవరైననుగాని తగాయిదా పడు విషయములో వారిరువురువల్ల జాయింటుగా ఇద్దరులేక అంతకుపైబడిన భూస్వాములు వుండునెడలను వారందరుకలశిగాని లేక 214 వ సెక్షను ప్రకారమువారి ఏజంటుగాని కలెక్టరుకు దరఖాస్తుచెయ్యవలయును. ఫలమును రయితు అదివరకే తీసికొని పోయిన యెడల, దరఖాస్తు చేయబడినదనే కారణమువల్ల, దానిని పోగుచేయకుండగానిలేదా దానినిక్రమముగా కాపాడుటకు జరూరయిన యేదయినా పనినిచేయకుండ అతనిని ఆటంకపరచ కూడదు. ఫలమును తీసుకొనిపోయి భూస్వామియొక్క హక్కుకు భంగము కలుగునటుల రయితు యేదయినాపని చేసినయడల అందుకుపరిహారము 73 (4) వ సెక్షనులో వుదహరించబడి వున్నది. అటుతీసికొనిపోయిన ఫలమును భూస్వామిజప్తుచేశిదానిని రయితువద్దనుండి తొలిగించకూడదు. ఈసెక్షను ప్రకారము చక్కని కేసుయేర్పడువరకు గాని, ఒకపార్టీ అసందర్భమయిన కాలమును యేర్పర్చిన యెడలగాని, లేదా వొప్పతగినలేక యుక్తమయిన కారణమును చూపుతూ హాజరవుటకు అనుకూలములేని యెడలగాని కలెక్టరు దరఖాస్తును పట్టవచ్చును. ఫలములోని భాగమువల్ల పన్నును చెల్లించుటకు ఒడంబడికవుండినపుడు, ఆప్రకారము చెల్లించక తప్పిపోయినయెడల, పన్ను బాకీకియెలాగున వ్యాజ్యముతేబడునో ఆదేప్రకారము ఫలముయొక్క ఖరీదుకు వ్యాజ్యముతేవచ్చును. (25 పీ. రి. 307). ఫలముయొక్క ఖరీదుకు గాను తేబడినదావాలో, పైర్లకు బాకీపడినపుడు వుండు ఖరీదుసరియైనదనిన్ని న్యాయమైన దనిన్ని, యెంచవలయును గాని తర్వాతవుండు ఖరీదును లెఖ్కకు తేకూడదు. (11పీ.రి. 151).

75. (1) అట్టి దరఖాస్తు అందినమీదట కలెక్టరు, నోటీసులో వివరింపబడు తారీఖునను కాలమందును స్థలమందును హాజరు కమ్మని యెదురుపార్టీకి వ్రాతమూలమైన నోటీసు జారీచేసి, అట్టి పంకముగాని మదింపుగాని తీర్మానముగాని చేయగలందులకై ఒక ఆఫిసరును నియోగింపవలయును.

అట్టి దరఖాస్తు ని చర్య.

(2) పన్ను పంపకము మూలముగానైనను మదింపుమూలముగానైనను పుచ్చుకోబడుట లేదనిగాని పన్ను ఏదియు చెల్లింపవలసినది లేదనిగాని యెదురుపార్టీ ఆక్షేపించునెడల, అట్లు వియోగింపబడిన ఆఫిసరు సదరు ఆక్షేపమును రేకార్డు చేయవలసినది, కాని, అతడు ఇందులో నీక్రింద నిబంధించియున్న ప్రకారము జరిగ్గింపవలయును.

(3) నేమింపబడిన తేదినిగాని దానికి పూర్వముగాని సదరు వివాదము రాజీ కానియెడల, అతడు మహసూలును పంపకముచేయు విషయములో, లేక పంటను మదింపువేయు లేక తీర్మానించు విషయములో సాయముగానుండుటకై యిరుగుపొరుగున వాసముచేయువాని నొకనిని నిర్ణయింపబడిన కాలములోపల అస్సెసరుగా నేమించుకొనుమని సదరు పార్టీలలో ప్రతివానిని కోరవచ్చును.

(4) ఆపార్టీలు ఇరువురిలో నెవడుగాని హాజరగుటకు తప్పినయెడల లేక అస్సెసరును నేమించుటకు తప్పినయెడల, అట్లు నియోగింపబడిన ఆఫిసరు వానికిగాను ఒక అస్సెసరును నేమింపవలయును,

(5) అట్లు నియోగింపబడిన ఆఫిసరు, సదరు అస్సెసర్ల అభిప్రాయములను రెకార్డు చేయవలయును, మఱియు తాను తీర్పుచేయునపుడు ఆ యభిప్రాయములను యోచింపవలయును; కాని, అతడు వానిచే బద్ధుడై యుండడు.

(6) మహసూలును పంపకముచేయు విషయములో, పార్టీలు ఆ తీర్పును ఒప్పుకొనునెడల, సదరు పంపకము ఆప్రకారము చేయవలయును. పార్టీలు అట్టి పంపకమును ఒప్పుకోనియెడలను, పైరుయొక్క మదింపుమీద పన్ను చెల్లింపవలసి యుండు యావత్తు సంగతులలోను, లేక పూర్ణమైనపంటయొక్క కిమ్మతును నిశ్చయింపవలసి యున్నప్పుడును, సదరు నియోగింపబడిన ఆఫిసరు ఆ మహసూలునుగాని పంటనుగాని మదింపువేసి, చెల్లింపవలసిన పన్నును నిశ్చయింపవలయును. అంతట అతడు పార్టీలకు నోటీసు ఇచ్చిన తర్వాత తన తీర్పు చెప్పి దానిని తన చర్యలనుగుఱించిన రిపోర్టుతోగూడ కలెక్టరుకు పంపవలయును.

(7) అస్సెసర్లు రెవిన్యూ ఆఫిసరుతో ఏకీభవించు నెడల తప్ప, తీర్పు చెప్పిన తేదికి తర్వాత ఒక వారములోగా సదరు పార్టీలు ఆతీర్పుపైన ఆక్షేపములు దాఖలు చేయవచ్చును ; కలెక్టరు ఆ యాక్షేపములను విని, అగత్యమనితోచెడి వేఱెవిచారణ (యేదైన నున్నయెడల) చేసి, వానిమీద ఉత్తరువులు జారీచేయవలయును, అస్సెసర్లు రెవిన్యూ ఆఫిసరుతో ఏకీభవించునపుడు, సదరుతీర్పు ఆఖరుదై యుండవలెను.

పన్ను, పంపకము మూలముగా లేక మదింపుమూలముగా చెల్లింపఁదగినది కాదనిగాని లేకపన్ను ఏదియు చెల్లింపవలసినది లేదనిగాని ఆక్షేపము దాఖలు చేయఁబడినయెడలను, ఆ యాక్షేపమును కలెక్టరు ఆమోదించునెడలను, అతఁడు ఆ తీర్పును రద్దు చేయవచ్చును,

వేఱే యే యాక్షేపమైన దాఖలు చేయఁబడిన యెడలఁ గాని, లేక ఆక్షేపము ఏదియుదాఖలు చేయఁబడని యెడలఁగాని, కలెక్టరు సదరుతీర్పును కాయపర్చవచ్చును లేక పార్టీలు చెప్పుదానిని వినుటకు వారికి వీలు కలుగఁజేసినతర్వాత తనకు యుక్తమని తోఁచునట్లు సదరుతీర్పును సవరింపవచ్చును; మఱియు అతఁడుపన్నును. కర్చులు ఏవైననున్నయెడల వానిని, చెల్లిఁచుటకై ఉత్తరవు జారీచేయవచ్చును; అట్టి యుత్తరువు ఆఖరుదైయుండును, మఱియును పన్ను బాకీలకుఁగానైన డిక్రీవలెనె చెల్లుబడి కలిగియుండును.

(8) ఈసెక్షను ననుసరించిన యేచర్యలలోఁగాని, కలెక్టరు, మదింపు వేయఁబడు వఱకుఁగాని పంపకము చేయఁబడు వఱకుఁగాని మహసూలును తీసికొనిపోకుండ ఉత్తరువు మూలముగా ఆఁపవచ్చును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) వ సెక్షనులో యివ్వబడి వున్నది.
రెవిన్యూ ఆఫీసరు ,, 3 (13) ,,

భూస్వామిగాని రయితుగాని పంటయొక్క లేక మహసూలు యొక్కగాని మదింపు వేయవలయుననుగాని నిండుపంటను నిర్ధారణచేయుటకుగాని కలెక్టరుకు దరఖాస్తుచేసినపుడు జరుపవలసిన చర్య యీసెక్షనులో విధించబడి వున్నది.

దరఖాస్తు రావడముతోనే ఎదురు పార్టీకినోటీసులుకలెక్టరు జారీచేయవలయును. ఆనోటీసులో వుండవలసిన అంశములు:—(1) ఫలానాతారీఖున, (2) యిన్నిఘంటలకు,(3)ఫలానాస్థలమందు ఎదురుపార్టీ హాజరువుండవలయునని నమూగుపరచవలయును.

ఈ పంపకమును, మదింపు, తీర్మానము చేయగలందులకు ఒక ఆఫీసరు నియమించవలయును.

అటు నియమించబడిన ఆఫీసరు కలెక్టరువలన యివ్వబడిన నోటీసులోకనిన స్థలమందు, అందులోవివరించిన తారీఖున హాజరువుండి యిరుపార్టీలను దగ్గరవుంచుకొని పంపకమును, మదింపును, లేకతీర్మానమును చేయను ప్రయత్నించవలయును.

అటు చేయుటకు పూనుకొనినపుడు ఎదురు కక్షిదారుడు పన్ను పంపకము విషయమైగాని లేక మదింపువేయు విషయమైగాని ఆక్షేపణ చేయునెడల ఆ ఆఫీసరు ఆక్షేపణలను వ్రాసి (రెకార్డుచేసి) ఈక్రిందవివరించిన ప్రకారము క్రమం జరుపవలయును.

సదరుతారీఖునగాని అంతకుపూర్వముగాని తగాయిదాఫైసలుకానంతట ఇరుపార్టీలను ఒక్కొక్కఆస్సెసరును ఒకనిర్ణయకాలములోపల ఏర్పాటుచేయుమని కోరవచ్చును. ఆ అస్సెసర్లు ఆజుబాజను వాసముచేయువారుగా వుండవలయును. వారలుమహసూలును పంపకము చేయువిషయములోను, లేక పంటనుమదింపువేయు లేక తీర్మానించువిషయములోను సహాయముగా వుండవలయును.

పార్టీలలోఎవరైనను హాజరుకానంతటగాని, లేకఅస్సెసర్లనునియమించను తప్పిపోయిన యెడలగాని, హాజరుకానిపార్టీకిగాను ఒకఅస్సెసరును నియమించవలయును.

అటుయేర్పాటుచేయబడిన అస్సెసర్లుఅభిప్రాయమును ఆ ఆఫీసరు వ్రాతమూలముగా రెకార్డుచేస్తూవాటినివిమోచించి తానుతీర్పును చేయవలయును. అయితే, వారియొక్క అభిప్రాయములప్రకారమే ఆఫీసరునడచుకొనుటకు బద్ధుడైవుండడు. అనగా వారియొక్క అభిప్రాయములకు వ్యతిరేకము గాకూడ తీర్పుచేయవచ్చును.

ఫలమునుపంపకముచేయు విషయములో, ఈఆఫీసరుచేయుతీర్పును ఇరుపార్టీలు వొప్పుకొనినయెడల అందునుఅనుసరించి పంపకముచేయవచ్చును. ఆతీర్పుకుఒకపార్టీగానిలేక యిరుపార్టీలుగానివొప్పుకోనియెడలను,పైరుయొక్కమదింపుమీద పన్ను చెల్లించవలసివుండుఅన్నిసందర్భములలోనులేక పూర్ణమైన కిమ్మతుమనిశ్చయింపవలసియున్నప్పుడున్ను ఆ ఆఫీసరుఆమహసూలునుగాని పంటనుగాని మదింపువేసి చెల్లించవలసినపన్నును తీర్మానించవలయును. ఆయాపార్టీలకు నోటీసుమూలముగా తెలియపరచినతర్వాత తీర్పునుచెప్పి ఆఆఫీసరు తానుచేసిన చర్యయొక్కరిపోర్టును కలెక్టరుకుపంపవలెను.

అస్సెసర్లుయొక్క అభిప్రాయముతోటి ఆఫీసరుయొక్క అభిప్రాయము, తీర్పు, ఏకీభావముగావుండినయెడల ఆలాటితీర్పుఆఖరుదైవుండును. అట్లులేనపుడు, తీర్పుచెప్పిన దినము మొదలు వొకవారములోపల తీర్పుమీద ఆక్షేపణలను ఆయా పార్టీలు దాఖలు చేయవచ్చును. కలెక్టరు ఆ ఆక్షేపణలనువిని జరూరైనవిచారణలనుచేసి వుత్తరవులను చేయవలయును. ఇటు ఆక్షేపణలనువినునపుడు యిరుపార్టీలకు నోటీసుచేయవలసివుండును జరూరైనవిచారణలనుచేసి అనుటవలన పార్టీలుతెచ్చు సాక్ష్యమునుగాని లేదా కలెక్టరుకు తోచెడు సాక్ష్యమును గాని విచారించవచ్చునని అభిప్రాయము.

ఆక్షేపణసరియైనదిగా అనగా ఈసెక్షనుయొక్క 7 క్లాజు 2 వ పారాప్రకారముచేయబడిన ఆక్షేపణవొప్పతగినదిగావుండునెడల ఆఫీసరుచేసినతీర్పును కలెక్టరు రద్దుచేయువచ్చును.

ఇతరఆక్షేపణలుచేయబడినయెడలగాని లేక ఆక్షేపణలేచేయుబడనంతటగాని ఆఆఫీసరు చేసినతీర్పును కలెక్టరు కాయపరచవచ్చును; లేదా ఆయాపార్టీల వాదములను వినుటకు తగిన వీలుకలుగజేసి వారివాదములను విని అతనికి తోచునటుల ఆఆఫీసరు చేసినతీర్పును సవరింపవచ్చును. అప్పాడేపన్నును, ఖర్చులనుచెల్లించుటకు వుత్తరువుచేయవచ్చును. ఆవుత్తరువుమీద అప్పీలులేదు. ఆపన్ను, బాకీలకుగాను కాబడిన డిక్రీలవలెనే అమలుజరుపవలయును.

మదింపువేయబడువరకుగాని పంపకముచేయు వరకుగాని మహసూలునుగాని ఫలమును గాని తీసికొనిపోకుండ వుండునటుల వుత్తరువుమూలముగా ఆపవచ్చును.

ఈ సెక్షను నార్త్ వెస్టుప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 106 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 70 వ సెక్షనును అనుసరించియును వున్నది.

స్వామ్యముయొక్క విధమునుగురించిన తగాయిదాలను తీర్మానించుటకు కలెక్టరుకు అధికారములేదు, పన్ను ద్రవ్యరూపముగా చెల్లించవలయునా లేక మహసూలు మూలముగా చెల్లించవలయునా అనుటనుగురించి సద్భావముతోటి వివాదావుండినయెడల ఈసెక్షను ప్రకారముచర్య జరుపుటకుఅతనికి అధికారములేదు. (4 క. వీ. నో. 239). రయితుయొక్కపన్ను చెల్లించు జవాబుదారు లేదని చెప్పబడుతూవుండునపుడు, యేర్పాటు చేయుబడిన ఆఫీసరు ఒకతీర్మానమునకు వచ్చుటకు అధికారములేదు. (అ. పీ. నో. 1903, పు 40.)

కలెక్టరువలన మూడవపార్టీకి యివ్వవలశినదిగా తీర్పుచేయబడిన పైర్లను రయితు రాబట్టుకొనుటకు వ్యాజ్యమును తేవడముకు ఈసెక్షనుఅడ్డురాచాలదు. (32 క. 422).

69-70 సెక్షనులు భూస్వామికిన్ని రయితుకున్ను వుండుచర్యలను యేర్పరచుచున్నది. ఈలాటిచర్యలో ఈసెక్షనులప్రకారము రయితు పెంచినపయిరును మదింపువేసి పంపకముచేయవలసినదిగాఅమీనును నిర్ణయించినపుడు, అమీనుపంచిపెట్టినభాగమును భూస్వామితీసికొనక తిరుగబాటుచేసినందువలన కలెక్టరుయొక్క వుత్తరులమీద ప్రతివాదులవద్దడిపాజటువుంచగా వారుదానికిరశీదున్ను వ్రాశి అమీనుకుయిచ్చినారు. ప్రతివాదులవద్దవుంచబడిన పయిర్లయొక్క ఖరీదునువసూలు చేసికొనుటకుగాను భూస్వామి తెచ్చిన వ్యాజ్యములో (బెంగాల్ టెనెన్సి) ఆక్టుయొక్కనిబంధనలకు యీవ్యాజ్యము విరుద్ధముగా లేదనిన్ని ప్రతివాదులు వ్రాశియిచ్చిన రశీదువారికిన్ని, వాదికిన్నివుండుసహకారిత్వమును స్థిరపరచుచున్నదనిన్ని తీర్పుచెప్పబడెను. (ఇ. లా. రి. 223, 480).

బెంగాల్ టెనెన్సిఆక్టుయొక్క 69, 70 సెక్షనులు ఈయాక్టుయొక్క 74, 75 సెక్షనులకు అనుగుణ్యముగావున్నవి.

రెండవ సబ్ సెక్షనులో "సదరు ఆక్షేపమును రికార్డుచేయవలసినది" అని వున్నది. ఆలాటి ఆక్షేపణలను న్యాయశాస్త్రప్రకారము తీర్మానించుటకు ఆ ఆఫీసరుకు అధికారములేదు గాని ఉత్తరోత్తరా కలెక్టరువల్ల జరూరైన యెడల యోచించగలందులకు రికార్డులో మాత్రము వుంచవలయును. ఆలాటి ఆక్షేపమువల్లనే మదింపువేయుటకు ఆలశ్యముచేయగూడదు గాని అదిలేనట్టుభావించి మదింపు పని పూర్తిచేయవలయును.

6 వ సబ్ సెక్షనులో "చెల్లించవలసిన పన్నును నిశ్చయించవలయును" అనిచెప్పుట వలన ప్రస్తుతము వుండురేట్లు ప్రకారము ఫలములోని భాగముయొక్క కిమ్మత్తును నిశ్చయించవలయును. ఇందువల్ల 1 వ సబ్ క్లాజు ప్రకారము నియమింపబడిన ఆఫీసరుపన్ను యొక్క రేటును తీర్మానించుటకు అధికారమును కలుగజేశినట్టు అర్థముకాదు, అతని అధికారము

యెంతమట్టుకనగా 1 వ సబ్ సెక్షనులోను 4 వ సబ్ సెక్షనులోను వివరించిన "పంపకము, మదింపు, తీర్మానము" ఈపనులే చేయవలయును.

7 వ సెక్షనులో తీర్పుచెప్పిన తేదికితరువాత ఒకవారము రోజులులోపల దాఖలుకాబడిన ఆక్షేపణలను విచారణచేయవలయునని వున్నది. ఈసబ్ సెక్షనుయొక్క ఆఖరుపేరాలో వుదహరించిన "వేరేయేయాక్షేపమైన" అనుమాటలు మిక్కిలిగా అర్థమును యిచ్చుచున్నది. ఆమాటలవలన అవుద్యోగస్థులు తీర్పుచెప్పుటకు అధికారముగలిగిన, (అనగా పంపకము, మదింపు. తీర్మానము.) విషయములమీద చేయబడిన ఆక్షేపణలే అనియెంచవలయును.

ఆ ఆఫీసరు అతని అధికారమును మీరి ప్రవర్తించి పన్నుయొక్క రేట్లును యేర్పాటు చేసినయెడల అతని చర్యను చెల్లనిదిగా చేయుటకు ఆక్షేపణనే అక్కరలేదు. ఈలాటికేసులను తీర్మానించుటలో కలెక్టరు ఈవిషయమును యోచించవలయును.

7 వ సెక్షను యొక్క మూడవపారాలో "అట్టి ఉత్తరవు" అనివున్నది పన్నును చెల్లించవలయునని చేయబడిన వుత్తరువు బాకీకికాబడిన డిక్రివలె అమలుకలిగి వుండును.

పైరును మదింపువేసి పంపకముచేసికొనుటకు క్రమమైనకాలమందున్ను, స్థలమందున్ను భూస్వామిగాని లేక రయితుగాని స్వంతముగాగాని లేక అధికారము గలిగిన యేజంటు మూలముగాగాని హాజరవుటకు తప్పిపోయినయెడలగాని, లేక ఫలముయొక్క మదింపువిషయములోగాని పంపకము విషయములోగాని ఏదు తగాయిద్ధా పడినపుడు, వారి యిరువురిలో యెవరి దరఖాస్తుమీదనయినను ఆప్రకారము మదింపువేసి విభజించుటకు ఒక ఆఫీసరను నియమించుటకు ఈసెక్షనుయొక్క మొదటి సబ్ సెక్షనువల్ల కలెక్టరుకు అధికారమును యివ్వబడివున్నది. మదింపుసేయుటలో ఈ ఆఫీసరుకు సహాయ్యమునకుగాను అసెస్సర్లను యేర్పరచుకొనవలయునని 3వ సబ్ సెక్షనులో సదరు ఆఫీసరుకు అధికారమును కలుగజేయుబడివున్నది. ఈసెక్షనులో వుపయోగపర్చబడిన మాటలవలన ఇటు నియమింపబడిన ఆఫీసరు అసెస్సర్లను యేర్పరచవలయుననుట విధిగావున్నదిగాని అతనియిష్టమునకు వదులలేదు. మరియును ఇరు పార్టీలు వీరిని యేర్పాటుచేయువంతట ఆ ఆఫీసరే వారిని యేర్పాటు చేయువలయునని కూడ వున్నది. కాబట్టి మదింపుపంపకముచేయునపుడంతట ఆపనినిమిత్తము యేర్పడిన ఆఫీసరు ఇరుపార్టీలను వొక్కొక అసెస్సరును యేర్పాటుచేయవలయునని విధిగాతెలియపర్చి వారు యేర్పరచని యెడల తానే యేర్పాటుచేయవలయును, వీరలను యేర్పరచుటకు కారణము వేద్యమయ్యే వున్నది. సాధారణముగా, ఒకానొకనియొక్కతీర్పుమీద నమ్మకమువుంచుట సరియైనది కాదు, విభజించుటలో న్యాయమున్ను సమమున్ను పొందుటకు ఆఫీసరుతోటి మదింపు వేయుటలో ఒకరులేక యెక్కువమంది నిపుణులుకూడ చేరవలయును. ఈఅస్సెసర్లు వారియొక్క "కండ్లతోను బుద్ధితోను, అనుభవముతోను" ధరలను తీర్మానించతగినవారుగా మాత్రము వున్నారు, భూస్వామివొక అస్సెసరునున్ను రయితువొక అసెస్సరునున్ను హాజరుపరచునటుల కోరవచ్చునని ఆక్టులోవున్నది. వారు యేప్రకారముప్రవర్తించవలశినంమీదు గవర్నమెంటువారు యేలాటినిబంధనలుచేయుటకు యెడమివ్వలేదు. మరియు ఈ ఆఫీసరు యేలాటివాడుగా వుండవలసినదికూడ

వివరించలేదు. ఆఫీసరు అను పదమును వుపయోగించడమువలన యేమి వుద్యోగములేని ఖానిగీ మనుష్యుని ఆవుద్యోగస్తునిగా యేర్పాటుచేయవలయునని వున్నట్టు చట్టముయొక్క వుద్దేశ్యముకాదు, అలాటి మనుష్యునకు ఈ మదింపుపంపకము వేరేగాక మరి యేదైన వొకానొక హోదాకలిగిన జవాబుదారి వుద్యోగస్థుడుగా వుండవలసినట్టు యెంచతగివున్నది. ఈ పనికి కలెక్టరుకు ఆఫీసులోని బుద్ధిమంతుడైనటువంటిన్ని, అనుభవమున్ను ప్రదేశవిచారమున్ను తెలిసిన ఒకనిని ఈపనికి నిర్ణయించవలయును. ఈలాటి ఆఫీసరుతో కలిసి నమ్మకముగా అతనికి సహాయపడియోచనచెప్పను తగి ఆయాపైర్లథరలను చక్కగా తెలిసినవార్లను అసెస్సర్లనుగా భూస్వామిగాని రయితుగాని యేర్పాటుచేసికొనినయెడల బాగుండును. ఆజుబాజుగ్రామములో వుండే గొప్పరయితులు, వర్తకులు మరి యీలాటివారలు ఆ అసెస్సరుపనికితగినవారుగావుందురు పార్టీలలోవుండు ఒడంబడికను అనుసరించియు, పంపకము చేయవలయును. పార్టీలలో అలాటి ఒడంబడికలేనంతట భూస్వామి హక్కుకు గాని లేక రయితు హక్కుకుగాని యేమి యువిరోధముగాగాని, అనిశ్చయముగాగాని, నష్టముగాగానివుండకూడదు. ఈసెక్షనుయొక్క 5,6,7 సబ్‌సెక్షనులలో అసెస్సర్ల అభిప్రాయముతోటి ఆఫీసరు యేకీభవించినయెడలను, ఆ ప్రకారము యేకీభవించక భిన్నించినయెడలను జరుగవలసినచర్యకు నిబంధనలను యివ్వబడివున్నది. అసెసర్ల అభిప్రాయమున్ను ఆఫీసరుయొక్క అభిప్రాయమున్ను వేర్వేరైనంత ఆఫీసరే తీర్పుచెప్పవచ్చును. ఆతీర్పుపైసలుగా కాయపర్చగలందులకు కలెక్టరుకుపంపవలయును. ఆఆఫీసరుయొక్కచర్య సమ్మెరిచర్యవంటిది. సివిల్‌వ్యాజ్యెములలో చేయవలసినదానివలె అనుసరించపనిలేదు. ఈయాక్టువల్లగాని లేక గవర్నమెంటువారివల్లగాని మదింపువేయుటకు పంపకమునకు యేర్పాటుకాబడిన ఆఫీసరు సదరు రిపోర్టుపంపుటకు యేలాటి వొక నమూనా యేర్పాటుకాబడలేదు. ఎంతకాలములోపల తీర్పును కలెక్టరుకు పంపవలసినది ఆక్టులో ఉదహరించలేదుగాని తీర్పుచెప్పిన వారమురోజులలోపల ఆక్షేపణలను దాఖలు చేయవలయునని సెక్షనులోచెప్పబడివున్నది. గనుక సాధ్యమైనంతత్వరలో ఆఫీసరుయొక్క తీర్పును కలెక్టరుకు పంపవలయును.

76. పంపకముచేయు నిమిత్తమును మదింపు వేయు నిమిత్తమును, సదరు నియోగింపఁబడినఆఫీసరు, తనఅస్సెసర్లతోఁగూడ, మహసూలు ఏ భూమిమీఁద లేక యే కట్టడములోపల ఉన్నదో ఆభూమిలో లేకకట్టడములో ప్రవేశింపవచ్చును.

ప్రవేశించుటకుఁ గల అధికారము.

నోట్సు:—ఈ సెక్షను పంజాబు టెనెన్సి ఆక్టుయొక్క 18 (4) వ సెక్షనును అనుసరించి వున్నది.

6 వ అధ్యాయము.

పన్నును, వ్యాజ్యెముచేసిగాని చరాస్తిని లేక అధీనభూమిని జప్తుచేసి విక్రయించిగాని రాఁబట్టుకొనుట.

బాకీలను వ్యాజ్యెముచేసిగాని జప్తుచేసిగాని రాఁబట్టుకొనుట.

77. పన్నుబాకీ చెల్లింపవలసినదిగా ఏర్పడినతర్వాత ఎప్పుడయినను.—

(i) భూస్వామి సదరుబాకీని రాఁబట్టుకొనుటకు, కలెక్టరునెదుట వ్యాజ్యెము తేవచ్చును, మఱియు.

(ii) భూస్వామి, కడచిన పండ్రెండు నెలలోఁగా బాకీయేర్పడినపన్నువిషయమై ఈయాక్టునుబట్టి తనకు హక్కుగల మఱియేయితర పరిహారమునకైన తోడుగ, అట్లు చెల్లింపక తప్పిపోయిన రయితుయొక్క చరాస్తిని లేక పైర్లను లేకసదరు తప్పిపోయిన రయితుయొక్క అధీనములో నున్న భూమియొక్క లేక చెట్లయొక్క మహసూలును, తనసొంత జవాబుదారిమీఁద జప్తుచేయవచ్చును.

అయినను ఈక్రింది వస్తువులను బాకీ నిముత్తము జప్తుచేయఁగూడదు:—

(a) సదరు తప్పిపోయిన వానియొక్కయు, వానిభార్యయొక్కయు బిడ్డలయొక్కయు ధరించు వస్త్రములను, వంటపాత్రలను, పడకలను, పక్కబట్టలు వగైరాలను, తన మతాచారప్రకారము ఒకస్త్రీ ఇచ్చివేయఁగూడని ధరించెడి యాభరణములను ;

(b) అతని నాగళ్లను, సాగుబడి పనిముట్లను, దుక్కి పశువులను, రయితుగాని సాగుబడి చేయువాఁడుగాని చేర్చిపెట్టిన యెరువును మఱునటి సంవత్సరమందు అధీనభూమిని క్రమముగా సాగుబడి చేయుటకు అగత్యమైయుండునట్టి విత్తనపు ధాన్యమును.

నోట్సు:—పన్ను అనుమాటకర్థము 3 (11) వ సెక్షనులో యివ్వబడివున్నది.

అధీనభూమి	,,	3 (3)	,,	,,
బాకీ	,,	60	,,	,,
భూస్వామి	,,	3 (5)	,,	,,

ఈ అధ్యాయములో పన్ను చెరాస్తినిగాని లేక అధీనభూమినిగాని జప్తుచేసి విక్రయించుటవలనగాని సివిల్‌కోర్టులలో వ్యాజ్యెమును తెచ్చిగాని రాబట్టుకొనుటకు వుండు నిబంధనలను తెలుపుచున్నది.

77 వ సెక్షనుయొక్క మొదటి సబ్ సెక్షను ప్రకారము:—

(1) భూస్వామి కలెక్టరుయెదుట వ్యాజ్యము తేవచ్చును;

(2) భూస్వామిరయితుయొక్క కొంతఆస్తిని అతనిస్వంత జవాబుదారులు జప్తుచేయ వచ్చును. కొన్నితరహా వస్తువులను బాకీనిమిత్తము జప్తుచేయకూడదు.

ఈబాకీగత 12 నెలలో యేర్పడినపన్నుబాకీగావుంటేనేగాని భూస్వామిజప్తు చేయ వచ్చును. ఆకాలమునకుమించినయెడల ఆతనుస్వంతజవాబుదారిమీద జప్తుచేయకూడదు.

ఆస్తినిజప్తుచేయుటతో కూడ యితరతరహాపరిహారమునకు ఆధారమువుండినయెడల ఆ ప్రకారముకూడఅమలు జరుపవచ్చును.

జప్తుచేయవలసినవస్తువులు:—బాకీపడినరయితుయొక్క (1) చరాస్తి (2) పైర్లు (3) బాకీదారుభూమిమీద లేక చెట్లయొక్కమహసూలు. జప్తుచేయకూడని వస్తువులు:—పీటితపశీలు 77 (a) (b)లో వివరించబడివున్నవి.

భూస్వామిఅతనియొక్క స్వంతభూమియొక్క పాయకారిరయితును పన్నుచెల్లించనందుకు తొలగించవచ్చును.

మరి యేయితరతరహాపరిహారమునకైన తోడుఅనుటవలన అధీనభూమిమీదవుండుపైర్లను జప్తుచేశివిక్రయించడమువలన ఏఅధీనభూమిమీదబాకీ భర్తికానంతట అటునిలిచిన బాకీకిగాను వ్యాజ్యము తేవచ్చును. చాల్తిసంవత్సరముయొక్క బాకీకిగాను భూస్వామిజప్తు చేయవచ్చును. అంతకుముందటిసంవత్సరములబాకీకివ్యాజ్యము తేవలయును, ఫలమునుకొట్టులో పోసికొనుటకు పూర్వమురయితువద్దనుండి కొనుక్కొన్నతని స్వాధీనమునకు పోవుటవలన భూస్వామి దానిని జప్తుచేయక నిలిపివేయచాలడు. (3. అ. 424. 1 అ. పీ. నో. 1). ఇటుజప్తుచేయుటకుకూడ కాలావధి ఈసెక్షనులోవిధించబడివున్నది అనగా, బాకీపడినపిమ్మట 12 నెలలోపలనేజప్తు చేయవచ్చుననివున్నది.

ఈసెక్షనులో భూస్వాములు సివిల్ కోర్టులకువెళ్లి పన్నునువసూలైనను చేసుకొనవచ్చును. అంతకన్నసులభముగాను, శీఘ్రముగానురయితులు భూస్వాములకుచెల్లించవలసిన పన్నును భూమిలోనిఫలమువగైరాలను జప్తుచేసివిక్రయించుటవల్లను అధీనభూమినివిక్రయించుటవల్లను వసూలుచేసుకొనుటకుగాను ఈసెక్షనుయొక్క (ii)వ సబ్ సెక్షను యేర్పరచబడివున్నది.

వ్యవసాయసంమంధమైనపనిముట్లు వగైరాకొన్నిటిని మినహాయించి బాకీదారుయొక్క భూమిమీదవుండుఫలమునున్ను, అతనిస్వంతచరాస్తినిన్ని జప్తుచేయవచ్చుననుట చాలావిస్తారమైన అంశముగావున్నది. ఈలాటినిబంధనలు మొదట నార్త్ వెస్టు ప్రావెంసను రెంటులేక టెనెన్సిఅక్టులోవుండెను. ఆలాటినిబంధనలు చాలాఅక్రమములకు కారణమైనట్టుకనుక్కొనబడి రయితు యితరచరాస్తిని జప్తుచేయకూడదని కొత్తఅక్టులో నమూదుపరచినారు. ఆ ప్రావెంసనులో అటు వుండగా మదరాసు ఆలోచనసభవారు ఈ విషయములో వారిని అనుసరించలేదు.

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి అక్టుయొక్క 14 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి అక్టుయొక్క 121వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావెన్ససు టెనెన్సి అక్టుయొక్క 121వ సెక్షనును అనుసరించియునువున్నది.

పన్ను బాకీని వసూలుచేసికొనుటకు రయితుమీద కలెక్టరువద్దనేభూస్వామివ్యాజ్యము తేవలయును. ఆలాటి వ్యాజ్యమువిషయములో ఒరిజనల్ అధికారముగల సివిల్ కోర్టువారు 189 వ సెక్షన్ ప్రకారము యేలాటి విమర్శచేయకూడదు. అయితే పన్ను చెల్లించుటకు జామీనుగా వుండునతనిమీద వ్యాజ్యము తెచ్చునపుడుగాని (9 క. 383) లేక నమ్మకముదాచిపెట్టుకొనినవానిమీద వ్యాజ్యము తెచ్చునపుడుగాని (22 క. 480) అటుగాదు. అనగా, సివిల్ కోర్టులోనే వ్యాజ్యము తేవలయును. పన్నుబాకీలకుగాను కాబడిన డిక్రీలను యేలాగున అమలు జరుపుటకునిబంధనలు 133 వ సెక్షనులో యివ్వబడివున్నది. డిక్రీపొందిన తను నోటిమాటలమూలముగా తక్షణమే డిక్రీ అమలును జరిగించుటకు శలవు కావలెనని కోరిన యెడల ఆప్రకారము వుత్తరువునుయిచ్చుటకు కలెక్టరుకు 192 వ సెక్షనును (g) క్లాజుప్రకారము అధికారముకలుగజేయబడివున్నది. 201 వ సెక్షనును అనుసరించి డిక్రీ అమలుజరిగించగలందులకు సివిల్ కోర్టుకు దానిని ట్రాన్సుఫరుచేయవచ్చును.

బాకీనిమిత్తము తేబడిన వ్యాజ్యములో (1) పన్ను వాదికి యివ్వతగ్గదికాదనిన్ని మూడవమనుష్యునకు చెల్లించవలయుననిన్ని, (2) కోరబడినపన్ను చాలాగా వున్నదనిన్ని. వాదించినయెడల, 194, 195 సెక్షనులలోవుండుపద్ధతులను అనుసరించవలయును. (1) వాది ప్రతివాదికి భూస్వామిరయితుయొక్క అన్యోన్యసంమ్మంధమువున్నదాలేదా, (2) ఇపుడుచెప్పబడినబాకీ చెల్లించవలసినదేనా, చెల్లించకుండావున్నదా; అను సారాంశములను మాత్రమే బాకీకిగాను తేబడిన వ్యాజ్యములలో విచారించవలయును.

పన్నుకు అసామీగావుండునతనివలన తేబడినదావా పన్ను వసూలికి తేబడిన దావా. (27 క. 827. ఫుల్ బెంచి). కోర్టుయేలములో జమీన్దారిలోని పూర్వపు రయితుయొక్క హక్కును కొన్నతను విక్రయముకాయపరచు తేదికిపూర్వము బాకీపడుపన్ను వాయిదాలకు జవాబుదారుడుకాడు. (25 మ. 454; 4 క. 346). హెచ్చురేటుప్రకారము పన్నుకు తేబడిన వ్యాజ్యముతోసివేయబడినదనే కారణము పూర్వము నిర్ణయించిన రేటు ప్రకారము వుండుపన్నును దరిమిల్లాన వ్యాజ్యము తెచ్చుటకు అడ్డురాచాలదు. (15 క. 145). సం॥ 1901 IIరు) నార్త్ వెస్టు ప్రావెన్ససు టెనెన్సి అక్టుప్రకారము ప్రతివేర్వేరు అధీనభూమివిషయములో వేర్వేరు వ్యాజ్యము తేవలయును. (29 అ. 18., 34 క. 298).

కాలుకుతీసుకొన్నవాడు స్వాధీనమును పొందనపుడు భూస్వామిపన్నుకు దావా తేలేడు, ఏలననగా రయితుకు స్వాధీనముచేసి దానికి సంపూర్ణమైన అనుభవమును యిప్పించుటకు భూస్వామి బద్ధుడుగావున్నాడు. (అటుయివ్వలేను)(5 క. పీ. నో. 816). కాలుకిచ్చిన స్వాత్తు అనుభవములో భూస్వామి బలముగా అడ్డమువచ్చినయెడల, ఆలాగు అడ్డమువుండు కాలమంతయు పన్నును చెల్లించకనిలిపివుంచుటకు రయితుకు హక్కు వున్నది. (24 క.

296). సంపూర్ణమయినతొలగింపుగా వుండవలసిన జరూరులేదు. తిన్నని స్వాధీనమును, అనుభవమును బుద్ధిపూర్వముగా తొందరచేశినయెడల అంతేచాలినదిగావున్నది. (5. క. వీ. నో. 353).

యావన్మంది భాగర్లుఅయిన భూస్వాములున్ను, వారియొక్క రయితులున్ను, ఆయెస్టేటులోవారికివుండుభాగముల దామాషాను, భోగరులను వేర్వేరుగా పన్ను చెల్లించునటుల ఒడంబడికెను యేర్పరచుకొనినపుడు, అలాటి ఒడంబడికె అమల్లోవుండువరకు భాగర్ల పైకివొకడు, వ్యాజ్యములో తక్కినభాగర్లను ప్రతివాదులనుగా జేర్చి, స్వామ్యముయొక్క పూరాపన్నుకు వ్యాజ్యమును తెచ్చుటకు హక్కులేదు. (9 క. వీ. నో. 34).

ఒకఅధీనభూమియొక్క పూర్తిపన్నుకు భూస్వామి వ్యాజ్యము తెచ్చినపుడు, పన్నులో వొకభాగమునకుమాత్రమే అతనుహక్కుదారుగావున్నట్టు కనుక్కొనబడినయెడల, ఆతనితో భాగర్లనుఆవ్యాజ్యమును కక్షిదార్లనుగా చేయబడువరకుగాని, లేక రయితులు ప్రతిభూస్వామికిన్ని అతనిభాగపుపన్నును చెల్లించవలశినట్టు వుండుయేర్పాటు రుజువుపరచువరకు గాని వ్యాజ్యము త్రోశివెయ్యవలయును. (31 క. 707).

భాగర్లుగావుండు భూస్వాములువారలయొక్క భాగముల ప్రకారము పన్నును చాలాకాలమునుండి వేర్వేరుగా వసూలుచేసుకుంటూ వున్నట్టు వుండుకారణమువల్లనే, ఎల్లప్పటికి ప్రత్యేకముగా వసూళ్ళుచేసికొనుటకు పార్టీలుయేర్పాటును చేసికొనినట్టు యెంచకూడదు. (10 క. వీ. నో. 952: యస్. సి. 33 క. 1010). అలాటిభాగర్లు వొకే వ్యాజ్యములో చేరవచ్చును.

తనయొక్కభాగపుపన్నును ప్రత్యేకముగా వసూలుచేసికొంటూవుండిన భాగరుగా భూస్వామిపన్నుకుగాను తెచ్చువ్యాజ్యము పన్నుకుగాను తెచ్చిన వ్యాజ్య మనిపించుకొనును. (11 క. వీ. నో. 1026). అనేకమైనజాయింటు రయితులపైకి కొందరిమీద పన్నుకుగాను తెచ్చినవ్యాజ్యము పట్టతగ్గది. (11 క. వీ. నో. 1026).

కడచినపండ్రెండు నెలలలోగా బాకీయేర్పడిన పన్నువిషయమై మాత్రమే జప్తుచేయవచ్చుననివున్నది. ఈజప్తుభూస్వామియయినను చేయవచ్చును లేక అతనివల్ల క్రమంగా అధికారముకలుగజేయబడిన యేజంటయినను చేయవచ్చును. జప్తుచేయునపుడు ఆటంకపరచువానినిగాని లేదాబలవంతముతోగాని లేకరహస్యముగాగాని క్రమముగా జప్తు కాబడిన సొత్తునుతీసికొనిపోవువానినిగాని లేదా జప్తుచేయనివ్వకుండ సొత్తునుదాచినతనినిగాని 212 b) సెక్షనుప్రకారము శిక్షకులోబడును.

(1) ఈయాక్టుప్రకారము క్రమము జరుపుట యనుమిషతోగాని, (2) ఈయాక్టులోని నిబంధనలను క్రమముగాజరుపనివ్వకుండ అశ్రద్ధ చేసినయెడలగాని కాబడిన నష్టములకు వ్యాజ్యము తేవచ్చునని 213 వ సెక్షనులో వివరించబడివున్నది.

భూస్వామిరయితుతో పట్టాముచ్చలికాలు మార్చుకొని వుండిననేగాని, లేక అతను పుచ్చుకోతగ్గపట్టాను అతనికిటెండరు చేసినయెడలగాని లేక చెల్లతగినపట్టా ముచ్చిలి కాలు అమల్లోవుండిననేగాని జప్తువలన పన్నువసూలు చేసికొనుటకు అనుకూలమువుండదు. (4 మ. హై. కో. రి. 149).

సివిల్‌కోర్టులో పన్నునిమిత్తము భూస్వామిదావా తెచ్చినయెడల వ్యాజ్యములోకాబడిన తీర్పులోఅతనియొక్క దావాచేరిపోతున్నది. ఆక్టుప్రకారము అతనుజప్తుచేయజాలడు. (30 మ. 495).

నష్టములకుగాను భూస్వామిజప్తుచేయకూడదు. (28 క. 364). చెల్లతగిన జప్తుచేయుటకు ఆక్టులోని నిబంధనలను అనుసరించినట్టు రుజువుపెట్టవలసినది భూస్వామియందుండును. (14 మ. లా. జ. రి. 145). పన్నునిమిత్తము భూస్వామిజప్తుచేసి సొత్తులనువిక్రయించనియెడల జప్తు అమల్లోవుండువరకు పన్నుకువ్యాజ్యము తేకూడదు. పన్నుకువ్యాజ్యము దాఖలుచేయడమువల్లనే సమ్మెరిచర్యలలో యింకను వ్యవహరించుటకు ఆటంకములేదు. (17మ. లా. జ. రి. 294).

బాకీపడినరయితుయొక్క చరాస్తినిగాని లేక భూమిమీద పెరుగుతుండు పైర్లనుగాని లేకఫలమునుగాని వీటినిమాత్రమేజప్తు చేయవచ్చును, మూడవ మనుష్యునియొక్క చరాస్తి జప్తుచేయబడినయెడల, 89 వ సెక్షనుప్రకారము అందులకుఅతను దావా తేవచ్చును. అచ్చట వుత్తరువు అతనికివిరోధముగా అయినయెడల 91 వ సెక్షను ప్రకారము సివిల్ కోర్టులో పరిహారమునకు జప్తుదారునిమీద వ్యాజ్యము తేవచ్చును.

"పైర్లు" బాకీపడ్డరయితుయొక్క సొత్తుగావుండవలసిన జరూరులేదు, రయితుయొక్క అధీనభూమిమీద యెవరివలన పైరుపెట్టబడినను అలాగు పెంచబడినపైర్లను జప్తుచేయవచ్చును (24 A. 127). ఇదియేలననగా, అధీనభూమియొక్కఫలము పన్నుకుగాను మొదటి చార్జిగా వుండునని 5 వ సెక్షనులో చెప్పబడివున్నది.

పన్ను బాకీవసూలు చేసికొనుటకు భూస్వామి మూడు సంవత్సరముల లోపల వ్యాజ్యము తేవలయును. ఇదిబాకీపడిన తేదిమొదలు లెక్కించబడును. కలెక్టరుయొక్క తీర్పుమీదడిస్ట్రిక్టు కోర్టుకు అప్పీలుచేయవలయును. (షెడ్యూలు, A భాగము, సె 8 రు). జప్తును బాకీపడిన తేదిలగాయతు వొకసంవత్సరములోపల చేయవలయును. 78 (2) సె. 4.

జప్తు ఎట్లుచేయవలయును.

78. (1) జప్తుచేయుటకు పూర్వముగాని జప్తుచేయునపుడు గాని, భూస్వామిగానైనను క్రమముగా అధికారము పొందిన అతని యేజెంటుగానైనను ఉండఁగలట్టి జప్తుదారుఁడు, బాకీ మొత్తమును తెలుపుచు వ్రాతమూలమయిన యొక డిమాండును, ఆ డిమాండు ఏకారణములచేత చేయఁబడుచున్నదో ఆకారణములను తెలిపెడి లెక్కతో సహా, బాకీ చెల్లింపక తప్పిపోయిన వానికి అందఁజేయవలయును.

(2) సదరు డిమాండులోను లెక్కలోను జప్తుదారుడు తేది వేసి సంతకము చేసి దానినకలును, చెల్లింపక తప్పిపోయిన వానికిగాని అతని మామూలు వాసస్థలమయినది జప్తు ఏభూమికి సంబంధించి యున్నదో ఆ భూమికి సమీపమందుండుపక్షమున అట్టి వాసస్థలమందుండు అతని కుటుంబములో యుక్తవయస్సు వచ్చిన యేమగవానికయినగాని, చెల్లింపక తప్పిపోయినవానిచే అధికారము పొందిన యేజెంటుకుగాని, బాకీ ఏ తేదిని చెల్లింపవలసి యుండెనో ఆ తేదినుండి ఒకసంవత్సరము లోగా ఇచ్చి (సదరు డిమాండును లెక్కను) అతనికి అందజేయ వలయును; లేక అట్లు అందజేయుట సాధ్యము కానిపక్షమందు, నోటీసు నకలును, సదరు నోటీసు ఏభూమికి సంబధించినదో ఆభూమిలో వెల్లడి యయిన తావులో అంటించుట ద్వారా అందజేయవలెను. సదరు డిమాండులో—

(a) రావలసిన బాకీమొత్తమును, వడ్డీ ఉన్నయెడల దానిని,

(b) ఏయధీనభూమి విషయమై అది రావలసి యున్నదో దానిని,

(c) ఏ కాలమునకు గాను అదిరావలసి యున్నదో ఆకాలమును,

వివరింపవలయును.

నోట్సు:—భూస్వామి అనుమాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది.

ఏజంటు	,,	124	,,
బాకీ	,,	60	,,

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటరికవరి ఆక్టుయొక్క 14. 15 సెక్షనులను అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 125 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావెన్సను టెనెన్సి ఆక్టుయొక్క 122వ సెక్షనును అనుసరించియునువున్నది.

జప్తుదారుడు అనగా జప్తుచేయునతను భూస్వామిగానైనను వుండవలయును. లేక అతనివలన క్రమమయిన అధికారమునుపొందిన యేజంటుగానైనను వుండవలయును.

ఆలాటిజప్తుచేయునతను బాకీదారునకు, (1) బాకీమొత్తమున్ను (2) ఆడిమ్యాండు యేకారణమువలన చేయబడుచున్నదో ఆకారణమున్ను తెలుపు లెఖతోటి వ్రాతమూలమైన డిమ్యాండును బాకీదారుకు జారీచేయవలయును. (3) ఈడిమ్యాండులో జప్తుదారు సంతకము వుండవలయును. (4) ఆడిమ్యాండు జప్తుదారుయొక్క సంతకముచేసిన తారీఖుకూడ వుండవలయును (5) లెక్కలోకూడ జప్తుదారుయొక్క సంతకమున్ను తారీఖున్ను వుండవలయును.

బాకీపడిన తేది లగాయతు వొక సంవత్సరములోపల బాకీదారుకు అందచేయవలయును.

బాకీదారుకు ఈక్రింద వివరించినతరహాలలో వొకతరహాన అందచేయవలయును.

(1) బాకీ దారునకే ఒక ప్రతినియిచ్చుట, లేక (2) అతనిమామూలు వాస స్థలము జప్తు ఏభూమికి సంమ్మంధించియున్నదో ఆభూమికి సమీపమునవున్నపక్షమందు అట్టి నివాస స్థలమందుండు అతనికుటుంబములో వయస్సువచ్చిన మొగవానికి యిచ్చుట, లేక (3) బాకీ దారుయొక్క అధికారమునుపొందిన యేజంటుకుయిచ్చుట, ఈలాగు జారీ చేయుటకు అనుకూలించనపుడు,

(4) నోటీసు నకలున్ను, సదరు నోటీసు యేభూమికి సంమ్మంధించినదో ఆభూమిలో అందరికి అగుపించునటుల వెల్లడియాయినచోటున అంటించుట మొదటి సబ్ సెక్షనులోవుండు విషయములోటిన్ని మరికొన్నిసంగతులు డిమ్యాండులో వుండవలయును. డిమ్యాండులో వుండవలసిన యావత్తు అంశములు ఈదిగువవుదహరించడమైనది.

(1) బాకీదారు పేరు.

(2) రావలసినబాకీ మొత్తము.

(3) ఇంగుకు వడ్డీ వుండినయెడల ఆవివరము.

(4) ఏకాలమునకు బాకి రావలసియున్నదో ఆకాలము.

(5) ఇంగుకు లెక్క.

(6) జప్తుదారుయొక్క సంతకము.

(7) తారీఖు.

ఈడిమ్యాండు రెండు ప్రతులుగా తయారుచేయవలయును. ఒకప్రతిని పైన వుదహరించినప్రకారము బాకీదారుకు అందచేయవలయును. రెండవప్రతిమీద అతని సంతకమును పుచ్చుకోవలయును. భూమివుండుగ్రామములోను భూమిలో వెల్లడి అయిన స్థలములోను అంటించడముద్వారా జారీచేయబడినయెడల ఆవివరమును రెండవ ప్రతి మీద నమూదుపరచవలయును. రెండవసబ్ సెక్షనులో డిమ్యాండు వ్రాత మూలముగానుండవలెననిన్ని దానిని జప్తుచేయునతను సంతకము చేయవలయుననిన్ని వున్నది. ఆలాటిసంతకమును డిమ్యాండుపూర్తిచేయబడినతర్వాత చేయవలసినది లేక ముందు చేయవలసినది ఆసబ్ సెక్షనులో వివరించలేదు. భూస్వామి డిమ్యాండును సంతకముచేసిన పిదప అందులో వుండవలసిన వివరములను భర్తిచేసిన యెడల అందువలననే అది చట్టప్రకారమైనదికాదు. (6 మ. వా. జ. రి. 192). సంతకము అనుట వలన మోహరు వేయడముకూడా చేరును. సె 3 (17). సంతకము అనుటవలన గుర్తు (నిషాని) కూడచేరును. (6 మ, లా. భ. రి. 209).

ప్రతి ఆధీనభూమికి వేర్వేరు డిమ్యాండులు వుండవలెనా అనువిషయమై 28 క, 364 ను చూడవలయు. బాకీదారుకు డిమ్యాండును జారీచేయవలయును, వ్యవసాయదారు

బాకీదారుగాక మరియొకడుగావున్న యెడల అతనికికూడను డిమ్యాండుయొక్క నకలును జారీచేయవలయును. 79 (2) సెక్షనును చూడవలయును. రయితుకు వ్రాతమూలమైన డిమ్యాండు జారీచేయుటకు తప్పిపోయినపుడు వుండుఫలము విషయమై 104 (1) వ సెక్షనును చూడవలయును. సరిగావున్నట్టు రుజువుపరచని డిమ్యాండును అనుసరించి అధీన భూమియొక్క విక్రయము జరిగినపుడు, అలాటి విక్రయమును రద్దు చేయవలయును. (26 మ. 260., 17 మ. ల. జ. రి. 294).

సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 78 వ సెక్షను ప్రకారము నవుకరు కుటుంబస్థుడు కాడు. ఖుద్దుననే జారీచేయుటనుగురించి తీర్మానించుటలో దూరమున్న దారియొక్క వివరమున్ను యోచించవలసిన అంశములేదు. (14 మ. లా. జ. రి. 25).

అన్యదేశములో రయితు కాపురముండునెడల భూస్వామి తాను స్వంతముగా వెళ్లిగాని లేదా యేజంటును పంపిగాని ఖుద్దున జారీచేయవలెనని సెక్షనులో వుద్దేశించబడలేదు. (18 మ. 30).

సాధారణమైన విధమున ప్రతివాదికి జారీకానంతట, అందుకుభర్తిగావుండు జారీచేయువిధమును అనుసరించ వలయును. (29 మ. 324). కొంతకాలము గైరుహాజరు కావడమువల్లనే యీవిధమున జారీచేయుటకు ప్రయత్నించ కూడదు. (21 మ. 419. 21).

"యుక్తవయస్సు" అనుటవల్ల మెజారటి ఆక్టుప్రకారము వయస్సువచ్చినంతను అని అర్థము చేయకూడదు. కుటుంబములో యేమనుష్యునకైతే నోటీసు తెలియపరచవలయునో అలాటివానికి తెలియపరచ తగినంత జవాబుదారిగల వయస్సు వచ్చినంతను అని అర్థము. (34 క. 787).

ఈసెక్షనులో డిమ్యాండునోటీసును జారీచేయుయావత్తుపూచి భూస్వామిదిగా యేర్పరచడమయినది. మరియును యీలాటినోటీసును జారీచేయుటలో గవర్నమెంటు అధికారస్థుల సహాయమునుకోరకూడదు. బెంగాల్ టెనెన్సిఆక్టులో నోటీసునుకోర్టులమూలముగా జారీచేయవచ్చునని వున్నది. అంతసదుపాయమును యీయాక్టులోయివ్వలేదు. నోటీసువ్రాతమూలముగాగాని అచ్చుమూలముగాగాని వుండవలసినది విధిగావున్నది. అందులో ఈసెక్షనులో చెప్పబడిన (a, b, c,) విషయములు స్పష్టముగా నమూదుపరచివుండవలయును. బాకీదారుకుగాని, అతనియేజంటుకుగాని, బాకీదారుని వాసస్థలమందుండు అతని కుటుంబములోని యుక్తవయస్సువచ్చిన యే మొగవానికైనను నోటీసును జారీ చేయవలయునని వున్నది. లేక బాకీ సంబంధించినభూమిమీద అందరికి తెలియుచోటనంటించ వలయునని వున్నది. ఇటుతపశీలుగా డిమ్యాండు నోటీసు జారీచేయు యేర్పాటుచేయుటకు కారణ మేమనగా భూస్వామికి కనబడక రయితు తప్పించుకొనునపుడు భూస్వామి అతనిని వెతుకుతూ తిరుగక వుండ గలందులకు డిమ్యాండును జారీచేయువిధము యింతతపిసీలుగా యివ్వబడినది.

ఒకేరయితు అనేకగ్రామములలో భూమికి రయితుగా వుండి భూస్వామికి అందుబడని సందర్భములో భూమిమీద అంటించడము ద్వారా జారీచేయవలయును.

ఈ సెక్షనును 1864 సంవత్సరం II మదరాసు రివిన్యూ వసూలు ఆక్టుయొక్క 8 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

79. (1) డిమాండు తక్షణమే చెల్లింపఁబడిననే తప్ప, జప్తుదారుఁడు బాకీమొత్తమునకును జప్తు కర్చులకును కావలసినంతమట్టుకు సొత్తును జప్తుచేయవచ్చును. మఱియు అతఁడు సదరు సొత్తుకు ఒక జాబితాను లేక వివరణమును వెంటనే తయారుచేసి దానిలో తేది వేసి సంతకము చేసి, దానిని తప్పిపోయినవానికి ఆలస్యము చేయకుండ పైకడపటి సెక్షనులో వ్రాఁతమూలమైన డిమాండును అందఁజేయుటకు నిబంధించియుండు ప్రకారము అందఁజేయవలెను. అట్టిజాబితా యొక్క లేకవివరణముయొక్క నకలును, వ్రాఁతమూలమైన డిమాండుయొక్కయు లెక్కయొక్కయు నకలును, బాకీలకుఁగాను జప్తుచేయఁబడిన సొత్తును విక్రయించుటకు 1839 వ సంవత్సరపు మదరాసు 7 వ ఆక్టు ననుసరించి అధికారము పొందినట్టియు ఇందు లోనికముందు విక్రయించు ఆఫీసరు అని చెప్పఁబడునట్టియు పబ్లిక్ ఆఫీసరునకు, తప్పిపోయినవానికి డిమాండును అందఁజేసిన పది దినములలోఁగా, జప్తుదారుఁడు పంపవలెను.

బాకీకి జప్తుతగినంతదిగా నుండవలెను; సొత్తుజాబితాను ఖామందునకు ఇచ్చి నకలునువిక్రయించు ఆఫీసరునకు పంపవలెను.

(2) సాగుబడి చేసినవాఁడు తప్పిపోయినవాఁడు కాకుండ ఇతరుఁడని జప్తుదారునికి తెలిసియుండునెడల, డిమాండుయొక్కయు సదరుసొత్తు జాబితా లేక సొత్తువివరణము యొక్కయు నకలును అదేవిధముగానే సదరు సాగుబడిచేసినవానికి అందఁజేయవలెను లేక యియ్యవలెను.

నోటుసు:—బాకీయనుమాటకర్థము 60 వ సెక్షనులో వివరించబడియున్నది.

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 15, 16 సెక్షనులను అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 125 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 123 వ సెక్షనును అనుసరించియునువున్నది.

బాకీదారుకు డిమ్యాండునుకనుపరచగానే బాకీమొత్తమును చెల్లించవలయును. అటు చెల్లించనంతట జప్తుదారుడు డిమాండులో యెంతమొత్తము నమూదువున్నదో ఆమొత్తమును

జప్తుమొత్తమున్ను మాత్రము వసూలుచేసికొనుటకు యెంతవస్తువులను జప్తుచేయవలయునో అంతఖరీదు రాతగ్గవస్తువులనే జప్తుచేయవలయును.

జప్తుచేస్తూనే జప్తుదారుడు జప్తుచేయబడిన సొత్తులజాబితాను తయారుచేయవలయును. ఆజాబితాలో జప్తుదారుడు సంతకముచేసి జప్తుచేసినతారీఖునువేసి బాకీదారుకు 78వ సెక్షనులో వివరించిన ప్రకారము అందచేయవలయును.

డిమాండుయొక్క నకలును, లెక్కయొక్క నకలును జప్తుచేయబడిన వస్తువుల జాబితానున్ను, ఈ మూడింటిని 1839 వ సం॥ మదరాసు 7 వ ఆక్టుప్రకారము విక్రయించుటకు అధికారముగల పబ్లీకు ఆఫీసరుకు పంపవలయును. ఈలాగు డిమ్యాండును బాకీదారుకు అందజేసిన పదిదినములలోగా పంపవలయును. ఇందువల్ల బాకీదారుకు డిమ్యాండును అందజేసిన 10 దినములలోపల డిమాండు ప్రకారము జప్తుచేయవలయును అర్థము.

భూమిని సాగుబడిచేసినవానియొక్క ఆస్తినిజప్తుచేసినపుడు, సాగుబడిదారుకు జప్తు డిమాండుయొక్కయు, సొత్తుజాబితాయొక్కయు నకలును యివ్వవలెను.

ఇది పైర్లను జప్తు చేసినపుడు చెయ్యవలసిన అంశముగావున్నది.

తగాయిదామీద పన్నును చెల్లించవచ్చును. (110 వ సెక్షనును చూడవలయును).

బాకీమొత్తమునకు జప్తు కర్చులకు కావలసినంతమట్టుకు మాత్రమే సొత్తును జప్తు చేయవచ్చును. 81 వ సెక్షనులో జప్తువిపరీతముగా వుండకూడదని వున్నది.

డిమ్యాండు తక్షణము చెల్లింపబడిన నేతప్ప జప్తుచేయవలయును, డిమ్యాండుజారీచేసిన తర్వాత రయితు జప్తుచేయునతనిని కొంచముకాలము యివ్వవలయునని కోరినయెడల, జప్తుచేయునతను 10 రోజులు వాయిదా యిస్తున్నాడు. పదునొకొండవరోజునకూడ బాకీ చెల్లించనంతట ఆటుతర్వాత జప్తుచెయ్యవచ్చునా? ఈప్రకారము జప్తుచేయుటను ఆటంకపరచుటకు ఈసెక్షనులో యేమియును చెప్పబడలేదు. సెక్షనులో డిమ్యాండు తక్షణంచెల్లించనని యెడల జప్తుచేయునతనికి జప్తుచేయను అధికారమును యిచ్చుచున్నదిగాని బాకీదారుకు డిమాండుజారీచేసినతక్షణము జప్తుచేయవలయునని చెప్పలేదు, బాకీదారుడు డిమ్యాండును అందచేసిన 10 రోజులలోపల పబ్లీకు ఆఫీసరుకు జప్తుకాబడిన ఆస్తియొక్క జాబితానుగాని లేక వివరమును గాని లేక పంపవలయునని సెక్షనులో చెప్పబడివున్నది. ఆలాటిలీస్టు వాస్తవ్యముగా జప్తుచేయబడిన తర్వాత తయారుచేయవలయును డిమ్యాండుజారీ అయిన కొన్ని రోజులకు తర్వాత జప్తుచేయబడినయెడల, బాకీదారుకు డిమ్యాండుజారీచేసిన పదిరోజులలోపల జాబితాను పంపుటకు అనుకూలించదు, కాబట్టి, డిమ్యాండు జారీకాబడిన వెంటనే జప్తుచేయవలయుననిన్ని, జప్తుచేయునతడు వాయిదానుయిచ్చి వాయిదా అయినపిదప జప్తిచేయుటకు స్వతంత్రమును యివ్వనట్టు చట్టముయొక్క అభిప్రాయముగావున్నట్టు చెప్పతగివున్నది.

ఈ సెక్షనులో వుదహరించిన సొత్తు జాబితానుగాని లేక సొత్తువివరణమునుగాని యివ్వనియెడల వుండుఫలముకు 104 వ సెక్షనును చూడవలయును.

ఈ ప్రెసిడెన్సిలోని యావన్మంది తహశ్శీల్దార్లకు రివిన్యూబాకీకిగాను జప్తుకాబడిన ఆస్తినియేలమువేయుటకు కమ్మిషనర్లకుగల అధికారములను 1839 సంవత్సరం 7 రు మదరాసు ఆక్టుయొక్క 2వ సెక్షనుప్రకారము యివ్వబడివున్నది. ఆ ఆక్టుయొక్క 6వ సెక్షనుప్రకారము తహశ్శీల్దార్లకువుండు అధికారమును వారితాబే పబ్లీకు వుద్యోగస్థులకు కలుగజేయవచ్చును ఆలాగు అధికారమును కలుగజేయుట కలెక్టరుయొక్క వుత్తరువులకులోబడివున్నది.

వ్యవసాయదారు బాకీని చెల్లించి పైర్లను జప్తికాకుండకాపాడుకొనవచ్చును. అటుల చేసిన యెడల 108 (1) వ సెక్షనులోవుండు హక్కును పొందగలను న్నాడు.

ఈసెక్షనుయొక్క 2 వ సబ్ సెక్షనులలో "సాగుబడిచేసినవాడు తప్పిపోయినవాడు కాకుండ ఇతరుడని జప్తుదారుకు తెలిసిన యెడల సదరు సాగుబడిచేసిన వానికి అందు చేయవలెను లేక యియ్యవలెను" అనివున్నది. ఇందువలన వ్యవసాయదారుణికికూడ భూమి మీది పైరు జప్తుచేయబడినదని తెలియగలందులకు డిమాండునున్ను జప్తుచేయబడిన సొత్తు జాబితానున్ను యివ్వవలయునని వున్నది.

ఈసెక్షను 1864 సం॥ II రు మదరాసు రివిన్యూ వసూలు ఆక్టుయొక్క 8-9 సెక్షనులతోటి సంప్రతించవలయును.

80. జప్తుచేయుటకు అధికారము గల మనుష్యుడు నెమ్మదికి ఏ భంగమును కలుగకుండ ఆపుటకు అవశ్యకమయిన సాహాయ్యమునకుగాను అత్యంత సమీపమందుండు పోలీసు స్టేషనులో అడుగుకొనవచ్చును, అట్లు అడుగుకొనబడిన యాయధికారి అట్టి పని నిమిత్తము అట్టి జప్తుకాలమందు హాజరయి యుండునట్లు ఒక పోలీసు ఆఫీసరునుగాని యెక్కువ మందినిగాని పంపవలయును.

జప్తుదారుడు పోలీసు సాయము నుపొందవచ్చును.

నోట్సు:—ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటరికవరి ఆక్టుయొక్క 19 వ సెక్షనును అనుసరించివున్నది.

ఈసెక్షనును 1864 వ సంవత్సరపు II రు మదరాసురెవిన్యూవసూలు ఆక్టుతోటిసంప్రతించవలయును.

ఈసెక్షనులో భూస్వామి కోరినపుడు పోలీసుస్టేషన్ ఆఫీసరు సహాయము చేయువలయునని చెప్పబడివున్నది. పేచీలుగానుండు రయితులు జప్తుదారును సకల అల్లరిపెట్టడము కద్దు. ఈలాటి అల్లరలను ఆపగల వుద్దేశ్యముతోటి ఈసెక్షను నమూనుపరచబడినది.

81. జప్తు అతివిశేషముగా నుండఁగూడదు; అనఁగా, జప్తుచేయఁబడిన యాస్తియొక్క విలువ, రావలసిన బాకీ మొత్తమునకును జప్తుకర్చులకును సాధ్యమగునంతమట్టుకు సమానముగా ఉండవలయును.

జప్తు బాకీకి తగినంతదిగా ఉండవలయును.

నోట్సు:—బాకీయనుమాట కర్థము 60 వ సెక్షన్‌లో వివరించబడివున్నది.

ఈసెక్షనును రద్దుకాబడిన మదరాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 24 వ సెక్షనుతోను నార్‌త్ వెస్టు ప్రావెంసను టెనెన్సిఆక్టుయొక్క 123 వ సెక్షనును అనుసరించివున్నది.

జప్తు అతివిశేషముగా వుండునెడల కలెక్టరు 104 వ సెక్షనుప్రకారము క్రమము జరుపవచ్చును.

ఈసెక్షనును అనుసరించి చేయకూడదని అతివిశేషముజప్తు 213 వ సెక్షన్ ప్రకారము కోర్టుపరిహార వ్యాజ్యమున ఆధారముగావుండును. (27 మ. 210).

ఈసెక్షనును 1864 సం॥ II మదరాసు రెవిన్యూవసూలు ఆక్టుయొక్క 14 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

82. జప్తు సూర్యోదయమునకు తర్వాతను సూర్యాస్తమయమునకు ముందును చేయవలయును, గానివేఱ వేళలందు చేయఁగూడదు.

జప్తు వేళ.

నోట్సు:—ఈ సెక్షనును రద్దు కాబడిన రెంటు రికవరి ఆక్టుయొక్క 25 వ సెక్షనును అనుసరించివున్నది.

సూర్యాస్తమయము అయినతరువాత జప్తుచేసినయెడల బాకీదారు జప్తునురద్దు చేయవలయునని దావాతేవచ్చునా? ఆలాగుచేసినజప్తు న్యాయవిరుద్ధమైనదిగనుక దావా తేవచ్చును.

ఈసెక్షనును 1864వ సంవత్సరము II రు మదరాసు రెవిన్యూ వసూలు ఆక్టుయొక్క 15 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

83. (1) జప్తు చేయఁబడియున్నను నిమిత్తము లేకుండ, కోయకుండ నిలిచియున్న పైర్లను సేకరింపఁబడని యితర ఫలితమును, సదరు పైరుయొక్క సొంతగాఁడు కాపాడ వచ్చును, మఱియు జప్తుదారునికి నోటీసు ఇచ్చినతర్వాత కోయవచ్చును, సేకరింపవచ్చును.

మహసూలునుకోసి భద్రము చేయుటకు హక్కు.

(2) ఆపైరుయొక్క సొంతగాఁడు సదరు పైరును లేక ఫలితమును కాపాడుటకు, కోయుటకు లేక సేకరించుటకు అశ్రద్ధ చేయునెడల,జప్తుదారుఁడు సదరు సొంతగాని కర్చుమీఁద అట్లు చేయవచ్చును.

(3) జప్తు చేయఁబడిన సొత్తును ఆ కార్యమునకై జప్తుదారునిచే నేమింపఁబడు మనుష్యుని హవాలాలో ఉంపవలయును; అట్లు నేమింపఁబడు మనుష్యుఁడు దానిని సమీపమందుండు అనుకూలమైన యొకస్థలమందు సొంతగాని కర్చుమీఁద విలువచేయవలెను.

నోట్సు:—ఈసెక్షనును నార్‌త్ వెస్టు ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 124 సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 126వ సెక్షనును అనుసరించియునువున్నది.

98 వ సెక్షనును అనుసరించి వేగరను నశించు పయిర్లుగాని ఫలములుగాని జప్తుచేయునతను సాధ్యమయినంత త్వరగా విక్రయించవచ్చును. ఫలమును కాపాడుటలోను కోయుటలో పోగుచేయుటలోను రయితును ఎవరైనను ఆటంకము చేసినయెడల 212 (c) లో యేర్పాటుకాబడిన శిక్షకు పాత్రుడవును, జప్తుకాబడిన ఆస్తిపోగొట్టినయెడలగాని జప్తుచేసినతనికివుండు జవాబుదారిని 88 వ సెక్షను వివరించుచున్నది.

ఈసెక్షనుయొక్క మొదటి సబ్‌సెక్షను ప్రకారము, జప్తుకాబడిన పైర్లనురయితు కాపాడవలయును. ఆలాగు అతను వాటిని కాపాడుటకు వొకమనుష్యునిని 3 వ సబ్‌సెక్షను ప్రకారము జప్తుదారు నియమించవచ్చును. ఈ మనుష్యునకు కాబడే ఖర్చు సొంతదారుడు భరించవలయును.

ఈసెక్షనను 1864 వ సంవత్సరము II మదరాసు రెవిన్యూ వసూలు ఆక్టుయొక్క 11 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

ఈసెక్షనుయొక్క మొదటి సబ్‌సెక్షను ప్రకారము భూమిమీద కోయకుండవుండు పైర్లను యితరఫలితమును, జప్తుకాబడినప్పటి, వాటిస్వంతదారుడు కాపాడవచ్చును. అయితే ఆలాటివాటిని కోయుటకు ముందు రయితు జప్తుచేసినతనికి తాను కోయలేక పోగుచేయుచున్నానను సంగతిని నోటీసుమూలముగా తెలియపరచవలయును. ఆలాగున సొంతదారుడు వాటిని జాగ్రతపెట్టనంతట, సొంతదారుయొక్క ఖర్చుతోటి జప్తుచేసినతను వాటిని కాపాడుటకు మరియొకమనుష్యుని యేర్పాటుచేయవచ్చును.

ఆలాగు వాటిని కాపాడుటకు యేర్పాటుకాబడిన మనుష్యుడు పైర్లను ఫలమును కాపాడవలయును, సొంతదారుయొక్క ఖర్చుతోటి వాటినికోసి పోగుచేయవలయును.

జప్తుదారుఁడు ఏ స్థలములను బలాత్కారముగా తెరవవచ్చును.

84. జప్తుదారుఁడు, ఏ లాయమునయినను, పశువులకొట్టము నయినను, ధాన్యపు కొట్టునయినను, గిడ్డంగినయినను, విడియింటి నయినను, లేక వేఱె కట్టడము నయినను, బలవంతముగా తెఱచుట చట్టపు సమ్మతముగా నుండును, మఱియు అతఁడు వెలుపటితలుపు తెఱవఁబడియుండెడి యేవాస గృహములో నయినను ప్రవేశింపవచ్చును, మఱియు బాకీచెల్లింపక తప్పిపోయినవాని దయినట్టియు అచ్చటఉంపఁబడినట్టియు ఆస్తిని జప్తుచేయుట కొఱకు అట్టివాస గృహములోని యే గది తలుపునయిన పగులగొట్టి తెఱవవచ్చును; అయినను, ఇందులో ఇఁకమీఁద నిబంధింపఁబడి యున్న ప్రకారమయిననే తప్ప, అట్టి నివాస గృహములో జనానాకు లేక స్త్రీల నివాసమునకు ఉపయోగపఱుపఁబడుచుండు ఏగదియొక్క తలుపు నయినను పగులఁగొట్టి తెఱచుటగాని అందు ప్రవేశించుట గాని యెన్నడును అట్టి జప్తుదారునికి చట్టపు సమ్మతమై యుండనేరదు.

నోటు:—బాకీయను మాటకర్థము 60 వ సెక్షనులలో యివ్వబడివున్నది.

ఈసెక్షను రద్దుకాబడిన రెంటరికవరి ఆక్టుయొక్క 28వ సెక్షనును అనుసరించివున్నది.

నివాసస్థలముయొక్క వెలుపటి తలుపు మూయబడియుండినయెడల 85 సెక్షను ప్రకారము జప్తిదారుడు చర్యపుచ్చుకొనవలయును. ఈసెక్షనుయొక్క నిబంధనల ప్రకారము నడచుకోనందుకు శిక్ష 112 (3) లో యివ్వబడివున్నది.

ఈసెక్షనును 1864 వ సం ॥ II మదరాసు రివిన్యూ రికవరి ఆక్టుయొక్క 19 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

జప్తికుగాను బలాత్కారముగా కొన్ని స్థలములను తెరవవచ్చును. అందులోవుండు వాటిని జప్తి చేయవచ్చును. ఆలాగు బలాత్కారము తెరవచ్చునవియేవనగా.

(1) లాయము, (2) పశువుల కొట్టము, (3) ధాన్యపుకొట్టము, (4) గిడ్డంగి, (5) విడియిల్లు, (6) వేరేకట్టడము.

జప్తిదారుడు వాసగృహములో కూడవెళ్లవచ్చును. ఆలాటివాస గృహము యొక్క వెలుపటితలుపు తెరవబడి యుండవలెను. అటు వాసగృహము వెలుపటి తలుపు తెరవబడి యుండినయెడల లోపలికివెళ్లి బాకీదారుఆస్తిని జప్తిచేయుటకొరకు ఆవాసగృహములోని యే గదితలుపునయినను పగులగొట్టవచ్చును. ఇందుకు వొకషరావున్నది అదియేమనగా, ముందు చెప్పబొయ్యేదుఅనగా 85 వ సెక్షనులోని నిబంధనల ప్రకారముతప్ప, జనానాకున్ను లేక స్త్రీలనివాసమునకు వుపయోగములోనుండు గదియొక్క తలుపును పగులగొట్టి తెరచుటకు అధికారములేదు.

పోలీసు ఆఫీసరు నెదుట తలుపులు బలవంతముగా తెఱచి జనానాలోప్రవేశించుటకుఅధికారము.

85. పైకము చెల్లింపక తప్పిపోయినవాని యాస్తి, వెలుపటి తలుపు మూయఁబడియున్న నివాసగృహమందుఁగాని లేకయేకాంత స్థలమని దేశాచారమునుబట్టి యెంచఁబడుచు స్త్రీలకుఁగాను ఉపయోగపఱుపఁబడుచుండునట్టియే గదులలోఁగాని ఉంపఁబడి యున్నదని యెంచుటకు జప్తు దారునికి కారణమున్న యెడల, అట్టిజప్తు దారుఁడు అతి సమీపమందలి పోలీసుస్టేషను హవాలా కలిగియుండు ఆఫీసరునకు ఆసంగతిని రిపోర్టు చేయవలయును. అందుపైనిఆస్టేషను చార్జికలిగి యుండు ఆఫీసరు ఆస్థలమునకు ఒక పోలీసు ఆఫీసరును పంపవలయును. అతనియెదుట జప్తు దారుఁడు, అట్టి నివాసగృహముయొక్క వెలుపటి తలుపును మఱియు ఆగృహములో జనానా తప్పమఱియే గదియొక్కయయిన తలుపును బలవంతముగా తెఱవవచ్చును. మఱియుజప్తుదారుఁడు, జనానాలోనుండు స్త్రీలనుమఱొక చోటికి పంపుటకు క్రమమయిన నోటీసుఇచ్చినతర్వాతను. (వారు దేశాచారములనుబట్టి బహిరంగముగా కనఁబడని పెద్దాగల స్త్రీలైనయెడల) వారినితగిన రీతిని మఱొక చోటికి పంపుటకు ఉపాయములు కలుగఁజేసిన మీఁదటను, పయికము చెల్లింపక తప్పిపోయినవాని యాస్తి అచ్చట ఏదయిన ఉంపఁబడి యున్నయెడల దానిని జప్తుచేయుటకయి, పోలీసు ఆఫీసరు నెదుట, జనానా గదులలో ప్రవేశింపవచ్చును. అట్టియాస్తి యేదయిన కనఁబడినయెడల, దానిని వెంటనేఅట్టి గదులలోనుండి తొలఁగించి, ఆ గదులలో అదివఱకు ఉన్నవారు మరలఅందు ప్రవేశించుటకు వీలుగా నుంపవలయును.

నోటు:—ఈ సెక్షనును రద్దు కాబడిన రెంటు రికవరి ఆక్టుయొక్క 29 వ సెక్షనును అనుసరించివున్నది.

ఈసెక్షను 1864వ సంవత్సరము నె IIరు మదరాసు రెవిన్యూ వసూలు ఆక్టు యొక్క 20 వ సెక్షనుతో సంప్రతించవలయును.

ఈసెక్షనులో పోలీసుఆఫీసరునెదుట తలుపులను బలవంతముగా తెరచి జనానాలోను స్త్రీలువుండుచోటిలోను ప్రవేశించుటకుగాను వుండునిబంధనలను వుదహరించబడివున్నది.

84 వ సెక్షనులో వెలుపటి తలుపు మూయబడియున్న నివాసగృహము లోగానున్న జనానాకులేక స్త్రీల వుపయోగముకొరకు వుండుయింటిలో ప్రవేశించి కొన్ని నిబంధనలకు లోబడి ప్రవేశించవలయునని వున్నది. అలాటిస్థలములో బాకీ దారుయొక్క ఆస్తివున్నదని యెంచుటకు కారణమువున్నయెడల, సమీపమందుండు పోలీసుస్టేషన్ ఆఫీసరుకు తెలుపవలయును పోలీసుస్టేషన్ ఆఫీసరు జప్తుదారుకు సహాయము చేయునిమిత్త ఒకపోలీసు ఆఫీసరును పంపవలయును. అతనియెదుట నివాసస్థలముయొక్క వెలుపటితలుపునున్ను, ఆ నివాసస్థలములోవుండు మూయబడినయేగదియొక్క తలుపునైనను బలవంతముగా తెరవవచ్చును, గాని జనానాతలుపున అంగానున తెరవకూడదు. జనానాలోకి ప్రవేశించవలసి వచ్చినయెడల జనానాలోనుండు స్త్రీలు మరియొక్కచోటికి వెళ్ళ వలయునని వారికి తెలియపరచి ఆ ప్రకారము మరియొకచోటికి వెళ్ళుటకు వారికిఅనుకూలమునుయిచ్చి, బాకీదారు యొక్క ఆస్తి ఆగదులలో వుండునెడల పోలీసు ఆఫీసరునెదుట ఆగదులలోప్రవేశించి, జప్తుకుతగిన ఆస్తి యేమైనను అచ్చట వుండినయెడల వాటిని ఆస్థలమునుండి తొలగించి జనానా అదివరలో వుండు వారిని ప్రవేశించుటకు వదలివేయవలయును.

86. జప్తుదారుఁడు జప్తుచేయఁబడిన యెడ్లచే లేక పశువులచే పని చేయింపఁగూడదు లేక జప్తుచేయఁబడిన యాస్తిని వాడు కొనఁగూడదు. పశువులకు లేక యితర జీవజంతువులకు కావలసిన యాహారమును అతఁడు పెట్టవలయును, మఱియు అందులకుఁగాను అయ్యెడి కర్చు చెల్లింపక తప్పిపోయిన రయితు మీఁద కర్చుగా నేర్పడి జప్తుకర్చుగా రాఁబట్టుకొనఁదగి యుండును.

జప్తు చేయఁబడిన పశువులను లేకవస్తువులను వాడు కొనఁగూడదు.

నోట్సు:—రయితు అనుమాట కర్థము 3 (15) వ సెక్షనును చూడవలయును.

ఈ సెక్షనును రద్దుకాబడిన రెంటురికవరి ఆక్టుయొక్క 23 వ సెక్షనుతో సంప్రతించవలయును.

''పనిచేయింపగూడదు'' అని యుండుటవలన, రయితుయొక్క యెడ్లను పశువులను పైరువుండు భూములకు నీరుతోలుటకుగాని, పైర్లఫలించనపుడు వాటిని త్రొక్కించి నురివుటకుగాని కూడ వుపయోగించకూడదను అర్థమును యిచ్చుచున్నది. అలాటి సందర్భములో పైర్లనుకాపాడుటకు అద్దెకుయెడ్లను పశువులను తేవలయునుగదా. అలాటి ఖర్చును రయితు భరించడము అతని చాలాకష్టముగా వుండదా.?

ఈసెక్షనును 1864 సంవతర్సరము సెII నెంబరు మదరాసు రెవిన్యూ వసూలు ఆక్టుయొక్క 12 సెక్షనుతో సంప్రతించవలయును.

87. (1) ఈ యధ్యాయమును బట్టి జప్తు చేయఁబడిన మీఁదటను విక్రయమునకుఁగాను నియమింపఁబడిన తేదికి ముందు ఎప్పుడైనను, పైకము చెల్లింపక తప్పిపోయినవాఁడు, సాగుబడి చేసినవాఁడు లేక ఆస్తి సొంతగాఁడు, 78 వ సెక్షను ననుసరించినట్టి వ్రాఁతమూలమైన డిమాండులో ఉదాహరింపఁబడియున్న మొత్తమును, తర్వాత ఏర్పడి వడ్డితోడను తగిలిన కర్చులతోడను జప్తుదారునికి టెండరు చేయవచ్చును లేక యిచ్చివేయవచ్చును లేక జప్తుదారునికి తృప్తికరముగా జామీను ఇయ్యవచ్చును; అంతమీఁదట ఆ జప్తుదారుఁడు ఆ టెండరును, పైకము చెల్లును, లేక జామీనును గుఱించి వ్రాఁతమూలమగు (అక్నాలెడ్జ్ మెంట్) చెల్లుచీటిని ఇచ్చి వెంటనే ఆ జప్తును విడుదలచేయవలయును.

డిపాసిటు చేసిన మీఁదటఁ గాని పైకము ఇచ్చిన మీఁదటఁ గాని లేక జామీను ఇచ్చినమీదటగాని జప్తును విడుదలచేయుట.

(2) జప్తుచేయబడిన యాస్తి విక్రయింపఁబడక ముందు ఎప్పుడైనను, తప్పిపోయిన వాఁడుగాని, సాగుబడి చేసినవాఁడుగాని లేక జప్తుచేయఁబడిన సొత్తుకు సొంతగాఁడుగాని, 78 వ సెక్షను ననుసరించినట్టి వ్రాఁతమూలమైన డిమాండులో ఉదాహరింపఁబడియున్న మొత్తమును, తర్వాత ఏర్పడిన వడ్డితోడను కర్చులతోడను విక్రయించు ఆఫీసరువద్ద చెల్లించినయెడల, సదరు విక్రయించు ఆఫీసరు దానికి రసీదు ఇచ్చి వెంటనే జప్తును విడుదలచేయవలయును.

నోట్సు:—ఈ సెక్షనును రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 22 వ సెక్షనున్ను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 136 (1) వ సెక్షనున్ను, నార్త్ వెస్టుప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 127 వ సెక్షనున్ను అనుసరించివున్నది.

ఈ సెక్షనుప్రకారము చెల్లించు వ్యవసాయదారుయొక్క లేక స్వంతదారుయొక్క హక్కులను 108 లో వివరించబడివున్నది. తకరుతో టెండరుచేయబడినప్పటికి అది 110వ సెక్షను ప్రకారమువొప్ప తగ్గదిగావున్నది, జామీనుఒప్పుకొనినయెడల బాకీవుండుమొత్తమును జామీనుదారువల్ల వసూలుచేయుటకు ప్రస్తుతమువుండు ఆక్టులోనిబంధనలు యేమియును లేదు.

ఈ సెక్షనును 1864 వ సంవత్సరము నె 2 రు మదరాసు రెవిన్యూవసూలు ఆక్టుయొక్క 10, 11 సెక్షనులతోటి సంప్రతించవలయును.

జప్తునుండి యెవడు సొత్తును విడదలచేయవలసినదిన్ని యీ సెక్షనులో వివరించబడి వున్నది. అవి యేవనగా:—(1) విక్రయమునకు నియమించిన తేదికిముందు ఎప్పుడైనను డిమ్యాండులోని బాకీపైకమునున్ను తర్వాతవడ్డిన్ని కర్చులున్ను చెల్లించినపుడు, టెండరు చేసినపుడు. (2) జప్తుదారునికి తృప్తికరముగా జామీను యిచ్చినపుడు, జప్తునుండి సొత్తులను విడుదలచేయవచ్చును. అలాటివాటికి చెల్లుచీటిని యివ్వవలయును.

జప్తుచేయబడిన ఆస్తివిక్రయము అవుటకు పూర్వము ఎప్పుడేగాని యీప్రకారం విక్రయించు ఆఫీసరుకు డిమ్యాండులోని మొత్తమున్ను, దరిమిల్లావడ్డిన్ని కర్చులనున్ను చెల్లించిన యెడల ఆ ఆఫీసరు రశీదును యిచ్చిజప్తును వదలించవలయును.

జప్తుచేయబడినపుడు అంగుల పైకమును ఈదిగువ వుదహరించిన ముగ్గురిలో వొకరు చెల్లించవలయును:

(1) బాకీదారు,

(2) సాగుబడిచేసినవాడు,

(3) ఆస్తి సొంతగాడు,

జప్తుచేయఁబడిన యాస్తినశించినందుకు లేక దానికి హాని కలిగినందుకుజప్తుదారుని పూచి.

88. జప్తు చేయఁబడిన యాస్తి జప్తుదారుని వశములో నుండఁగా, అతఁడు దానిని కాపాడుటకు యుక్తమయినంత జాగ్రత పుచ్చుకొనిన కారణముచేత, అది దొంగిలిపోయిన యెడల, కనబడకపోయినయెడలచెడిపోయిన యెడల లేక నశించిపోయినయెడల, జప్తుదారునిమీఁద సొంతగాఁడు నష్టికిఁగాను కలెక్టరునెదుట వ్యాజ్యెము తేవచ్చును.

నోట్సు:—జప్తుచేసి నతనుజప్తుచేసిన ఆస్తిని అతనిస్వాధీనములో వుండునపుడు జాగ్రతగా కాపాడవలయును. అతనిఅజాగ్రతవలన దొంగిలి పోయిన యెడల గాని, కనబడక పోయినయెడలగాని, నశింపు అయినయెడలగాని, చెడిపోయిన యెడలగాని ఆయానష్టముకు జప్తుదారు పూచిగావుండుటయే గాక కలెక్టరువద్ద నష్టమునకు అతని మీద వ్యాజ్యమును తేవచ్చును.

ఈసెక్షను రద్దుకాబడి మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 20 వ సెక్షనును అనుసరించయును, నార్త్ వెస్టుప్రావెంసను టెనెన్సుఆక్టు యొక్క 146 సెక్షనును అనుసరించియునువున్నది.

నష్టములకు డిక్రినిపొందుటకు పూర్వము సొంతదారుడు వాస్తవ్యముగా నష్టముపొంది మొత్తమును రుజువుపరచవలయును-(8 పీ. రి. 220) తొందరపుట్టించెడు జప్తుకు కలెక్టరు ఈ సెక్షనుప్రకారము నష్టములకు తీర్పు చెప్పవచ్చును. (5 పీ. రి. ఆక్టు X రూలింగ్సు 68) జప్తి తొందరపెట్టునదిగా వుండిననుగాని లేక జప్తిచేయుటలో ఈయాక్టుయొక్క నిబంధనల ననుసరించి జరుగనంతటగాని, 213వ సెక్షనుప్రకారము నష్టములకువ్యాజ్యకారణమవుతున్నది.

జప్తు రద్దుకాబడినతరువాత, అక్రమముగా జప్తుకాబడినసొత్తును యిచ్చి వేయుటకు తిరుగుబాటుచేసినయెడల అటులతిరుగుబాటు చేయడమువల్ల ఈసెక్షను ప్రకారము వ్యాజ్యము తెచ్చుటకు కారణముకాదు. (3 మ. 121). జప్తుకాబడిన పశువులకు పెట్టిన మేత ఖర్చు ఈసెక్షను ప్రకారము వసూలు చేయుటకు వీలులేదు, (26 మ. 183). జప్తుచేయు నతను భూస్వామిని గాని లేక అతనివలన క్రమముగా అధికారమును పొందిన యేజంటుగా గాని వుంటున్నాడుగాన వీరిలో యెవరు జప్తుచేయుచున్నాడో అతనిమీద వ్యాజ్యెము తేవలయును. (78 వ సెక్షనుయొక్క 1 క్లాజును చూడవలయును). జప్తుకాబడిన సొత్తు 83 (3)వ సెక్షను ప్రకారము జప్తుచేయు నతనివలన ఒక మనుష్యుని స్వాధీనము చేయబడినపుడు ఆలాటి మనుష్యుని స్వాధీనములో ఆసొత్తులు వుండునపుడు దొంగిలిపోయిన యెడల కనబడక పోయిన యెడల చెడిపోయిన యెడల లేక నశించిపోయిన యెడల ఆలాటిసందర్భములో కూడ జప్తుచేసి నతనే వాటినష్టమునకు పూచిగా చేయబడునా అనువిషయము సందేహముగా వున్నది. "జప్తుదారు వశములో నుండగా, అతడు దానిని కాపాడుటకు యుక్తమయినంత జాగ్రత పుచ్చుకొనిన కారణముచేత" అని సెక్షనులో వుంటున్నది. జప్తుకాబడిన సొత్తు మూడవ మనుష్యుని స్వాధీనములో వుండుటవలన పైన వుదహరించిన వాక్యములోని రెండు ముఖ్యాంశములకు యెడములేదు. 83 (3) వ సెక్షను ననుసరించి నియమింపబడి నతను జప్తుదారుయొక్క యేజెంటుగానె వుండునెడల, యేజంటుయొక్క చర్యలకు జప్తుదారు జవాబుదారుగా వుండునెడల, జప్తుదారుడు భూస్వామియొక్క యేజెంటుగా నుండునపుడు కూడ భూస్వామి మీద వ్యాజ్యము తేక వుండుటకు కారణము లేదు. (11 పీ. రి.) నార్త్ వెస్టు ప్రావెంసను యొక్క 146 వ సెక్షనులో జప్తు చేయునతను యేజంటుగా వుండినను గాని నౌకరుగా వుండనను గాని భూస్వామి తోటి జాయింటుగా వ్యాజ్యములో ప్రతివాదుననుగా చేయువచ్చునని చెప్పబడి వున్నది.

సొత్తు దొంగిలిపోయిన, కనుబడక పోయిన చెడిపోయిన, నశించిపోయిన తేదిలగాయతు ఆరునెలల లోపల వ్యాజ్యము కలెక్టరు యెదుట తేవలయును.

కలెక్టరు తీర్పుమీద డిస్ట్రిక్టు కోర్టుకు అప్పీలుకలదు.

చట్టములయొక్క నిబంధనలకు విరుద్ధముగా ప్రతివాది నడుచుకొనుట అనగా జప్తుచేయుటకు అతనికి అధికారములేక వుండుటగాని లేక చట్టప్రకారం అతను నడవలేదనిగాని రుజువు పరచుటకూడా వాదియందు వున్నది. (15 పీ. రి. 543).

జప్తుచేయఁబడిన యాస్తిలో మూఁడవ మనుష్యునికిఁ గలహక్కును గురించి లేక బాధ్యతను గురించి దావా.

89. జప్తు చేయఁబడియున్న చరాస్తిలో దేనికయిన హక్కు లేక బాధ్యత కలదని దావాచేసెడి మూఁడవ మనుష్యుఁడు, విక్రయపు తేదికి ముందు కలెక్టరునకుఁగాని విక్రయముజరిగించు ఆఫీసరునకుఁగాని దరఖాస్తు పెట్టుకోవచ్చును ; అంతట కలెక్టరు వెంటనే విచారణ చేసి లేకచేయించి, తగినకారణము కనఁబడినయెడల, అట్టిసొత్తు విక్రయమును నిలుపుదలచేయవచ్చును. కలెక్టరు ఆదావాను గురించి తనకు యుక్తమని తోఁచునట్టి హుకుమును జారీ చేయవలయును.

నోట్సు:—ఈసెక్షనులో మూడవపార్టీ జప్తుచేయుబడిన చెరాస్తిలో హక్కు వున్నట్టు తగాయిదా చేసినయెడల జరిగించవలసిన పద్ధతులను వివరించు చున్నది.

జప్తుకాబడీన చరాస్తిలో హక్కు బాధ్యతగల మూడవ మనుష్యుడు ఆలాగు జప్తుకాబడిన ఆస్తివిషయమై తగాయిదా చేయవచ్చును, ఈలాటి దరఖాస్తువిక్రయము జరిగించు ఆఫీసరుకు పెట్టవలయును. అటు పెట్టుటలోను విక్రయతారీఖుకు ముందు పెట్టవలయును.

ఆలాటి దరఖాస్తు రాఁగానే కలెక్టరు విచారణ చేయవచ్చును లేదా యితర ఆఫీసరు ద్వారావిచారణ చేయించవచ్చును, తగుమైన కారణములు వుండునెడల విక్రయమును కలెక్టరు నిలుపుదల చేయవచ్చును. ఈదరఖాస్తు మీద కలెక్టరు అతనికితగినదని తోచెడు పరిహారమును యివ్వవచ్చును.

ఈసెక్షను రద్దుకాబడి మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 32 వ సెక్షనును అనుసరించి వున్నది.

మూడు మనుష్యులయొక్క హక్కులవిషయమై ఈసెక్షనులో చెప్పబడివున్నది. అటు చెప్పుటలో కూడ చరాస్తి విషయమైయ్యే చెప్పబడివున్నది. అధీనభూమి మీద పెరిగెడు పైర్లకుగాని లేదా దానిమీదవుండు చెట్లయొక్క ఫలము విషయములో దావా తేకూడదు ; యేలననగా వాటిమీద పన్నుకు అవి మొదటి పూచిగా వున్నవి, జప్తు కాబడిన ఆస్తిసివిల్ ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క 240 వ సెక్షన్ ప్రకారము వచ్చుకేసులవలె తన స్వంతలేఖకుగాను లేక తనస్వంత ఆస్తిగాను వుండక ఇతరమనుష్యునకుగాను ట్రస్టుగా తనవద్ద వున్నట్టు ఈసెక్షనును అనుసరించి దావా తేకూడదు, జప్తును రద్దుచేయవలయునని బాకీదారు దావా తెచ్చుటకు 96 వ సెక్షను యేర్పడివున్నది. ఈ సెక్షను ప్రకారము కాబడిన వుత్తరువువలన నష్టమునుపొంది నతను పరిహారము నిమిత్తము వ్యాజ్యమును తెచ్చుటకు 91 వ సెక్షను యేర్పాటు కాబడియున్నది.

"వెంటనే విచారణచేసి" యనుటవలన దావా దారుయొక్క సద్భావములను కనుక్కొనుటకున్ను, విక్రయము నిలిపివుంచవలెనా అని తీర్మానించుటగాను ఆపదములను వుపయోగించ బడినవి. ఈవిషయమై సెక్షనులో యేమియు సూచించక వుండినప్పటికి దావా విషయమైన నోటీసును భూస్వామికి యిచ్చి, దావాయొక్క ఆక్షేపణలను కలెక్టరు వినవలయును. 192 (b) సెక్షను యీసెక్షనుకు అన్వయించదు, 192 వ సెక్షనుయొక్క మొదటి సెక్షననుసరించి ఈ యాక్టుప్రకారము జరుపబడు అన్నిచర్యలకు సివిల్ ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క నిబంధనలు అన్వయించును, సివిల్ ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క 278 మొదలు 283 వరకువుండు సెక్షనులు దావాలకు సంబంధించినవి.

ఇందుకు కాలావధి 30 రోజులు, జప్తుచేసిన తేది లగాయతు కాలము లెక్కించబడును. కలెక్టరు చేసిన వుత్తరవుమీద అప్పీలులేదు. (షెడ్యూలు, B భాగము, నె 14 రు).

జప్తుచేసిన కాలమునకున్ను. విక్రయతారీఖున్ను యెంతకాల విళంబము వుండినను విక్రయమునకు ముందు మూడవ పార్టీతన దావానుగురించి కలెక్టరువారుకుగాని లేక విక్రయించు ఆఫీసరుకుగాని దరఖాస్తు చేయవలయును,

ఈ సెక్షనును 1864 సం॥ నెం 2 రు మదరాసు రెవిన్యూ రికవరి ఆక్టుయొక్క 17 వ సెక్షనుతో సంప్రతించ వలయును.

జప్తు చేయఁ బడకుండ ఆఁపుటకై దగాగా ఎత్తికొనిపోయినట్టిఆస్తిని లేకజప్తుచేయఁబడినతర్వాత బలాత్కారము గాఁగాని రహస్యము గాఁగాని తీసికొనిపోయినట్టిఆస్తిని ఒప్పగించుట.

90. జప్తుదారుఁడు దరఖాస్తు పెట్టుకొనినమీఁదట,—

(a) బాకీలకుఁగాను జప్తుచేయ బడకుండ ఆఁపుటకయి పైకము చెల్లింపకతప్పి పోయినవాఁడు చరాస్తిని దగాగా ఎత్తికొనిపోయినాఁడని,

(b) ఒకతడవ జప్తుచేయబఁడిన చరాస్తిని ఏమనుష్యుడైనను బలాత్కారముగాఁగాని రహస్యముగాఁగాని తీసికొనిపోయినాఁడని.

కలెక్టరుకు తృప్తికరముగా రుజువుచేయబడినయెడల, కలెక్టరు జప్తుదారునికి ఆ యాస్తిని ఇచ్చివేయవలయునని లేక దానివిలువను చెల్లింపవలయునని ఆజ్ఞాపించుచు హుకుము జారీచేయవలయును.

నోట్సు:—బాకీ అనుమాటకర్థము 60 వ సెక్షనులో చూడవలయును.

జప్తుకానివ్వక దగాగా చరాస్తిని యెత్తికొని పోయినాడనిగాని లేక జప్తు చేయుబడిన ఆస్తిని బలాత్కారముగాగాని రహస్యము గాగాని తీసుకొని పోయినాడని జప్తు చేయునతను దరఖాస్తుచేసినమీదట కలెక్టరు విచారించవలెను. విచారణలో రుజువుఅయినయెడల జప్తుదారుకు ఆస్తిని యిచ్చివేయునటుల వుత్తరువుచేయవచ్చును లేదా అందులవిలువ చెల్లించ వలయునని వుత్తరువుచేయవచ్చును.

ఈ సెక్షనుప్రకారము చర్య పుచ్చుకొనుటకు పూర్వము జప్తుచేయునతను దరఖాస్తు చేయవలయును; లేనంతట కలెక్టరు ప్రవేశించకూడదు.

ఈ సెక్షను మదరాసు రెంటురికవరీఆక్టుయొక్క 26, 27 సెక్షనులను అనుసరించివున్నది. అర్జీపుచ్చుకొని, సమ్మనులుజారీచేసి, పార్టీలనున్ను, వారిసాక్ష్యమునున్ను విన్నతరువాత వుత్తరువు చేయడమే ఈ సెక్షనును అనుసరించి యివ్వబడిన అధికారమును చెలాయించుటకు తగుమైనపద్ధతిగా కనబడుచున్నది. (4 మ. హై. కో. రి. 401). ఈ సెక్షను ప్రకారము యివ్వబడినవుత్తరువువల్ల నష్టమునుపొందినమనుష్యుడు పరిహారము (కంపెన్సేషను)నిమిత్తము 91 వ సెక్షను ననుసరించి సివిల్‌కోర్టులో వ్యాజ్యము తేవచ్చును. క్రమముగా జప్తుకాబడు ఫలమును బలవంతముగాగాని లేక దొంగతనముగాగాని యేమనుష్యుడైనను తీసుకొని పోయినను లేక జప్తుకాకుండా వుండగలందులకు ఆసాస్తునుమోసముగా తీసుకొనిపోయినను అతనిని 212 (b) సెక్షనుప్రకారము శిక్షించవచ్చును.

మోసముగా తీసుకొని పోవుట.—ట్రాన్ సఫర్ ఆప్ ప్రాపర్టి ఆక్టుయొక్క 53 వ సెక్షనులో మోసకృత్యమైన ట్రాన్సుఫర్లను గురించిచెప్పుచున్నది. ఆసెక్షనువు ఆధారమైన నిబంధనలు, ఏదైనవొకానొక ట్రాన్సుఫరు మోసమైనది అవునా కాదా అను విషయమై తీర్మానించుటకు ఆధారముగావుండును.

మోసమఅను కారణమువలన విక్రయమునుగాని లేక తనఖానుగాని రద్దు చేయుటకు ఆలాటివిక్రయము మాయఅయినట్టున్ను వ్యక్తముగా అములుజరుగునటుల వుద్దేశ్యము లేనట్టున్ను రుజువుపరచవలయును. (20 మ. 467.) ఏదైనవొక వ్యవహారము నిజమైనది లేక మిషయైనది తీర్మానించుటలో యోచించవలసిన అంశములు(29 బొం. 428)లో యివ్వబడివున్నది.

బాకీపడినతేది లగాయతు ఆరునెలలలోపల కలెక్టరువద్ద ఈ సెక్షను ప్రకారము సొత్తును మోస కృత్యము తీసుకొని పోబడిన దానిని యిచ్చి వేయునటుల చేయుటకు దరఖాస్తు చేయవలయును. కలెక్టరు వుత్తరువుమీద అప్పీలులేదు. (షెడ్యూలు, B భాగము నె 15 రు.)

బలవంతముగాగాని లేక రహస్యముగాగాని జప్తుకాబడిన ఆస్తిని తీసికొనిపోయినతేది లగాయతు 30 రోజులలోపల ఆలాగుతీసుకొని పోయినఆస్తిని మరలవొప్పగింత చేయ గలందులకు కలెక్టరు వద్ద దరఖాస్తు చేయవలయును. (ఈవిషయమై కలెక్టరుచేసిన వుత్తరువు మీద అప్పీలులేదు షెడ్యూలు, B భాగము నె 16 రు).

ఈ సెక్షనును 1864 సంవత్సరము నె 2 రు ఆక్టుయొక్క 16, 18 సెక్షనుల తోటి సంప్రతించవలయును.

(కాంపెన్సేషనుకు) ప్రతీకారమునకుఁగాను వ్యాజ్యెము.

91. 89 వ లేక 90 వ సెక్షను ననుసరించి ఆస్తి నేదైనను జప్తుదారునికి ఒప్పగించి వేయునట్లుగాని ఇచ్చివేయునట్లు గాని లేక దానివిలువను చెల్లించునట్లుగాని ఆజ్ఞాపించుచు జారీచేసెడి యుత్తరువువలన తృప్తిజెందని యే మనుష్యుడైనను,

సదరు జప్తుదారునిమీఁద (కాంపెన్సేషనుకు) ప్రతీకారమునకుఁగాను సివిల్ కోర్టులో వ్యాజ్యెము తేవచ్చును.

నోట్సు:—ఈసెక్షనును బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 140. వ సెక్షనుతో సంప్రతించ వలయును.

ఈ సెక్షనుప్రకారం తేవలసిన వ్యాజ్యమునకు ఈయాక్టులో కాలావధి యేర్పడి వుండలేదు. ఈ సెక్షనువలన వుద్దేశించబడిన వ్యాజ్యము సివిల్‌ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క 283 వ సెక్షనును అనుసరించితేబడు వ్యాజ్యము వంటిది. ఆలాటి వ్యాజ్యము వుత్తరువు అయిన తేది లగాయతు వొకసంవత్సరము లోపల తేవలయును. లిమిటేషన్ ఆక్టు షెడ్యూలు యొక్క యితర ఆర్టికలులో కాలావధి యేర్పడ నందువలన, ఆఆక్టు యొక్క రెండవ షెడ్యూలులోని 120 వ ఆర్టికలుప్రకారము 6 సంవత్సరములు ఈసెక్షన్ ప్రకారము తేబడు వ్యాజ్యమునకు కాలావధివున్నది. 3 వీ. రి. ఆక్టు X 139 లో లిమిటేషన్ ఆక్టుయొక్క 2 వ ఆర్టికలు అన్వయించు చున్నదని అభిప్రాయ పడినారు.

ముందుండు 212 వ సెక్షనులో జప్తుకాబడిన ఫలము విషయములో చట్టవిరుద్ధముగా నడచుకొనిన యెడల శిక్షవిధించ బడివున్నది.

పరిహారము నిముత్తము తెచ్చిన వ్యాజ్యములో వాది డిక్రీపొంద గలందులకు అతను పొందిననష్టమును సాక్ష్యముద్వారా రుజువుపర్చ వలయును. (8 వీ. రి. 220).

ఈ సెక్షనులోని ''ఏమనిషియైనను'' అనుటవలన జప్తును ప్రతివాదనుచేయును వ్యాజ్యమును దాఖలు చేయునతను వ్యవసాయ దారుగా గాని లేక రైతుగా గాని వుండవలెనను జరూరులేదు. జప్తుకాబడిన సొత్తుయొక్క స్వంతదారుగా వుండు యెవరైనను వ్యాజ్యము తేవచ్చును, ఉదాహరణము:—ఒక సంవత్సరమునకు రయితు చెల్లించవలసిన దరిమిల్లా సంవత్సరమునకు రయితు చెల్లించవలసిన పన్ను బాకీకిగాను అతనిపయిరును జప్తుచేసి, విక్రయించగా వ్యవసాయదారు కాని, రయితుకాని A అనునతని వలన కొనబడెను. భూమిమీద నుండి పైరును తీసుకొని పోవుటకుముందు వ్యవసాయదారు చెల్లించవలసిన దరిమిల్లా సంవత్సరపు బాకీకి ఆదే పయిరును భూస్వామి జప్తుచేసినాడు, జప్తు విషయమై ప్రతివాదను A అనునతను చేయువచ్చును, (13 ఆ. వీ. నో. 16),

విక్రయమునకుఁగాను దరఖాస్తు.

92. (1) జప్తుదారుఁడు 79 వ సెక్షనులో చెప్పఁబడినట్టి జాబితాలోఁగాని వివరణములోఁగాని ఉదాహరింపఁబడిన సొత్తును విక్రయించుట కయి విక్రయించు ఆఫీసరునకు జప్తుతారీఖునుండి పదు నేను దినములలోఁగా దరఖాస్తు చేసికో వలయును.

(2) అట్టి దరఖాస్తు ఏదియు చేసికోఁబడనియెడల, సదరు సొత్తుమీఁది జప్తు సదరు పదునేనుదినముల కాలము ముగిసినంతట అములులో నుండక నిలిచిపోవును.

నోట్సు :—ఈ సెక్షనును రద్దుకాబడిన మదరాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 18 వ సెక్షనును తోను, నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 128 వ సెక్షను తోను సంప్రతించవలయును.

98 వ సెక్షనును అనుసరించి వేగరము నశించు పోవుస్థితిలోనుండు పైర్లనుగాని ఫలములనుగాని జప్తు చేయునతను సాధ్యమైనంత త్వరలో విక్రయింపవచ్చును. విక్రయించు ఆఫీసరుకు ఈ సెక్షను ప్రకారము వుత్తరువు కొరకు దరఖాస్తు చేయనంతట కాబడు ఫలముకు 104 వ సెక్షనను చూడవలయును, దరఖాస్తులోని విషయములకు 93 వ సెక్షనును చూడవలయును, దరఖాస్తురావడము తోడనే విక్రయించు ఆఫీసరుజరుపవలశిన పద్ధతులను 95 వ సెక్షనునులో వుదహరించడమైనది.

ఈ సెక్షనులో జప్తుచేయబడిన 15 దినములలోపల విక్రయించు ఆఫీసరుకు జప్తు చేసిన సొత్తులను విక్రయించు నిమిత్తము దరఖాస్తు చేయువలయున నిన్ని అలాగుచేయనంతట సదరు సొత్తుమీఁది జప్తు సదరు 15 దినముల కాలము ముగిసి నంతట అముల్లో నుండక నిలిచిపోవుననియు చెప్పబడివున్నది.

104 వ సెక్షనులో 92 వ సెక్షన్ ప్రకారము వుత్తరువుకొరను విక్రయించు ఆఫీసరుకు జప్తుచేయునతను దరఖాస్తు చేయనంతట కలెక్టరు విక్రయమును జరగించవచ్చు ననియును లేదా మరియొక నోటీసును యిస్తిహారును య్యివ్వవలయు వుత్తరవు చేయువచ్చునని వున్నది.

92 వ సెక్షన్‌లో జప్తు కాబడినసొత్తుకు తర్వాత 15 రోజులలోగా యెప్పుడైనను విక్రయించు ఆఫీసరుకు దరఖాస్తు చేయవచ్చును 15 రోజులుమించిన తర్వాత జప్తు అముల్లా వుండదు. అలాగు జప్తు అముల్లోలేనపుడు కలెక్టరుయేలాగు 104 వ సెక్షన్ ప్రకారము విక్రయించుటకుగాని లేదా మరలనోటీసునుగాని యిస్తిహారునుగాని యివ్వవచ్చును ఈ రెండు సెక్షనులను సరిచేయవలయునని తోచుచున్నది.

దరఖాస్తులో నుండవలసిన విషయములు.

93. సదరు దరఖాస్తు వ్రాఁతమూలముగా నుండవలయును ; మఱియు దానిలో నీక్రింది వివరములు ఉదాహరించి యుండవలయును, అవి యేవనఁగా:—

(a) చెల్లింపక తప్పిపోయిన వాని యొక్కయు, 79 వ సెక్షను (2)వ సబ్ సెక్షనులో నిబంధించియుండు సంగతిలో వ్యవసాయదారుని యొక్కయు, పేరును వాసస్థలమును ;

(b) బాకీ మొత్తమును ;

(c) జప్తు తేదియును ;

(d) జప్తు చేయఁబడిన సొత్తు ఉండుస్థలమును.

నోట్సు:—బాకీ అనుమాట కర్థము 60 వ సెక్షనులో చూడ వలయును.

ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 129 వ సెక్షనును అనుసరించి వున్నది.

జప్తు కాబడిన సొత్తు ఏస్థలమందుంచ బడినది. దరఖాస్తులో నమూదు చేయవలయునని (d) క్లాజులో చెప్పబడివున్నది. జప్తుకాబడినఁ ఆస్తి అయిననగలు జప్తు చేయునతని వద్ద యున్నదను వివరము చాలినంతయని అభిప్రాయపడినారు (25 మ. 503)

నోటీసు అందఁజేయుటకురుసుము.

94. సదరు దరఖాస్తుతో కూడ జప్తు దారుఁడు, నోటీసును అందఁజేయుటకుఁ గాను నిర్ణయించియుండు రుసుమునుకూడ విక్రయించు ఆఫీసరువద్ద ఇయ్య వలయును.

నోట్సు:—ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 130 వ సెక్షనును అనుసరించి వున్నది.

దరఖాస్తు చేరిన మీఁదట చర్య.

95. (1) అట్టి దరఖాస్తును రుసుమును చేరినవెంటనే సదరు విక్రయము జరిగించు ఆఫీసరు. ఆ దరఖాస్తునకును 79 వ సెక్షనులో ఉదాహరింపఁబడిన జాబితాకును లేక వివరణమునకును నకలొకటి కలెక్టరుకు పంపవలయును, మఱియు చెల్లింపక తప్పిపోయినవానికి ఒక నోటీసు జారీచేసి, డిమాండుచేసిన మొత్తమును చెల్లించుమనిగాని లేక జప్తును ఆక్షేపించుటకై సదరు నోటీసు జారీ అయిన తేదినుండి పదునేను దినములలోఁగా కలెక్టరు నెదుట వ్యాజ్యము దాఖలు చేయుమని గాని కోరవలయును.

(2) 79 వ సెక్షనులోని (2) వ సబ్ సెక్షనులో నిబంధించియుండు సంగతిలో, అదే విధమైన నోటీసును సాగుబడి చేసినవానికి జారీ చేయు వలయును.

(3) విక్రయము జరిగించు ఆఫీసరు సదరు విక్రయమునకై ఒక తారీఖును హుకుముద్వారా నిర్ణయింపవలయును; ఆ తారీఖు అయినది, ఆయా సంగతికి తగినట్లు (1) టి సబ్ సెక్షను లేక (2)వ సబ్ సెక్షనునను

సరించి నోటీసు జారీచేయఁబడిన తేదినుండి పదునేను దినములకంటె తక్కువగా నుండఁగూడదు; అతఁడు దానిని, జప్తుచేయఁబడిన సొత్తు ఏ గ్రామమందు ఉన్నదో ఆ గ్రామమందు, తంబోరా వేయించి ఇస్తిహారు చేయింపవలయును; మఱియు అతఁడుతన హుకుమునకు నకలొకటి సదరు గ్రామమందొక వెల్లడియైన స్థలమందు అంటింప వలయును.

విక్రయపు తేదిని నిర్ణయించుటలో, ఆ తేది, పైనిచెప్పిన యిస్తిహారు తేదినుండి యేడు దినములకంటె తక్కువ కాకుండునట్లు నిర్ణయింపవలయును.

(4) సదరు నోటీసుతోను ఇస్తిహారులోను—

(a) విక్రయింపఁ బడవలసిన సొత్తు పలాని దనియు,

(b) 93 వ సెక్షను ననుసరించిన దరఖాస్తులో ఉదాహరింపఁ బడిన మొత్తము పలాని దనియు,

(c) పలాని కాలమందును స్థలమందును విక్రయము జరుగు ననియు, వివరించి యుండ వలయును.

నోట్సు:—జప్తుదారు జప్తుచేసినసొత్తుల విక్రయించునిమిత్తము విక్రయించు ఆఫీసరుకు దరఖాస్తు చేసినమీదట అతను జరుపవలసిన చర్యను యిందులో చెప్పబడివున్నది.

మొదట—జప్తుదారు విక్రయించు ఆఫీసరును జప్తుచేసిన సొత్తులయొక్క జాబితాతోనున్ను నోటీసులను జారీచేయుటకు కావలసిన రుసుముతోనున్న విక్రయించు ఆఫీసరుకు దరఖాస్తుచేసిన వెంటనే కలెక్టరు జప్తుచేయబడిన సొత్తులలిష్టున్ను, విక్రయమునకు గాను చేయబడిన దరఖాస్తున్ను పంపవలయును, మరల బాకీదారుకు నోటీసును యివ్వవలయును, ఈనోటీసులో డిమ్యాండుచేసిన మొత్తమున చెల్లించ వలయుననిన్ని ఆలాగు చెయ్యవంతట నోటీసు జారీ అయిన తేది లగాయితు 15 రోజులులోపల జప్తును ఆక్షేపించుటకై వ్యాజ్యమును తేవలయునని గాని వుండవలయును.

వ్యవసాయ దారుయొక్క పైర్లుఫలములు జప్తుకాబడినయెడల పైన వివరించిన నోటీసు అతనికి కూడా జారీచేయవలయును.

సొత్తుల విక్రయమునకు పైనవివరించిన నోటీసు జారీ అయినతర్వాత 15 రోజులకు మించిన వొక తారీఖును నిర్ణయించవలెను. ఈ విక్రయించు తారీఖును దండోరా మూలముగా జప్తుకాబడిన ఆస్తివుండు గ్రామములో ప్రచుర పరచవలయును. గ్రామములో బహిరంగమైనస్థలమందు అందరికి తెలియునటుల యీ నోటీసుయొక్క నకలును అంటించ వలయును. ఈయిస్తిహారు తేదికి 7 రోజులు తర్వాతనే విక్రయించు తారీఖు వుండవలెను ఆప్రకారము నోటీసులో యేర్పాటు చేయవలయును, అనగా బాకీదారునికిగాని లేదా వ్యవసాయ దారుకు

గాని నోటీసు జారీ అయిన ఇరువది రెండురోజులు తర్వాతనే జప్తు సొత్తును విక్రయించవలయును.

నోటీసులోని యిస్తిహారులోను వుండవలసిన ముఖ్యమైన వివరములు నాలుగువ క్లాజులో చెప్పబడి వున్నవి.

ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావెన్ససు టెనెన్సి ఆక్టుయొక్క 131 వ సెక్షనును అనుసరించి వున్నది.

జప్తు చేయునతను తనకు జప్తుచేయుటకు హక్కువున్నదని కలెక్టరును తృప్తి పరచుటకు బద్ధుడుగా వున్నాడు ఈకేసులలో భూస్వామివలన చర్యపుచ్చుకొనబడు పట్టాలు రయితులు వొప్పుకోతగ్గపట్టాలుగావున్నట్టు కలెక్టరుకు తృప్తిపరచ వలయును, (7 మ.138,44). ఈ సెక్షనుప్రకారము తేబడిన సమ్మెరివ్యాజ్యములో టెండరుకాబడిన పట్టాను రయితు మినహాయించుకొనవచ్చును. తాను వాదించుప్రకారము ఏఏపద్దుల విషయములోను యేయే కారణములవల్లను టెండరుకాబడిన పట్టాసరియైనపట్టాకాదనిరయితు నిరూపించవచ్చును. ఆలాటివ్యాజ్యమునకు ఆయా విషయముల మీద సందర్భానుసారము తీర్పును పొందుటకు అతను బద్ధుడుగావున్నాడు. (7 మ. 429). రయితు పట్టాను అంగీకరించి ముచ్చిలికాను వ్రాసియిచ్చిన యెడల, 1865 సం॥ 8 రు మదరాసు ఆక్టుయొక్క 4 వ సెక్షనులో కావలసిన వివరములు ఒప్పుకోబడిన పట్టాలో లేనప్పటికి జప్తును రద్దుచేయువలయును వుత్తరువును సమ్మెరి వ్యాజ్యములో పొందుటకు హక్కులేదు. (13 మ. 271). అనేకమైన అధీనభూములమీద కూడిన బాకీకిగాను జప్తుచేయబడినపుడు కోర్టువారు పన్నుపంచి బాకీవుండుమొత్తము పైకి కొంత మొత్తమునకు చేయబడినజప్తు సరియనిన్ని తక్కినదానికి చేయబడిన జప్తు చట్టవిరుద్ధమైనదనిన్ని అధికారము లేనిదనిన్ని చెప్పకూడదు. (8 మ. 9). జప్తువిషయమై వాదించు వ్యాజ్యముయొక్క ముఖ్య ఆధారము జప్తుకాబడిన సొత్తు ఉనికిమీదవున్నది. ఆలాటి ఆస్తియొక్క వునికిలేనంతట వ్యాజ్యమునుతోసివేయువలయును, (అ. పి. నో 1882 సం॥ 50పుట). సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డులోని సపరిహారమును పొందుటకు ఆక్టుయొక్క 43 వ సెక్షనులోని దేదియు భూస్వామిని ఆటంకపరచచాలదు. పన్నువసూలు చేసుకొనుటకు తేబడువ్యాజ్యము కాలదోషముపట్టినప్పటికి ఈసెక్షనుప్రకారము చేయబడు జప్తు చట్ట విరుద్ధమైనదికాదు. (21మ. 236). జప్తుచేయబడిన బాకీమొత్తము యింతయని జప్తుచేయునతను రుజువు పరచవలయును. (1 క. వి. నో. 463) అధీనభూమిలో హక్కుగల మనుష్యుల నందరిని వ్యాజ్యమునకు పార్టీలుగాచేయవలయునా అను విషయమై 25 క. 285 ని చూడవలయును. ఆక్టులోని నిబంధనలప్రకారము అనుసరించబడినదని రుజువుచేయువలసినది భూస్వామియొక్క భారము. (27 మ. 94). 81 వ సెక్షనులో నిషేధింపబడిన హెచ్చు జప్తుకారణమును పురస్కరించుకొని వ్యాజ్యమును దాఖలుచేయువచ్చును. (27 మ. 210) జప్తుచేయబడిన ఆస్తి యెక్కడ వుండినది తెలియపరచుటకు తప్పిపోవుట వ్యాజ్యమునకు కారణముకాదు (25 మ. 503,4)

విక్రయమునకు తారీఖును నిర్ణయించుటలో 7 రోజులకంటె తక్కువకాలము నిర్ణయించకూడదు. విక్రయము అవుటకు యేడురోజులుముందు విక్రయపు ప్రకటించవలయుననుజరూరులేదు. (27 మ. 94). ఈ యేడురోజులను నది పూర్తి యేడురోజులుగాని నోటీసుజారీచేసినదినముయొక్క ఘంటమొదలు 24 ఘంటల చొప్పున లెక్కించబడిన రోజులుకావు. (30 మ. 248).

కాలావధివిషయమై షెడ్యూలు A భాగముయొక్క నెంబ10రును చూడవలయును. 15 వ దినము ఆదివారముగావుండునెడల, మరుకోర్టుదినమున వ్యాజ్యమును దాఖలు చేయవచ్చును. (22 మ. 179). అనేకరయితులు వొకటిగాచేరి, భూస్వామిచేసిన జప్తు విషయమై కలెక్టరువద్ద ఫిర్యాదుచేయగా కలెక్టరు వేర్వేరు దావాపట్టీలను దాఖలు చేయవలయునని వుత్తరువుయిచ్చినపుడు, ఆలాగు జప్తుకాబడిన 15 రోజులకు అయిన తర్వాత ప్లెయింట్లు దాఖలుకాబడినను, జాయింటు అర్జియిచ్చిన రోజుననే ఆ ప్లెయింట్లు దాఖలు కాబడినట్లు యెంచవలయును. (7 మ. 138).

కలెక్టరుయొక్క తీర్పుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలుచేయవలయును. (షెడ్యూలు A భాగము, నెం10బరు.)

ఈ సెక్షను 1864 సం॥ 2 నెంబరు మదరాసు రెవిన్యూవసూలు ఆక్టుయొక్క 22 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

విక్రయము ఎప్పుడుజరగవచ్చును.

96. పైని చెప్పినట్టి తప్పిపోయిన రయితుగాని వ్యవసాయదారుఁడుగాని, 95 వ సెక్షనులో ఉదాహరింపఁబడినట్టి నోటీసు జారీ అయిన తేదినుండి పదునేను దినములలోఁగా సదరు జప్తును రద్దుచేయుటకై కలెక్టరు నెదుట నొక వ్యాజ్యెమునుదాఖలు చేయక పోయినయెడలఁగాని, లేక అట్టివ్యాజ్యెము దాఖలు చేయఁబడి అది అతనికి ప్రతికూలముగా కలెక్టరుచే తీర్పుచేయఁబడిన యెడలఁ గాని, లేక ఆ విక్రయము 89 వ సెక్షనును, 103 వ సెక్షనును, లేక 104 వ సెక్షనును, అనుసరించి రద్దుచేయఁబడి లేక నిలిపిపెట్టఁబడి యుండనియెడలఁగాని, విక్రయము జరిగించు ఆఫిసరు, సదరు డిమాండుమొత్తము తాను ఉత్తరువు చేసినట్టి జప్తుకర్చులతోడ పూర్తిగా చెల్లింపఁబడిననే తప్ప, ఆ సొత్తునుగాని, జప్తుకర్చులతోడను విక్రయపు కర్చులతోడను సదరు డిమాండు మొత్తము వసూలగుటకు అగత్యముగ నున్నంత ఆ సొత్తులోని భాగమును గాని విక్రయించుటకు ఇందులో నికముందు వివరింపఁబడు విధమున ఆరంభింపవచ్చును.

నోట్సు:—రయితుఅను మాటకర్థము 3 (15) వ సెక్షనులోచూడవలయును.

ఈ సెక్షనును రద్దు కాబడిన మద్రాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 18 వ సెక్షనును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 127 వ సెక్షనును, నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 132 ను అనుసరించివున్నది.

డిమాండును తృప్తిచేయుటకు జరూరైనంత ఆస్తిగాను ఆస్తిభాగముగాని విక్రయించవలయును. డిమ్యాండున్ను, జప్తుయొక్కయు విక్రయము యొక్కయు ఖర్చులు ఆస్తియొక్క కొంతభాగము విక్రయించుటవలన భర్తికాబడినయెడల, తక్కినఆస్తిని జప్తునుండి వదలించవలయును. (100 వ సెక్షనును చూడుము.)

95 వ సెక్షనులో వుదహరించిన నోటీసు జారీ అయిన తేదిలగాయతు 15 వ రోజు ఆదివారమైనయెడల అనుసచటికోర్టు చేయుదినమున వ్యాజ్యెము దాఖలు చేయవలయును.

విక్రయము యెపుడు జరుగవలయును:—

(1) 95 వ సెక్షనులో వివరించినప్రకారము నోటీసు జారీకాబడిన 15 రోజులలోపల జప్తునురద్దుచేయుటకు బాకీవుండురయితుగాని వ్యవసాయదారుగాని వ్యాజ్యమును తేనంతట;

(2) అంటాటివ్యాజ్యము దాఖలై అతనికి విరోధముగా తీర్పుకాబడినయెడల;

(3) మూడవమనుష్యుడు జప్తుకాబడినసొత్తుకు హక్కుదారుడని తగాయిదా చేసినపుడు 89 వ సెక్షనుప్రకారము నిలిపి వుంచబడినయెడల;

(4) ఈయాక్టు ననుసరించి జప్తుదారుడు అక్రమముజరిగించినట్లు కలెక్టరుకు రిపోర్టు చేయబడి విక్రయమును 103 వ సెక్షను ప్రకారమునిలిపి వుంచబడినయెడల;

(5) జప్తుచేయుటలో 78, 79, 92 వ సెక్షనులప్రకారము అక్రమములు జరిగినవనిగానిలేదా జప్తువిశేషముగాకాబడినదిగాని కలెక్టరుకు తెలియవచ్చినపుడు, మరలనోటీసునున్ను ఇస్తిహారునున్ను యివ్వవలయునని వుత్తరువుచేశినపుడు తప్పనున్న;

(6) బాకీదారు, డిమాండునున్ను, ఖర్చులనున్న, పూర్తిగాచెల్లించనియెడలనున్న

జప్తుసొత్తును విక్రయించవలయును, ఇటుచేయుటలో జప్తు ఆస్తిని పూర్తిగానైనను విక్రయించవచ్చును లేదా డిమాండు, డిమాండుఖర్చులు విక్రయించడమునకైన కర్చులు భర్తిచేయుటకు యెంతకావలయునో అందుకుసరియైన కిమ్మతుగల జప్తుచేసినసొత్తును విక్రయించవలయును:

విక్రయ స్థలము.

97. విక్రయమును, సాధారణముగా ఆస్తి జప్తు చేయఁబడిన లేక ఉంపఁబడిన గ్రామములోఁ గాని లేక ఆయాస్తి యింకను మంచిలాభముతో అమ్ముడుపోవచ్చునని విక్రయించు ఆఫిసరు అభిప్రాయపడునట్టి, జనులు కూడెడు అత్యంత సమీప స్థలమునందుఁ గాని జరపవలయును. ఏవిషయములో నైనను సరే, జప్తు దారుఁడు ఆ యాస్తిని

విక్రయ కాలమందును విక్రయ స్థలమందును హాజరు పఱుపవలసిన వాఁడై దానిని స్థలాంతరమునకు తీసుకొని పోవుటకయ్యేడు కర్చు జప్తులోనొక భాగముఁగా నెన్నఁబడును.

టుసో:—ఈ సెక్షనును బెంగాల్ రెవెన్యూ ఆక్టుయొక్క 128వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంసను రెవెన్యూ ఆక్టు యొక్క 133 (1) వ సెక్షనును అనుసరించియును వున్నది.

విక్రయము యెపుడు మరియొక తారీఖుకు నిలుపుదల చెయ్యవచ్చునో ఆవిషయమై 101, 103 సెక్షనులను చూడవలయును.

జప్తు సొత్తును 3 స్థలములయందు విక్రయించ వలయును.

(1) ఆస్తి జప్తుచేయబడిన గ్రామములో గాని;

(2) జప్తు ఆస్తివుంచి వుండు గ్రామములో గాని; లేక

(3) మంచి ధరవచ్చునని విక్రయించు ఆఫీసరు అభిప్రాయపడు జనులుకూడు అత్యంత సమీప స్థలమందు గాని.

జప్తు వస్తువులను విక్రయ స్థలమునకు జప్తుదారు తెచ్చి హాజరు పరచవలయును. అటు తెచ్చుటకు తగులుబడి అయినకర్చు జప్తులోని కర్చుగా నెన్నవలయును.

నశించి పోఁదగిన వస్తువుల విక్రయము.

98. ఈ యధ్యాయములో ఏమిచెప్పి యున్నను నిమిత్తము లేకనే, శీఘ్రముగా నశించిపోవుస్వభావము గల పైర్లను లేక మహసూళ్లను జప్తుదారుఁడు సాధ్యమగునంత త్వరలో విక్రయింపవలయును, మఱియు సదరు విక్రయముద్వారా వచ్చెడు పైకమును విక్రయించు ఆఫీసరువద్ద ధరావతు ఉంచవలయును.

శీఘ్రకాలములో నశించిపోతగ్గ పైర్లనుమహసూళ్లను జప్తుదారుడే విక్రయించవచ్చును అందువలన వచ్చిన పైకమను జప్తుదారు అతనిలెఖకు జమకట్టకూడదు గాని విక్రయించు ఆఫీసరు వద్దధరావతుగా వుంచవలయును.

పంటలను ఎప్పుడు విక్రయింపవచ్చును.

99. (1) స్వభావమును బట్టి పోగుచేసి యుంపఁగూడిన పంటలను గాని ఫలితములను గాని, అవి కోయఁబడి లేక సేకరింపఁ పడి పోగుచేయఁబడుటకు సిద్ధముగా నుండక మునుపు విక్రయింపఁ గూడదు.

(2) స్వభావమును బట్టి పోగుచేసి యుంపఁగూడని పంటలను గాని ఫలితములనుగాని, అవి కోయఁబడుటకులేక సేకరింపఁబడుటకు ముందు విక్రయింపవచ్చును; మఱియు కొనువాఁడు తాను గాఁగాని ఇందుకుఁ గాను తనచే నియమింపఁబడిన యే మనుష్యుని ద్వారాగాని భూమిలో ప్రవేశించి వానిని కాపాడి కోయుటకు లేక సేకరించుటకు చేయవలసిన యావత్తు పనులను చేయుటకు హక్కు కలిగి యుండును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ రెవెన్యూ ఆక్టు యొక్క 129 వ సెక్షనును అనుసరించియును నార్త్ వెస్టు ప్రావెంసను రెవెన్యూ ఆక్టుయొక్క 125 వ సెక్షనును అనుసరించియును వున్నది.

విక్రయించు విధము.

100. విక్రయము జరిపించు ఆపీసరుకు యుక్తమని తోఁచునట్లు ఆ సొత్తును ఒకటిలేక యెక్కువలాట్లుగా చేసి (పబ్లిక్) వెల్లడి వేలము మూలముగా అమ్మ వలయును; ఆసొత్తులో కొంత భాగమును అమ్మినందువల్లనే జప్తుకును విక్రయమునకును అయిన కర్చులతోఁ గూడ డిమాండు మొత్తము సరిగా వచ్చు పక్షమున్న, మిగతభాగమునకు జప్తును వెంటనే విడుదల చేయవలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ రెవెన్యూ ఆక్టుయొక్క 130వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంసను రెవెన్యూ ఆక్టుయొక్క 133 వ సెక్షనును అనుసరించియును, రద్దురాకబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 33 వ సెక్షనును అనుసరించియును వున్నది.

పాటమొత్తము చెల్లించిన యెడలనే డిమాండు భర్తీ చేయబడినట్లు భావము, (24, m, 307). విక్రయించు ఆఫీసరుయెపుడు విక్రయమును మరియొకనాయి నాకు నిలుపవచ్చునో దానికి 101, 103, సెక్షనులు చూడవలయును.

ఈ సెక్షనును 1864 వ సంవత్సరము నె 2 రు మదరాసు రెవిన్యూ వసూలు ఆక్టుతో సంప్రతించ వలయును.

విక్రయమును (కొంతకాలము) నిలిపి పెట్టుట.

101. సదరు సొత్తును విక్రయమునకు తెచ్చినమీఁదట విక్రయించు ఆఫీసరుయొక్క యెన్నికలో దానికి సరియైన వెల రాని పక్షమునను:—

(a) తప్పిపోయినవాఁడుగానివ్యవసాయదారుఁడుగాని లేక ఆ సొత్తుయొక్క ఖామందుగాని అతనితరపున ప్రవర్తించుటకు అధికారము పొందిన మనుష్యుఁడుగాని జప్తుదారుఁడుగాని విక్రయమును మఱుసటి దినమువఱకు నిలిపిపెట్టుమని దరఖాస్తు చేసిన పక్షమున, లేక

(b) విక్రయపు స్థలమునందుఁగాని దానికి సమీపమునఁగాని సంత జరుగుచున్న పక్షమున.

విక్రయమును ఆయా సంగతికి తగినట్లు అట్టి మఱుసటి దినమువఱకు గాని లేక అట్టి మఱుసటి సంత జరుగు దినమువఱకుఁగాని ఆఁపి యుంపవలయును, అపుడు ఆసాస్తుకు ఎంత వెల వచ్చినప్పటికిని విక్రయమును పూర్తి చేసి వేయవలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 131 వ సెక్షనును అనుసరించిన్ని నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టు యొక్క 134 సెక్షను అనుసరించిన్నివున్నది.

ఈ సెక్షనుప్రకారము గాని లేదా 103 వ సెక్షను ప్రకారము గాని విక్రయమును నిలిపి వుంచవచ్చును. పాటపెట్టువారు లేరనేకారణముచేతి విక్రయించు ఆఫీసరు విక్రయమును నిలిపివుంచకూడదు. ఆలాగు (అర్జిన్ను) వాయిదా పొడిగించబడిన తారీఖున కాబడినక్రయము చెల్లదు. (8 మ. 6., అ. పీ. నో) 1905 సం॥ 65).

ఈ సెక్షన్ వల్ల విక్రయ ఆఫీసరు విక్రయమును కొన్ని సందర్భములలో నిలిపి వుంచవచ్చును.

(a) (1) పన్ను బాకీ చెల్లించను తప్పిపోయినవాడు గాని, (2) వ్యవసాయదారుడు గాని, (3) జప్తికాబడిన సొత్తుయొక్క భాగమందుగాని, (4) అతనితరపున వ్యవహరించు యేజంటు గాని. (5) జప్తిదారుగాని, ఈ అయిదుగురిలో యెవరైనను మరుసటిదినము వరకు విక్రయమును నిలిపివుంచవలయునని కోరిన పక్షమునకు మరుసటిదినమువరకు నిలిపి వుంచవచ్చును. ఆలాగు నిలిపి వుంచినరోజున యెంత మొత్తమే కాని ఆమొత్తమునకు విక్రయమును పూర్తిచేసివేయవలయును. అనగా మరియొక్కరోజునకు మరలనిలిపి వుంచబడదు. మరియొక సందర్భములోకూడ విక్రయమును నిలిపి వుంచవచ్చును అదియేదనగా.

విక్రయపు స్థలమందుగాని లేదా దానికి దగ్గరగాగాని సంత జరుగుచున్న పక్షమున మరుసటిసంత జరుగుదినమువరకు విక్రయమును నిలిపివుంచవచ్చును. ఆలాటి నిలిపివుంచబడిన మరుసటిసంతరోజున యెంతక్రయమువచ్చినను విక్రయించవలయును. ఇఖుసునిలుపకూడదు.

ఈలాటినిలుపుదలకుగాను పన్ను బాకిచెల్లించుటకు తప్పిపోయినతడుగాని, వ్యవసాయదారుడుగాని, జప్తుకాబడిన సొత్తుయొక్క ఖామందుగాని, అతనితరపున వ్యవహరించు యేజంటుగాని, జప్తుదారుగాని వీరిలోయెవరైనను దరఖాస్తుచేయవలయును. విక్రయఆఫీసరును స్వంతమోషన్ మీద విక్రయమును నిలుపకూడదు. ఈలాటినిలుపుదల మరుసటి రోజునకుగాని, మరసటిసంత జరుగుదినమునకుగాని నిలిపివుంచవచ్చును. (2 ఆ. లా. జ 128., 25 అ. పీ. నో. 65). పాటపెట్టువారు లేదనేకారణము నిలుపుదలకు తగుమైన సంజాయిషికాదు; యేలననగా పాటపెట్టువారిని హాజరువుంచుటను జప్తుదారుకనిపెట్టవలెను. పాట పెట్టువారు లేనంతట జప్తుపడిపోతున్నది. (2 అ. లా. జ. 128. 25 అ. పీ. నో. 65),

జప్తుదారు అక్రమములు జరిగించినట్టు విక్రయఆఫీసరు నోటీసులోకి వచ్చిన యెడల 103 వ సెక్షన్ ప్రకారము విక్రయమును నిలుపవచ్చును.

కొనుగోలు పైకము చెల్లించుట.

102. ప్రతిలాటుయొక్క వెలను విక్రయకాలమందుఁగాని విక్రయమును జరిపించునట్టి ఆఫీసరు దానికి తర్వాత ఆజ్ఞాపించునట్టి కాలమందుఁగాని చెల్లింప వలయును; అట్లు చెల్లింపక తప్పిపోవు పక్షమున ఆ సొత్తుమరల వేలము వేయఁబడి విక్రయింపఁబడును. అట్టి రెండవ విక్రయములో ధరలో తగ్గెడి యేదైనభాగమును, అట్టిరెండవ విక్రయమునకుఁ గాను తగిలెడి కర్చుల నన్నిటిని, సదరు విక్రయము జరిగించు ఆఫీసరు కలెక్టరునకు సర్టిఫై చేయవలయును; మఱియు జప్తుదారుఁడుగాని, చెల్లింపక తప్పిపోయిన వాఁడుగాని, వ్యవసాయ దారుడు గాని, కోరునెడల అవి, అతనికిఁ గల వేఱె యేదైన పరిహారమునకు భంగము లేకుండ, కలెక్టరునెగట వ్యాజ్యెము తెచ్చి తప్పిపోయిన క్రయదారుని వద్ద నుండి రాఁబట్టుకోఁదగి యుండును.

ఈ సెక్షను ననుసరించి తప్పిపోయిన క్రయదారునివద్దనుండి రాఁబట్టుకోఁబడిన యే మొత్తమయినను, అది విక్రయముద్వారా వచ్చిన పైకముగా నుండిన నెట్లో అట్లే 106 వ సెక్షను ననుసరించి వినియోగింపఁబడవలయును.

నోట్సు:—విక్రయములో కొన్న వెలను విక్రయము పూర్తికాగానే, (1) అప్పుడే చెల్లించవలయును, లేదా (2) విక్రయమయినతర్వాత విక్రయ ఆఫీసరు నిర్ణయించువాయిదా లోపలగాని చెల్లించవలయును.

అట్లు చెల్లించ తప్పిపోయినయెడల యేర్పడుఫలము:—

ఆస్తి మరలయేలము వేయబడి విక్రయించబడును.

అటు యేలము వేయగా మొదటి విక్రయమున కంటె ఈరెండవ యేలములో విక్రయ ధనముతగ్గిన పక్షమునకు (1) ఆలాటి తక్కువ అయిన మొత్తమున్ను, (2) రెండవయేలమునకు అయిన కర్చులున్ను, కలెక్టరుకు విక్రయ ఆఫీసరు సర్టిఫికేటు మూలముగా తెలియపరచవలయును.

ఇటు తక్కువగా అయిన మొత్తము నున్ను రెండవ యేలము కర్చుల నున్ను యెవరు భరించవలయును :—

మొదట విక్రయములోకొని క్రయధనమును చెల్లించక తప్పి పోయినతని వద్దనుండి (1) జప్తుదారుడుగాని, (2) పన్నుబాకీవుండి చెల్లింపక తప్పిపోయిన వాడుగాని, (3) వ్యవ

సాయదారుడుగాని, కలెక్టరువద్దవ్యాజ్యెము తెచ్చి పైకమును వ్యాజ్యెము మూలముగా రాబట్టుకొనవచ్చును. ఈఖర్చులుగాక మరియేమైనను పరిహారమును పొందగలడా:—

ఈ పైరెండు కర్చులతోటి యితర పరిహారమును కూడను కలెక్టరుయెదుట వ్యాజ్యెము మూలముగ రాబట్టుకొన వచ్చును.

ఈలాగు వచ్చిన క్రయధనములో 106 సెక్షనులో వివరించబడిన ప్రకారము (1) విక్రయపు కర్చులు, (2) జప్తు చేయునతనికి తగులుబడి అయిన న్యాయమైన కర్చులు, (3) బాకీకి చెల్లు వీటికి వరుసగా వుపయోగించ బడును. ఇటు యిచ్చినపిదప యింకను పైకము మిగిలినయెడల దానిని యెవరిసొత్తు విక్రయించ బడినదో అతనికి యివ్వబడును.

"వేఱేయేమైన పరిహారమునకు భంగములేకుండ" అనుమాటలు సెలెక్టుకమ్మిటి వారి వలన చేర్చబడినది. ఇటు ఈ పదములను చేర్చుటకు కారణ మేమనగా:—

మరల యేలములో కలిగెడు నష్టమును సివిల్ కోర్టులలో పరిహారము తెచ్చుకొనుటకు ఆపార్టీకి స్వతంత్రమును కలుగ జేయుచున్నది.

101 వ సెక్షనుయొక్క (a) సబ్ సెక్షనులో విక్రయమున మరుచటి దినమువరకు నిలిపి వుంచవలయునని దరఖాస్తు చేయుటకు సొత్తు ఖామందుకు యివ్వబడిన హక్కు అనునది రెండవ యేలమువలన వచ్చిన నష్టమును రాబట్టుకొనుటకు గాని లేదా పరిహారమునకు గాని వ్యాజ్యెము తెచ్చుటకు అధికారమును కలుగజేయబడి యుండలేదు. కాలావిధికిన్ని అప్పీల్లుకున్ను షెడ్యూలు (పట్టీ) యొక్క A భాగములో నె 11 రు గల దానిని చూడవలయును.

ఈ సెక్షనును బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 132 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 136వ సెక్షనును అనుసరించియు, ప్రస్తుతము రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 35 వ సెక్షనును అనుసరించియును వున్నది.

1864 సంవత్సరము మదరాసు రివిన్యూరికవరి II ఆక్టుయొక్క 24 వ సెక్షనుతో సంప్రతించ వలయును.

జప్తు చేయుటలో జరిగిన అక్రమమును రిపోర్టు చేయ వలసిన జవాబుదారి.

103. విక్రయించుటకు నియమింపబడినట్టి ఆఫిసరు ఈయాక్టు మిషమీంద జప్తుచేయువానిచే జరిగింపబడినట్టి ముఖ్యమయినయే యక్రమమునైనను కలెక్టరుకు ఎఱుకచేయవలయును, మఱియు అట్టి సందర్భములో కలెక్టరుయొక్క హుకుము వచ్చినదాక సదరు ఆఫిసరు విక్రయమును ఆపి యుంపవచ్చును.

నోట్సు:—జప్తుచేయుటలో కాబడిన అక్రమములను కలెక్టరునోటీసులోకి తెచ్చుటకు విక్రయ ఆఫీసరుకు సెక్షనులో అధికారమివ్వబడియున్నది. ఆలాటి సందర్భములోనే విక్రయ ఆఫీసరు విక్రయమును ఆపివుంచుటకు ఈసెక్షన్ ప్రకారము అధికారమును కలుగజేయబడివున్నదిగాని యితరవిషయమున ఆఅధికారమును చెలాయించలేదు. ఆటు ఆపుటలోకూడ కలెక్టరుయొక్క వుత్తరువువచ్చువరకు ఆపవలయును.

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 17వ సెక్షనును అనుసరించియున్నది. ఇచ్చటకలెక్టరుకుగల అధికారములు రాబోవు 104 సెక్షనులో వుదహరించబడివున్నది,

జప్తు చేయుటలో జరిగిన అక్రమము యొక్క ఫలము.

104. (1) 78 వ సెక్షనులో కోరంబడిన ప్రకారము జప్తుచేయువాండు రయితునకు వ్రాంతమూలమైన డిమాండును అందంజేయలేదని గాని, లేక 79 వ సెక్షనులో చెప్పంబడిన జాబితాను లేక వివరణమును అందంజేయుటకు తప్పిపోయినాండనిగాని, లేక 92 వ సెక్షను ననుసరించి హుకుము ... అకు విక్రయము జరిగించు ఆఫిసరునకు దరఖాస్తు చేసికొనుటకు తప్పిపోయినాండనిగాని, లేక జప్తుచేసిన సొత్తు అధికమైనదనిగాని, కలెక్టరుకు తెలియవచ్చునపుడు, సదరు కలెక్టరు ఆవిక్రయము జరుగునట్లు ఉత్తరువు చేయనైన చేయవచ్చును, లేక యింకొక విక్రయపునోటీసును లేక యిస్తిహారును జారీచేయునట్లు ఆజ్ఞాపించనైన ఆజ్ఞాపింపవచ్చును, అట్టి సంగతిలో, సదరు రెండవవిక్రయమునకు తగిలెడికర్చులను, జప్తు చేయువాండు అచ్చుకోవలయు నని ఉత్తరువు చేయవలయును.

(2) ఆజప్తు మనస్సంకటము చేయునదనిగాని నిరాధారమైనదనిగాని కలెక్టరుకు తెలియవచ్చినపుడు, అతండు సదరు జప్తుసొత్తును మరల ఇచ్చివేయునట్లు ఉత్తరువు చేయవచ్చును,

నోట్సు:—రయితుఅనుమాట కర్థము 3 (15) సెక్షనులో యివ్వబడివున్నది.

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసురెంటురికవరి ఆక్టుయొక్క 17 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 140 సెక్షనును అనుసరించియునువున్నది.

జప్తుచేయుటలో జరుగు అక్రమములు యేమనగా:—

1. 78 వ సెక్షనులో కోరబడిన ప్రకారము జప్తు చేయువాడు రయితునకు వ్రాతమూలమైన డిమాండు అందజేయకపోవుట,

2. 79 వ సెక్షనులో చెప్పబడినప్రకారము జాబితానులేక వివరణమును అందజేయక పోవుట,

3. 92వ సెక్షనుప్రకారము హుకుముకొరకు విక్రయముజరిగించు ఆఫీసరు దరఖాస్తు చేసికొనుటకు తప్పిపోవుట.

4. జప్తుచేసినసొత్తులు బాకీకంటె అధికముగావుండుట.

ఈనాలుగు కేసులలో యేలాటి అక్రమునైనను విక్రయముజరిగించు ఆఫీసరు కలెక్టరు యొక్క నోటీసునకు తేవలయును.

అందుమీద కలెక్టరు చేయవలసినచర్య.

కలెక్టరు, (1) విక్రయమును జరిపించవలయునని, వుత్తరువునైనను చేయవచ్చును, లేక (2) ఇంకొక విక్రయపు నోటీసునులేక యిస్తిహారును జారీచేయుమని అయినను ఆజ్ఞాపింప వచ్చును. యిదివరలోని విక్రయపునోటీసు లేక యిస్తిహారు ప్రకారం విక్రయము జరిగించను వుత్తరువు అయినను మరియొక విక్రయపునోటీసును లేక యిస్తిహారును జారీచేయువలయునని యెట్టి సందర్భములోనైనను అంగులకు తగులుబడి అయ్యెడిఖర్చులను జప్తుదారుడు వహించవలెనని వుత్తరువుచేయవచ్చును.

ఏలాటిసందర్భములో జప్తు సొత్తులను వాపసుయివ్వవలయునని కలెక్టరు వుత్తరువుచేయ వచ్చును.

జప్తు మనస్సంకటమును చేయునదనిగాని లేదా నిరాధారమైనదని గాని కలెక్టరుకు తెలియవచ్చినప్పుడు జప్తుసొత్తును వాపసుచేయునటుల వుత్తరువుచేయవచ్చును.

ఈసెక్షనుప్రకారము కలెక్టరువలనచేయబడిన వుత్తరువుమీద ఆప్పీలులేదు. షెడ్యూలు తాలూకు A భాగములలోనేగాని యీసెక్షనును వుదహరించ బడలేదు, గాని షెడ్యూలులో వుదహరించబడిన కేసులలోమాత్రమే అప్పీలు అంగీకరించవలసినట్టు 189వ సెక్షనుయొక్క 2 వ సబ్ సెక్షనులలో నమూనువున్నది.

కొనుగోలుచేసిన వానికి సర్టిఫికేటు నియ్యవలయును.

105. కొనుగోలుపైకము పూర్తిగా చెల్లింపఁబడియున్నపుడు, విక్రయము జరిపించు ఆఫీసరు సదరు సొత్తును కొనుగోలు చేసిన వానికి ఒప్పగించి, కొనుగోలయిన సొత్తును చెల్లించిన ఖరీదును వివరించుచు తాను సంతకముచేసినయొక సర్టిఫికేటును వాని కియ్యవలయును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 133వ సెక్షనును అనుసరించియు, రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 35వ సెక్షనును అనుసరించి యున్నది.

విక్రయసర్టిఫికేట్ల స్టాంపు డ్యూటి విషయమై 1899 సం॥ IIవ స్టాంపు ఆక్టుయొక్క I షెడ్యూలులోని 18 ఆర్టికలును చూడవలెను.

రెంటురికవరి ఆక్టుయొక్క 39, 40వ సెక్షనులప్రకారము ఒకభూమిలోని రయితుయొక్క హక్కును యేలముచేయుగా, యేలము అక్రమముగా జరుగబడినదనే కారణమున కొన్నతనికి విక్రయసర్టిఫికేటును డిప్టికలెక్టరుయివ్వలేదు. రెంటురికవరి ఆక్టుయొక్క 35 వ సెక్షను ప్రకారముకొన్నతను విక్రయసర్టిఫికేటుకు హక్కుదారుడని అభిప్రాయపడినారు. మరిన్ని సివిల్ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క 622వ సెక్షనుప్రకారము డిప్యూటికలెక్టరుయొక్క చర్యల మీద పునర్విమర్శచేయుటకు హైకోర్టువారికి అధికారములేదనిన్ని అభిప్రాయపడినారు.

అవగా ఒకపర్యాయముపూర్తి అయిన విక్రయము (యేలము)ను కలెక్టరుయొద్ద చేయలేనో ఈసెక్షనులోని నిబంధనలు విధిగావుండుటవలన విక్రయ సర్టిఫికేటునుయిచ్చి తీరవలెను (9 మ. 332).

విక్రయపు పైకమును వినియోగించుట.

106. (1) ఈయాక్టు ననుసరించి జప్తుచేసిన ప్రతిసొత్తుయొక్క విక్రయముజరిపించు ఆఫీసరు, విక్రయపుకర్చుకుఁగానురూపాయకు ఒక అణాకు మించని రేటుచొప్పున త్రోసికొని అట్లు త్రోసికొనినమొత్తమును తహసీల్దారునికి పంపవలయును.

(2) అంతట, అతఁడు, జప్తుకుఁగా నున్న, 95 వ సెక్షనులో చెప్పియుండెడి విక్రయపు నోటీసును ఇస్తిహారును జారీచేసినందులకుఁ గానును జప్తుదారునికి తగిలినకర్చులనుగుఱించి సదరు జప్తుదారుఁడు ఇచ్చెడు కర్చుల వివరణమును పరిశీలన చేసినతర్వాత ఎంత మొత్తము వఱకు ఇచ్చుట ఉచితమనితలఁచునో అంతమొత్తమువఱకు అట్టి కర్చులను సదరు జప్తుదారునికి చెల్లింపవలయును.

(3) శేషమును, జప్తు ఏ బాకీకిఁగాను చేయఁబడినదో ఆబాకీని తీర్చుటకై వినియోగింపవలయును.

(4) మిగత యేదయిన నుండినచో దానిని, ఎవరి సొత్తువిక్రయింపబడినదో ఆమనుష్యునికి చేర్పవలయును; మఱియు అతఁడు, విక్రయపుపైకము నుండి చెల్లింపఁబడిన యేదేని బాకీగాను ఒకరసీదును విక్రయముజరిపించిన ఆఫీసరువద్దనుండి పొందవలయును.

(5) జప్తుదారునికిఁగాని, జప్తుచేయఁబడిన సొత్తుయొక్క సొంతగానికిఁగాని, విక్రయము జరిగించిన ఆఫీసరుయొక్క తీర్పు తృప్తికరముగా

లేని పక్షమందు, కలెక్టరు, ఆ పార్టీలు ఇరువురిలో నెవరయిన తనకు దరఖాస్తుచేసికొన్న మీందట, సదరు సొత్తును జప్తుచేసి దానిని విక్రయమునకు తెచ్చుటకు తగిలిన కర్చులను నిర్ధారణ చేయువలయును.

నోట్సు:—బాకీఅనుమాటకర్థము 60 వ సెక్షనులో యివ్వబడివున్నది.
తహశీల్ దార్ ,, 3 (18) ,,

విక్రయమువల్ల వచ్చిన సొమ్మునుండి ఈక్రిందవరుస ప్రకారము ఖర్చులు, బాకీ జమ కట్టవలయును.—

మొదట (1) విక్రయపు ఖర్చుకుగాను గవర్నమెంటువారు నిర్ణయించు ఆఫీసరు విషయమైనఖర్చు—ఇదిరూపాయి 1కి వొకఅణాచొప్పున మినహాయించ వలయును. ఇటు మినహాయించవలశినది బాకీమొత్తమును పట్టి మినహాయించ వలయునుగాని విక్రయమువలన వచ్చిన మొత్తమునుబట్టి కాదు. బాకీ 10 రూపాయలుగా వుండి విక్రయసొమ్ము 15 రూపాయలుగా వుండునపుడు విక్రయపు కర్చులకుగాను 10 అణాలను 15 రూపాయలలో మినహాయించవలెనుగాని 15 అణాలను మినహాయించకూడదు.

ఇటు విక్రయకర్చులకుగాను మినహాయించబడిన మొత్తమును విక్రయమును జరిపించు ఆఫీసరుతాలూకా తహశ్శీలుదారునికి తాలూకా ఖజానాలో జమకట్టు నిమిత్తముపంపవలెను.

(2) అటువిక్రయము మొత్తములో విక్రయ ఖర్చులుపోగా యేమైనను శేషము వుండినయెడల అందునుండి—

(a) జప్తుకుగానున్ను, విక్రయపు నోటీసును, ఇస్తిహారును జారీచేయించినందుకున్ను జప్తుదారుకుఅయినఖర్చులను జప్తుదారుకు విక్రయముజరిగించు ఆఫీసరు చెల్లించవలయును.

(b) ఈఖర్చుమొత్తమును తెలిపెడిజాబితాను జప్తుదారు దాఖలు చేయవలయును. దానినివిక్రయము జరిగించుఆఫీసరు తనిఖీచేసి యెంత మొత్తమువుచితమని తలచబడుచున్నదో ఆ మొత్తమునుమాత్రము చెల్లించవలయును.

(3) అటుగవర్నమెంటువారికి యివ్వవలసిన ఖర్చులనున్ను జప్తుదారుకు చెల్లించవలసిన ఖర్చులనున్ను చెల్లించినతర్వాత విక్రయసొమ్ములో నిలవవుండెడు పైకమును జప్తుచేయబడిన బాబతు బాకీకి చెల్లువేయవలయును.

(4) పైనవివరించిన మూడుబాబతుల చెల్లులుపోగా పైకముమిగిలివుండునెడల దానిని ఎవరిఆస్తి జప్తుకాబడినదో అతనికి యివ్వవలయును.

విక్రయము జరిగించు ఆఫీసరు విక్రయసొమ్మువలన భర్తీకాబడినబాకీకి రశీదును యివ్వవలయును.

కర్చులను నిర్ధారణచేయుటలో విక్రయముజరిగించు ఆఫీసరుకు అధికారము యివ్వబడివున్నది. ఆలాటిదానిని నిర్ధారణచేయుటలో జప్తుదారుకుగాని, జప్తుచేయబడిన సొత్తు సొంత

దారుకుగాని తృప్తిలేనంతట కలెక్టరుకు ఈఖర్చులను నిర్ధారణచేయుటకు దరఖాస్తు చేయవచ్చును. అప్పుడు కలెక్టరు తీర్మానించవచ్చును.

కలెక్టరు రెండవపార్టీకి తీర్మానించునపుడు నోటీసును యివ్వవలయును.

ఈలాటి దరఖాస్తు విక్రయముజరిగించు ఆఫీసరుయొక్క తీర్మానము లగాయతుమూడు మాసములలోపల చేయవలయును. కలెక్టరుచేసిన తీర్పుమీద అప్పీలులేదు. (షెడ్యూలు, B భాగము 17 నెంబరు)

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు 1865వ సంవత్సరపు 8 రు ఆక్టుయొక్క 34 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంససు రెవెన్యు ఆక్టుయొక్క 138 వ సెక్షనును అనుసరించియును వున్నది.

జప్తుచేయబడి, విక్రయించబడిన సొత్తును సివిల్ కోర్టు వారివల్ల కూడ జప్తు కాబడినయెడల, జాస్తిమొత్తమును 109వ సెక్షనుప్రకారము జరుపవలయును.

విక్రయము జరిగించు ఆఫీసరుగాని తాబేదారుగాని సొత్తుకుం గానుపాట పెట్టకుండ లేక కొనకుండ నిషేధించుట.

107. ఈ యాక్టు ననుసరించి సొత్తు విక్రయము జరిగించెడి యే యాఫీసరును, అట్టి యాఫీసరుచే నియమింపం బడినట్టి గాని లేక అతనికి తాబేదారుగా నుండునట్టిగాని యేమనుష్యుడును, అట్టి విక్రయములో విక్రయింపంబడు సొత్తుకు దేనికింగాని ప్రత్యక్షముగా నయినను పరోక్షముగా నయినను పాట పెట్టంగూడదు, లేక దానియందు ఏ బాధ్యతను గాని సంపాదింపంగూడందు లేక సంపాదించుటకు యత్నింపం గూడదు.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ రెవెన్యు అక్టుయొక్క 136వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెంససు రెవెన్యు ఆక్టుయొక్క 139 వ సెక్షనును అనుసరించియును సివిల్ ప్రొశీడ్యూర్ కోడ్డు 292 వ సెక్షనును అనుసరించియును వున్నది. ఇటు జరుగు ఏలములో (1) విక్రయము జరిగించు ఆఫీసరుగాని (2) అతనిచే నియమింప బడినతను గాని (3) అతని తాబేదారు. గాని.

(a) ప్రత్యక్షముగా గాని. (b) పరోక్షముగా గాని.

(i) పాటపెట్టకూడదు (ii) ఆ ఆస్తిలో యే భాధ్యతను గాని సంపాదించ కూడదు (iii) ఆలాటి భాధ్యతను సంపాదించుటకు యత్నించను కూడ కూడదు.

అనగా ఈ విక్రయములో విక్రయించు ఆఫీసరు అతని సమ్మంధకులు కొనుటకుగాను యేలాటి యిలాకా పుచ్చుకో కూడదు. కాబట్టిసరియైన ధరవచ్చునని వూహ.

ఈ సెక్షను నిబంధనలకు వ్యతిరేకముగా నడచుకొనువారు ఇండియన్ సివిల్ కోడ్డు 169 వ సెక్షన్ ప్రకారము శిక్షకు లోబడుదురు.

పాయకారీ రయితుగాని, వ్యవసాయదారుఁడు గాని తనభూమి ఖామందుకుఁ గాను చెల్లించిన మొత్తమును పన్నులో నుండి త్రోసికొనుటకుహక్కు.

108. (1) పన్నుబాకీ అయినది పాయకారీ రయితువద్దనుండిగాని వ్యవసాయ దారునివద్ద నుండిగాని అగాని సన్నిహితుఁడైన భూమి ఖామందు కానట్టి వేఱ యే మనుష్యుని వలననైనను జప్తుమూలమైన చర్యలద్వారా రాఁబట్టుకోఁబడినప్పుడు, ఆ పాయకారీ రయితుగాని, వ్యవసాయ దారుఁడుగాని, అట్లు రాఁబట్టుకోఁబడిన మొత్తమును అట్టి భూమి ఖామందుకు తాను చెల్లింపవలసి యున్నట్టి యే పన్నునుండి యయినను త్రోసికొనుటకు హక్కు కలిగియుండును ; మఱియు అట్టి భూమిఖామందు, చెల్లింపకతప్పిపోయినవాఁడు తానైయుండినయెడల, తాను తన భూమిఖామందుకు చెల్లింపవలసి యున్నట్టి యేపన్ను నుండి యైనను ఆ మొత్తమును అదేవిధముగా త్రోసికొనుటకు హక్కు కలిగి యుండును; ఈ ప్రకారమే, చెల్లింపక తప్పిపోయిన వానివద్దనుండి వసూలగు నంతవఱకును త్రోసికొనుచు ఉండవచ్చును.

(2) 87 వ సెక్షను ననుసరించి పైకము చెల్లించెడి యే పాయకారీరయితైనను, వ్యవసాయదారుఁడైనను, చెల్లించిన మొత్తములో నుండి యీ సెక్షను ననుసరించి తాను త్రోసికోక పోయినట్టి యే భాగము నైనను, చెల్లింపక తప్పిపోయినవానివద్దనుండి రాఁబట్టుకొనుటకై ఒకసివిల్ కోర్టులో వ్యాజ్యెము తెచ్చుటకు అతనికిఁ గల హక్కును ఈసెక్షనులోనుండునదేదియు బాధింపనేరదు.

నోట్సు:—పన్ను	అను మాటకర్థము	3 (11)	వ సెక్షనులో యివ్వబడివున్నది.
బాకీ	,,	60	,,
వ్యవసాయదారు	,,	3 (1)	,,

ఈసెక్షను నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 147 (1) వ సెక్షనునున్ను, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 137 (2) సెక్షనునున్ను అనుసరించివున్నది.

భూమిమీదవుండు పైర్లు వగైరాలు పన్నుకు మొదటిచార్జిగావుండునని 5వ సెక్షనులో వుదహరించబడివున్నది. కాబట్టి, భూమినిరయితు పాయకారిరయితులకు అగుకుబడి చేసి తాను చెల్లించవలసినపన్ను చెల్లించక బాకీపడునపుడు పాయకారి రయితుయొక్క పైర్లను జప్తుచేసి విక్రయించబడినపుడు ఆపైకమును యేలాగున పాయకారి రయితు వసూలుచేసి కొనవలయునో ఇందులో నిబంధనలు యేర్పరచబడివున్నది. 1 సబ్ సెక్షను ప్రకారం అనునతనుభూస్వామి A అను నతను రయితుగావుండి భూమిని B కిన్ని, B అను అతను C అనునతనికిన్ని అగుకుబడిచేసినపుడు A చెల్లించవలసిన బాకీకిగాను C అనునతని స్వాధీనములోను శేవ్యములోనుండు భూమిమీది పైర్లను L అను వానిబాకీకిగాను జప్తుచేసి విక్రయించబడి, బాకీపన్ను వసూలుచేయబడినయెడల. C అనునతను తాను తన భూఖామందు అయిన B కి చెల్లించవలసిన మొత్తమునుండి మినహాయించవచ్చును, B కూడ అదేప్రకారము A కు చెల్లించవలసిన మొత్తమునుండి మినహాయించవచ్చును. చివరన బాకీ పడినతను A గనుక అతనికివరకు ఈలాగుననే జరుగవలయును.

2 వ సబ్ సెక్షను.—87వ సెక్షనుప్రకారము పాయకారిరైతుగాని వ్యవసాయ దారుగాని విక్రయమునకు జప్తుకుపూర్వముగాని దరిమిల్లాను గాని జప్తునుండి వదలించుకొనుటకుగాని బాకీమొత్తమును చెల్లించి ఈసెక్షనుయొక్క మొదటి సబ్ సెక్షను ప్రకారము వసూలు చేసికొననంతట సివిల్ కోర్టులో వ్యాజ్యమును తెచ్చి ఆలాటి మొత్తమును వసూలు చేసికొనవచ్చును.

ఈసెక్షనును 1864వ సంవత్సరం 11రు రివిన్యూ వసూలు ఆక్టు యొక్క 33వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

భూస్వామి చేసిన జప్తుకును కోర్టువారు చేసిన (అటాచ్ మెంటు) జప్తుకును మధ్య కలుగు తగాదా.

109. 5 వ సెక్షనుయొక్క (1) టి సబ్ సెక్షను ననుసరించి మహసూలుమీఁద మొదటి చార్జి గలిగినవాఁడై మహసూలును జప్తుచేసెడి భూస్వామి యొక్క హక్కుకును, ఒక సివిల్ కోర్టువారు చేసిన యొక (అటాచ్ మెంటు) జప్తు ననుసరించి దావా చేసెడి మనుష్యునియొక్క హక్కుకును మధ్యతగాదా యేదయిన కలుగునపుడు, భూస్వామియొక్క హక్కు ప్రబలమయినదై చెల్లుబడి అగును; కాని, అట్టి భూస్వామియొక్క జప్తుకారణముగా ఆ సొత్తు కలెక్టరుచే విక్రయింపఁబడిన యెడల, విక్రయపు పైకముయొక్క నిలువమొత్తము 106 వ సెక్షనును బట్టి ఎవని సొత్తు విక్రయింపఁబడెనో వానికి చెల్లింపఁబడఁ గూడదు, కాని అటాచ్ మెంటు యొక్క ఉత్తరువు ఏ కోర్టు వారిచే జారీ చేయఁబడినదో ఆ కోర్టులో అది డిపాసిటు చేయఁబడవలయును.

నోట్సు:—భూస్వామియను మాటకర్థము 3 (5) సెక్షనులో యివ్వబడి వున్నది.

ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 148 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 139 వ సెక్షనును అనుసరించియును వున్నది.

5 వ సెక్షన్ (1) సబ్ సెక్షను ప్రకారం భూస్వామికి మహసూలు మొదటి చార్జియై యున్నది. అలాటి మహసూలును భూస్వామియును, ఈ ఆక్టు ప్రకారమున్ను, మరియొకడు సివిల్ కోర్టు ద్వారానున్ను జప్తుచేసి తగాయిదాలు చేసెడి పక్షమందు భూస్వామి యొక్క హక్కు మరియొకదానికంటె బలమైనదిగావున్నది.— అలాటి తరుణములో భూస్వామిజప్తు ప్రకారము సొత్తువిక్రియము కాబడియెడల, భూస్వామి చెల్లించవలసిన మొత్తము పోగానిలవ మొత్తము 106వ సెక్షనుప్రకారము రయితుకు యివ్వబడగు. అలాటిమొత్తమును ఏకోర్టువారిచే జప్తు(అట్టాచ్ మెంటు) కాబడినదో ఆకోర్టులో డిపాజటు చేయవలయును, ఈ ప్రకారము విక్రియము జరిపించు ఆఫీసరు అమలు జరుపవలయును.

ఫలమును జప్తుచేసినపుడు మాత్రమే జరుపవలసిన చర్యను ఈ సెక్షను అన్వయించుచున్నది. తక్కిన ఆస్తివిషయములో సివిల్ ప్రొసీడ్యూర్ కోడ్డుయొక్క 292 వ సెక్షన్ ప్రకారము పైసలు చేయవలయును.

77, 78, 79 సెక్షనులు ప్రకారము నోటీసు జారీకాబడి ఫలము జప్తు కాబడినపుడుగాని లేదా 77 వ సెక్షనుప్రకారము నిర్ణయమయినవాయిదాలోపల వ్యాజ్యెము తేబడినపుడుగాని ఫలముభూస్వామిదిగావుండి, అది రయితు స్వాధీనములోవుండవలెను. ఈ 5వ సెక్షను ప్రకారము, పైర్లురయితుయొక్క నేరు అయినస్వాధీనములో వుండినపుడు భూస్వామికి వాటిపయిన హెచ్చుహక్కు కలదు; ఈ 5 వ సెక్షనువలన మూడవ మనిషి యొక్క డిక్రీని అనుసరించి జప్తుకాబడివుండినను భూస్వామి యీ ఫలమును విక్రయించుటకు గల హక్కును చేలాయించుటకును, అతనికి చెల్లించవలసినపన్ను బాకీని విక్రియ ధనమునుండి చెల్లించుకొనుటకును అధికారమునుయిచ్చుచున్నది. విక్రియముజరుగునపుడు విక్రియధనముమీద చార్జి యేర్పడుతున్నది. భూస్వామియొక్క మొదటిచార్జిని చెల్లించినతర్వాత డిక్రీపొందినతనియొక్క తగాయిదాలును పరిష్కరించబడును. అయినను అతని దరఖాస్తుకు చేరుకగా గతించిన పండ్రెండు నెలలో అధీనభూమిమీద యేర్పడిన బాకీ మొత్తమునకంటె యేమాత్రమున్ను యెక్కువగా ప్రథమచార్జిగా తగాయిదాచేయుటకు హక్కుదారుడుకాడు. ఫలము ఫలించి విక్రయించుకాలమువరకు కూడినబాకీనికూడ ప్రథమచార్జిగా యేర్పాటుచేసుకొని వసూలు చేసికొనవచ్చును, దరఖాస్తుచేయబడునపుడు, దరఖాస్తులో భూస్వామియొక్క తగాయిదా మొత్తమును తెలియపరచుటయేగాక ఫలముయొక్క వాస్తవ్యమైన వివరమున్ను, అదియెవరి డిక్రీని అనుసరించి జప్తుచేయబడినదిన్ని తెలుపవలయును. ఇద్దరు లేక అంతకుపైబడిన మనుష్యులవలన పొందబడిన డిక్రీలననుసరించి వొకటే ఫలముజప్తుకాబడినయెడల, వారియొక్క తగాయిదాలను గురించిన పూర్ణమైన వివరములను దరఖాస్తులో వుండవలయును. విక్రయించు ఆఫీసరువలన ఫలమువిక్రయించబడును. తర్వాత యీ 109వ సెక్షనులో చెప్పబడిన ప్రకారము అమలుజరుపబడును.

110. భూస్వామి అడిగినట్టి పన్నుబాకీమొత్తమును ఆక్షేపించి టెండరు చేసియున్నను ఆ టెండరు చెల్లఁదగినదిగా ఎన్నఁబడును. అట్లు టెండరు చేసిన మీఁదట జప్తుదారుఁడుసదరు సొత్తును జప్తు చేయక లేక విక్రయింపక మాను కొనుటకుఁను, జప్తు చేయఁబడి యున్నయెడల, జప్తుచేయఁబడిన సొత్తును విడుదల చేయుటకును బద్ధుడయి యుండును; అయినను, అట్లు టెండరు చేయఁబడిన మొత్తము పుచ్చుకోఁబడినపుడు, సదరు పైకము ఆక్షేపముతో చెల్లింపఁబడినదనెడి సంగతిని పైకముచెల్లించెడి మనుష్యునకిచ్చెడి రసీదులో తెలుపవలయును.

ఆక్షేపించిమొత్తమును టెండరు చేయుట చెల్లఁదగినదిగా ఎన్నవలయును.

నోట్సు:—భూస్వామియనుమాట కర్మము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది.

బాకీ	,,	60	,,	,,
పన్ను	,,	3 (11)	,,	,,

రద్దుకాబడిన మదరాసు రెంటురికవరిఆక్టు (1865 సం॥ నె 8 ర ఆక్టు)యొక్క 38 వ సెక్షనును అనుసరించి వున్నది. ఆక్షేపణ మీద పన్నుబాకీ మొత్తమును టెండరు (హాజరు) చేసియున్నయెడల దానిని వొప్పుకొనవలయును..

అట్లు ఆక్షేపణమీద టెండరు చేయగానే సొత్తును జప్తు చేయకూడదు, విక్రయించను కూడదు. అంతకు పూర్వము జప్తుచేయబడి వున్నయెడల బాకీపన్ను టెండరు (హాజరు) చేసి చెల్లించినయెడల జప్తువదలించవలయును. అలాగు టెండరుచేసి పైకమును చెల్లించినపుడు యివ్వబడురసీదులో పైకముఆక్షేపణతో యివ్వబడినదని వ్రాయవలయును.

రయితుయొక్క అధీనభూమిని విక్రయించుట.

111. బాకీ యయినది, ఏ రెవిన్యూ సంవత్సరములో చెల్లింపఁదగినదిగాఏర్పడినదో ఆసంవత్సరములోఁగా చెల్లింపఁబడనియెడల, ఆ బాకీని, దానిమీఁద వడ్డీని, విక్రయమునకుకర్చు లేవయిన తగిలినయెడల ఆ కర్చులను, తీర్చుటకుఁగాను, సదరు అధీన భూమినిగాని అందలి యే భాగమునైనఁగాని యిందులో ఇఁక ముందు నిబంధించి యుండు ప్రకారము భూస్వామి విక్రయించడము చట్టపు సమ్మతమై యుండును.

అధీన భూమిని విక్రయించుట.

నోట్సు:—బాకీయను మాటకర్థము (60) వ సెక్షనులో వివరించబడి యున్నది.

రెవిన్యూ సంవత్సరము	3 ( )	,,	,,
అధీన భూమి	3 (3)	,,	,,
భూస్వామి	3 (5)	,,	,,

ఈ సెక్షనును రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 38వ సెక్షను ననుసరించి వున్నది.

రయితుయొక్క అధీనభూమిని విక్రయించుటను గురించిన నిబంధనలు 111 లో 134 వరకు సెక్షనులలో యివ్వబడి వున్నది.

అధీనభూమి యావత్తునుగాని అందులో యేభాగమునైనను గాని బాకీ, అందుమీఁదివడ్డి విక్రయమునకు తగులుబడి అయినఖర్చులు, తీర్చగలందులకు విక్రయించుటకు చట్టము అనుమతిని యిచ్చుచున్నది.

ఈ సెక్షను ధాన్యమూలముగా పన్ను చెల్లించబడు చుండినపుడు కూడ అన్వయించు చున్నది. (29 మ 75). ఈ సెక్షనుయొక్కయు 112వ సెక్షను యొక్కయు అమలుక్రమము జరుపబడు రయితు వ్యవసాయ రయితుగా వుండవలయునని లేదు. (29 మ, 79).

53 వ సెక్షను ప్రకారము భూస్వామి ఒకరియితుకు పట్టా యిచ్చి ముచ్చిలికా పుచ్చుకొనియున్న నేతప్ప, లేక సదరు రయితు పుచ్చుకొనుటకు బద్ధుడై యున్నటువంటి పట్టాను టెండరు చేసియున్న నే తప్ప, లేక చెల్లదగినట్టి పట్టా గాని ముచ్చిలికా గాని అమలులోనున్న నే తప్పపన్ను రాబట్టుకొనుటకు గాను వాని యధీనభూమిని విక్రయించుటవలన వానిమీఁదచర్య జరిగించ కూడదు.

చర్యజరుపబడిన రయితు వ్యవసాయరయితుగా వుండు కేసులకే ఈసెక్షను మట్టుపరచ లేదు. (15 మ. లా. జ. రి. 361). పన్ను ధాన్యరూపముగా చెల్లించబడునపుడు కూడ అన్వయించుచున్నది. (29 మ. 75).

చాల్తి రెవిన్యూసంవత్సరము ఆఖరువరకు అధీనభూమిని విక్రయించకూడదు. (12 మ. 465., 13 మ. 463-65). 112 వ సెక్షనుప్రకారము యే రెవిన్యూ సంవత్సరమునకుగాను చెల్లించవలసినదిగా యేర్పడినదో ఆసంవత్సరము ఆఖరునుండి ఒక సంవత్సరము అయినతర్వాత ఆబాకీకిగాను భూమిమీఁదచర్య జరుపకూడదు.

అరియర్సు బాకీకిన్ని ఖర్చుల మొత్తమునకున్ను సాధ్యమైనంతమట్టుకు సమాన ఖరీదు చేయుగల అధీనభూమిలోని భాగమునుమాత్రమే విక్రయమునకు తేవలయును. ఒకానొక పట్టాలోని భూములలో దేనినైనను వొకదానిని ఆదేపట్టాదాఖలా యితర భూములమీఁద యేర్పడినపన్ను బాకీకిగాను భూస్వామివిక్రయించవచ్చును' (2. మ. లా. జ. రి. 48.) వాస్తవ్యముగా బాకీకూడుకున్న అధీనభూమి పూర్తిగా గాకను ఆలాటి అధీనభూమిలో భాగములో

కొంతమట్టుకేగాక బాకీదారుయొక్క అధీనభూమినిగాని లేక ఆలాటి అధీనభూమిలో యే భాగమునే కాని విక్రయించవచ్చును. (16 మ. 477, 79).

విక్రయించుటకైన యుద్దేశమునుగుఱించి నోటీసు.

112. బాకీ యెవరికి రావలసియున్నదో అట్టిభూస్వామి, పైకడపటి సెక్షనులో కలుగఁజేయఁబడిన యధికారములను వినియోగించుకొన నుద్దేశించినపుడు, చెల్లింపక తప్పిపోయిన వానికి అతఁడు కలెక్టరు మూలముగా వ్రాఁత మూలమగు నోటీసు అందఁజేసి, అందులో బాకీనిగుఱించి, వడ్డినిగుఱించి, కర్చులేవైన తగిలినయెడల వానినిగుఱించి రావలసిన మొత్తమును. అదియేకాలమునకుఁగాను బాకీగానున్నదో ఆకాలమును, అది యే యధీన భూమి విషయమై బాకీగానున్నదో ఆభూమిని, ఉదాహరింపవలయును; మఱియునోటీసు అందఁజేయఁబడిన తేదిమొదలు ముప్పది దినములలోఁగా ఆ మొత్తమును అతఁడు చెల్లింపకపోయిన యెడలఁ గాని విక్రయించుటకుఁ గల హక్కు విషమైయ ఆక్షేపించుచు కలెక్టరు నెదుట దావా దాఖలు చేయని యెడలఁగాని సదరు అధీనభూమిగాని లేక సదరు నోటీసులో ఉదాహరింపఁబడినట్టి అందలి భాగముగాని విక్రయింపఁబడునని అతనికి ఎఱుకచేయవలయును. అట్టి నోటీసును, బాకీ యేరెవిన్యూ సంవత్సరమునకుఁగాను చెల్లింపవలసినదిగా ఏర్పడినదో ఆసంవత్సరము ఆఖరునుండి ఒక సంవత్సరములోఁగా కలెక్టరుకు పంపవలయును.

ఆనోటీసుకు నాలుగుప్రతులను, దానిని అందఁజేయుటకుఁగానైన రుసుముతోఁగూడ, కలెక్టరునకు పంపవలయును, ఆయన, ఒక ప్రతిని చెల్లింపక తప్పిపోయినవానికిఁగాని అధికారముపొందిన అతని యేజంటుకుఁగాని అతని మామూలు వాసస్థలమునందుండెడు అతని కుటుంబములోని వయసు వచ్చిన యొక పురుషునికిఁగాని అందఁజేయించడము ద్వారానైనను, లేక అట్లు అందఁజేయించుటకు వీలు పడనియెడల, అధీనభూమికి పది మైళ్లకు లోఁగా అతఁడు కట్టకడపట నివసించుచుండినట్లు తెలియవచ్చెడి గృహ మేదయినను న్నయెడల దానిలో వెల్లడిగానుండు నొకభాగమందుఁగాని సదరు అధీన భూమిలో వెల్లడిగానుండు నొక భాగమందుఁగాని అంటించడము ద్వారానైనను జారీ చేయించవలయును.

నోటీసుయొక్క ప్రతులను ప్రతిసంగతిలోను, ఆనోటీసు దేనికి సంబంధించినదో ఆభూమి మీఁదను ఆభూమి ఉండునట్టి గ్రామమందును వెల్లడిగా నుండు స్థలములందు అంటింపవలయును.

నోట్సు:—భూస్వామి అనుమాట కర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది.
అధీనభూమి ,, 3 (3) ,,

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 39వ సెక్షనును అనుసరించివున్నది.

అధీనభూమినిగాని అందులోని భాగమునుగాని భూస్వామి విక్రయించి పన్ను వసూలు చేయవలయునని వుద్దేశించిన సందర్భములో ఈక్రిందవివరించిన ప్రకారము క్రియను జరుపవలయును.

బాకీచెల్లింపక తప్పిపోయినవానికి కలెక్టరుద్వారా నోటీసును జారీచేయవలయును.

ఆనోటీసులో వుండవలసిన విషయములు.—

(1) బాకీ మొత్తము;

(2) వడ్డీ మొత్తము;

(3) కర్చుల మొత్తము;

(4) ఏకాలపు బాకీ;

(5) ఏ అధీనభూమి తాలూకు బాకీ;

(6) నోటీసు అందుచేయబడిన తారీఖు లగాయితు 30 రోజులలోపల పైమొత్తములు చెల్లింప బడనంతటగాని, విక్రయింపుటకు గలహక్కు విషయమై ఆక్షేపించుచు కలెక్టరు వద్ద వ్యాజ్యము దాఖలు చేయనియెడల గాని సదరు అధీనభూమిగాని లేక అందలి భాగమును గాని విక్రయించ బడును.

బాకీ యేసంవత్సరమునకు చెల్లించ వలయునో ఆ సంవత్సరము ఆఖరు అయినతరువాత నొక సంవత్సరములోపల ఈ నోటీసును కలెక్టరుకు పంపవలెను.

నాలుగు ప్రతులుగా ఈనోటీసును కలెక్టరుకు పంపవలయును. నోటీసు జారీ చేయగలందుల రుసుమును కూడ పంపవలెను.

ఈ నాలుగు ప్రతులను ఈ క్రింద వివరించిన ప్రకారము కలెక్టరు జారీ చేయించవలయును:—

ఒకప్రతి. (1) (a) బాకీయున్నవానికి గాని;

(b) అతనివల్ల అధికారమునుపొందిన యేజంటుకుగాని, లేక

(c) అతను మూలముగా కాపురమువుండు స్థలములోనుండు అతని కుటుంబములో వయస్సువచ్చిన పురుషునకుగాని;

అందచేయించవలయును. అటుమూడుతరహాలను అందపరచుటకు వీలులేనంతట,

(d) (i) అధీనభూమికి పదిమైళ్లలోగా అతడుకట్టకడపట కాపురమున్నట్టు తెలియవచ్చెడి యిల్లుయేదైనవుండినయెడల దానిలో అందరికికనపడు నొకభాగమందుగాని. లేదా

(ii) అధీనభూమిలో వెల్లడిగా నుండు ఒకభాగ మందైనను అంటించి జారీచేయించ వలయును.

రెండవప్రతి. (2) ఏభూమికైతే ఆనోటీసు సంమ్మంధించియున్నదో ఆభూమిలో వెల్లడి అయినస్థలములో అంటించవలయును.

మూడవప్రతి. (3) భూమి యేగ్రామములో వున్నదో ఆగ్రామములోను అంటించవలయును.

నాలుగవప్రతిమీద జారీచేసినందుకు షరాలు వ్రాశిపంపుటకు వుపయోగించవలయును.

బాకీవుండు ఆసామీతాల్కు నోటీసు గ్రామములోను, అధీనభూమియందును అంటించినను, ప్రతి కేసులోను (2) (3) విధమున నోటీసును అంటించవలయును.

సొత్తును మరల విక్రయించునపుడు ఆలాటి రెండవ విక్రయమునకు నోటీసు అక్కర లేదు. (24 మ. 207). చెల్లని విక్రయమును క్రమముగా విక్రయించునిమిత్తము కలెక్టరుకు భూస్వామి దరఖాస్తు చేయుటకు పూర్వము చట్టప్రకారము రెండవ నోటీసు అక్కరలేదు. (20 మ, 498).

రైతువద్దనుండి న్యాయముగా బాకీవుండు మొత్తమునకంటె హెచ్చు మొత్తమును డిమాండునోటీసులో తగాయిదా చేయునపుడు ఆలాటి హెచ్చుమొత్తమును ఇవ్వనందుకు చట్టప్రకారము భూస్వామివల్ల కాబడినవిక్రయము న్యాయవిరుద్ధమైనది. తర్వాత సదరుబాకీ మొత్తము విక్రియమైనను అంకెకుతీసుకొని రావడమువలన విక్రియముచెల్లునటుల యెంచబడదు. (30 మ. 444).

ప్లెయింటులోగాని లేదా సారాంశములను పైసలు చేయుకాలములో గాని నోటీసు విషయమై ఆక్షేపణలు చేయనంతట, అప్పీలులో ఆప్రకారము చేయుట ఒప్పబడదు. (26 మ. 363).

బాకీపడిన పైకమును చెల్లించవలయునని గాని, లేదా విక్రయపు హక్కు విషయమై తగాయిదా చేస్తూ వ్యాజ్యమును దాఖలు చేయవలయునని గాని బాకీదారుకు తెలియ పరచు నోటీసును అతనికి అందిన తేదిలగాయతు 30 రోజుల లోపల కలెక్టరుయెదట ఈ సెక్షనులో వుద్దేశించబడిన వ్యాజ్యము దాఖలు కావలయును. కలెక్టరు యొక్క తీర్పుమీద డిస్ట్రిక్టు కోర్టుకు అప్పీలువున్నది. (షెడ్యూలు, A భాగము, నెం 12 ను).

విక్రయము రద్దుకాబడినపుడు విక్రయసొమ్మును వాపసు యివ్వవలయునని కొన్నవాడు భూస్వామిమీద దావా తేవచ్చును. (17 మ. ల. జ. 8, 298).

విచక్షణ అయిన నష్టమును చెప్పనిదే నోటీసును రద్దుచేయువలయునని సివిల్ కోర్టులో దావా తెచ్చుటకు వీలులేదు. (10 మ. 368), ఈ సెక్షనులో చెప్పబడిన ప్రకారము విక్రయ నోటీసు జారీకాబడని యెడల విక్రయమును రద్దుచేయ గలందులకు సివిల్ కోర్టులో వ్యాజ్యము తేవచ్చును. (3 మ. 114).

ఈ సెక్షనులో వుద్దేశించబడిన వ్యాజ్యము, "విక్రయించుటకు గలహక్కు విషయమైన వ్యాజ్యము".

ఈ సెక్షను మదరాసు రివిన్యూవసూలు ఆక్టు (1864 సం॥ 11 వ ఆక్టు) యొక్క 25, 27 సెక్షనులతోను సంప్రతించ వలయును.

అందజేసిన తేదిని భూస్వామికి తెలియజేయుట.

113. అందఁజేసిన తేదిని భూస్వామికి వెంటనే తపాలు మూలముగా తెలియఁ జేయవలయును.

నోట్సు:—భూస్వామియను మాటకర్థము 3 (5) వ సెక్షనులో చూడవలయును.

112 సెక్షనులో అధీనభూమిని విక్రయమునకు తేబడునను నోటీసు బాకీదారుకు జారీకాబడివున్నది. ఈనోటీసు కలెక్టరువల్ల జారీకాబడును కాబట్టి అటు జారీకాబడిన సంగతిని తపాలు మూలముగా భూస్వామికి ఈ సెక్షనుప్రకారము తెలియ పర్చవలయును. భూస్వామి ముందుచర్యలను జరిపించ గలందులకు యీప్రకారము తెలియపరచ వలయును.

విక్రయమునకుఁగానుదరఖాస్తు.

114. బాకీమొత్తము చెల్లింపఁబడని యెడలను సదరునోటీసు అందఁజేయఁబడిన తేదినుండి ముప్పది దినముల లోఁగా విక్రయించుటకుఁ గల హక్కును ఆక్షేపించుచు కలెక్టరు నెదుట వ్యాజ్యమేదియు తేఁబడనియెడలను. లేక చెల్లింపక తప్పిపోయినవానికి విరుద్ధముగా అట్టి వ్యాజ్యము తీర్పు చేయఁబడిన యెడలను, భూస్వామి విక్రయమునకుఁ గాను కలెక్టరునకు దరఖాస్తు పెట్టుకోవచ్చును.

నోట్సు:—భూస్వామియను మాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడి వున్నది.

112 వ సెక్షను ప్రకారము జారీకాబడిన నోటీసు చేరినపిదప 30 రోజులలోపల:—

(1) బాకీ చెల్లించకపోయిన యెడలగాని;

(2) కలెక్టరు యెదట వ్యాజ్యము తేబడినియెడల గాని;

లేక (3) ఆలాటి వ్యాజ్యము తేబడి బాకీదారుకు విరుద్ధముగా తీర్పుచేయుబడిన యెడలను; భూస్వామి భూమిని విక్రయమునకు గాను దఖాస్తు పెట్టవచ్చును.

ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టు యొక్క 40 వ సెక్షనును అనుసరించివున్నది.

ఈ సెక్షను ప్రకారము దరఖాస్తుకు కాలావధి 115 వ సెక్షనులో యివ్వబడి వున్నది. కలెక్టరుయొక్క వుత్తరవుమీద అప్పీలు లేదు. (షెడ్యూలు, B భాగము, నె 18 రు).

కౌలులోనుండు వొడంబడికల ప్రకారము భూస్వామి చెయనందువల్ల రయితు పొందిన నష్టముల విషయమైన తగాయిదా వ్యాజ్యములో ఈ సెక్షను ప్రకారము తీర్మానించుటకు రివిన్యూ కోర్టుతగినదిగా వుండలేదు. (29 మ. 79).

ఈ సెక్షను వుత్తరువును ఇచ్చేదిగావున్నది. 30 రోజులు పూర్తి అవుటకు పూర్వము కాబడిన విక్రయము చెల్లదు.

114 వ సెక్షనును బట్టి చేయఁబడు దరఖాస్తునకు కాలావధి.

115. (1) వ్యాజ్యము తేఁబడి యుండనియెడల, అట్టిదరఖాస్తును 113 వ సెక్షను ననుసరించి జారీయయిన సమాచారమును కలెక్టరు తపాలాలో వేసిన నలుబది యయిదు రోజులలోపల దాఖలు చేయవలయును.

(2) వ్యాజ్యము తేఁబడియుండి, అదితప్పిపోయిన వానికి విరుద్ధముగా తీర్మానింపఁబడిన యెడలఁగాని లేక ఉతరాయించుకొన్న యెడలఁగాని అట్టి దరఖాస్తును, అట్లు తీర్మానింపఁబడిన లేక ఉతరా యించుకొన్న తేది లగాయతు ముప్పది రోజులు లోపల పెట్టుకో వలయును.

నోట్సు:—ఈ సెక్షనులో భూమిని విక్రయించ బడునని యివ్వబడిన నోటీసు పిదప యెంతకాలము లోపల విక్రయమునకు దరఖాస్తు చేయవలయునో ఆకాలావధని నిర్ణయించ బడి వున్నది.

మొదటి సబ్ సెక్షనులో—బాకీదారుకు నోటీసు చేరినతర్వాత ముప్పది రోజుల లోపల కొన్ని అంశముల విషయమై కలెక్టరు యెదుట వ్యాజ్యము తేవచ్చునని 112 వ సెక్షనులో చెప్పబడివున్నది. ఆప్రకారము వ్యాజ్యము తేనంతట నోటీసు జారీ అయిన సమాచారము 113 వ సెక్షను ప్రకారము తపాలులో వేసినతారీఖు లగాయితు 45 రోజులలో విక్రయముకు దరఖాస్తు చేయవలయును.

రెండవ సబ్ సెక్షను:—112వ సెక్షనులో చెప్పబడినప్రకారము నోటీసు జారీ అయిన 30 రోజుల లోపల వ్యాజ్యము తేబడి, (1) బాకీదారుకు విరోధముగా తీర్పుకాబడిన యెడల గాని, లేదా (2) ఆలాటి వ్యాజ్యమును (వుత్ డ్రా) వెనుకకు తీసుకొనయెడల గాని ఆలాగు తీర్పుకాబడిన తేదిలగాయతు గాని లేక వుత్ డ్రా చేసికొనిన తేది లగాయనతు 30 రోజుల లోపలగాని విక్రయమునకు దరఖాస్తు చేయవలయును.

విక్రయించు ఆఫీసరును నియమించుట.

116. అట్టి దరఖాస్తుచేరినతత్క్షణమే కలెక్టరు విక్రయమును జరిపించుటకుఁ గాను ఒక ఆఫీసరును నియమింప వలయును.

నోట్సు:—విక్రయమునకు నిర్ణయించిన ఆఫీసరు 69 వ సెక్షనులో ఏర్పరచబడిన విక్రయించు ఆఫీసరుగా వుండవలసిన జరూరు లేదు.

విక్రయమును గురించి యిస్తిహారు.

117. (1) ఆ విక్రయించు ఆఫీసరు, ఉత్తరవుద్వారా విక్రయమునకుఁగాను ఒక తేదిని నిర్ణయించి, ఆ యధీనభూమి యుండునట్టి గ్రామములో తండోరా మూలముగా దానిని చాటింపఁజేయవలయును; మఱియును తన ఉత్తరవునకు నకలును ఆ గ్రామములో నొక బహిరంగ మగుచోట అంటింప వలయును.

విక్రయపు తేదిని నిర్ణయించుటలో అది ముందుచెప్పఁబడిన యిస్తిహారు చేసిన తేది లగాయతు ముప్పది రోజులకు తక్కువ లేకుండ ఉండవలయును.

(2) ఆయుత్తరువును ఇస్తిహారును,—

(a) అమ్మఁబడునట్టి అధీనభూమిని; లేక అధీనభూమిలోని భాగమును;

(b) 112 వ సెక్షను ననుసరించి యియ్యఁబడిన వ్రాఁత మూలమగు నోటీసులో సమూదు చేయఁబడిన మొత్తమును కర్చులను సర్వాత వడ్డియేదైన ఉండిన యెడల దానిని,

(c) ఆసొత్తు అప్పువగైరా చిక్కులకు వేనికయిన లోనై విక్రయింపఁబడవలసి యున్నయెడల అట్టిఅప్పువగైరాచిక్కులను,

(d) విక్రయము జరుగునట్టి కాలమును. చోటును,

ఉదాహరింపవలయును.

నోట్సు:—అధీన భూమియను మాటకర్థము 3 (3) వ సెక్షనులో యివ్వబడి వున్నది.
ఈ సెక్షనును 1864 వ సం౹ II రు ఆక్టుయొక్క 27 వ సెక్షనుతోసంప్రతించవలయు.
ఈ యాక్టుయొక్క 95 (3), 95 సెక్షనులతో సంప్రతించవలయును.

విక్రయించు ఆఫీసరు పలానా తేదిన విక్రయించబడునని వొకవాయిదాను వుత్తరువు మూలముగా నిర్ణయించ వలెను. ఈలాటి విక్రయించు తారీఖు వుత్తరువు వ్రాశిన తారీఖుకు 30 రోజులకు తక్కువగా వుండకూడదు. అనగా వుత్తరువుతారీఖుకు ముప్పది రోజులతర్వాత విక్రయించుటకు యేర్పరచిన తారీఖు వుండవలెను. ఈలాటి వుత్తరువును గ్రామములో దండోరములముగా చాటించి ప్రకటించుటయే గాక భూమివుండు గ్రామములో ఒక బహిరంగమయిన స్థలమున సదరు వుత్తరువు యొక్కనకలును అంటించ వలయును.

ఆవుత్తరువులోను, యిస్తిహారులోను, 2 వ సబుసెక్షన్ లోని (a) లగాయతు (d) వరకు క్లాజులలో వుండు విషయములు వుండవలయును.

బాకీయుండు మొత్తము పూర్తిగా చెల్లింపనపుడు అమ్మకము.

118. సదరు మొత్తము పూర్తిగా చెల్లింపని యెడల, విక్రయించు ఆఫీసరు, ఆసొత్తును గాని, లేక అందులో విక్రయపు కర్చులతో రుసుములతో సహ డిమాండు మొత్తమును పూర్తి చేయుటకు కావలసినంత భాగమునుగాని విక్రయించుటకు ఇందు నిఁకమీఁద చెప్పఁబడు విధముగా చర్య జరపవలయును.

నోట్సు:—భూమిని విక్రయించుటలో విక్రయించు ఆఫీసరు జరుపవలసిన చర్య 119 లగాయతు 127 వరకుగల సెక్షనులలో యివ్వబడివున్నది.

ఈ యాక్టుయొక్క 120 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

ఈ సెక్షనును 1864 వ సంవత్సరం II రు ఆక్టుయొక్క 44 వ సెక్షనుతో సంప్రతించవలయును.

విక్రయపుచోటు

119. విక్రయమును, ఆ యధీనభూమి యుండునట్టి గ్రామములోఁగాని, లేక విక్రయించు ఆఫీసరు ఆ సొత్తు బహుశః అక్కడికంటె జనులు చేరెడిచోట అధిక లాభమునకు అమ్ముడు పోవచ్చునని అభిప్రాయపడినయెడల అట్టి ఖిక్కిలి దగ్గఱగానుండు చోటఁగాని, సాధారణముగా జరుప వలయును.

నోట్సు:—అధీనభూమికర్థము 3 (3) వ సెక్షనులో వివరించబడివున్నది
గ్రామము 3 (19) ,,

ఈ యాక్టుయొక్క 97 వ సెక్షన్‌తోటిసంప్రతించవలయును.

విక్రయించుస్థలము సాధారణముగా అధీనభూమియుండు గ్రామముగా నేనుండును. అటులేకుంటే ఆసొత్తుకు ధర హెచ్చుగావచ్చునని తలచెడు పక్షమున దానిని జనులు చేరెడిచోట విక్రయించవచ్చును. ఆలాటిజనులు చేరెడిచోట్లు అనేకములువున్నయెడల యేస్థలము అధీనభూమికి దగ్గిరవున్నదో ఆస్థలములో అమ్మకముచేయువలయును.

విక్రయపు విధము.

120, ఆ సొత్తును, విక్రయించు ఆసిసరునకు సరియని తోఁచు ప్రకారము ఒకటి లేక యెక్కువ లాట్లుగా పబ్లిక్ వేలములో అమ్మవలసినది. అయినను, అట్టి యే లాటుగాని, భూస్వామి యొక్క అనుమతితో తప్ప, ఒక రెవిన్యూ పాలముకంటె చిన్నదిగా నుండఁగూడదు; మఱియు, జప్తుయొక్కయు అమ్మకముయొక్కయు కర్చులు సహ డిమాండు మొత్తము, సొత్తులోని యొక భాగమును విక్రయించుటవలన పూర్తిగా వచ్చు పక్షమున, మిగతభాగమును గుఱించి విక్రయమును తత్క్షణమే నిలుప వలయును.

నోట్సు:—భూస్వామియనుమాటకర్థము 3 (5) వ సెక్షనులోయివ్వబడివున్నది
రెవిన్యూపాలము 3 (12) ,,

ఈయాక్టుయొక్క 100 వ సెక్షనుతోటి సంప్రతించవలయును.

112 వ సెక్షనుప్రకారము యివ్వబడిన నోటీసులో వుదహరించబడిన భూములను వొకటిగ విక్రయించవలశిన జరూరులేదు. వాటిని లాట్లుగాచేసి యేలమువేయవచ్చును. ఇట్లు లాట్లుగా విక్రయించుటకు విక్రయించుఆఫీసరుకు స్వతంత్రమువున్నదిగాని యేలాటుగాను ఒక రెవిన్యూపాలముకంటె తక్కువగావుండకూడదు.

అనేకలాట్లుగా భూములను విక్రయించునపుడు ఆలాట్లలో కొన్నిటిని విక్రయించుటతో వచ్చిన క్రయధనమువల్ల బాకీ, వడ్డీ, ఖర్చులు భర్తిపడినయెడల తక్కినలాట్లను విక్రయించనక్కరలేదు.

భూమిని సబ్‌డివిజన్ చేశి విక్రయించవలశిన విషయములో 143 వ సెక్షనులోని నిబంధనల ప్రకారము సబ్‌డివిజన్ విస్తీర్ణముయొక్క పరిమితములు వుండగలవు.

విక్రయమును ఆపియుంచుట.

121. సొత్తు అమ్మకమునకు తేబడినపుడు, విక్రయించు ఆఫీసరుయొక్క అభిప్రాయములో న్యాయమైన ధర రాకపోయి, చెల్లింపక తప్పినవాడుగాని, లేక వాని తరఫున ప్రవర్తించుటకు అధికారము కలిగిన వాడుగాని, లేక భూస్వామిగాని మఱునటి రోజువఱకు విక్రయమును నిలిపి యుంచవలసినదిగా అడుగుకొనినయెడల, విక్రయము ఆ దినమువఱకు నిలుపబడి అప్పుడు ఆసొత్తుకు ఏ ధర వచ్చినప్పటికిని అమ్మకమును పూర్తి చేసి వేయవలయును.

నోట్సు:—భూస్వామి యనుమాటకర్థము 3 (5) వ సెక్షనులోయివ్వబడియున్నది.
దీనిని ఈయాక్టుయొక్క 101 వ సెక్షనుతో సంప్రతించవలయును.

విక్రయమును నిలుపమని—

(1) చెల్లింపక తప్పినవాడు (బాకీదారు)

(2) బాకీదారుయొక్క యేజంటు,

(3) భూస్వామి, కోరవచ్చును.

న్యాయమైన ధరరానంతట విక్రయమునునిలిపి వుంచుటకు కోరవచ్చును.

విక్రయించు ఆఫీసరు స్వయముగా విక్రయమును నిలుపకూడదు. ఆలాగు మరుసటి దినమువరకు నిలిపివుంచ వలయునుగాని హెచ్చుకాలము నిలిపి వుంచకూడదు. మరుసటి దినముయెంతధర వచ్చినను అమ్మకమును పూర్తిచేయ వలయునుగాని మరలనిలిపివుంచకూడదు.

విక్రయము ప్రారంభమయి పోటాపోటీమీద ధరలువచ్చి విక్రయము ఒకటే రోజున మర్తర్బుకానంతట మరుదినమునకు నిలిచివుంచ వచ్చునను షరత్తు యీయాక్టులో లేదు.

ఇదియునుగాక అనేకలాట్లు ఒకరోజుననే విక్రయించ వలసివుండి ఆపైకి కొన్నిటిని విక్రయించేసరికి సాయంత్రముకాగానే తక్కినవాటిని మరుసటి రోజునకు నిలిపివుంచవచ్చునను నిబంధనలు యేమియులేవు.

ఈ సెక్షనును 1864 సం॥ II రు ౦ఖ రెవిన్యూవసూలు ఆక్టుతోటి సంప్రతించ వలయును.

విక్రయమును నిలిపివేయుట.

122. భూస్వామి విక్రయమునకుఁ గాను చేసిన దరఖాస్తును ఉపసంహారము చేసికొన్నను, లేక లాటుమీఁది పాట తెగదీయుటకు ముందుగా ఇస్తిహారులో నమూదుచేయఁబడిన మొత్తమును విక్రయమునకు అయిన కర్చులను విక్రయించు ఆఫీసరునకు టెండరు చేసినను, లేక అట్టి మొత్తమును కలెక్టరుకు చెల్లించినట్టు ఆయనకు తృప్తికరమగు సాక్ష్యమును చూపించినను, అట్టిప్రతి విక్రయమును నిలిపి వేయవలయును.

నోట్సు:—భూస్వామియను మాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది.
ఏలాటిసందర్భములలో విక్రయమునునిలిపివేయవచ్చును.

(1) భూస్వామి విక్రయమునకుచేసిన దరఖాస్తు విత్డ్రా చేసికొనినను, లేక

(2) లాటు మీద పాట (తెగతీయుట) కొట్టి వేయుటకు ముందుగా ఇస్తిహారులో నమూదుచేయబడిన మొత్తమును, విక్రయమునకు అయినకర్చులను, విక్రయించు ఆఫీసరుకు బాకీదారుగాని, బాకీదారు యిలాకావారుగాని టెండరుచేసినను అనగాయిచ్చినను, లేక

(3) కలెక్టరుకు సదరుమొత్తమును చెల్లించినట్టు విక్రయించుఆఫీసరుకు తృప్తికలుగునట్లు ఆధారములుచూపినను, విక్రయమును నిలుపవచ్చును.

పై మూడుకారణములలో యేదియులేనంతట విక్రయమునునిలుపబడదు.

సివిల్ ప్రొశీడ్యూర్ కోడ్డుయొక్క 291 వ సెక్షనును చూడుము.

68 వ సెక్షను ప్రకారము పన్నును కలెక్టరువద్ద డిపాజటగా వుంచవచ్చును. 128 వ సెక్షనును అనుసరించి అధీనభూమిలో హక్కుగలవాడు బాకీమొత్తమును టెండరు చేయవచ్చును.

కొనుగోలు పైకమును చెల్లించుట.

123. ప్రతి లాటుయొక్క క్రయమును, విక్రయ సమయములో, లేక దాని తర్వాత ఎంత త్వరలో చెల్లింపవలెనని విక్రయించు అఫీసరు ఆజ్ఞాపించునో అంతత్వరలో, చెల్లింపవలయును; అట్లు చెల్లింపని పక్షమున ఆ సొత్తు మరల వేలము వేయఁబడి విక్రయింపఁ బడును. అట్టి రెండవ విక్రయములో ధర తగ్గినయెడల అట్లు తగ్గిన మొత్తమును అట్టిరెండవ విక్రయమునకగు అన్ని కర్చులును

విక్రయించు ఆఫీసరు కలెక్టరుకు సర్టిఫై చేయవలయును. తన కుండునట్టి యితర పరిహారమునకు దేనికిని లోపము లేకుండ భూస్వామిగాని డిమాండు చెల్లింపక తప్పిపోయిన వాఁడుగాని, కలెక్టరునెదుట వ్యాజ్యెము తెచ్చి తప్పిపోయిన కొనుగోలు దారునివలన, సదరు తగ్గిన మొత్తమును కర్చులను రాఁబట్టుకొనఁదగి యుండును.

ఈ సెక్షను ననుసరించి తప్పిపోయిన కొనుగోలు దారునివలన రాఁబట్టఁబడిన యే మొత్తమైనను, 127 వ సెక్షను ననుసరించి, విక్రయము వలన తేలినపైకము ఎట్లో అట్లు వ్యవహరింపఁబడును.

నోట్సు:—భూస్వామియనుమాటకర్థము 3 (5) సెక్షనులో యివ్వబడివున్నది.

ఈసెక్షనును ఈయాక్టుయొక్క 102 వ సెక్షనుతో సంప్రతించవలయును.

ఈసెక్షనులోభూమిని కొన్నతను ఆ క్రయధనమును యెపుడుచెల్లించ వలసినది, అటు చెల్లించనంతట అందులకుకొన్నతనికి యేమిఅపరాధము వుండునది తెలియపరచుచున్నది.

విక్రయించుఆఫీసరు విక్రయధనమును కొన్నతనిని (1) విక్రయసమములో చెల్లించవలయునని గాని, లేదా

(2) తర్వాత అతనుయేర్పాటుచేయు కాలములోగాని చెల్లించవలయునని ఆజ్ఞాపించవలయును.

అటుయేర్పాటుకాబడిన వాయిదాలోపల కొన్నతను పైకమును చెల్లించనంతట సొత్తు మొదటకొన్నతని పూచిమీద మరలవేలము వేయబడును.

అనగా, ఆలాటిరెండవ వేలములో మొదటివేలమునకంటె ధరతగ్గినయెడల ఆతక్కువధరయున్ను, రెండవ వేలమునకు అయిన కర్చులనున్ను మొదటియేలములోని క్రయదారుడు భరించవలయును.

ఈరెండవయేలము ఖర్చులనున్ను, రెండవయేలములో మొదటి యేలమునకంటె తక్కువగా పాటవచ్చినయెడల ఆలాటి తగ్గిన మొత్తమునున్ను విక్రయించు నతను సర్టిఫైచేసి కలెక్టరుకు పంపవలెను.

తగ్గినమొత్తమున్ను రెండవవేలమునకు అయిన ఖర్చులనున్ను తప్పిపోయిన కొన్నతని వద్దనుండి భూస్వామిగాని చెల్లింపక తప్పిపోయి నతనుగాని కలెక్టరుయెదుటవ్యాజ్యము తెచ్చి రాబట్టుకొనవలయును. విక్రయించు ఆఫీసరుయొక్క సర్టిఫికేటువాజ్యెము తెచ్చునతనికి ఆధారముగావుండును. ఇటు వ్యాజ్యెముతెచ్చి కర్చులు, తగ్గిన మొత్తమును రాబట్టుకొనుటయేగాక కంపెన్‌శేషన్ (పరిహారమును)నుకూడా పొందుటకు భూస్వామిగాని లేదా డిమాండు చెల్లించుటకు పప్పిపోయిన అసామిగాని అర్హుడుగావుంటాడు,

ఈ సెక్షనును మదరాసు 1864 సం॥ II రు రివిన్యు వసూలు ఆక్టుయొక్క 36వ సెక్షనుతో సంప్రతించవలయును.

రెండవ విక్రయములో రాబడిన తక్కువ ఖరీదుకును కర్చులకును తప్పిపోయిన కొనుగోలు దారువల్ల వసూలు చేసుకొనుటకు, విక్రయించు ఆఫీసరుయొక్క సర్టిఫికేటు తారీఖు లగాయతు మూడు నెలలోపల వ్యాజ్యము తేవలయును. ఇందుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలుకద్దు.

కనుగోలుపైకము కలెక్టరుకు పంపవలయును.

124, (1) విక్రయించు ఆఫీసరుచే వసూలుచేయఁబడిన కొనుగోలు పైక మంతయును తత్క్షణమే కలెక్టరుకు పంప వలయును.

కనుగోలుదారునికి సర్టిఫికేటు.

(2) కొనుగోలు పైకము పూర్తిగా చెల్లించిన మీఁదటను, విక్రయపు తేదినుండి ముప్పది దినములు గడచిన మీఁదటను, కలెక్టరు, 131 వ సెక్షను ననుసరించి విక్రయమును రద్దుచేయుటకై దరఖాస్తు ఏదియు పెట్టుకోఁబడని యెడలఁగాని, లేక అట్టి దరఖాస్తు పెట్టుకోఁబడి అది నిరాకరింపఁబడినయెడలఁగాని, కలెక్టరు కొనుగోలుదారునికి, విక్రయింపఁబడిన సొత్తును, కొన్నవాని పేరును, విక్రయపు తేదిని, చెల్లింపఁబడిన మొత్తమును తెలియపఱుచుచు ఒక సర్టిఫికేటును ఇచ్చి, విక్రయింపఁబడిన సొత్తును వాని స్వాధీనము చేయవలయును.

నోట్సు:—కొనుగోలు పైకమును కలెక్టరుకు విక్రయించు ఆఫీసరు పంపవలయును.

ఈసెక్షను రద్దు కాబడిన 1865 సం॥ 8రు ఆక్టుయొక్క 35 వ సెక్షను అనుసరించి వున్నది. ఈయాక్టుయొక్క 105 వ సెక్షనుతో యీసెక్షనును సంప్రతించ వలయును.

ఈవిక్రయముమీద బాకీదారు విక్రయపుతేది లగాయతు 30 రోజులలోపల విక్రయము రద్దుచేయుటకై దరఖాస్తును పెట్టవచ్చును. దానిని విచారించి కలెక్టరు ఆయా సందర్భాను సారము పైసలుచేయవలయును.

విక్రయించ బడిన 30 రోజులలోపల విక్రయమును రద్దుచేయ వలయునని బాకీదారు దరఖాస్తు చేయనియెడలగాని, లేదా ఆలాగుచేయబడిన దరఖాస్తును నిరాకరించిన యెడలగాని సదరు 30 రోజులు అయినపిమ్మట కొనుగోలుదారునివల్లనుండి పూర్తివిక్రయసొమ్ము జమవచ్చిన మీదట కొన్నందుకు ఒకసర్టిఫికేటును యివ్వవలయును. ఆసర్టిఫికేటులో ఈక్రింద వుదహరించిన అంశములు వుండవలయును.

(1) విక్రయింపబడిన సొత్తు;

(2) కొన్నవాని పేరు;

(3) విక్రయించ బడిన తేది;

(4) చెల్లించబడిన మొత్తము.

ఈసర్టిఫికేటును కలెక్టరు యివ్వవలయును గాని విక్రయించు ఆఫీసరుకాదు. సర్టిఫికేటునుయిస్తూనే భూమినికూడ స్వాధీనము చేయవలెను.

ఈసెక్షనును 1864 వ సం॥ II రు రివిన్యూరికవరీలు ఆక్టుయొక్క 42 వ సెక్షనుతో సంప్రతించవలయును.

అప్పువగైరా చిక్కులు.

125. ఒక అధీనభూమి లేక ఒక అధీన భూమి తాలూకు భాగము దాని విషయమై చెల్లింపవలసిన బాకీకిఁగాను విక్రయింపఁబడునపుడు, భూస్వామి యొక్క వ్రాఁతమూలమగు రిజిస్టరైన సెలవుతో రైతు అందులో కలుగఁజేసిన యేదైన హక్కునకును లేక భాధ్యతకును, ఈ యాక్టు జారీ కాక పూర్వము కలుగఁజేయఁబడిన యేవైన అప్పు వగైరా చిక్కులకును, లోఁబడి కొనుగోలుదారుఁడు తీసికో వలయును.

నోట్సు:—అధీనభూమిఅను మాటకర్థము 3 (3) వ సెక్షనులో యివ్వబడివున్నది.
బాకీ ,, 60 ,,
భూస్వామి ,, 3 (5) ,,
రయితు ,, 3(15) ,,

ఈసెక్షన్ బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 159 వ సెక్షనును అనుసరించి వున్నది.

అధీన భూమిగాని, అందుల యేభాగమునుగాని, లేదా ఆభూమి మీది పయిర్లుగాని, భూమియొక్క పన్నుకు మొదటిచార్జిగా వున్నదని 5 (1) సెక్షనులో చెప్పబడివున్నది. అయితే భూస్వామియొక్క వ్రాతమూలమైన రిజిస్టరైన సెలవుతోటి రయితు అందులోకలుగజేసిన హక్కులేక బాధ్యతకు లోబడిన్ని, ఈ ఆక్టు అమల్లోకి వచ్చుటకు పూర్వము ఆభూమిమీద యేమైన తనఖావగైరా చిక్కులు వున్నయెడల వాటికిలోబడిన్ని కొనుగోలు వాడు కొనవలయును, అనగా

(1) భూస్వామి యొక్క వ్రాత మూలమైన రిజస్టరు కాబడిన హక్కులేక బాధ్యత రయితుకలిగినయెడల ఆ హక్కులేక బాధ్యత ప్రథమరయితునకేయుండును.

(2) ఈఆక్టు జారీఅవుటకుపూర్వము ఈభూమిమీద అప్పువగైరా చిక్కులు వుండినయెడల కొనుగోలుదారు వాటిని చెల్లించ వలసినవాడుగా వుంటాడు.

ఈసెక్షను అన్వయించునటుల చేయగలందులకు, ఆసాత్తుయొక్క బాకీకిగానే దానిని విక్రయించవలయును. విక్రయము యావత్తు పన్నుకుగాను వుండవలయును. భూస్వాములందరు

విక్రయమునకు కోరివుండవలయును. ఒక భాగపుజాయింటు హక్కుదారుయొక్క కోరికవలననే అతనితాలూకు ప్రత్యేక భాగముమీది బాకీకిగాను విక్రయము కాబడినపుడు అధీనభూమి పోచాలదుగాని రయితుయొక్కహక్కు బాధ్యతమాత్రము పావుచున్నది. (17 క 390 పుల్ బెంచి., 26 క 937., 26 క. 727).

ఒకస్వామ్యపుభూమి దానియొక్క బాకీకిగాను విక్రయించబడినపుడు అంతకుపూర్వపుకాలపు బాకీకి దానినిమరలవిక్రయించకూడదు. (2 క. 597., 29 క. 169., 20 క 25).

అప్పువగైరా చిక్కును రద్దుచేయుటకు ప్రయత్నించుమనుష్యుడు అప్రకారము చేయుటకు అతనికిహక్కువున్నట్టు రుజువుపరచ వలయును. (13 క. 1). శాశ్వత కవులు కూడా అప్పువగైరా చిక్కువంటిది. (16 మ. 144).

విక్రయమునకు తేఁబడవలసిన అధీన భూమియొక్క విస్తీర్ణము.

126. భూస్వామిచే విక్రయమునకు తేఁబడిన అధీన భూమిలోని భాగము. బాకీ నిలువ మొత్తమునకును కర్చులకును సాధ్యమైనంతవరకు సమానమయిన వెల గలదిగా ఉండవలయును.

నోట్సు:—భూస్వామిఅను మాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది.
బాకీ ,, 60 ,,
అధీనభూమి ,, 3 (3) ,,

బాకీనిన్ని కర్చులనున్ను భర్తీపరచుటకు యెంత కావలయునో అంతఆధీన భూమినే భూస్వామి విక్రయమునకు తేవలయును.

ఈసెక్షను రద్దుకాబడిన 1865 సం॥ నె 8 రు మదరాసుఆక్టుయొక్క 24,40 వ సెక్షనులను అనుసరించివున్నది.

విక్రయపుపైకమునుపరిష్కరించి వేయుటకు విధులు.

127. ఈ యధ్యాయము ననుసరించి అధీన భూమిని విక్రయింపగా వచ్చిన పైకమును పరిష్కరించి వేయుటలో, ఈ క్రింది విధులు గమనింప వలయును. అనఁగా:—

(a) ఆ యధీన భూమిని విక్రయమునకు తెచ్చుటలో భూస్వామికి తగిలిన కర్చులను మొట్టమొదట చెల్లించి వేయువలయును.

(b) అటుపైని భూస్వామికి నిలువ యుండు బాకీని, దాని చెల్లించు తేదివరకు కూడిన వడ్డీని, చెల్లించి వేయువలయును.

(c) ఈమొత్తములు చెల్లించినతర్వాత పైకమునిలువయుండినయెడల, అందులో నుండి దరఖాస్తు లేక వ్యాజ్యెము దాఖలయిన తేదికిని విక్రయము

జరిగిన తేదికిని మధ్య ఆ యధీన భూమికిగాను బాకీపడ్డ పన్ను ఏదయిన నుండినయెడల దానిని భూస్వామికి చెల్లింప వలయును. బాకీ యియ్యకతప్పి పోయిన వాఁడు విక్రయించు ఆఫీసరువద్ద అట్లు చెల్లించిన మొత్తమునకుఁగాను రసీదు పొందును ; ఈక్లాజు ననుసరించి యేమొత్తమునయినను పొందుటకు భూస్వామి యొక్క హక్కును గుఱించి తప్పిపోయిన వాఁడు వివాదము చేసినయెడల, కలెక్టరు ఆ వివాదమును వ్యాజ్యెముగా రిజస్టరు చేసికొని, దానిని నిర్ధారించుటకు చర్య జరిపింపవలయును.

అయినను విక్రయము తారీఖు మొదలుకొని ముప్పదిరోజులు గడచు నంతవఱకు, ఈసెక్షను యొక్క (a), (b), (c), క్లాజుల ననుసరించి, భూస్వామికి ఏపైకమును ఇయ్యఁగూడదు.

(d) క్లాజు (c) లో చెప్పఁబడిన మొత్తమును చెల్లించినతర్వాత (ఏదైనను) నిలువయుండు మొత్తమును ఏ సివిల్ కోర్టు యొక్కయయిన వ్యతిరిక్తమగు ఉత్తరువునకులోఁబడి, తప్పిపోయినవానికి, వాని దరఖాస్తుమీఁద విక్రయము జరిగిని తారీఖుమొదలు మూఁడునెలలు గడచిన తర్వాత, చెల్లింపవలయును.

నోట్సు:—అధీనభూమి అను మాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడి వున్నది.

భూస్వామి	,,	3 (5)	,,
బాకీ	,,	60	,,

123 వ సెక్షనులో విక్రయించు ఆఫీసరు నిర్ణయించు వాయిదాలోపల కొలుగోలు పైకము చెల్లించివలయుననని వున్నది.

124 వ సెక్షను (2) సబుసెక్షనులో పూర్తిగాకొనుగోలు మొత్తమును చెల్లించినమీదటను, విక్రయమును రద్దుచేయవలయునని దరఖాస్తు పెట్టక పోయినను, అటు పెట్టబడిన దరఖాస్తు నిరాకరించబడినను విక్రయతేది లగాయతు 30 రోజులు అయినపిమ్మట కొన్న వానికి కలెక్టరు సర్టిఫికేటును యివ్వవలయునని వున్నది.

కొన్న మొత్తము విక్రయధనము పూర్తిగా చెల్లించబడి సర్టిఫికేటు యివ్వబడిన మీదట, సదరు కొనుగోలు మొత్తమును యేప్రకారము పంచి పెట్టవలయునో, ఆతపశీలును ఈ సెక్షనులో చెప్పబడివున్నది.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 169 వ సెక్షనును అనుసరించివున్నది.

ఈ సెక్షనును 106 వ సెక్షనుతో సంప్రతించ వలయును,

ఈ సెక్షనులోనుండునది, అధీనభూమిని విక్రయించినపుడు పంచిపెట్టవలశినవిధులు. ఇతరవిధమైన ఆస్తిని జప్తుచేసి విక్రయించగావచ్చిన మొత్తమును యేలాగునపంచిపెట్టవలసినది 106 వ సెక్షనులో వుదాహరించబడివున్నది.

ఈ 127 వ సెక్షనులో చెప్పబడిన ప్రకారము యీక్రిందివరుసను సదరువిక్రయధనమును పంచిపెట్టవలయును. ఇటుపంచిపెట్టుటలోకూడ (a), (b), (c) సబ్‌క్లాజుల ప్రకారము విక్రయము అయిన 30రోజులవరకు యేమియుపంచిపెట్టకూడదు. ఏలననగా, ఆకాలములోగా బాకీపడి నతను ఆక్షేపణదరఖాస్తును కలెక్టరువద్ద దాఖలు చేసుకొనవలశినవాడుగా వుంటున్నాడు కాబట్టి ఆవాయిదా అయినపిమ్మట కలెక్టరువద్దను విక్రయధనము వచ్చివుంటున్నది గనుక అతనేపంచిపెట్ట వలశినవాడుగా వుంటున్నాడు.

పంచిపెట్టవలసిన క్రమము.—

(1) అధీనభూమిని విక్రయించుటకు తెచ్చుటలో భూస్వామికి అయినసొంత కర్చులు యిచ్చివేయవలయును.

(2) ఆలాటికర్చులు చెల్లించనతరువాత భూస్వామికి చెల్లించవలసినబాకిన్ని, అటు చెల్లించుతారీఖువరకు అయిన వడ్డిన్ని,

(3) పైరెండుబాబతులు చెల్లినతరువాత యేమైన నిలవయుండినయెడల విక్రయించబడిన అధీనభూమిమీద దరఖాస్తు లేక వ్యాజ్యము తారీఖు లగాయతు విక్రయము తేదివరకు బాకీపడిన మొత్తమున్ను చెల్లించి, అటుచెల్లించినందుకు విక్రయించు ఆఫీసరువద్ద అటుచెల్లించిన మొత్తమునకు రశీదును పుచ్చుకొనవలయును. దరఖాస్తు లేక వ్యాజ్యము తేది లగాయతు విక్రయించు తేదివరకు సదరు అధీనభూమిమీదకూడుకున్న బాకీవిషయమై బాకీచెల్లించక తప్పిపోయి నతను (బాకీదారు) భూస్వామికి హక్కులేదని తగాయిదాచేశిన యెడల కలెక్టరు యీతగాయిదాను వాజ్యముగా రిజిస్టరుచేసి విమర్శించవలయును,

(4) పైమూడు బాబతులుగా చెల్లించినపిదప యేమైనను నిలవవుండునెడల దానిని చెల్లించకతప్పిపోయి నతనికి యివ్వవలయును. అటు యిచ్చుటలోకూడ ఒక పరతువున్నది సివిల్‌కోర్టువారుయివ్వకూడదని ఇన్‌జంక్షన్ పంపినయెడల అప్పుడు ఆనిలువమొత్తమును విక్రతేది లగాయతు మూడు నెలలవరకువుంచి తర్వాత బాకీదారుకు యిచ్చివేయవచ్చును.

ఈలాటి విక్రయధనములు రివిన్యూడిపాజట్టుక్రింద వుంచవలయును. వీటిని ఆయాఆసామీలకు చెల్లించుటకు కలెక్టరుయొక్క వుత్తరువు కావలయును.

106 వ సెక్షనులో ఈయాక్టుననుసరించి జప్తుచేసిన ప్రతిసొత్తుయొక్క విక్రయపు పైకమునుండి విక్రయము జరిపించు ఆఫీసరు విక్రయపు కర్చుకు గాను రూపాయకు ఒక అణాకు మించని రేటుచొప్పున త్రోసికొని ఆట్లు త్రోసికొనిన మొత్తమును తహసీలుదారునకి పంపవలయుననివున్నది. అది అధీనభూమివిక్రయమునకు అన్వయించదు. ఏలననగా సదరుసెక్షనులో జప్తుకాబడినసొత్తు యేలముద్వారా వచ్చిన మొత్తము అని చెప్పబడివున్నది. అధీన భూమిని విక్రయమునకు తెచ్చినపుడు సదరు భూమిని జప్తుచేసినట్టు ఎక్కడను చెప్పబడి వుండలేదు. 106 వ సెక్షనులో విచక్షణగా చెప్పబడివున్నది. అటు 127 వ సెక్షనులో నమూదు పరచక

పోవడము పొరపాటని తోచుచున్నది. గవర్నమెంటు వారు చరాస్తి విక్రయమునకేవారి కర్చు వసూలు చేయుచున్నపుడు అధీనభూమి యేలము వేయునపుడు వుచితముగా చేయజాలరు.

ఈ సెక్షనును ఈయాక్టులోని 106 సెక్షనుతో సంప్రతించవలయును.

వ్యాజ్యము దాఖలు కాబడిన తారీఖునకున్ను, అందుమీద జారీకాబడిన డిక్రీ అమలును అనుసరించి కాబడిన విక్రయము యొక్క తారీఖునకున్ను మధ్యే బాకీపడెడు పన్ను విషయమైనచార్జి అధీన భూమినుండి విక్రయ ధనమునకు ట్రాన్సుఫరు కావలయునను నది చట్టము యొక్క అభిప్రాయముగా వున్నట్టు (c) క్లాజు వలన తెలియవచ్చు చున్నది. పన్నుమీద బాకీపడి వుండు వడ్డీ యివ్వవచ్చును. (11 క. వీ. నో. 106) ఈ కేసులో భూస్వామి వడ్డీ కోరినాడు, రయితు ఆక్షేపించలేదు. ఒక విక్రయమువలన అనేక అధీన భూముల విక్రయమున్ను వాటివల్ల వచ్చిన కొనుగోలు పైకమును పంచి పెట్టడము విషయమై ఈసెక్షనులో యేమియు చెప్పబడి వుండలేదు. (11 క. వీ. నో. 500).

132 సెక్షను ప్రకారము, ఈ సెక్షను యొక్క నిబంధనలు పన్నుబాకీకిగాను కాబడిన డిక్రీల అములుకు అన్వయించు చున్నది. యావన్మంది భూస్వాముల వలన పొందబడిన డిక్రీ వలనగాని లేదా అందరియెదుట పూర్తి పన్నుకు కొందరు భూస్వాముల వలనగాని పొందబడిన డిక్రీని తృప్తి పరచుటకు గానే అనుభవపు అధీన భూమిని విక్రయించ వలయును. (3. క. వీ. నో. 747). జాయింటు భాగములలో వొకడు, తనయొక్క భాగపు పన్నుకు డిక్రీని పొందినయెడల స్వామ్యమునుగాని లేదా అధీనభూమినిగాని విక్రయించ కూడదుగాని తాను దావాచేయు రయితుయొక్క హక్కు బాధ్యతలను మాత్రమే విక్రయించ వచ్చును. (25 క. 917., 26 క. 937., 10 క. వీ. నో. 176). పన్నుయొక్క డిక్రీ అమలు చేయుటలో, తనఖా వుంచబడిన అధీనభూమిని యేలము వేయుగా, డిక్రీనిపొంది నతనికి బాకీవుండు మొత్తమును మినహాయించి నిలిచిన దానిని కోర్టులో చెల్లించిన యెడల, తనఖా దారుకు చెల్లించుటకు ముందు, వ్యాజ్యమును దాఖలుచేయు తారీఖునకున్ను, విక్రయము కాబడినతారీఖునకున్ను మధ్యేకాలమును అధీన భూమిమీద బాకీపడెడు పన్ను మొత్తమును కోర్టులో వుంచినదానినుండి పుచ్చుకొనుటకు భూస్వామి హక్కుదారుడుగా వుంటాడు. (34క.724).

ఈ సెక్షనులో వుదహరించ బడిన వ్యాజ్యము యొక్క కాలావధి, అప్పీలు విషయమై షెడ్యూలు, A భాగము నెం 14 రు చూడవలయును.

అధీనభూమి విషయములో హక్కు గల వాఁడు బాకీ మొత్తమును చెల్లించుయెడల వానికిఁగలహక్కు.

128. (1) అధీనభూమినిగాని ఆ భూమిలో నొక భాగమునుగాని విక్రయించుటకు ఇస్తిహారు చేయఁబడినపుడును, సదరు విక్రయమువలన బాధింపఁబడునట్టి యే బాధ్యత నయినను దానియందు కలిగియుండెడి యే మనుష్యుఁ డయిన, ఆ విక్రయము ఆఁపుటకయి 122 వ సెక్షను ననుసరించి కావలసియున్న మొత్తమును కలెక్టరునకుఁ గాని విక్రయము జరిగించెడు ఆఫిసరునకుఁగాని చెల్లించినయెడలను,—

(a) అట్లు అతఁడు చెల్లించినమొత్తము, సంవత్సరమునకు నూటికి ఆఱు చొప్పున వడ్డీగల ఋణముగా భావింపఁబడి సదరుఅధీనభూమి మీఁద చార్జి చేయఁబడును; మఱియు

(b) అట్టి చార్జి యయినది, పన్ను బాకీకిఁగా నయినట్టి చార్జియు ఈ సెక్షను ననుసరించిన ముందుగా ఏర్పడియున్న యే దేనిచార్జియు తప్ప, తక్కిన ప్రతిచార్జికంటెను ముందుగా చెల్లింపఁదగి యుండును.

(2) ఈ సెక్షనులో నుండునది యేదియు, అట్టి యే మనుష్యుఁ డయినను పొందఁగలిగిన వేఱె యేపరిహారమునుగాని బాధింపదు.

నోట్సు:—అధీనభూమి యనుమాటకర్థము 3 (3) వ సెక్షనులో వివరించబడివున్నది.
బాకీ ,, 60 ,,

122 వ సెక్షనులో (1) భూస్వామి విక్రయము నిమిత్తము చేసిన దరఖాస్తును వుప్రా చేసికొనినను,

(2) లాటుమీదపాట (తెగతీయుట) కొట్టి వేయుటకుముందు ఇస్తిహారులో నమూదుచేయబడిన మొత్తమును, విక్రయమునకు అయినఖర్చున్ను, విక్రయించెడు ఆఫిసరుకు బాకీదారుగాని, బాకీదారుయిఁతరాకొవారుగాని యిచ్చినను, లేక

(3) కలెక్టరుకు సదరుమొత్తమును చెల్లించినట్టు విక్రయ ఆఫిసరుకు తృప్తికలుగునట్లు ఆధారములు చూపినను విక్రయము నిలుపబడునని వున్నది.

భూమియందు హక్కు కలిగినతను సదరు భూమి విక్రయము వలన తన బాధ్యతకు నష్టమును సంభవించు నని తలచెడు పక్షమునకు అతడు సదరు భూమిమీద వుండు బాకీనిన్ని ఖర్చులనున్న కలెక్టరుకుగాని యేలము ఆఫిసరుకుగాని చెల్లించి విక్రయమును 122 వ సెక్షను ప్రకారము నిలుపుటకు ప్రయత్నించవచ్చును. అట్లుబాకీ పైకమును, వగైరాలను కలెక్టరుకు గాని విక్రయించు ఆఫీసరుకుగాని చెల్లించినయెడల విక్రయమును నిలిపివేయవచ్చును.

(1) అటు చెల్లించిన పైకముకు సంవత్సరమునకు నూటికి 6 వంతునవడ్డీతో చెల్లించవలసిన ఋణముగా వుండును.

(2) అలాటిఋణముకు విక్రయమునిలుపుదల కాబడినఅధీనభూమి పూచిగావుండును.

(3) అట్టిచార్జిని అములు జరుపుటలో పన్నుబాకీ ముందు భర్తీపడ వలయును, తర్వాత పైనవుదహరించిన చార్జికి పూర్వముయేదైన చార్జిలువుండినయెడల అవి ముందు భర్తీ పడవలయును.

సంగ్రహముగా బాకీకిగాను అధీనభూమిని విక్రయమునకు తేబడినపుడు ఆవిక్రయమునునిలుపుదల చేయుటకు మూడవఆసామి చెల్లించినసొమ్ముకు అధీనభూమి పూచిగావుండి ఆసొమ్ముకు నూటికి సంవత్సరమునకు ఆరురూపాయలు వంతున వడ్డి వసూలుచేయ వలయును.

భూమిమీద యేలాగు అమలుజరుప వలయును, యెపుడు బాకీసొమ్ము వసూలు అవును. అధీన భూమిమీద యింకను పన్ను బాకీవున్న యెడల ఆబాకీకి మొదట భూమిమీద అమలు జరుపవచ్చును. అటుతర్వాత ఆదే అధీనభూమిమీద ఈసెక్షనును అనుసరించివుండు చార్జిలు భర్తిపడ వలయును. అటు పిమ్మట పైన వుదహరించిన బాకీని చెల్లించి నతని బాకీ వసూలు కావలయును.

ఇటు అతనికి భూమిమీద చార్జి వుండినను అతను వేరేతరహాన పరిహారమును కూడ పొందవచ్చును. అనగా, సివిల్ కోర్టులో తాను చెల్లించిన పైకమును వ్యాజ్యమును దాఖలు చేసి వసూలు చేసికొన వచ్చును. 128 వ సెక్షనులో చెప్పిన పరిహారమునకే యెదురు చూడకూడదు.

ఈ సెక్షనులో చెప్పబడిన వేరే పరిహారములో ఒకటి 129 వ సెక్షనులో చెప్పబడి వున్నది. ఇతర పరిహారములు (1) డిపాజటు చేయబడిన సొమ్మును వసూలు చేసి కొనుటకు (2) డిపాజటు చేసినత్వటికి జరిగిన యేలమును రద్దు పరచుటకు—ఈ రెంటికీ వ్యాజ్యములు తేవచ్చును.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 171 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను వలన యేర్పాటుకాబడిన చార్జి, అప్పు వగైరా చిక్కుల క్రింద 125 వ సెక్షను ప్రకారము చేరుతున్నవా అనువిషయమై 24 క. 537 ను చూడవలయును. 131 వ సెక్షను ప్రకారము విక్రయమును రద్దుపరచ పించిన మనిష్యునికి అనుకూలముగా యేలాటి చార్జిన్ని యేర్పడదు, (22 క. 800). చార్జి యావత్తు అధీన భూమిమీద యేర్పడు చున్నది.

విక్రయమును ఆపుటకుగాను సకలమునకు చెల్లింపబడక విక్రయమైన తరువాతదానిని రద్దుచేయుటకు గాను చెల్లించబడిన యెడల ఈ సెక్షను అన్వయించునా అను విషయమయి సందేహము వున్నది. (11 క. వీ. నో. 413).

ఇతర పరిహారములను పైకమును వ్యాజ్యముద్వారా వసూలుచేసి కొనవచ్చును. (13 వీ. నో. ఫుల్ బెంచి 4) లేదా అతను చెల్లించవలశిన పన్నునుండి మినహాయించ వచ్చును. ఈ మొత్తమును వసూలు చేసుకొనుటకు వ్యాజ్యమును దాఖలు చేయగలందులకు అతనికిన్ని బాకీదారుకున్ను సహకారిత్వము వుండ వలయును. అనగా, బాకీ పడునపుడు పనున్ను బాకీపడినవాడు చెల్లించునటుల ఒక కంట్రాక్టుగల భావముపై యిద్దరికి వుండ వలయును. అలాటిహక్కు రయితుగా భావించడముగా వుండునపుడు అదివూహింప దగినదిగా వుండును. తనఖావుంచుకున్న ఆస్తిని తనయొక్క డిక్రిని అనుసరించి కాబడిన అమలులో కొనగా, అతను కొన్న కాలమునకు పూర్వము ఆ ఆస్తిమీద కూడిన బాకీకిగాను కాబడిన డిక్రిని అనుసరించి జరిగిన

అమలుకు గాను మరల విక్రయించగా బాకీ మొత్తమును చెల్లించి విక్రయమును నిలిపించినాడు. పన్ను బాకీకిగాను తనఖా దారుకున్ను డిక్రిదాఖలాతీర్పు ఋణస్థునకున్ను సహకారిత్వములేదు, కాబట్టి తనఖాదారు చెల్లించిన మొత్తమును వసూలు చేసికొనుటకుగాను వ్యాజ్యమును స్థాపించలేదని అభిప్రాయము. (ఇ. లా. రి. 13 క. 331).

రయితుకుఁగాను చెల్లింపఁబడిన మొత్తనుపన్నునుండి త్రోసికొనుటకు పాయకారీ రయితుకుఁగాని లోపాయకారీ రయితుకుఁగానివుండుహక్కు

129. తప్పిపోవురయితుయొక్క అధీనభూమిగాని అందలి భాగముగాని విక్రయించుటకుఁగాను ఇస్తిహారు చేయఁబడియుండి, ఆ విక్రయమువలన తన బాధ్యతకు బాధ కలుగునట్టి అందలి యేపాయకారి రయితుగాని లోపాయకారి రయితుగాని ఆ విక్రయమును ఆఁపుటకయి 122 వ సెక్షనునను సరించి కావలసిన మొత్తమును కలెక్టరునకుఁగానులేక విక్రయము జరిగించు ఆఫిసరునకుఁగాని చెల్లించిన యెడల, అతఁడు, చట్టములో తనకై నిబంధింపఁబడిన యేదయిననితర పరిహారముతో సహా, అట్లు చెల్లింపఁబడిన మొత్తము యావత్తుగాని అందులో నేభాగమయినఁగాని తన సన్నిహితుఁడైన భూమిఖామందుకు తాను చెల్లింప వలసిన యేపన్నులో నుండియైనను మినహాయించుకొన వచ్చును; మఱియు ఆ భూమిఖామందు, చెల్లింపక తప్పినవాఁడు తానై యుండని యెడల, అట్లు త్రోసికోఁబడిన మొత్తమును తన సనిహితుఁడైన భూమిఖామందుకు తాను చెల్లింపవలసిన యేపన్ను నుండియైన అదేవిధముగా త్రోసికొన వచ్చును; ఈప్రకారమే, చెల్లింపక తప్పిపోయిన వానివద్దనుండి వసూలగు వఱకును త్రోసికొనుచుండవచ్చును.

నోట్సు:—రయితు అనుమాటకర్థము 3 (15) సెక్షనులో యివ్వబడి వున్నది.
అధీనభూమి ,, 3 (3) ,,

129 వ సెక్షనుప్రకారము అధీన భూమియందు హక్కుగల తను విక్రయమును నిలుపగలందులకు పన్ను బాకీని కలెక్టరుకుగాని విక్రయించు ఆఫీసరుకుగాని చెల్లించ వచ్చుననిన్ని అధీన భూమిమీద అది అలాగు చెల్లించిన మొత్తము ఒక చార్జిగా వున్నదనిన్ని చెప్పబడి వున్నది. చట్టప్రకారము అతనికి వుండు యితరపరిహారముతోసహా ఈ క్రింద వుదహరించినప్రకారము చేయవచ్చును. పై ప్రకారముచెల్లించిన మొత్తమును తాను (తనయొక్క సన్నిహిత అనగా) అతనికి అతుకుబడి చేశిన భూఖామందుకు చెల్లించవలశిన శిస్తులో మినహాయించవచ్చును; అలాటిభూఖామందు అతనికి అతుకుబడిచేశినతనికి చెల్లించవలశిన పన్నులో మినహాయించ వచ్చును. ఈప్రకారముగా భూస్వామికి పన్ను చెల్లించక తప్పిపోయిన రయితువరకు చేయవచ్చును.

విక్రయమును నిలుపు నిమిత్తము పన్నుబాకీని చెల్లించునతడు ఈ యాక్టు 128, 129వ సెక్షనుల ప్రకారము క్రమము జరుపుట యేగాక సివిల్ కోర్టులో కూడ దావా తేవచ్చును.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 172 వ సెక్షనును అనుసరించి వున్నది.

"ఏపన్ను నుండియైన" అను మాటలవలన వుత్తరోత్తర యివ్వతగ్గ పన్నుల కూడ చేరుతున్నది. (8 క. 877., 13 క. 331).

కలెక్టరువద్ద చెల్లించిన మొత్తములకే మినహాయించు (తగ్గించు) హక్కు అన్వయించునని కాదు, విక్రయము నిలుపదల చేయుగలందులకు గానే, నేరుగా జమీందారుకు రయితు చెల్లించిన యేమొత్తము నైనను అతను చెల్లించవలసిన పన్నునుండి మినహా యించ వచ్చును, (13 క. 331).

ఈ సెక్షనును 1864 వ సం॥ II రు మదరాసు రెవిన్యూ వసూలు ఆక్టుయొక్క 33, 35 వ సెక్షనులతో సంప్రతించ వలయును.

భూస్వామి వేలములో (బిడ్డు) పాట పెట్టవచ్చును.

130. బాకీకిఁగాను రయితుయొక్క అధీనభూమినిగాని అందలి భాగమునుగాని విక్రయమునకు తెచ్చిన భూస్వామి, సదరు అధీనభూమికిఁగాని అందలి భాగమునకుఁ గాని వేలములో పాట పెట్టవచ్చును లేక కొనుగోలు చేయవచ్చును.

నోట్సు:—బాకీ అనుమాటకర్థము 60 వ సెక్షనులో చెప్పబడి వున్నది.

రయితు	,,	3 (15)	,,	,,
భూస్వామి	,,	3 (5)	,,	,,
అధీనభూమి	,,	3 (3)	,,	,,

ఈ సెక్షనులో భూస్వామికి అధీనభూమిని బాకీకి వేలము వేయగా పాటపెట్ట వచ్చునని వున్నదిగాని బాకీదారు పాటపెట్ట కూడదని లేదు.

విక్రయించు ఆఫీసరు 107 వ సెక్షను ప్రకారము విక్రయము కాబడుసొత్తు విక్రయములో అతనుగాని అతని యిలాకా వారుగాని కొనకూడదని వున్నది. అలాటి నిషేధము అధీనభూమి విక్రయములో వ్రాయిలేదు. అటు లేనపుడు విక్రయించు ఆఫీసరు పాటపెట్ట వచ్చునా అను సందేహము వున్నది. మఱియు భూస్వామి అధీనభూమిని వేలము వేయునపుడు పాటపెట్ట వచ్చునని యీసెక్షనులో చెప్పబడి వున్నది. అయితే చరసొత్తుల జప్తుయాలములను గురించి వ్రాశినపుడు విక్రయములో కొనవచ్చునా అను విషయమై పైసలుగా చెప్పబడలేదు కాబట్టి యిదియును సందేహముగా వున్నది.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 173 వ సెక్షనును అనుసరించివున్నది.

అలాటి అనుభవపు హక్కును భూస్వామికొనినయెడల వుండు ఫలము 8వ సెక్షనులో వుదహరించ బడివున్నది.

విక్రయమునురద్దుపఱచుటకై, చెల్లింపక తప్పిపోయిన రయితుదరఖాస్తు పెట్టుట.

131. (1) ఒక రయితుయొక్క అధీన భూమిగాని అందలిభాగముగాని దానిమీఁద చెల్లింప వలసిన బాకీకిఁగాను విక్రయింపఁబడినపుడు, అట్లు చెల్లింపక తప్పిపోయిన రయితుగాని, విక్రయమువలన బాధింపఁబడిన హక్కు లేక బాధ్యత అందుఁగల యే మనుష్యుఁడు గాని, విక్రయపు తేదినుండి ముప్పది దినములలోఁగా నెప్పుడయినను,

విక్రయపు ఇస్తిహారు తేదినుండి యీవల భూస్వామికి చేరియుండు యేమొత్తమునైనను తీసివేసి, విక్రయపు ఇస్తిహారులో, రాఁబట్టుకొనుటకై విక్రయము జరిగించుటకు ఉత్తరువు చేయఁబడినదిగా ఉదాహరింపఁ బడియుండు మొత్తమును, సదరు అధీనభూమిని విక్రయమునకు తెచ్చుటకై భూస్వామికి అటు పిమ్మట కర్చు లేవైన తగులునెడల ఆ కర్చులతోఁగూడ భూస్వామికి చెల్లించుటకుఁగా నేమి,

కొనుగోలు పయికములో నూటికి అయిదు వంతునకు సమాన మగు మొత్తమును కొన్నవానికి చెల్లించుటకుఁగా నేమి,

కలెక్టరునద్ద డిపాసిటు చేసి, ఆ విక్రయ మును రద్దు పఱుచుటకు ఆ యాఫిసరునకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

(2) అట్టి డిపాసిటు ఆ ముప్పది దినములలోఁగా చేయఁబడినయెడల, కలెక్టరు ఆ విక్రయమును రద్దుపఱుచు హుకుమును జారీ చేయ వలయును, మఱియు సివిల్ ప్రొసీజరుకోడుయొక్క 315 వ సెక్షనులోని నిబంధనలుఅట్లు రద్దుపఱుపఁబడిన విక్రయవిషయములో ప్రయోగపడును.

నోట్సు:—రయితుఅను మాటకర్థము 3 (15) వ సెక్షనులో చెప్పబడివున్నది.

అధీనభూమి	,,	3 (3)	,,
బాకీ	,,	60	,,
భూస్వామి	,,	3 (5)	,,

ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 174వ సెక్షనును అనుసరించియును, సివిల్ ప్రొశీడ్యుర్ కోడ్డుయొక్క 310 A సెక్షనును అనుసరించియును వున్నది.

అధీనభూమినిగాని అందలిభాగమునుగాని దానిమీదిబాకీకిగాను విక్రయమునకు వచ్చినపుడు (1) బాకిదారుగా వుండు రయితుగాని లేక (2) విక్రయము వలన బాధింపబడు హక్కు

లేక బాధ్యత ఆభూమిలోగల యేమనుష్యుడైనను, విక్రయపుతేదినుండి ముప్పది రోజులలోపల విక్రయమును రద్దుచేయవలయునని కలెక్టరుకు దరఖాస్తు చేయుచూ సొమ్మును కలెక్టరువద్ద డిపాజటు (ధరావతుగా) వుంచ వలయును.

ఈ సెక్షనును బట్టిచూడగా, కాబడిన విక్రయపు చర్యను, బాకీదారు బాకినిన్ని ప్రథమకర్చులనున్ను, దరిమిల్లాకర్చులనున్ను చెల్లించిన యెడలనున్ను కొనుకొన్న వానికి పరి హారముగా 100 కి 5 వంతున మొత్తమును యిచ్చిన యెడల విక్రయము రద్దు చెయ్య వచ్చునని చెప్పబడి వున్నది. 1864 వ సంవత్సరము II రు రివిన్యూ వసూలు ఆక్టులో భూమినియేలము వేసిన తర్వాత యేలము జరిగించడములో అక్రమములు వుండిన యెడల యేలము రద్దు కావలయును గాని దరిమిల్లా కర్చులనున్ను బాకీపన్ను కొనుగోలు వానికి కొంత పరి హారమున్ను యిచ్చినయెడల రద్దు చేయ వలయునను సంబంధన యెక్కడను లేదు. మరియును ఈలాటి సమాచారమును కొనుక్కొన్నతను విక్రయమునకు ముందుగా సూచనగా తెలుచు కొనిన యెడల అతను హెచ్చుపాటను కొంటె తనమువలన కూడ పెట్టవచ్చును. ఇందుకుమరియొక సబబు వుండవచ్చును రయితును నాదారుచేసి భూమిని పోగొట్టుటకు బదులుగా స్వల్పజరిమానాగ్గా సదరు 100 కి 5 వంతు కొన్నతనికి యిమ్మని చెప్పుట యే. ఈ జరిమానా భయమువల్ల అధీన భూమిమీద యేర్పడిన పన్ను బాకీని రయితు సకలమునకు చెల్లించు నని యెంచ వలయును.

విక్రయములు పూర్తి అయినపిదప వాటిని తొలగించి కొన్నవానికి నష్టమునకు కంపెన్శేషన్ (ప్రతీహారము) యిచ్చుటకు ఒకానొక విధమును ఈ సెక్షనులో యేర్పాటు చేయబడి వున్నది. ఇటు ఏ కలెక్టరయితే విక్రయించ వలయునని వుత్తరువు యిచ్చెనో అతనే విక్రయమును తొలగించ వచ్చును. "విక్రయమును రద్దుచేయ వలయునను హక్కు ఒక మనుష్యుని మీదనే చర్యవలన అమలు జరిపించ తగిన గూఢమైన హక్కువంటిదిగాదు. జడ్జిని ఒకవిక్రయమును రద్దు చేయ వలయునని కోరతగ్గ హక్కుగా వున్నది. అతను ఆప్రకారము జరుపనంతట, అతను ఆ ప్రకారము చేయక తప్పిపోవుటకు హైకోర్టు వారి నోటీసులోకి తేవచ్చును" (18 క. 481).

అమలు జరుపుటకు కాబడిన డిక్రీ మొత్తమునే ప్రథమతః ధరావతుగా వుంచవలసిన మొత్తముగా వున్నది. విక్రయము వాస్తవ్యముగా జరుగుటకు పూర్వము తీర్పుబుణస్థునికి అనుకూలముగా అప్పీలులో ప్రథమకోర్టు వారితీర్పు మార్పుదల కాబడిన యెడల, అప్పీలు కోర్టులో యెంత మొత్తమునకు తీర్పుకాబడినదో ఆమొత్తమువిదాయకముగా డిపాజటుచేయ వలసిన మొత్తముగా వున్నది. (3 క. పీ. నో 231.). తీర్పు బుణస్థుడు బాకీ యావత్తున్ను, ఖర్చులున్ను కొన్నవాడికి అయిన నష్టమున్ను కలెక్టరువద్ద ధరావతుగా వుంచ వలయును. (ఇ. లా. రి. 18 క. 411). తీర్పుబుణస్థుడు కోరెడు పరిహారమునకు గాను చట్ట ప్రకారము అతను దాఖలు చేయవలసిన మొత్తమున కంటె తక్కువ మొత్తమును అతను ధరావతుగా వుంచినయెడల, ఆలాటితక్కువమొత్తమును హాజరు పరచుటకు కోర్టువారి వలన గాని లేదా

కోర్టువారివలన ఈ విషయమై సంజాయిషి యివ్వను యేర్పాటు చేయబడిన ఆఫీసరు యొక్క సలహావలనగాని అతను పొరపాటు బడినట్టు తెలియ రావలయును. (ఇ లా. రి. 26 క 449 ఫుల్ బెంచి).

సివిల్ ప్రొశీడ్యర్ కోడ్డుయొక్క 310 A సెక్షను ప్రకారముగాని లేదా బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 174 వ సెక్షన్ ప్రకారముగాని విక్రయమును రద్దుచేయుటకు ముందు వేలములో కొన్నతనికి నోటీసుజారీ చేయవలయును. (1 క. పీ. నో. 161).

తీర్పు బుణస్థునియొక్క బినామిదారు (చాటులోకొన్నతను) విక్రయమును రద్దుచేయుటకు దరఖాస్తుచేయ వచ్చును. (1 క. పీ. నో. 135). రోడ్డు సెస్సుకుగాను కాబడిన డిక్రీ అమలు ననుసరించి కాబడిన విక్రయముకు ఈ సెక్షను అన్వయించును. (1 క. పీ. నో. 30). 1865 వ సం॥ 8 రు మదరాసు ఆక్టును అనుసరించి విక్రయము జరిగినపుడు ఈ సెక్షనును అనుసరించి ఆలాటి విక్రయమును రద్దుచేయవచ్చును. (22 క. 767 ఫుల్ బెంచి). ఈ సెక్షనుయొక్క నిబంధనలను అనుసరించి విక్రయమును రద్దుచేయుటకు గాను వ్యాజ్యము పట్ట కూడదు. ఈ సెక్షనువలన యివ్వబడినహక్కు సర్వస్వతంత్రపు హక్కు దానిని యేమనుష్యుని మీదనైనను నిర్బంధించ వచ్చును. (18 క. 481). ఈ సెక్షను ప్రకారము చెల్లించుభాగరిగా వుండురయితు బాకీ వుండురయితుల భాగముల మీదచార్జిని పొంద చాలడు. (22 క. 800). ఈ సెక్షను లోని నిబంధనలను తప్పక అనుసరించితేనే తప్ప విక్రయమును రద్దు చేయుటకు కలెక్టరుకు అధికారము లేదు. (14 క. 321). దరఖాస్తు దారు విక్రయమును రద్దుచేయవలయునని స్పష్టముగా కోరనప్పటికి విక్రయమును రద్దు చేయుటకు కలెక్టరు బద్ధుడుగా వున్నాడు. పైకమును ధరావతు వుంచుటయే, ఆలాటి సగుపాయమును కోరుతాడని యెంచ వలయును. ధరావతుయొక్క కారణమును తెలుపుచేలానానే చాలినంత దరఖాస్తుగావున్నది. (25 క. 216).

బాకీవుండు రయితుగాని లేదా విక్రయమువలన నష్టపడి అధీనభూమిలో హక్కుబాధ్యత కలిగినతనుగాని ధరావతువుంచుటకు ఈ సెక్షను అధికారమును యిచ్చుచున్నది. బాకీవుండు రయితువల్ల ట్రాన్సుఫరు పొందినతనుగాని లేదా బాకీదారు యొక్క అసైనీగాని ఈ సెక్షను ప్రకారము దరఖాస్తుచేయవచ్చునా అనువిషయమై 15 క. 482 లోనితీర్పును చూడవలయును. తనయొక్క హక్కు విక్రయము కానపుడున్ను, విక్రయమువల్ల పోనటువంటి హక్కును గలిగిన మనుష్యుడు ఈ సెక్షనుప్రకారము దరఖాస్తుచేయుటకు అర్హుడు కాడు. (25 మ. 244. ఫుల్ బెంచి). బినామిదారుగా వుండుటవలన, అధీనభూమిని తనఖావుంచు కొన్నతను దరఖాస్తు చేయవచ్చును. (29 క. 1, 6. ఫుల్ బెంచి).

ముప్పది రోజులు వాయిదా అనువది కలెక్టరు ఆఫీసు మూసివుండు రోజున అయిపోవునపుడు, తర్వాత ఆఫీసు తెరవబడు మొదటి దినమున పైకమును డిపాజటు వుంచ వచ్చును. (18 క. 23).

ఈ సెక్షనువలన వుంచబడు ధరావతు పార్టీలకు తత్క్షణము చెల్లించు విధమున వుండవలయును. దేశముయొక్క ఆచారములో వుండు నాణ్యేములో వుండ వలయును. గవర్నమెంటు

ప్రామిసరినోట్లను డిపాజటుచేసినయెడల ఆలాటిడిపాజటు సరియైనవికాదు(అనగా వొప్పకో కూడదు). (14 క. 321). ఒకానొకపని జరుగువరకు కొన్నతనికిగాని లేకభూస్వామికిగాని చెల్లించకూడనట్టు వుంచబడిన డిపాజటు (ధరావతు) ఈసెక్షను ప్రకారము వుంచబడిన డిపాజటు (ధరావతు) కాదు. (1 క. పీ. నో. 132).

ఈసెక్షనుప్రకారము చెల్లించతగ్గమొత్తము నిర్ధారణచేసికొనుటకు యేలాగున జరుగవలసినది ఈసెక్షనులో నిర్ణయించలేదు. కలెక్టరుఆఫీసుకు సంబంధించిన ఆఫీసరువలన మొత్తము లెక్కించబడి తీర్మానించ బడినయెడల, ఆలాటిలెక్క తప్పు అయినప్పటికి విక్రయము రద్దు చేయ వలసినదిగా వుండును. (18 క. 255: 58., 25 క. 216., 26 క. 449 పుల్బెంచి., 11 క. పీ. నో. 116).

"భూస్వామికి చెల్లించుటకుగా నేమి" అనివుండు పదములబట్టి చూడగా ధరావతు వుంచబడిన పైకమును పుచ్చుకొనుటకు భూస్వామి యే హక్కు దారుగా అర్థమిచ్చుచున్నది. (30 క. 262).

ఏలము విక్రయములో కొన్నతనికి విక్రయము రద్దుపరచుటకు పూర్వము నోటీసును యివ్వవలయును. (1 క. పీ. నో. 114). ఈ సెక్షనును అనుసరించిన కాలావధి అప్పీలు విషయమై షెడ్యూలు యొక్క B భాగములో సె 19 రును చూడవలయును.

డిపాజటుమొత్తముయొక్క తపశీలు:—

(1) విక్రయపు యిస్తిహారులో కనుపరచబడిన బాకీపన్ను వగైరాలున్ను సదరు ఆధీన భూమిని విక్రయమునకు తెచ్చుటకు భూస్వామికి యిస్తిహారుజారీచేసిన పిదప తగులుబడి అయినకర్చులు. ఈరెండు మొత్తములలో ఇస్తిహారు తేది దరిమల్లాను భూస్వామికిబాకీవుండు రయితుచెల్లించిన మొత్తమును మినహాయించి, నికరముగా చెల్లించదగు బాకీయొక్క కర్చుల యొక్కయు మొత్తము ఇదివొకమొత్తము ఇదిభూస్వామి యివ్వగలందులకున్ను. (2) విక్రయములో కొనుగోలు చేసిన వానికి పరిహారముగా యివ్వగలందులకు నూటికి అయిదు వంతున అయిన మొత్తము.

ఈరెండు మొత్తములను కలెక్టరువద్ద డిపాజటుచేయవలయును.

ఇట్టి డిపాజటుమొత్తమును విక్రయతేది లగాయతు ముప్పదిరోజులలో హాజరుచేయవలయును. (అటు హాజరుచేయునంతట దరఖాస్తును తోసివేయవలయును). ఆప్రకారము డిపాజటుచేసినయెడల యేలములను రద్దుపరస్తు కలెక్టరు వుత్తరువును జారీచేయవలయును.

పన్ను బాకీలకుఁగానైన డిక్రీలను అమలునెరవేర్చుటకు 6 వ ఆధ్యాయము ప్రయోగపడుట.

132. ఈ యధ్యాయములోని నిబంధనలు, సాధ్యమైనంతమటుకు, పన్ను బాకీకిఁగానైన యే డిక్రీనైనను ఒక రెవిన్యూ కోర్టువారు అమలు నెఱవేర్చుటకు ప్రయోగపడఁదగి యుండును.

నోట్సు:—పన్ను అనుమాట కర్థము 3 (11) వ సెక్షనును చూడవలయును.
బాకీ " 60 "

ఈయాక్టుయొక్క 201 వ సెక్షనుతో సంప్రతించవలయును.

డిక్రీని అమలు నెరవేర్చిబడి కలెక్టరు, పైకము చెల్లించుటకుఁగాను చెల్లింపకతప్పిపోయిన వానికి అవకాశ మియ్యవచ్చును.

133. కలెక్టరు, (a) ఈ యాక్టు ననుసరించినట్టి యొకవ్యాజ్యెములో బాకీకిఁగానైన డిక్రీని అమలు నెరవేర్చు నపుడు గాని, (b) చెల్లింపక తప్పిపోయిన యే మనుష్యుని అధీనభూమిని ఈ యధ్యాయముయొక్క నిభంధనల ననుసరించి విక్రయింపవలయునో ఆ మనుష్యుఁడు దరఖాస్తుచేసి కొన్నమీఁదటఁగాని, సదరు ఆధీనభూమినైనను అందలి భాగమునైనను విక్రయించుటకు ఉత్తరువు జారీచేయుటకు పూర్వమును, చెల్లింపక తప్పిపోయినవాఁడు సదరు అప్పుమొత్తమునకును కర్చులకును వడ్డికిని కలెక్టరుకు తృప్తికరమైనట్టి జామీను ఇచ్చిన మీఁదటను, బాకీగానుండు మొత్తమును ఇంతకాలము లోపల చెల్లింపవలసిన దని సదరు చెల్లింపక తప్పిపోయిన వానికి అవకాశ మియ్యవచ్చును; అయినను, లోకల్ గవర్న్మెంటువారు సామాన్యమైన లేక విశేషమైన ఉత్తరువు ద్వారా అంతకంటె దీర్ఘకాలము ఇచ్చుటకు అధికార మిచ్చిననే తప్ప, అట్లు ఇయ్యఁబడినట్టి యే కాలముగాని రెండు మాసములకు మించఁగూడదు.

నోట్సు:—బాకీ అనుమాటకర్థము 60 సెక్షనులో చూడవలయును.
అధీనభూమి 3 (3) " "

ఈసెక్షనునుఅనుసరించి బాకీదారు బాకీపైకమును చెల్లించుటకు కలెక్టరు అవకాశము యియ్య వచ్చును.

ఎపుడు ఆలాటి అవకాశమును యివ్వవలయునని కోరవచ్చును:—

(1) ఈ యాక్టుప్రకారము బాకీకిగాను కాబడిన డిక్రీ అమలు నెరవేర్చునపుడుగాని,

(2) ఏ బాకీ దారుయొక్క అధీనభూమిని అధ్యాయములోని నిబంధనల ప్రకారము విక్రయింప వలయునో ఆమనిష్యుడు దరఖాస్తు చేసికొనిన మీదటగాని,

పైరెండుసందర్భములలో అవకాశ మియ్యవచ్చును. కలెక్టరు అవకాశమివ్వవచ్చును.

ఏ సందర్భములో, యేకారణముల మీద:—

మొదటి కేసులో (a) డిక్రి అమలు నెరవేర్చునపుడు (b) కలెక్టరుకు తృప్తి కరమగు నటుల బాకీ మొత్తమునకు, కర్చులకు, వడ్డీకి జామీను యిచ్చిన యెడల.

రెండవ కేసులో (a) ఆధీనభూమిని గాని అందులోని యేభాగమును గాని విక్రయించుటకు వుత్తరువు యిచ్చుటకు పూర్వము, (b) కలెక్టరుకు తృప్తికరమగు నటుల బాకీమొత్తమునకు, కర్చులకు, వడ్డికి జామీను యిచ్చిన యెడల.

ఏంతకాలము అవకాశ మియ్యవచ్చును:—

రెండునెలల కాలమునకు మించకూడదు. అయితే లోకల్ గవర్నమెంటు వారు సామాన్యమైన స్పెషల్ వుత్తరువుద్వారా రెండునెలలకంటె హెచ్చుకాలము ఇచ్చుటకు అధికారమిచ్చిన యెడల ఆలాటి హెచ్చు కాలమును కూడనుయివ్వ వచ్చును.

ఆలాటి వాయిదాలోపల చెల్లించనంతట ఆధీనభూమిని గాని, అందలి భాగమునుగాని, విక్రయించ వచ్చును, లేదా జామీను మీదగాని అమలు జరిపించ వచ్చును. ఈ సెక్షను సెంట్రల్ ప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 84 (2) వ సెక్షనునుఅనుసరించి వున్నది.

విక్రయ యిస్తిహారు తారీఖు లగాయతు 30 రోజుల లోపల ఈ సెక్షను ప్రకారము దరఖాస్తు చేయవలయును. కలెక్టరుయొక్క వుత్తరువుమీద అప్పీలు లేదు.

77 (1) సెక్షను బట్టి కలెక్టరు యెదుట బాకీ నిమిత్తము వ్యాజ్యము తెచ్చుటకు హక్కు కలుగ జేయు చున్నది. "ఇట్లు యియ్యబడిన కాలముల మొత్తము గాని" యనుటవలన మొదట యివ్వబడిన వాయిదాను యింకను పొడిగించ వచ్చునని తోచుచున్నది.

ఈయధ్యాయము లోని నిబంధనల ప్రయోగమును వ్యాపింపజేయుట.

134. చరాస్తిని జప్తుచేసి విక్రయించడము ద్వారా ఒక రయితునుండి పన్నును రాబట్టుకొనుటకై యీయధ్యాయములో నుండెడు నిబంధనలు, సాధ్యమైనంతవరకు:—

(1) భూస్వామియును ఎస్టేటులోని ఖానిగీ భూమియొక్క పాయకారి రయితునుపట్టాలు ముచ్చిలికాలుమార్చుకొని యున్నయెడల, భూస్వామిఅట్టి పాయకారి రయితునుండి పన్నును రాబట్టుకొనుటకును,

(2) గవర్నమెంటువారితో రయితువారీ ఏర్పాటునుబట్టి యున్నట్టిగాని, ఏవిధముగా నయినను భూమిశిస్తును గవర్నమెంటు వారికి సూటిగా చెల్లింపవలసి యున్నట్టిగాని భూమిఖామందయినను, స్వామ్యపుహక్కు గల భూమికి ఖామందుగా రిజిస్టరులో దాఖలై యుండు వేఱె యే మనుష్యుడైనను, తాను ఏపాయకారీ రయితువద్ద అతడు చెల్లించవలసిన పన్ను వివరించియున్నట్టి వ్రాతమూలమైన యొడంబడికను పుచ్చుకొని యున్నాడో అట్టిపాయకారీ రయితునుండి పన్నునురాబట్టుకొనుటకును,

ప్రయోగించును.

నోట్సు:—భూస్వామియను మాటకర్థము	3 (5)	వ సెక్షనులో యివ్వబడి వున్నది.
ఎస్టేటు	,,	3 (2)	,,
ఖానిగీ భూమి	,,	3 (10)	,,
రయితు	,,	3 (15)	,,
పన్ను	,,	3 (11)	,,

ఈ అధ్యాయములో చరాస్తిని జప్తుచేసి విక్రయించడము ద్వారా పన్నువసూలికివుండు నిబంధనలు రయితులకే గాక మరికొందరు చెల్లించవలసిన పన్ను వసూలికి కూడ వుపయోగించ వచ్చునను అధికారమును యిచ్చు చున్నది.

ఏలాటిసందర్భములలో ఆలాటివాటికి వుపయోగించవచ్చును;—

ఏలాటి సందర్భము.	ఏమి అంశములు జరూరు.
(1) భూస్వామికి ఎస్టేటులోని పాయకారి రయితు యివ్వవలసిన పన్ను రాబట్టుకొనుటకు.	పట్టాలు ముచ్చలి కాలు మార్పుడల కాబడి యుండ వలయును.
(2) (a) గవర్నమెంటు వారితో రయితు వారి ఏర్పాటును బట్టి వుండు భూఖామందునకు పాయకారి రయితు యివ్వవలసిన పన్ను రాబట్టుకొనుటకు.	ఆలాటి పాయకారి రయితు భూఖామందునకు చెల్లించ వలసిన పన్నుకు పాయకారి రయితువల్ల వ్రాతమూలమైన యొడంబడికను పుచ్చుకొని యుండవలెను.
(b) ఏ విధముగానైనను భూమి శిస్తును గవర్నమెంటు వారికి సూటిగా (నేరుగా) చెల్లించు భూఖామందుకు పాయకారిరయితు చెల్లించవలసిన పన్ను రాబట్టుకొనుటకు.	డిట్టో.
(c) స్వామ్యపు హక్కుగల భూమికి ఖామందుగారిజస్టరులో దాఖలైవుండు వేఱే యేమనిష్యునికైనను పాయకారి రయితుచెల్లించవలసిన పన్ను రాబట్టుకొనుటకు.	డిట్టో.

ఈ సెక్షనువల్ల భూస్వామికి చెల్లించ వలసిన ఎస్టేటు భూమిమీద పన్నేగాక యితర బాబతు పన్నులుకూడ వసూలు చేయవచ్చునని వున్నది. అటువసూలు చేయడములో కొన్ని బాబతులకు మాత్రము ఏర్పాటు చేయబడివున్నది గాని భూస్వామికి యినాముదార్లు చెల్లించవలసిన పన్ను విషయమై యేర్పాటు కాబడలేదు. ఆలాటి నిబంధన అనవసరమని ఆలోచన సభలోని వాదమపుడు అభిప్రాయ పడినారు. అయితే పన్ను అనుమాటకు అర్థము (నిర్వచనము) నివ్వడములో "ఇనాం దారుడుగా వుండుటను బట్టి ఒక యినాందారుడు భూస్వామికి చెల్లించవలసి యున్న, క్విట్రెంటు, జోడి, పొరుప్పు,మరియు వీనివంటివియును చేరును",

అని చెప్పబడి వున్నది. ఈలాటి సందర్భములో యినాందారుడు భూస్వామికి యివ్వ వలసిన క్విట్రెంటు, జోడి, పొరుప్పు మరియు వీనివంటి వాటిని యేలాగున వసూలు చేయ వలసినది వ్యక్తపడదు. ఎపుడయితే ఆలాటి క్విట్రెంటు వగైరాలను వసూలు చేయకూడదని యీ అధ్యాయములో గాని, ఈ చట్టము యొక్క మరి యెక్కడను నిబంధన లేనపుడును, పన్ను అను మాటలో అవి చేరినట్టు నిబంధన వుండినను ఆరవ అధ్యాయము లోని నిబంధన ప్రకారము వసూలు చెయ్యవచ్చునని చెప్పవచ్చును.

ఈ సెక్షనులో భూస్వామి సొంతభూమి యొక్క పాయకారీ రయితు యివ్వవలసిన పన్నుకు పట్టాలు ముచ్చలకాలు మార్పుదల కాబడినయెడల చరాస్తి జప్తుచేసి పన్ను వసూలు చేయవచ్చుననివున్నది. ఆలాటి పట్టాలు ముచ్చలకాలు మార్పుదలలు లేనంతట ఆప్రకారము అమలుజరుప కూడదు.

రయితువారి భూమిఖామందు అతని పాయకారి రయితులు అతనికి చెల్లించ వలసిన పన్నుకు చరాస్తిజప్తుచేసి పన్నునువసూలు చేయవచ్చును.

అదేప్రకారము పాయకారి రయితువలన గవర్నమెంటువారికి లాండురివిన్యూ సూటిగా (నేరుగా) చెల్లించు భూ ఖామందుకు అతని పాయకారి రయితు చెల్లించ వలసిన పన్ను కూడ యీయాక్టులోని షరతులప్రకారము చరాస్తిజప్తుచేసి వసూలు చేసికొనవచ్చును.

అదే ప్రకారమే స్వామ్యపు హక్కు గల భూ ఖామందున్ను యీ యాక్టు ప్రకారము చరాస్తిని జప్తుచేసి వసూలు చేయవచ్చునని ఈసెక్షనులో చెప్పబడివున్నది. అయితే ఈలాటి స్వామ్యపుహక్కుగల భూమిఖామందు రిజస్టరులో దాఖలుకాబడివుండవలెను. ఈస్వామ్యపు హక్కుగల భూమిఖామందులో, ఇనాముకమీషనరువలన రిజస్టరు కాబడి యినాము టైటిల్ డీడ్డుగలిగిన యినాముదారునిని చెర్చుకొనుచున్నది అనగా ఇనాముకమీషనరువలన టైటిల్ డీడ్డు పొందినతను అతని పాయకారి రయితు అతనికి చెల్లించవలసిన పన్నును యీ సెక్షనుసు అనుసరించి అమలుజరిపి వసూలు చేసికొనవచ్చును. రిజస్టరులో దాఖలుకాబడి వుండవలెనని వున్నది. అనగా కలెక్టరు ఆఫీసుయొక్క రిజస్టర్లలో అని అర్థము. ఇనాము కమీషనరు వల్ల టైటిల్ డీడ్డు యివ్వబడిన ఆసామియేగాక ఆలాటి ఆసామివల్ల మరియెవరికైనను ట్రాన్సుఫరు కాబడి ఆట్రాన్సుఫరు ప్రకారము కలెక్టరు ఆఫీసులోని రిజస్టర్లలో ట్రాన్సుఫరు దారుపేర రిజస్టరుకాబడిన ఆసామికూడ ఈసెక్షనుప్రకారము అమలుజరుపవచ్చును.

ఈ సెక్షనులో వుద్దేశించబడిన వ్రాతమూలమైన ఒడంబడికె, ఇనాము టైటిల్ డీడ్డుకు అన్వయించదు. (16 మ. 40).

---

7 వ అధ్యాయము.

(ఇరిగేషన్) నీటిపాఱుదల (వొర్కులను) పనులను మరమ్మతుచేయుట.

(ఇరిగేషన్) నీటిపాఱుదల వొర్కులను మరమ్మతు చేయుటకుఁగాను డిస్ట్రిక్టుకలెక్టరుకు దరఖాస్తు.

135. ఒక భూస్వామిక్రింద నీటిపాఱుదల గల భూమిని కలిగి యున్నట్టియు ఒక నీటిపాఱుదల వొర్కుక్రింది ఆయకట్టుయొక్క పన్నులో పాతికవాసికంటె తక్కువకాకుండ చెల్లించుచున్నట్టియు యే రయితుగాని రయితులుగాని, తాను లేక తాము కలిగియున్న భూమి దేనిమూలముగ పాఱుదల గలిగియున్నదో ఆ నీటిపాఱుదల వొర్కు, మరమ్మతు కావలసిన స్థితిలో నున్నదనియు, తాను లేక తాము దరఖాస్తు చేసికొన్నమీఁదట అగత్యమైన మరమ్మతులు చేయించుటకు భూస్వామి నిరాకరించినాఁడనియు లేక అశ్రద్ధ చేసినాఁడనియు, అందువలన తాను లేక తాము పాఱుదలవలన పెరిగెడిప్పైరు పెట్టుటకు అసమర్థులై యున్నామనియు చెప్పుచు, సదరు వొర్కుకు మరమ్మతు చేయించుటకుగాను 137 వ సెక్షను ననుసరించి హుకుమును జారీచేయించునట్లు ప్రార్థించుచు, డిస్ట్రిక్టు కలెక్టరుకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. ఆవశ్యకమని తోఁచునట్టి మరమ్మతులయొక్క స్వభావమును ఆవొర్కువల్ల నీరుపాఱునట్టి భూమియొక్క విస్తారమును, దానివల్ల రాఁగల పన్నును, గుఱించి ఆదరఖాస్తులో చాలినంత సవిస్తరముగా వివరింపవలయును. అంతట డిస్ట్రిక్టు కలెక్టరు సొంతముగా నయినను, డెప్యూటీ తహసీల్దారు హోదాకు తక్కువకానట్టి తనకు తాబేదారయిన యొక ఆఫీసరునకు సదరు విచారణపని నియోగించి అతని ద్వారాయయినను, ఆదరఖాస్తు నకలును ఒక నోటీసును భూస్వామికి అందింపఁజేసి, సదరు దరఖాస్తులో కోరఁబడినట్టి హుకుము ఏందుకు జారీ కాఁగూడదో దానికి హేతువును, నోటీసులో చెప్పబడిన తేదిని, తెలుపుమనవలయును. అదిగాక ఆనీటిపాఱుదలభూమి యేగ్రామములో లేక గ్రామములలో నున్నదో అక్కడ ఆనోటీసును అంటింపవలయును.

నోటుసు:—రయితు అనుమాటకర్థము 3 (15) వ సెక్షనులో వుదహరించ బడివున్నది.
భూస్వామి ,, 3 (5) ,,
గ్రామము ,, 3 (19) ,,
ఇరిగేషన్ వొర్కు అనుమాటకు జలాధారము అనిఅర్థము.

ఒకజలాధారము మరమ్మతు కావలసినట్టువున్నయెడల ఆజలాధారముయొక్క ఆయకట్టుయొక్క రయితులు సదరు జలాధారమును మరమ్మతు చేయవలయునని భూస్వామినిగాని జిల్లా కలెక్టరుగాని కోరవచ్చును.

ఏలాటిరయితులు కోరవలయును.—ఆయకట్టు దాఖలా భూములపైని పన్ను చెల్లించు వారులలో నాలుగింట వొకభాగము పన్ను చెల్లించు వారుగాని లేదా ఆయకట్టు దాఖలా విస్తీర్ణములో నాలుగింట వొక వంతుకలిగిన వారు గాని కోరవచ్చును.

ఏలాటి సందర్భములో జిల్లాకలెక్టరును కోరవలయును. భూస్వామిని సదరు జలాధారమును మరమ్మతు చేయవలయునని కోరినమీదట అతను జరూరైన మరమ్మతులను చేయుటకు నిరాకరించినాడనిగాని లేదా అశ్రద్ధచేసినాడని యు ఆలాటిమరమ్మతు చేయనందువల్ల పారుదల వలన పెంచెడు పైర్లను పెంచుటకు వీలులేదనియును 137 వ సెక్షను ప్రకారము సదరు జలాధారమును మరమ్మతుచేయుటకు వుత్తరువుకావలెనని కోరవలెను.

రైతులు కలెక్టరుకుపెట్టుకొను దరఖాస్తులో వుండవలశినఅంగములు.

దరఖాస్తులో-(1)జలాధారమునకు కావలసిన మరమ్మతుల తపసీళ్ళు, (2) ఆజలాధారము వలన పారుదల కాబడుభూమియొక్క విస్తీర్ణము, (3) అందుమీద రాబడు పన్ను మొత్తము.

విచారణ చేయువలశిన విధము.—పైదరఖాస్తు జిల్లా కలెక్టరుకు రాగానే, అతను స్వయముగాగాని, డెప్యుటి తహశ్శీలుదారు హోదాకు తక్కువ దర్జాకాని అతనియొక్క తాబే ఆఫీసరునైనను దరఖాస్తుయొక్క సంగతులను విచారించుటకు యేర్పాటు చేయవలయును.

అటు యేర్పాటుకాబడిన ఆఫీసరు ద్వారాగాని, జిల్లాకలెక్టరు స్వయముగాగాని ఈ దరఖాస్తు యొక్క నకలునున్ను, దరఖాస్తు ప్రకారము రైతులకోరిక ప్రకారము వుత్తరువులు యేల జారీచేయకూడదో కారణమును, ఆనోటీసులో వుదహరించిన తేదిన, తెలుప వలయునని తెలియజేయు నోటీసును భూస్వామికి జారీచేయ వలయును. ఈనోటీసుయొక్క నకలును ఆ జలాధారమువల్ల నీరుపారుదలకాబడు గ్రామములలోకూడ అంటింపవలయును.

136. ఆనోటీసులో నిర్ణయించిన తేదినిగానిలేక విచారణ యే దినము వఱకు ఆపఁబడునో ఆ వేళె తేదిని గాని, దరఖాస్తుదారుని లేక దరఖాస్తుదార్లను, భూస్వామిని, ఆ నీటిపాఱుదల వొర్కుద్వారా పాఱుదల యగునట్టి భూమిలో నుండెడియే రయితులయిన హాజరై యున్నయెడల వారిని, సదరు డిస్ట్రిక్టు కలెక్టరు లేక పైఁజెప్పిన ఆఫీసరు విచారణ చేయవలయును. మఱియు అతనికి యుక్తమని తోఁచిన యే సాక్ష్యమునైనను తీసికొనవచ్చును. డిస్ట్రిక్టు కలెక్టరుచేఁగాక వేఱే ఆఫీసరుచే సదరు విచారణ చేయఁబడిన పక్షమున అతఁడు దాని గుఱించి డిస్ట్రిక్టు కలెక్టరుకు రిపోర్టు పంపవలయును.

దరఖాస్తుమీఁద విచారణ.

నోట్సు:—భూస్వామియను మాటకు 3 (5) వ సెక్షనులోఅర్థము వివరించబడియున్నది.
రయితు „ 3 (15) „ „

ఈ సెక్షనులో మరమ్మతువిషయమై భూస్వామి మీద తేబడినదావా విచారణచేయు విధమును తెలియపరచ బడి వున్నది. ఈవిచారణ 135 వ సెక్షను ప్రకారము జిల్లా కలెక్టరుగాని లేక జిల్లా కలెక్టరువలన నియమింపబడిన డిప్యుటి తహిశ్శీల్ దారు హోదాకు తక్కువ కాని మరియే ఆఫీసరుగాని చెయ్యవచ్చును.

ఆలాటి విచారణ ఆఫీసరు విచారణకు నిర్ణయించి జారీ చేయించి నోటీసులో కనిన తారీఖునగాని లేక ఆ విచారణ నిలిపి వుంచబడు మరియొక తారీఖున గాని విచారణ చేయవచ్చును.

ఎవరిని విచారించ వలెను:—(1) మరమ్మతు కావలయునని దరఖాస్తు చేసిన వారినిన్ని (2) భూస్వామినిన్ని (3) ఆజలాధారమువలన పారుదల కాబడి సాగుబడి కాబడు భూముల రయితులనును(4) విచారణచేయు ఆఫీసరుకు యుక్తమని తోచు మరియితర సాక్ష్యములనున్ను, విచారించ వలయును.

ఈ విచారణ యొక్క పైసలు వుత్తరువును డిస్ట్రిక్టు కలెక్టరు 137 వ సెక్షన్ ప్రకారము చెప్పవలయును గనుక విచారణ ఆ ఆఫీసరు యొక్క తాబే వుద్యోగస్థులు చేశినయెడల విచారణను గుఱించి రిపోర్టు డిస్ట్రిక్టు కలెక్టరుకు చేయువలయును.

137. ఆవొర్కువల్ల నీరు పాఱునట్టి భూమి విషయములో భూస్వామికి చెల్లింపనగు పన్ను ఆభూమికి అట్లు నీరు పాఱుదల కాకుండు నెడల ఎంతగా నుండునో అంతకంటె అధికముగా ఉన్నదనియును, దానిని ఆధారముగాఁగల భూముల యొక్క నీటిపాఱుదలను అది వస్తుతః అభ్యంతరపర్చునంతటి బేమరామతుస్థితిలో ఉన్నదనియు, ఆ బేమరామతు స్థితియైనది రయితుల దుష్కృత్యముల వలనఁగాని రయితులు 1858వ సంవత్సరపు మదరాసు 1టి ఆక్టుయొక్క నిబంధనల ననుసరించి చేయుటకు బద్ధులై యుండునట్టి చిల్లర మరమ్మతులు చేయకపోవుటవలనఁగాని కలిగినది కాదనియు, డిస్ట్రిక్టు కలెక్టరు తృప్తిపడినయెడల, అతఁడు, దరఖాస్తులో వివరింపఁబడినట్టి లేక విచారణకాలమందు చూపఁబడినట్టి పనులలో ఎవి ఆ నీటిపాఱుదలవొర్కును తగిన స్థితిలోకి తెచ్చుటకు అగత్యమయినవియు, వానికి పట్టఁగలమదింపుతగులుబడి యెట్టిదనియు, తెలుపుచు, మఱియు నిర్ణయింపఁబడిన కాలములోఁగా ఆవొర్కులను నెఱవేర్చ వలయునని భూస్వామిని కోరుచు, ఒకహుకుము జారీచేయవలయును.మఱియు

విచారణమీఁద హుకుము.

భూస్వామి ఆవొర్కులను నెఱవేర్చుటకు నిరాకరించిన యెడలఁగాని, లేక నిర్ణయింపఁబడినకాలములోనైనను డిస్ట్రిక్టు కలెక్టరు ఉత్తరువు విచ్చునట్టి హెచ్చుకాలములోనైనను వానిని నెఱవేర్చుటకు అశ్రద్ధ చేసినయెడలఁగాని, కలెక్టరుకు దరఖాస్తుచేసికొన్న మీఁదట, దరఖాస్తుదారుని ఒక్కని మాత్ర మయినను వానితోఁగూడ చేరుటకు ఇష్టపడు వేఱే యేరయితులతోఁగూడ నయినను, సదరు వొర్కులలో దేనినయినఁగాని అన్నిటినిగాని కలెక్టరు నిర్ణయించునట్టి న్యాయమైనకాలములోఁగా నెఱవేర్చుటకు అధికార మీయవచ్చును. అయినను అట్టి పనులు మరమ్మతు పనులయిన మాత్రము ఉండవలయునేగాని భూస్వామి సమ్మతిమీఁద నయిననే తప్ప క్రొత్తగా చేర్చెడిపనులుగాని అభివృద్ధి పనులుగాని వానిలో చేర్పఁగూడదు; మఱియు దేశాచారమునుబట్టి నీటివరవ కాలువలను పాఱుదలకాలువలను ప్రతి సంవత్సరము రయితులే బాగుపర్చవలసియుండునట్టి పనివంటివే చిల్లర పనులను వానిలో చేర్పఁగూడదు.

అనీటిపాఱుదలవొర్కును కాపాడవలసిన పూఁచీయైనది శాశ్వతపు పైసలాయతీకి పూర్వము ఇయ్యఁబడి బ్రిటిష్ గవర్న్మెంటువారిచే ఖాయపఱుపఁబడినట్టియు జోడీ మాత్రము కట్టఁబడియుండనట్టియు దశబంధము ఇనామును కలిగియుండు ఇనాముదారునియందు ఉంపఁబడియున్నదనిగాని లేక వేఱొక విధముగా తనయందు లేకుండ ట్రాన్స్ఫరు చేయబడినదిగాని భూస్వామి స్థాపించుపక్షమున లేక సదరు వొర్కును మరమ్మతు చేయుటచేత భూస్వామికిని రయితులకును లాభకరమని డిస్ట్రిక్టు కలెక్టరు తృప్తిచెందిననే తప్ప సదరు డిస్ట్రిక్టు కలెక్టరు ఈసెక్షనునుబట్టి హుకుము జారీచేయకూడదు.

నోట్సు:—భూస్వామియను మాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడి వున్నది.

పన్ను	,,	3 (11)	,,	,,
రయితు	,,	3 (15)	,,	,,
అభివృద్ధిపని	,,	3 (4)	,,	,,

దశబంధము యినాము అనగా ఒక ఇరిగేషన్ వర్కు (నీటిపారుదల పని)ను మంచి మరమ్మతు స్థితిలో వుంచుటకు గాను కొందరికి యివ్వబడిన మాన్యము. ఆనీటి పారుదల పనిని జలాధారమును) మంచిస్థితిలో వుండువరకు యినామును యినాముదార్లు అనుభవించుచుందురు. ఆలాగు బేమరమ్మతులోకి వచ్చిన పిదప మరమ్మతు చేయనంతట యినామును జప్తు చేయ బడును.

కాలావధి, అప్పీలు విషయమై షెడ్యూలు యొక్క B భాగము, నె 22 రు చూడవలయును.

138. నీటిపాఱుదలవొర్కు కొంతవఱకు ఒక యెస్టేటుకును, కొంతవఱకు గవర్న్మెంటు భూమికిని ఉపయోగించు నెడల, పైని చెప్పినట్లు మరమ్మతును సాధారణముగా కలెక్టరే చేయవలెను. భూస్వామికి నోటీసు ఇచ్చి, సదరు మరమ్మతుకు అయినట్లు చెప్పఁబడిన కర్చును పరీక్షించుటకును దానినిగుఱించి అతనికి ఆక్షేప మేమైన నున్నయెడల అది చేయుటకును అతనికి అవకాశ మిచ్చిన మీఁదట, దానికి తగిలెడి కర్చులు, సదరు వొర్కు మూలమున నీరుపాఱుటకు హక్కు కలిగియున్నట్లు రిజస్టరయియుండు భూమివిస్తీర్ణము ఎంత గవర్న్మెంటుదై యున్నదో సదరు వొర్కు మూలమున వేఱె చార్జి లేకుండ నీళ్ళు పాఱించుకొనుటకు భూస్వామి హక్కు కలిగియుండు భూమియొక్క విస్తీర్ణము ఎంత భూస్వామిదై యున్నదో ఆ దామాషా ప్రకారము గవర్న్మెంటువారును భూస్వామియును పంచుకోవలయును. భూస్వామివద్దనుండి రావలసినట్టి భాగము, లాండ్ రెవిన్యూ బాకీవలె రాఁబట్టుకోఁదగి యుండును.

వొర్కు కొంతవఱకు ఒకయెస్టేటుకును కొంతవఱకు గవర్న్మెంటు భూమికిని ఉపయోగించు నెడల చర్య.

ఈ సెక్షనులో నుండునది యేదియు, గవర్న్మెంటువారివిగా నుండెడి యే నీటిపాఱుదల వొర్కులను కాపాడుటకు గవర్న్మెంటువారు బద్ధులై యుందురో, మఱియు అట్టి యే నీటిపాఱుదలవొర్కులనుండి భూస్వామి చార్జి లేకుండ నీటి సరఫరా పొందుటకు హక్కు కలిగి యుండునో, అట్టి వొర్కులకు ప్రయోగింపదు.

గవర్న్మెంటువారివిగా నుండు వొర్కుల విషయములో మినహాయింపు.

నోట్సు:—ఎస్టేటు అనుమాటకర్థము 3 (2) సెక్షనులో వుదహరించబడి వున్నది.

భూస్వామి	,,	3 (5)	,,	,,

ఒక జలాధారము యెస్టేటు భూముల కున్ను, గవర్నమెంటు భూముల కున్ను పారేయెడల కలెక్టరే మరమ్మతును చేయవలయును. అటు కలెక్టరు మరమ్మతును చేయవలసి వచ్చిన సందర్భములో (1) భూస్వామికి నోటీసును యివ్వవలయును. (2) సదరుమరమ్మతుకు తగులు

బడిఅయ్యే ఖర్చును అతనికిచూపెట్టవలయును. (3) అతనుదానిని పరీక్షించి అందుమీద అతనికి ఆక్షేపణలు వున్నయెడల అటు ఆక్షేపణ చేయుటకు అతనికి అవకాశమియ్య వలయును. ఆలాగు నిర్ణయము కాబడిన కర్చును—గవర్నమెంటు వారికి సదరు జలాధారము వల్ల నీరు పారుదలకు యెంత విస్తీర్ణము రిజిస్టరయి వున్నదో దానికిన్ని భూస్వామికి చార్జిలేక పారించుకొనుటకు యెంతభూమికి హక్కువున్నదో దానికిన్ని వుండు దామాషాను పంచుకొనవలయును.

గవర్నమెంటు వారి జలాధారములుగా వుండివాటిని మరమ్మతు చేయుటవారి వూచిగా వుండి జలాధారముల వలన భూస్వామి చార్జిలేకనే నీటిని తీసికొనుటకు హక్కుకలిగి వుండు సందర్భములో భూస్వామి మరమ్మతుకు చార్జి యివ్వనక్కరలేదు.

ఈ సెక్షనును అనుసరించి చేయబడు దరఖాస్తు యొక్క కాలావధి అప్పీలు విషయమై షెడ్యూలు యొక్క B భాగము, నె 21 రు చూడవలెను.

మరమ్మతు యొక్క తగులు బడిని రయితులవద్దనుండి రాఁబట్టుట.

139. 137 వ సెక్షను ననుసరించి యే వొర్కునయినను రయితులు చేయ వచ్చునని కలెక్టరు ఉత్తరువు చేసిన యెడల, దానిని చేయుటకు అధికారము పొందిన పార్టీలు సదరు వొర్కును ముగించునతర్వాత తగులుబడిని రాఁబట్టుకొనుటకు ఉత్తరువు నిమిత్తము డిస్ట్రిక్టు కలెక్టరునకు దరఖాస్తుచేసికొనవచ్చును. అంతట డిస్ట్రిక్టు కలెక్టరు దరఖాస్తునకు ఆక్షేపణలు చేయుటకు భూస్వామికి అవకాశ మిచ్చి, ఆ వొర్కులు క్రమముగాను నిర్ణయింపఁబడిన కాలములోను చేయఁబడిన వనియు, కోరఁబడిన తగులుబడి అమితము కాదనియు, తనకు తృప్తికరముగా తెలియుటకు ఆవశ్యకమని తనకు తోఁచునట్టి ప్రయత్నములు చేయవలయును తనకు అట్లు తృప్తియయిన యెడల చేయఁబడిన వొర్కులకుగాను యుక్తముగా చేరవలసినట్లు తనకు తోఁచునట్టి మొత్తమును ఉదాహరించుచు అతఁడు హుకుము జారీ చేయవలయును. అట్టి హుకుములో మదింపులయొక్కయు తనికీయొక్కయు తగులుబడిని చేర్చవచ్చును. పిమ్మట అతఁడు హుకుములో ఉదాహరించి యుండు మొత్తమును చెల్లించుమని భూస్వామిని ముందు అడుగవచ్చును. భూస్వామి సదరు మొత్తము ఇయ్యనన్నపక్షమున, డిస్ట్రిక్టు కలెక్టరు ఆ నీటిపాఱుదల వొర్కు క్రింద భూమిని పెట్టుకొని యున్న రయితులవద్దనుండి ఆమొత్తమును రాఁబట్టుటకు హుకుమును జారీచేయ వలయును. ఆ హుకుములో ప్రతి రయితును తాను అట్లు పెట్టుకొని యున్న భూమియొక్క పన్ను దామాషా ప్రకారము వాఁడు చెల్లింపఁదగిన మొత్త

మును తెలుపవలయును; ఈ సెక్షను ననుసరించి రయితులు చెల్లింప వలసిన లేక భూస్వామి చెల్లించునట్లు ఒప్పుకొనిన యే మొత్తమయినను, హుకుము తేదినుండి సంవత్సరమునకు నూటికి ఆఱువంతున వడ్డితో సహా, భూమిశిస్తు బాకీవలెనే రాఁబట్టుకొనఁదగి యుండును.

నోట్సు:—రయితు అనుమాటకర్థము 3 (15) వ సెక్షనులో యివ్వబడి వున్నది.
భూస్వామి ,, 3 (5) ,, ,,

జలాధారమును మరమ్మతు చేయవచ్చునని రయితులకు కలెక్టరు 137 వ సెక్షను ప్రకారము యిచ్చినయెడల, అటు మరమ్మతు చేయుటకు తగులుబడి అయినకర్చులను భూస్వామి వద్దనుండి రాబట్టుటకు డిస్ట్రిక్టు కలెక్టరును కోరవలెను, అందు మీదట డిస్ట్రిక్టు కలెక్టరు భూస్వామికి ఆక్షేపణ చెయుటకు నోటీసు ద్వారా అవకాశ మివ్వవలయును. డిస్ట్రిక్టు కలెక్టరు (1) సదరు జలాధారములు చక్కగాను, వాయిదా లోపలను, చేయబడిన దనియును (2) రయితులు కోరిన కర్చుమొత్తము అమితము కాదనియు, తృప్తిచెంద వలయును.

అటు డిస్ట్రిక్టు కలెక్టరు తృప్తి చెందిన యెడల జలాధారమునకు చేసిన మరమ్మతు న్యాయమైనదని తెలియవచ్చేటు మొత్తమును నిర్ణయించుతూ ఒక వుత్తరువు చేయవలయును. ఆలాటి వుత్తరువులో యెస్టిమేట్లు తయారు చేయుటకున్ను పనిని తనిఖి చేయుట కున్ను ఆయిన కర్చులను కూడ వుదహరించ వలయును.

డిస్ట్రిక్టు కలెక్టరు ప్రథమమందు సదరు మొత్తమును చెల్లించ వలయునని అడుగవలయును. భూస్వామి యివ్వనంతట, జలాధారము క్రింద భూమిని కలిగిన రయితువల్ల వసూలు చేయను వుత్తరువు యివ్వ వచ్చును.

రయితుల వల్ల వసూలు చేయవలసి వచ్చెడి సందర్భములో జలాధారము క్రింద ఆయా రయితులు చెల్లించవలసిన పన్ను దామాషాను మరమ్మతు తగులుబడి అయిన కర్చును రయితు వారిగా వసూలు చేయవలయును.

రయితులున్ను, భూస్వామిన్ని చెల్లించవలశిన కర్చులకు డిస్ట్రిక్టు కలెక్టరు చేశిన వుత్తరువు లగాయతు సంవత్సరము 1కి నూటికి 6 వంతున వడ్డితో, ల్యాండురివిన్యూ బాకీవసూలు చేయునటుల నే, వసూలు చేయబడును.

ఈ సెక్షనులో మొదటకర్చు కాబడిన సొమ్మును చెల్లించుటకు భూస్వామికి అవకాశ మియ్యబడి వున్నది. ఆలాగు అతను చెల్లించ నంతట సదరు కర్చు మొత్తమును ఆయ కట్టు దాఖలా రయితుల వల్ల వసూలు చేయ్యవచ్చును.

రయితులు చెల్లించిన యెడల వారు చెల్లించిన పైకము యేలాగున్ను వసూలు చేసికొన వలసినదియును 141 సెక్షనులో వివరించ బడివున్నది.

కాలావధి అప్పీలు విషయమై షెడ్యూలు యొక్క B భాగము, నె 23 రును చూడ వలయును.

మరమ్మతు చేయు మనుష్యులకు పైక మియిచ్చుట

140. చేయఁబడిన వొర్కులకు తనికీ చేయుటకు అయినట్టి తగులుబడి యేదయిన నుండెనేని దానిని త్రోసివేసి రాఁబట్టిన మొత్తము 137 వ సెక్షనును బట్టి సదరు వొర్కులను చేయుటకు అధికారము పొందిన పార్టీలకు చెల్లింపవలయును.

నోట్సు:—139 వ సెక్షనులో మరమ్మతు కొబడిన కర్చులనున్ను, యెస్టిమేటు వేయుటకున్ను తనిఖీకిన్ని కొబడిన కర్చులనున్ను భూస్వామి వద్దనుండి గాని, లేదా ఆయ కట్టు దాఖలా రయితుల వల్లగాని వసూలు చే వలయునని చెప్పబడి వున్నది. అటు వసూలు చేసిన పిదప వసూలైన మొత్తములో తనికీ చేయుటకు తగులుబడి అయిన మొత్తము తీసివేసి తక్కిన మొత్తము నే మరమ్మతు చేయుటకు అధికారముపొందిన పార్టీలకు చెల్లించవలయును.

మరమ్మతులతగులు బడిని పన్నునుండి త్రోసి కొనుటచే రాఁ బట్టు కొను టకు హక్కు.

141. ఏనీటిపాఱుదల విషయములోనయినను 139 వ సెక్షనుయొక్క నిబంధనలను బట్టి యే మొత్తముగాని ఎవనినుండి రాఁబట్టఁబడెనో అట్టి ప్రతిరయితును తానుభూస్వామికి చెల్లింపవలసినట్టి పన్ను నుండి సదరు వొర్కు క్రింద రయితు అధీనమందుండు భూమికి నీరు పాఱినయెడల వేయఁబడు రేటుకును నీరుపాఱనియెడ వేలయఁబడు రేటుకునుగల తారతమ్యమెంతో అంత మొత్తమును త్రోసికొనుటకుహక్కు కలిగియుండును : నీటిపాఱుదల లేని రేటు తెలియనియెడల, కలెక్టరుదరఖాస్తు చేయఁబడినమీఁదట ఆ గ్రామములో లేక చుట్టుప్రక్కలనుండు గ్రామములలో అటువంటి విధమును ఆనుకూల్యములను గల మెట్టభూముల రేట్లనుబట్టి దానిని నిశ్చయింప వలయును. ఒక రయితు తన యధీనభూమియందు పాఱుదల గల భూమిని పాఱుదల లేని భూమిని ఈ రెంటిని ఐక్యపఱుపఁబడిన పన్నుకులోనై కలిగియుండి నీటి పాఱుదల అయ్యేడి రేటు తెలియనప్పుడు, కలెక్టరు దరఖాస్తుచేసికోఁ బడిన మీఁదట దానిని నిశ్చయింపవచ్చును.

అయినను, 139 వ సెక్షను ననుసరించి రాఁబట్టుకోఁబడిన మొత్తము సంవత్సరమునకు నూటికి ఆఱునంతున వడ్డీతోడ చెల్లిపోఁగానె అట్లు త్రోసికొనకుండ మానుకోవలయును.

నోట్సు: —రయితు అనుమాటకర్థము 3 (15) వ సెక్షనులో వివరించబడి యున్నది.

భూస్వామి	,,	3 (5)	,,	,,
పన్ను	,,	3 (11)	,,	,,
గ్రామము	,,	3 (19)	,,	,,

139 వ సెక్షను ప్రకారము ఆయ కట్టు దాఖలా రయితు వారిదామాషా ప్రకారము కర్చులు చెల్లించినపుడు ఆకర్చులను వారు భూస్వామికి యివ్వతగ్గ పల్లపు పన్నునుండి త్రోసి వెయ్యవలయును.

ఎంత మొత్తమును తగ్గించవలయును:—ఆ ఆయకట్టు దాఖలా భూములకు నంజరేటుకును పుంజరేటుకును, వుండు భేదము మొత్తమును త్రోశి వేయ వలయును, పుంజ రేటు అనగా నీరు పారుదల కాని భూముల రేటు తెలియని యెడల కలెక్టరుకు పార్టీలు దరఖాస్తు చేసినపిదప ఆగ్రామములోగాని లేక ఆజుబాజు గ్రామముల లోని అటువంటి భూమికి గల మెట్ట రేట్లను బట్టి తీర్మానించ వలెను.

ఈ మొత్తము తీరిపోవువరకు నూటికి సంవత్సరమునకు ఆరువంతున వడ్డీ చెల్లించవలయును. నంజపుంజ పన్ను యొక్క భేదమువల్ల జలాధారము మరమ్మతుకు గాను చెల్లించబడిన కర్చు మొత్తము భర్తికాగానే పూర్తినంజ పన్నును చెల్లించ వలశివున్నది.

కాలావధి విషయములోను, అప్పీలు విషయములోను షెడ్యూలు యొక్క B భాగము, నెం 24 రును చూడవలయును.

అప్పీలుకుఁ గల హక్కు.

142. ఈ యధ్యాయమును బట్టి డిస్ట్రిక్టు కలెక్టరుచే జరిగింపఁబడు చర్యలను గుఱించి యే సివిల్ కోర్టువారును ఏవ్యాజ్యమును పట్టఁగూడదు లేక యింజంక్షను సాదరు చేయఁగూడదు, కాని డిస్ట్రిక్టు కలెక్టరు సాదరు చేసిన యే హుకుము మీఁదగాని రెవిన్యూ బోర్డువారికి అప్పీలు చేసికొన వచ్చును; వారి తీర్పే కడపటి తీర్పు.

నోట్సు:—ఈ సెక్షను గవర్నమెంటు వుద్యోగస్థుల మీద సివిల్ కోర్టులో దావా తేనివ్వకుండ కాచు తున్నది. అయితే కలెక్టరు యొక్క చర్యలమీద రివిన్యూ బోర్డు వారికి అప్పీలు వున్నది. ఈ అప్పీలు యెంత కాలములోగా తేవలసినది ఈ సెక్షనులో గాని లేదా షెడ్యూలులో గానీ వుదహరించ లేదు. మాములుగా కలెక్టరు చర్యలమీద రివిన్యూ బోర్డు వారికిఅప్పీలుకుగాను వుండు మూడు మాసములు వాయిదా యిక్కడకూడను వుండను.

8 వ అధ్యాయము.

చట్టమునకు విరుద్ధమైన సెస్సులు.

పన్నుకు జాస్తిగా ఏదైనవసూలు చేయుటను నిషేధించుట.

143. ఏ పేరు పెట్టియైనఁ గాని ఏ సాకు పెట్టియైనఁ గాని చట్టపు సమ్మతముగా చెల్లింపవలసిన శిస్తుతో కూడ జాస్తిగా దేనిఁ గాని రయితులనుండి భూస్వాములు నిర్బంధించి తీసికోఁగూడదు. అట్టిదానిని చెల్లించుటకై చేసికొను యావత్తు ఒడంబడికలును షరతులును చెల్లుబడి కానేరవు.

నోట్సు:—రయితులు అనుమాట కర్థము 3 (15) సెక్షనులో వివరించబడి వున్నది.
భూస్వామి ,, 3 (5) ,, ,,

చట్టవిరుద్ధమైన సెస్సుల విషయమైన యావత్తు వొడంబడికెలు చెల్లవు. ఇటులవసూలు చేసి తీసికొనిన యెడల 144 వ సెక్షను ప్రకారము శిక్షకు పాత్రుడుగా వుంటున్నారు.

వాస్తవమైన పన్ను కంటె హెచ్చుగా పుచ్చుకొనబడు యావత్తు మొత్తములు చట్టవిరుద్ధమైనవిగా యెంచతగును, ఆలాటివాటిని చెల్లించవలయుననుషరత్తులు చెల్లవు; కాబట్టి ఆషరతుల ప్రకారము అనులు పరచుటకు వీలులేదు.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 74 వ సెక్షనును అనుసరించియును, రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 5 వ సెక్షనును అనుసరించియును వున్నది. రయితుల వద్దనుండి యేజెంటు వసూలుచేసి మొత్తములు చట్ట విరుద్ధమయిన సెస్సులుగా వుండుటవలన భూస్వామివలన చట్టప్రకారము వసూలు కాకూడనిదిగా వుండినప్పటికి ఏజెంటు అతని యొక్కఖామందు లెక్క చెప్పవలయును. (30 క. 1011).

రోడ్డు సెస్సుక్రింద రయితు చెల్లించవలసిన దామాషా కంటె హెచ్చుగా చెల్లించుతానని చేసుకున్న కంట్రాక్టు చట్టాను గుణ్యమైనది (33 క. 683).

కౌలులో వుదహరించ బడినటు వంటి లేక చెల్లించుటకు వొప్పుకోబడిన ఏదైన మొత్తము, ఏభూమి యొక్క వుపయోగము, అధీనము కొరకు న్యాయమైన ప్రతి ఫలముగా వుండునెడల, అనగా, పన్ను అని వివరించక పోయినప్పటికి, అది వాస్తవ్యముగా పన్ను యొక్క భాగముగా వుండునెడల, దానిని భూస్వామి వసూలు చేసికొన వచ్చును. (17 క. 726 ఫుల్ బెంచి). రయితు యొక్క అధీనభూమితో సంబంధము లేనటువంటిన్ని, స్వేచ్ఛా పూర్వకమైన తరఫననున్న ముఖ్యముగా వుండు సెస్సు, అనేక సంవత్సరములు వరుసగా చెల్లించుట వలననే దానిని యింకను చెల్లించుటకు చట్టప్రకారము కరారుగాని లేక బద్ధుడుగా వున్నట్టుగాని వూహించుటకు తగుమైన కారణము కాదు. తిరువణి శెస్సు ఈ లాటిదిగావున్నది. (13 మ. లా. జ. రి. 319). డాక్ సెస్సు చట్టవిరుద్ధమైన శెస్సుకాదు. భూ

స్వామితో రయితు చేసికొనిన షరతుల మీద అతను చెల్లించు పూచి వుంటున్నది. (8 వీ. రి. 45., 6 వీ. రి. 10). చవుకీదార్ల కూలీలకుగాను చెల్లించ తగ్గ పైకమును వసూలు చేయుట చట్టవిరుద్ధమయినది కాదు. (22 క. 680). ఒకసారి పాట్రీలలో అదే స్వామ్యము విషయమై యింతకు పూర్వము పన్నుకుగాను తేబడిన వ్యాజ్యములో శిస్తు చట్ట విరుద్ధముగా తగాయిదా చేయబడినదని ప్రతివాదను చేయలేదనే కారణమువల్లనే ఈ విషయములో న్యాయాధిపతుల వలన తీర్మానము కానంతట దరిమిల్లా అదే విషయమై తేబడిన వ్యాజ్యములో యీవిషయమై వాదించుటకు యేమియును ఆటంకపరచదు. (28 క. 17), దేవాలయములకు చెల్లించ వలసిన రుసుముల విషయమై 17 మ. 43, 45 న చూడ వలయును, గ్రామచాకల్ల (అట్టి జాల)కు చెల్లించవలసిన రుసుముల విషయమై 17 మ. 73, ను చూడవలయును.

పైకమును అన్యాయముగా నిర్బంధించి తీసికొనుటకుశిక్ష.

144. తత్కాలము అములులో నుండు ఏదైన విశేషమైన చట్టము ననుసరించి తప్ప. ఏ రయితువద్దనుండి పైకపుమొత్తమేదియైనను, భూమి యొక్క ఫలితము లోని యే భాగమైనను, చట్టపుప్రకారము చెల్లింపవలసియుండు పన్నుకు ఎక్కువగా భూస్వామిచే నిర్బంధించి తీసికోఁబడినదో అట్టి ప్రతి రయితును, అట్లు నిర్బంధించి తీసికోఁబడిన మొత్తముతో లేక తీసికోఁబడినదాని విలువతో కూడ, నూఱు రూపాయలకు మించకుండను, లేక అట్టిమొత్తము లేక విలువ యొక్క రెండింతలు నూఱు రూపాయలకు మించిన యెడల, ఆ మొత్తమునకు లేక విలువకు రెండింతల కంటె మించ కుండను కలెక్టరుకు ఎంతయుక్తమని తోఁచునో అంత మొత్తమును జుల్మానారూపముగా కలెక్టరు నెదుట వ్యాజ్యెము తెచ్చి రాఁబట్టుకొనుటకు హక్కు కలిగియుండును.

నోట్సు:—రయితు అనుమాట కర్థము 3 (15) వ సెక్షనులో యివ్వబడి వున్నది.
పన్ను ,, 3 (11) ,,
భూస్వామి ,, 3 (5) ,,

చట్టవిరుద్ధమైన సెస్సులు వసూలు చేసికొనినందుకు వుండుశిక్ష యిందులో నిర్ణయించబడి వున్నది.

జమా బంది ఖచ్చితముకని రయితుల వద్ద సాలుకు యింతయని రుసుములు వసూలు చేసిన యెడల అందుకు శిక్ష యీ సెక్షను ప్రకారము యివ్వ వలయును.

ఈ సెక్షను శిక్షను నిర్ణయించునదిగా వున్నది. బలవంతము గాను, చట్టవిరుద్ధము గాను పుచ్చుకొనుటకు జంకని భూస్వాముల నుండి కాపాడుటకు గాను ఈ సెక్షను యేర్పాటు చేయబడినట్టు కనుబడుతున్నది. ఈ సెక్షను బంగాళా రిగ్యులేషన్ల ననుసరించియును

పాత రెంటురికవరి ఆక్టును అనుసరించియును చేయబడినది. రయితుల యొక్క హక్కుల విషయమై బ్రిటిషు చట్టనిర్మాణీకులు చాలా చింత పడుతుండిరి. రయితుల యొక్క పరాధీనమైన స్థితిని కాపాడగలందులకు అనేకమైన మంచినిబంధనలను అప్పుడప్పుడు గవర్నమెంటువారు యేర్పాటు చేసినారు. ఇప్పుడు కూడ ఈ దేశములో అనేక స్థలములయందున్ను, ఈ రాజధానిలో కూడను, భూస్వామికి పాలు, పెరుగు, కోడుగుడ్లు, వెన్న, నెయ్యి, పొట్టేళ్లు, కోళ్లున్ను, అతనియొక్క పశువులకు గడ్డిన్ని, అతని తోటకు యెరువున్ను సప్లైచేయుమనడము ఆచారముగావున్నది. అనాదరముగా రయితులమీద అన్నితరహాలైన సెస్సులనున్ను విధించబడుతున్నది. ఈ సెస్సులను బలవంతముగా వసూలుచేయబడు తున్నది. ఈలాటి చాలాగొప్ప ఘరానా భూస్వాములకు వాడుక అయిన ఈదుష్ప్రివర్తనమును అణచివేయుటకు ఈసెక్షను యొక్క వుద్దేశ్యము, అట్లు చేయుటలో రయితుకు విధించబడిన అన్యాయమైన సెస్సులను తొలగించుతూ రయితుకు గొప్ప పరిహారమును యిచ్చుచున్నది.

శిక్షయొక్క వివరము—రెండు తరహాలు.

(1) వసూలుచేయబడిన పన్నుతోటి నూరు రూపాయిలుకు మించకుండగాని, లేదా

(2) వసూలుచేయబడిన పన్నుతోటి ఆపన్నుయొక్క రెండంతలు నూరు రూపాయలకు మించినయెడల వసూలుకాబడినపన్నుకు రెండింతలకు మించకూడదు.

ఉదాహరణము:—

(1) వసూలుకాబడినపన్ను 4 రూపాయీలుగా వున్నయెడల వసూలు కాబడినదైన 4 రూపాయీలున్ను + 100 రూపాయలకుమించక జరిమానాయున్ను,

(2) వసూలుకాబడినపన్ను 52 రూపాయలు అయినపక్షమున, వసూలు కాబడిన పై 52 రూపాయీలున్ను + దానికి రెండింతలు అయిన = 104 రూపాయీలకు మించని జరిమానాయున్ను.

ఈసెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 5 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 75 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావిన్ససు టెనెన్సిఆక్టుయొక్క 36 వ సెక్షనును అనుసరించియును వున్నది.

ఈసెక్షను భూస్వామికి రయితుకు అన్వయించుచున్నదిగాని మూడవ పార్టీలకు అన్వయించదు. (7 క. 382.,) అ. పీ. నో, 1884, పుట 356లో ఈసెక్షనుప్రకారములో పాయకారి రయితు భూస్వామిమీద దావా తెచ్చుటకు అవకాశములేదని తీర్పుచెప్పబడి వున్నది.

"నిర్బంధించి తీసుకోవడము" అనుటవలన వాస్తవ్యముగా బాకీగావుండు దానికంటె యెక్కువగా అధికారముతోగాని లేక ఖండితముగాగాని డిమాండుచేసి చెల్లించమని నిర్బంధించుట. 'చట్ట ప్రకారము జరుగ బడిన చర్యను అనుసరించి బాకీవుండు మొత్తమునకంటె హెచ్చు వసూలుచేసినపైకము నిర్బంధించి తీసుకోబడిన పైకముకాదు. భూస్వామియొక్క యేజంట్లు నిర్బంధించి తీసుకొన్నయెడల భూస్వామినిర్బంధించి తీసుకొనినటుల అర్థము.

"కలెక్టరుకు యెంతయుక్తమని తోచునో అనుటవలన పరిహారము యొక్క మొత్తమును తీర్పుయిచ్చుటలో కలెక్టరుకు స్వతంత్రమును ఇవ్వబడియున్నది. ఆమొత్తమును గాని లేదా నిర్బంధించి తీసుకొన బడిన మొత్తమును గాని కోర్టువారు యిచ్చుటకు బద్ధులుగా వుండవలయును.

ఈసెక్షను ప్రకారము కాలావధికి షెడ్యూలు యొక్క A భాగము నెం 15 రును చూడవలయును.

చట్ట ప్రకారము జరుగబడిన చర్యలో వసూలు చేయ వలయునని కాబడిన వుత్తరువు ప్రకారము వసూలు చేయడము "నిర్బంధించి తీసుకోవడము" కాదు.

సప్లైకాబడి బియ్యముయొక్క కరీదును పన్నునుండి తగ్గించవలెనని వొడంబడికె వున్నప్పుడు ఆ ప్రకారము మినహాయించక జమీన్‌దారు పూరాపన్నుకు దావా తెచ్చి పూరా పన్నును వసూలు చేసికొనినపుడు, ఈలాగు వసూలుచేయడము "నిర్బంధించి తీసుకోవడము" కాదని తీర్పు కాబడినది. (10 పి. ఠి. 203).

9 వ అధ్యాయము.

అధీనభూములను ఎట్లట్లను ఉపభాగములు చేయుటయు, ట్రాన్స్ఫరు చేయుటయు.

అధీనభూమిని తోడి భాగస్థులలోంగాని ఒక భాగమును ట్రాన్స్ఫరు చేసినవిూంద టంగాని భాగించుట.

145. రయితు తన యధీన భూమియొక్క ఒక భాగమును ట్రాన్స్ఫరు చేయునెడల లేక అధీనభూమి తోడిభాగస్థులకు భాగింపబడి యున్నయెడల, అధీన భూమియొక్క ఉపవిభాగమును ఆక్షేపించుటకు భూస్వామికి అర్హత లేదు. అయినను భాగములకు పన్నును భూస్వామి విభాగింపవలెను లేక అతని అనుమతిమీంద విభాగము చేయవలయును.

మఱియు, పొలమును నీరు పాఱని తరగతిలో చేర్చియున్నపుడు ప్రతి ఉపభాగమును విస్తీర్ణములో ఐయిదు ఎకరముల కంటె తక్కువ కాకుండను, నీరుపాఱు తరగతిలో లేక తోటక్రింద పొలమును చేర్చియున్నపుడు విస్తీర్ణములో ఒక ఎకరమునకంటె తక్కువ కాకుండను ఉండిననే తప్ప, రెవిన్యూ పొలముయొక్క లేక దాని భాగము యొక్క ఉపవిభాగమును ఒప్పుకొనుటకు ఏ భూస్వామిగాని బద్ధుండు కాండు.

(2) అట్టి విభాగము అన్యాయముగా ఉన్నపుడు గాని న్యాయ విరుద్ధమైనంత కాలము వఱకు ఆలస్యపఱుపం బడినప్పుడుగాని, కలెక్టరు,

రయితు దరఖాస్తు పెట్టుకొన్న మీాదట, న్యాయమైన విభాగము చేయవలయును, అట్టి విభాగమును ఒప్పుకొనుట అది సంబంధపడెడి మనుష్యులకు విధాయకమయి యుండును.

నోట్సు:—అధీనభూమియను మాటకర్థము		3 (3)	వ సెక్షనులో	యివ్వబడివున్నది
ఎస్టేట్లు	,,	3 (2)	,,	,,
భూస్వామి	,,	3 (5)	,,	,,
రెవిన్యూ పాలము	,,	3 (17)	,,	,,
రయితు	,,	3 (15)	,,	,,

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 88 వ సెక్షనును అనుసరించి వున్నది.

రయితు అతని పేరటవుండు అధీనభూమిని మరియొకరికి ట్రాన్సుఫరు చేసినను గాని లేదా జాయింటుగా భాగస్థులుగావుండు వారికి ట్రాన్సుఫరు చేసినను ఆలాటి (సబ్ డివిజన్) ఉపవిభాగమునకు భూస్వామి ఆక్షేపించ కూడదు. ఆలాగు సబ్ డివిజన్ చేయబడినపుడు అటు సబ్ డివిజన్ కాబడిన భూమియొక్క పన్నును భూస్వామి విభాగించ వలెను లేక అతని అనుమతి మీాద విభాగము చేయవలయును.

రెవిన్యూపాలము పూర్తిగా ట్రాన్సుఫరు కానపుడు, అనగా వొక రెవిన్యూ పాలము పైకి కొంత ప్రదేశము మాత్రము ట్రాన్సుఫరు కాబడు సందర్భములో ఆ రెవిన్యూ పాలమును విభజింపవచ్చును. అనగా దానిని సబ్ డివిజన్ చేయవచ్చును. ఇట్లు చేయుటకు కూడ వొక మితిని యేర్పాటు చేసినారు. ఆమితి యీాక్రింద వివరించిన ప్రకారము న్నది:—

మెరక (పుంజ, ఖుష్కీ) గావుండు నపుడు సబ్ డివిజన్ కాబడిన విస్తీర్ణము ప్రతి వుపభాగములోను అయిదు యెకరములకు తక్కువగా వుండకూడదు.

పల్లము (నంజ, తరి) గా వుండు నపుడు సబ్ డివిజన్ కాబడిన విస్తీర్ణము ప్రతి వుపభాగములోను వొక యెకరమునకు తక్కువగా వుండకూడదు.

ఈ రెండు మితులకు తక్కువగా వుండునెడల భూస్వామి యిష్టానుసారం ఒప్పుకొనవచ్చును, లేక నిరాకరించవచ్చును: ఒప్పుకోవలెనను నిర్బంధములేదు.

సబ్ డివిజన్ చేయుటలోగాని అందులయొక్క పన్నును విభజించుటలో గాని అన్యాయముగా వున్న యెడల గాని లేదా అనావశ్యముగా కాలయాపనము జరుగునెడలగాని న్యాయముగా విభాగము చేయుటకు రయితు కలెక్టరుకు దరఖాస్తు చేయవచ్చును. అందుమీాద కలెక్టరు సరియైనవిభాగము చేయవలయును. కలెక్టరు చేసిన విభాగము ప్రకారము వొప్పుకొనుటకు ఇరుపార్టీలు బద్ధులుగా వుంటారు.

సబ్ డివిజన్ లేక ట్రాన్సుఫరు చేసిన తేది లగాయతు మూడునెలల లోపల కలెక్టరుకు దరఖాస్తు చేయవలయును. కలెక్టరు వుత్తరువుపైన డిస్ట్రిక్టు కలెక్టరుకు అప్పీలుచేయవచ్చును. (షెడ్యూలు, B భాగము, నె 25 రు).

10 వ సెక్షనులో అన్నితరహా అనుభవపుహక్కులున్ను, విక్రయమువల్లగాని, దానము వల్లగాని లేదా యితరవిధమునగాని ట్రాన్సుఫరు చేయవచ్చునని తెలియపరచుచున్నది; ఈ సెక్షనైతేనో కొన్ని పరతులకు లోబడిన కేసులలోతప్ప తక్కిన కేసులలో "అధీనభూమి యొక్క ఉపరిభాగమును (సబ్ డివిజన్ను) ఆక్షేపించుటకు భూస్వామికి అర్హత లేదని" వున్నది. సబ్ డివిజన్ చేయడమువల్ల పన్ను విభజన భూస్వామి గాని లేదా అతని అనుమతి మీాదగాని జరుగవలయును. ఆలాగువిభజించుటకు ఆలశ్యముచేసినయెడల కలెక్టరు విభాగము చేయవలయును. ట్రాన్సుఫరు యొక్క నోటీసును 146 వ సెక్షను ప్రకారము భూస్వామికి యివ్వవలయును. ఆలాటి నోటీసును వ్రాతమూలముగా యిచ్చువరకు ట్రాన్సుఫరు చేయునతనుగాని, జాయింటుభాగస్థుడుగాని అతనురయితుగా వుండినపుడు అతనికివుండిన పూచీలు తప్పిపోచాలవు. (4 క. 346). ఒక అధీనభూమిలో రయితుకు ప్రత్యేకముగా భాగమువుండి ఆభాగమును మూడవ మనుష్యునకు ట్రాన్సుఫరు చేసి, భూస్వామికి నోటీసు మూలముగా తెలియ పరచిన యెడల, అధీన భూమి సబు డివిజన్ కాలేదు (33 క. 279). పై కేసులలో భూస్వామి ట్రాన్సుఫరు చేసినతని వద్దనుండి పన్నులో అతని భాగమును మాత్రము అనేక సంవత్సరములుగా పుచ్చుకొనుచుండెను. మూడవ మనుష్యునకు రయితుచేసిన ట్రాన్సుఫరు యొక్క న్యాయము విషయమై అతను (రయితు) వివాదపడుచుండినయెడల, మొదటిరయితును బద్ధున్నిగా చేయునటుల, ట్రాన్సుఫరు పొందినతని హక్కులను స్థిరపరచుకొను వరకు, అతని హక్కులను వొప్పుకొనకుండ వుండు నటుల చేయుటకు భూస్వామికి స్వతంత్రములేదు. (29 మ. 83).

భూస్వామికి సాధారణ రుసుములు చెల్లించువరకు ట్రాన్సుఫరు చెల్లదను వొక ఆచారమువుండు సంగతిలో 8 క. పి. నో 214., 8 క. పి. నో. 235 లలోని తీర్పులను చూడవలయును.

భూస్వామియొక్క అనుమతిలేనిదే రెవిన్యూ పాలములోని ఒక భాగమును ట్రాన్సుఫరుచేయుటను ఈ సెక్షనులోని షరా ఆటంకపరచుచున్నది. (26 క. 615). యావన్మంది భూస్వాములయొక్క అనుమతివుండవలయును. ఆలాటిఅనుమతి వ్రాతమూలముగా వుండనక్కరలేదుగాని ఆయా సందర్భములను అనుసరించి. అనగా, పూర్వపు పన్నులో భాగముగావుండు పన్నుకుమాత్రము ఆక్టులో నిర్ణయించిన నమూనా ప్రకారము రశీదులు యివ్వడము, యీాలాటి సందర్భమును అనుసరించి అనుమతి యిచ్చినట్టు వూహించ వచ్చును. (25 క. 531., 31 క. 1026., 8 పి. నో 235., 10 క. పి. నో. 216). రెవిన్యూ పాలములోని భాగమును ట్రాన్సుఫరుచేయు ఆచారము ఒకానొకచోట వుండుట ముఖ్యమైనదికాదు. (26 క. 615).

ఒక రెవిన్యూ పాలము యొక్క భాగమునుండి తొలగించిన కొందరు జాయింటు భూస్వాములమీాద ఆలాటి భాగమును ట్రాన్సుఫరు పొందినతను హక్కును ప్రకటిస్తూ స్వాధీనము కొరకు వ్యాజ్యము తెచ్చుటకు అవకాశములేదు గాని స్పెసిఫిక్ రిలీఫ్ ఆక్టుయొక్క 9 వ సెక్షనును అనుసరించి స్వాధీనము చేసుకొనుటకు వ్యాజ్యము తేవచ్చును. (26 క. 215).

ఒక రివిన్యూ పొలముపైకి కొంత భాగమును వుంచుకుంటూ, రయితు మరియొక భాగమును ట్రాన్సుఫరు చేయుటవల్లనే భూమిలోప్రవేశించుటకు భూస్వామికిహక్కు లేదు; గాని తనఅనుమతి లేనిదికాబడిన ట్రాన్సుఫరు ప్రకారము అమలుజరుపుటకు బద్ధుడు కానిని ప్రకటించుటకు వ్యాజ్యెము తేవచ్చును. (1 క. వీ. నో. 162). రివిన్యూపొలముపైకి కొంతభాగము మాత్రము ట్రాన్సుఫరు కాబడినయెడల, ట్రాన్సుఫరు పొందినతను జాయింటు భాగంతో పూర్తిపన్నుకు జవాబుదారుగా వుంటున్నాడు. (26 క. 103., 4 క. వీ. నో. 590).

పన్నును విభాగించుటలో అనుసరించ వలసిన నిబంధనలు 5 క. 902 ఫుల్ బెంచి కేసులో తీర్మానించబడివున్నది. బాకీవుండు మొత్తమునకున్ను ముందు చెల్లించవలసిన పన్నున్ను ఈలాటి విభజన చేయ వచ్చును. (27 క. 479). వేర్వేరు వారికి ట్రాన్సుఫరు కాబడిన స్వామ్యము యొక్క వేర్వేరు భాగములను ప్రస్తుతపు ఆస్తిని ఆధారము చేసుకొని కోర్టువారు విభాగించవలయును. (7 క. వీ. నో. 453). పన్నును విభజించుటకుగాను తేబడు దావాలో యావన్మంది భాగరులను పార్టీలనుగా చేయవలయును. (8 క. 277).

ట్రాన్సుఫరు ఆఫ్ ప్రాపర్టి ఆక్టుయొక్క 36 వ సెక్షనుపన్ను విభజన విషయమై వివరించుచున్నది. పన్నును సివిల్ కోర్టువారు పంచి పెట్టకూడదు. (189 వ సెక్షనును చూడవలయును. 29 అ. 66).

రయితుకు అతుకుబడి చేయబడిన అధీనభూమి ఒకటిగా వుండునటుల చూచు కొనుటకు భూస్వామికి హక్కు కలదు. అనగా, దానిని మిక్కిలి చిన్నభాగములుగా పంచిపెట్టకనున్ను, అంగుల పన్నును విభజించకుండ వుండునటుల అతను చేసి కొనవచ్చును. అని అతని యొక్క హక్కు. అటువిభాగించుటకు అతనికి కొంతమితిని చట్టములో యేర్పాటుచేసినారు ఆమితికి తక్కువకాకుండ వుండునెడల భూస్వామియొక్క అనుమతి మీదగాని లేదా అతనే గాని పన్నును విభాగించ వలయును.

స్వామ్యము యొక్క విభాగమునకు కారణముగా వుండు ట్రాన్సుఫరుకు సంబంధించిన పన్నును పుచ్చుకొనుటవలన జమీన్దారు దానిని వొప్పుకొని నటుల భావము. (14 వీ. రి. 211) వేర్వేరు లాట్లుగా ఒక స్వామ్యమును జమీన్దారుడే విక్రయించి, ప్రత్యేకమైన యిద్దరు కొనుక్కొని వారివద్ద వేర్వేరుగా పన్నును పుచ్చుకొనిన యెడల, ఈ విభాగమును వొప్పుకొను నటుల, అతనిని బద్ధున్నిగా చేయుటకు వ్రాతమూలమైన వొప్పుదల మరియొకటి అక్కరలేదు. (2 వీ. రి., ఆక్టు 10 రూలింగులు, 25).

ఈ సెక్షనులో వుదహరించబడిన అనుమతి యనునది యావన్మంది భూస్వాములదిగా వుండవలెను. భూస్వాముల పైకి కొందరి యొక్క వొప్పుదల మాత్రమే, అధీన భూమిలోని విభాగమును గాని అందుమీద చెల్లించతగిన పన్ను పంచిపెట్టడము విషయమై గాని చట్ట ప్రకారము సార్థకమైనట్టుగా చేయజాలదు.

షేర్లతబ్దీలు కూడ ట్రాన్సుఫరుగా భావము (6 అ. వీ. నో. 305).

రయితు వలన చేయంబడినట్టి గానిసివిల్ కోర్టు వారి డిక్రీని అమలుచేలా యించుటలో చేయంబడినట్టి గాని అధీన భూమి యొక్క ట్రాన్ స్ఫరును భూస్వామి అంగీకరింపవలయును.

146. (1) రయితు తనకార్యము చేతనేగాని లేకసదరు రయితునకు విరుద్ధముగా సివిల్ కోర్టువారు జారీచేసిన డిక్రీ లేక యుత్తరువు. మూలమునఁగాని లేక గవర్నమెంటు రెవిన్యూ బాకీకిఁగానైన లేక అట్టి బాకీవలె వసూలు చేయఁగల యేదేని డిమాండుకుఁగానైన విక్రయ మూలమునఁగాని, అధీన భూమినిగాని లేక దానిలోనే భాగమును గాని ట్రాన్స్ఫరు చేసినపుడెల్లను అట్టి ట్రాన్స్ఫరు 145 వ సెక్షను నిబంధనలకులోఁబడి ట్రాన్స్ఫరు చేయువాడును ట్రాన్స్ఫరుచేకొను వాఁడును భూస్వామికివ్రాతఁ రూపమయిననోటీసు ఇచ్చి తెలియఁజేసినయెడలను, లేక ట్రాన్స్ఫరును స్థాపించునట్టి సివిల్ కోర్టుడిక్రీయొక్క లేకఉత్తరువుయొక్క సర్టిఫైడ్ నకలు తెచ్చి చూపినయెడలను, లేక యే కోర్టు వారియొక్కగాని పబ్లిక్ ఆఫీసు యొక్కగాని ఉత్తరువు ననుసరించి విక్రయము మూలమున ట్రాన్స్ఫరు చేయఁబడు సంగతులలో, విక్రయపు సర్టిఫికేటును లేక సర్టిఫై చేయఁబడిన దాని నకలును హాజరుపఱిచిన మీఁదటను, భూస్వామి అంగీకరింప వలయును.

(2) ఆయా సంగతికి తగినట్లు ట్రాన్స్ఫరు చేయు వాఁడును ట్రాన్స్ఫరుచే కొనువాఁడును లేక తోడిభాగస్థులును వ్రాఁతమూలముగా నోటీసు ఇచ్చినమీఁదట, భూస్వామి నోటీసు ఇచ్చిన సంవత్సరమునకు సన్నిహితముగా వెంబడివచ్చు రెవిన్యూ సంవత్సరము నుండి, ఉపభాగములను అధీన మందుఁ గలవారితో ప్రత్యేకమైన ఒడంబడికలు చేసికొనవచ్చును.

నోట్సు:—రయితు అనుమాటకర్థము	3 (15) వ సెక్షనులో యివ్వబడివున్నది.		
బాకీ	,,	60	,,
అధీనభూమి	,,	3 (3)	,,
భూస్వామి	,,	3 (5)	,,
రెవిన్యూ సంవత్సరము		3 (14).	,,

"వ్రాతరూపమయిన నోటీసు" ను యేప్రకారము తెలియపరచ వలశినంగుకు 147 వ సెక్షను యొక్క (2) సబ్ సెక్షనును చూడవలయును.

ఈ సెక్షను యీదిగువ వుదహరించిన ట్రాన్సుఫరు కేసులకు అన్వయించు చున్నది.

(1) రయితుయొక్క కార్యమువలననే చేయబడిన ట్రాన్సుఫరు. (2) సివిల్ కోర్టు వారివలన రయితుమీద కాబడిన డిక్రిలేక వుత్తరువు మూలమునఅములువల్ల జరిగిన ట్రాన్సుఫరు. (3) గవర్నమెంటు రెవిన్యూ బాకీకిగాని లేక అట్టిబాకీవలె వసూలు చేయగల యేదేని డిమాండును అనుసరించిన విక్రయము వల్లనయిన ట్రాన్సుఫర్లు.

ఈ మూడు కేసులలో యేలాగున ట్రాన్సుఫరు కోరవలశినది యీక్రింద వివరించడమైనది:

మొదటి కేసులో—ట్రాన్సుఫరు చేయువాడున్ను, ట్రాన్సుఫరుచే కొను వాడున్ను భూస్వామికి వ్రాతమూలకమైన నోటీసును యిచ్చి తెలియ చేయవలయును.

రెండవ కేసులో—ట్రాన్సుఫరును స్థాపించునట్టి సివిల్ కోర్టు డిక్రీయొక్క లేక వుత్తరువు యొక్క సర్టిఫైడు (యదార్థ పరచబడిన) నకలును ట్రాన్సుఫరు పొందువాడు తెచ్చి చూపవలయును.

మూడవ కేసులో—అనగా ఏకోర్టువారి యొక్కగాని పబ్లీకు ఆఫీసరు యొక్కగాని వుత్తరువును అనుసరించి విక్రయము మూలమున ట్రాన్సుఫరు చేయబడు సంగతులలో, విక్రయపు సర్టిఫికేటును లేక సర్టిఫైచేయబడిన యాదార్థపరచ బడిన దానినకలును ట్రాన్సుఫరు పొందువాడు తెచ్చి చూపవలయును. ఈ ట్రాన్సుఫరు చేయవలయునని కోరినప్పుడు అటు కోరిన మరు రివిన్యూ సంవత్సరమునుండి ట్రాన్సుఫరును అమల్లోకి తేవలయును. ట్రాన్సుఫరు ప్రకారము ప్రత్యేకము పట్టాలు ముచ్చిలికాలు పుచ్చుకొనవలయును.

111 వ సెక్షను ప్రకారము రయితు యొక్క అధీన భూమిని విక్రయించడము వలన కాబడిన ట్రాన్సుఫర్లకు యిది అన్వయించదు; కలెక్టరువారిచే కాబడిన పన్ను బాకీకి గాను కాబడిన డిక్రి అములను అనుసరించిన విక్రయమునకు అన్వయించదు. ట్రాన్సుఫరునోటీసు భూస్వామికి యిచ్చిన పిమ్మట భూస్వామి పన్నుకు దావా తెచ్చిన యెడల, అతను ట్రాన్సుఫరు చేయునతని మీదను, ట్రాన్సుఫరు పొందునతని మీదను దావా తేవలయును. (11 క. వీ. నో. 219).

147. (1) 146 వ సెక్షను ననుసరించి నోటీసు నిచ్చుటకు ముందు గాని 146 వ సెక్షను ననుసరించి డిక్రీ లేక ఉత్తరువు యొక్క అట్టి నకలు లేక విక్రయపు సర్టిఫికేటు హాజరు పర్చుటకు ముందుగాని ఈ యాక్టు ననుసరించి ట్రాన్సుఫరు చేయువానికిఁగాని తోడి భాగస్థులకుఁగాని విరుద్ధముగా ఆరంభింపఁబడిన లేక జరుపఁబడిన అన్ని కార్యములును, చర్యలును, అట్టి కార్యములు చర్యలు బాకీచెల్లింపవలసి యుండు భూమితోను, దానిమీఁద పెరుగు పైరుతోను, దానినుండి సేకరింపఁబడిన ఫలితముతోను, సంబంధించు నంతవఱకు లేక సంబంధించుటకు ఉద్దేశించి యుండు నంతవఱకు, సదరు ట్రాన్సుఫరు చేకొనువాని విషయములో, లేక తోడిభాగస్థుని విషయములో వానికి విరుద్ధముగా అట్టి కార్యములు చర్యలు ఆరంభింపఁబడి లేక జరుపఁబడి, అతఁడు తప్పిపోయిన వాఁడయియుండిన నట్లో అట్లే చెల్లుబడి కలిగి ప్రయోజనకరముగ నుండును.

నోటీసు నిచ్చుటకు ముందు ట్రాన్‌స్ఫరు చేసిన వానికిఁ గాని తోడిభాగస్థునికి గానివిరుద్ధముగా జరుపఁబడు చర్యలు ట్రాన్‌స్ఫరుచేకొనువానికి లేక తోడి భాగస్థునికి విరుద్ధముగా చెల్లుబడికలిగి ప్రయోజనకరముగ నుండవలయును.

(2) 146 వ సెక్షను ప్రకారము ఇయ్యవలసి యుండు నోటీసు 78 వ సెక్షను (2) వ సబ్ సెక్షనుచే నిబంధించి యుండు విధమున అందఁజేయ వలయును.

(3) పైని చెప్పినట్లుగా వ్రాఁతమూలముగా నోటీసు ఇచ్చునంతవఱకు ట్రాన్స్ఫరు లేక విభాగము అయిన కారణము మాత్రముననే, ట్రాన్స్ఫరు చేసినవాఁడు లేక తోడి భాగస్థుఁడు తాను రయితగుట వలన తనకుఁగల పూచీలలో దేనినుండి యయినను విడుదల పొందఁడు.

నోటు:—"చర్యలు" అనుమాటను గురించి [illegible] ను 26 మ. 589 ఫుల్ బెంచి తీర్పును చూడవలయును. ట్రాన్సుఫరు, బినామి ([illegible])గా వుండునెడల ట్రాన్సుఫరు చేసినతను పన్నుకు పూచిదారుగా వున్నాడు. (33 క. 5[illegible]).

ఈ సెక్షనువల్ల ట్రాన్సుఫరు చేయువానికిగాని జాయింటు భాగరికి గాని యెన్ని బాధ్యతలు వుండెనో అవి అన్నియును ట్రాన్సుఫరుద్వారా పొందినతనికి లభించును. ట్రాన్సుఫరు దారుకు యెన్ని పూచీలు గలవో ఆలాటి వన్నిటికి ట్రాన్సుఫరు పొందిన వాడు లోబడి వుండవలయును. కాబట్టి ట్రాన్సుఫరు జేయు రయితు అటు చేయుట వలన తాను యేమైనను తప్పించుకోవలె ననుకొనినయెడల ఆలాగు జరుగ నేరదు.

ట్రాన్సుఫరు చేయు రయితుకు గాని, జాయింటు భాగరికి గాని వారలలో వారలు ట్రాన్సుఫరు జరిగించుకొనినప్పుడు అన్యులు పట్టాదారుగా వుండు రయితు యొక్క పూచి (జవాబుదారి) వాస్తవ్యముగా నోటీసు యిచ్చువరకు తప్పి పోవాలదు. ట్రాన్సుఫరు అమలు జరుపుటకు భూస్వామికి రయితు నోటీసు యివ్వవలసినది చాలాముఖ్యమయిన అంశము.

148. ఏభూస్వామియైన తన యెస్టేటు లేక భూమి యావత్తునుగాని దానిలో నొకభాగమునుగాని ట్రాన్స్ఫరు చేయునెడల, లేక యే యెస్టేటుగాని లేక భూమిగాని తోడిభాగస్థులకు భాగింపఁబడినయెడల, భూస్వామియు ఆయాసంగతికి తగినట్లు ట్రాన్స్ఫరు చేకొనువాఁడును లేక తోడిభాగస్థుఁడును డిస్ట్రిక్టు గెజెటులో ప్రకటన చేయుటచేతను, లోకల్ గవర్నమెంటువారు విధిమూలముగ ఉత్తరువు చేయునట్టి మఱియొక విధముగాను, ఆయాసంగతికి తగినట్లు ట్రాన్స్ఫరు చేయఁబడిన లేక భాగింపఁబడినభూమిని అనుభవించుచుండెడి రైతులకు అట్టి ట్రాన్స్ఫరునుగుఱించి లేక విభాగమునుగుఱించి నోటీసు ఇయ్యవలయును, మఱియు అట్టి నోటీసు ఇయ్యఁబడిననే తప్ప, మఱి యియ్యఁబడువఱకును, ఏ రైతుగాని ఆ ట్రాన్

భూస్వామియును ట్రాన్‌స్ఫరుచేకొనువాఁడును లేక తోడిభాగస్థుఁడును ట్రాన్స్ఫరును లేక విభాగమునుగుఱించి నోటీసుఇచ్చుట.

స్ఫరును లేక విభాగము జరిగిన తర్వాత ఏర్పడినట్టియు, అట్టి ట్రాన్స్ఫరును లేక విభాగమును గుఱించిన నోటీసు రయితుకు ఇయ్యఁబడక ముందు భూస్వామికి చెల్లింపఁబడినట్టియు, ఏదయిన పన్నును గుఱించి ట్రాన్స్ఫరు చేకొన్నవానికి లేక తోడిభాగస్థునికి పూఁచీదారుఁడు కానేరఁడు; మఱియు అట్టి నోటీసు ఇయ్యఁబడని రైతులలో ఎవరైన భూస్వామిమీఁద జరిపిన యావత్తు చర్యలును, అవి ట్రాన్స్ఫరు చేకొన్నవానిమీఁదనే లేక తోడి భాగస్థునిమీఁదనే మొదట జరపఁబడినయెడల నెట్లో అట్లే వానియెడల సప్రయోజనముగాను నిర్బంధముగాను వర్తించును.

నోట్సు:—భూస్వామి యనుమాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది.
ఎస్టేటు ,, 3 (2) ,,
రయితు ,, 3 (15) ,,
పన్ను ,, 3 (11) ,,

బెంగాళ టెనెన్సి ఆక్టుయొక్క 72 వ సెక్షనుతోను, ట్రాన్స్ఫరు ఆవ్ ప్రాపర్టి ఆక్టుయొక్క 50, 109 సెక్షనులతోటి సంప్రతించ వలయును.

నోటీసు యిచ్చినతర్వాత పన్ను చెల్లించి వుండినయెడల ట్రాన్సుఫరు పొందినతనికి రయితు జవాబుదారుడుగా వున్నాడు. (25 క. 324, 330).

ట్రాన్సుఫరు కాబడిన భాధ్యత భాగరయిన భూస్వామిదిగా వుండినపుడు యేమిభాధ లేదు. (25 క. 324). భాగరు భూస్వాములపైకి ఒకరి భాధ్యత మాత్రమే ట్రాన్సుఫరు చేసినయెడల 7 క. 150 లోని తీర్పును అనుసరించివుండవలయును, బాకీపడుటకు పూర్వము మంచివుద్దేశ్యముతోటి భూస్వామికిపన్ను చెల్లించబడినయెడల ట్రాన్సుఫరుపొంది నతను ట్రాన్సుఫరుచేసి నతనివద్ద వసూలుచేసుకొనవచ్చును. (12 క. 55).

145, 146, 147 సెక్షనులలో రయితు ఆధీనభూమిలోని భాగమును యితరులకుట్రాన్సుఫరుచేయువిషయమైన నిబంధనలు వున్నవి. 148వ సెక్షనులో భూస్వామియొక్కయెస్టేటు లోని భాగమును ట్రాన్సుఫరుచేయువిషయమైన, విభజించువిషయమైన నిబంధనలువున్నవి.

భూస్వామి యెస్టేటునుపూరాగాగాని లేక అందులో కొంతభాగమునుగాని యితరులకుగాని, భాగర్లకుగాని ట్రాన్సుఫరు చేయునపుడుగాని లేదా పంచిపెట్టవలసివచ్చినపుడుగాని (1) డిస్ట్రిక్టుగజట్ లోను, (2) లోకల్ గవర్నమెంటువారి విధించుయితరవిధమునను ఈ ట్రాన్సుఫరు నుగురించి ప్రకటించవలయును.

అటుప్రకటింపువరకు మొదటిభూస్వామికే ట్రాన్సుఫరుకాబడిన భూమియొక్క రయితులు పన్నును చెల్లించవలయును.

నోటీసుయిచ్చుటకు పూర్వము నోటీసుదాఖలా భూముల రయితులకు భూస్వాకియేయే వొడంబడికెలు షరతులువుండెనోవాటికిట్రాన్సుఫరుపొందినతనుబద్ధుడుగా వుంటున్నాడు

10 వ అధ్యాయము.

వదలుకొనుటయు, (ఇజెక్ట్ మెంటు) వెడలఁగొట్టుటయు.

149. (1) ఒకనిర్ణయమయిన కాలమువఱకుఒకకౌలుచేగాని లేకఒక వ్రాఁతమూలమైన యితరఒడంబడికచేఁగాని బద్ధుఁడై యుండునట్టి పాత బంజరు గల రయితు కాకుండ యితరప్రతి రయితును ఏ రెవిన్యూ సంవత్సరాంత మునుండి యయినను అములులోకి వచ్చునట్లుగా తన యధీన భూమినిగాని లేక ఒకరెవిన్యూ పొలమునకు తక్కువ కాకుండ అందలి యే భాగమునైనఁగాని వదలుకొనవచ్చును. అయినను, వదలుకోఁబడిన భాగము ప్రవేశింపఁగూడి నదిగా నుండవలయును. మఱియును, నిలిపిపెట్టుకోఁబడిన భాగముమీఁద పన్ను పంపకమును, రయితు మనవిచేసికొనినమీఁదట కలెక్టరుచే విమర్శనకు లోఁబడి, భూస్వామి చేయవలెను. నిలిపి పెట్టుకోఁబడినభాగము క్రొత్తయధీనభూమిగా ఎన్నఁబడి వదలుకొనుటకు నోటీసు ఇచ్చిన సంవత్సరమునకు సన్నిహితముగా నుండు వెనుకటి సంవత్సరమునకు ఆయధీనభూమి విషయమై క్రొత్త పట్టా ముచ్చిలికాలు మార్చుకొనవలయును.

రయితుఆధీన భూమినివదలు కొనుట.

(2) తన యధీనభూమినిగాని తన యధీనభూమియొక్క భాగమునుగాని అట్లువదలుకొనునట్టి రయితు, కలెక్టరునెదుట భూస్వామివ్యాజ్యము తెచ్చినమీఁదట వదలుకొను విషయమయి తనతాత్పర్యమ్మును గుఱించి నోటీసును ఏప్రిల్ నెల 1 టి తేదిని లేక అంతకు ముందుగా భూస్వామికి ఇచ్చిననే తప్ప, వదలుకొను తేదికి తర్వాతనే వచ్చు రెవిన్యూ సంవత్సరమునకు ఆ యధీనభూమి మీఁది లేక అందలిభాగముమీఁది యే పన్నునష్టినయినను భూస్వామికి కట్టియిచ్చుటకు సదరురయితు జవాబుదారుఁడై యుండును.

నోట్సు:—పాతబంజరు అనుమాటకర్థము 3 (7) సెక్షనును చూడవలయును.
రయితు ,, 3 (15) ,, ,,
రెవిన్యూ సంవత్సరము 3 (14) ,, ,,
అధీనభూమి ,, 3 (3) ,, ,,.
రెవిన్యూ పొలము ,, 3 (12) ,, ,,
భూస్వామి ,, 3 (5) ,, ,,

ఈ సెక్షను రద్దుకాబడిన 1865 వ సంవత్సరపు 8 వ ఆక్టుయొక్క 12 వ సెక్షనును అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 86 వ సెక్షనును అనుసరించు యును, నార్త్ వెస్టుప్రావెన్సెసు ఆక్టుయొక్క 83 వ సెక్షనును అనుసరించియును వున్నది.

153 వ సెక్షను అనుభవపు హక్కులేని రయితును వెడలగొట్టుట విషయమై వున్నది.

రెవిన్యూపాలముకు తక్కువకాని అధీనభూమిని గాని అందులో యేభాగము నైనను విడుదలచేయవచ్చును. నిర్దేశించ బడనటు వంటిన్ని గుర్తించుటకు అనుకూలము లేనటువంటి అధీన భూమిలోని భాగముల విడుదలలు చెల్ల తగినవి కాదని తీర్పు చెప్పబడినది. (14 మ. లా. జ. రి. 102).

ఈ సెక్షను నిబంధనల ప్రకారము వదలివేయుహక్కును కంట్రాక్టువలన తీసివేయ బడదని 187 (f) లో నిర్ణయించబడివున్నది. ఎప్పుడును విడుదలచేయకూడదను వొడంబడికె చెల్లదు. (9 పీ. రి. 89).

ఒక నిర్ణయ కాలము వరకు కౌలువలన గాని లేదా యితర వొడంబడికె వలన గాని బద్ధుడుగా వుండురయితు బెంగాల్ టెనెన్సి ఆక్టుప్రకారమున్ను, నార్త్ వెస్టు ప్రావెన్సెసు టెనెన్సి ఆక్టు ప్రకారమున్ను అతని అధీనభూమిని విడుదల చేయకూడదు. 52 వ సెక్షనులో పట్టాలు ముచ్చిలికాలు ఒక రెవిన్యూ సంవత్సరమునకంటె హెచ్చుగామార్చుకొన వచ్చునని నిబంధన వుండినప్పటికి, ఈ సెక్షనులో అలాటి వాయిదా అయి పోవువరకు విడుదల యివ్వ కూడదని నిషేధించలేదు. టెనెన్సిఅమల్లో వుండునపుడు అతనిఅధీనభూమిని రయితు విడుదల చేయకూడదనునది చట్టముయొక్క సాధారణనిబంధనగా వున్నది. (5. పీ రి ఆక్టు X రూలింగులు, పుట 81).

విడుదలచేయు హక్కు రయితుకు యివ్వబడినది. ఒక జాయింటు రయితు యిచ్చిన విడుదల మరియొకరయితును బద్ధున్నిగాచేయునా అనువిషయము కొంచము చిక్కుగావున్నది. జాయింటు కుటుంబముయొక్క మేనేజరు (కర్త) వలన యివ్వబడిన విడుదలతక్కిన మెంబర్లను బద్ధులనుచేయదని 9 పీ. రి. 2 6 తీర్పు చెప్పబడివున్నది. మరియు విడుదల యిచ్చుకాలమపుడు అధీనభూమిని స్వాధీనమును గలిగిన, యింకను స్వాధీనమునకు హక్కుగల, యితర జాయింటు భాగర్లయొక్క హక్కును జాయింటు భాగర్లలో వొకడు విడుదల చేయుటవలననే పోగొట్టచాలడు. (5 అ. 103., 8 క. వీ. నో. 315).

ఈ సెక్షనులో వుదహరించిన ప్రకారముమాత్రమే విడుదల యివ్వవచ్చును. ఈప్రకారము చేయువరకు అతను రయితు గానే వుంటున్నాడు. అలాటి అతనికి పట్టా టెండరు చేయుట సరియైనదేను. (16 మ. లా. జ. రి. 57).

అధీనభూమిని విడుదల చేయు రయితు కాలీచేసి భూస్వామి స్వాధీనమును చేయవలసినది విధిగావున్నది. అలాగు చేయనంతట టెనెన్సియింకను జరుగబడదు. (22 బో. 348). పన్నును చెల్లించక పోవుటవలననే స్వామ్యము (టెనెన్సి) ను నిలుపుదల చేసినట్టు కాదు,

లేదా స్వామ్యమునువదలుకొని నట్టు యెంచకూడదు. (14 క. 471) నదియొక్క కార్యముల వల్ల కొందరు రయితులయొక్క భూములకు ముంపు కలిగినపుడు, అలాటిముంపు కాలములో వారులు పన్నును చెల్లించక నిలిపి భూములను విడుదల చేయుటకువారికి వుండు అభిప్రాయమును వారు బహిరంగముగా తెలియపరచక వుండుటయేగాక నది యొక్క మార్గము మారినపుడు ముంపు అయివుండి యిపుడు ముంపునుండి తప్పిన భూములకుతగాయిదా చేసినపుడు విడుదల కాలేదని తీర్పు చెప్పబడెను. (18 అ. 290)

వాచాగా విడుదల చేసి, అనేక సంవత్సరములు భూమిని వదలివేయుట వలన, అట్టి విడుదల వ్యర్థమైనదిగావుండదు. (13 మ. 124).

విడుదల చేయబడిన తారీఖుకు తర్వాతవచ్చు రెవిన్యూ సంవత్సరమునకు అధీనభూమి మీదిపన్నును రయితుతప్పించు కొనవలయునని వుద్దేశించినయెడల, అతనువిడుదలనుగురించిన నోటీసును భూస్వామికి యివ్వవలయునని రెండవ సబ్ సెక్షనులో చెప్పబడి వున్నది. అలాటి నోటీసు యేప్రల్ నెల 1 దిన గాని అంతకు ముందుగా గాని యివ్వవలయును. దీనిని భూస్వామి పుచ్చుకొనుటకు తిరుగబాటు చేసినయెడల, దానిని భూస్వామికి అందపగచ గలందులకు 150 వ సెక్షను ననుసరించి రెవిన్యూ ఆఫీసరుకు దరఖాస్తు చేయ వచ్చును. ఈ సెక్షనులో ఈ విడుదల వ్రాతమూలముగా వుండవలయునని నిర్దేశింపబడలేదు, గాని 150 వ సెక్షనుయొక్క మాటలవలన ఈ నోటీసు వ్రాతమూలముగా వుండవలసినట్టు యెంచనగును. రద్దుకాబడినమదరాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 12 వ సెక్షనులో విడుదల "వ్రాతమూలముగా వుండి సాక్షుల యెదుట రయితులు సంతకమును చేయవలయునని" వున్నది. నార్త్ వెస్టుప్రావెన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 83 వ సెక్షనులో కూడ ఈలాటి నోటీసు వ్రాత మూలముగా వుండవలయునని వున్నది. బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 86 వ సెక్షనులో ఈ విషయమై యేమియును చెప్పలేదు. 5 క. వీ. నో. 351 లో చెప్పబడిన తీర్పులో ఈలాటి నోటీసు వ్రాత మూలముగా వుండ నక్కరలేదని చెప్పబడినది.

విడుదలను గురించినదస్తావేజును రెజిష్టరుచేయుట జరూరులేదు. (7మ.లా.జ. రి,29).

రయితు తాను వుద్దేశించిన విడుదల తోటి చట్టప్రకారము కావలసిన చర్యను జరుపుటకు ప్రయత్నించినట్టు కనిపించినయెడల, అలాగుచేసినను అతను భూమిని స్వాధీనములోనే వుంచుకొన్నాడని భూస్వామి రుజువు పరచ వలయును. (8 పీ. రి. 221). భూమిని భూస్వామిని యితరులకు అమరకము చేసినపుడు, ఈలాగు చేయుటవల్ల రయితు భూమినివిడుదల చేయుటకు వుండు వుద్దేశ్యము భూస్వామికి తెలిసినటుల సాక్ష్యముగా యేర్పడు తున్నది. (11 పీ. రి. 53).

భూమి వదలి వేయబడిన సంవత్సర మునకు వెంబడి వచ్చు రెవిన్యూ సంవత్సరము ప్రారంభము లగాయతు ఆరునెలల లోపల అధీనభూమిని వదలివేయ బడినపుడు పన్నునష్టికి గాను వ్యాజ్యమును కలెక్టరు వద్ద తేవలయును. (షెడ్యూలు, A భాగము, నె 16 రు). కలెక్టరు యొక్క తీర్పుమీద డిస్ట్రిక్టు జడ్జికి అప్పీలు చేయవలయును.

ఒక నిర్ణయ కాలమువరకు కౌలును పొందినతను భూస్వామి విడుదలను వొప్పిన యెడలనే తప్ప అతనికాలము పూర్తి అవువరకు అతని అధీనభూమిని విడుదల చేయకూడదు. ఆలాటి నిర్ణయ కాలము అయిన పిమ్మట యేలాటి నోటీసు యివ్వనిదే (7 బెం. లా. రి. 11., 15 వీ. రి. 454) ఒడంబడికె ననుసరించి భూమినివిడుదల చేయవచ్చును. లేక కొత్తవొడంబడికె ప్రకారము వ్యవసాయము చేయను వచ్చును. ఎప్పుడును విడుదల చేయ కూడదను వొడంబడికె, ఒకనిర్ణయమైన కాలమువరకు వుండు ఒడంబడికెవంటిది కాదు; గనుక ఆలాటి (ఎప్పుడేగాని విడుదల చేయకూడదను) వొడంబడికె విడుదల యిచ్చుటలో ఆటంకపరుచదు.

ఈ యాక్టు ప్రకారము అధీన భూమిలోని రెవిన్యూ పొలమునకు తక్కువ కాకుండ వుండు వొకభాగమును వదలు కొనవచ్చునని వున్నది. రివిన్యూ పొలము చాలా వైశాల్యము కలదిగా వుండునెడల అందులో కొంతభాగమును మాత్రము విడుదల చేయువలసిన యెడల సబ్ డివిజన్ జేయుటకు నిబంధనలను ఈ యాక్టులో చెప్పలేదు. ఈలాటి సందర్భములో వొక వుపాయము వున్నది. 145 వ సెక్షను ప్రకారము ఒక రెవిన్యూ పొలముకు తక్కువగా వుండగాని లేక ఆలాటి పొలము సబ్ డివిజన్ చేయువలసి వచ్చినపుడు నీరుపారని (మెరక పుంజగానుండు) సందర్భములో ప్రతి సబ్ డివిజన్ అయిదు యెకరములకు గాని, నీరుపారు (పల్లము, నంజగానుండు) సందర్భములోను తోటగా నుండు నపుడును ప్రతిసబ్ డివిజన్ వొక యెకరముకు తక్కువ గాకుండను సబ్ డివిజన్ చేయ వలయునని వున్నది. ఆలాగున సబ్ డివిజన్ చేయుటలోనే ఆలాటి అంతర్భాగములు ప్రత్యేక రెవిన్యూ పొలములవుచున్నది. అప్పుడు విడుదల యివ్వవచ్చును.

రయితు పన్నును చెల్లించడపు పూచీని తప్పించుకొనవలయునని వుద్దేశించిన యెడల ఆలాటి వుద్దేశ్యమును నోటీసు మూలముగా యేప్రెల్ నెల 1 దెనగాని అంతకు ముందుగాగాని భూస్వామికి తెలియపరచ వలయును. ఈలాగువిడుదల చేయబడిన భూమి యితర రయితులు ప్రవేశించుటకు అనుకూలముగా వుండవలయును. అనగా, చుట్టు రయితు తన భూములను వుంచుకొని మధ్యవుండు భూమికి విడుదల యివ్వకూడదు.

అటు విడుదల చేయబడిన భూమిమీదపన్నును భూస్వామి పంపకము చేయవలయును. ఆపన్ను విషయమై రయితుయొక్క తగాయిదా వున్నయెడల రయితు దరఖాస్తు చేసినయెడల కలెక్టరు విమర్శించ వచ్చును. రాబోవు రెవిన్యూ సంవత్సరమునకు ముందుండు యేప్రల్ నెల 1 దికి ముందుగా ఈలాగు నోటీసును యివ్వవలయును. అటు యివ్వనంతట పన్నునష్టి విషయమై భూస్వామివల్ల తేబడు వ్యాజ్యమునకు రయితు జవాబు చెప్పవలయును.

"ఒక నిర్ణయమైన కాలమువరకు ఒకకౌలుచేగాని లేక వ్రాతమూలమైన యితర వొడంబడికచేగాని బద్ధుడైయుండునట్టి పాతబంజరుగల రయితుగాకుండ యితర ప్రతిరయితు ఏసంవత్సరాంతమునుండియయినను అములులోకి వచ్చునట్లుగా తనయధీనభూమినిగాని లేక వొకరెవిన్యూపొలమునకు తక్కువగాకుండ అందలి యేభాగమునైనను గాని వదలుకొనవచ్చును" అని యాక్టులోవున్నది. ఈఅధికారమును కరారువల్ల తీసివేయరు. ఆఅధికారము ఈసెక్షనులోనుండు షరతులకులోబడి అమలుజరుపవచ్చును.

ఒకనిర్ణయకాలమువరకు స్వామ్యమువుండునెడల అది అమల్లోనుండు కాలములో రయితు అధీన భూమికి విడుదలయివ్వకూడదు. విడుదల చేయునివ్వకుండవుండుహక్కును అడ్డుచేయగలంగులకు స్వామ్యము ఒకనిర్ణయమైనకాలమువకే వుండవలయును.

రయితు తానున్ను తన ప్రతినిధులున్ను శాశ్వితముగా భూమిని అనుభవించుతామని యిచ్చినవొడంబడికె చెల్లదు.

1870 సం॥ VIIవ కోర్టుఫీజు ఆక్టుయొక్క, 19 వ సెక్షను యొక్క 125 క్లాజుననుసరించి విడుదల నోటీసుల విషయమైన దరఖాస్తులకు స్టాంపు అంటించినక్కరలేదు.

విడుదల నోటీసును భూస్వామిపుచ్చుకోనంతట ఆలాటినోటీసును రివిన్యూ ఆఫీసరును దానిని జారీ చేయునిమిత్తము రయితు దరఖాస్తు చేయవలయును. అంగులఖర్చులను విడుదల రయితు భరించవలయునని 150 వ సెక్షనులోవున్నది. ఈలాగు రివిన్యూ ఆఫీసరువద్ద దరఖాస్తు చేయుటకు పూర్వము భూస్వామికి రయితు విడుదల నోటీసును యిచ్చివుండవలయును. భూస్వామిదానిని పుచ్చుకొనక నిరాకరించివుండవలయును. ఈసంగతులు ఆదరఖాస్తులో వ్యక్తపరచవలయును. మొదట భూస్వామికి నోటీసుయివ్వక రివిన్యూ ఆఫీసరు ద్వారా యివ్వబడిన నోటీసు చెల్లతగ్గదికాదు. ఆలాటినోటీసు రయితును రక్షించదు. అతనుపన్ను చెల్లించవలసినవాడుగా వుంటున్నాడు. (2 అ. లా. జ. 665., 25 అ. వీ. నో. 201)

క్రమమైన నోటీసుయొక్క ఫలితమేమనగా విడుదలయిచ్చిన తారీఖులగాయతు పన్ను చెల్లించడపు జవాబుదారిని తప్పించుకొనుటయే.

పన్ను చెల్లించకపోవుటవల్ల విడుదలచేశినట్టుకాదు. (ఇ. లా. రి. అ 290)

187 వ సెక్షనుయొక్క (1) సబ్ సెక్షను (f) క్లాజులో "149 వ సెక్షను ననుసరించి తనయొక్క అధీనభూమిని వదలుకొనుటకు అనుభవపుహక్కుగల రైతుకుండేటి హక్కును తీసివేయరు" అనివున్నది.

మైనరు రయితు అతని అనుకూలమునిమిత్తము అతని అధీనభూమినివిడుదలచేయుటకు తగినవాడుగావుంటున్నాడు. మైనర్లు చేసినవొడంబడికెలు పూర్తిగాచెల్లకపోవాలదు. వారి యిష్టమును అనుసరించి చెల్లును. మైనరుకు అనుకూలముగా కౌలువుండునెడల దానిని అతను తోసివేయచాలడు. మైనరు రయితు తరుపున అతని సంరక్షణకర్తవల్లగాని లేక అతని ఆప్తస్నేహితునివల్లగాని యివ్వబడినవిడుదల, ఆలాటివిడుదల మోసమైనట్టుగాని, సమ్మొకట్టువల్ల యివ్వబడినట్టు కాని వాదింపబడువరకు, చెల్లును.

మైనరు చేయకూడనటువంటి పనిని చేయవలయునని మరియొకొనికి అతను అధికారమివ్వకూడదు. (5. వీ. రి. 2)

నోటీసు యేలాటిదైనది తెలిసికొనతగినదిగావున్నది. అదికొన్ని సంగతులలోను. విషయములలోను చట్టములోను చిక్కుపడుటకు కారణమవుతున్నది. నోటీసు వాస్తవ్యముగా

గాని లేదా స్థిరముగాగాని, లేదా వూహించతగినదిగాగాని లేదా నిర్ణించునట్టిదిగాగాని వుండవచ్చును. ఒకమనుష్యుని యెరుకకు ఒక విషయము తెలిసినపుడు అదివాస్తవ్యమైన నోటీసు; ఎరుకకు తెచ్చినట్టువుండు ఎదురువాదము చేయుటకు అనుకూలములేని వూహానుబట్టి కోర్టువారివల్ల యివ్వబడిన ఎరుక'' గొనునది నిర్ణించిన నోటీసు. ఈయాక్టులో ''నోటీసు'' అనుపదముకు అర్థమును యివ్వలేదు.

ఈ సెక్షను ప్రకారము రయితు భూస్వామికి వ్రాత మూలమైన నోటీసు జారీచేయుచేడల, అలాటి నోటీసు భూస్వామికిసరిగా జారీఅయినదా అను అంశమునుకనిపెట్టుటకు అతను బద్ధుడుగా వుంటున్నాడు. ఈ సెక్షనులో నోటీసు యొక్క నమూనాలున్ను అవి యేలాగున జారీ కావలసినదిన్ని వివరించి వుండలేదు. నోటీసు క్రమముగా జారీ అయినదా లేదా అను విషయములోనున్న నోటీసు యేలాగున జారీ అయితే క్రమమైనది. చెల్లతగినది అనువిషయమైన్ని తగాయిదా వుండి నప్పుడు చట్టములోని సాధారణమైన నిబంధనలను అనుసరించ వలయును. స్వామ్యము యొక్క విడుదలను భూస్వామికి గాని లేదా అతని వలన యీలాటివి పుచ్చుకొనుటకు అధికారము కలిగి నతనికిగా యివ్వ వలయును. భూస్వామి చనిపోయిన యెడల, చట్ట ప్రకారము అతని వారసులుగా వుండు వారికి నోటీసును జారీచేయ వలయును; లేదా భూస్వామి యొక్క వకీలుకుగాని, క్రమముగా అధికారమును పొందిన యేజంటుకుగాని, లేదా ముక్త్యారుకుగాని ఆనోటీసును జారీ చేయవచ్చును, పన్ను వసూలు చేయుటకు మాత్రము యేర్పాటుచేసి నతనికి గానిలేదా పన్నువసూలు చేసి ఆబాబుకు జమా ఖర్చులకు జవాబు చెప్పుటకు మాత్రము అధికారము గలతనికి జారీచేయుట సరియైన జారీ కాదు. ఈ జారీచేయుట 78 వ సెక్షనులో వుదహరించిన ప్రకారం చేయవచ్చును.

నోటీసును గల వుత్తరమును పోస్టులో వేసినట్టు రుజువు పరచినయెడల అది చాలినంత జారీగా వున్నది. (ఇ, లా. రి. 15 క. 861). ఇంగ్లాండులో పోస్టులో వేసినమాత్రముననే చట్టప్రకారము నోటీసు జారీ చేసినట్టుకాదు. సకాలములో అంద చేయునటుల పోస్టులో వేయబడిన విడుదల నోటీసు, ప్రత్యేకసాక్ష్యము వల్ల యెదురువాదము చేయబడితేనె తప్ప, సకాలములో అందచేయుబడినట్టు వూహించ వచ్చును. నోటీసును వొకరోజున పోస్టులో వేయబడి ఆమరు రోజునక్రమ ప్రకారము అందచేయు బడినపుడు అంద చేయుబడిన రోజు పంపించినరోజు అనియెంచ వలయును. (11 క్యూ. బె. 7). న్యూసు పేపరులో స్వామ్యము ఆఖరు కావడమును గురించి నోటీసు ప్రచుర పరచడము చాలినది కాదు ; యేలననగా, భూస్వామి దానిని బహుశః చూచి వుండవచ్చును లేదా ఆసంగతిని అతనికి తెలిశి వుండవచ్చును గాక. (లా. రి. 7 బాం. 474).

జాయింటు రయితులు వున్నయెడలవారందరున్ను నోటీసునుయివ్వవలయును, ఇతరులకు తెలియపరచిగాని లేక వారలవొప్పుదలతో గాని వారిలో వొకడు విడుదల యివ్వవలయును లేదా, రయితులు వారియొక్క భాగములప్రకారము పన్ను వేర్వేరుగా చెల్లించుతుండు సందర్భముల్లో వారిలో వొకరయితుయొక్క భూభాగమునకుమాత్రము వేరుగా విడుదలనుయివ్వవచ్చును. (ఇ. లా. రి, 13 క. 75).

నోటీసులో ఆ స్తినివివరముగా వ్రాయకపోవుటవల్లనే, భూస్వామి అందువల్ల తప్పు అభిప్రాయముపడకపోయినపుడు, ఆలాగు వివరముగావ్రాయకపోవుట యనునది, నోటీసును అనుపయోగమైనదిగా చేయునంత గొప్ప లోపముగా యెంచకూడదు.

నోటీసుజారీచేయుటకై రెవిన్యూ ఆఫీసరునకు దరఖాస్తు పెట్టుకొనుట.

150. (1) భూస్వామి 149 వ సెక్షను (2) వ సబ్ సెక్షనునను సరించియేనోటీసునుగాని పుచ్చుకోక నిరాకరించినయెడల, రయితు, ఏప్రిల్ నెల పదునైదవ తేదికి పైబడకుండ, ఒక రెవిన్యూ ఉద్యోగస్థునికి దరఖాస్తు పెట్టుకోవచ్చును. అంతట అతఁడు, అందఁజేయుటకై కర్చులనురయితు చెల్లించినమీఁదట అట్టి భూస్వామికి సదరు నోటీసును అందఁజేయించ వలయును.

(2) అట్టిప్రతి నోటీసును, మొదట ఇయ్యఁబడినపుడే పుచ్చుకోఁబడినట్లు భావింపఁబడును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 85 వ సెక్షనును అనుసరించి వున్నది.

రెవిన్యూ ఆఫీసరుద్వారా చెల్లతగ్గ విడుదలయొక్క నోటీసుజారీ అవుటకు పూర్వము రయితు 149 (2) వ సెక్షన్ ప్రకారము అతనే నోటీసు యివ్వవలసినదిన్ని, భూస్వామి అలాటి నోటీసును పుచ్చుకొనుటకు తిరుగబాటుచేసినట్టుగాని దృష్టాంతరము వుండవలసినదిన్నీ అవసరము. (28 అ. 122).

రెవిన్యూ ఆపిసరుకు దరఖాస్తుచేయుటకుపూర్వము భూస్వామికిగాని లేక ఆతనివల్ల అధికారమును పొందిన యేజంటుకుగాని తానేనేరుగా వాస్తవ్యమైన నోటీసును యిచ్చినటులరయితు రుజువుపరచినయెడల రెవిన్యూ ఆఫీసరువల్ల నోటీసుజారీకాకుండాపోవుటవలన రయితుయొక్కహక్కులకు భంగములేదు. (8 పీ. రి. 220).

యేప్రెల్ నెల 1 దినగాని అంతకుముందుగాని విడుదల నోటీసును భూస్వామికియివ్వవలయునని 149 (2) వ సెక్షనులో చెప్పబడివున్నది. అలాగు నోటీసును పుచ్చుకొనుటకు భూస్వామినిరాకరించిన యెడల యేప్రెల్ నెల, 15 దికి మించకుండ రెవిన్యూ ఆఫీసరుకు దరఖాస్తును చేయువలయును. అటుచేయుటకు నోటీసుయిచ్చు ఆఖరు వాయిదాకు హెచ్చు 15 రోజులు యివ్వబడినది. నోటీసును జారీచేయుగలందులకు రయితు కర్చులసు రెవిన్యూ ఆఫీసరువద్ద దాఖలుచేయువలయునని ఈసెక్షనులో చెప్పబడివున్నదిగాని భూస్వామి నోటీసు పుచ్చుకొనక నిరాకరించినందుకుగాను అతనివద్దనుండి ఈకర్చులురాబట్టుకొనుటకు యేలాటి యేర్పాటున్ను చేయబడలేదు.

రెవిన్యూ ఆఫీసరువద్ద వాయిదాలోపల నోటీసును దాఖలుచేయడముతోనే సకాలమునకు విడుదలను యిచ్చినట్టు భావము.

151. (1) రయితు అధీన భూమియొక్క విలువను సాగుబడికార్యముల విషయములో కేవలము చెడఁగొట్టి అట్టి కార్యములకు కేవలము ఉపయోగపడ నట్లుగా చేసినాఁడను కారణమును బట్టి మాత్రమే అనుభవపు హక్కుగల రయితును వాని అధీన భూమినుండి వెడలఁగొట్టుటకు భూస్వామి కలెక్టరు నెదుట వ్యాజ్యెము దాఖలు చేయవచ్చును.

(ఇజెక్ట్ మెంటు) వెడలఁగొట్టుటకు వ్యాజ్యెము.

(2) ఈ సెక్షనులో ఏమి చెప్పియున్నను నిమిత్తము లేకుండ, భూస్వామి, ఇజెక్ట్ మెంటుతోఁ గూడ లేక దానిని మాఱుగా, (కాంపెన్సేషను) ప్రతీకారమునకు కలెక్టరు నెదుట వ్యాజ్యెము తేవచ్చును, లేక కాంపెన్సేషనుతోఁగాని కాంపెన్సేషను లేకుండఁగాని, యింజంక్షను కొఱకు లేక సదరు నష్టినిగాని దుర్వినియోగమునుగాని బాగుచేయుటకొఱకు వ్యాజ్యెము తేవచ్చును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 155 వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టు ప్రావెన్సెసు టెనెన్సిఆక్టుయొక్క 65 వ సెక్షనును అనుసరించియును వున్నది.

భూస్వామికిన్ని రయితుకున్ను వుండు కరారులోని దేదియును "ఈయాక్టులోని నిబంధనలకు వ్యతిరేకముగా రయితును (ఇజెక్టు) వెడలగొట్టుటకు భూస్వామికి హక్కును కలుగజేయదు." (187 వ సెక్షను యొక్క (g) క్లాజును చూడవలయును). 1865 సం॥ మదరాసు నెం 8 రు ఆక్టుయొక్క 41 వ సెక్షనులో పన్నును చెల్లించనంతట రయితును తొలగించుటకు కలెక్టరుకు దరఖాస్తు చేయవలయునని వున్నది. కలెక్టరు రయితు వివరణచేసిన ప్రకారము పట్టాను పుచ్చుకోనంతట కూడ రయితును తొలగించుటకు అనుమతి యివ్వబడివున్నది. ప్రస్తుతపు ఆక్టువలన వెడలగొట్టు పని వ్యాజ్యెము మూలముగానే జరుగవలయును. ఈ ఆక్టుయొక్క నిబంధనలకు వ్యతిరేకముగా వెడలగొట్ట కూడదు. (9 వ సెక్షనును చూడవలయును).

భూస్వామికి హక్కులేదని రయితు చెప్పుటవలన యేమియును నష్టము రాజాలదు. (28 క. 135,38., 17 క. 196).

రయితు తన అధీనములోనుండు భూమిని వస్తుతః హానికలుగజేయునట్టియు, దానిని వ్యవసాయకార్యములకు అనర్హముగా చేయునట్టి యేదైన పనినిచేసిన యెడలనే రయితును వెడలగొట్టవచ్చును. అధీనభూమిలో గనులున్ను రాళ్లగనులున్ను త్రొవ్వడము భూమియొక్క వ్యవసాయపనులకు వస్తుతఃహానికలుగజేయునట్టిపని.

వ్యవసాయపనులకు యివ్వబడిన భూమిమీద యేభాగమందైనను నీలితొట్టిని కట్టడము స్వామ్యముయొక్క వుద్దేశ్యమును అనర్హముగా జేయుచున్నది. (31 క. 174). ఒప్పుకోబడి

వ్యవసాయమునకుగాను యిచ్చినభూమిని పూలతోటగా వేయడముకూడా భూమిని అనర్హము చేయుచున్నది. (24 క. 160). అధీనభూమిని అనుభవ అధికారముతోటి తనఖావుంచడము భూమికిహానినికలుగజేయుపనికాదు, లేదా భూమిని యేపనికిగాను యివ్వబడెనో ఆపనికి అనర్హముగాచేసినపనికాదు. (12 అ. 419) బావులను త్రొవ్వించడముకూడ అలాగు భూమికిమ్మితుకు హానిని కలుగజేయునదిగాని లేదా దానిని అనర్హముగాచేయుపనిగాని కాదు. (7 అ 691., 4 అ 174). అధీనభూమిమీద పైర్లులేనపుడు దానిలోకొంతభాగమును నాటకసంఘమువారికి కొంతకాలమువరకు వ్యవసాయరయితు యివ్వడమువల్ల భూమినివ్యవసాయపనులకు అనర్హముగాచేయలేదు. (20 అ. 469).

"అంగములోనిభాగముగాని" అనుమాటలు "అధీనభూమినుండి" అనుమాటలకు తర్వాత వుదహరించక వుండుటవలన రయితును అతని అధీనభూమిలోని కొంత భాగమునుండి తొలగించవచ్చునా అనువిషయము సందేహముగావున్నది. అధీనభూమిలోని కొంతభాగములో మాత్రమే పనిచేయడముగాని లేక చేయకపోవడముగాని తటస్థించునపుడు, వెడలగొట్టుటకు వుత్తరువుచేసినపుడు ఆటుపూర్తి అధీనభూమినుండి వెడలగొట్టవలయును. (4 అ. 174) టెనెన్సియొక్క కొంతిభాగమునుండి రయితును భూస్వామివెడలగొట్టి తక్కిన అతనిస్వాధీనమందుండు అధీనభూమిమీద పన్నుకు దావా తేకూడదు. (28 క. 188; 5 క. వీ. నో. 353) 9 వ సెక్షనుయొక్క శైలివలన రయితును అతని అధీనభూమియొక్క కొంత భాగమునుండి వెడలగొట్టించవచ్చునని వూహించవలసివున్నది.

బెంగాల్ టెనెన్సి ఆక్టుప్రకారము స్వామ్యమునిమిత్తము భూమిని అనర్హముగా రయితు వుపయోగించివుండవలయుననివున్నది. నార్త్ వెస్టు ప్రావెన్సెసు టెనెన్సి ఆక్టు ప్రకారము రయితుయేదైన వొకపనిచేసియైనను వుండవలయును లేదా ఒకానొకపనినిచేయక యుయినను వుండవలయును. భూమిని బీడుగాగాని లేదా వుపయోగించకగాని వుంచినయెడలస్వామ్యముకొరకు భూమిని అనర్హముగా వుపయోగించినట్లు యెంచకూడదు.

ఈసెక్షనులో భూస్వామి వ్యాజ్యమును తేవచ్చునని వున్నది. భూస్వామి యను మాటకర్థము 3 (5) వ సెక్షనులో యివ్వబడివున్నది. బినామిదారు (చాటుమనుష్యుడు) వ్యాజ్యము తేలేడు. (25 క. 98; 18 మ. 469). జాయింటు భాగస్థులలో ఒకడు ఒకానొకభూమిని స్వాధీనముంచుకొని దానిని ఒకానొకవిధమున వుపయోగించినపుడు, తక్కినభాగస్థులు ఆ ప్రకారము వుపయోగించుటకు సమ్మతించనపుడు, వారలు విభాగముచేసుకొనుట ఉత్తమము. (38 క. 223., 18 క. 10 ప్రివికవున్సిల్ తీర్పు). యావన్మంది జాయింటు భూస్వాములు యిచ్చినపుడు వారిలో వొకరుమాత్రము కొంతమట్టుకు వెడలగొట్టకూడదు. (31 క. 786).

భూమిని అనర్హముగాచేసిన తారీఖునుండి రెండు సంవత్సరములలోగా రయితును వెడలగొట్టుటకు వ్యాజ్యము తేవలయును. (షెడ్యూలుయొక్క A భాగము, నెం 17ను). ఈలాటివ్యాజ్యము. కలెక్టరువద్ద తేవలయును. కలెక్టరు తీర్పుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలు చేయవలయును.

చెరువు సంభవించిన తారీఖు మొదలు లేక నశించడము ఆరంభము అయిన తారీఖు మొదలు రెండు సంవత్సరములలోగా చెడిపోయిన లేక నష్టమయినదానికి పరిహారద్రవ్యమునకు లేక ఇక్ జెక్షనుకు లేక రిపేరుకు (మరమ్మతుకు) దావా తేవలయును. (షెడ్యూలుయొక్క A భాగము నె18రు). ఈలాటివ్యాజ్యముకూడ కలెక్టరువద్ద దాఖలుచేయవలయును. కలెక్టరు తీర్పుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలుచేయవలయును.

ఈయాక్టుయొక్క 25 వ సెక్షనుక్రిందవుండు నోట్సును చూడవలయును.

నష్టము బాగు చేయదగినపుడు లేక ద్రవ్యరూపముగు ప్రతీకారము తగుమైనపరిహారముగా నుండునపుడు డిక్రీ.

152. అనుభవపు హక్కుగల ఒక రయితు, పై కడపటి సెక్షననుసరించిన యే వ్యాజ్యములోనైనను వెడలఁగొట్టఁబడుటకు అర్హుఁడుగ నున్నట్లు తెలిసికొనఁబడినను, అధీనభూమికి జరిగిన నష్టము బాగుచేయుటకు తగినదని గాని, లేక ద్రవ్యప్రతీకారము తగుమైన పరిహారముగా నుండునని గాని కనుఁగొనఁబడినపుడు, డిక్రీలో, సదరు రయితు ఆ డిక్రీతేదినుండి నెలకు లోఁగాఁగాని, కలెక్టరు కారణములను రెకార్డుచేసి సెలవిచ్చెడు అంతకంటె హెచ్చు కాలములోఁగాని, ఆ నష్టిని బాగు చేయని పక్షమున లేక కలెక్టరుచే నిర్ణయింపఁబడి, డిక్రీని నమూదు పఱుపఁబడిన మొత్తమును కాంపెన్సేషనుగా ఇయ్యనిపక్షమున, వాఁడు (ఇజెక్టు) వెడలఁగొట్టఁబడునని చెప్పియుండవలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 155 వ సెక్షనును అనుసరించియును, నార్ త్ వెస్టు ప్రావెంసను టెనెన్సి ఆక్టుయొక్క 65వ సెక్షనును అనుసరించియును వున్నది.

అనుభవపు హక్కు లేని రయితును ఏ కారణములను బట్టి వెడలఁగొట్ట వచ్చును.

153. అనుభవపు హక్కులేని రయితు, ఈ యాక్టుయొక్క నిబంధనలకు లోఁబడి, ఈక్రిందికారణములలో నొకటిచేతఁగాని లేక ఎక్కువవానిచేతఁగాని కలెక్టరునెదుట వ్యాజ్యము తేఁబడి వెడలఁగొట్టఁబడుటకు అర్హుఁడగునుగాని వేఱువిధముగా వెడలఁగొట్టఁబడఁగూడదు. ఆ కారణములు ఏవనఁగా:—

(a) పాయికారీ రయితటికముయొక్క కార్యములకుఁగాను భూమిని అనర్హమ్ముగాచేయు విధముగా దానిని ఉపయోగించెనను కారణము.

(b) తనకు విరుద్ధముగా లేక తాను ఏమనుష్యునికి న్యాయసమ్మతమైన ప్రతినిధిగానున్నాఁడో అట్టి మనుష్యుని కెవనికైనను విరుద్ధముగా, అధీనభూమి విషయమై పన్ను బాకీకిఁగాను ఒక డిక్రీ జారీచేయఁబడిన రెవిన్యూ సంవత్సరమునకు తర్వాతవచ్చు రెవిన్యూసంవత్సరము అంతమయినపుడు సదరు డిక్రీమొత్తము చెల్లింపఁబడకయుండు కారణము.

(c) అతఁడు, 49 వ సెక్షనుబట్టి నిర్ణయింపఁబడిన న్యాయమైనట్టియు ను ధర్మమైనట్టియును పన్నును చెల్లించుటకు ఒప్పుకొనకుండ నిరాకరించినాఁడను కారణము.

(d) భూస్వామియుత్తరవు లేకుండ, రయితు తన అధీన భూమియందు లాభమునకై లోహములను ఎత్తినాఁడను కారణములేక రాళ్లు ఎత్తుకొనెనను కారణము లేక త్రవ్వెనను కారణము.

(e) అయిదు ఏండ్లకంటె మించిన కాలపరిమాణమువఱకు, ఒక రెజిష్టరుచేయఁబడిన కౌలునుబట్టి, భూమియొక్క అనుభవము అతనికకలుగఁజేయఁబడినయెడల, కౌలుకాలము ముగిసిపోయెనను కారణము.

నోట్సు:—అనుభవపు హక్కులేని రయితును, వెడలగొట్టుటకుకారణము యేర్పడిన తేది లగాయతు వొక సంవత్సరములోపల అతనిని వెడల గొట్టుటకు వ్యాజ్యమును కలెక్టరు యొద్ద తేవలయును. ఇందుమీద డిస్ట్రిక్టు కోర్టుకు అప్పీలు చేయవలయును.

కాలావధి విషయమైన్ని అప్పీలు విషయమున్ను షెడ్యూలులోని, A భాగము, నె19 రు చూడవలయును.

రయితుమీద ఇజెక్టుమెంటు (వెడలగొట్టు) నిమిత్తము వ్యాజ్యము తేబడినపుడు, తాను అనుభవపు హక్కు లేనిరయితు కానని ప్రతివాదము చేసినయెడల, అనుభవపు హక్కు విషయమై అతనియొక్క హక్కును వాదించవలయును, లేదా వెడల గొట్టకుండ చేయుగలందులకు అతనికివుండు యితరయేదైన కారణమును వాదించవలయును. ఈయాక్టులోని నిబంధనల ప్రకారము తనకు అనుభవపుహక్కు వచ్చినదనికూడ వాదించవచ్చును. తగుమైన కోర్టువలన రయితు అనుభవపు హక్కును పొందినాడని తీర్పు యిచ్చినప్పుడు, టెనెన్సి ఆక్టు ప్రకారము ఆవిషయమునుగురించి మరల వ్యాజ్యమును తేకూడదు. అనుభవపు హక్కులను ట్రాన్సుఫరు చేయుటకు (భూస్వామి) వొప్పుకొని, కొనుక్కొనిన వానిని అనుభవపు హక్కును అతను పొందుతాడనేదిగా అతనిని నమ్మునటుల చేసినయెడల, ట్రాన్సుఫరు బలమైనది కాకపోయినను, అనుభవపుహక్కు వుండువిషయమై భూస్వామిచేసిన వొప్పుదల ఇండియాసాక్షీచట్టముయొక్క 115 వ సెక్షనుప్రకారము అంతరాయముక్రింద వుండును; అనగా అనుభవపు హక్కు భూస్వామి వొప్పుకొనినట్లు యెన్నబడును. అనుభవపుహక్కులను పొందినతరువాత ఒకడు భూస్వామికి అనుకూలముగా కదపా (ముచ్చలకా) వ్రాశియిచ్చి అందులో యే సంవత్సరాం

తమునందుగాని తన్నుతొలగించ వచ్చునను అధికారమును భూస్వామికి కలుగజేసివుండినను, రయితు యొక్క హక్కు అలాటి షరతువల్ల పోచాలదు. అధీన భూమికి ఆరయితుతర్వాత వచ్చువారియొక్క హక్కులకుకూడ యేలాటిభంగము వుండచాలదు.

ఈసెక్షనులో అనుభవపు హక్కులేనిరయితులను వెడలగొట్టించుటకు వుండుహక్కును వివరించుటలో, చట్టము కొన్నినిర్ణయమైన కారణముల వల్లనే రయితును వెడలగొట్టించ వచ్చునని చెప్పుచూ భూస్వామియొక్క హక్కును మితిలోకి వుంచుచున్నది. రయితును ప్రవేశపెట్టించినభూమిని అతను షరతులకు లోబడి అనుభవించుటకు వుండు హక్కును ప్రకటించుచున్నది. వెడలగొట్టుటకు మొదటికారణమేమనగా "పాయకారి రయితరికము యొక్క కార్యములకుగాను భూమిని అనర్హముగా చేయువిధమున భూమిని వుపయోగించడము." అనగా, భూమిలో రయితును యెందుకు అయితే ప్రవేశపెట్టించినారో అందుకు అనర్హముగా భూమినిచేయుట. వ్యవసాయ పనులకుగాని లేదా తోట పనులకుగాని భూమిని యిచ్చివుండిన యెడల అలాటి భూమిని ఇటికెలకు వుపయోగించడము గాని ఆభూమిలో అంతయు ఇండ్లనుకట్టడము లేక షాపులు (దుకాణములు) కట్టడముగాని భూమిని వ్యవసాయమునకు అనర్హముగాచేయుట.

క్లాజు (b) లో, అధీన భూమి యొక్క పన్ను బాకీకిగాను ఒకడిక్రీ జారీకాబడిన రెవిన్యూసంవత్సరమునకు తర్వాతవచ్చు రెవిన్యూసంవత్సరము అంత మయినపుడు సదరు డిక్రీ మొత్తమును చెల్లింప బడక యుండు కారణము. అలాటి డిక్రి జారీ కాబడి నప్పటికిన్ని రయితుతాను చెల్లించ వలసిన పన్నును కోర్టులో చెల్లించి వెడలగొట్టుటనుండి తప్పించుకొన వచ్చును.

క్లాజు (c) లో, 49 వ సెక్షనునుబట్టి నిర్ణయింపబడు న్యాయమైనట్టియును, ధర్మమైనట్టియును పన్నును చెల్లించుటకు ఒప్పుకొనకుండ నిరాకరించినాడను కారణమున రయితును వెడలగొట్టించవచ్చును. ఈక్లాజును 49 వ సెక్షనుతో చేర్చిచదువ వలయును. 49 వ సెక్షను యొక్క 5 వ సబుసెక్షనుప్రకారము, అధీనభూమిమీద యుక్తమైన న్యాయమైనదిగావుండు పన్నును తీర్మానించినపుడు, అలాటిపన్నును చెల్లించుటకు రయితు తిరుగబాటు చేసినయెడల వెడలగొట్టుటకు కోర్టువారు డిక్రీనియివ్వవలయును. అటు తీర్మానించబడిన పన్నును చెల్లించుటకు రయితు వొప్పుకొనిన యెడల, ఆపన్ను చెల్లించు షరతుమీద అధీనభూమిని అనుభవించుచూ రయితువుండవచ్చును. ఈమధ్యే అనుభవపు హక్కుకూడను అతనికి కలుగ వచ్చును.

క్లాజు (d) లో భూస్వామి యొక్క వుత్తరువులేకుండ రయితు తనఅధీన భూమియందు లాభమునకై లోహములను యెత్తినాడను కారణమున లేక రాళ్ళు ఎత్తుకొనెను లేక త్రవ్వెనను కారణమున రయితును వెడలగొట్టించ వచ్చును. ఈయాక్టు యొక్క 7 వ సెక్షను ప్రకారము భూమిలోని లోహముల హక్కు భూస్వామిది గనుక అలాటి లోహములను త్రవ్వు పనిని రయితు భూస్వామియొక్క అనుమతిలేనిది చేసినయెడల అతనిని వెడలగొట్ట వచ్చును.

క్లాజు (e) లో అయిదు యేండ్లకంటె మించిన కాల పరిమాణము వరకు, ఒక రెజిస్టరు చేయబడిన కౌలునుబట్టి, భూమియొక్క అనుభవము అతనికి కలుగజేయ బడినయెడల, కౌలు కాలముముగిసి పోయెనను కారణమున రయితును వెడలగొట్టవచ్చును.

మూజుమూని కౌళ్లను అనుసరించిగాని లేక రెజిస్టరుకాని కవుళ్లను అనుసరించిగాని అనుభవమునకు చేర్చుకొనబడిన రయితులను తొలగించడము విషయమై యేలాటి నిబంధనయున్ను ఈసెక్షనులో యేర్పాటు చేయనందువలన, వారి మొదటి స్వామ్యములయొక్క కాలము పూర్తికాగానే వారి అధీనభూమినుండి వెడలగొట్టించ వలయునను వుద్దేశ్యము చట్ట నిర్మాణీకులకు వున్నట్టు కనిపించదు. కొంత నిర్ణయకాలముకు భూమిని అనుభవించుటకు రయితుకు భూమినియిచ్చినపుడు, స్వామ్యముయొక్క కాలనిర్ణయమువిషయమై అన్ని తగాయిదాలున్ను లేకుండ వుండగలందులకు రెజిస్టరు కౌలు మూలముగా వుండవలయుననుననే వుద్దేశ్యముగా వున్నది. మూజుమానిగాగాని లేక రెజిస్టరుకాని దస్తావేజు మూలముగాగాని యేర్పడిన కౌళ్లు విషయములో అవి నిర్ణయము లేని కాలములకు యేర్పడినట్టు యెంచవలయును. కాబట్టి ఈలాటికేసులలో రయితు చట్టముయొక్క యితర నిబంధనలప్రకారము నడుచుకొనినయెడల అతని అధీనభూమినుండి అతనిని తొలగించ వాటముకాదు.

వ్యవసాయరయితు అతనికి యివ్వబడిన కౌలుకుతర్వాత భూమినివుంచుకుంటూ వుండిన యెడల, అతనిస్వామ్యము సంవత్సర ప్రతిసంవత్సరము పునఃకలుగజేసినట్టు యెంచవలయును. (ఇ. లా. రి. 28 క. 227). రయితు మొదటికౌలులో యేషరతులు వుండెనో వాటిని అనుసరించవలెను. ఈయాక్టుకు అనుగుణ్యముగా అవి వుండువరకు మాత్రము చెల్లును.

అనుభవపుహక్కులేని రయితు చేసిన అభివృద్ధికి ప్రతీకారము.

154. (1) అనాది బంజరు గల రయితుగాని అతనికి పూర్వము ప్రయోజనము కలిగియుండిన మనుష్యుఁడుగాని, తనయధీన భూమి విషయమై ఈ యాక్టుప్రకారముగాని లేక భూస్వామియొక్క సమ్మతితోఁగాని అభివృద్ధిచేసినయెడల, డిక్రీచేయుటతోఁగాని లేక అతని వెడలఁగొట్టవలెనను ఉత్తరువును జారీచేయుటతోఁగాని ముగిసిన చర్యను దాఖలుచేసిన తర్వాత అతఁడు అభివృద్ధిని ఆరంభించియుండిననే తప్ప, అభివృద్ధికిఁగాను ప్రతీకారమును ముందే ఇచ్చియుండనియెడల, అభివృద్ధికిఁగాను ప్రతీకారము తానుపుచ్చుకొనువఱకు అతఁడు వెడలఁగొట్టఁబడఁగూడదు.

(2) రయితు వెడలఁగొట్టఁబడుటకు డిక్రీని లేక ఉత్తరువును చేయు రెవిన్యూకోర్టువారు, ఈసెక్షను ననుసరించి అతనికి ప్రతీకార మేదైన బాకీయుండినయెడల దాని మొత్తమును నిశ్చయించి, అట్లు వెడలఁగొట్టుటకుఁగానైన చర్యవలన రయితు భూస్వామికి బాకీయుండునట్లు నిశ్చయింపఁబడిన

యేపన్ను బాకీలనుగాని లేక కర్చులనుగాని సదరు మొత్తమునుండి తీసికొని మిగిలిన దానిని భూస్వామి డిపాజిటుచేయువఱకు, అమలు నెఱవేర్చుటను నిలిపియుంచవలెను.

(3) రయితు తనకు ఏదోయొకవిశేషమైన లాభమునకు ప్రతిగా ప్రతీకారము లేకయే అభివృద్ధిచేయుటకు అతని బద్ధునిగాఁజేయు ఒక కాంట్రాక్టననుసరించి సదరు అభివృద్ధినిచేసి సదరు లాభమును పొందియుండిన యెడల ఆ యభివృద్ధికిఁగాను ఈసెక్షను ననుసరించి ప్రతీకారము దేనినిగాని అడుగఁగూడదు.

(4) అభివృద్ధులకుఁగాను ఇయ్యవలసిన ప్రతీకారమును మదింపువేయుటకుఁగాను లోకల్ గవర్న్మెంటువారు ఏయందఱు అసెసర్ల సహాయము యుక్తమని తలఁచుచున్నారో అందఱు అసెసర్ల సహాయము రెవిన్యూ కోర్టువారు కలిగియుండవలెనని కోరుచును, సదరు అసెసర్లయోగ్యతలను వారిని ఎన్నవలసినవిధమును నిశ్చయించుచును లోకల్ గవర్న్మెంటువారు విధులను చేయవచ్చును.

(5) అభివృద్ధులకుఁగాను ఇయ్యవలసిన ప్రతీకారమును మదింపు వేయుటలో—

(a) గుత్తయొక్క కిమ్మతుగాని లేక అదీనభూమియొక్క మహసూలుగాని లేక ఆ మహసూలుయొక్క విలువగాని, అభివృద్ధివలన ఎంత హెచ్చునో ఆమొత్తమును, (b) అభివృద్ధియొక్క స్థితియును, దాని ఫలితములు బహుశః ఎంతకాలముండుననునదియును, (c) అభివృద్ధికి ప్రతిగా భూస్వామి రయితుకు ఇచ్చిన ఏపన్నుతగ్గింపును లేక పన్నుముజరాను లేక యే యితర లాభమును, గమనింపవలెను.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 82 వ సెక్షనును అనుసరించియును సెంట్రలు ప్రావిన్సెసు టెనెన్సిఆక్టుయొక్క 32వ సెక్షనును అనుసరించియును వున్నది.

రయితును నిర్బంధించి భూమినుండి తొలగించబడిన సందర్భములోనే ఈయాక్టుయొక్క 154 వ సెక్షనుప్రకారము ప్రతీకారము (కంపెన్సేషను)కు అతను హక్కుదారుగా వుంటున్నాడు. రెవిన్యూ కోర్టువారు డిక్రీని అనుసరించి గాని లేదా యితర విధమున గాని వెడలగొటబడు అన్నితరహా కేసులకు ఈసెక్షనులో ప్రతీకారము నిర్ణయింపబడివున్నది.

ఒక కరారును అనుసరించి గాని లేక రయితు పొందిన యేదోవొక స్థిరమైన లాభమును అనుసరించిన కౌలు మీదగాని ఒకఅభివృద్ధి పనినిచేసి, ఆలాభమును అతనుపొందినపుడు, ఆలాటి అభివృద్ధిపనికి ప్రతీకారమును రయితు కోరకూడదు. ఉదాహరణము, భూమిలోని చెట్లు తుప్పలు వగైరాలను తీసివేసి చక్కచేయుటకుగాని, లేదా ఒక చెరువును త్రొవ్వించుటకుగాని తక్కువపన్ను చెల్లించు షరతుతోటి రయితు కౌలును పుచ్చుకొని అందును అనుసరించి అభివృద్ధిపనిని చేసినయెడల, ఆలాటిఅభివృద్ధిపనిని చేసినందుకు ప్రతీకారమును పొందుటకు రయితు అర్హుడుకాడు. ఈలాటి యితర తరహాకేసులు యెన్నికలోకి రావచ్చును.

మరియును రయితు అతని ఆధీనభూమిని అతనిబుద్ధిపూర్వముగా విడిచిపెట్టిన యెడల గాని లేక వదలుకొనిన యెడలగాని ఈలాటిప్రతీకారమును పొందుటకు అర్హుడుకాడు. (1), (2) సబు సెక్షనులలో వుండు పదములవలన స్వేచ్ఛాపూర్వముకాని తొలగించుటయను భావమును కలుగజేయుచున్నది.

ఇందుకు విరుద్ధముగా లేనంతట, అభివృద్ధిపనుల ప్రతీకారములకు తగాయిదా చేయుటకు అనుభవపు హక్కు లేని రయితు యొక్క హక్కు, ఆలాటి రయితు చనిపోయిన పిమ్మట అతని వారసులకుకూడ చెందుతున్నది. (ఇ. లా. రి. 24 క. 207).

ఈలాటి తరహా (ఈ సెక్షనుయొక్క 1, 2, 3 వ సబ్ సెక్షనుల లోని అభిప్రాయము) గల సెక్షనును నిర్ణయించుటలో చట్టనిరూపకులయొక్క చాతుర్యమును త్వరగా తెలిసికొనవచ్చును. దేశముయొక్క సాధారణ చట్టము ననుసరించి, పార్టీలు వొకరితో నొకరు చేసికొనిన షరతులకు లోబడి, వారు తొలగింపబడినపుడు, వారు చేసిన అభివృద్ధిపనులకు ప్రతీకారము వొకపార్టీ పొందుటకు సాధారణ హక్కుగలవారుగా వుంటున్నారు. అయితే ఈ దేశములో అనిశ్చితమైన, వ్యక్తముగా లేని అనేక కౌళ్లవల్లను, ఈలాటి కౌళ్లుకూడ స్వల్పకాలమువరకు వుండునవిగా వుండుటవల్లను, చట్టమును తెలియనటువంటి గాని లేక యితర తరహానుగాని మూఢమైన జనుల యొక్క నడతవల్ల రయితుల కంటె హెచ్చుబుద్ధి కుశలతయున్న తంత్రముతోను వర్తించు భూస్వాముల యొక్క బాధలనుండి రయితులను కాపాడి మిక్కిలి ఖచితముగా వుండ గలందులకున్ను ఈ సెక్షను నిర్మాణింప బడినట్టు యెంచతగి వున్నది.

టెనెన్సి (స్వామ్యము) యొక్క కరారులలో చాలాగా ప్రతీకారము నిర్ణయించుజరూరును తొలగించుచున్నది. వాస్తవ్యముగా భూస్వామియొక్క అనుమతిలేనిది ఈయాక్టుననుసరించి గాని లేదా ఈయాక్టులోని నిబంధలకు అనుగుణ్యముగా గాక భూస్వామియొక్క అనుమతిమీదగాని రయితుచేసిన అభివృద్ధిపనులకు సరియైన న్యాయమైన ప్రతీకారమును పొందుటకు అతనికి హక్కువున్నది. ''అభివృద్ధిపని'' యనుటవలన రయితుయొక్క అధీన భూమివిషయములో ప్రయోగించబడినప్పుడు, ఆయధీనభూమియొక్క కిమ్మతును విశేషించి యెక్కువచేయునట్టియు, ఆయధీనభూమికి తగియుండి దాని సహజస్థితికి అనుగుణ్యమైయుండునట్టియు ఆయధీనభూమిమీదచేయబడనప్పటికిని ప్రత్యక్షముగా దానిలాభముకొరకై చేయబడునట్టియు, లేక చేసినతర్వాత దానికిప్రత్యక్షముగా లాభకరమైనట్టియు ఏదైన (వొర్కు(

పని అని చెప్పబడివున్నది. అభివృద్ధిపనులయొక్క తపసీల్లు 4 (4) వ సెక్షనులో వివచరింబడి వున్నది. భూమినివ్యవసాయయోగ్యముగా జేయుట, చెట్టుపుట్టలు మొదలయినవాటినితీసి వేసి బాగుచేయుట, వెలుగు వేయుట మట్టము చేయుట, లేక గనిమలు ఏర్పరుచుట, భూమిని నీటి పారుదలకు సిద్ధముచేయుట యీలాటివి వొప్పతగ్గ అభివృద్ధిపనులు శాశ్వితముగాగాని స్థిరముగాగానిలేని అన్నితరహపనులు అనగా, తత్కాలితపు బావులు, నీటికాలువలు, కట్టలు, చదరడపుపనులు, ఆవరణములులేక యితరమైనపనులు అధీనభూమికిచూచుటకు అభివృద్ధిపనిని చేసినటులవుండినను అభివృద్ధిపనులుకావు. ఈ అభివృద్ధిపనులు క్రొత్తగా వుండవలయునను జరూరులేదు, వాటిని కొత్తగాకట్టించుట పునర్నిర్మాణముచేయుట, వానిలో మార్పులు చేయుట, వానికి మరికొన్ని జాస్తిగాజేయుటకూడ అభివృద్ధిపనిగా యెంచవలయును.

భూస్వామియొక్క అనుమతిమీద అభివృద్ధిపనులనుచేసి వెడలగొట్టబడునపుడు ప్రతీకారమునుపొందతగ్గ అభివృద్ధిపనులు ఘనానాఘనాకేసులు అనియెంచి చెప్పుటకష్టసాధ్యమైన పని. చట్టములో మంజూరుచేయనటువంటి అభివృద్ధిపనులను భూస్వామి అనుమతిని యిచ్చిన యెడల రయితు చేయవచ్చును. అప్పుడు భూస్వామి రయితును వెడలగొట్టుటకు ప్రయత్నించినపుడు అటుచేయబడిన అభివృద్ధిపనులకు ప్రతీకారమును రయితు పొందడము న్యాయముగా వున్నది. భూస్వామితనయొక్క వొప్పుదలను ప్రత్యక్షముగా యివ్వవలయుననిలేదు. అతని నడతవల్లను యేలాటి ఆక్షేపణచేయక వొప్పుకొనివుండుటవల్లను అతనియొక్క వొప్పుదలను వూహించవచ్చును.

రయితు తన్ను వెడలగొట్ట బడినపుడు క్రమవ్యాజ్యెమును దాఖలుచేస్తూ ప్రతీకారముకు తగాయిదా చేయ వచ్చును; లేదా, అతనిమీద వెడల గొట్టడపు వ్యాజ్యెము దాఖలు కాబడినపుడు ప్రతీకారము విషయమై ప్రతివాదము చేయవచ్చును.

ఈసెక్షను యొక్క 3 వ క్లాజు కంట్రాక్టు చట్టమును అనుసరించి వుండి ఈయాక్టులో వుదహరించబడి వున్నది.

తీర్పు చెప్పవలసిన ప్రతీకారము విషయమైన సరియైన మొత్తమును అందాజు చేయుటలో యోచించవలసిన నిబంధనలను ఈసెక్షనులో చెప్పబడివున్నది. ప్రతీకారము యొక్క మొత్తమును అందాజు చేయుటకుగాని తీర్మానించుటకుగాని విధులను చట్టమువల్ల యేర్పాటు చేయుటకు వీలులేదు. ఒకరు సరియైన న్యాయమైన మొత్తమని చెప్పునది మరియొకరు న్యాయమైనది కాదనియును, విపరీతమైన దనియు చెప్పుదురు. కాలము, కారణము, అనుకూలములు, సులువులు యీలాటి హేతువుల ననుసరించి చాలా మట్టుకు అవి యేర్పడును. అధీనభూమియొక్క పన్నును శాశ్వితముగానున్ను, దృఢముగానున్ను హెచ్చించునటులగాని లేక సంవత్సరపురాబడిని హెచ్చింగునటులగాని, లేక భూసారమువలన మొత్తము ఫలమును హెచ్చించు నటులగాని, అభివృద్ధిపని వుండు వెడల, పరిహారపు మొత్తము నికరమైన కర్చున్ను ఒకానొక కాలమును వచ్చిన హెచ్చు ఆధాయములోని న్యాయమైన దామాషా యున్ను కలిసిన మొత్తముగా వుండును, ఉపయోగ పరచబడిన కష్టమున్ను- ఖర్చు చేయబడిన పెట్టుబడిన్ని వ్యవసాయజనులకు ముఖ్యమైన రెండు ఆధారములు; గనుక ప్రతీకారమును లెక్కించుటలో వీటిని యోచించ వలయును. ఒకజిల్లాలోని కూలికంటెను వడ్డికంటెనున్ను మరియొక జిల్లాలో అవి హెచ్చుగా వుండుటవలన, నిష్కర్ష అయిన నిబంధనను యేర్పాటు చేయుటకు వీలులేదు; గనుక ఆయా సందర్భానుసారము కోర్టువారు తీర్మానించవలసి వుండును.

ఈ సెక్షనుయొక్క 5 వ సబుసెక్షను (c) వ క్లాజువల్ల, అభివృద్ధి పని చేయుటలో దావాదారుకు భూస్వామిచేసిన పన్ను తగ్గింపును, లేక పన్నుమజరాయున్ను లేక యితరలాభమున్ను యోచించవలయునని వున్నది. అనగా, అలాటి వాటిని యోచించుటకూ తక్కువగా ప్రతీకారమును యివ్వవలయును.

పంట విషయము లోను, విత్తుటకు తయారు చేయబడిన భూమివిషయములోను, వెడలగొట్టబడిన రయితు నకుగల హక్కు.

155. అధీన భూమినుండి వెడలగొట్టబడిన ప్రతీ రయితు విషయములోను ఈ క్రిందివిధులు ప్రయోగించును:-

(1) రయితు వెడలగొట్టబడు తేదికి పూర్వము, తాను అధీనభూమిలో నుండు ఏనేలయందైన విత్తనములు చల్లియుండినను లేక పైరు నాటియుండినను, భూస్వామి ఇష్టము ప్రకారము, ఆ భూమిని స్వాధీనమందుంచుకొని పైరును పెంచి కోయు కార్యములకుగాను ఆ భూమిని ఉపయోగించుటకును, లేక భూమిని తయారుచేసి విత్తనములు చల్లుటలోను పైరు నాటి పెంచుటలోను రయితుపడిన ప్రయాస, అతడు వెచ్చించిన పెట్టుబడి వీనిమదింపు విలువయు దానిమీద న్యాయమైనవడ్డియు, భూస్వామివద్ద నుండి పుచ్చుకొనుటకును, రయితుకు హక్కు గలదు.

(2) రయితు వెడలగొట్టబడుటకు పూర్వము తానుతన యధీన భూమిలో నుండు ఏ భూమినిగాని విత్తనములు చల్లుటకు తయారు చేసియుండి, ఆ భూమిలో విత్తనములు చల్లక లేక పైరు నాటక యుండిన యెడల, భూమిని అట్లుతయారు చేయుటలో రయితుపడిన ప్రయాస, అతడు వెచ్చించిన పెట్టుబడి, వీని మదింపు విలువయు, దాని మీద న్యాయమైన వడ్డియు భూస్వామి వద్దనుండి పుచ్చుకొనుటకు రయితుకు హక్కుగలదు.

అయినను, రయితును వెడలగొట్టుటకు చర్యలను భూస్వామి ప్రారంభించిన తర్వాత, ప్రదేశపు మామూలునకు విరుద్ధముగా రయితు ఏ భూమిని గాని సాగుబడి చేసినపుడు లేక తయారు చేసినపుడు, ఈ సెక్షను ననుసరించి సదరు భూమిని స్వాధీనమందుంచుకొని యుండుటకు లేక దాని విషయమై ఏ మొత్తమునుగాని పుచ్చుకొనుటకు రయితుకు హక్కుడుండదు.

మఱియును, రయితు వెడలఁగొట్టఁబడునపుడు తాను భూస్వామికి ఏదైన పన్నును చెల్లింపవలసి యుండినయెడల దానిని ఈ సెక్షను ననుసరించి రయితుకు చెల్లింపవలసిన యే మొత్తములకైనను చెల్లుపెట్టవచ్చును.

నోటు:—ఈ సెక్షన్ సెంట్రల్ ప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 88 వ సెక్షనను అనుసరించి యున్నది.

ఇజెక్టుమెంటు నోటీసు యిచ్చిన పిదప రయితు భూమిని సాగుబడిచేసి, మఱు సంవత్సరములో భూమియొక్క ఫలమును కోసినపుడు భూస్వామి అటుకోసినఫలమును బలవంతముగా తీసికొని వెళ్లగా పంటయొక్క ఖరీదుకు రయితు హక్కుదారుడుగా వుండెనని డిక్రి యివ్వబడెను. (99 ప. 8, 1879).

1 క్లాజు—అధీన భూమినుండి ఇజెక్టుమెంటు వుత్తరువుకు పూర్వమే రయితు అధీన భూమిలో యెక్కడనే గాని విత్తనము చల్లినను, పైరునాటినను;—

(1) భూస్వామి ఆ పైరును కోతకువచ్చువరకు రయితు వాటిని కాపాడి కోసుకొనునటుల అనుమతి యివ్వవచ్చును;

(2) రయితు పడిన ప్రయాసకు, పెట్టుబడికి మదింపు విలువను భూస్వామి చెల్లించవచ్చును;

ఈ విలువతో కూడ అందుకు తగిన వడ్డిన్ని యివ్వవలయును.

2 క్లాజు:—అధీన భూమినుండి వెడలగొట్టు తరుణముకు భూమిలో పైరుపెట్టక భూమిని విత్తనము చల్లుటకుతగినటుల మాత్రము చేసుకొనిన యెడల అటు తయారు చేసినందుకు అయిన ప్రయాసకు, పెట్టుబడికి అయిన కర్చుకు మదింపు వేసి ఆధరనున్న అంగుల మీాద న్యాయమైన వడ్డినిన్ని భూస్వామి రయితుకు యివ్వ వలయును.

భూస్వామి ఇజెక్టుమెంటు చర్య పుచ్చుకొనిన తర్వాత మామూలుకు విరుద్ధముగా రయితు సాగుబడి చేసినపుడు భూస్వామి అతనికి యేమియును ఇవ్వవలసిన జరూరు వుండదు.

ఈ సెక్షను ప్రకారము రయితు యివ్వవలసిన పన్ను యేదైనను భూస్వామి యివ్వవలసిన కరీదు నుండి విరుగవేసి కొనవచ్చును.

పై సెక్షను ననుసరించి భూమిని అనుభవించుటకుఁగాను రయితు పైకము చెల్లించుట.

156. పై కడపటి సెక్షనుయొక్క (1) టి క్లాజులో నిర్ణయింపఁబడిన కార్యముకొఱకు రయితు ఏభూమినిగాని స్వాధీనమందుంచుకొని యుండనిచ్చుటకు అక్లాజు ననుసరించి భూస్వామి ఇష్టపడు నపుడు, ఆ భూమిని స్వాధీనమందుంచుకొననిచ్చునట్టి కాలములో దానిని ఉపయోగించుటకుఁ గాను అనుభవించుటకుఁగాను, రయితు ఏ రేటువంతున ఆభూమిని

ఉంచుకొనియుండెనో ఆ రేటువంతున పన్నును రయితు భూస్వామికి చెల్లింపవలయును.

నోటు:—ఈ సెక్షను సెంట్రల్ ప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 89 వ సెక్షనును అనుసరించి వున్నది.

పాత బంజరుయొక్క పాయకారీ రయితును వెడలఁగొట్టుట.

157. విరుద్ధముగా ఏ కాంట్రాక్టు ఉండినను నిమిత్తము లేకుండ, పాతబంజరుయొక్క పాయకారీ రయితును 153 వ సెక్షనులో నుదాహరింపఁబడిన కారణమును బట్టి తప్ప లేక యీ యాక్టుయొక్క 48, 49, 154, 155 వ సెక్షన్లలోని నిబంధనల ప్రకారమును వానికి లోఁబడియును తప్ప, భూస్వామి వెడలఁగొట్టఁగూడదు.

నోటు:—పాయకారీ రైతుఅను మాటకర్థము యీ యాక్టులో యివ్వలేదు.

154 వ సెక్షనులో "అనాదిబంజరుగల రయితు" గానున్న, ఈ సెక్షనులో "పాత బంజరుయొక్క పాయకారిరయితు" గానున్న వుదహరించడము వలన ఈ రెండు వేర్వేరుతరహాలుగలవారని భావించవలసి వున్నది. పాయకారి రైతులను తొలగించు విషయమై 158 వ సెక్షనును చూడవలయును.

పాతబంజరుకు పన్ను హెచ్చించు విషయమై రయితుకు 47 వ సెక్షను ప్రకారము కలెక్టరుద్వారా నోటీసును జారీచేసి అటువెనుక వొక నెలలోపల ఆ హెచ్చుపన్నును చెల్లించుటకు అంగీకరించనంతట 48 వ సెక్షనుయొక్క 2 వ సబ్ సెక్షను ప్రకారము అనుభవపు హక్కులేని రయితును వెడలగొట్టవచ్చును.

పాతబంజరుయొక్క పన్ను హెచ్చించు విషయమై రయితుకు నోటీసుయిచ్చి, ఆ ప్రకారము అతను స్టేటుమెంటు దాఖలుచేయునంతట అతనిని వెడలగొట్టుటకు 48 (2) వ సెక్షను ప్రకారము దరఖాస్తుచేయబడినపుడుకూడ రయితు హాజరయి హెచ్చు పన్నును చెల్లించుటకు అంగీకరించనంతట, 49 (4) వ సెక్షనుప్రకారము అనుభవపు హక్కులేని రయితును వెడలగొట్టవచ్చును. 154, 155 సెక్షనులనులోని షరతులకు అనుగుణ్యముగా అనుభవపుహక్కులేని రయితును వెడలగొట్టవలయును.

అనుభవపు హక్కు లేని రయితును యీ క్రిందవివరించిన కారణములమీాదనే వెడలగొట్టవలయును.

(1) టెనెన్సి (పాయకారిరయితరికము) యొక్క కార్యములకు భూమిని అనర్హముగా చేయువిధమున దానిని వుపయోగించునపుడు వెడలగొట్టవచ్చును.

(2) రయితుకు విరుద్ధముగా గాని లేక తానుయేమనుష్యునికి యేజెంటుగావున్నాడో అతనికి విరుద్ధముగా అధీనభూమివిషయమైవుండు పన్ను బాకీకిగాను డిక్రీకాబడిన రెవిన్యూ

సంవత్సరమునకు తర్వాతవచ్చు రెవిన్యూ సంవత్సరము అంతమయినపుడు, సదరుడిక్రీమొత్తము చెల్లింపక వుండుట అనగా అధీనభూమిమీద యేర్పడిన బాకీకి రయితుమీదగాని యేజెంటుగా వుండువెడల అసలు యిసుముమీదగాని డిక్రీకాబడి, ఆడిక్రీని అటు డిక్రీకాబడిన రెవిన్యూ సంవత్సరమునకు తర్వాతవచ్చు రెవిన్యూ సంవత్సరము ఆఖరువరకు కూడను చెల్లించక తప్పిపోయినపుడు, వెడలగొట్టవచ్చును.

(3) 49 వ సెక్షన్ 2వ క్లాజు ప్రకారము అధీనవుహక్కు లేని భూమిమీద పన్ను హెచ్చుచేయబడినపుడు అలాగు హెచ్చుచేయబడిన పన్నును చెల్లించుటకు రయితు అంగీకరించనంతట కలెక్టరు రయితును 49 (4)వ సెక్షనుప్రకారము వెడలగొట్టవచ్చును.

(4) భూస్వామి యొక్క వుత్తరువులేనిదే అధీన భూమియందు రయితు లాభమునకు లోహములను ఎత్తినాడను కారణమున, రాళ్లుయెత్తినాడను కారణమున, లేక త్రవ్వెనను కారణము వెడలగొట్ట వచ్చును.

(5) అయిదేండ్లకంటె హెచ్చు కాలమువరకు, రిజస్టరుకాబడిన కాలుప్రకారము రయితు భూమిని అనుభవించుచు వుండినయెడల, కాలుకాలము ముగిసిపోయినదనే కారణము వెడలగొట్టవచ్చును.

పాయకారీ రయితులను (ఇవిక్షన్) తొలగించుట.

పాయకారీరైతునుకలెక్టరువారంటునుబట్టి(ఇవిక్టుచేయుట) తొలఁగించుట.

158. ఒక ఎస్టేటులో ఖానిగీ భూమియొక్క ఏ పాయకారి రయితయినను ఒక రెవిన్యూ సంవత్సరము కడపట బాకీ పడియుండి, ఆ బాకీని తీర్చుటకు సరిపోవు జప్తుసొత్తు ఆ స్థలమందు లేనియెడల, భూస్వామి గాని లేక అధికారము పొందిన యతని యేజెంటుగాని ఆ స్థలమందు ప్రవేశించి దానిని స్వాధీనపఱుచుకొనుటకు తనకు అధికారమిచ్చెడి వారంటు కొఱకై కలెక్టరుకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. ఆ వారంటు కొఱకు దరఖాస్తు చేసికొను మనుష్యుఁడు వ్రాతమూలమగు స్టేట్మెంటు హాజరు పఱిచినమీఁదట అట్టి వారంటు ఇయ్యఁబడును. ఆ స్టేట్మెంటులో చెల్లింపక తప్పిపోయిన వానిపేరును, ఆ స్థలముయొక్క వివరమును విస్తీర్ణమును, బాకీకిని వడ్డీకిని జప్తుఖర్చులు ఏవైన తగిలినయెడల వానికిని చేరవలసిన మొత్తమును, బాకీ నిలువగా ఏర్పడిన తేదిని, ఆ స్థలములో చాలినంత జప్తుసొత్తు లేదనెడి (డిక్లరేషను) రూఢి సంగతిని తెలియఁజేయ వలయును. అట్టి స్టేట్మెంటును వారంటుజారీచేసెడి ఆఫీసులో దాఖలుచేయ వలయును.

నోట్సు:—ఇది రద్దుకాబడిన మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 41 వ సెక్షనును అనుసరించి వున్నది.

158 మొదలు 161 వరకు వుండు సెక్షనులలో భూస్వామి యొక్క సొంత రయితును తొలగించు విషయమైన నిబంధనలు వున్నవి.

ఈ సెక్షనును అనుసరించి మొదట భూస్వామి పాయకారి రయితు యొక్క చరాస్తిమీద క్రమము జరుపవలయునని యెంచతగి వున్నది.

భూమిలో విక్రయపు హక్కుగల పాయకారి రయితుకు ఈ సెక్షను అన్వయించదు. 162 వ సెక్షనును చూడవలయును.

భూస్వామి పాయకారి రైతును తొలగించినపుడు, పాయకారి రైతువలన చేయబడిన చిక్కులు, తక్కువ హక్కులు మినహాగానున్న భూమిని స్వాధీనము చేసుకొనుచున్నాడు. (27 మ. 401),

వారంటు జారీ చేయడము కలెక్టరు యొక్క చాత్రిపనులలో చేరినపని; అతనుచేసిన వుత్తరువుల మీద అప్పీలు లేదు. (5 మ. హై. కో. రి. 289, 93., 9 మ. 479, 81).

తొలగించబడిన పాయకారి రైతుకువుండు పరిహారములు ఈక్రింద కనుపరచడమైనది.

(i) వారంటును రద్దుచేయుటకు గాను 160 వ సెక్షను ప్రకారము దావా తేవడము,

(ii) స్వాధీనము చేయుంచు నిమిత్తము 161 వ సెక్షను ప్రకారము సివిల్ కోర్టులో వ్యాజ్యము తేవడము,

మొఖాసాదారును తొలగించ వచ్చునా అను విషయమై 26 మ. 403 ను చూడవలయును.

వారంటులోని విషయములు.

159. వారంటులో, చెల్లింపక తప్పిపోయిన వానిపేరును, చెల్లింపవలసిన యావత్తు మొత్తమును, స్థలముయొక్క వివరమును విస్తీర్ణమును, కనఁబఱుచుచు పైకము పదునైదు దినములలోఁగా చెల్లింపఁబడిననే తప్ప, చెల్లింపక తప్పిపోయిన వాఁడు స్వాధీనమునుండి తొలఁగింపఁబడునని తెలియఁజేయ వలయును. కలెక్టరు ఈ సెక్షనులో చెప్పఁబడిన పదునైదు దినముల కాలమును విశేష కారణములనుబట్టి జాస్తి చేయ వచ్చును.

నోట్సు:—వారంటులో వుంచవలసిన విషయములు:—

(1) బాకీదారుపేరు,

(2) యావత్తు బాకీమొత్తము,

(3) స్థలము, అనగా, భూమివుండు స్థలముయొక్క వివరము (i) పుంజ, నంజ లేక తోట, (ii) సర్వే నెంబరు వుండినయెడల అదియు, అటులేనంతట స్థలముపేరు,

(4) విస్తీర్ణము,

(5) పైబాకీని 15 దినములలోగా చెల్లించనంతట బాకీదారు స్వాధీనమునుండి తొలగింపబడునను షరా.

ఈపదునైదు దినములు వారంటుతారీఖు నుండియా లేక వారంటును కనుపరచబడుతారీఖు మొదలుగానా అనువిషయము విచక్షణ లేదు.

కలెక్టరు వారంటు కాలము కంటె విశేష కారణములు వుంటేనే హెచ్చు కాలము యివ్వవచ్చును.

ఈసెక్షను రద్దు కాబడిన 1865 సం॥ మదరాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 42 వ సెక్షనును అనుసరించివున్నది.

వారంటును అమలుజరుపుట.

160. ఆ వారంటును ఒకపోలీసు ఆఫీసరునకు ఒప్పగింపవలయును. అతఁడు దానిని 78 వ సెక్షనులోని (2) వ సబ్ సెక్షనులో తెలుపఁబడిన విధమున అందఁజేయవలయును. అట్లు అందఁజేసినతర్వాత పదునైదు దినములలోఁగాఁగాని, పైకడపటి సెక్షనునుబట్టి కలెక్టరుచే జాస్తిచేయఁబడిన కాలములోఁగాఁగాఁని, వారంటులో చెప్పఁబడిన మొత్తము చెల్లింపఁబడనియెడలను, చెల్లింపకతప్పిపోయిన వాఁడు వారంటును రద్దుపఱుచుటకై కలెక్టరునెదుట వ్యాజ్యెము దాఖలు చేయనియెడలను, లేక అట్టి వ్యాజ్యెమైనది తప్పిపోయినవానికి ప్రతికూలముగాతీర్పు చేయఁబడినయెడలను, ఆపోలీసు ఆఫిసరు ఆభూస్వామికి స్వాధీనము చేయవలయును.

నోట్సు:—ఈసెక్షను రద్దుకాబడిన 1865 వ సంవత్సరము 80 మదరాసు రెంటరికవరి ఆక్టుయొక్క 43 వ సెక్షనును అనుసరించివున్నది.

పాయకారి రైతుకు విరోధముగా అతని అప్పీలు తీర్పుకాబడిన యెడల వారంటును అమలు జరుపించవలసిన పోలీసు ఆఫిసరు అప్పీలుకు వుండుకాలము వెళ్లిపోవుఁవరకు దానిని స్వాధీనముచేయకూడదు. అప్పీలుచేయబడినయెడల, కోర్టువారివలన స్వాధీనమును నిలువుదల చేయవచ్చును. (17 మ. లా. జ. రి. 135). కలెక్టరు జ్యుడిషియల్ విచారణవలెనేసాక్ష్యమునుపుచ్చుకొనవలయును. (17 మ. లా. జ. రి. 135).

వారంటు జారీచేసిన తారీఖు మొదలు 15 రోజులలోగాని లేదా 159 వ సెక్షన ప్రకారం జాస్తికాలములోపలగాని తొలగించుటకు వ్యాజ్యెమును తేవచ్చును. ఈతీర్పుమీద డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలువున్నది.

ఈసెక్షనులో వారంటు ఏప్రకారము ఎవరు అమలు జరిగించవలసినదిన్ని వివరించబడివున్నది.

ఈవారంటును పోలీసు ఆఫిసరు అమలుజరుపవలయును; అతను 78 (2) వ సబ్ సెక్షనులో వుదహరించబడినప్రకారము జారీచేయవలయును.

వారంటులో వుదహరించబడిన మొత్తమును జారీకాబడిన 15 రోజులలోపల చెల్లించవలయును, లేదా 159 వ సెక్షనుయొక్క అఖరువాక్యముప్రకారము కలెక్టరువలన యిచ్చిన హెచ్చుకాలములోగాని చెల్లించవలయును. లేదా, వారంటును రద్దుచేయుటకుగాను కలెక్టరు యెదుట వ్యాజ్యెము తేవచ్చును. అలాగు వ్యాజ్యెము తేనంతటగాని లేక అలాటివ్యాజ్యెము బాకీదారుకు విరుద్ధముగా తీర్పుకాబడిన యెడలగాని పోలీసు ఆఫిసరు భూమిని భూస్వామి స్వాధీనము చేయవలయును.

పాయకారీ రైతతికము ముగియుట.

161. పైకడపటి సెక్షనునుబట్టి స్వాధీనము చేయఁబడినప్పుడు, స్వాధీనపఱుపఁబడిన తేది లగాయతు మూఁడు మాసముల లోఁగా, చెల్లింపక తప్పిన వాఁడు ఒక సివిల్ కోర్టులో, ఆ చర్యలను త్రోసివేసి అతనికి మరల స్వాధీన పఱుచుట కయి ఒక యుత్తరవునకుఁగాను వ్యాజ్యెము దాఖలు చేయవచ్చును. మఱియు అట్టి వ్యాజ్యెములోని తీర్పు ఏదయిన నుండునెడల దానికి లోఁబడి, చెల్లింపక తప్పినవానియొక్క ఆస్థలవిషయములోని హక్కును బాధ్యతయు అఁగిపోయి అంతమగును.

నోట్సు:—ఈసెక్షనురద్దుకాబడిన 1865వ సంవత్సరపు 8 వ మదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 44 వ సెక్షనును అనుసరించివున్నది.

పైకడపటి సెక్షనునుబట్టి "స్వాధీనముచేయబడినపుడు" అనుమాటలభావమునకు 9 మ. 479ని చూడవలయును.

మినహాయింపు క్లాజు.

162. 158, 161 వ సెక్షన్లలోని దేదియును పాయకారీ రయితుకు అమ్మఁదగిన హక్కు గల యే భూమికిని ప్రయోగించునట్లు ఎంచఁగూడదు.

నోట్సు:—ఈలాటికేసులో పాయకారిరైతుయొక్క చారా స్తిజప్తుచేయడమువల్లగాని లేదా అతనిహక్కును విక్రయించడమువల్లగాని, లేదా సివిల్ కోర్టులో అసలు వ్యాజ్యము తేవడమువల్లగాని భూస్వామిక్రమము జరుపవచ్చునని సిలెక్టుకమ్మిటివారు అభిప్రాయపడినారు.

అక్రమముగా ప్రవేశించినవాని (ఇజెక్టు) వెడలగొట్టుట.

163. (1) వార్సత్వమువలనఁగాని లేక చట్టపు సమ్మతమైన ట్రాన్స్ఫరుమూలముగాఁగాని కాకుండ వేఱే యే విధముగానైన ఒక యెస్టేటులో రయితీ భూమిని అనుభవించుచుండి భూస్వామిచే రయితుగా అంగీకరింపఁబడనట్టి మనుష్యుఁ డెవడు

గాని ఒక సివిల్ కోర్టులో వ్యాజ్యము తెచ్చుటవలన, అక్రమముగా ప్రవేశించినవానివలె (ఇజెక్ట్‌మెంటుకు) వెడలఁగొట్టఁబడుటకు అర్హుఁడుగనుండును.

(2) ఈసెక్షను ననుసరించి వెడలఁగొట్టుటకై తేబడునట్టి యేవ్యాజ్యములోనైనను, 45 వ సెక్షను ననుసరించి భూస్వామికి చెల్లింపవలసిన యేమొత్తమునైన రాఁబట్టుకొనుటకును అతనికి హక్కు ఉండును.

నోట్సు:—ఎస్టేటులోని రయితీభూమినుండి ఈ సెక్షను ప్రకారము వెడలగొట్టబడిన మనుష్యుడు భూస్వామియొక్క అనుమతిలేనిదీ ఆదే భూమినిగాని లేదా ఆదేభూమిలో యే భాగమునైననుగాని ఆక్రమించుకొనినయెడల 212 సెక్షన్ (a) క్లాజులో నిర్ణయించ బడినవి శిక్షకు అర్హుడవును.

హక్కులేకపోయినప్పటికి వాస్తవ్యమైన స్వాధీనముగలవాడు భూమిని మరియొకనికి అనుభవించుటకు అనుమతియిచ్చినయెడల, అటు అనుభవించువాడు అక్రముగా ప్రవేశించినవాడుకాడు. (25 క. 324; 20 క. 708 నిండుకోర్టు).

ఈసెక్షను రయితీభూములకు అన్వయించుచున్నది. ఆలాటిభూముల ఆక్రమణప్రాహించతగిన స్వామ్యమునకు యెడమిచ్చుచున్నది. (ఇ. లా. రి. 27 క. 239). ఈసెక్షను షేర్రి సుంకములు మరియు యీలాటివాటికి అన్వయించదు.

భూమిని ఆక్రమించుకొని నతను తాను పన్నుచెల్లించుతానని వొప్పుకొనుట వలననే అటు ఆక్రమించుకొని నతను రయితుకాచాలడు. (13 పీ. రి. 94).

11 వ అధ్యాయము.

సర్వే, హక్కుల రెకార్డు, పన్నుల సెటిల్మెంటు.

సర్వే చేయునట్లును హక్కుల రెకార్డు తయారుచేయునట్లును ఉత్తరువు చేయుటకు లోకల్ గవర్‌న్మెంటు వారికిఁగల అధికారము.

164. (1) ఒక యెస్టేటునుగాని ఒక యెస్టేటు భాగమును గాని ఒక రెవిన్యూ ఆఫీసరు సర్వే చేసి హక్కుల రెకార్డును తయారు చేయవలయునని ఆజ్ఞాపించుచు లోకల్ గవర్‌న్మెంటువారు ఈ క్రింది సంగతులలో ఒక హుకుము చేయ వచ్చును, ఆ సంగతులు ఏవనఁగా:—

(a) (i) భూస్వామి లేక రయితులు, లేక,

(ii) భూస్వాముల మొత్తసంఖ్యలో సగముమంది కంటె తక్కువకాకుండ భూస్వాములు, లేక

(iii) ఎస్టేటులో లేక దాని భాగములో ఏ భూస్వామికి లేక దామాషాసంఖ్య భూస్వాములకు ఉండునట్టి ప్రయోజనమైనది

భూస్వాములందఱికి దానిలో నుండునట్టి భాగముల మొత్తములో సగమున కంటె విలువలో తక్కువ కాకుండ నుండునో ఆ భూస్వామి లేక దామాషా సంఖ్యభూస్వాములు, లేక

(iv) రయితుల మొత్తపుసంఖ్యలో నాలవవంతుకు తక్కువ కాని రయితులు—

కర్చులు ఇచ్చుటకుఁ గాను లోకల్ గవర్‌న్మెంటువారు ఆజ్ఞాపించునంత మొత్తమును డిపాసిటుచేసి లేక దానికి జామీను ఇచ్చి అట్టిహుకుము కొఱకయి దరఖాస్తు పెట్టుకొను నెడల;

(b) సామాన్యముగా రయితులకుఁ గాని ఒక యెస్టేటు యొక్క లేక ఒక యెస్టేటు భాగముయొక్క భూస్వామికిఁగాని చట్టపురీత్యా గల హక్కులను వారు లేక అతఁడు తమ లేక తన హోదాలలో అనుభవించు నట్లు చేయుటకై అట్టి రెకార్డును తయారు చేయవలసి యున్నదని లోకల్ గవర్‌న్మెంటువారు తలఁచినయెడల, లేక అట్టి రెకార్డును తయారు చేయుట వలన సామాన్యముగా రయితులకును వారిభూస్వాములకును ఉన్నట్టి లేక బహుశః కలుగఁగల ప్రమాద మయిన వివాదము పరిష్కార మగు నని లేక అఁగిపోవునని తోఁచినయెడల; లేక

(c) ఆ యెస్టేటు గవర్‌న్మెంటువారిచే నిర్వహింపఁబడు చుండునట్టి, లేక కోర్ట్ అఫ్ వార్డ్సు వారి విచారణలో నుండునట్టి యెస్టేటు అయిన యెడల.

(2) ఈ సెక్షనును బట్టి చేయఁబడిన హుకుమును గుఱించి అఫిషల్ గెజెటులో చేయఁబడు ప్రకటన ఆహుకుము క్రమముగా చేయఁబడిన దనుటకు ఖండితమైన సాక్ష్యముగా నుండును.

(3) సర్వేను ఎల్లలును గుఱించిన 1897 వ సంవత్సరపు మదరాసు ఆక్టు ననుసరించి సర్వే చేయవలయును; మఱియు హక్కుల రెకార్డును, లోకల్ గవర్‌న్మెంటువారిచే నిర్ణయింపఁబడు విధులననుసరించి తయారు చేయవలయును. మఱియును లోకల్ గవర్‌న్మెంటువారు అట్లు ఆజ్ఞాపించిన పక్షమున సదరు రెకార్డులో ఈ క్రింది విషయములను గుఱించి ప్రతి రయితు

యొక్కయు భూస్వామి యొక్కయు అన్ని హక్కులను పూచీలను గుఱించిన రెకార్డు ఉండవచ్చును. (అవి యేవి యన):—

(i) చెఱువునుండిగాని, బావినుండి గాని, లేక యింక ఏదైన ఇతరమయిన జలాధారమునుండిగాని వచ్చు నీటిని వ్యవసాయపు పనులకుఁ గాను రైతులచే ఉపయోగ పెట్టుకొనఁబడుట;

(ii) ప్రతిరయితు యొక్క అధీనములో నుండు భూమి సాగుబడికిఁ గాను నీటిపాఱుదలను పొందుట కొఱకయిన పనులను, అట్టి పనులు సదరు భూమి యొక్క హద్దుల లోపల ఉండినను ఉండక పోయినను, బాగు చేసి కాపాడుట.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టు యొక్క 101 వ సెక్షనును అనుసరించివున్నది.

ఈ సెక్షను ప్రకారము ఒక వుత్తరువుచేసినయెడల, హక్కుల రెకార్డులు అన్వయించు ప్రదేశములోనివున్న మామూలువిషయమై యేవ్యాజ్యమును లేక దరఖాస్తును పట్టుటకు గాని లేక వ్యవహరించుటకు గాని ఏసివిల్ లేక రివిన్యూ కోర్టును ఆటంకపరచు చున్నది. 182 వ సెక్షనును అనుసరించి నిర్ణయమైన ప్రదేశములోని భూస్వామియొక్క యావత్తు సొంతభూమిని సర్వేచేసి రెకార్డును తయారుచేయ వలయునని లోకల్ గవర్నమెంటు వారు వుత్తరువు చేయవచ్చును.

168 వ సెక్షనుయొక్క వివరణముప్రకారము ఒక భూస్వామి తన యెస్టేటునుగాని, లేక యెస్టేటులోనిభాగమునుగాని హంగామిగా కౌలుకు యిచ్చియున్నప్పటికిని పన్నునిర్ణయమునకుగాను దరఖాస్తుచేయవచ్చునని బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 101 వ సెక్షనులోవివరణము వుండినప్పటికి ఆలాటి వివరణమును ఈసెక్షనులో నమూదుపరచలేదు.

హక్కుల రెకార్డులో వుండవలసిన తపశీళ్లు 165 వ సెక్షనులో వివరించబడివున్నది. 165 వ సెక్షనులోని తపశీళ్లు 166 వ సెక్షప్రకారము రెకార్డుచేసి సంగ్రహించినయెడల ఈ అధ్యాయములో వుద్దేశించిన హక్కుల రెకార్డు అవుచున్నది. (9 క. పీ. నో. 504).

హక్కులరెకార్డు తయారుచేయుటనుగురించి చేయబడిన వుత్తరువుమీద సివిల్‌కోర్టుకు అప్పీలువుండదు. (179 వ సెక్షనుచూడుము).

భూస్వాములకు సర్వేచేయించుకొనుటకు యెంతహక్కువున్నదో ఆలాటిహక్కు రయితులకుకూడ వుండవలయునను వుద్దేశ్యముతోటి రయితు అను పదములనున్ను ఏదామాషాన వుండు రయితులు దరఖాస్తుచేయవలసినదిన్ని ఈసెక్షనులో నమూదుపరచబడినది.

ఎస్టేటు పూర్తిగా గాని లేదా ఆ ఎస్టేటుభాగమునుగాని సర్వేచేసి హక్కుల రెకార్డును తయారుచేయవలయునని వున్నది. ఎస్టేటులో యెంత స్వల్పభాగమునకైనను గాని యే పాటిగొప్ప విస్తీర్ణమునకు గాని నిర్ణయించబడిన షరతుల ప్రకారము సర్వే చేయించుటకు హక్కుల రెకార్డును తయారుచేయించవలయునని కోరుటకున్ను దరఖాస్తుచేయవచ్చును.

ఈసెక్షనులో అఫిషియల్ గెజటులో గవర్నమెంటువారి వుత్తరువును గురించి ప్రకటన మూలముగా ప్రచురపరచినపుడు, ఆలాటిప్రకటన ఆవుత్తరువును క్రమముగాచేయబడినదనుటకు ఖండితమైన సాక్ష్యముగావుండునని వుండుటవలన, ఈ సెక్షనుయొక్క (b) మొదలు (c) వరకువుండు క్లాజులలో వివరించిన షరతులలో యేదైనవొకదానిప్రకారము జరుగలేదని సదరు ప్రకటనను రద్దుచేయుటకు కారణమువుండదు.

165. పైకడపటి సెక్షనునుబట్టి హుకుము చేయఁబడినపుడు, రెకార్డు చేయవలసిన వివరములను ఆ హుకుములో ఉదాహరింపవలయును, మఱియు ఆవివరములలో, మఱివేఱె వివరములు లేకయేగాని లేక వానితో కూడఁగాని, ఈ క్రిందివానిలో కొన్ని యయినను లేక, అన్నియయినను ఉండ వలయును, అవి యేవనఁగా:-

వివరములను రెకార్డు చేయ వలయును.

(a) ఎస్టేటులో లేక దానిభాగములో ప్రతి రయితు యొక్క భూస్వామిపేరును ప్రతి భూస్వామి పేరును ;

(b) రయితు యొక్క పేరును, రయితు అనుభవపు హక్కుగల రయితా లేక అనుభవపు హక్కు లేని రయితా అను విషయమును, లేక రయితు లేని పక్షమున అనుభవించు వానియొక్క పేరును ;

(c) గ్రామపు సర్వే మాపులో చూపియున్న ప్రకారము, రయితు పెట్టుకొని యున్న భూమియొక్క ఉనికి, విస్తీర్ణము, ఒకటి లేక యెక్కువ హద్దులు ;

(d) భూమి నీటిపాఱుదల గలదియా పాఱుదలలేనిదియా, లేకతోఁట భూమియా, నీటి పాఱుదల గలదిగా నున్న పక్షములో రెండు పంటలా ఒక పంటయా ;

(e) రెకార్డు తయారు చేయఁబడు చుండు కాలమందు చట్టపు సమ్మతముగా చెల్లింపనగు పన్ను, మఱియును 30 వ సెక్షను (i) వ క్లాజు (a) నిబంధన వలని లాభమునకు రయితు హక్కు గలిగి యున్నాడా ;

(f) ఆ పన్ను ఎట్లు నిర్ణయింపఁబడినది ; డిక్రీని బట్టియా, లేక యీ యాక్టుయొక్క నిబంధనల ననుసరించియా, లేక యితర విధముగనా ;

(g) ఆ యధీన భూమికి చట్టపు సమ్మతముగా ఉన్నట్టి యే వయిన హక్కులు ;

(h) పన్ను క్రమముగా హెచ్చునట్టి దయినయెడల, అది యే కాలములలో హెచ్చునో అట్టి కాలములు, ఏ మొత్తములుగా హెచ్చునో అవియును ;

(i) ఆ భూమిని పన్ను లేకయే పెట్టుకొనియున్నట్లు చెప్పఁబడునెడల, పన్ను వాస్తవముగా చెల్లింపఁ బడుచున్నదా లేదా ; పన్ను చెల్లింపఁ బడని యెడల, అనుభవ దారుఁడు ఆ భూమిని అట్టి పన్ను చెల్లింపక యే ఉంచుకొనుటకు హక్కు గలిగి యున్నాఁడా ; అట్లు హక్కు గలిగియున్న యెడల, ఏ యధికారము మీఁద ; ఆ భూమిపన్ను ఇయ్యవలసినదిగ నుండినయెడల, చెల్లింపవలసిన పన్ను ;

(j) 164 వ సెక్షను (3) వ సబ్ సెక్షనుననుసరించి ఉత్తరువుచేయఁబడిన నీటిపాఱుదల హక్కుల రెకార్డు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టు యొక్క 202 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షనులో నుండు విషయముల పైకి వీటి విషయమై సివిల్ కోర్టులో వ్యాజ్యము ద్వారా విమర్శించ వలసినందుకు 173 వ సెక్షనును చూడుము.

క్లాజు (b) లో "అనుభవించువానియొక్క పేరు" అని నమూదుపరచుట వలన రయితులు కానటువంటిన్ని వుత్తరువులేకను పన్ను లేకయే అనుభవించువారలనున్ను, పన్ను చెల్లించక భూమిని వుత్తరువులేక అక్రమించుకొనియుండు అక్రమప్రవేశము చేసినవారినిన్ని చేర్చుకొనగలదు. అలాటివారు రయితులు గాకపోయినను వారియొక్క పేరును హక్కుల రెకార్డులలో నమూదుపరచి, వారువాస్తవ్యముగా అక్రమప్రవేశము చేసినవారుగా వున్నయెడల వారు అక్రమప్రవేశము చేసినవారు అనువగాను హక్కుల రెకార్డులో వ్రాయవలయును.

క్లాజు (c) లో ఒకటి లేక యెక్కువహద్దులను నమూదుపరచవలయునని వున్నది. ప్రతి భూమియొక్క నాలుగు దిశలలోని హద్దులను నమూదుపరచవలసి వచ్చిన యెడల రెకార్డు బాహుళ్యమగును. అలాగు చేసినయెడల బహు జరూరుగా ఖర్చుకూడా హెచ్చును.

"రెకార్డు తయారుచేయు కాలమందు" అని క్లాజులో వుండుటవలన చట్టముయొక్క అర్థము స్పష్టమగుచున్నది. యేలననగా "చెల్లింపనగుపన్ను" అను మాటలవల్ల ఇదివరలో చెల్లించుపన్ను అనియా, లేక ముందు వుత్తరోత్తర చెల్లించవలసినపన్ను అనియా, లేక రెకార్డు తయారుచేయుకాలములో చెల్లించబడుచుండు పన్ను అనియా, అను సందేహము వుండును.

మొదటి రెకార్డును ప్రకటించుటయు దానినిగుఱించి ఆక్షేపణలను గ్రహించుటయు

166. (1) హక్కుల రెకార్డును తయారు చేయు ఆఫీసరు, తనకు యుక్తమని తోఁచు విచారణను జరిగించి, యెస్టేటుకు లేక యెస్టేటు భాగమునకు మొదటి రెకార్డును పూర్తి చేసిన మీఁదట, అతఁడు దాని మసోదాను, నిర్ణయింపఁబడిన ప్రకారముగాను, నిర్ణయింపఁ బడిన కాలము వఱకును ప్రకటించి అందులో దాఖ లయినట్టి యే పద్దును గుఱించి యైనను లేక దాఖలు కాకుండ విడిచి వేయఁబడిన యే పద్దును గుఱించి యైనను సదరు ప్రకటన జరుగుచుండు కాలములో చేయఁబడునట్టి యేదయిన ఆక్షేపణను గ్రహించి ఆలోచింప వలయును.

కడపటి రెకార్డును ప్రకటించుట.

(2) అట్టి ఆక్షేపణలు లోకల్ గవర్నమెంటు వారు నిర్ణయించెడి విధులనుబట్టి ఆలోచింపఁబడి పరిష్కరింపబడిన మీఁదట, పైని చెప్పఁబడిన ఆఫీసరు ఆ రెకార్డును అఖరుగా తయారుచేసి, నిర్ణయింపఁ బడిన విధమున సదరు ప్రదేశములో ప్రకటింపఁ జేయవలయును; మఱియు ఆప్రకటన యయినది, ఆరెకార్డు ఈ యధ్యాయమునుబట్టి క్రమముగా చేయఁబడిన దనుటను గుఱించి పరిష్కార మైన సాక్ష్యమై యుండును.

(3) ప్రత్యేకమయిన మసోదాను, లేక కడపటి రెకార్డ్లను, ఎస్టేటు యొక్క వేఱువేఱు భాగములకు ఈ సెక్షనునుబట్టి ప్రకటింప వచ్చును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 103 A సెక్షనును అనుసరించి వున్నది.

రెండవ సబ్ సెక్షన్ ప్రకారము ప్రచుర పరచబడిన హక్కుల రెకార్డులలోని వివరములను సివిల్ కోర్టులవల్లను, రెవిన్యూ కోర్టులవల్లను అములుజరుపు విషయమై 208వ సెక్షనును చూడ వలయును. హక్కుల రెకార్డు యొక్క కడపటి ప్రకటనను గురించిన పూర్వాగమును, ప్రకటనను గురించిన సాక్ష్యమును గురించియును 167 వ సెక్షనును చూడవలయును. 179 వ సెక్షను ప్రకారము హక్కుల రెకార్డులను యేర్పాటుచేయు విషయములోను, వాటిని ప్రకటిం

చుటలోను, సంతకము చేయుటలోను, లేక వాటిలో సాక్షిచ్రాలు చేయుటలోను సివిల్ కోర్టు వారు వ్యాజ్యమును పట్టకూడదు.

ఈయాక్టుయొక్క ఇతరక్లాజులలోను "చెల్లింపనగు పన్ను" అనుటవలన వుత్తరోత్తర చెల్లించవలసినపన్ను అని అర్థమివ్వదుగాని ప్రస్తుతముచెల్లించుతుండుపన్ను అని అర్థము.

165వ సెక్షన్ క్లాజు (i) వల్లపన్ను చెల్లించకయే అనుభవించబడుచున్నదా అటుల లేదా అన్నువిషయమున్ను అటుపన్ను చెల్లించకుండ అనుభవించుటకు ఆక్రమించినతనికి హక్కు వున్నదా అనువిషయమైన్ని విచారించి రెకార్డుచేయుటకు రెవిన్యూ ఆఫీసరుకు అధికారము వున్నదని వ్యక్తముగా తెలియపరచుచున్నది.

హక్కుల రెకార్డు అనుమాటకు ఈయాక్టులో నిర్వచనము యివ్వలేదు; గాని సర్వే చేయుచు హక్కుల రెకార్డును తయారుచేయవలయునను వుత్తరువులో 165 వ సెక్షనులో వుండువివరములను అంతయుగాని లేక కొంతగాని కలిగినటువంటి రెకార్డును హక్కుల రెకార్డు అని భావించవలయును.

హక్కులరెకార్డులను తయారుచేసి నతను పైసలుచేసిన విషయములో 28 క.471 ను చూడవలయును. కొన్నిభూములను కొలుచుటలో వుపయోగించవలసిన కొలత పరిమాణము పొడుగువిషయమై తకరారువుండినపుడు అది "ఆక్షేపణ" అని అనిపించుకొనదు. (26 క 556, 22 క. 477).

ఈసెక్షన్ ప్రకారము ఒక ఆక్షేపణను నిరాకరించుతూ చేయబడినవుత్తరువు కాలనిర్ణయపు ఆక్టుయొక్క రెండవషెడ్యూలులోని 14వ ఆర్టికలుప్రకారము గవర్నమెంటు ఆఫీసరు వలనచేయబడిన వుత్తరువుకాదు. (11 క. పీ. నో 48).

యావత్తు యెస్టేటుకు వొకటే కాలమున రెకార్డును ప్రచురముచేయవలసిన జరూరు లేదని ఈక్లాజువల్ల స్పష్టపడుచున్నది.

ఈసెక్షనుయొక్క మొదటిసబ్ సెక్షనుప్రకారముచేయబడు ఆక్షేపణలకు స్టాంపు అంటించనక్కరలేదు.

హక్కులరెకార్డుయొక్క కడపటి ప్రకటననుగుఱించియు, అదిసరియైనదనుటను గుఱించియునూహ.

167. (1) ఈయధ్యాయము ననుసరించి తయారు చేయఁబడి ప్రకటింపఁబడిన హక్కుల రెకార్డు లేక క్రమముగా సర్టిఫై చేయఁబడిన దాని నకలు లేక దానినుండి ఎక్స్ట్రాక్టు ఏ వ్యాజ్యెములో లేక యితర చర్యలో దాఖలు చేయఁబడుచున్నదో అట్టి యే వ్యాజ్యెములోఁగాని లేక చర్యలోఁగాని, అట్టి హక్కుల రెకార్డు, (ఆఖరుగా ప్రకటింపఁబడ) లేదని స్పష్టముగా వాదింపఁబడిననే తప్ప, ఆఖరుగా ప్రకటింపఁ

బడినదిగాని ఊహింపఁబడును; మఱియును ఈ యధ్యాయము ననుసరించి ఒకహక్కుల రెకార్డు ఆఖరుగా ప్రకటింపఁబడినదని చెప్పు నట్టి అహక్కుల రెకార్డు ఏ యెస్టేటుకు లేక యెస్టేటులోని భాగమునకు సంబంధించునో అట్టి యెస్టేటు లేక యెస్టేటులోని భాగము మొత్తముగాఁగాని లేక భాగములుగా గాని ఏడిస్ట్రిక్టులో నున్నవో అట్టి డిస్ట్రిక్టుయొక్క రెవిన్యూ ఆఫీసరుచేఁగాని లేక కలెక్టరుచేఁగాని చేవ్రాలు చేయఁబడిన సర్టిఫికేటు అట్టి ప్రకటనమునకు పరిష్కారమైన సాక్ష్యముగానుండును.

(2) లోకల్ గవర్నమెంటువారు ప్రకటన ద్వారా, ఏ యెస్టేటు విషయములోనయినను లేక ఒక యెస్టేటులో ఏభాగము విషయములోనయినను, దానిలో చేరియుండు ప్రతి గ్రామమునకుఁగాను ఒక హక్కుల రెకార్డు ఆఖరుగా ప్రకటింపఁబడినదని ప్రకటింపవచ్చును.

(3) అట్లు ప్రకటింపఁబడినట్టి ఒకహక్కుల రెకార్డులో నుండెడి ప్రతి పద్దును అట్టి పద్దులో సూచింపఁబడిన విషయమునకు సాక్ష్యముగానుండును; మఱియును అది సరియైనదిగా నుండలేదని రుజువు అగునంత వఱకును, సరియైనదిగాని ఊహింపఁబడును.

నోట్సు:—ప్రకటనయొక్క సాక్ష్యమునుగురించిన నిబంధనయొక్క ఫలమును గురించి 32 క. 336 ను చూడవలయును.

పన్నుల యొక్క (సెటిల్మెంటు) నిర్ణయము.

168. (1) 166 వ సెక్షను (2) వ సబ్ సెక్షనును బట్టి హక్కుల రెకార్డుయొక్క ఆఖరు ప్రకటనతేది లగాయతు రెండుమాసములలోఁగా, భూస్వామిగాని లేక రైతులుగాని, (రయితులయిన పక్షమున, గ్రామములోని అధీనభూముల కుల్లువిస్తీర్ణములో నాలవవంతునకు తక్కువ లేని భూమిని అధీనమందుఁగలరైతులు), పన్ను (సెటిల్మెంటు) నిర్ణయమునకుఁగాను దరఖాస్తు దాఖలు చేసిన యెడల, రెవిన్యూ ఆఫీసరు, లోకల్ గవర్నమెంటు వారు అట్లు ఆజ్ఞాపించిన యెడల ఆ భూమి విషయమై ఒక యుక్తమయి నట్టియు న్యాయమయినట్టియుఁపన్నును (సెటిల్) నిర్ణయింప వలయును.

వివరణము:—ఒక భూస్వామి, తన యెస్టేటుగాని, లేక యెస్టేటులోని భాగముగాని హంగామీగా కవులుకు ఇచ్చి యున్నప్పటికిని, పన్ను (సెటిల్మెంటు) నిర్ణయమునకుఁ గాను దరఖాస్తు చేయవచ్చును.

(2) ఈ సెక్షనును బట్టి పన్నులను నిర్ణయించుటలో, ఆ యాఫిసరు, విరుద్ధముగా రుజువు అగునంతవఱకు, ప్రస్తుత ముండునట్టి పన్ను లేక పన్ను రేటుయుక్తమయిన దనియు న్యాయమైన దనియు ఊహింప వలయును; మఱియును ఒకరయితు చెల్లింపవలసి యున్నపన్నుయొక్క రేట్లనునిచ్చయించుటకుఁ ఈ యాక్టులో నున్నట్టి నిబంధనలను గమనింప వలయును.

(3) రెవిన్యూ ఆఫిసరు, ఈసెక్షను ననుసరించినట్టియే సంగతిలోనైనను, తనకుయుక్తమనియు న్యాయమనియుతోఁచునట్టి పన్నునుగానిపన్ను రేటును గాని పార్టీలకు తెలుప వచ్చును; మఱియు అట్లు తెలుపఁ బడిన పన్నును పార్టీలు వాచాగాని వ్రాఁత మూలముగాఁ గాని అంగీకరించిన యెడల, అదియుక్తమైనట్టియు న్యాయమైనట్టియు పన్నుగా రెకార్డు చేయఁ బడవచ్చును; అంతట అది ఈ యాక్టు ననుసరించి క్రమముగా తీర్మానింపఁ బడినట్లు ఎన్నఁబడును.

(4) పార్టీలు పన్ను మొత్తమును గుఱించి రాజీపడిగాని వేఱువిధముగాఁగాని తమలో తాము సమ్మతించినపుడు, అట్లుసమ్మతించిన మొత్తము యుక్తమైన దనియు న్యాయమైన దనియు రెవిన్యూ ఆఫిసరు తృప్తిపర్చుకోవలెను; మఱియు అట్లు తృప్తిపర్చుకొన్న యెడల, అతఁడు, ఆలాగు సమ్మతింపఁబడిన మొత్తమును యుక్తమైనట్టియు న్యాయమైనట్టియు పన్నుగా రెకార్డు చేయవలయును గాని లేనియెడల అట్లు రెకార్డు చేయఁ గూడదు. అట్లు తృప్తిపడని యెడల, అతఁడు (2), (3) సబ్ సెక్షనులలో నిబంధింపఁబడియుండు ప్రకారము యుక్తమయినట్టియు న్యాయ మయినట్టియు పన్నును తానే (సెటిల్) నిర్ణయింప వలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 105 వ సెక్షనును అనుసరించి వున్నది.

సరియైన న్యాయమైన పన్నును తీర్మానించు అధికారము ఈ సెక్షను వలన మిక్కిలి విచక్షణగా యివ్వబడి వున్నది; ఆలాటి అధికారము ప్రత్యేకముగా మితిని నిర్ణయించెడి విచక్షణ అయిన పదములవల్ల తప్ప, మితిలో నుంచకూడదు.

ఈసెక్షనుప్రకారము చేయుబడిన దరఖాస్తు వ్యాజ్యముకాదు. (23 క. 723).

రెండవసబ్ సెక్షను 20 క. 579 (య లారిపోర్టులోవుండు తీర్పును అనుసరించి వున్నది చెల్లించబడుపన్ను సరియైనదిగాను న్యాయమైనదిగానువున్నట్టు రెవిన్యూ ఆఫిసరుకనుక్కొని అందువలన తగ్గించుటకుగానిలేక హెచ్చించుటకుగానిపన్నును మార్పుదలచేయునంతట, (1) వ సబ్ సెక్షన్ ప్రకారముసరియైన న్యాయమైనపన్నును యేర్పాటుచేయుబడినట్టు ఆవుత్తరువువల్ల అభిప్రాయము. (33 క 840).

పన్నులు ముందు సంవత్సరములకు అమలుజరుపవలయునుకాని జరిగిపోయిన సంవత్సరములకు అమలు జరుపకూడదు. (20 క. 906).

పన్ను నిర్ణయము ముందుకు అముల్లోకిరావలయునుగాని గతించిన కాలముఅన్వయించదు.

ఈసెక్షనుప్రకారము చేయుబడు ఆక్షేపణ అర్జీలకు స్టాంపు అంటించనక్కరలేదు.

ఈ సెక్షనుననుసరించి భూస్వామిగాని లేదా రయితుగాని పన్నులను తీర్మానించుటకు దరఖాస్తుచేయనపుడు, ప్రస్తుతము అముల్లోనుండు పన్నులను హక్కుల రెకార్డులలో చూపవలయును; ఇందుకు వ్యతిరేకముగా రుజువు పరచబడువరకు ఈ పన్నులు చెల్లించతగిన పన్నులనియును, ఇవి 28వ సెక్షను ప్రకారము సరియైన పన్నులనియును వూహించబడును.

ఇందులోని వివరణమువలన భూస్వామి స్వామ్యమును అనుభవించువతనికి కొంతకాలమువరకు యెస్టేటునుగాని అందులోకొంత భాగమునుగాని అనుకుబడిచేయుటవలన, ఆలాటి యెస్టేటులో చేరినభూములను సర్వేచేసి హక్కుల రెకార్డులను తయారుచేసి, పన్నులను తీర్మానించుటకు యేలాటి అభ్యంతరములేదు.

ఈ సెక్షనుయొక్క రెండవసబ్ సెక్షను ప్రకారము ప్రస్తుతమువుండు పన్ను న్యాయమైనదనిన్ని సరియైనదనిన్ని వూహించుటకు రెవిన్యూ ఆఫీసరు బద్ధుడుగావుంటున్నాడు. పన్నులను తీర్మానించటలోపన్నులు హెచ్చించుటకున్ను తగ్గించుటకున్ను యీయాక్టులో నిర్ణయించిన నిబంధనలను అనుసరించి ఆ ఆఫీసరు నడుచుకొన వలయును.

ఈ సెక్షను యొక్క మూడవ సబ్ సెక్షను ప్రకారము సరియైన పన్నును రెవిన్యూ ఆఫీసరు చెప్పవచ్చును; దానిని పార్టీలు వొప్పుకొనిన యెడల, ఆలాటి పన్ను సరియైన పన్ను అని రెకార్డు చేయకుండుటకు యేమియును కారణము కనిపించదు; అనగా దానిని రెకార్డు చేయవచ్చును.

రాజీనామావల్ల సరియైన న్యాయమైనపన్నులను యేర్పాటుచేయుటలో కలకత్తా హైకోర్టువారు ఈక్రిందవుదహరించినప్రకారము చెప్పినారు.

"రాజీనామా అర్జీయెవరివల్లనైతే యివ్వబడినట్టు వున్నదో ఆ ఒక్కొక్క రయితును రెవిన్యూ ఆఫీసరు విచారించవలసినది అతనిపనిగానున్నది. రయితు దీనిని ఒప్పుకొనంతట, ఇతర సాక్ష్యమున్ను వాదితేనందువలన, రయితుమీద అతను తెచ్చినకేసు అఖరయిపోవును, అనగానిలిచిపోవును. ఆ అర్జీనియిచ్చినట్టు రయితు వొప్పుకొనినయెడల, సెటిల్మెంటు ఆఫీసరు యేవిషయమై తాను వొప్పుకొన్నట్టు కనుక్కొన్నదిన్ని రయితువల్ల నిర్ధారణ చేసుకొన వలయును. కలెక్టరువలన చేయబడిన కొత్తకౌలతనుపోల్చి, హెచ్చువిస్తీర్ణమును తీర్మానించుటకువుండు ఆధారము విషయమైకొన్ని అర్జీవైనను అస్పష్టమైనదిగావున్నది. ఈవిషయమును

మిక్కిలి జాగ్రతగావిచారించవలయును. అతనిపూర్వపుఆధీనభూమియొక్కవిస్తీర్ణము యేమిగా అతను తెలిసికొనినదిన్ని, వొప్పుకొనినదిన్ని, ప్రతిరయితునున్ను విచారించవలయును. ఈఆధారములతోటి అర్జిలోవుదహరించిన షరతులను అనుసరించి హెచ్చుగావుండు భూముల మీద జాస్తిపన్నుకు రయితు బద్ధుడుగావున్నాడా అనువిషయమును అలాటికొలతలమీద తీర్మానము చేయుటకు సెటిల్మెంటు ఆఫీసరు తగినస్థితిలోవుండును.

"ఈషరాలు 1898 వ సంవత్సరం బెంగాల్ టెనెన్సి ఆక్టువల్ల పాత ఆక్టురద్దు అవుటకు పూర్వముచేయబడినవి. కొత్త ఆక్టువలన చట్టముబలపరచడమైనది. చట్టములో వుదహరించిన కారణములుగాక, ఇతర కారణములవలన ప్రస్తుతమువుండుపన్నును మార్పుదలచేయుటకుగానున్ను, హెచ్చువిస్తీర్ణమువలన పన్నుమార్చుటకుగానున్ను ఒడంబడికెలుగా వుండునటువంటి రాజీనామాలవిషయములో, సెటిల్మేంటు ఆఫీసరువలన తీర్మానించబడుపన్ను సరియైనదనిన్ని, న్యాయమైనదనిన్ని అతను తృప్తిచెందవలశిన అంశము ఈకొత్త ఆక్టులో వ్యక్తపరచడమైనది. రాజీనామాలు ధాఖలయిన అన్నికేసులలోను, ఒప్పుకోబడిన పన్నుయొక్క న్యాయమును పరీక్షించుటకు జరూరయిన విచారణచేసి, వుద్దేశించబడిన పన్నులు సరియైన న్యాయమైన విషయములో తానుతృప్తిచెందినదిన్ని లేక తృప్తిచెందనిదిన్ని నిష్కర్షగా తెలుపుతున్న, అందుకు కారణములను కూడ తెలుపుతూ రెవిన్యూ ఆఫీసరు వుత్తరువును రెకార్డు చేయవలయును. అతను అలాగు తృప్తిచెందిన యెడల పార్టీలు వొప్పుకొనిన పన్నులను తీర్మానించవలయును; అలాగు అతను తృప్తి చెందనంతట (2), (3) సబ్ సెక్షనుల ప్రకారము సరియైన పన్నును యేర్పాటు చేయవలయును.

సరియైన పన్నుల విషయమైన రాజీనామాలను ఒప్పుకొను విషయములో, రెవిన్యూ ఆఫీసరు బద్ధుడు కాడనిన్ని, వాటిని వొప్పుకొనుటకు ముందు ఈ ఆక్టుయొక్క అర్థము ప్రకారము పార్టీలవలన వొప్పుకొనబడిన మొత్తము సరియైనదనిన్ని న్యాయమైనదనిన్ని తృప్తిచెందుటకున్ను, అటుల అతను తృప్తిచెందనంతట (2), (3) సబ్ సెక్షనులలో యేర్పరచిన విధముగ సరియైన పన్నును అతనే తీర్మానించ వచ్చుననిన్ని. యేలాటి, సందేహములేక స్పష్టపరచుటకు ఈ (4) వ సబ్ సెక్షనును నమూదుపరచడము చట్టనిర్మాణము చేసిన వారియొక్క వుద్దేశ్యముగా వున్నది.

సెటిల్మెంటు రెకార్డును ముందుగా ప్రకటించుటయును సవరించుటయును.

169. (1) 168 వ సెక్షను ననుసరించి సెటిల్మెంటు పూర్తిచేయఁబడినపుడు, దానిలో భూస్వామి యొక్కయు రయితు యొక్కయు పేరును, అధీనభూమియొక్క విస్తీర్ణమును, లోకల్ గవర్నమెంటువారు ఆజ్ఞాపించునట్టి యితర వివరములును, దానికిఁగాను సెటిల్ చేయఁబడిన పన్నుమొత్తమును, చూపుచు రెవిన్యూ ఆఫీసరు దానిని రెకార్డుచేయించి దాని నకలొకటిని నిర్ణయింపఁ బడిన విధముగాను నిర్ణయింపఁబడిన కాలము వఱకును

ప్రకటింపించి. అట్టి రెకార్డులోని యేదాఖలాను గుఱించియయినను దానిలో వదలిపెట్టఁబడిన యేయంశమును గుఱించి యయినను ప్రకటన కాలములో చేయఁబడు ఏ యాక్షేపములనయినను అంగీకరించి యోచించి అట్టియాక్షేపములను లోకల్ గవర్నమెంటువారు నిర్ణయించెడి విధుల ప్రకారము పరిష్కరింప వలయును.

(2) రెవిన్యూ ఆఫీసరు తనంతటఁగాని నష్ట పడినట్టి యే పార్టీ అయినను దరఖాస్తు చేసికొన్నమీఁదటఁగాని, 170 వ సెక్షను ననుసరించి సెటిల్మెంటు రెకార్డు ఖాయపఱచెడి అధికారికి పంపఁబడుటకు పూర్వ మెప్పుడైనను, అందు దాఖలైయుండునట్టి యేపన్నునుగాని సవరింప వచ్చును.

అయినను, సంబంధించిన పార్టీలు హాజరగుటకును ఆ విషయమును గుఱించి విచారింపఁబడుటకును వారికి న్యాయమయిన నోటీసు ఇచ్చునంత వఱకును అట్టి దాఖలా యేదియు సవరింపఁబడకూడదు.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 104 E సెక్షనును అనుసరించివున్నది.

సెటిల్మెంటు రెకార్డునుఆఖరుగా సవరించుటయు, దానిని హక్కుల రెకార్డులో ఐక్య పఱుచుటయు.

170. (1) ఆక్షేపములన్నియు 169 వ సెక్షను ననుసరించి పరిష్కరింపఁబడిన మీఁదట రెవిన్యూ ఆఫీసరు సదరు సెటిల్మెంటు రెకార్డును, తనసలహాలకుఁ గల ఆధారములను తెలిపెడి పూర్ణ మయిన యొక వివరణముతోఁ గూడను తనకు ఆక్షేపములు ఏవయిన వచ్చియున్నయెడల వానిసంగ్రహము తోఁగూడను, లోకల్ గవర్నమెంటువారిచే నేమింపఁ బడిన ఖాయపఱచెడి అధికారికి పంపవలయును.

(2) సదరు ఖాయపఱచెడి అధికారి ఆ సెటిల్మెంటును సవరించియైనను సవరింప కుండనైనను మంజూరుచేయవచ్చును, లేక సవరణకొఱకు దానిని వాపసుచేయనైన చేయవచ్చును:

అయినను, సంబంధించిన పార్టీలు హాజరగుటకును ఆ విషయమును గుఱించి విచారింపఁబడుటకును వారికి న్యాయ మయిన నోటీసు ఇచ్చు నంత వఱకును దాఖలా యేదియు సవరింపఁబడఁగూడదు, లేక వదలి పెట్టఁ బడిన అంశ మేదియు భర్తీచేయఁబడఁగూడదు.

(3) ఖాయపఱచెడి అధికారి సెటిల్ మెంటు రెకార్డును మంజూరు చేసిన తర్వాత దానిని 166 వ సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షను ననుసరించి ప్రకటింపఁబడినట్టి హక్కుల రెకార్డులో ఐక్యపఱుప వలయును; అట్లు సవరింపఁబడినట్లుండెడు హక్కుల రెకార్డును నిర్ణయింపఁబడిన విధమున ఆఖరుగా మరల ప్రకటింప వలయును; మఱియు అట్టి ప్రకటన యైనది, సదరు రెకార్డు క్రమముగా చేయఁబడిన దనుటకు ముగింపైన సాక్ష్యముగానుండును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 104 F సెక్షనును అనుసరించి వున్నది.

ఆక్షేపణలమీద చెయ్యబడిన వుత్తరువుల మీది అప్పీళ్ల విషయమై 171 వ సెక్షనును అనుసరించ వలయును.

రెవిన్యూ పైయధికారికి అప్పీలును, అతఁడు సవరించుటయును.

171. 169 వ సెక్షను ననుసరించి చేయఁబడునట్టి యే యాక్షేపణ మీఁద నయిన రెవిన్యూ ఆఫిసరు జారీచేసెడు ప్రతిహుకుము మీఁదను, అప్పీలు చేయఁబడు హుకుము తారీఖునుండి రెండు నెలల లోఁగా అప్పీలు దాఖలు చేసిన యెడల అట్లు అప్పీలు చేసికోవచ్చును; మఱియు అట్టి అప్పీలు, లోకల్ గవర్నమెంటువారు విధిమూలముగా నిర్ణయించునట్టి రెవిన్యూ పైయధికార్లకుఁగాని యిందు విషయమై లోకల్ గవర్నమెంటువారివలన ప్రత్యేకముగా అధికార మీయఁబడెడు ఆఫిసరునకుఁగాని చేసికొనవలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 104 G సెక్షనును అనుసరించివున్నది.

రెవిన్యూబోర్డువారిచే సవరింపబడుట.

172. రెవిన్యూబోర్డువారు, ఏ సంగతిలోనైన దరఖాస్తు చేయఁబడిన మీఁదటఁగాని తమంతట తామేగాని ఏహక్కులరెకార్డునైనను లేక ఒక హక్కుల రెకార్డుయొక్క ఏదేని భాగమునైనను, 166 వ సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షను ననుసరించి ఆఖరుగా ప్రకటింపఁబడిన తేదినుండి రెండు సంవత్సరములకు లోపలఁగాని, లేక 168 వ సెక్షను ననుసరించి పన్ను సెటిల్ మెంటు అయ్యున్నయెడల, 170వ సెక్షనుయొక్క (3) వ సబ్ సెక్షను ననుసరించి మరల ప్రకటనమైన తేదినుండి రెండు సంవత్సరములకు లోపలఁగాని ఎప్పుడయినను, 173 వ సెక్షను ననుసరించి యొక సివిల్ కోర్టువారు జారీచేసిన యేహుకుమునైనను బాధించునట్లుగా తప్ప వేఱువిధముగా సవరించునట్లు, ఆజ్ఞాపింపవచ్చును.

అయినను, సంబంధించిన పార్టీలు హాజరగుటకును ఆ విషయమును గుఱించి విచారింపఁబడుటకును వారికి న్యాయమైన తరుణము ఇచ్చునంతవఱకును అట్టి ఆజ్ఞ యేదియు చేయఁగూడదు.

సెటిల్ మెంటు రెకార్డులోని దాఖలాలు సివిల్ వ్యాజ్యెముద్వారా ఎప్పుడు ఆక్షేపణార్హముగనుండును.

173. (1) 168మొదలు 171 వఱకు నుండెడు సెక్షన్లననుసరించి తయారు చేయఁబడినట్టియు 170 వ సెక్షనుయొక్క (3) వ సబ్ సెక్షను ననుసరించి ఆఖరుగా ప్రకటింపబడిన హక్కుల రెకార్డులో ఐక్యపఱుపఁ బడినట్టియు సెటిల్ మెంటు రెకార్డులోని యేదేని దాఖలావలనఁగాని, లేక పన్నును సెటిల్ చేయక పోవుటవలనగాని, అతృప్తిజెందెడి యే మనుష్యుఁడయినను, సదరు దాఖలా దేనికి సంబంధించియున్నదో లేక అట్లు చేయకపోవడము దేనివిషయములో జరుగుచున్నదో ఆభూమిని స్వాధీన పఱచుకొనుటకుగానైనట్టి వ్యాజ్యెమును పట్టుటకు అధికారము గల సివిల్ కోర్టులో ఒక వ్యాజ్యెము తేవచ్చును.

(2) అట్టి వ్యాజ్యెమును, 170 వ సెక్షనుయొక్క (3) వ సబ్ సెక్షను ననుసరించి హక్కుల రెకార్డు ఆఖరుగా ప్రకటింపబడిన తేదినుండి ఆఱు నెలలలోఁగాని, లేక 171వ సెక్షను ననుసరించి రెవిన్యూ అధికారికి అప్పీలుచేసికొనియున్నయెడల, అట్టి సంగతిలో అప్పీలు పరిష్కరింపబడిన తేదినుండి ఆఱు నెలలలోఁగాని, దాఖలు చేయవలయును.

(3) అట్టి వ్యాజ్యెమును ఈ క్రిందిహేతువులలో దేనిని బట్టి యైనను దాఖలు చేయవచ్చునుగాని వేఱే యే హేతువులనుబట్టియు దాఖలు చేయఁగూడదు, అవి యేవనగా:—

(a) భూస్వామి, రయితు, అను సంబంధము ఉన్నది, లేక లేదు;

(b) ఆ భూమి పన్ను చెల్లింపఁదగినది కాదు;

(c) ఆ భూమి పన్నుమాఫీగా అనుభవింపఁ బడుచున్నట్లు హక్కుల రెకార్డులో దాఖలై యున్నను, అది పన్ను చెల్లింపఁ దగినదేను;

(d) 165 వ సెక్షను యొక్క (d), (e), (j) క్లాజుల ననుసరించి చేయఁబడిన యే దాఖలామైనను సరియైనది కాదు;

(e) అనుకూలమైన రేటుచొప్పున అనుభవించు విషయమై యున్న ప్రత్యేకపు షరతులు తప్పుగా రెకార్డు చేయఁ బడినవి లేక వదలి పెట్టబడినవి;

(f) రెవిన్యూ ఆఫీసరు, 177 వ సెక్షను యొక్క నిబంధనల ననుసరించిన సెటిల్ చేయఁ బడినట్టి పన్ను ఏతేదినుండి అమలు లోనికి రావలయునో ఆ తేదిని తప్పుగా నిర్ణయించినాఁడు.

ఆలోచనసభలోని ఇండియా స్టేటు సెక్రిటరిగారిని అట్టి యే వ్యాజ్యెములోనైనను ప్రతివాదిగా చేయఁగూడదు.

(4) పన్నుకు సంబంధించిన దాఖలా సరియైనదికాదని కోర్టువారికి కనుపడినయెడల, వారు (3) వ సబ్ సెక్షనులో ఉదాహరింపఁబడిన (a), (b), సంగతులలో, పన్ను ఏదియు చెల్లింపవలసినది లేదని తీర్మానింపవలయును, లేక కలెక్టరు క్రమమైనట్టియు న్యాయమైనట్టియు పన్నును నిర్ణయింపవలెనని ఆజ్ఞాపింపవలయును; (c) సంగతిలో, వారు సదరుభూమి పన్ను చెల్లింపఁదగినదని తీర్మానింపవలయును; (d), (e) సంగతులలో, వారు దాఖలా పలానిదిగా నుండవలెనని తీర్మానింపవలయును; మఱియు (f) సంగతిలో, సెటిల్ చేసిన పన్ను ఏతేదినుండి అమలులోనికి రావలయునో ఆ తేదిని వారు తీర్మానింపవలయును.

(5) సివిల్ కోర్టువారు ఈసెక్షను ననుసరించి ఆఖరు హుకుములు గాని లేక యొకడిక్రీగాని జారీచేసినపుడు, వారు వానిని ఆ డిస్ట్రిక్టు కలెక్టరునకు ఎఱుక చేయవలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 104 A సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను యొక్క మొదటి సబ్ సెక్షనులో వుద్దేశించ బడిన వ్యాజ్యెము మూడవ సబ్ సెక్షనులలో వుదహరించిన కారణముల పైకి ఒక దానిని అనుసరించి తేవచ్చును. (1) హక్కుల రెకార్డును తయారు చేయవలయునని కాబడిన వుత్తరువు విషయములోగాని, (2) ఆలాటి రెకార్డును గాని అందులో యేభాగమునైనను గాని తయారు చేయు విషయమై

గాని, సంతకముచేయు విషయమై గాని, లేదా సాక్ష్యముగా సంతకము చేయు విషయమై గాని,(3) ఆలాటి రెకార్డులో దాఖలైన పైసలు కాబడిన పన్నును ఈ సెక్షనులో వివరించిన విధమున తప్ప మారు బాటుచేయు విషయములో గాని సివిల్ కోర్టులో వ్యాజ్యము తేకూడదు. స్పెసిఫిక్ రిలీఫ్ ఆక్టుయొక్క ఆరవ అధ్యాయము ప్రకారము కొన్ని కేసులలో ప్రకటనకు వ్యాజ్యెము తేవచ్చును. (179 వ సెక్షనును చూడవలయును).

ఒక రయితుకున్ను మరియొక రయితుకున్ను వుండు సివిల్ వ్యాజ్యెములను తీర్మానించుటకు సెటిల్ మెంటు ఆఫీసరుకు అధికారము లేదు. ఆజు బాజునుండు యిద్దరు రయితులకు దోవహక్కు విషయమై వుండు వివాదా సివిల్ స్వభావమైనది. (27 క. 364).

ఈ అధ్యాయమును అనుసరించి చేయబడు చర్యలలో ఇంఖిరాజ్ (మాన్యము) గా అనుభవమవుచువుండు భూమి రిజ్యూము (జప్తు) చేసి పన్ను కట్టుటకు సెటిల్ మెంటు ఆఫీసరుకు అధికారము లేదు. (20 క. 577).

ఏ భూమియొక్క హక్కు విషయమై యెస్టేట్లలో యిలాకా వుండు మనుష్యులలో గల యేతగాయిదానుఅయినను పట్టుటకు సెటిల్ మెంటు ఆఫీసరుకు అధికారము లేదు. (19 క. 641).

చేరుకగా వుండు యెస్టేట్లయొక్క స్వామిదార్లలో సద్భ్యాయుకోటి వుండు వివాదాలను తీర్మానించుటకు అతనికి అధికారము లేదు. (10 క. 643).

ఎల్లలను తీర్మానించుటలో జిల్లాయొక్క నిర్ణయమైనకొలతయేది అనుప్రశ్నవల్ల అవివాదమై యేర్పాటు చేయబడిన ఆపూను ఆవిషయమై రెకార్డు చేసినసాక్ష్యము మీద సర్వేచేయు వచ్చును. (17 క. 277).

యేతగాయిదాపడుచుండు యిద్దరు మనుష్యులలోని రయితుగా రిజిస్టరు చేయవలసినందుకు సెటిల్ మెంటు ఆఫీసరువలన తీర్మానము కాబడినపుడు అభూమిహక్కు విషయమై ఆపార్టీలలో దకిమిల్లాన గనుక సివిల్ వ్యాజ్యెములో ఆ తీర్మానమునకు తప్పు చేయబడియున్న విషయమని పనిచేయదు. (21 క. 378).

పార్టీలలో ఒకరు భూస్వామికిన్ని రయితుకున్ను వుండు అన్యోన్యసంబంధములు లేవు అని సంపూర్ణముగా నిరాకరించినపుడు, యేతగాయిదాను తీర్మానించుటకు రెవిన్యూ ఆఫీసరుకు అధికారము వున్నది. (30 క. 339).

174. 171 వ సెక్షను ననుసరించి అపీలుమీఁద చేయఁబడు యూవత్తు తీర్పులనుగుఱించియును, 173వ సెక్షను (5)వసబ్ సెక్షనునను సరించికలెక్టరుకునోటీసుపై చేయఁబడిన సివిల్ కోర్టుల యూవత్తు ఉత్తరువులను లేకడిక్రీలనుగుఱించియును, ఒక షరాను170వ సెక్షను ననుసరించి సెటిల్ మెంటు రెకార్డుపహక్కుల రెకార్డుతోడ ఐక్యవఱుపఁ బడినదో ఆ హక్కుల రెకార్డులో

171, 173 వ సెక్షన్ల ననుసరించిన తీర్పులనుగుఱించి షరానుహక్కుల రెకార్డులో వ్రాయుట.

వ్రాయవలయును; మఱియు అట్టిపరా సదరు రెకార్డుతాలూకు నొకభాగముగా నెన్నఁబడును.

సెటిల్మెంటులోని పొరపాట్లను రెవిన్యూఆఫీసరు సవరించుట.

175. (1) ఈవిషయమై లోకల్ గవర్నమెంటువారివలనఅందుకనిఅధికార మియ్యఁబడిన యే రెవిన్యూ ఆఫీసరు గాని, 168 వ సెక్షను లేక 169 వ సెక్షను ననుసరించిన యే యుత్తరువు యొక్కగాని లేక తీర్పుయొక్క గాని తేదినుండి పండ్రెండు నెలలలోఁగా, దరఖాస్తు పెట్టుకోఁబడిన మీఁదటఁగాని లేక స్వతహాగాఁగాని, యధార్థముగా చేసిన యే పొరపాటును గాని, సదరు పొరపాటు తనచేఁ జేయఁబడినను, లేక తనకంటె పైగ్రేడులో నుండని వేఱె యే రెవిన్యూ ఆఫీసరుచే చేయఁబడినను, సవరింపవచ్చును, కాని 171 వ సెక్షనును లేక 173 వ సెక్షనును అనుసరించి చేయఁబడిన ఉత్తరువు లేక డిక్రీ దేనిని గాని బాధించునట్లుగా సవరింపఁగూడదు;

అయినను, 171 వ, 173 వ లేక 179 వ సెక్షన్ల ననుసరించి అట్టి యుత్తరువుమీఁద లేక తీర్పుమీఁద అప్పీలు జరుగుచుండు నెడల లేక తీర్మానింపఁబడినయెడల, లేక సంబంధించిన పార్టీలు హాజరగుటకును ఆవిషయమును గుఱించి విచారింపఁ బడుటకును వారికి న్యాయమైన తరుణము ఇచ్చు నంతవఱకు, అట్టియుత్తరువు లేక తీర్పు దేనినిగాని అట్లు సవరింపఁగూడదు.

హక్కులరెకార్డులో పొరపాట్లను సవరించుట.

(2) ఈవిషయమై లోకల్ గవర్నమెంటువారివలన అందుకని అధికార మియ్యఁబడిన యేరెవిన్యూ ఆఫీసరుగాని, 166వ సెక్షను (2) వ సబ్ సెక్షను ననుసరించి హక్కుల రెకార్డు ఆఖయిరుగా ప్రకటింపబడినదని తెలుపు సర్టిఫికేటుయొక్క తేదినుండి పండ్రెండు నెలలలోఁగా దరఖాస్తు పెట్టుకోఁబడిన మీఁదటఁగాని లేక స్వతహాగాఁగాని, యధార్థముగాఁ జేసిన ఒక పొరపాటువలన నమూదుచేయఁబడినదని తనకు తృప్తికరముగా తెలియవచ్చు అట్టి హక్కుల రెకార్డులోని యేపద్దనుగాని సవరింపవచ్చును.

అయినను, 171 వ, 173వ లేక 179వ సెక్షన్ల ననుసరించి అట్టిపద్దును బాధించు ఒక అప్పీలు జరుగుచుండినను లేక తీర్మానింపఁబడినయెడల, లేక

సంబంధించిన పార్టీలు హాజరగుటకును ఆవిషయమునుగుఱించి విచారింపఁ బడుటకును వారికి న్యాయమైన తరుణము ఇచ్చునంతవఱకు, అట్టి సవరింపు ఏదియు చేయఁగూడదు.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 108 వ సెక్షనును అనుసరించివున్నది.

168 మొదలుకొని 171వఱకుండు సెక్షనులననుసరించి (సెటిల్డ్) నిర్ణయింపఁ బడిన పన్నులుసరియైనవనుటను గుఱించి ఊహ.

176. 173 వ సెక్షను నిబంధనలకు లోఁబడి, 168 నుండి 170 వఱకుండు సెక్షన్ల ననుసరించి నిర్ణయింపఁ బడినట్టియు, 166 వ సెక్షను ననుసరించి ఆఖరుగా ప్రకటింపఁ బడిన హక్కుల రెకార్డులో నమూదు చేయఁబడినట్టియు, లేక 171 వ సెక్షను ననుసరించి నిర్ణయింపఁ బడినట్టియు పన్ను లన్నియు సరిగా నిర్ణయింపఁ బడినట్లును, ఈ యాక్టుయొక్క తాత్పర్యములో యుక్తమైనట్టి న్యాయమైనట్టి పన్నుగా నున్నట్లును ఎన్నవలయును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 104 J సెక్షనును అనుసరించి వున్నది.

హక్కుల రెకార్డులనున్ను సెటిల్ మెంటు రికార్డులనున్ను ప్రథమమందు ప్రచురపరచిన దానిమీద చేయబడిన ఆక్షేపణ అర్జీలకుస్టాంపు అంటించనక్కరలేదు.(కోర్టుఫీజు ఆక్టుయొక్క 19 వ సెక్షను IX క్లాజును చూడవలయును). ముసాయిదా రెకార్డులో నమూదై వుండు యే విషయములోనేగాని, లేదా అట్టిరికార్డులో దాఖలుకాక తప్పిపోయిన యే విషయమును గురించియయినను చేయబడు ఆక్షేపణను ప్రథమమందు రెవిన్యూ ఆఫీసరు 166 వ సెక్షను ప్రకారము పుచ్చుకొని, యోచనచేయబడి సమ్మరిగా పైసలుచేయవలయును. ముసాయిదా రెకార్డు ప్రచురమయినతరువాత తయారుకాబడిన సెటిల్ మెంటు రెకార్డులో దాఖలుకాబడిన లేక వదలివేయబడిన యేవిషయమునుగుఱించియయినను చేయబడు ఆక్షేపణను 169 వ సెక్షను ప్రకారము రెవిన్యూ ఆఫీసరుపుచ్చుకొని, యోచించి సమ్మరిగా తీర్మానించవలయును.

169 వ సెక్షనుననుసరించి చేయబడిన ఆక్షేపణననుసరించి రెవిన్యూ ఆఫీసరువల్ల చేయబడిన వుత్తరువుమీద అతనిపై రెవిన్యూ అధికారికి అప్పీలుచేయవచ్చును. ఆఖరున రెకార్డు ప్రచురపరచబడినపుడు, అవిసరియైనవికావని కనుపరచబడిననే తప్ప, అందులో వుండునవి యావత్తు సరియనివూహించవలయును, హక్కులరెకార్డులలో నమూదుచేయబడిన లేక నమూదు చేయకతప్పిపోయిన దేనివిషయమైగాని యేమైనా ఆక్షేపణలమీద సమ్మరిగా తీర్పును పార్టీలు పొందవచ్చును.

వారికిచ్చినట్టుమైన యేవిషయమునుగురించి గాని ఇంకనుచర్యపుచ్చుకొనవలయునని కోరెడుపక్షమున వారు సివిల్ కోర్టులో వ్యాజ్యమునుదాఖలుచేయవచ్చును. తీర్మానించబడిన పన్ను విషయమై యెవరైనను నష్టముపొందినటుల యెంచినయెడల 170 వ సెక్షను 3వ సబ్ సెక్షను ప్రకారము హక్కుల రెకార్డును ఆఖరున ప్రచురపరచిన తారీఖులగాయతు ఆరునెలలలోపుగా గాని లేదా—171వ సెక్షనుప్రకారము రెవిన్యూ అధికారికిచేయబడిన అప్పీలు పైసలు కాబడిన తేదిలగాయతు ఆరుమాసములలోపలగాని వ్యాజ్యమును దాఖలుచేయవలయును. అలాటి వ్యాజ్యము 173 వ సెక్షనుయొక్క (3) వ సబ్ సెక్షనులోనుండు కారణములనుబట్టి యే తేవలయును.

తీర్మానించినపన్ను నమూనుగాని లేదా సెటిల్ మెంటు రెకార్డులో పైసలుచేయబడిన పన్నును నమూనుపరచుటకు తప్పిపోవడముగాని పై ఆరు నెలలలోపల అప్పీలు చేయనంతట ఆఖరుదిగావుంటున్నది. తక్కిన నమూనులు సరియైనవని వూహించవచ్చును. హక్కుల రెకార్డును ఆఖరున ప్రచురపరచబడినతరువాత యెప్పుడైనను వ్యాజ్యముద్వారా అలాటివూహను ఎదురువాదము చేయవచ్చును. (179 వ సెక్షనును చూడవలయును). ఈ అధ్యాయముప్రకారము తయారుకాబడిన హక్కుల రెకార్డులో నమూను పరచినందువల్లగాని లేదా వాటిలోనమూదు పరచకపోవుటవల్లగాని అతృప్తిగావుండు యేమనుష్యుడైనను అతనిహక్కువిషయమై 1877వ సం॥ స్పెసిపిక్ రిలీపు ఆక్టుయొక్క 6 వ అధ్యాయము ననుసరించి దానిని ప్రచురపరచుటకు వ్యాజ్యమును తేవచ్చును. (179 వ సెక్షనుయొక్క మరానుచూడవలయును).

పన్నులను తీర్మానించువిషయమై గవర్నమెంటు వారు యింకను యేలాటి వుత్తరువులను చేయలేదు.

పన్నుయొక్క (సెటిల్మెంటు) నిర్ణయము ఎప్పటినుండిఅమలులోనికివచ్చునదియు హెచ్చింపనగు కాలమునకు పరిమితయు.

177. ఈ యధ్యాయమును బట్టి యేదయిన పన్ను నిర్ణయింపఁబడినపుడు, ఆ పన్నును నిర్ణయించు ఆఖరు ఉత్తరువు యొక్క లేక తీర్పుయొక్క తేదికి వెనువెంటనే వచ్చు రెవిన్యూ సంవత్సరము ప్రారంభము నుండి ఆ నిర్ణయము అములు లోనికి వచ్చును; అంతట దానిని, 30 వ సెక్షను యొక్క (2), (3) క్లాజులలో నిర్ణయింపఁబడిన కారణ ములనుబట్టి లేక అధీన భూమియొక్క విస్తీర్ణము వెనుక మాఱిన కారణమును బట్టి తప్ప, అటుపిమ్మట ఇరువది సంవత్సరముల కాలము వఱకు హెచ్చింపఁగూడదు; మఱియు అధీనభూమియొక్క విస్తీర్ణము మాఱినకారణమును బట్టి లేక 38 వ సెక్షను (1) టి సబ్ సెక్షను (a), (b) క్లాజులలో ఉదాహరింపఁబడిన కారణమును బట్టి తప్ప, సదరు కాలము లోఁగా దాని తగ్గింపఁగూడదు,

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనన్సి ఆక్టుయొక్క 110, 113 వ సెక్షనులను అనుసరించి వున్నది.

పన్ను నిర్ణయించినపుడు అలాగు నిర్ణయము కాబడిన వుత్తరువు తారీఖు తర్వాతవచ్చు రెవిన్యూ సంవత్సరము ప్రారంభము నుండి అమల్లోకి వచ్చును.

ఈలాగు నిర్ణయించిన తర్వాత ఇరువది సంవత్సరముల వరకు పన్నును హెచ్చించకూడదు; లేక తగ్గించనూ కూడను. ఇందుకు కొన్ని మినాయింపులు వున్నవి. 30 వ సెక్షనుయొక్క (2), (3) సబ్ సెక్షనులు అనగా భూస్వామి అభివృద్ధి పనిచేసినపుడును, గవర్నమెంటు వారివల్ల జలాధారముగాని లేకయేమైనా అభివృద్ధి పనిగాని చేయబడిన సందర్భములోను, 42 వ సెక్షనును అనుసరించి అధీన భూమి యొక్క విస్తీర్ణము హెచ్చు అయిన, ఈలాటి సందర్భముల లోనే ఈ యిరువది సంవత్సరముల లోపల పన్ను హెచ్చించ వచ్చును. తగ్గించువిషయములో అధీన భూమియొక్క విస్తీర్ణము తగ్గినదనే కారణముకోటి గాని లేదా 38 వ సెక్షనుయొక్క మొదటి సబ్ సెక్షనులోని (a), (b) క్లాజులను అనుసరించి (అనగా. అధీన భూమిలోని నేల, రయితుయొక్క తప్పులేకుండ, ఇసుక మేటవేయుటవల్ల గాని, లేక ఆకస్మికమైనట్టి గాని క్రమక్రమయినట్టి గాని వేరే నిర్దిష్టమైన హేతువువల్ల స్థిరముగా హీనదశకువచ్చిన యెడలగాని, లేక నీటిపారుదల గల భూమి విషయములో దానికి ఆధారమైనట్టి ఇరిగేషన్ వొర్కునుండి సరపరా శాశ్వతముగా 'నిలిచి పోయి యుండుట వల్ల) గాని లేక 42 వ సెక్షనును అనుసరించి విస్తీర్ణము తగ్గినగాని ఈ యిరువై సంవత్సరములలో పన్నును తగ్గించ వచ్చును.

హక్కుల రెకార్డు నుతయారుచేయుచుండఁగాచర్యలనునిలిపిపెట్టుట.

178. (1) 168 వ సెక్షనును బట్టి ఒక దరఖాస్తు చేసికొన్నపుడు, 170 వ సెక్షను (3) వ సబ్ సెక్షను ననుసరించి హక్కుల రెకార్డును ఆఖరుగా ప్రకటించిన తర్వాతనే తప్ప, 30, 38, 40 వ సెక్షన్ల ననుసరించి యేసివిల్ లేక రెవిన్యూ కోర్టులో గాని ఏ వ్యాజ్యము నైనను లేక చర్యనైనను ప్రారంభింపఁగూడదు లేక జరపఁగూడదు.

(2) హక్కుల రెకార్డును తయారు చేయుటకు ఆజ్ఞాపించుచు 164 వ సెక్షను ననుసరించి ఉత్తరువు చేయఁబడినపుడు, హక్కుల రెకార్డు ప్రయోగపడు ప్రదేశములో పన్నును మార్చుటకు ఏ వ్యాజ్యము నయినను లేక దరఖాస్తునయినను, అట్టి హక్కుల రెకార్డును ఆఖరుగా ప్రకటించిన తర్వాతనే తప్ప, ఏ సివిల్ కోర్టువారు గాని లేక రెవిన్యూ కోర్టువారుగాని అంగీకరింపఁగూడదు లేక జరపఁగూడదు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 111 వ సెక్షనును అనుసరించి వున్నది.

రెకార్డు కడపట ప్రచురపరచ బడిన తరువాత వ్యాజ్యమును దాఖలు చేయు విషయము ఈ సెక్షను యొక్క వుద్దేశ్యము. (23 క. 257 - 61).

పన్ను బాకీకిగాను వ్యాజ్యమును తెచ్చుటకు ఈ సెక్షను అడ్డు రాచాలదు. రయితు స్వాధీనములో వున్నట్టు కొలతవలన కని పెట్టబడిన హెచ్చు భూమికి హెచ్చు పన్నును చెల్లించుటకు రయితు వొప్పుకొనిన యెడల ఆలాటి హెచ్చు భూమిమీది హెచ్చు పన్నుకు తేబడిన దావా పన్ను మార్పుదలకు తెచ్చిన దావా కాదు. (20 క. 903).

వెడలగొట్టి స్వాధీనమును పొందుటకున్ను, ఫలనష్టమునకున్ను వ్యాజ్యము తెచ్చుటకు ఈ సెక్షను ఆటంక పరచచాలదు. (28 క. 34).

హక్కుల రెకార్డుతో సంబంధించిన పన్ను కొనట్టి యితర విషయముల లో సివిల్ కోర్టుల విచారణాధికారమునకు పరిమితి.

179. ఈ యధ్యాయముననుసరించి హక్కుల రెకార్డును తయారు చేయుటకు ఆజ్ఞాపించెడి యే యుత్తరువు విషయములోఁగాని లేక అట్టి రెకార్డును లేక దానిలో నే భాగమైనను సిద్ధము చేయుట, ప్రకటించుట, అందులో సంతకము చేయుట లేక సాక్షుల చేవ్రాలు తీసికొనుట, వీనివిషయములోఁగాని, లేక 173 వ సెక్షనులో నిబంధించి యుండునట్లు తప్ప, 168 మొదలుకొని 172 వఱకుండు సెక్షన్ల ననుసరించి నిర్ణయింపఁబడిన పన్నునుగుఱించి అట్టి రెకార్డులో ఏనమూదునైనను మార్చుటకుఁగాని, ఏసివిల్ కోర్టులోనైనను వ్యాజ్యెము తేఁగూడదు.

అయినను, ఒక మనుష్యుఁడు అనుభవించు చుండు నొకహక్కుతో సంబంధించినట్టియు, 164 వ సెక్షను (1) టి సబ్ సెక్షను ననుసరించి చేయఁబడిన ఉత్తరువునకు అనుగుణముగా సిద్ధము చేయఁబడిన హక్కుల రెకార్డులోని యేదైన నమూదు వలన లేక లోపము వలన అతఁడు అతృప్తి చెందిన యెడల, అతఁడు 1877 వ సంవత్సరపు స్పెసిఫిక్ రిలీఫ్ ఆక్టు (నిర్దిష్ట పరిహార శాసనము) యొక్క 6 వ అధ్యాయము ననుసరించి తన హక్కును సిద్ధాంత పర్చుటకొఱకు వ్యాజ్యెమును దాఖలు చేయువచ్చును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 111 A సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను యొక్క షరాలో వుదహరించ బడిన వ్యాజ్యెము, వ్యాజ్యకారణము పుట్టిన తారీఖు లగాయతు ఆరు సంవత్సరముల లోపల తేవచ్చును.

హక్కుల రెకార్డులో నమూదు కాబడిన వాటిని రద్దుపరచుటకు వ్యాజ్యమును తెచ్చుటజరూరులేదు, నమూదు కాబడిన అంశము పొరబాటులను కలిగి వున్నదను బయలు పరచుటకు తేబడు దావా సరియైన దావా. (11 క. వీ. నో. 50., 30 క. 20).

హక్కుల రెకార్డు తయారు చేయుడము "విచారణ నెరవేర్పుటకు" (అడ్మినిస్ట్రేషనుకు) జరూరయిన అంశము కాబట్టి యిందుమీద కోర్టులకు అధికారము లేదు, గాని కొన్ని సందర్భములలో రికార్డుకు వ్యతిరేకముగా వుండు హక్కులను ప్రచురపరచి, సెటిల్ మెండు రికార్డులో వుండుపన్నును రివైజు (సవరణ) చెయ్యవచ్చును. ఇది ఈ సెక్షను యొక్క సారాంశముగా వున్నది.

ఈ యధ్యాయము క్రిందవచ్చు చర్యలకర్చులు.

180. (1) ఈ యధ్యాయమునుబట్టి ఒక హక్కులరెకార్డును తయారుచేయుటకు ఆజ్ఞాపింపఁబడినపుడు లేక చేయుటకు పూనుకొన్నపుడు, ఏ యెస్టేటులో నయినను అందలి భాగములో నయినను ఈ యధ్యాయము యొక్క నిబంధనలను అములు జరుపుటలో గవర్న్మెంటువారికి తగిలిన కర్చులను, లేక ఆ కర్చులలో లోకల్ గవర్న్మెంటువారు ఉత్తరువు చేయునట్టి భాగమును, అట్టి యెస్టేటులోని లేక యెస్టేటుభాగములోని భూస్వామియును, రైతులును, అట్టి ఎస్టేటులోని ఏ భూమినైన హక్కుల రెకార్డులో చేర్చియుండిన యెడల అట్టి భూమిని అనుకూలమైన షరతులమీఁద పెట్టుకొని యుండువారును, సంగతి సందర్భముల నన్నిటిని యోచించి లోకల్ గవర్న్మెంటువారు నిర్ణయించునట్టి దామాషాల ప్రకారము అచ్చుకో వలయును; మఱియు ఏమనుష్యునిచేనైన అట్లు అచ్చుకోఁబడవలసిన సదరు కర్చుల దామాషా అయినది, భూమి శిస్తుగా భావింపఁ బడి భూమి శిస్తు బాకీగానున్న నెట్లో అట్లే, ఆయా సంగతికి తగినట్లు 1864 వ సంవత్సరపు మదరాసు రెవిన్యూ రికవరి ఆక్టు యొక్క లేక 1867వ సంవత్సరపు మదరాసు షహరులాండ్ రెవిన్యూ (సవరణ) ఆక్టుయొక్క నిబంధనల ననుసరించి రాఁబట్టుకోఁదగి యుండును.

(2) భూ స్వాములకును రయితులకును పంచిపెట్టుటకుఁ గాను ఈ యధ్యాయమునుబట్టి తయారుచేయఁబడిన సర్వే మాపులయొక్కయు హక్కుల రెకార్డుయొక్కయు నకళ్లను తయారు చేయుటకు తగులుకర్చును, ఈ యధ్యాయముయొక్క నిబంధనలను నెఱ వేర్చుటలో తగిలిన కర్చులలో నొకభాగముగా పేర్పవలెను.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 114 వ సెక్షను అనుసరించివున్నది

12 వ అధ్యాయము.

భూస్వామియొక్క సొంతభూమి.

భూస్వామియొక్క సొంత భూమిని గుఱించి మినహాయింపు.

181. 6, 8, 10, 11, 12, 19, 46 ఈ సెక్షన్లలోని దేదియు, భూస్వామియొక్క సొంతభూమిలో అనుభవపు హక్కును కలుగఁజేయదు, మఱియు అది సదరు భూమికి ఏ విధముననుప్రయోగపడదు.

అయినను, ఒక భూస్వామి తనసొంతభూమిని రయితీభూమిగా మార్చుటకు ఈ సెక్షనులో నుండునది యేదిగాని అతనిని ఆటంక పెట్టదు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 116 వ సెక్షనును అనుసరించివున్నది.

ప్రొప్రయిటరువల్ల కొంతకాలమువరకు కౌలుపొందినతనివల్ల భూమిని సాగుబడికి తేబడిన మరియొక మనుష్యుఁడు అతని భూస్వామియొక్క కౌలు అంత్యముకాగానే భూమిలో యేలాటిహక్కును కలిగివుండఁడు. (26 క. 546).

భూస్వాములకు స్వంతభూములువుంటున్నవిగాని యితరులకు వుండచాలదు.

భూస్వామి యొక్క సొంత భూమిని సర్వేచేయునట్లును రెకార్డును తయారు చేయునట్లును ఉత్తరువు చేయుటకు అధికారము.

182. ఒక నిర్దిష్ట మయిన ప్రదేశములో నున్నట్టి భూస్వామి యొక్క సొంత భూమి నంతయును సర్వేచేసి రెకార్డు చేయఁగలందులకు లోకల్ గవర్న్మెంటు వారు ఒక రెవిన్యూ ఆఫీసరునకు అజ్ఞాపించుచు, హుకుముచేయవచ్చును.

ఏ సివిల్ లేక రెవిన్యూకోర్టులోఁగాని యీ సెక్షననుసరించిన ఉత్తరువును ఆక్షేపింపఁ గూడదు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 117 వ సెక్షనున అనుసరించివున్నది.

భూస్వామి గాని అనుభవదారుఁడు గానిదరఖాస్తుచేసికొనిన మీఁదట సొంతభూమిని రెకార్డు చేయుటకు అధికారము.

183. (1) భూస్వామియొక్క సొంతభూమి యని చెప్పఁబడిన యే భూమి విషయములో నయినను, భూస్వామిగాని యే అనుభవదారుఁడైనఁగాని దరఖాస్తు చేసికొనిన మీఁదటను, కర్చులకుఁగాను కావలసిన మొత్తమును అతఁడు డిపాసిటు చేసినమీఁదటను, ఒక రెవిన్యూ ఆఫీసరు, ఈవిషయమయి లోకల్ గవర్న్మెంటువారిచే చేయఁబడిన విధులకులోఁబడి, ఆ భూమి భూస్వామియొక్క సొంత భూమియైనదియు కానిదియు కనుఁగొని రెకార్డు చేయవచ్చును.

(2) ఏయొడంబడికెలోఁగాని రాజీలోఁగాని, లేక కుట్రవలననైనను మోసమువలననైనను పొందఁబడినట్లు ఒక రెవిన్యూ ఆఫీసరునకు తృప్తికరముగా ఋజువయినట్టి యే డిక్రీలోఁగాని ఏమి చెప్పియున్నను సరె, అట్టి రెవిన్యూ ఆఫీసరు, ఏ భూమి నైనను 185 వ సెక్షనులో వివరింపఁబడియుండు స్వభావముగల తృప్తికరమయినట్టి సాక్ష్యమువలన భూస్వామియొక్క సొంత భూమిగా నున్నట్లు ఋజువుచేయఁబడిననే తప్ప దానిని అట్టిభూమిగా రెకార్డు చేయఁగూడదు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 118వ సెక్షనును అనుసరించివున్నది.

సొంత భూమిని రెకార్డు చేయుటకు చర్య.

184. 182 వ సెక్షనును బట్టియైనను 183 వ సెక్షనును బట్టియైనను ఒక రెవిన్యూ ఆఫీసరు పనిచేయునపుడు, 166, 167, 179, 180 సెక్షన్ల యొక్క నిబంధనలు కూడి నంతవఱకు ప్రయోగపడును:

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 119వ సెక్షనును అనుసరించివున్నది.

పదునొకండవ అధ్యాయమును అనుసరించి సర్వేచేయబడి హక్కుల రెకార్డుతయారు కాబడినపుడు, ఏ భూమి భూస్వామియొక్క సొంతభూమియైనది, యేవేవి అటుల కానిదియున్ను హక్కుల రెకార్డువలన విశదపడును.

పదునొకొండవ అధ్యాయములోని మొదట హక్కుల రెకార్డును ప్రకటించుటయును దానిని గుఱించిన ఆక్షేపణలను వినుటయును, కడపటిరెకార్డును ప్రకటించుటయును గుఱించి 166 వ సెక్షనులో వుండు నిబంధనలున్ను, హక్కుల రెకార్డుయొక్క కడపటి ప్రకటనను గురించియు, అది సరియైనదను వూహను గురించిన 167 వ సెక్షనులో నుండు నిబంధనలున్ను, సెటిల్ మెంటు రెకార్డును ఆఖరుగా సవరించుటయును, దానిని హక్కులరెకార్డులో ఐక్యపరచుటనుగురించి 179 వ సెక్షనులోవుండు నిబంధనలున్ను, పదునొకండవ అధ్యాయముక్రింద కాబడు కర్చుల దామాషానుగురించి 180వ సెక్షనులోనుండు నిబంధనలున్ను 182, 183 వ సెక్షనులప్రకారము జరుగు చర్యలకు అన్వయించునని ఈ 184 వ సెక్షనులో చెప్పబడివున్నది.

భూస్వామి యొక్క సొంత భూమిని నిశ్చయించుటకైన విధులు.

185. ఏ వ్యాజ్యెములోఁగాని లేక చర్యలోఁగాని యేభూమియైన భూస్వామి యొక్క సొంతభూమియా యను సంగతిని నిశ్చయింప వలసినది ఆవశ్యకమైనపుడు, ప్రదేశపు మామూలును, 1898 వ సంవత్సరము జూలై నెల 1టి తేదికిపూర్వము ఆ భూమి అతని సొంతభూమిగా నిర్దేశింపఁబడి గుత్తకుఇయ్యఁ

బడినదా యను సంశమును, హాజరు పఱుపఁబడు మఱి యే దయిన సాక్ష్యమును, యోచింప వలయును; కాని ఆ భూమి భూస్వామి యొక్క సొంతి భూమి యని ఋజువు చేయఁబడు వఱకును అది యట్టిది కాదని అనుకోవలయును. అయినను, ఈ యాక్టు ప్రారంభ మగుటకు పూర్వము అవ్యవహితముగా పండ్రెండు సంవత్సరముల వఱకు భూస్వామియే తన సొంతమైన లేక అద్దెకు పుచ్చుకోఁబడిన పశ్వాదులతో తన సొంత నవుకర్లచే గాని కూలివాండ్రచేఁ గాని సొంతభూమిగా సాగుబడి చేసినట్లు ఋజువైన భూమియంతయును భూస్వామియొక్క సొంతభూమిగా ఎన్న వలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సీ ఆక్టుయొక్క 185 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఋజువు పరచుబాధ్యత విషయమైన 6 అ. 286 ను చూడవలయును.

13 వ అధ్యాయము.

కట్టడములకొఱకును ఇతర కార్యములకొఱకును భూస్వామి భూమిని సంపాదించుట.

కట్టడముల కొఱకును ఇతర కార్యముల కొఱకును భూస్వామి భూమిని సంపాదించుట.

186. (1) ఒక భూస్వామి దరఖాస్తు పెట్టుకొన్న మీఁదటను,

అతఁడు తన యెస్టేటులోని ఒక యధీనభూమి యావత్తునైనను దానిలో కొంత భాగమునైనను, ఆ యధీన భూమియొక్క గాని, లేక ఆయెస్టేటు యొక్కగాని మేలునకు సంబంధపడునట్టి న్యాయమై తగినటువంటి యొక యుద్దేశము కొఱకయిగాని (అట్టి యుద్దేశములో నేలను కట్టడపునేలగా ఉపయోగించుట చేరును), లేక, మతసంబంధమైన, విద్యాసంబంధమైన, లేక ధర్మార్థమైన యే యుద్దేశము కొఱకైగాని, లేక, గనులను ఏర్పాటు చేసి వానిలో పనులు జరిపించుటకొఱకైగాని, సంపాదించుట కతనికి ఇష్టమున్నదని తృప్తిగా తెలిసిన మీఁదటను,

కలెక్టరు సర్టిఫికేటువలన ఆ యుద్దేశము న్యాయమైనదనియు తగినంతటిదనియు తమకు తృప్తిగా తెలియవచ్చినమీఁదటను, అసలు విచారణాధికారము గల ప్రిన్సిపల్ సివిల్ కోర్టువారు, తమకు యుక్తమని తోచునట్టి షరతులతో దానిని సంపాదించుటకు భూస్వామికి అధికార మిచ్చి ఆ యధీన

భూమి యావత్తునుగాని లేక అట్టి భాగమునుగాని తాము ఎట్టి షరతులను ఒప్పుకొందురో అట్టి షరతులమీఁద (రయితుకు పూర్ణప్రతీకారము ఇచ్చెడి షరతుతో సహా) తన హక్కును భూస్వామికి అమ్ముమని రయితును సదరు కోర్టువారు కోరవచ్చును.

(2) ప్రతీకార ద్రవ్యపు మొత్తమును నిర్ణయించుటలో కోర్టువారు సాధ్యమయినంతమట్టుకు 1894 వ సంవత్సరపు 1 టి ఆక్టు అయిన భూసంపాదనపు ఆక్టుయొక్క 23, 24 సెక్షన్లలోని నిబంధనలను అనుసరించి నడుచుకొనవలయును, మఱియు నిర్బంధ సంపాదనమునకయి ప్రతీకారముగా నుండుటకు భూమియొక్కయు రయితువలన చేయఁబడిన అభివృద్ధిపనులయొక్కయు పూరా కిమ్మతుతోడ నూటికి పదునైదువంతున జాస్తిగా చేర్చవలయును.

అయినను, గనులను ఏర్పాటుచేసి వానిలో పనులు జరిపించుటకొఱకై ఆభూమి సంపాదింపఁబడినయెడల, ఖనిజములవిషయములో ఏ హక్కునైనను రయితు కలిగియుండు పక్షములో, కోర్టువారు అట్టి హక్కునకుఁ గాను ప్రతీకారము ఇప్పించవలయును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 84 వ సెక్షనును అనుసరించి వున్నది.

భూస్వామికిన్ని రయితుకున్ను (కంపెన్‌శేషన్) పరిహారపు ద్రవ్యమును యేపద్ధతిని దామాషా చేయవలసినది 28 క. 146 ను చూడవలయును.

ఈ సెక్షనుప్రకారము సివిల్ కోర్టువారివలన చేయబడిన వుత్తరువు సివిల్ ప్రొశీడ్యూర్ కోర్టు యొక్క 2 వ సెక్షన్ ప్రకారము చేయబడిన డిక్రీకాదుగనుకనున్ను, సివిల్ ప్రొశీడ్యూర్ కోడ్డు 588 వ సెక్షన్ ప్రకారముగాని లేక ఆ ఆక్టుయొక్క మరియేనిబంధనప్రకారముగాని అప్పీలు చేయుటకు అనుమతి యివ్వబడలేదుగనుకనున్ను, ఆలాటి వుత్తరువు మీద అప్పీలు చేయుటకు వీలులేదు. (18 క. 271).

సర్టిఫికేటుప్రకారము సివిల్ కోర్టువారు అమలుజరుపవలసిన జరూరు లేదు. అయితే, కారణముయొక్క న్యాయమున్ను, చాలుటయున్ను తీర్మానించుటకున్ను, ఆసెక్షనుప్రకారము అమలుజరుపవలసిన యావత్తువిషయములను తీర్మానించుటకున్ను, జ్యూడిషియల్ విచారణను కోర్టువారుచేయవలయును. ఒక యూరోపియన్ మానేజరునియామకమున్ను, అతని సౌఖ్యమునకున్ను వసతికిన్ని కట్టడములను కట్టుజరూరు తగుమైనకారణములు కావు. భూమిని యేకారణము నిమిత్తముకావలయునని గ్రహించబడుతున్నదో అది అధీనభూమియొక్క ఉపయోగ

మునకు సరియైన సంబంధము వుండవలయును, అధీనభూమికి లాభమును దూరకాలములో కలుగునని లేక, అనిశ్చయమైన సంబంధముకల వుద్దేశ్యములు ఈ సెక్షన్ యొక్క అభిప్రాయముకాదు. (18 క. 271). కలెక్టరుయొక్క సర్టిఫికేటు యెస్సపార్టిగా యివ్వకవుండుటకు కారణములేదు. (18 క. 271, 82, 87.)

భూమియొక్క సన్నిహితమైన భూస్వామికానివాఁడు యీసెక్షనుప్రకారముదరఖాస్తు చేయకూడదు. (9 క. వీ, నో, 472).

14 వ అధ్యాయము.

(కాంట్రాక్టు) కరారు.

కరాలునుగురించినిర్బంధములు.

187. (1) ఈ యాక్టు జారీ చేయఁబడుటకు పూర్వమందు గాని తర్వాతఁగాని భూస్వామియును రయితును చేసికొన్న కరారులో నుండునది యేదియు:—

(a) ఈ యాక్టు నిబంధనల ప్రకారముగా అభివృద్ధిపనులు చేయుటకు రయితుకుఁ గల హక్కునుతీసి వేయదు, లేక మట్టు పఱుపదు ;

(b) 11 వ సెక్షనులో నిబంధించి యుండు ప్రకారము భూమిని ఉపయోగించుటకు అనుభవపు హక్కుగల రయితు కుండెడి హక్కును తీసి వేయదు లేక మట్టు పఱుపదు ;

(c) 38 వ సెక్షను యొక్క (1) టి సబ్ సెక్షనులోని (a), (b) క్లాజులలో లేక 32 వ సెక్షనుయొక్క (2) వ సబ్ సెక్షనులో చెప్పియుండు కారణమును బట్టి గాని లేక, 1908 వ సంవత్సరము జనవరినెల మొదటి తేదికి పూర్వము నిర్దిష్టమైన యొక కాలమునకు చేసికొనఁబడి అమలులో నుండెడి గుత్తసంగతిలో తప్ప, 38 వ సెక్షను యొక్క (1) టి సబ్ సెక్షనులోని (c) క్లాజులో చెప్పియుండు కారణమును బట్టిగాని, పన్ను తగ్గించుటకై దావా తెచ్చుటకు లేక దరఖాస్తు చేసికొనుటకు, అనుభవపు హక్కు గల రయితు కుండెడి హక్కును తీసివేయదు;

(d) 42 వ సెక్షను యొక్క నిబంధనల ననుసరించి పన్నును మార్చుటకై దరఖాస్తు చేసికొనుటకు, అనుభవపు హక్కుగల రయితు కుండెడి హక్కును తీసివేయదు

(e) 40 వ సెక్షనునుబట్టి పన్నును రొక్కపురూపముగా మార్చుటకై దరఖాస్తు చేసి కొనుటకు భూస్వామికి లేక అనుభవపు హక్కు గల రైతు కుండెడి హక్కును తీసివేయదు ;

(f) 14 వ సెక్షను ననుసరించి తనయొక్క అధీనభూమిని వదలు కొనుటకు అనుభవపు హక్కుగలరైతు కుండెడిహక్కును తీసివేయదు; లేక

(g) ఈ యాక్టుయొక్క నిబంధనలకంటె ఇతర విధముగా, రయితును (ఇజెక్టు) వెడలఁ గొట్టుటకు భూస్వామికి అధికార మియ్యదు.

(2) ఈ యాక్టు జారీచేయఁబడిన తర్వాత భూస్వామియును రయితును చేసికొన్న కరారులో నుండునది యేదియును, చెల్లింప వలసిన వడ్డీ మొత్తము హెచ్చునట్లుగా పన్ను బాకీల మీఁద చెల్లింపవలసి యుండు వడ్డీకి సంబంధించునట్టి 61 వ సెక్షను యొక్క నిబంధనలను బాధింపదు.

నోట్సు:——ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 178 వ సెక్షనును అనుసరించి యును, నార్త్ వెస్టు ప్రావెన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 3 వ సెక్షనును అనుసరించియును వున్నది.

కరారువలన చేయకూడని దానిని రయితును అనుభవించునటుల అనుమతి యిచ్చుట వలన నే చేయవచ్చుననికాదు. (28 క. 227).

హెచ్చువడ్డీని యిచ్చునటుల వుండుకరారును, (ఎక్సిక్యూషన్) అనులు జరుపునపుడు కాబడిన విక్రయములో అధీన భూమినికొన్నతను ఆప్రకారము జరుపుటకు బద్ధుడుకాడు. (26 క. 315). రయితుయొక్క అభివృద్ధి పనులలో ఒకభాగమును భూస్వామికి యిచ్చునటుల షరతుగల కరారు చట్టవిరుద్ధమైనదికాదని 17 మ. ల. జ. 8. 513 లో తీర్పుచెప్పబడెను.

ఈఆక్టువలన యివ్వబడిన, లేక వొప్పబడిన యేహక్కునైనను తగ్గించుతూ రయితుల వల్ల ఈయాక్టు అమల్లోకి వచ్చుటకు పూర్వము పుచ్చుకొనబడిన కొన్ని కాల్లయొక్క షరతులనుండి రయితులను కాపాడుటకుగాను ఈ సెక్షను యేర్పాటుకాబడినది. కంట్రాక్టు వలన ఈ సెక్షనులో వుదహరించిన 7 కేసులలోవుండు అంశములయేమిగావుండినను ఈయాక్టు లోని షరతులప్రకారము జరుగవలయును. ఈఆక్టు ఆలోచనసభలో యోచనలోవుండునపుడు, రయితులకు యివ్వతలచిన సదుపాయములను. నిరర్థకములుగా కొంతమట్టుకు జేయుటకుగాను క్రొత్తకాల్లు వ్రాశియివ్వవలయునని భూస్వాములుచేసిన చర్యను వుపయోగము లేకుండ ఈ సెక్షనుచేయుచున్నది.

ఒకరయితును వెలగొట్టుటకు భూస్వామికి హక్కుకలిగినపుడు అతనిని తొలగించక కొన్నిసంవత్సరములు జరిగినతర్వాత ఆలాగువెడలగొట్టుటకు ప్రయత్నించిన యెడలపరిహారము విషయమైన మామూలునిబంధనలు అన్వయించును. (6ప. 8. 1904.144 ప. లా. 8. 1904).

1885 వ సంవత్సరములో ప్రస్తుతపు రయితులయినవాదులకు, వారి భూస్వాములైన ప్రతివాదులవలన తొలగింపు నోటీసులు యివ్వబడెను. ఆసంవత్సరమువాదులు అపుడు అమల్లో నుండు చట్టమునను సరించి అనుభవపుహక్కును పొందలేదు. కొన్ని సంవత్సరములకు కౌలు వొప్పుకొనునటులనున్న అటుపిమ్మట పరిహారములేకనే తొలగించునటుల వొప్పుకొంటూ రాజీనామాజరిగినది. వాదులలోవొకడు మైనరుగావుండెను. అతనితరపున అతని(గార్డియన్) సంరక్షణకర్త ఈరాజీనామాను వొప్పుకొనినాడు. నిర్ణయమైనకౌలము గడచిన పిదప వాదులకు భూస్వామితొలగింపు నోటీసులను జారీచేసినారు. కొత్తటెనెన్సి ఆక్టు ప్రకారము వాదులకు అనుభవపు హక్కువున్నదనిన్ని, పూర్వపు వాజ్యములోని రాజీనామా వారి యొక్క హక్కుకు అడ్డురాచాలదనిన్ని జారీకాబడిన నోటీసులను రద్దుచేయువలయునని వాదించినారు. ఈవాదము చెల్లతగినదికాదనిన్ని రాజీనామా చక్కగా చెల్లతగినదనిన్ని, దానిని వాదులుచేసినపుడు వాదులయొక్క అనుకూలమునకుగాను వుండెననిన్ని దానిషరతులప్రకారము నడచుకొనుటకు వాదులు బద్ధులుగావున్నారనిన్ని తీర్మానించబడెను.

Sembele తగాయిదాలోవున్నటువంటి రాజీనామా ప్రస్తుతపు (పంజాబు) టెనెన్సి ఆక్టుయొక్క 110 (1) (a), (b) సెక్షనుకు విరుద్ధముగావుండుటవలన వ్యర్థమైనదిగావున్నది అయితే ఈ సెక్షనుగతించిన కౌలముకుకూడా అమలుయివ్వకూడదు, మరిన్ని ప్రస్తుతపు ఆక్టు అమల్లోకివచ్చుటకుపూర్వము రయితులువారియొక్క అనుభవపుహక్కులను వదలుకొనినట్టు యిచ్చినవొడంబడికెలను చెల్లనిదిగా చేయచాలదు అనివూహించనగును. (ప. రి. $\frac{10}{1901}$. 14 ప లా, రి. 1901., 31 ప. లా. రి. 1904, 1 ప. రి. 1904).

188. ఈ యాక్టు జారీచేయఁబడుటకు పూర్వముగాని తర్వాతఁగాని భూస్వామియును అనాదిబంజరు తాలూకు రయితును చేసికొను కరారులో నుండునది యేదియు, అట్టి భూమి విషయములో అనుభవపు హక్కుగల రయితు కుండెడి హోదాను సంపాదించుటకు అట్టి రయితుకుఁగల హక్కును తొలఁగింపదు లేక మట్టు పఱుపదు.

అనాదిబంజరునందుఅనుభవపు హక్కునుసంపాదించుటను బాధించెడికరారునుగుఱించినిర్బంధము.

15 వ అధ్యాయము.

(జూరిస్డిక్షను) విచారణాధికారపు హద్దును, చర్యయును.

189. (1) షెడ్యూలుయొక్క A, B భాగములలో ఉదాహరింపఁబడినట్టి స్వభావముగల యావత్తు వ్యాజ్యములను దరఖాస్తులను కలెక్టరుగాని ఈ యాక్టును బట్టి అందుకని అధికారమియ్యఁబడిన వేఱె రెవిన్యూ ఆఫీసరుగాని ఒక రెవిన్యూ కోర్టుగా నుండి విచారించి తీర్పు చేయవలయును; మఱియు ఏ సివిల్ కోర్టు

వ్యాజ్యములును దరఖాస్తులును.

వారైనను తమకుఁగల అసలు విచారణాధికారమును చెలాయించునపుడు, ఏ వివాదమును గుఱించి లేక సంగతిని గుఱించి అట్టి వ్యాజ్యముగాని దరఖాస్తుగాని తేఁబడునో లేక పెట్టుకోఁబడునో ఆ వివాదమును లేక సంగతిని విచారింపఁ గూడదు.

(2) (1) వ సబ్ సెక్షను ననుసరించి ఇయ్యఁబడు డిక్రీలును ఉత్తరువులును; షెడ్యూలు యొక్క A, B భాగములోని ఆఱవ కలములో నిబంధించిన ప్రకారము అప్పీలుకు లోబడియుండును.

అప్పీళ్ళు.

(3) కేవలము ఒక రెవిన్యూకోర్టువారికే విచారణాధికారము ఉండెడి యొక విషయముపయిని ఈయాక్టు ననుసరించి జరిగింపఁబడు ఏ వ్యాజ్యమునందయినను వ్యవహారమందయినను ఒక రెవిన్యూ కోర్టు యొక్క గాని అప్పీలు చేసికోఁబడవలసిన లేక రివిషన్ చేయువలసిన అధికారియొక్క గాని తీర్పును, అందలి కక్షిదారులును వారినిబట్టి దావా చేయు మనుష్యులును, అట్టి విషయము వారిలో నొకరొకరికి వివాదము జరుగుచుండునట్టి యొక సివిల్ కోర్టులో జరిగెడి యే వ్యాజ్యమందయినను వ్యవహారమందయినను ఒప్పుకోవలసినదియై యుండును.

నోట్సు:—ఈసెక్షను నార్త్ వెస్టుప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 167 వ సెక్షనును అనుసరించివున్నది.

జామీనుదార్లమీద రెవిన్యూకోర్టులో దావా తేకూడదు. (6 అ. వీ. నో. 241. 6 నార్త్ వెస్టుప్రా. 77, 5 నా. వె. ప్రా. 222). అసలుదారుమీదగాని లేదా జామీనుదారుమీదగాని యిష్టానుసారము భూస్వామి వ్యాజ్యము తేవచ్చును.

కోరబడిన సహుపాయమును యిచ్చుటకు రెవిన్యూ కోర్టు తగినదిగా వుండవలయును. హక్కు స్థిరపరచువిషయమై ప్రకటించుటనుగాని, లేదా ఒకదస్తావేజు సృష్టనయనిగాని, లేదా అదస్తావేజు చెల్లనిదిగా చేయుటకుగాని, లేదా కౌలును సవరించుటకుగాని రెవిన్యూ కోర్టుకు అధికారములేదు. ప్లెయింటులోవుండు సంగతులున్ను, కోరబడిన సహుపాయముయొక్క తరహాను అనుసరించి రెవిన్యూకోర్టుకు అధికారమువున్నదా అనుసంగతిని నిర్ధారణ చేయవలెను.

తగాయిదాలనుత్వరగా ఫయిసలుచేయుటకు అనుకూలము వుండగలందులకు ఈయాక్టు జారీచేయుచూ కొన్నివ్యాజ్యములకు, అప్పీళ్లకు, దరఖాస్తులకు షెడ్యూలలో వివరించినప్రకారము కాలావధియేర్పాటుచేసినారు.

190. (1) 15 వ సెక్షను ననుసరించి తేఁబడిన దరఖాస్తు విషయములో లేక 40 వ సెక్షను ననుసరించి తేఁబడిన వ్యాజ్యెము విషయములో డిస్ట్రిక్టు కలెక్టరు అప్పీలులో చేయు ఉత్తరువుల మీఁద రెవిన్యూ బోర్డువారికి రెండవ అప్పీలు కలదు.

రెండవ అప్పీళ్లు.

(2) రెండవ అప్పీలు యొక్క విచారణను గుఱించి కక్షిదారులకు నోటీసు ఇయ్యవలయును, మఱియు వారు చెప్పుకొనఁగోరు సంగతులను ఖుద్దునఁ గాని వారివారి ప్లీడర్ల ద్వారాగాని క్రమముగా అధికారము పొందిన యేజెంట్లద్వారా గాని చెప్పుకొనుటకు వారికి హక్కు కలదు.

నోట్సు:—ఏజంటు అను దానికి వివరణము 214 వ సెక్షనుచూడవలయును. ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 81 సెక్షనును అనుసరించివున్నది.

ఈ సెక్షనును 210, 211 సెక్షనులతో చేర్చి చదువవలయును.

అప్పీలును వినునపుడు సివిల్ కోర్టువారు సివిల్ ప్రొసీడ్యురు కోర్డును అనుసరించవలయును. కోర్టుయొక్క జడ్జిమెంట్లను రివ్యూ (పునర్విమర్శ) చేయువచ్చును. (4 మ. హై. కో. రి. 251., 179 వ సెక్షనునుకూడ చూడవలయును). ఈ (1865 సం॥ 8 రు) ఆక్టుననుసరించిన అప్పీళ్లను పైసలునిమిత్తము). ప్రిక్ సిపిల్ సదరు అమిన్ గారికి రిఫరు చేయుటకు సివిల్ జడ్జికి అధికారములేదు. (4. మ. హై. కో. రి. 227. 192 (a) క్లాజునుకూడ చూడవలయును)

జరూరైన రెకార్డులకు నకళ్లను పొందుటకు కాబడిన కాలమును మినహాయించవలయునని ఈసెక్షనులో చెప్పబడివున్నది. 2 మ. 476లో నుండునటువంటిన్ని, 2 మ. ల. జ. రి. 217లో వుండు విరుద్ధముయిన తీర్పులు యికమీఁదట అనుకూలమైన తీర్పులుకావు.

8 మ. హై. కో. రి. 44 లో, 1865 వ సంవత్సరపు 8 రు ఆక్టుయొక్క 69 వ సెక్షను ప్రకారముచేయబడిన అప్పీలుకోటి, యేతీర్పుమీఁదనైతే అప్పీలు చేయబడినదో ఆతీర్పుయొక్క నకలును అప్పీలుచేయునతను దాఖలుచేయుట జరూరు లేదని అభిప్రాయపడినారు.

191. 189 వ, 190 వ సెక్షన్ల ననుసరించి చేయఁబడు అప్పీలునకు కాలావధియైనది, అప్పీలు చేయఁబడ్డ ఉత్తర్వుకు లేక డిక్రీకి నకలు పొందుటకు పట్టునట్టి కాలమును మినహాయించి, అట్లు అప్పీలు చేయఁబడ్డ ఉత్తర్వుయొక్క లేక డిక్రీయొక్క తేదినుండి ఆరంభమై యీ క్రింద చెప్పఁబడు నట్లుగా నుండును, ఎట్లనఁగా:—

189 వ, 190 వ సెక్షనుల ననుసరించిన అప్పీళ్లకు కాలావధి.

(a) అప్పీలు, డిస్ట్రిక్టు కోర్టుకు లేక డిస్ట్రిక్టు కలెక్టరునకు చేసికోవలసి యున్నపుడు—ముప్పది దినములు ;

(b) అప్పీలు, రెవిన్యూ బోర్డువారికి చేసికోవలసి యున్నపుడు—అఱువది దినములు.

192. ఈయాక్టుయొక్క తక్కిన నిబంధనలకు లోఁబడియును, ఈ క్రింది మార్పులకును చేర్పుటలకును లోఁబడియును, సివిల్ ప్రొసీజరుకోడుయొక్క నిబంధనలు, ఈయాక్టు ననుసరించినట్టి యావత్తువ్యాజ్యెములకును, అప్పీళ్లకును, ఇతరవ్యవహారములకును, అవివానికి అసంగతముగానుండనంతమట్టుకు, ప్రయోగపడును:—

సివిల్ ప్రొసీజరుకోడుయొక్క ప్రయోగము.

(a) సివిల్ ప్రొసీజరు కోడులోని 121 మొదలు 127 వఱకు (రెండును చేరి) గలసెక్షన్లును, 123, 305, 410, A, 313 సెక్షన్లును, 320 మొదలు 326 వఱకు (రెండును చేరి) గల సెక్షన్లును, 20, 26, 33, 39, 40, 43 44 అధ్యాయములును, అట్టి యే వ్యాజ్యెమునకుఁ గాని అప్పీలుకుఁ గాని లేక యితర వ్యవహారమునకుఁగాని ప్రయోగపడదు.

మఱియు సదరు కోడుయొక్క 25 వ సెక్షను, ఈ యాక్టు ననుసరించిన అప్పీళ్లను ఒక డిస్ట్రిక్టు జడ్జికోర్టునుండి మఱియొక డిస్ట్రిక్టు జడ్జి కోర్టునకు మార్పుటకు మాత్రమే ప్రయోగపడును.

(b) 68, 71, 74, సెక్షన్ల ననుసరించిన దరఖాస్తులను రెండవ పార్టీకి నోటీసు ఇయ్యకుండనే పరిష్కరింపవచ్చును.

(c) సదరు కోడుయొక్క 37 వ సెక్షనులోని (a), (c) క్లాజులలో "వాసము చేయకున్న" అను మాటలకు బదులు "వాసము చేయుచున్నట్టిగాని చేయకున్నట్టిగాని" అనుమాటలను ఉంపవలయును.

(d) (i) ప్లెయింటులో, సదరు కోడుయొక్క 50 వ సెక్షనులో చెప్పియున్న వివరములలోఁగూడ, వ్యాజ్యెము దేనికి సంబంధించినదిగా నున్నదో ఆ భూమి యుండెడు గ్రామము పేరును, ఆభూమికి పేరు ఏదైన ఉన్నయెడల అట్టిపేరును, ఆ భూమిని గుర్తించుటకు చాలినంత దాని వివరమును చెప్పియుండవలయును ;

(ii) ఆ వ్యాజ్యెము, హక్కుల రెకార్డు ఏప్రదేశమందుతయారు చేయఁబడి ప్రకటింపఁ బడినదో ఆ ప్రదేశములో నున్నట్టి భూమిమీఁద

బాకీగా నున్న పన్నును రాఁబట్టుకొనుటకుఁగానై యున్న యెడల, ప్లెయింటులో, హక్కుల రెకార్డు ప్రకారము ఆ యధీన భూమికి ఏర్పడి యుండు పన్ను యొక్క వివరణ మొకటి కూడ ఉండవలయును;

అయినను, ఎప్పుడయినకోరుట ఉచితమని కోర్టువారికి తోఁచినయెడల ఆ యధీనభూమికి సంబంధించిన హక్కుల రెకార్డు యొక్క నకలును లేక యెక్స్ట్రాక్టును వాది హాజరు పఱుప వలయును, లేక అగత్యమగు నెడల, కోర్టువారు కోరినమీఁదట, లోకల్ గవర్నమెంటువారు ఈయాక్టుననుసరించి విధి మూలగా నిర్ణయించెడి రుసుమును కోర్టువారు ఆజ్ఞాపించు ప్రకారము వాదియైనను ప్రతివాదియైనను చెల్లించిన మీఁదట అట్టి నకలును లేక యెక్స్ట్రాక్టును కలెక్టరు అమర్చవలయును;

(iii) ఆ వ్యాజ్యెము, పన్ను బాకీకిఁగానై యున్నయెడల, ప్లెయింటులో, ఆ వ్యాజ్యెము ఏ కాలమునకు సంబంధించి యున్నదో ఆ కాలమునకై చెల్లింపవలసిన వాయిదాలను, పైకమేదయిన చేరియున్న యెడల దాని మొత్తమును, బాకీగా నున్నట్లు చెప్పఁబడు మొత్తమును, తెలుపునట్టి లెక్క వివరణము ఉండవలయును.

(e) ఈ యాక్టు ననుసరించి నట్టి యే వ్యాజ్యెమున కయినను చట్టపు సమ్మతమైనట్టి లేక న్యాయసమ్మతమైనట్టి యే మొత్తమయినను తనకు ప్రతిగా చేరవలయు నని వాదింపఁగూడదు.

(f) ఏ కోర్టునందయిన జరగుచుండెడి యొక వ్యాజ్యెములో ఏ పన్ను పట్టీనైనను వసూలులేక కౌలుఁత కాగితములనైనను భూస్వామి అట్టికోర్టులో హాజరు పర్చియున్నపుడు, క్రమముగా అధికారము పొందియుండు అట్టికోర్టు తాలూకు ఒక ఆఫిసరు సరియైన నకళ్లని లేక యెక్స్ట్రాక్టులని సర్టిఫైచేసినట్టి సదరు దస్తావేజుల నకళ్లుగాని యెక్స్ట్రాక్టులు గాని అదే కోర్టులోనైనను వేఱొక కోర్టులోనైనను దాఖలు చేయఁబడు వేఱె యే వ్యాజ్యెమందుఁగాని, అట్టి నకళ్లు లేక యెక్స్ట్రాక్ట్లు హాజరుచేయఁబడు కోర్టువారు అసలు దస్తావేజులు హాజరుపఱుచునట్లు కోరుటయుక్తమని తలఁచిననేతప్ప, సాక్ష్యముగా అంగీకరింపవచ్చును.

(g) కోర్టువారు, పన్నును రాఁబట్టుకొనుటకుఁగానైనట్టి వ్యాజ్యెములో డిక్రీ చేయునపుడు, డిక్రీదారుఁడు వాచా మనవి చేసికొన్న మీఁదట, దానిని వెంటనే అములు నెఱవేర్చునట్లు ఉత్తరువు చేయవచ్చును.

(h) సదరుకోడుయొక్క 266 వ సెక్షను ననుసరించి జప్తుచేయఁబడుటకు లేక విక్రయింపఁబడుటకు అర్హములైయుండనివానిలో "ఒక వ్యవసాయదారుఁడు చేర్చి పెట్టెడి యెఱువు"ను కూడ చేర్చవలయును.

(i) పెరుఁగుచుండెడు చెట్లు, పైర్లు లేక నేలలో ఉత్పత్తియగు తక్కిన వస్తువులు, చరాస్తివలెనే డిక్రీని అములు నెఱవేర్చుటకై జప్తుచేసి విక్రయింపఁబడ వచ్చును; మఱియు జప్తు చేయఁబడిన సొత్తు పెరిఁగెడి పైర్లుగాఁ గాని నేలలో ఉత్పత్తియగువస్తువులుగాఁగాని ఉన్నయెడల, వరుసగా అట్టి పయిర్లు లేక వస్తువులు పన్ను బాకీకిఁ గాను జప్తు చేయఁబడిన యెడల 83 వ సెక్షను ననుసరించి సాగుబడి చేసినవానికిని జప్తు దారునికిని ఆలాటి హక్కులు ఉండియుండునో ఆలాటి హక్కులే వానిని కాపాడు విషయములోను కోయించు విషయములోను సేకరించియుంచు విషయములోను తీర్పు ఋణస్థునికిని డిక్రీదారునికిని ఉండును.

నోటు:— ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 148, 149, 152 సెక్షనులను అనుసరించియును, నార్త్ వెస్టుప్రావెన్ససు టెనెన్సి ఆక్టుయొక్క 193 వ సెక్షనును అనుసరించియునువున్నది.

ఈ సెక్షను హైకోర్టువారికి 202 వ సెక్షను ననుసరించి యివ్వబడిన అధికారమునకులోనై వున్నది. 74 వ సెక్షను ప్రకారము యివ్వబడు దరఖాస్తులను రెండవపార్టీకి నోటీసు యియ్యకనే పరిష్కరించవచ్చునని ఈ సెక్షనుయొక్క 2 వ క్లాజులో వుండినను నోటీసులో వుతహరించిన తారీఖున ఆకాలమందు, అసలములో ఎదటి పార్టీ హాజరుకావలయునని అతనికి నోటీసును కలెక్టరుయివ్వవలయునని 75 వ సెక్షనులో నిర్ణయించబడివున్నది. "వాసముచేయుచున్నట్టిగాని చేయుచున్నట్టిగాని" అనుమాటలను సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డులో 37 వ సెక్షనులోవున్న "వాసముచేయుచున్న" అనుమాటలకు బదులుగా వుపయోగించడము వలన రయితులు మూలముగా హాజరయి వ్యవహరించువిషయములో హెచ్చుగా అనుకూలములను కలుగజేయుచున్నది. (214 సెక్షనును చూడవలయును).

దావా ప్లెయింటులో వ్యాజ్యెము దేనికి సంబంధించినదో ఆ భూమిని గుర్తించుటకు చాలినంతవివరమును యివ్వవలయునని, (d) క్లాజులోవున్నది. "చాలినంతవివరము" అనుట

వలన భూమికి నాలుగుదిశలయందుండు హద్దులను ప్రతికేసులోను యివ్వవలయునని కాదు. ఆగాగుహద్దులను యిచ్చుటకు వీలులేనపుడు భూమినిగుర్తించుటకు కావలసినంత వివరమును యివ్వవలయును. 5 క. వీ. నో. 121., 24 క. 435). ప్లెయింటులో. వుదహరించబడిన వినాదా భూమిగుర్తించను వీలులేదనే కారణముకోటి వ్యాజ్యెమును తోసివేయుటకు ఈ యాక్టులోగాని లేదా సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డులోగాని యేలాటినిబంధనయున్నులేదు. (1క. వీ. నో. 39;1 క. వీ. నో. 574., 17 మ. 187).

సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 256 వ సెక్షనులోవుండు అధికారమువంటి దానినే ఈ సెక్షనుయొక్క (g) క్లాజువలనయివ్వబడినది.

192 వ సెక్షనులో నిర్ణయించబడినవిధులు యీ యాక్టుప్రకారము చేయబడు వ్యాజ్యెములకు, అప్పీళ్లకు యితరచర్యలకు అన్వయించును ఈయాక్టు ననుసరించి చేయబడు కేసులు త్వరగా పైసలు కావలసినది జరూరుగావున్నది గనుక ప్రశ్నోత్తరముల విషయమైన్ని, దస్తావేజులను కనిపెట్టడమువిషయమై సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 121-127, 129 సెక్షనులలోనుండు నిబంధనలు అన్వయించవు. మదరాసు యెస్టేటులాండు అక్టులో పన్నుడిక్రిని తృప్తిపరచ విషయములో ప్రత్యేకనిబంధనలు వుండుటవలన ఆవిషయమై సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 305 సెక్షనును మినాహించడమైనది. ప్రస్తుతపు అక్టును అములుచేయుటకు సివిల్ప్రొసీడ్యుర్కోడ్డుయొక్క 320-326 సెక్షనులలోని నిబంధనలుయేవియును అన్వయించవు. ఈసెక్షనులు సివిల్కోడ్డుల డిక్రీల అములునిమిత్తము కలెక్టరువలన స్థిరాస్తి యేలముకు సంబంధించినదిగావున్నది.

తీర్పు ఋణస్థుని చరాస్తియొక్క విక్రయమును విక్రయమైన నెలరోజులలోపల బాకీ పైకమును ధరావతుగావుంచినయెడల ఆవిక్రయమును రద్దుచేయవలయునని సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డులోనుండు 310 A సెక్షను అన్వయించును. ఈలాటి విషయములో యెస్టేటు లాండు అక్టులో ప్రత్యేకనిబంధనలను యేర్పరచబడివున్నది.

పైకమునకుకాబడిన డిక్రీలను తీర్చుటకుగాను చేయబడు యేర్పాటువిషయమై సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డులోని 323వ సెక్షను ఈయాక్టుకు అన్వయింపదు,

సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 20 వ అధ్యాయము ఇకసాల్మెంటు బాకీదార్ల విషయమైనది. ఆ అధ్యాయములో వారలు యేప్రకారము బాకీనుండితప్పించుకొనవలయునో ఆవిషయమైన నిబంధనలను చెప్పబడివున్నది. అది అన్వయించదు.

సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 26వ అధ్యాయము పాపరువ్యాజ్యెములనుగురించినది. యెస్టేటు లాండు అక్టుప్రకారము యెవరున్ను పాపరుగా వ్యాజ్యెము తేకూడదు.

సివిల ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 33వ అధ్యాయము Inter pleader వ్యాజ్యెములకు సంబంధించినది. యెస్టేట్లలాండు అక్టుప్రకారము పోటాపోటిదావాదార్లకుగాను రయితులున్ను తదితరమనుష్యులుగాని interplead చేయకూడదు. (Laten) సివిల్ ప్రొసీడ్యుర్

కోడ్డుయొక్క 39వ సెక్షను vegitable instruments కు సంబంధించినది. 40 వ అధ్యాయము పబ్లికు ధర్మములకు సంబంధించినది కాబట్టి యీరెండున్ను అన్వయించవు.

సివిల్ప్రొసీడ్యుర్కోడ్డుయొక్క 43 వ అధ్యాయము కొన్నివుత్తరువులమీద చేయబడు అప్పీళ్లవిషయమైనదిగావున్నది. ఇది అన్వయించదు.

సివిల్ప్రొసీడ్యుర్కోడ్డుయొక్క 44వ అధ్యాయము పాపరువ్యాజ్యెముల అప్పీళ్లనుగురించినది. ఈ అధ్యాయములోని నిబంధనలు అన్వయించవు.

సివిల్ప్రొసీడ్యుర్కోడ్డుయొక్క 25 వ సెక్షను లాండు యెస్టేటు అక్టు ననుసరించిన అప్పీళ్లు ఒక డిస్ట్రిక్టు కోర్టునుండి మరియొక డిస్ట్రిక్టు జడ్జికోర్టుకు ట్రాన్సుఫరుచేయు విషయములోమాత్రము అన్వయించును.

(b) ఈక్లాజులోవుండు నిబంధనవల్ల రెండవపార్టికి నోటీసును యివ్వనిదేకొన్ని దరఖాస్తులను పరిష్కరించవచ్చును. అవియేవనగా,

(1) 68వ సెక్షనుప్రకారము పన్నును ధరావతుగా వుంచునపుడు;

(2) 71వ సెక్షనుప్రకారము ధరావతువుంచిన సొమ్మును వాపసుయిచ్చివేయు సందర్భములో;

(3) 74వ సెక్షనుప్రకారము పైరును మదింపువేసి, పంపకముచేయుటకు లేక తీర్మానించుటకు కలెక్టరుకు దరఖాస్తుచేయునపుడు.

(c) ఈక్లాజులోవుండు అంశములనుబట్టి ప్లెయింటులో సివిల్ప్రొసీడ్యుర్కోడ్డుయొక్క 50వ సెక్షనులోవుండు వివరములకంటె వివరములను హెచ్చుగా యివ్వవలయును. ప్లెయింటులో వుదహరించబడిన భూములను గుర్తించ నవకాశములేనపుడు వ్యాజ్యెమును తోసివెయ్యవలయునని నిబంధనలో యెక్కడయునులేదు. గుర్తించుటకు చాలినంత వివరము స్టేటుమెంటులో లేనంతట సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 53వ సెక్షనుప్రకారము ప్లెయింటును సవరించుటకు యివ్వవలయును. ఆప్రకారము వాది చేయనంతట 54వ సెక్షనుప్రకారము అమలుజరుపవలయును. దీనిని ప్రథమవిచారణచేయు కోర్టువారివలన చేయవలయును. ప్రథమ విచారణచేయు కోర్టులో వాదులకనుకూలముగా తీర్పుకాబడినపుడు భూములనుగుర్తించుటకు అనుకూలములేదను వాదములేనపుడు, ఆకారణమువల్లనే వ్యాజ్యెమునుతోసివేయుట క్రింది అప్పీలుకోర్టుకు న్యాయముగావుండదు. ఆయాసంగతులనుపట్టి కేసువిమర్శించవలయును. తగాయిదా భూమియొక్క సరియైనమాపును జడ్జితయారుచేయించి డిక్రితోచేర్చవచ్చును.

ఈ(d)క్లాజులోని నిబంధనలు విధిని నిర్ణయించునదిగావున్నది. తావా భూమియొక్క విస్తీర్ణముగాని లేక హద్దులుగాని చెప్పుటకు వాదికి అనుకూలములేనపుడు దానిని గుర్తించుటకు వివరమును యివ్వగలందులకు అనుమతిని యివ్వబడివున్నది. ఎపుడు యేసందర్భములలో 192వ సెక్షనులోవుండు వివరములు అక్కరలేదని స్పష్టముగాచెప్పబడలేదు. ఈ వివరముల

యొక్క అవసరము ప్రతివాదియొక్క వాదమువల్ల జరూరుగావుండవలసినదికాదు. రయితు యొక్క ఆక్షేపమునకు సంబంధములేకుండ యీవివరములను యివ్వవలయునని చట్టములో వున్నది.

క్లాజు (e)లో యేలాటి మొత్తమయినను తనకు ప్రతిగా చేయవలయునని వాదింపకూడదు.

క్లాజు(f)లో ఒకకోర్టులో దాకలుకాబడినపన్నుపట్టీయొక్క నకళ్లు, వసూలులేక కొంతి కాకితములయొక్క నకళ్లు ఆకోర్టుయొక్క క్రమమైన అధికారమును పొందిన ఆఫీసరువల్ల క్రమమయిన నకళ్లు అనిసర్టిఫైచేయబడినపుడు ఆలాటినకళ్లను సాక్ష్యముగా యేకోర్టులోనే గాని దాఖలుచేయవచ్చును.

క్లాజు (g) లో పన్నుకుగాను డిక్రీచేయునపుడు డిక్రిపొందినతను డిక్రిని అమలు జరుపవలయునని వాచాగా కోరినపుడు అటులవుత్తరువు యివ్వవచ్చును.

క్లాజు(h)లో "వ్యవసాయదారుడు చేర్చిపెట్టదు యెరువు"ను కూడ జప్తుచేయకూడని వస్తువులను తెలుపు సివిల్ ప్రొసీజ్యుర్ కోర్డుయొక్క 266వ సెక్షనులోచేర్చవలయునని వున్నది. ఈయాక్టుననుసరించి జప్తుచేయకూడని వస్తువులు 77వ సెక్షనులో వివరించబడినవి. వాటితో పాటువ్యవసాయదారుడు చేర్చిపెట్టైను యెరువునుకూడను చేర్చవలయును.

క్లాజు (i) లో పెరుగుచుండెడు చెట్లు పైర్లు లేక నెలలో వుత్పత్తియగు తక్కిన వస్తువులు చరాస్తివలెనే విక్రయించవచ్చును.

పన్నునుహెచ్చించుటనుగురించిన లేక తగ్గించుటను గురించినవ్యాజ్యములో రయితులను ఒకటిగా చేర్చుట.

193. (1) పన్నును హెచ్చించుటకుఁగా నయినట్టి లేక తగ్గించుటకుఁగా నయినట్టి వ్యాజ్యెము ఎంతమందిరయితుల మీఁదఁ గాని లేక వారిచేఁ గాని మొత్తముగా దాఖలుకావచ్చును ;

అయినను, అట్టి రయితు లందఱును ఒకేభూస్వామి యొక్క రయితులుగా నుండవలయును ; మఱియు ఆవ్యాజ్యెము ఏ యధీన భూములను గుఱించి తేఁబడు చున్నదో అవన్నియు ఒకే గ్రామమందు ఉండవలయును; అంతయేకాక, హెచ్చించుటకు లేక తగ్గించుటకుఁ గల కారణములు ఒక్కటిగా నుండ వలయును.

(2) ఏ మనుష్యుని యొక్కయైన బాధ్యతలకు సంబంధించినదిగా నుండెడి అట్టి యే వ్యాజ్యెములోఁ గాని, ఆ మనుష్యుఁడు హాజరై విచారింపఁబడుటకు అతనికి అవకాశ మియ్యఁబడినదని కలెక్టరు తృప్తిచెందిననే తప్ప, యే డిక్రీగాని ఇయ్యఁగూడదు.

(3) ఆ డిక్రీలో, అది సదరు రయితులలో ఒక్కొకనికిని ఎంతవఱకు సంబంధించు చున్నదియు వివరించి యుండవలయును.

నోట్సు:— ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావెంససు అక్టుయొక్క 45 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఒక వ్యాజ్యములో అనేక రయితులు చేరినయెడల కలెక్టరు 198వ సెక్షనుప్రకారము వేర్వేరుగా విమర్శలు చేయను వుత్తరువు చేయవచ్చును.

మూడవ క్లాజును ముఖ్యముగా గమనించవలెను. విభజనకాని మహాల్ లేక భాగముల విషయములో, ఆచారమునకు విరుద్ధముగా లేనపుడు అందరు జాయింటు భాగస్థులున్ను పన్ను హెచ్చించుటకు దావా తేవలయును. అందుకు సంబంధించిన యావన్మంది వారినందరి మీద వ్యాజ్యము తేవలయునను వూహ వారిలో ఒకడు మాత్రముగాని లేక ఒకనిమీద మాత్రముగాని వ్యాజ్యము తేకూడదు. (2 ఆ. గ్రా. 249). తక్కిన జాయింటు భాగస్థులు కూడ చేరుటకు వొప్పనంతట వారలను కూడ ప్రతివాదులనుగా చేయవచ్చును. (2. నా. వె. ప్రా. 348).

121 గురు భూస్వాములు, 236 గురు రయితుల మీద పన్ను హెచ్చించుటకు గాను తెచ్చిన వ్యాజ్యెములో (పంజాబు) టెనెన్సి అక్టుయొక్క 80, 93 సెక్షనుల యొక్క కలశిన ఫలము. అప్పీళ్ల విషయములో, 200 వేర్వేరు రైతులమీద వ్రాయబడిన ఒకటే డిక్రి అనునది 200 వేర్వేరు డిక్రీలుగా భావించ వలయును; ఆలాటి ఒక్కొక్క డిక్రి ఒక రయితుల విషయములో గాని లేదా ఒక జాయింటు రయితు విషయములో గాని అమలు జరుప వలసినదిగా వుంటున్న దనిన్ని ఈ జాయింటు డిక్రీలో కొందరు రయితులు తాలూకుది మాత్రము అప్పీలులో రద్దుకాబడిన యెడల యావన్మంది రయితులుమీది అస్సలు డిక్రిని రద్దుచేయుదనిన్ని తీర్పుకాబడినది. (1. ప. ర. 1890).

పన్నువాదికి బాకీలేకుండమూఁడవ మనుష్యునికి బాకీయున్నట్లువాదించుటను కోర్టులో పైకము చెల్లించినమీఁదటనే అంగీకరింప వలయుననుట.

194. (1) ఈ యాక్టును బట్టి పన్నును రాఁబట్టు కొనుటకుఁ గాను తెచ్చెడి యే వ్యాజ్యెములోనైనను, లేక జరిగించెడి యే వ్యవహారములోనైనను, రయితు పన్ను తాను బాకీయున్నానని ఒప్పుకొనుచు అది వాదికిఁగాని లేక దరఖాస్తు దారునికిఁగాని బాకీలేకుండు వేఱొక మూఁడవ మనుష్యునకు బాకీయున్నానని వాదించునపుడు, లేక, ఈ యాక్టు యొక్క నిబంధనలు జరుపఁబడలేదని వాదించునపుడు, కలెక్టరు, విశేషకారణము లుండిననే తప్ప, అట్లు బాకీ యున్నానని ఒప్పుకొనఁ బడిన మొత్తముతన కోర్టులో రయితు చెల్లించిననే గాని ఆవాదమును విచారణ చేయనని నిరాకరింపవలయును అట్టు విశేషకారణములు ఉన్నయెడల వానిని వ్రాఁతలో రికార్డు చేయవలయును.

(2) అట్లు పైకమును చెల్లించినమీఁదటను, ఆ పన్ను వాదికి లేక దరఖాస్తు దారునికి బాకీ లేదనియు మూఁడవ మనుష్యునకు బాకీ అనియు వాదము చేయునపుడును, కలెక్టరు ఆ చెల్లించిన విషయమయి ఆ మూఁడవ మనుష్యునకు నోటీసు వెంటనే జారీచేయింప వలయును.

(3) ఆ మూఁడవ మనుష్యుఁడు ఆ నోటీసువచ్చిన మూఁడు నెలల లోఁగా సివిల్ కోర్టువారి యెదుట వాదిమీఁదఁగాని దరఖాస్తుదారుని మీఁద గాని వ్యాజ్యెము దాఖలు చేసి ఆ వ్యాజ్యెములో పైకమును చెల్లించి వేయకుండ ఆఁపుటకు హుకుమును పొందిననే తప్ప, వాదిగాని దరఖాస్తు దారుఁడుఁగాని దరఖాస్తు చేసికొన్న మీఁదట పన్నువానికి ఇచ్చివేయ వలయును.

(4) (3) వ సబ్ సెక్షనును అనుసరించి వాదికిఁగాని దరఖాస్తు దారునికిఁగాని చెల్లింపఁబడిన పయికమును ఒక సివిల్ కోర్టులో దావాచేసి వానివద్ద నుండి రాఁబట్టుకొనుటకు ఏ మనుష్యునికయినఁ గల హక్కును ఈ సెక్షనులో నుండునది యేదియు బాధింపదు.

ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 149 వ సెక్షనును అనుసరించి వున్నది.

పన్ను బాకీ వుండుభూమి విషయమై పోటాపోటి దావాదార్లలోని తగాయి దాలలో రయితులను తొందరచేయక వుండగలందులకు ఈ సెక్షను వుద్దేశించ బడినది.

మూడవ సబ్ సెక్షను ప్రకారము తేబడిన వ్యాజ్యములో హక్కు విషయమైన్ని స్వాధీనము విషయమైన్ని విమర్శచేయించు కొనుటకున్ను అందులో చెప్పబడిన ఇన్‌జంక్షనును పొందుటకున్ను వాది హక్కు దారుడుగా వున్నాడు. (17 క. 829., క. పీ. నో. 248).
ధరావతులో వుండు పన్నుల హక్కును గురించివాది చక్కగా రుజువుపరచిన యెడల, పూచి ప్రతివాదిగా యేర్పడు తున్నది. రయితు వద్దనుండి పన్నులను పుచ్చుకొన్నట్టు రుజువు కాక పోయి నప్పటికి వాది గెలుచుటకు హక్కు దారుడుగా వుంటు న్నాడు. (11 క. వీ. నో. 380, 82).

మూడవ సబ్ సెక్షను వలన వుద్దేశించబడిన వ్యాజ్యము స్పెసిఫిక్ రిలీఫు ఆక్టును అనుసరించిన ఇన్‌జంక్షను మోస్తరయిన వ్యాజ్యెముగా వున్నది; లేదా డిక్లారెటొరి వ్యాజ్యము మోస్తరయినదిగా వున్నది. అది హక్కు నిమిత్తమైన వ్యాజ్యము కాదు. కాబట్టి ఆలాగు స్టాంపు అక్కరలేదు. (14 క. 537). హక్కు యొక్క డిక్లరేషన్ (ప్రకటన) నిమిత్తము ఇంది కోరడము లేదనిన్ని, వాస్తవ్యమైన అనుభవము అనేవాదముతోటి సన్నుకు తగాయిదా చేస్తున్నాడనే కారణమువల్లనే వ్యాజ్యమును తోసివేయ కూడదు. (8 క. వీ. నో. 248).

కలెక్టరు వుత్తరువు ప్రకారము పన్నులో ఒక న్యాయమైన భాగమును రయితు చెల్లించిన యెడల 196వ సెక్షను ప్రకారము కలెక్టరు ఈ వాదము విషయమై విచారణ చేయవచ్చును.

పన్నుకుగాను తేబడిన వ్యాజ్యములు రెండుసారాంశముల మీద జరుగవలెను:—

(1) వాది ప్రతివాదులకు భూస్వామికిన్ని రయితుకున్ను వుండు సంబంధములు వున్నవా?

(2) ఇప్పుడు దావా చేయబడిన పన్ను బాకీ పడివున్నదా, చెల్లించక వున్నదా?

ఈ సారాంశములకు వాదులు ప్రతివాదులు మాత్రమే సంబంధించినవారుగాని వాదికి విరోధముగా హక్కుకు తగాయిదా చేయుచుండు మూడవ పార్టీని ఈ సారాంశములకు పార్టీలనుగా చేయకూడదు. పన్నుకుగాను దావా తేబడి రయితు మూడవ పార్టీ వద్దనుండి తాను అనుభవించుచూ అతనికి పన్ను చెల్లించుచున్నట్టు ప్రతివాదము చేసిన యెడల, పన్ను బాకీకిగాను తేబడిన స్వల్పవ్యాజ్యమును, యే భూమినిమిత్తము పన్ను తేబడెనో, దానియొక్క హక్కును తీర్మానించు వ్యాజ్యెముగా చేయనటుల, మూడవ మనుష్యుని వ్యాజ్యెములో పార్టీగా చేయకూడదు. ఆలాటి తగాయిదాలకు గాను ప్రత్యేక వ్యాజ్యెము తెచ్చి విమర్శ కావలయును. (ఇ. లా. రి. 8 క. 238. 10 క. లా. ర. 581). ఈ సెక్షనులో పైనవుదహరించిన నిబంధనను చట్ట నిర్మాణీకులు పార్టీలమేలు కొరకును, అనుకూలమునకును యేర్పరచినారు. 194 వ సెక్షనుయొక్క వుద్దేశ్యమేమనగా, బాకీపడినపన్ను తాలూకు భూమిహక్కు గలవాదియొక్క తగాయిదాలవలన రయితులకు తొందరలేక తొలగించడపు వుద్దేశ్యమే. కాబట్టి, పార్టీలలోని తగాయిదాలు, హక్కువిషయమైన తగాయిదాలుగా వుండిననుసరే, లేక స్వాధీనమువిషయమైన తగాయిదాలుగావుండిననుసరే వాటిని విమర్శించుకొనుటకువారు స్వతంత్రులుగావుండుటయేగాక, అటువిమర్శకాబడు వ్యాజ్యములో 194 వ సెక్షనుయొక్క (3) వ సబ్ సెక్షనుప్రకారము ఇన్‌జంక్షనును పొందుటకున్ను స్వతంత్రులుగా వున్నారు. (ఇ. లా. రి. 17క. 829., ఇ. లా. రి. 14 క. 537).

డిమాండు చేయఁబడిన పన్ను ఎక్కువ అను వాదము, బాకీయని ఒప్పుకోఁబడిన మొత్తమునుకోర్టులో చెల్లించిన మీదటనే అంగీకరింపవలయు ననుట.

195. ఈ యాక్టునుబట్టి పన్నును రాఁబట్టుకొనుటకుఁగాను తెచ్చెడి యే వ్యాజ్యెములోనయినను లేక జరిగించెడి యేచర్యలోనైనను, రయితు పన్ను బాబతుకయి పయికమును తాను వాదికి గాని దరఖాస్తుదారునికిఁగాని బాకీ యున్నానని ఒప్పుకొని దావాచేసిన మొత్తము బాకీయున్న మొత్తముకంటె ఎక్కువ యని వాదించునపుడు, కలెక్టరు, విశేషకారణములుండిననే తప్ప, అట్లు బాకీయున్నట్లు ఒప్పుకొనఁబడిన మొత్తమును రయితుతనకోర్టులో చెల్లించిననేగాని ఆవాదమును విచారణ చేయనని నిరాకరింపవలయును. అట్లు విశేషకారణములు ఉన్నయెడల వానిని వ్రాఁతలో రెకార్డుచేయవలయును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 150 వ సెక్షనును అనుసరించివున్నది.

ప్రతివాది రుజువుపరచువూచీ అతనిమీదవుండు కేసులకు మాత్రము అన్వయించుచున్నది. అనగా ఒప్పుకొని చెల్లించనుతప్పించుకొనువిషయములో అన్వయించుచున్నది. పన్ను విషయమై తగాయిదాపడుచుండు సందర్భములో ఈసెక్షను అన్వయించదు. (30 క. 947). ఈసెక్షను మిక్కిలి శిక్షార్థమయినదిగావున్నది. ప్రతివాది బుద్ధిపూర్వకముగా పైకము చెల్లించతగ్గదియని వొప్పుకొని చెల్లించకుండావుంటే నేతప్ప ప్రతివాదిమీద అమలు పరుపకూడదు. (20 క. 595).

196. 194వ సెక్షను ననుసరించియైనను 195వ సెక్షనుననుసరించియైనను రయితు కలెక్టరుకోర్టులో పైకము చెల్లింప బద్ధుడయియున్నపుడు, అట్లుచేయుటకు చాలినన్ని కారణములున్నవని అట్టి కలెక్టరునకుఁ తోఁచినపక్షమున, ఆమొత్తములోసదరు కలెక్టరు ఆజ్ఞాపించునంత న్యాయమయిన భాగమును సదరు రయితు చెల్లించినమీఁదట, అతని (ప్లీ) వాదమును సదరు కలెక్టరు విచారణ చేయవచ్చును.

194వ సెక్షను, 195వ సెక్షనుననుసరించి కోర్టులో చెల్లింపవలసిన మొత్తమునునిర్ణయించుటకు కలెక్టరుకుఁగల అధికారము.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 151 వ సెక్షనును అనుసరించివున్నది.

197. 194 వ సెక్షను ననుసరించిగాని 195 వ సెక్షను ననుసరించిగాని రయితు పైకమును చెల్లించునపుడు, కలెక్టరు రయితుకు రసీదు ఇయ్యవలయును. మఱియు అట్లు ఇచ్చిన రసీదు, అది, చట్టము ప్రకారము పన్నుకు హక్కుగల మనుష్యుడు ఇచ్చియుండిన పక్షమున నెట్లో, అట్టి విధముగాను అంతమట్టుకును చెల్లుచీటిగా చెల్లును.

కలెక్టరు రసీదు ఇచ్చుట.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 152 వ సెక్షనునుఅనుసరించివున్నది.

198. పన్నును హెచ్చించుటకై లేక తగ్గించుటకై మొత్తముగా అనేక రైతులమీఁదఁగాని లేక అనేక రైతులచేఁగాని యెవరియెదుట వ్యాజ్యెము దాఖలుచేయఁబడినదో అట్టికలెక్టరుకు ఆవ్యాజ్యెమును ఒకేవ్యాజ్యెముగా విచారించుటకు లేక పైసలు చేయుటకు వీలుకాదని తోఁచినయెడల, అట్టియాఫీసరు మొదటి విచారణకు ముందు ఎప్పుడైనను స్వయముగాఁగాని, లేక పార్టీలలో నెవరియొక్క దరఖాస్తుమీఁదఁగాని, లేక పార్టీలు సమ్మతించినయెడల వ్యాజ్యెముయొక్క తర్వాతిదశలో నెప్పుడైనఁగాని, ఒక్కొక రైతుమీఁద లేక ఒక్కొక రైతుచే తేఁబడిన వ్యాజ్యెములకు ప్రత్యేకపు విచారణలు జరుగునట్లు ఉత్తరువు చేయవచ్చును, లేక దానిని ప్రత్యేకముగా పైసలు చేయుటకుఁగాను అవశ్యమగునట్టి లేక యుక్తమగునట్టి వేఱె ఉత్తరువును చేయవచ్చును.

రైతులను ఒకటిగా చేర్చినవిషయములో ప్రత్యేకపు విచారణలు జరుగునట్లు ఉత్తరువు చేయుటకు అధికారము.

నోట్సు:—ఈసెక్షను సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 45వ సెక్షన్ 2వపారాను అనుసరించియున్నది.

"మొదటి విచారణకుముందు" అనుమాటలు విస్పర్థకమైనవిగావున్నవి (7. అ.100).

199. (1) సివిల్ ప్రొసీజరుకోడు 375వ సెక్షనులోని నిబంధనలు, భూస్వామికిని రైతుకును ఆహోదాలలో జరిగెడి యే వ్యాజ్యెమునకును లేక దరఖాస్తునకును, ప్రయోగపడవు.

వ్యాజ్యెము లేక దరఖాస్తు విషయములో రాజీపడుట.

(2) భూస్వామికిని రైతుకును ఆహోదాలలో జరిగెడి యే వ్యాజ్యెమయినను లేక దరఖాస్తు అయినను మొత్తముగాఁగానిలేక కొంత వఱకుఁగాని ఒక చట్టపు సమ్మత మగు కరారునామామూలముగా లేక రాజీమూలముగా సరిపుచ్చుకొనఁబడినయెడల, లేక, ప్రతివాది వాదిని వ్యాజ్యెమునకు లేక దరఖాస్తునకు సంబంధించి యుండునట్టి విషయమయి పూర్తిగాఁగాని లేక కొంత వఱకుఁగాని సమాధానపఱిచిన యెడల, కోర్టువారుగాని లేక కలెక్టరుగాని ఆవ్యాజ్యెమునకు లేక దరఖాస్తునకు సంబంధించు నంతవఱకు అట్టి ఖరారునామా, రాజీ, లేక సమాధానము ననుసరించి డిక్రీని లేక ఉత్తరువును ఇయ్యవచ్చును;

కాని, ఆయాసంగతికి తగినట్లు కోర్టువారుగాని లేక కలెక్టరుగాని అట్టి కరారునామాను, రాజీని, లేక, సమాధానమును, రెకార్డుచేయనగు ఏకారణములను బట్టి అయుక్తమనిగాని లేక అన్యాయమనిగాని తలఁచునెడల పైయట్లు చేయకుండ నిషేధింపవచ్చును.

(3) ఏదేనియొక చట్టపుసమ్మతమగు కరారు నామాను, రాజీని, లేక సమాధానమును అనుసరించి యియ్యఁబడిన డిక్రీ లేక ఉత్తరువు, అట్టి కరారునామా, రాజీ, లేక సమాధానము ఆ వ్యాజ్యెముయొక్క లేక దరఖాస్తుయొక్క విషయమునకు ఎంతవఱకు సంబంధించునో అంతవఱకు, కడపటిదిగా నుండును.

200. (1) పన్నును హెచ్చించుటకై, తగ్గించుటకై, లేక మార్చుటకై తెచ్చెడి వ్యాజ్యముగాని విస్తీర్ణమునుబట్టి పన్నును మార్చుటకై చేసికొను దరఖాస్తుగాని, అయా సంగతికి తగినట్లు ఆయెస్టేటును లేక సంబంధించిన భాగమును స్వాధీనమందు కలిగియుండెడి భూస్వామిచే మాత్రమే లేక అతనిమీఁదమాత్రమే తేఁబడవచ్చును లేక చేసికోఁబడవచ్చును.

పార్టీలుగా ఉండఁదగిన భూస్వాములు.

అయినను—

(i) అట్టి భూస్వామి, ఆయెస్టేటుకుఁగాని సంబంధించిన భాగమునకుఁగాని సొంతగాఁడు కానట్లు కనుపడినపుడు, వాదియొక్క లేక దరఖాస్తుదారునియొక్క కర్చుతో ఆవ్యాజ్యమును లేక దరఖాస్తును గుఱించి కోర్టువారు సొంతగానికినోటీసు ఇయ్యవలయును; మఱియు అతనిని ఆవ్యాజ్యమునులేక దరఖాస్తుకు పార్టీగా చేయవలయును;

(ii) అట్టి భూస్వామి ఆయెస్టేటుకుఁగాని సంబంధించిన భాగమునకుఁగాని సొంతగాఁడుకాకుండి, అతఁడు పన్నును హెచ్చించుటకై లేక మార్చుటకై వ్యాజ్యము తెచ్చుటకుఁగాని లేక పన్నును మార్చుటకై దరఖాస్తు చేయుటకుఁగాని ఇష్టపడకున్నపుడు, సొంతగాఁడు, స్వాధీనదారుఁడగు భూస్వామిని పార్టీగాచేసి అట్టి వ్యాజ్యము తేవచ్చును లేక అట్టిదరఖాస్తు చేయవచ్చును; కాని, అట్టి వ్యాజ్యములో లేక దరఖాస్తులో కోర్టువారిచే నిర్ణయింపఁబడునట్టి యేపన్నునుగాని, సదరు ఎస్టేటును లేక సంబంధించిన భాగమును స్వాధీన మందు కలిగియుండుటకు హక్కుగల భూస్వామికే చెల్లింపనగును.

(2) 7వ అధ్యాయమునుబట్టి జరుపనగు చర్యలను,స్వాధీనదారుఁడగు భూస్వామిమీఁద జరుపవలయును, కాని అట్టి భూస్వామి సొంతగాఁడైకూడ ఉండనిపక్షమందు, సొంతగానిని చర్యలకు పార్టీగాచేయవలయును.

(3) సొంతగాఁడైనను, ఎస్టేటును తత్కాలములో స్వాధీనమందు కలిగి యుండుటకు హక్కు కలిగియుండు భూస్వామి దాని సొంతగాఁడు

కానప్పుడు, భూస్వామియైనను, భూస్వామియొక్క హోదాలో, 164వ,168వ, లేక 186వ సెక్షన్లననుసరించి దరఖాస్తు చేసికొనవచ్చును, కాని ఆదరఖాస్తును గుఱించి తక్కినవానికి నోటీసు ఇయ్యవలయును,

పైకము చెల్లించుటకు గానైన డిక్రీనిలేక హుకుమును అమలు జరుపు నిమిత్తమై ట్రాన్స్ఫరు చేయుట.

201. ఒక రెవిన్యూకోర్టువారుగాని అప్పీలుచేసికోఁబడవలసిన లేక రివిషను చేయవలసిన యేయధికారిగాని పైకమును చెల్లించుటకై చేసెడి డిక్రీ లేక హుకుము అయినది, అమలు జరుపు నిమిత్తమై ఒక సివిల్ కోర్టువారికి మాత్రమే ట్రాన్స్ఫరుచేయఁబడవచ్చును,

విధులు చేయుటకు హైకోర్టువారి అధికారము.

202. లోకల్ గవర్న్మెంటు వారి అనుమతితో హైకోర్టువారు, సివిల్ ప్రొసీజరు కోడుయొక్క యేభాగముల్తైనను, భూస్వామికిని రైతుకును ఆహోదాలలో జరుగునట్టి వ్యాజ్యములకు, లేక అట్టి వ్యాజ్యములలో పలానివని ఉదాహరింపఁబడిన తరగతులకు, ప్రయోగింపవనిగాని, లేకవిధులలో ఉదాహరింపఁబడిన మార్పులకు లోఁబడి వానికి ప్రయోగించుననిగాని, తెలుపుచు, ఈయాక్టున కనుగుణముగా విధులు చేయవచ్చును.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి అక్టుయొక్క 143వ సెక్షనును అనుసరించి యున్నది.

ఈ సెక్షనువలన భూస్వామికిన్ని రయితుకున్ను రాబడువ్యాజ్యములలోని చర్యలుసాధ్యమైనంతవరకు సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డు ననుసరించి జరుపవలయునని నిబంధించుచున్నది. "అయితే" ఈయాక్టుకు అనుగుణ్యముగా సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క యేభాగమునైనను, భూస్వామికిని రయితుకును ఆహోదాలలో (అనగా ఆసంబంధములో) జరుగునట్టి వ్యాజ్యములకు, లేక అట్టివ్యాజ్యములలో పలానివని ఉదహరింపబడిన తరగతులకు ప్రయోగింపవనిగాని లేక విధులలో వుదహరింపబడిన మార్పులకు లోబడివానికి ప్రయోగించుననిగాని తెలుపుచూ హైకోర్టువారు నిబంధనలను చేయుటకువారికి అధికారమును యియ్యబడివున్నది.

సివిల్ప్రొసీడ్యుర్ కోడ్డులో విధించిన చర్యలయొక్క అన్వయము ఈయాక్టుయొక్క యితరనిబంధనలకు లోబడియునువున్నది. (192వ సెక్షనునుచూడవలయును). అందువలన, పన్నుకుగాను తేబడినదావాలో, వ్యాజ్యముదాఖలుచేయుతారీఖువరకుబాకీవుండు అన్నితరహ పన్నులను దావాలోభూస్వామిచేర్చవలయును. అతనియొక్క వ్యాజ్యకారణమును విడదీయుటకు వొకకాలపు బాకీకివొకపర్యాయమునను మరియొకకాలపు బాకీనిమరియొక కాలమున

నున్ను దావా తేకూడదు. (1882 సం॥ సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 43వ సెక్షనుయొక్క యుదాహరణమునున్ను, 1908 సం॥ సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 2 వ ఉత్తరువు 2 నిబంధనను చూడవలయును). (ఇ. లా. రి, క. 680, 691).

సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క 43 వ సెక్షనుప్రకారము అడ్డుగాయేర్పడుటకు ఈ రెండుదావాలయొక్క వ్యాజ్యకారణములు వొకటిగానేవుండవలయును. హెచ్చురేటుప్రకారము పన్నుకుగాను తేబడిన వ్యాజ్యమును తోసివేయుటవలన మొదటనిర్ణయించినరేటుప్రకారముపన్నుకు తర్వాత దావాచేయుటకు ఆటంకపరచదు.(19మ.లి.142., 15బె.లా. రి 125).

ఈ యాక్టుయొక్క పదునొకండవ అధ్యాయమును అనుసరించిన చర్యలు దరఖాస్తు మూలముగాప్రారంభించినప్పటికి ఈ సెక్షనుప్రకారము వ్యాజ్యము అనిపించుకొనుచున్నది. కాబట్టి సివిల్ ప్రొసీడ్యుర్ కోడ్డుయొక్క నిబంధనలు అందుకు అన్వయించును.

అనుభవపు హక్కుగల అధీనభూమి ట్రాన్సుఫరుకు ఆచారమునను సరించిచేసి చట్టములో యేర్పరచపడిన ప్రకారము నోటీసును భూస్వామికి రయితు యివ్వక తప్పిపోయిన యెడల ట్రాన్సుఫరు అయినపిదప బాకీపడుపన్ను అరియర్సుకురయితుపూచిగావుంటున్నాడు. (147 వ సెక్షనుయొక్క 3వ సబ్ సెక్షనును చూడవలయును). ఆలాటి పూర్తిపన్నుకుగాను రయితుమీదగాని, ట్రాన్సుఫరుపొందినతనిమీదగాని లేదా యిద్దరిమీదగాని భూస్వామివ్యాజ్యమును తేవచ్చును.

భూస్వామికి చెల్లించతగిన పన్నును లెఖ దాఖలా రయితువద్దనుండి రాబట్టుకొనవలసినదిగావుండినను, యావత్తుపన్నును మొత్తముగా చెల్లించతగ్గ లెఖదాఖలా రయితుకు వారివారి భాగముల పన్నును చెల్లించడపుపూచిలెఖలో నమూదుకాని రయితులకుతప్పిపోచాలదు. భూస్వామివల్ల తేబడిన వ్యాజ్యములో పార్టీగావుండని లెఖ దాఖలాలేని సరిభాగరిరైతులలో వొకడు వ్యాజ్యముయొక్క తారీఖుకుముందుగానే అతని హక్కును విక్రయించి, అటువచ్చిన మొత్తములో యేలాటి లాభమును అతనుపొందనియెడలనుకూడ,పన్నుబాకీపడినపుడు పూచిగల సరిభాగరిరైతు యొక్కభాగమునకు పూచీదారుగా వుండును. (3 క. వీ. నో. 384). తాలూకా లేక స్వామ్యమువిషయము పైన వుదహరించిన తీర్పుచెప్పబడినది,అయితే ఈనిబంధన అధీనభూమికూడను అన్వయించును.

హక్కుల రెకార్డులోని పద్దులనుకోర్టువారు లక్ష్యపెట్టవలయును.

203. (1) ఏ ప్రదేశమునకుగానైనను 166 వ సెక్షను (2) వ సబ్ సెక్షనుననుసరించిగాని 170 వ సెక్షను (3) వ సబ్ సెక్షను ననుసరించిగాని హక్కుల రెకార్డు తయారు చేయబడి ఆఖరుగా ప్రకటింపబడినప్పుడు, భూస్వామికిని రయితుకును ఆహోదాలలో జరిగెడి వ్యాజ్యములన్నిటిలోను,

ఏభూమివిషయమై వ్యాజ్యము తేబడుచున్నదో ఆభూమిని గురించినహక్కుల రెకార్డులోని యేపద్దుకయినను సర్టిఫైచేసినయొక నకలును వాది ప్లెయింటుతోడ జత పఱుపవలయును, లేక కోర్టువారు చాలినంతటిదిగ తలచునట్టి యే కారణమువలననైనను అట్లు చేయుటకు అతడు తప్పిపోయిన పక్షమున, అట్టి నకలును కోర్టువారు నిర్ణయించునట్టి న్యాయమైన కాలములోగా హాజరు చేయవలయును.

(2) అట్టి వ్యాజ్యములను తీర్మానించుటలో కోర్టువారు, (1) టి సబ్ సెక్షను ననుసరించి హాజరు చేయబడిన పద్దులను, ఆపద్దుల సరికావన్నట్టు ఋజువు చేయబడిననే తప్ప, లక్ష్యపెట్ట వలయును, మఱియును అట్టి పద్దులకు వ్యతిరిక్తముగా కోర్టువారు డిక్రీ యిచ్చినప్పుడు అట్లు చేయుటకుగాను వారికుండు కారణములను వారు రెకార్డు చేయవలయును.

(3) (1) వ సబ్ సెక్షనులో వివరింపబడిన కార్యమునకై కావలసియుండు హక్కుల రెకార్డులోని పద్దులకు సర్టిఫైచేసిన నకళ్లు ఇచ్చుటకుగాను రుసుము ఏదియు కట్టవలసినది లేదు.

(4) అట్టి వ్యాజ్యముల విషయములో, సివిల్ ప్రొసీజరు కోడుయొక్క 54 వ సెక్షనుకు ఈ క్రింది క్లాజును (c) క్లాజుగా చేర్చియున్నట్లు ఎన్నబడును, అది యేదనగా:—

(c) 1908 వ సంవత్సరపు మదరాసు ఎస్టేట్లభూమి ఆక్టుయొక్క 203 వ సెక్షను ప్రయోగించునట్టి యే వ్యాజ్యములోనైనను, అందు చెప్పబడిన సర్టిఫై చేసిన నకలు ప్లెయింటుకు జతపఱుపబడనియెడలను, దానిని హాజరు పఱుపుమని కోర్టువారు కోరినమీదట వాది కోర్టువారు సెలవిచ్చియుండు కాలములోగా అట్లు చేయుటకు తప్పిన యెడలను.

నోటు:—బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 103 బీ సెక్షనులో "అటు ప్రచురపరచ బడిన హక్కుల రికార్డు అందు వ్యతిరేకముగా రుజువుపరచ బడువరకు యదార్థమైనదిగా వూహించబడును" అనివున్నది.

107 (3) సెక్షనును చూడ వలయును.

పనినిపంచిపెట్టుటకును కేసులను ఉతరా చేయుటకును మార్చుటకును డిస్ట్రిక్టు కలెక్టరుకును రెవిన్యూ బోర్డువారికిని అధికారము.

204. (1) డిస్ట్రిక్టు కలెక్టరు, డిస్ట్రిక్టులోని యే కలెక్టరువలనఁగాని లేక వేఱె రెవిన్యూ ఆఫీసరు వలనఁగాని ఈ యాక్టు ననుసరించి విచారింపఁదగినట్టి యే పని నయినను, తనకు యుక్తమని తోఁచెడి విధమున, వ్రాంత మూలమైన హుకుము ద్వారా, పంచిపెట్ట వచ్చును; మఱియు అట్టి హుకుము ద్వారా అతఁడు అట్టి కలెక్టరు నెదుటఁ గాని లేక వేఱె రెవిన్యూ ఆఫీసరు నెదుటఁగాని విచారణలో నున్నట్టి యే కేసునయినను ఉతరాచేసి దానిని తానే సొంతముగా నైన ఫైసల్ చేయవచ్చును, లేక వ్రాంత మూలమయిన హుకుముద్వారా దానిని ఆ డిస్ట్రిక్టులోని వేఱె యే కలెక్టరుకైన రెవిన్యూ ఆఫీసరుకైన ఫైసల్ నిమిత్తము రిఫర్ చేయవచ్చును.

(2) రెవిన్యూ బోర్డువారు, యావత్తుమంది డిస్ట్రిక్టు కలెక్టరు తనకు లోఁబడియుండు రెవిన్యూ ఆఫీసర్ల విషయములో (1) టి సబ్ సెక్షను ననుసరించి హుకుము ఏర్పడిన చేసి యున్నప్పటికిని నిమిత్తము లేకయే, అదేవిధముగ పంచి పెట్టుటకును ఉతరా చేయుటకును రిఫర్ చేయుటకును అధికారములు కలిగి యుందురు.

రెవిన్యూ ఆఫీసర్ల యొక్క చర్యను తెప్పించి పునర్విమర్శ చేయుటకు అధికారము.

205. రెవిన్యూ బోర్డువారు గాని డిస్ట్రిక్టు కలెక్టరుగాని, ఏ రెవిన్యూ ఆఫీసరుయొక్క తీర్పుమీఁద అప్పీలులేదో అట్టి ఆఫీసరు నెదుట జరిగిన చర్యల రెకార్డును, అట్టి ఆఫీసరు తనకు చట్టముచే కలుగఁజేయఁబడనట్టి విచారణాధికారమును చెలాయించినట్లుగా లేక అట్లు కలుగఁజేయఁబడినట్టి విచారణాధికారమును చెలాయింపక పోయినట్లుగా లేక తమకుఁ గల విచారణాధికారమును చెలాయించుటలో సారాంశమును బట్టి తీర్పును బాధింపఁగల స్పష్టమగు చట్టపు నిబంధనలకు విరుద్ధముగా నడచుకొని, అట్లు నడుచుకొనుటవలన కేవలము అన్యాయము జరిగినట్లుగా కనఁబడునట్టి యే కేసులోని రెకార్డునైనను తెప్పించవచ్చును; మఱియు దానిమీఁద ఆయా సంగతికి తగినట్లు సదరు రెవిన్యూ బోర్డువారుగాని డిస్ట్రిక్టు కలెక్టరుగాని, పార్టీలు హాజరైన పక్షమందు వారిని విమర్శించిన తర్వాత, ఉచితమని తోఁచెడు హుకుమును జారీచేయ వచ్చును.

ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 185 వ సెక్షనును అనుసరించియును, సివిల్ ప్రొసీజర్ కోడ్డుయొక్క 622వ సెక్షనును అనుసరించియునున్నది.

రెవిన్యూ ఆఫీసరుచేసిన తీర్పుమీఁద అప్పీలు లేని ఏ చర్యలోనైనను రికార్డులను తెప్పించుటకు రెవిన్యూబోర్డువారికిన్ని. కలెక్టరుకున్ను ఈ సెక్షను అధికారమును కలుగజేయుచున్నది. నార్త్ వెస్టు ప్రావిన్సెసు టెనెన్సి ఆక్టుయొక్క 185 వ సెక్షనులో రెకార్డులను తెలిపించమని బోర్డువారికి దరఖాస్తుచేయుటకు కేసుకు సంబంధించిన పార్టీకి అధికారమును కలుగజేయుచున్నది. ఈ యాక్టుయొక్క ఈ సెక్షనులో రెకార్డులను తెప్పించుటకు బోర్డుకు గాని లేదా డిస్ట్రిక్టు కలెక్టరుకుగాని కేసుకు సంబంధించిన పార్టీ దరఖాస్తుచేయు విషయములో యేమియు సూచించలేదు. అందువలననే కేసును సంబంధించిన పార్టీ ఆలాగు దరఖాస్తుచేయకూడదని గాని, లేదా అటు దరఖాస్తుచేసినను క్రమముజరుపకూడదని అర్థముచేయకూడదు.

పునర్విమర్శవిషయమైన అధికారములను చెలాయించుటలో, బోర్డువారు సాక్ష్యముయొక్క గుణాగుణములలో ప్రవేశించవలసినపని లేదు గాని, ఏ కోర్టువారుచేసిన వుత్తరువు పునర్విమర్శకువచ్చెనో ఆ కోర్టువారు చట్టములో నిర్ణయించినప్రకారము క్రమముగానున్న సరిగానున్న నడచుకొనిరా అనువిషయమున్ను, చేయబడిన వుత్తరువులో ప్రవేశించుటకు న్యాయముగా కనుపడునంతటి అధికారమునుతప్పి అక్రమముచేసినారా అనువిషయమునున్ను చూడవలయును. (10 అ. 467). క్రింది కోర్టువారు విచారణ అధికారమువిషయములోను విమర్శ విషయములోను, అమలువిషయములోను పైభాగములు తృప్తిగా జరిగించినట్లు బోర్డువారు కనిపెట్టినయెడల, చట్టమువలన క్రిందికోర్టువారి స్వతంత్రమునకు విడువబడిన విషయములో సాక్ష్యముయొక్క గుణగ్రహణములను గాని, వారియొక్క తీర్మానమును గాని మరల తీర్మానించుటకు పంపకూడదు. (7 బో, 341). చట్టప్రకారము రెవిన్యూ ఆఫీసరుకు ఇవ్వబడు అధికారమును అతను చెలాయించినాడని తెలిసినపుడు పునర్విమర్శ చేయు అధికారి అందులో ప్రవేశము పుచ్చుకొనవచ్చును. (16 మ. 176). జడ్జితనకు చట్టప్రకారము కలుగజేయబడిన అధికారమువిషయమై తప్పు అభిప్రాయపడుటవలన చట్టమువలన అతనికి వుండు స్వతంత్రము చెలాయించుటకు తప్పిపోవును. (12 మ. లా. జ. రి. 473). రెవిన్యూ ఆఫీసరు చట్ట పొరబాటుపడినయెడల బోర్డువారు ప్రవేశించకూడదు. చట్టవిరుద్ధముగా నడచిన కేసులో మాత్రమే బోర్డువారు ప్రవేశించవచ్చును. (30 క. 397). ఒక కోర్టు అధికారప్రకారము నడచినపుడు తప్పుగా తీర్పుచెప్పినారను కారణము అనుసరించి రివిజనుకు యెడమివ్వరు. (27 మ. 504; 20 అ. 78). కోడ్డుయొక్క పొరపాటక సెక్షనులోని వుద్దేశ్యమునుతప్పు అభిప్రాయము చేసుకొని ఆ సెక్షనును అన్వయించినచోట వుపయోగపరచినయెడల, కోర్టువారు అధికారము లేనిది ప్రవర్తించినారు. అధికారములేనిదిచేయబడిన ఒక వుత్తరువును ఆధారమునుచేసికొనిన్ని దానిని విడతీయుటకు అనుకూలములేక చేరినటువంటిన్ని, కోడ్డుయొక్క సెక్షనును అనుభవమందు నిష్ఫలమైనదిగాను చేయునటువంటిన్ని వుత్తరువు చట్టవిరుద్ధముగా అధికారము చెలాయించుటలో చేయబడిన వుత్తరువు. (33 క. 487).

అప్పీలుద్వారా పార్టి న్యాయమునుపొందుటకు అనుకూలమువుండునపుడు పునర్విమర్శ ద్వారా కోర్టువారు ప్రవేశించకూడదనుట సాధారణనిబంధనగావున్నది. (15 అ. 405).

అప్పీలు, పునర్విమర్శ దరఖాస్తువంటిదేను. (28 బో. 458-60).

ఈసెక్షనుప్రకారముచేయుబడు దరఖాస్తుకు కాలావధియేర్పాటు కాబడకపోయినను, ఆలాటిదరఖాస్తునుచేయుటలో విపరీతమైన ఆలస్యముచేయుడము, ఇంతులో ప్రవేశమును పుచ్చుకోవడములేదని తోసివేయుటకు మంచికారణముగావుండును. (4 అ. 159. 6 అ. 125).

206. లోకల్ గవర్న్మెంటు వారు, ఈయాక్టునుబట్టి దాఖలయ్యేడు అసలు వ్యాజ్యేముల యొక్క లేక చర్యలయొక్క అన్ని తరగతుల విషయములోఁగాని యేవైన తరగతుల విషయములోఁగాని, కలెక్టరుయొక్క అధికారముల నన్నిటిని గాని వానిలో వేనినైనఁగాని, ఏ ప్రదేశమునకైనను ఏరెవిన్యూ ఆఫీసరు నకయిన లేక జుడిషల్ ఆఫీసరు నకయిన నెలుగఁజేయ వచ్చును, అట్టి యధికారములను ఉతరా చేయను వచ్చును; మఱియు అట్టి రెవిన్యూ ఆఫీసరుచే లేక జుడిషల్ ఆఫీసరుచే చేయఁబడు తీర్పులు, ఆరెవిన్యూ ఆఫీసరునకు లేక జుడిషల్ ఆఫీసరునకు అట్లు అధికారము కలిగించి యుండని యెడల ఆ వ్యాజ్యేములను లేక చర్యలను విచారింపవలసి యుండు నట్టి కలెక్టరుయొక్క తీర్పులయి యున్ననెట్లో అట్లే అవి అప్పీలు చేయఁదగి యుండును.

కలెక్టరుయొక్క అధికారములను రెవిన్యూ ఆఫీసరునకు లేక జుడిషల్ ఆఫీసరునకు ఇచ్చుటకు అధికారము.

207. లోకల్ గవర్న్మెంటు వారు, ఈ యాక్టు ననుసరించి డిస్ట్రిక్టు కలెక్టరుకుఁ గల అధికారముల నన్నిటిని గాని వేనినయినఁ గాని డిస్ట్రిక్టు కలెక్టరేగాక మఱొకరును చెలాయించుటకై ఒక ఆఫీసరును నేమింప వచ్చును.

అడిషనల్ డిస్ట్రిక్టుకలెక్టరును నేమించుట.

208. గంజాము విశాఖపట్టణము షెడ్యూల్డు డిస్ట్రిక్టులలో గవర్నరు గారి యేజెంటును గోదావరి షెడ్యూల్డు డిస్ట్రిక్టులో గవర్న్మెంటు ఏజెంటును ఈయాక్టుయొక్క కార్యముల నిమిత్తము డిస్ట్రిక్టు కలెక్టరుగా నుండును, మఱియు. ఆడిస్ట్రిక్టులలోని అసిస్టెంటు ఏజెంట్లు ఆ కార్యముల నిమిత్తము కలెక్టర్లుగా నుందురు.

షెడ్యూల్డు డిస్ట్రిక్టులకు డిస్ట్రిక్టు కలెక్టర్లును, కలెక్టర్లును.

209. (1) ఈయాక్టుననుసరించి తేఁబడునట్టి లేక జరపఁబడునట్టియావత్తు వ్యాజ్యేములను లేక చర్యలను, ఏయధీన భూమివిషయమయి వ్యాజ్యేములు తేఁబడునో లేక చర్యలు జరపఁబడునో ఆ యధీనభూమి లేక యధీనభూమిలో అధిక భాగము ఉండునట్టి రెవిన్యూ డివిజనులో తేవలయును లేక జరపవలయును.

వ్యాజ్యేములను లేక చర్యలను దాఖలుచేయ వలసిన స్థలము.

(2) డిస్ట్రిక్టు కలెక్టరుయొక్క ఉత్తరువులకు లోఁబడి; కలెక్టరు లేక వేఱె రెవిన్యూ ఆఫీసరు, ఈ యాక్టు ననుసరించిన వ్యాజ్యేములను లేక చర్యలను డిస్ట్రిక్టు లోపల ఏస్థలము నందయినను పైసలు చేయవచ్చును.

నోట్సు: —అధీనభూమియనుమాట కర్థము 3 (3) సెక్షనులో వివరించబడివున్నది.

ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 144 వ సెక్షనును అనుసరించివున్నది.

భూస్వామికిన్ని రయితుకున్ను జరుగబడు వ్యాజ్యముల విషయములో యే రెవిన్యూ డివిజనులో అధీనభూమిగాని ఆధీనభూమిలోని హెచ్చుభాగముగాని వున్నదో ఆరెవిన్యూ కోర్టులో దావా తేవలయును.

మచలీపన్నువిషయమైన వ్యాజ్యమును, మచలీ స్వాధీనమువిషయమై యే కోర్టులో వ్యాజ్యము తేవలయునో ఆకోర్టులోనే తేవలయును. (1 క. వీ. నో. 87).

16 వ అధ్యాయము.

కాలావధి.

210 (1) సన్నిహితముగా వెంబడినచ్చు సెక్షనులోని నిబంధనలకు లోఁబడి, ఈయాక్టుతో చేర్చ బడిన (షెడ్యూలు) పట్టిలో లేక 191 వ సెక్షనులో నిర్ణయించిన కాలావధి పరిమాణమునకు తర్వాత తేఁబడిన ప్రతివ్యాజ్యెము, దాఖలుచేయఁబడిన ప్రతి అప్పీలు, లేక చేయఁబడిన ప్రతి దరఖాస్తు, కాలావధి విషయము ప్రతివాదింపఁబడ కుండినప్పటికిని, కొట్టివేయఁబడును.

వ్యాజ్యేములు మొదలగు వానికి కాలావధి.

(2) ఏవ్యాజ్యెముగాని లేక అప్పీలుగానిలేక దరఖాస్తుగాని ఈ యాక్టు ప్రారంభ మగుటకు అవ్యవహితముగా పూర్వమందు తేఁబడి, లేక దాఖలు చేయబడి, లేకచేయఁబడి యుండినయెడల కాలావధిచే నిరోధింపబడి యుండునో అట్టి వ్యాజ్యెమును తెచ్చుటకుఁగాని లేక అప్పీలును దాఖలు చేయుటకుఁగాని, లేక దరఖాస్తును చేయుటకుఁగాని ఈసెక్షనులో నుండున దేదియు హక్కును మరల కలుగఁజేయదు.

నోట్సు:—ఈ సెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టు యొక్క 184 వ సెక్షనును అనుసరించి వున్నది.

వాదముల వల్ల కాలావధి అడ్డుగాని యెడలగాని లేదా సాక్ష్యమువల్ల కాలావధి తగాయిదా గానియెడల గాని ఆ విషయమై సారాంశములను యిచ్చుటకు ప్రథమవిచారణ చేయు బడు కోర్టుకు నిర్బంధము లేదు. (25 మ. 367. ప్రి. క). వాదులయొక్క కేసుపూర్తి అవు వరకు కాలావధియొక్క మిషను ప్రతివాది వుద్దేశ్యపూర్వముగా వదలుకొనిన యెడల కనిపెట్ట బడిన లేక ఒప్పుకొనబడిన సంగతులకలన అప్పీలును తీర్మానించుటకు వీలు లేనపుడు కాలావధియనుమిషను అప్పీలులో వాదించుటకు ప్రతివాదికి అవకాశముయివ్వకూడదు. (25 మ. 55. 28 క. 86).

ప్రథమ అప్పీలు కోర్టుయెదుట వుండుఅప్పీలు కాలదోషము పట్టినదా అను విషయమును ఆకోర్టువారు తీర్మానము చేయ వలయునుగాని ప్రథమ కోర్టులోని ఈవ్యాజ్యము కాలదోషము పట్టినదా అనువిషయమును (అప్పీలు కోర్టువారు) తీర్మానించ కూడదు. (15 అ. 123). ఒక వ్యాజ్యమును తోసి వేయుటలో ఆకేసును వుపసంహరించుకొనుటకు కోర్టువారు శలవుయివ్వ వచ్చును. (9 బొం. 103, 107). కాలావధియొక్క వాదమును ప్రతివాదులు వదలుకొనినప్పటికిగాని లేక తీర్పునువొప్పుకొనుటకు ప్రతివాదులు యిష్టముగా వున్నప్పటికిగాని కేసును తోశివేయవలయును. (3 అ. 846).

అప్పీలు సకాలమునకు తర్వాత దాఖలుచేసినప్పుడు కక్షిదార్లు వొప్పుకొనినప్పటికి ఆ అప్పీలును తీర్మానించుటకు కోర్టుకు అధికారములేదు. (14 అ. పీ. నో. 79).

ప్లెయింటును దాఖలు చేయుటయే వ్యాజ్యము దాఖలు చేయుట. (17బొ. 169). ప్లెయింటు మొదట హాజరుపరచిన తేది వ్యాజ్యము దాఖలుకాబడిన తేదిగాని ఆలాటి ప్లెయింటు సవరణచేసి దాఖలు చేసిన తేది వ్యాజ్యము దాఖలు చేసిన తేదికాదు. (2 అ. 832). పోస్టు (టప్పాలు) ద్వారా పంపించడము హాజరుపరచుటకాదు. (8 మ. 411). మునసపు యింటివద్ద హాజరు పరచడముకూడ హాజరుపరచడముకాదు. (7 నా. వె. ప్రా. హై. కో. రి. 5).

క్రమమైన స్టాంపుతో హాజరు చేయని ప్లెయింటుల విషయమై 20 మ. 319., 22 మ. 494, 502., 24 మ. 331., 28 అ 310., 28 క 427 లలోని తీర్పులను చూడ వలయును.

ఈ యాక్టును అమల్లోకి తేవడములో తగాయిదాలను వేగము పైసలు చేయు వుద్దేశ్యముగా వుండుటవలనకొన్ని వ్యాజ్యములకు, అప్పీళ్లకు, దరఖాస్తులకు స్పెషెల్‌గా కాలావధిని ఈ యాక్టుయొక్క షెడ్యూలులో యేర్పాటు చేసివున్నారు.

షెడ్యూలు యొక్క A భాగములో ఈ యాక్టుయొక్క షరతులను అనుసరించి కలెక్టరుచే విచారింపదగిన వ్యాజ్యములను గురించిన కాలావధిన్ని B భాగములో డిస్ట్రిక్టు కలెక్టరుచే, కలెక్టరుచే, లేక మరియొక రెవిన్యూ ఆఫీసరుచే పరిష్కరింప వలసిన దరఖాస్తులను గురించిన కాలావధి యివ్వబడి వున్నది. ఈ షెడ్యూలులో వుదహరించ నటువంటి కేసులకు కాలనిర్ణయపు ఆక్టులో వుదహరించ బడిన కాలావధిని అనుసరించ వలయును.

ఇండియా (లిమిటేషను ఆక్టు) కాలనిర్ణయశాసనముయొక్క భాగములు. అట్టివ్యాజ్యములు మొదలైనవానికి ప్రయోగపడమి.

211. (1) 1877 వ సంవత్సరపు ఇండియా కాలనిర్ణయ శాసనము యొక్క 7, 8, 9, 19, 20 సెక్షన్లు పైకడపటి సెక్షనులో ఉదాహరింపబడిన వ్యాజ్యములకును దరఖాస్తులకును ప్రయోగపడవు.

(2) ఈ యధ్యాయపు నిబంధనలకు లోనై, 1877 వ సంవత్సరపు ఇండియా కాలనిర్ణయ శాసనము యొక్క నిబంధనలు పయికడపటి సెక్షనులో ఉదాహరింప బడిన వ్యాజ్యములకు అప్పీళ్లకు దరఖాస్తులకు అన్నిటికిని ప్రయోగ పడును.

ఈ సెక్షను నార్త్ వెస్టు ప్రావిన్సెసు ఆక్టుయొక్క 168 వ సెక్షనును అనుసరించి వున్నది.

ఈ సెక్షను వ్యాజ్యములకును దరఖాస్తులకును, ఇండియా కాలనిర్ణయపు ఆక్టు యొక్క కొన్ని సెక్షనులు అన్వయించవుఅని తెలియపరుస్తు ఈ యధ్యాయపు నిబంధనలకు లోనై 210 సెక్షను దాఖలా వ్యాజ్యములకు అప్పీళ్లకు, దరఖాస్తులకు కాలనిర్ణయపు ఆక్టు యొక్క నిబంధనలు అన్వయించునని చెప్పబడి వున్నది.

17 వ అధ్యాయము.

అనుబంధములు.

శిక్షలు.

చట్టమునకువిరుద్ధముగా మహసూలువగైరాల జోలికిపోయిన యెడల శిక్షలు.

212. (1) ఏమనుష్యుండయినను—

(a) ఈయాక్టు మిషచే, ఏసొత్తునుగాని మోసముగా జప్తుచేయు పక్షమునంగాని, విక్రయించు పక్షమునంగాని, విక్రయింపంబడునట్లు చేసిన పక్షమునంగాని ; లేక

(b) ఈయాక్టును అనుసరించి క్రమముగా చేయంబడిన జప్తును ఆటంక పఱచిన పక్షమునంగాని లేక యీ యాక్టు ననుసరించి క్రమముగా జప్తుచేయంబడిన మహసూలును దేనినయినను బలాత్కారముగనైనను రహస్యముగనైనను తీసికొనిపోవు పక్షమునంగాని లేక బాకీకిగాను చేయబడినజప్తును ఆంపుటకు సొత్తును దగాగా ఇతరునిపరము చేయు పక్షమునంగాని ; లేక

(c) రయితుయొక్క అధికారమును గాని సమ్మతినిగాని పొందియుండిననే తప్ప, అధీనభూమిలోని మహసూలును దేనినయిన కోయుటలోం

గాని, సేకరించుటలోఁగాని, చేర్చి పెట్టుటలోఁగాని, తీసికొని పోవుటలోఁ గాని లేక మఱియొక విధముగా వ్యవహరించుటలోఁ గాని, అన్యాయముగా ఆటంక పెట్టు పక్షమున నయినను, ఆటంక పెట్టుటకు ప్రయత్నించు పక్షమున నయినను; లేక

(d) ఏదైన యెస్టేటులోని రయితీ భూమినుండి 163 వ సెక్షనును బట్టి (ఇజెక్టు) వెడలఁ గొట్టఁబడి, అదేభూమిని లేక, అదేభూమిలోని యేభాగ మున్నైనను భూస్వామియొక్క అనుమతి లేకయే ఆక్ర మించు కొనిన పక్షమునను ;

అతఁడు రెండవ తరగతి మాజిస్ట్రేటు హోదాకంటె తక్కువకాని హోదాగల మాజిస్ట్రేటు నెదుట నేరము స్థాపింపఁబడిన మీఁదట, ఐదు వందల రూపాయల వఱకు ఎంత జుల్మానాతో నయిన శిక్షింపఁ బడఁదగి యుండును.

(2) (1) టి సబ్ సెక్షనులో చెప్పఁబడిన కార్యమును దేనినయిన జరిపించుటలో కుమ్మకు చేయునట్టి యేమనుష్యుఁడైనను ఇండియన్ పీనల్ కోడుయొక్క తాత్పర్యప్రకారము నేరమునకుకుమ్మకు చేసినట్లు ఎన్నఁబడును.

(3) ఈయాక్టు నిబంధనలకు విరుద్ధముగా స్త్రీలగదులలో ప్రవేశించు నట్టి లేక నివాసగృహముల బయిటితలుపులు బలవంతముగా తీయునట్టి మనుష్యులుఇండియన్ పీనల్‌కోడు తాత్పర్యప్రకారము ఇంటిలో(హౌస్ ట్రెస్పస్) అక్రమప్రవేశపు నేరము జరిపించినట్లు భావింపఁబడుదురు.

నోట్సు:—ఈ సెక్షను రద్దుకాబడినమదరాసు రెంటురికవరి ఆక్టు యొక్క 26, 30 వ సెక్షనులను అనుసరించియును, బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 186 వ సెక్షనును అనుసరించి యును, నార్త్ వెస్టు్రావిన్సెసు టెనెన్సిఆక్టుయొక్క 149 వ సెక్షనును అనుసరించియును వున్నది.

"మోసనుగా" అనుమాటయొక్క అర్థమును ఇండియన్ పీనల్‌కోడుయొక్క 24 వ సెక్షనును చూడవలయును. "దగాగా యితరుని పరము చేసిన పక్షమున గాని" అనుమాట కర్థము 90 వ సెక్షనులో చూడవలయును.

పన్నులు యితర ఋణముల వలెనే సాధారణమైన చట్టము లోని చర్యల ప్రకారము వసూలుచేయవచ్చును. ఈ ఆక్టులో భూస్వామికి యివ్వబడిన హద్దులను అతని నడవళ్లి వలన మీరినయెడల నష్టమును పొందినరయితుకు కలిగిననష్టమునకు పరిహారమును యివ్వ వలయును.

ఈసెక్షను భూస్వామినిన్ని రయితునున్ను కాపాడు చున్నది. భూస్వామికి యివ్వఁబడిన అధి కారమును దుర్వినియోగము చేసినయెడలగాని లేదా ఆక్టుయొక్క షరతుల ప్రకారము జరుగా నడవనియెడలగాని నష్టములకు అతనికి జరిమానా వెయ్యవచ్చును. ఆదేశప్రకారమే జప్తుచేయు నపుడు రయితు అక్రమముగా ఆటంక పరచిన యెడలగాని లేదా మోసముగా ఆస్తిని దాచిన యెడలగాని లేదా చట్ట విరుద్ధముగా జప్తు చేయుటలో ఆటంక పరచిన యెడలగాని లేదా ఈ నేరములను చేయుటకు కుమ్మక్కు చేసినయెడలగాని మేజిస్ట్రేటుయెదుట నేరము స్థాపింపబడి జుల్మానాకు అర్హుడుగా వుంటున్నాడు.

ఈ సెక్షను యొక్క (a) క్లాజు ననుసరించి నేరమునకు మోసమును రుజువు చేయవల యును. ఉదాహరణము—జప్తుచేయునపుడు ఆటాటిహక్కు లేకనే చేసినాడనుటయే గాకుండా అతనికి జప్తుచెయ్యను అధికారమువున్నట్టు తలచుటకుకూడ యేమియు ఆధారములేకుండ చేసి నాడని రుజువుపరచ వలయును. (15 పి. రి. 543).

న్యాయ్యము తెచ్చుటకు సామాన్యపు హక్కు.

213. (1) (a) ఈయాక్టు మిషమీఁద జరుపఁబడిన యేచర్యలవలనఁ గాని, (b) దీని నిబంధనలలో దేనినయిన అశ్రద్ధ చేసినందు వలనఁగాని ఉల్లంఘించినందు వలనఁగాని, తనకు నష్టికలిగ నట్లు యెంచునట్టి యే మనుష్యుఁడయినను, కలెక్టరు నెదుట నష్టిప్రతీకారమునకై న్యాయ్యము తెచ్చి పరిహారమును పొంద వచ్చును.

నష్టిప్రతీకార మునకైవ్యాజ్య ము తెచ్చుటకుసా మాన్యపుహక్కు.

(2) ఈయాక్టునుబట్టి ఒకసివిల్ కోర్టువారివిచారణాధి కారమునుండి యెత్తివేయఁబడని యేవ్యాజ్యములోనయినను ఆట్టికోర్టులో వ్యవహారమును తెచ్చుటకుఁగల హక్కును ఈసెక్షను ఆటంకపర్చునట్లు ఎన్నఁగూడదు.

(3) అయినను (1) టి సబ్ సెక్షనును అనుసరించి నష్టిప్రతీకారము నకై వ్యాజ్యమును దాఖలుచేసెడి యే మనుష్యుఁడైనను అదే వ్యాజ్యపు కారణమును గుఱించి యొక సివిల్ కోర్టులో వ్యాజ్యము దాఖలుచేయుటకు ఎప్పటికిని హక్కు కలిగియుండడు.

నోట్సు:—ఈ సెక్షను రద్దుకాబడిన మదరాసు రెంటు రికవరి ఆక్టుయొక్క 49 వ సెక్ష నును అనుసరించి వున్నది.

"టెండరు కాబడిన పట్టాసరియైనది కాదనే" అంశము అపట్టాను అనుసరించి భూ స్వామివలన పుచ్చుకొనబడిన చర్య ఈ యాక్టు మిషమీద జరిగింపబడని చర్యగా యెంచుటకు కారణముండదు. (27 మ. 430).

ఈ సెక్షనువలన వుద్దేశించ బడిన వ్యాజ్యెము నష్టములకు గానే అయివున్నది. దీనిని షెడ్యూలుయొక్క A భాగము నె 21 రులో నిర్ణయించబడిన కాలావధిలోగా దాఖలు చేయ వలయును.

భూస్వాముల యేజెంట్లు.

ఏజెంటు ద్వారా పని జరుపుటకు భూస్వామికిఁగల యధికారము.

214. (1) ఏ కలెక్టరు నెదుటనైనను ఆఫీసరునెదుట నైనను ఒక భూస్వామి ఈ యాక్టులో చేయవలసినదిగా లేక జరిగింపవలసినదిగా కోరఁబడినట్లు లేక అధికార మియ్యఁబడినట్లు కార్యముజరిపించడమును, హాజరు కావడమును, దరఖాస్తు పెట్టుకోవడమును, అట్టి భూస్వామియొక్క సంతకముతో వ్రాతమూలమయిన అధికారము పొందిన యేజెంటు కూడ చేయవచ్చును లేక జరిగింపవచ్చును.

(2) ఈయాక్టులో కోరఁబడినట్లు ఒక భూస్వామికి అందఁజేయవలసిన లేక ఇయ్యవలసిన ప్రతి నోటీసును, సదరు భూస్వామి తరపున దానిని అంగీకరించుటకు లేక పుచ్చుకొనుటకుపైని చెప్పినట్లు అధికారము పొందిన యేజెంటుకు అందఁజేయబడి లేక యియ్యఁబడి యుండు పక్షమున ఈ యాక్టు కార్యములకొరకు అది భూస్వామికి ఖుదున అందఁజేయఁబడి లేక యియ్యబడి, యుండిన నెట్లో అట్లే అమలు కలిగి యుండును.

(3) ఏజెంటును నియమించునట్టి లేక వానికి అధికారము ఇచ్చునట్టి దస్తావేజుతప్ప; భూస్వామి చేవ్రాలు చేయవలయు నని లేక సర్టిఫై చేయవలయు నని యీ యాక్టుచే కోరఁబడిన ప్రతిదస్తావేజులోను, ఆ విషయమయి వ్రాతమూలముగాఅధికారమును పొందినభూస్వామియొక్క ఏజెంటుచేవ్రాలు చేయవచ్చును లేక సర్టిఫై చేయవచ్చును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 187వ సెక్షనును అనుసరించియును, రద్దుకాబడినమదరాసు రెంటురికవరి ఆక్టుయొక్క 79వసెక్షనును అనుసరించియును నార్త్ వెస్టు ప్రావెన్సెసు ఆక్టుయొక్క 5వసెక్షనును అనుసరించియునువున్నది.

అలాటి అధికారమును యివ్వబడినట్టి వ్యక్తమయినట్టుగావుండ నక్కఱలేదు. అధికారమివ్వబడినట్టుల యితరకేసులలో, యేలాగు రుజువుకావలయునో అప్రకారమే కొంత సాక్ష్యమువుండినచాలును. వ్యక్తమైనషరతులులేక, దస్తావేజుయొక్క (అధికారపత్రికయొక్క) సాధారణమైన అర్థమునుగ్రహించునటుల అధికారమును వూహించవచ్చును. దస్తావేజుయొక్క విధమును అనుసరించి యిది తనఖా దస్తావేజుగవుండకూడదు. (5. మ. 76, 86 ఫుల్ బెంచి).

భూస్వాములకు యిదివరలో యిచ్చిన అధికారములను నిర్బంధించక, ఏజంట్ల ద్వారా వారియొక్క అధికారమును చెలాయించుటకు హెచ్చు హక్కును ఈ సెక్షను కలుగజేయు చున్నది. (8 మ. 394, 99. 8 ఫుల్ బెంచి).

హక్కును పవర్ ఆఫ్ అటర్నిలో కలుగజేయ బడనియెడల, దానిని రద్దు చేయుటకు వల్లలేదు. ఆ అధికారము యెవరికి యివ్వబడెనో ఆతను యిచ్చిన పట్టాను రయితు పుచ్చుకొనుటకు బద్ధుడుగా వుంటున్నాడు. (28. మ. 301).

ఏజంటు అతనికి అధికారమిచ్చిన అస్సలు ఆసామీ తరపున వ్యవహరించడము చేతనైనను, అటు వ్యవహరించడము న్యాయముగా వుండనని తలచిన యెడల, కోర్టులో అతను (నొట్టిసెన్స) హాజరువుండుట వలన వ్యాజ్యములో హాజరైనట్టు భావించ కూడదు. (23 బొం 414., 8 క. 311).

ఒక మనుష్యుని తరపున సరిచేసుకొను పన్ను బాకీకిగాను తెచ్చిన వ్యాజ్యమును, అలాటి యేజంటు యొక్క అధికారము స్థాపింపబడువరకు, ఒప్పబడదు. అలాగు రుజువుకానంతట వ్యాజ్యము కొట్టివెయ్యవలసినదేను. (ఇ. లా. రి. 19 బ. 678 (ప్రి. క.) ఒకయేజంటుద్వారా ఒకమనుష్యునికి కోర్టువారి సహాయమును కోరినపుడు, అలాటి వ్యాజ్యమును తెచ్చుటకు ఆ యేజంటుకు అధికారము యెప్రకారమునైనను కలిగివుండెనా అనువిషయమై కోర్టువిచారించవచ్చును. (ఇ. లా. రి. 19 క. 681).

ఏజంటువల్ల వ్యాజ్యము తేబడినపుడు గాని, లేదా దరఖాస్తు చేయబడినపుడు గాని, లేదా మరియేదైన వొకపనిచేసినపుడుగాని అలాటిపని అస్సలు యిసము పేరటను అతనితరపునను జరుపవలయును. (11 ప్రి. రి. 43). ఒప్పుకోబడినయేజంటు అతని పేరట నే వ్యాజ్యమునుదాఖలు చేయుటకుగాని వాదించుటకుగాని లేదా హాజరవుటకుగాను అనుకూలములేదు. (13 షీ రి. 344). గుమాస్తాగాని లేదా నాయబుగాని యితరయేజంట్లవలెనే వున్నాడుకాబట్టి ఏజెంటు వ్యాజ్యమును అతని పేరట నే తేకూడదు. (ఇ. లా. రి. 3 క. 557).

ఈ సెక్షనులో వుదహరించబడిన అధికారము పవరు ఆఫ్ అటర్నివలె 1899వ సంవత్సరము IIరు ఇండియాస్టాంపు ఆక్టుయొక్క మొదటి షెడ్యూలు48వ ఆర్టికలుప్రకారముస్టాంపు మీదవుండవలెను. స్టాంపు ఆక్టుపనులకుగాను ఒకటే (fires) వ్యాపారసంఘమునకు చేరిన వొకరికంటె హెచ్చుగావుండుజనులు, ఒక మనిషిగా యెంచవలయును.

రెండు లేక అంతకుపైబడిన మనుష్యులవల్ల వేర్వేరు పవర్ ఆఫ్ అటర్నిలు వ్రాసియిచ్చినయెడల ఆలాటిప్రతి దానికిన్ని వేర్వేరుస్టాంపువుండవలయునని కలకత్తా హైకోర్టువారు తీర్మానించినారు.

అందుకుగాను నియమించిన యేజంటుకేగాక అధికారమునుపొందిన యేజంటుకుకూడా ప్రాసెస్సులు జారీచేయవచ్చును. ఈలాటి అధికారమునుపొందిన యేజంటు కోర్టుయొక్క విచారణ అధికారపుహద్దులలోవుండవలయును, అలాటి యేజంటుకు ప్రాసెస్సులు, జారీచేసినయెడల

భూస్వామికిజారీచేసినయెడల యేలాగు అమలుజరుగునో అదేప్రకారము అమలుజరుగును. భూస్వామికి యివ్వతగ్గనోటీసు ఆలాటి యేజంటుకు యిచ్చినను చక్కగా చెల్లును.

ప్రాసెస్సులుగాని నోటీసులుగాను భూస్వామికి యేలాగున జారీచేయవచ్చునో అదే ప్రకారము యేజెంటుకుకూడ జారీచేయవచ్చును. నోటీసులు జారీచేయువిధము 78వ సెక్షనులో యివ్వబడివున్నది.

ఆక్టునుబట్టి విధులు.

విధులు చేయుటకు లోకల్ గవర్నమెంటు వారికిఁ గలయధికారము.

215. లోకల్ గవర్నమెంటువారు ఈ యాక్టుకు అనుగుణముగా,—

(1) ఈ యాక్టు వలనఁగాని లేక యీయాక్టు ననుసరించిగాని కలెక్టర్లకును రెవిన్యూ ఆఫీసర్లకును విధింపఁబడి యుండు పనిని జరుపుటలో, వారు అవలంబింపవలసిన చర్యను క్రమపఱుచుటకు విధులను ముందుగా ప్రకటించి చేయవచ్చును; మఱియు అట్టివిధులచే, అట్టి యే ఆఫీసరుకైనను,

(a) వ్యాజ్యెములను విచారించుటలో ఒక సివిల్ కోర్టుచే చెలాయింపఁబడు ఏ అధికారమునుగాని;

(b) ఏ భూమి మీఁదనైనను ప్రవేశించుటకు, సర్వే చేయుటకు, (డిమార్కేటు) హద్దులను ఏర్పఱుచుటకు, ఆ భూమియొక్క (మాపు) పటమును వ్రాయుటకు అధికారమును, మఱియును, 1897 వ సంవత్సరపు మదరాసు సర్వేయొక్కయు హద్దుల యొక్కయు ఆక్టు ననుసరించి యే ఆఫీసరు వలనఁగాని చెలాయింపఁదగిన యే అధికారమునుగాని; మఱియు,

(c) నేలయొక్క సత్తువను ఉజ్జాయింపు వేయుటకుఁ గాను ఏ భూమి మీఁదనైన పంటలను కోసి నుఱుచుటకును, మహసూలును తూనిక వేయుటకును లేక కొలఁత వేయుటకును అధికారమునుగాని, ఇయ్యవచ్చును; మఱియు వారు,

(2) ఈ యాక్టు ననుసరించిన నోటీసులకు నమూనాలును, వానిని జారీచేయువిధమును ఈయాక్టుచేఁగాని లేక యితరమైన యే యాక్టుచేఁ గాని నిర్ణయింపఁ బడనపుడు, ఆ నమూనాలను, జారీ చేయువిధమును నిర్ణయించుచును;

(3) ఈ యాక్టునుబట్టి చేయఁబడు దరఖాస్తులలో అవలంబించవలసిన చర్యను గుఱించియు;

(4) ఈ యాక్టు కార్యములకొఱకయి చెల్లింపవలసిన (ఫీజులు) రుసుములను, కర్చులను, తగులుబళ్లను గుఱించియు;

(5) గ్రామస్థులందఱి ఉపయోగార్థము ఏర్పాటు చేయఁబడి యుండు నూర్పిడి కళ్ళములను, పశువుల కొట్టములను, గ్రామనత్తములను, తసఖీ భూములను ఉపయోగించుటకును;

(6) ఏ ప్రదేశములోనైనను ఏపైరులు ముఖ్యమయిన ఆహారమునకు ఉపయోగపడు పైరులుగా ఎన్నవలయునో దానిని గుఱించి నిశ్చయించుటకును, ధరల పట్టీలను తయారుచేయునట్టి ఆఫీసర్లు తెలిసి నడుచుకొనుటకును;

(7) స్వభావమును బట్టి త్వరలో చెడిపోఁదగినట్టి జప్తు చేయఁబడిన పంటలనుగాని మహసూళ్ళనుగాని విక్రయించుటకును;

(8) భూములను సర్వే చేయుటకును వాని విషయమైన హక్కుల రెకార్డును పన్నుయొక్క (సెటిల్ మెంటు) రెకార్డును తయారుచేయుటకును;

(9) పన్ను (సెటిల్మెంటు) నిర్ణయముయొక్క మొదటి రెకార్డునకు చేయఁబడు ఆక్షేపణలమీఁద ఒక రెవిన్యూ ఆఫీసరు చేసెడి యుత్తరవుల పైని ఏ పై రెవిన్యూ అధికారికి అప్పీలు దాఖలు చేసికోవలయునో అట్టి పై రెవిన్యూ అధికారిని నిర్ణయించుచును;

(10) ఒక కలెక్టరు తనచే విచారింపఁబడి తీర్మానింపఁ బడు వ్యాజ్యెములయొక్కయు దరఖాస్తుల యొక్కయు రిజిస్టర్లను ఏ నమూనాలో ఉంపవలయునో అట్టి నమూనాను నిర్ణయించుచును; మఱియు,

(11) సాధారణముగా ఈ యాక్టుయొక్క నిబంధనలను అములులోనికి తెచ్చుటకును; విధులను ముందుగా ప్రకటించి చేయవచ్చును.

నోట్సు:—ఈసెక్షను బెంగాల్ టెనెన్సి ఆక్టుయొక్క 189వ సెక్షనును అనుసరించియును, నార్త్ వెస్టుప్రావెంససు టెనెన్సి ఆక్టుయొక్క 203 సెక్షనును అనుసరించియును ఉన్నది.

షెడ్యూలు (పట్టి).

A భాగము.—కలెక్టరుచే విచారింపఁబడఁదగిన వ్యాజ్యెములు.

వరుస నెం.	ఆక్టులోని సెక్షను.	వ్యాజ్యెపు వివరము.	కాలావధి.	ఆ కాలము ఎప్పటినుండి ఆరంభించునది.	అప్పీలు పెట్టుకోఁదగిన కోర్టు ఉన్నయెడల అదియేది.
1	2	3	4	5	6
1	6	పైకము ఎవనివద్దనుండి పుచ్చుకోఁబడెనో ఆ అక్రమ ప్రవేశకుని వెడలఁగొట్టుటకు వ్యాజ్యెము.	రెండు సంవత్సరములు.	పైకము పుచ్చుకొన్న తేది లేక పైకమును రాఁబట్టుకొన్న తేది.	డిస్ట్రిక్టు కోర్టు.
2	30	రయితు చెల్లింపవలసిన పన్నును హెచ్చించుటకు.	ఏమియులేదు (37, 41, 177 వ సెక్షన్లకు లోఁబడి).	ఏమియులేదు (37, 41, 177వ సెక్షన్లకు లోఁబడి).	
3	38	పన్నును తగ్గించుటకు.	ఏమియులేదు (39, 41, 177 వ సెక్షన్లకు లోఁబడి).	ఏమియులేదు (39, 41, 177 వ సెక్షన్లకు లోఁబడి).	
4	40	పన్నును (ద్రవ్యరూపముగా) మార్చుటకు.	ఏమియులేదు.	ఏమియులేదు.	(a) డిక్రీ,శిస్తును ద్రవ్యరూపముగామార్చుటకు సమ్మతించువఱకుఁగాని లేక కూడదని నిరాకరించువఱకుగాని, ఆడిక్రీపైగా-డిస్ట్రిక్టుకలెక్టరు (b) శిస్తును ద్రవ్యరూపముగా మార్చుకొను కాలము మదింపులోను నిష్కర్ష చేయు డిక్రీలో ద్రవ్యపు శిస్తుగా ఏమి మొత్తము చెల్లింప వలయునో లేక యే కాలము మొదలుకొని అట్టి మార్పు అములుకు రావలయునో దానిని నిర్ణయించు వఱకు, ఆడిక్రీపైగా-- డిస్ట్రిక్టుకోర్టు.
5	55	పట్టా పొందుటకు.	మూఁడు నెలలు.	డిమాండుకు తర్వాత మూఁడు నెలలు గడచిన తేది.	డిస్ట్రిక్టుకోర్టు
6	56	పట్టాను అంగీకరింపఁ జేయుటకు.	డిటో.	అంగీకరింపక తప్పిపోయినప్పటినుండి ఒక నెల గడచిన తేది.	
7	65	రసీదియ్యకుండుటకై పరిహారద్రవ్యమునకు.	డిటో.	చెల్లించిన తేది.	
8	77	పన్ను బాకీని రాఁబట్టుకొనుటకు భూస్వామి తెచ్చెడిది.	మూఁడు సంవత్సరములు.	బాకీచెల్లింప వలసినదిగా ఏర్పడు తేది లేక పన్నును నిశ్చయించుటకుఁ గాను వ్యాజ్యెము లేక యితరచర్య జరిగియుండినయెడల, పన్ను ఆఖరుగా నిశ్చయించు డిక్రీలేక ఉత్తరువు తేది, ఈ రెంటిలో ఏ తేది వెనుక వచ్చినదో ఆ తేది.	
9	88	జప్తుచేయఁబడినయాస్తి దొంగిలి పోయినందుకు, కనఁబడక పోయినందుకు, చెడిపోయినందుకు లేక నశించి పోయినందుకు నష్టికి.	ఆఱు నెలలు.	ఆయాస్తి దొంగిలి పోయిన, కనఁబడక పోయిన, చెడిపోయిన, లేక నశించి పోయిన తేది.	

A భాగము.—కలెక్టరుచే విచారింపఁబడఁదగిన వ్యాజ్యెములు—(శేషము).

వరుస నెం.	ఆక్టులోని సెక్షను.	వ్యాజ్యెపు వివరము.	కాలావధి.	ఆ కాలము ఎప్పటినుండి ఆరంభించునది	అప్పీలు పెట్టుకోఁదగిన కోర్టుఉన్నయెడ అది యెది.
1	2	3	4	5	6
10	95	జప్తునుఆఁపియుంచుటకురయితు తెచ్చెడిది.	పదు నేనుదినములు	డిమాండుచేయఁబడినపైకమును చెల్లించు మని లేక వ్యాజ్యెము చేయుమని రయితుకుపంపిన నోటీసుఅతనికిఅందిన తేది.	డిస్ట్రిక్టు కోర్టు.
11	102	పైకము చెల్లింపక తప్పి పోయిన కొను గోలుదారుని వద్దనుండి రెండవవిక్రయములో వెలను గురించియు కర్చులను గురించియు తక్కువపడ్డ పైకమును రాఁబట్టుకొనుటకు.	మూడు నెలలు.	విక్రయించు ఆఫీసరు యొక్క సర్టిఫికేటు తేది,	
12	112	ఆధీనభూమి విక్రయించుటకు హక్కును గురించి వివాదించుటకు.	ముప్పది దినములు.	పైకము చెల్లింపక తప్పినవానిని బాకీపైకమును చెల్లించుమని లేక విక్రయపు హక్కును ఆక్షేపించుచు వ్యాజ్యెము చేయుమనిపంపిన నోటీసుచేరిన తేది.	
13	123	పైకము చెల్లింపక తప్పి పోయిన కొను గోలుదారుని వద్దనుండి రెండవవిక్రయములో వెలను గురించియు కర్చులను గురించియు తక్కువ పడ్డ పైకమును రాఁబట్టుకొనుటకు.	మూఁడు నెలలు	విక్రయించు ఆఫీసరుయొక్క సర్టిఫికేటు తేది.	
14	127 (c)	తర్వాత పన్నును చెల్లించుటకు.	ముప్పదిదినములు	ఆధీన భూమికయొక్క విక్రయపు తేది	

వరుస నెం.	ఆక్టులోని సెక్షను.	వ్యాజ్యెపు వివరము.	కాలావధి.	ఆ కాలము ఎప్పటినుండి ఆరంభించునది	అప్పీలు పెట్టుకోఁదగిన కోర్టుఉన్నయెడ అది యెది.
15	144	అన్యాయముగా కక్కసించి తీసినది రాఁబట్టుకొనుటకు.	ఆరు నెలలు.	అధికారము లేనట్టి చార్జి కట్టిన తేది.	డిటో
16	149	ఆధీనభూమి వదలివేయఁబడి నపుడుపన్నునష్టికిఁగాను జవాబుదారి యగుటకు.	ఆరు నెలలు.	వదలివేయఁబడ్డ సంవత్సరమునకు వెంబడి వచ్చురెవిన్యూసంవత్సర ప్రారంభము.	
17	151 (1)	ఒక రయితును (భూమి నుండి) వెడలఁగొట్టుటకు.	రెండు సంవత్సరములు	భూమిని (వ్యవసాయమునకు) ఉపయోగము లేకుండ చేసిన తేది మొదలు.	
18	151 (2)	చెడిపోయిన లేక నష్టమయిన దానికి పరిహార ద్రవ్యమునకు లేక యింజక్షనుకు లేక రిపేరు.	డిటో.	చెరుపు సంభవించినపుడు లేక నశించడమునకు ఆరంభము కాఁగానె.	
19	153	అనుభవపు హక్కులేని రయితును వెడలఁగొట్టుటకు.	ఒకసంవత్సరము.	వెడలఁగొట్టుటకు హక్కుకలిగిన తేది.	
20	160	తొలగించుటకుఁగాను పుట్టిన వారంటును రద్దుచేయుటకు.	పదు నేను దినములులేక 159 వ సెక్షను ననుసరించి కలెక్టరు హెచ్చించినకాలము.	వారంటు అందించిన తేది.	
21	213	మఱియొక విధముగా నిబంధింపఁ బడిని వ్యాజ్యములకు.	మూఁడు నెలలు.	వ్యాజ్యెపు కారణము ఆరంభమయిన తేది	

B భాగము.—డిస్ట్రిక్టు కలెక్టరుచే, కలెక్టరుచే, లేక మఱియొక రెవిన్యూ ఆఫీసరుచే పరిష్కరింపఁబడవలసిన దరఖాస్తులు.

వరుస నెం.	ఆక్టులోని సెక్షను.	దరఖాస్తు వివరము.	కాలావధి.	ఆ కాలము ఎప్పటినుండి ఆరంభించునది.	అప్పీలు పెట్టుకోదగిన కోర్టు ఉన్నయెడల అది యేది.
1	2	3	4	5	6
1	15	అభివృద్ధిపని చేయుటకైనహక్కును గుఱించియు లేక పలానిపని అభివృద్ధిపనిగానున్నదా లేక ఉండునా అనుటను గుఱించియు.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	డిస్ట్రిక్టు కలెక్టరు.
2	16	అభివృద్ధి పనులను రిజిస్టరు చేయుటకు.	ఏమియు లేదు- (16 వ సెక్షనులో (3) వ సబ్ సెక్షనుకులోఁబడి).	ఏమియు లేదు.	రిజిస్టరు చేయుటని నిరాకరించు విషయమై- డిస్ట్రిక్టు కలెక్టరు.
3	17	ఒక అభివృద్ధి పనిని గుఱించిన సాక్ష్యము రెకార్డు చేయుటకు.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	సాక్ష్యమును రెకార్డు చేయుటకు నిరాకరించినందుకు—డిస్ట్రిక్టు కలెక్టరు.
4	25	యుక్తమైనట్టియు న్యాయమైనట్టియు పన్నును నిర్ణయించుటకుఁ గాను.	ఒక సంవత్సరము.	భూమిలోనికి రానిచ్చిన తేది.	డిస్ట్రిక్టు కలెక్టరు.
5	32 (2)	పన్నును హెచ్చించినందుకు పునర్విమర్శకొఱకు.	ఏమియు లేదు.	డిట్టో.	డిస్ట్రిక్టు కోర్టు.
6	42	విస్తీర్ణము ననుసరించి పన్నుమార్చుటకు.	డిట్టో.	డిట్టో.	డిస్ట్రిక్టు కలెక్టరు.
7	45	వంశక్రమమువలన లేక న్యాయమైన ట్రాన్స్ఫరువలన కాకుండ మఱియొక విధముగా భూమిని అనుభవములో నుంచుకొనియుండు మనుష్యుఁడు చెల్లింపవలసినమొత్తమును నిశ్చయించుటకొఱకు.	ఒక సంవత్సరము.	అనుభవములోనికి వచ్చిన తేది.	డిట్టో.
8	46 (నిబంధన)	సెక్షను కార్యమునకుఁ గాను భూమియొక్క పన్నునునిర్ణయించుటకుఁగాను.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	డిస్ట్రిక్టు కలెక్టరు.
9	48 (2)	అనుభవపు హక్కులేని రయితును వెడలఁగొట్టుటకుఁ గాను.	చేరికగా వెంబడివచ్చు రెవిన్యూ సంవత్సరము ప్రారంభించుటకు పూర్వము పది వారములు.	హెచ్చింపఁబడిన పన్నును చెల్లించుటకు రయితుకునోటీసు అందఁజేసినతర్వాత ఒక నెల గడచిన తేది.	డిట్టో.
10	54	కలెక్టరు ఆఫీసులోఁగాని లేక మఱివేఱొక ఆఫీసరుయొక్క ఆఫీసులోఁగాని పట్టాను దాఖలు చేయుటకై సెలవుకొఱకు.	ఒక సంవత్సరము.	పట్టా యే రెవిన్యూ సంవత్సరమునకు సంబంధపడుచున్నదో ఆ రెవిన్యూ సంవత్సరము యొక్క ఆరంభము.	డిట్టో.
11	68	కలెక్టరు ఆఫీసులోఁగాని లేక మఱివేఱొక ఆఫీసరు యొక్క ఆఫీసులోఁ గాని పన్నును ధరావతు చేయుటకై సెలవుకొఱకు.	ఆఱు నెలలు.	పన్ను ఏ తేదిని చెల్లింపవలసినదో ఆ తేది.	డిట్టో.
12	71 (3)	ధరావతుచేసినపన్నును వాపసుచేయుటకు.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	ఏదియు లేదు.
13	74	మదింపు చేయుటకు, లేక భాగించుటకు ఆఫీసరును పంపుట కొఱకు.	డిట్టో.	డిట్టో.	డిట్టో.
14	89	జప్తు అయిన యాస్తిలో హక్కులేక బాధ్యత కలిగియుండు మూఁడవ మనుష్యునివలన తేఁబడినది.	ముప్పది దినములు.	జప్తు తేది.	డిట్టో.
15	90	జప్తును తప్పించుటకై దగాగా తీసికొనిపోయిన యాస్తిని ఒప్పగించుటకు లేక అట్టియాస్తియొక్క వెలను ఇచ్చుటకు.	ఆఱు నెలలు	బాకీ చెల్లింపవలసినదిగా ఏర్పడిన తేది.	డిట్టో.

B భాగము.—డిస్ట్రిక్టు కలెక్టరుచే, కలెక్టరుచే, లేక మతియొక రెవిన్యూ ఆఫీసరుచే పరిష్కరింపఁబడవలసిన దరఖాస్తులు—(శేషము).

వరుసనెం.	ఆక్టులోని సెక్షను.	దరఖాస్తువివరము.	కాలావధి.	ఆ కాలము ఎప్పటినుండి ఆరంభించునది.	అప్పీలు పెట్టుకొనఁదగిన కోర్టుఉన్నయెడ అదియేది.
1	2	3	4	5	6
16	90	దౌర్జన్యముగా లేక రహస్యముగా ఎత్తికొనిపోయిన జప్తు ఆస్తిని మరల ఇచ్చివేయుటకు లేక అట్టి యాస్తియొక్క వెలను ఇచ్చుటకు.	ముప్పది దినములు.	జప్తు ఆస్తిని దౌర్జన్యముగా లేక రహస్యముగా తీసికొనిపోఁబడిన తేది.	డిట్టో.
17	106 (5)	జప్తు ఖర్చులను గుఱించి నిశ్చయించుటకు.	మూఁడు నెలలు.	విక్రయించు ఆఫీసరుయొక్క తీర్పు తేది.	డిట్టో.
18	114	ఆధీనభూమిని విక్రయించుటకు.	115 వ సెక్షనులోవలె.	115 వ సెక్షనులో వలె.	డిట్టో.
19	131	ఆధీన భూమి యొక్క విక్రయమును రద్దుచేయుటకు.	ముప్పది దినములు.	విక్రయపు తేది.	డిట్టో.
20	133	బాకీని చెల్లించుటకు అవకాశము ఇచ్చు[టకు]	డిట్టో.	విక్రయము యొక్క చాటింపు తేది.	డిట్టో.
21	135	137 వ సెక్షనును అనుసరించి నీటి పాఱుదల పనికి మరమ్మతు చేయుటకై ఉత్తరువుకు.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	డిస్ట్రిక్టు కోర్టు.
22	137	భూస్వామి తప్పినయెడల పనులు జరుపుటకు రయితులవలన.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	జరుపుటకు అధికారము ఇయ్యక నిరాకరించిన విషయములో డిస్ట్రిక్టు కోర్టు.
23	139	నీటి పాఱుదల పనియొక్క మరమ్మతుకుఁగాను అయిన తగులుబడిని రాఁబట్టుకొనుటకు.	మూఁడు సంవత్సరములు.	మరమ్మతు పూర్తి అయిన తేది.	డిస్ట్రిక్టు కోర్టు.
42	141	నీటి పాఱుదలగల లేక నీటిపాఱుదల లేని రేటును నిర్ణయించుటకు.	ఏమియు లేదు.	ఏమియు లేదు.	డిస్ట్రిక్టు కలెక్టరు.
25	145 (2)	ఆధీనభూమి ఉపభాగములుగా భాగింపఁబడినపుడు లేక ట్రాన్స్ఫరు అయినపుడు పన్నును నిర్ణయించుటకు.	మూఁడు మాసములు.	ఉప భాగములు చేసిన లేక ట్రాన్స్ఫరు ఆయిన తేది.	డిట్టో.
26	149 (1)	భూస్వామిచేసిన పన్ను విభాగముయొక్క పునర్వి మర్శకుఁగాను.	ఆఱు మాసములు.	భూస్వామియొక్క తీర్మానమును రయితుకు తెలిపిన తేది.	డిట్టో.
27	158	భూమియందు ప్రవేశించి దానిని స్వాధీన పర్చుకొనుటకు వారంటును జారీచేయుటకుఁగాను.	మూఁడు మాసములు.	బాకీ చెల్లింపవలసిన రెవిన్యూ సంవత్సరము గడచిన తేది.	డిట్టో.

1905 వ సంవత్సరపు మదరాసు III వ ఆక్టు.

దీనిని 21 వ సెక్షను క్రింద చేర్చిచదువుము.

భూమిని అధికారము లేకుండ ఆక్రమించు కొనెడు మనుష్యుఁడు సమ్మరీగా వెళ్లఁగొట్టఁబడుటకును, పండిన పంటవగయిరాలను పోఁగొట్టుకొనుటకును పాత్రుఁడగును.

6. (1) అధికారము లేకుండ భూమిని ఆక్రమించుకొని యుండి 3 వ సెక్షను ననుసరించి తాను శిస్తు చెల్లించుటకు బద్ధుఁడై యున్న యేమనిషినైనను సమ్మరీగా కలెక్టరు వెడలఁగొట్టవచ్చును. మఱియు ఆ భూమిమీఁద అతఁడు పండించిన యే పంటయయినను లేక వేఱే ఫలసాయమైనను దండుగ క్రింద గ్రహింపఁబడును. దానిపై కట్టియున్న యే కట్టడమునైనను లేక వేఱె కట్టుపనినైనను లేక అతఁడు దానిపై ఉంచియుండెడి యే వస్తువునైనను కూడ, కలెక్టరు న్యాయమని తలఁచునట్టి వ్రాఁత మూలమైన నోటీసు ఈయఁబడిన వెనుక అతఁడు తీసివేయకపోయిన యెడల అది దండుగ క్రింద గ్రహింపఁబడును. ఈ సెక్షను ననుసరించి దండుగ క్రింద గ్రహింపఁబడు వానిని కలెక్టరు నిర్ణయించి తీర్మానించవలెను. అట్లు గ్రహింపఁబడిన యే సొత్తు అయినను కలెక్టరు ఆజ్ఞాపించు విధముగా పరిష్కరించి వేయఁబడును.

వెళ్లఁగొట్టు విధము.

(2) ఈ సెక్షను ననుసరించి వెళ్లగొట్టుపనిని ఈ క్రింది విధముగా జరిపించవలయును. ఎట్లనఁగా:—

భూమిని ఆక్రమించుకొన్నట్లు చెప్పఁబడు మనిషికిఁగాని అతనియేజెంటుకుఁగాని, 7 వ సెక్షనులో నిబంధించియుండు ప్రకారము నోటీసు అందినతర్వాత కలెక్టరునకు న్యాయమని తోఁచఁగల కాలములోఁగా భూమిని కాళీచేయుమని కోరుచు, ఒక నోటీసు అందఁజేసియు, మఱియు అట్టి నోటీసుకు అతఁడు లోఁబడి నడుచుకోక పోయిన యెడల, ఆ భూమిని కాళీచేయనని నిరాకరించెడి యేమనిషినైనను తొలఁగించియు, లేక అట్టిమనిషిని తొలఁగించుటకై తనచేతిక్రింది యొకయుద్యోగస్థుని నియోగించియు, అట్టి యేమనిషినైనను తొలఁగించెడి యే యాఫిసరైనను ఏ మనిషిచేనైన ఆటంక పెట్టఁబడినను నిరోధింపఁబడినను ఆ కేసులోని సంగతులను గుఱించి వెంటనే విచారణచేసి, ఆయాటంకముగాని నిరోధము గాని న్యాయమైన కారణము లేకయే చేయఁబడినదనియు అట్టి యాటంకముగాని నిరోధముగాని యింకను చేయఁబడుచునే యున్నదనియు తాను తృప్తిపడిన యెడల, సదరు మనిషిని పట్టుకొనుటకై యొక వారంటును కలెక్టరు జారీచేయవలయును, అతఁడు హాజరైన మీఁదట, కలెక్టరుయొక్క ఆఫీసులోఁగాని లేక యే తహసీలుదారుని యొక్కయయిన లేక డెప్యుటీ తహసీలు దారుని యొక్కయయిన ఆఫీసులోఁగాని అట్టి యాటంకమును గాని నిరోధమును గాని అఁపుటకు అగత్యము యయుండునంతకాలము 30 దినములకు మించకుండ నిబ్బరమైన కావలిలో నుంపించవలెను, లేదా, అతనిని షెడ్యూలులోని నమూనాప్రకారము ఒక వారంటుతోఁగూడ ఆ డిస్ట్రిక్టు సివిల్ జెయిలులో అంత కాలమునకే ఖయిదుకు పంపవలయును.

అయినను, ఈ సెక్షను ననుసరించి అట్లు కావలిలో నుంపఁబడిన లేక ఖయిదుకు పంపఁబడిన మనుష్యుని మీఁదఁగాని, ఆదే విషయములను గుఱించి ఇండియాదేశపు శిక్షాస్మృతి యొక్క 183, 186, లేక 6 1 సెక్షన్ల క్రింద నేరము మోపఁగూడదు.

ఆక్రమించియుండు మనుష్యునికి ముందునోటీసు.

7. 5 వ సెక్షను లేక 6 వ సెక్షను ననుసరించిన చర్యలను జరుపక మునుపు గవర్నమెంటు భూమిని అధికారము లేకయే ఆక్రమించుకొని యుండునట్లు చెప్పఁబడు మనుష్యునికి కలెక్టరు నోటీసు జారీ చేయించవలెను. సదరు నోటీసులో అట్లు ఆక్రమింపఁబడిన భూమిని వివరించుచు, అట్లు ఆక్రమింపఁబడిన భూమిని వివరించుచు, అట్లు ఆక్రమించిన వానిమీఁద 5వ సెక్షను లేక 6వ సెక్షను ననుసరించిన చర్యను ఎందుకు జరుపఁగూడదో ఆ కారణమును ఒక నిర్ణీతమైన దినములోఁగా చూపుమని వానిని అడుగవలెను.

అట్టి నోటీసు, 1864 వ సంవత్సరపు మద్రాసు శిస్తును రాఁబట్టుకొను ఆక్టు యొక్క 25 వ సెక్షనులో నిర్ణయించి యుండువిధమున గాని లేక లోకల్ గవర్నమెంటు వారు, 8 వ సెక్షను ననుసరించిన విధుల లేక ఉత్తరువుల మూలముగా ఆజ్ఞాపించునట్టి యితర విధమునఁగాని, జారీచేయవలెను.

1905 వ సంవత్సరపు మదరాసు III వ ఆక్టు

దీనిని 22 వ సెక్షను క్రింద చేర్చిచదువుము.

అప్పీలు.

10. (1) ఈయాక్టు ననుసరించి యొక కలెక్టరుచేసెడి యేతీర్పుమీఁదఁగాని ఉత్తరువుమీఁదఁగాని డిస్ట్రిక్టు కలెక్టరునకును, డిస్ట్రిక్టు కలెక్టరుచేసెడి యేతీర్పు మీఁదఁగాని ఉత్తరువుమీఁదఁగాని, అది అప్పీలు మీఁద చేయబడినదై ననుసరె అట్లుకానిదై ననుసరె, రెవిన్యూబోర్డువారికిని, అప్పీలు చేసికొనఁగును; కాని రెవిన్యూబోర్డువారు చేసిన యుత్తరువుమీఁద అప్పీలులేదు.

అయినను, లోకల్ గవర్నమెంటువారికి యుక్తమని తోఁచినయెడల వారు అట్టియుత్తరువులను సవరించడము చట్టపు సమ్మతమైయుండును.

(2) ఈయాక్టు ననుసరించిన యేయప్పీలైన పయిసలగునంతవఱకు ఆయాసంగతికి తగినట్లు డిస్ట్రిక్టు కలెక్టరుగాని రెవిన్యూబోర్డువారుగాని, ఏయుత్తరువుమీఁద అప్పీలుచేయఁబడినదో ఆయుత్తరువును అములుజరుపకుండ ఆఁపియుంచవచ్చును.

అప్పీలుచేయుటకు కాలపరిమితి.

11. ఏ తీర్పునుగుఱించి లేక ఉత్తరువును గుఱించి ఫిర్యాదుచేయఁబడుచున్నదో దాని తేదినుండి అఱువది దినములు కడచిన తరువాత అప్పీలు ఏదియు చేయఁగూడదు; అయినను, ఆ యఱువది దినములకాలమును లెక్కించుటలో, ఏతీర్పుమీఁద లేక ఉత్తరువుమీఁద అప్పీలు చేయఁబడుచున్నదో దాని నకలొకటి పొందుటకుపట్టునట్టి కాలము మినహాయింపఁ బడును; అయినను అప్పీలు చేసికొనువాఁడు తాను అప్పీలుచేసికొను అధికారికి, నిర్ణయింపఁబడిన కాలములోఁగా అప్పీలు చేసికొనకుండినందులకు తనకు తగినంతకారణముండెనని తృప్తిపఱచినపుడు ఇందులో నిర్ణయింపఁబడినకాలము తరువాత అప్పీలు అంగీకరింపఁబడవచ్చును.

అప్పీలుపిటిషను తో కూడ దస్తావేజు ఉండవలయును.

12. ఈయాక్టు ననుసరించిన ప్రతి అప్పీలు పిటిషనుతో కూడ ఏతీర్పుమీఁద లేక ఉత్తరువుమీఁద అప్పీలు చేయఁబడినదో ఆతీర్పుగాని ఉత్తరువు గాని లేక దానియొక్క రూఢియయిన నకలుగాని ఉండవలయును.

అములులోనున్న వేఱె చట్టముల ప్రయోగములకు రక్షకము.

13. భూమిని అధికారము లేకుండ ఆక్రమించుకొనియున్న యే మనిషిమీఁదఁగాని, తత్కాలములో అములులోనున్నయే చట్టము ననుసరించియయినను చర్య జరుపకుండ ఈయాక్టులోనున్న దేదియు మినహాయించునట్లు అన్వయించఁగూడదు:

అయినను, ఈయాక్టుయొక్క 5వ సెక్షను ననుసరించి అపరాధ మేదయినను ఏమనిషివద్దనైన వసూలుచేయఁబడి యున్నయెడల, అట్టి ఆక్రమణమును గుఱించి వేఱే యేచట్టమును బట్టిగాని అతనివద్ద అటువంటి యే అపరాధమును వసూలు చేయఁగూడదు.

ఈయాక్టుననుసరించిన చర్యల వలన నష్టిపొందిన మనుష్యులు తెచ్చెడి దావాలను మినహాయించుట

14. ఇందులో నింతకుముందు నిబంధించియున్నప్రకారముతప్ప, ఈయాక్టు ననుసరించిన యేచర్యలచేనైనను తాము నష్టిపొందినట్లు భావించుమనుష్యులు పరిహారార్థము సివిల్ కోర్టులకు దరఖాస్తు పెట్టుకొనకుండ ఈ యాక్టులోనుండున దేదిగాని ఆటంకపఱచునని భావింపఁగూడదు. అయినను, అట్టి యేదావా విషయములోనయినను అట్టి యేమనుష్యులైనను దాఖలుచేయునట్టి యేవ్యాజ్యమయినను, అట్టి వ్యాజ్యపుకారణముకలిగినకాలమునుండి యాఱునెలలలోఁగా దాఖలు చేయఁబడిననే తప్ప, అట్టి యే వ్యాజ్యమునుగుఱించియయినను విచారణ చేయుటకు సివిల్ కోర్టులవారు పూనుకోఁగూడదు.

వివరణము.—సదరు వ్యాజ్యపు కారణము—

(a) ఏ శిస్తు విషయములోఁగాని అపరాధము విషయములోఁగాని, అట్టి శిస్తు లేక అపరాధము ఏతారీఖున విధింపఁబడెనో ఆ తారీఖునను,

(b) తొలఁగింపఁబడు విషయములోఁగాని పోఁగొట్టుకొను విషయములోఁగాని, అట్టు తొలఁగింపఁబడిన లేక పోఁగొట్టుకొన్న తారీఖునను,

ఏర్పడినట్లు ఎన్నఁబడును.

మదరాసు యెస్టేట్సు లాండు ఆక్టు.

సిలెక్టు కమ్మిటీవారి రిపోర్టు.

మదరాసు ప్రెసిడెన్సిలోని యెస్టేట్లలో భూమిని పెట్టుకొనియుండుటను గుఱించియున్న చట్టమును నిర్ణయించి సవరించుటకైన బిల్లుపయి సిలెక్టు కమ్మిటీవారు చేసిన యీ క్రిందిరిపోర్టు సదరు కమ్మిటీవారివల్ల సవరింపఁబడిన ప్రకారముగా నుండు బిల్లుతో సహ అందఱకు తెలియగలందులకయి ప్రకటింపఁ బడినది:—

చట్టములను విధులను చేయుటకుఁగానైన

ఫోర్టుసెంట్ జార్జ్ గవర్నరుగారి ఘనతచెందిన ఆలోచన సభవారికి.

మదరాసు ప్రెసిడెన్సిలోని యెస్టేట్లలో భూమిని పెట్టుకొనియుండుటను గుఱించిన చట్టమును ప్రచురించి సవరించుటకు పుట్టిన బిల్లును ఆలోచించుటకై యీ దిగువ దస్కతులుచేసియున్న సిలెక్టు కమిటీ మెంబర్లమగు మాకు పంపఁబడినది. మేము ఆబిల్లును మార్జినులో ఉదహరించియుండు పేపర్లను ఆలోచించి యీ మా రిపోర్టును, మాచేత సవరింపఁ బడిన బిల్లును దానితో జత

1898 వ సం॥ మదరాసు టెనెన్సీబిల్లు, ఉద్దేశములయొక్కయు కారణములయొక్కయు వివరణములతో సహ (1 టి నం॥ పేపరు).

1864 వ సంవత్సరపు డిసంబరు 2 వ తేది గల 7743 వ నం॥ బోర్డువారి ప్రొసీడింగ్సు (2వ నం॥ పేపరు).

1892 వ సంవత్సరపు ఆగష్టు 26 వ తేదిగల 470 వ నం॥ బోర్డువారి ప్రొసీడింగ్సు (3 వ నం॥ పేపరు).

1898 వ సంవత్సరపు మదరాసు టెనెన్సీ బిల్లుమీది రిపోర్టు (4 వ నం॥ పేపరు).

మ. రా. రా. ఎమ్. ఎమ్. ముత్తిరుళప్పపిళ్లె వద్దనుండి, 1905వ సంవత్సరపు మేనెల 26 వ తేది (5 వ నం॥ పేపరు).

దక్షిణ కన్నడము జిల్లా కుండాపూర్ తాలూకా లోని బైంధూర్ వెంకటరావు వగైరా రయితుల వద్దనుండి, 1905 వ సంవత్సరపు జూన్ 23 వ తేది (6 వ నం॥ పేపరు).

సురంగి జమీందారు వద్దనుండి, 1905 వ సంవత్సరపు అక్టోబరు 9 వ తేది (7 వ నం॥ పేపరు).

కంగుంది జమీందారు వద్దనుండి, 1905 వ సంవత్సరపు అక్టోబరు 20 వ తేది (8 వ నం॥ పేపరు).

కృష్ణాజిల్లా వల్లూరులోని మ. రా. రా. బి. నరసింహరావు నాయడుగారు, 1905 వ సంవత్సరపు అక్టోబరు 26 వ తేది (9 వ నం॥ పేపరు).

ఆనరబిల్ మిస్టర్ జస్టిస్ బెన్సన్ గారియొక్కయు, మదరాసు హైకోర్ట్ ఆవ్ జ్యూడికేచర్ ఛీఫ్ జస్టిసు ఆనరబిల్ సర్, ఎస్. సుబ్రహ్మణ్య అయ్యరుగారి యొక్కయు, 1905 వ సంవత్సరపు సెప్టెంబరు 27 వ తేది గల మినిట్లు (10 వ నం॥ పేపరు).

ధారాకోట జమీందారు వద్దనుండి, 1905 వ సంవత్సరపు అక్టోబరు 31 వ తేది (11 వ నం॥ పేపరు).

తిరునెల్వేలి జిల్లాలోని కొందఱు ఇనాందార్ల కట్టుగుత్తగదార్ల వద్దనుండి, 1905 వ సంవత్సరపు అక్టోబరు 1 టి తేది (12 వ నం॥ పేపరు).

తిరునెల్వేలి జిల్లాలోని కొందఱు జమీందార్లవద్దనుండి, 1905 వ సంవత్సరపు అక్టోబరు 1 టి తేది (13 వ నం॥ పేపరు).

కురుపాం జమీందారు వద్దనుండి, 1905 వ సంవత్సరపు నవంబరు 6 వ తేది (14 వ నం॥ పేపరు).

సిరిపురము చీడికాడ ఎస్టేట్ల స్వానుదార్ల వద్దనుండి, 1905వ సంవత్సరపు అక్టోబరు 31 వ తేది (15 వ నం॥ పేపరు).

సంగంవలస జమీందారు వద్దనుండి. 1905 వ సంవత్సరపు అక్టోబరు 23 వ తేది (16 వ నం॥ పేపరు).

వెట్టవలం జమీందారు వద్దనుండి, 1905 వ సంవత్సరపు నవంబరు 9 వ తేది (17 వ నం॥ పేపరు).

బొబ్బిలి మహారాజాగారి వద్దనుండి, 1905 వ సంవత్సరపు నవంబరు 15 వ తేది (18 వ నం॥ పేపరు).

మదరాసు భూస్వాముల అసోసియేషను నుండి, 1905 వ సంవత్సరపు నవంబరు 16 వ తేది (19 వ నం॥ పేపరు).

బరంపురములోని మ. రా. రా. సి. వెంకటేశ్వరులు పంతులుగారి వద్దనుండి, 1905 వ సంవత్సరపు నవంబరు 20 వ తేది (20 వ పేపరు).

పర్చి పంపించు కొనుచున్నాము.

2. మేము అబువది మార్లు మీటింగులు కూడి బిల్లులోని ప్రతిక్లాజును చర్చించి అతి సూక్ష్మముగాను జాగ్రతతోను పరీక్షించినాము. ఈపరీక్షలో, మా యాలోచనకుపంపిన విస్తారమైన కాకితములలోని విమర్శలును యోచనలునుమాకు చాలసాయమైనవి.

3. కేవలము శబ్దసవరణలు లేక మసోదాసవరణలు కాకుండ విశేషమైన సవరణలు రిపోర్టుయొక్క పారాలలో పూర్తిగావివరింపఁబడియున్నవి.అందులో క్లాజులు వరుసగా చర్చింపఁబడియున్నవి. మేము ఉద్దేశించినముఖ్యమైనట్టియు గమనించఁదగినట్టియుమార్పులలో ఒకటియేదనఁగా (జూరిస్ డిక్షను) న్యా

రామనాథ జమీందారీ లెస్సీలయొక్క మా నేజరు వద్దనుండి, 1905 వ సంవత్సరపు నవంబరు 28వ తేది (21వ నం॥ పేపరు).

విశాఖపట్టణము జిల్లా పేరుమహమ్మదపురము జమీందారు, శ్రీ. ఏ. వి. జగ్గారావువారి వద్దనుండి, 1905 వ సంవత్సరపు డిసంబరు 12 వ తేది (22 వ నం॥ పేపరు).

గంజాములోని ఉరియా కాన్ఫరెన్సు సెక్రిటరి వారి వద్దనుండి, 1905 వ సంవత్సరపు డిసంబరు 14 వ తేది (23 వ నం॥ పేపరు).

కృష్ణాజిల్లా చింతలపాటి వంటు జమీందారిలోని కొణతమతుక్కూరె వగైరా గ్రామముల రయితుల వద్దనుండి, 1905 వ సంవత్సరపు డిసంబరు 19 వ తేది (24 వ నం॥ పేపరు).

తంజావూరుజిల్లా సంఘము ప్రెసిడెంటు వద్దనుండి, 1905వ సంవత్సరపు డిసంబరు 31 వ తేది (25 వ నం॥ పేపరు).

గంజాంజిల్లా రంభాలోనుండు, 'ప్రజాబంధు' పత్రికాధిపతి పండిత నీలామడి విద్యారత్నము వద్దనుండి, 1906 వ సంవత్సరపు జనవరి 9 వ తేది (26 వ నం॥ పేపరు).

బొబ్బిలి మహారాజాగారి వద్దనుండి, 1906 వ సంవత్సరపు ఫిబ్రవరి 6 వ తేది, (27 నం॥ పేపరు).

మదరాసు భూస్వాముల సంఘమునుండి, 1906 వ సంవత్సరపు మార్చి 19 వ తేది (28 వ నం॥ పేపరు).

యాధికారము-చర్యాపీనివిషయమైన (స్కీము) ఏర్పాటునుకొత్తగామార్చిసరిచేయుట. మేము అనుసరించిన సిద్ధాంతమేమనఁగా అసలు (జూరిస్ డిక్షను) న్యాయాధికారమును రెవిన్యూకోర్టులేకకలెక్టరునందు ఉంచి, వ్యాజ్యెము ద్వారా తీర్మానింపవలసిన విషయముల మీఁద అప్పెలేట్ జూరిస్ డిక్షనును అసలు బిల్లులో చెప్పియుండురీతిగా గొప్ప దర్జాగల రెవిన్యూ అధికారులనుండి డిస్ట్రిక్టుకోర్టుకును హైకోర్టుకును ట్రాన్స్పరు చేయుటయే. వ్యాజ్యెముద్వారా తీర్మానింపవలసిన విషయములు ఏవేవో యెంత ముఖ్యమైనవో అవి బిల్లుకు చేర్చియున్న షెడ్యూలువలన స్పష్టమగును. "దరఖాస్తు" పంపుకొన్న మీఁద పరిష్కరింపవలసిన విషయముల సంగతిలో రెవిన్యూ అధికారులయొక్క జూరిస్ డిక్షను సాధారణముగా ముందున్నట్లై యున్నది. ఇట్లు మార్పఁబడిన (స్కీము) ఏర్పాటునకుఁ గాను సివిల్ ప్రొసీజర్ కోడు నిబంధనలను కొన్ని సంగతులలో నిర్దిష్టముగా మినహాయించి సాధారణముగా ప్రయోగించుటకు నిబంధించితిమి.

సర్వేవిషయము, (రెకార్డ్ ఆఫ్ రైట్సు) హక్కుల రెకార్డును తయారుచేయువిషయము—వీనితో సహా చేయఁదగ్గ సాధారణమైన శిస్తు (సెటిల్మెంటు) నిర్ణయమునకుఁ గల చర్యను మేము పెంచి వ్రాసి యున్నాము. ఇందులో ఇండియాలోని యితర భాగములలో అనుసరించిన సాధారణ సిద్ధాంతమును, అనఁగా శిస్తురేటుయొక్క తీర్మానమును రెవిన్యూ అధికారుల మీఁదనుంచి యితరమైన అన్ని విషయములను సివిల్ కోర్టు వారు తీర్మానించ వచ్చుననెడి సిద్ధాంతమును మేము ఇక్కడ అనుసరించితిమి.

ఒక యెస్టేటుయొక్క రయితి లేక సాగుబడి కాఁదగినపోత్తు భూమిమీఁద భూస్వామి ఒకమనుష్యుని వ్యవసాయమును చేయ నిచ్చుటచే అట్టి మనుష్యునకు రయితతీకము కల్పించుననెడి బిల్లుయొక్క ముఖ్యాంశమును స్థిరపర్చుచు, అట్టి భూమి భూస్వామిచే వ్యవసాయమునకు తేఁబడిన బంజరుగానున్నయెడల, ఆతఁడు కాంట్రాక్టు మూలముగా వ్యవసాయమునకు తెచ్చిన తేదినుండి యిరువది సంవత్సరములు వ్యవసాయము చేయుమనుష్యుఁడు రయితతీకమును పొందకుండ నిషేధింపవచ్చునని నిబంధించితిమి. వాస్తవముగా అరణ్యముగానుండు ప్రదేశములో హంగామీగా వ్యవసాయము చేయుటనుమినహాయించి, పశువులను మేపుటకొఱకు బంజరు భూమియందు పోనిచ్చుటమాత్రముచేత రయితతీకము కలుగదనియును, శిస్తు ఇజారాదారుఁడు ఇజారాను బట్టియే అట్టి రయితతీకమును పొందఁజాలఁడనియును, తెలిపితిమి.

భూస్వామియొక్కయు రయితుయొక్కయు బాధ్యత ఒకనియందే చేరియుండుటవలన రయితి లేక సాగుబడి కాఁదగినపోత్తు భూమియొక్క లక్షణము ఆభూమినుండి తొలఁగి పోదని మేము నిబంధించి యున్నాము.

పట్టా ముచ్చిలికాలు పరస్పరము పుచ్చుకొనుటను ఆధారముగాఁ గల పూర్వికపు చర్యను అట్లైయుంచి వానినుండి కలుగు హక్కులను బాధ్యతలను వాని వివరణమును ముందుకంటె విశదముగా చెప్పియున్నాము. రయితుయొక్క చరాస్తీని జప్తుచేసి వాని అధీనభూమిని విక్రయించుటకు భూస్వామికిఁ గల హక్కును అములు జరిపించు విషయముతో సంబంధించిన చర్య

యావత్తును పూర్తిగా విమర్శచేయఁబడినది. ద్వంద్వార్థములు కలవి తీసివేయఁబడి, చర్యయొక్క తప్సీల్లును పరిమితులును ఇంకయు బాగుగా విశదపఱుపఁబడినవి.

4. పైని చెప్పినవి బిల్లుయొక్క సాధారణాంశములలో ముఖ్యమైనవి. వాని విషయమై విశేషమైన మార్పులు కలుగఁజేసితిమి. ఇఁకను బిల్లులో సవరింపఁబడిన క్లాజులను వివరముగా తెలుపుటకు ప్రారంభించెదము.

[పరా.—స్క్వేరు బ్రాకెటు బిల్లుయొక్క అసలు అధ్యాయములను క్లాజులను సబ్ క్లాజులను తెలుపుచున్నవి.]

(ఆక్టుగా ప్యాసు కాబడిన తర్వాత యివ్వబడిన సెక్షను లను ఫుట నోట్లుగా వుదహరించడమైనది.

[1 టి అధ్యాయము.]

ప్రథమాంశములు.

3 వ * [(3)] క్లాజు.—సులభముగా చూచుకొనుటకుఁగాను వర్ణక్రమరీతిగా నిర్వచనములను మరల పొందుపర్చితిమి. కొన్ని క్రొత్త నిర్వచనములు చేర్చితిమి. మాకు పంపినబిల్లులో నుండు కొన్ని నిర్వచనములను మార్చితిమి. వీనిని ఇప్పుడు తెలుపుచున్నాము.

(1) † [(16)] ‘‘వ్యవసాయము’’ దీనినిర్వచనమునుండి ‘అడవి పెంచుపని,’ ‘పచ్చిక పెంచుపని’ అనుమాటలను వదలితిమి. రయితు తనఅధీన భూమిని వ్యవసాయపు పనులకొఱకు దాని విలువను చాల చెడఁగొట్టకుండ ఏ విధముగాని ఉపయోగించుకొన వచ్చుననెడి హక్కును 10 ‡ [14] వ క్లాజులో తెలిపియున్నది; సాధారణముగా అడవి పెంచుపని, పచ్చిక పెంచుపని, అట్టి ఉపయోగముతో విరోధించదు; అయినను అడవి పెంచుపని నిర్బంధములేని హక్కువలె ఎల్లపుడును ప్రయోగింపఁబడఁ జాలదనియు, అడవి పెంచుపనికి పచ్చికపెంచుపనికి మాత్రమే సాగుబడి కాఁదగిన పొత్తుభూమిని ఉపయోగించుకొనుటకు సెలవిచ్చిన మనుష్యునికి రయితతీకపు హక్కు

* 3వ సెక్షను. † 3 (1) సెక్షను ‡ 11 వ సెక్షను.

కలుగఁజేయని సందర్భములలో, సదరు పనులను చేసికోవచ్చుననియు మేము అంగీకరించుచున్నాము. (6 * [12]) వ క్లాజు 'పచ్చిక పెంచుపని' కిఁగాను విశేష నిబంధన 6 * [12] వ క్లాజులో చేసియున్నాము. అడవి పెంచుపని విషయములో చెట్లను నాఁటుటకు రయితుకుఁగల హక్కుయొక్క పరిమితులు 22 † [(31)] వ క్లాజులో తెలిపియున్నది.

(2) ‡ [(1)] ''ఎస్టేటు''.—(a) సబ్ హెడ్డులో హంగామిగా (సెటిల్) నిర్ణయింపఁబడిన జమీందారీలను చేర్చితిమి. ఈ ప్రెసిడెన్సిలో అట్టివి ఒకటి రెండు ఉన్నవి.

సబ్ హెడ్డు (d) లో 'శ్రోత్రియము,' ''ఇనాము'' అను సాధారణ పదములో చేరియున్నది గనుక దానిని ఉదహరించకుండ వదలిపెట్టితిమి ; బిల్లులో ఎస్టేట్లు అని వ్యవహరించునట్టి యినాములు ఏవనగా, వేనియందు గ్రాంటు అయినది, (లాండ్ రెవిన్యూ) భూమిశిస్తుమాత్రమైయున్నదో అవి అని విశదపర్చితిమి. దీనినిబట్టి సాధారణముగా 'మైనర్ ఇనాములు' అనునవి మినహాయింపఁబడును.

(3) $ [(9)] ''అధీనభూమి''.—అనుభవ దారునియొక్క హోదాతో ఏమి సంబంధము లేకయే యిది యిపుడు నిర్వచింపఁబడినది. (టెన్యూర్) 'గుత్త' అను మాటకు బదులు 'పట్టా' అను మాటను ఉంచితిమి. ఈ సందర్భములో పట్టా అనుమాట బాగుగా అర్థమగును. భూమితో సంబంధములేకుండ చెట్లనుమాత్రము పట్టా మూలముగా పెట్టుకొనియుండు సంగతి చేరునట్లుగాకూడ ఆ నిర్వచనమును పెంచితిమి. రయితును భూస్వామియు అధీనభూమిలోని యేభాగమునుగాని ప్రత్యేకమయిన అధీనభూమిగా వ్యవహరించుటకు ఒప్పుకొన్నపుడు దానిని అధీనభూమిగా అంగీకరించుటకును నిబంధించితిమి.

(4) ¶ [(14)] ''అభివృద్ధిపని''.—రయితుయొక్క గుత్తయొక్క స్వభావముతో 'పన్నుకిచ్చుట' అనుభావము పొసఁగియుండదు గనుక, నిర్వ

* 6 వ సెక్షన్. † 26 వ సెక్షన్. ‡ 3 (2) వ సెక్షన్. $ 3 (3) వ సెక్షన్.
¶ 3 (4) వ సెక్షన్.

చనములోని ''అదియే యుద్దేశములకొఱకుపన్ను కియ్యఁబడినదో దానికి అనుగుణమైయుండునట్టి'' అనుమాటలకు బదులుగా ''దానిసహజస్థితికిఅనుగుణమైయుండు నట్టియు'' అనెడి ఇంకను సాధారణ మయిన మాటలను ఉంచితిమి.

సబ్ హెడ్ (c) నుండి 'చెట్లను నాటుట' అను పదములను వదలిపెట్టితిమి; 22 * [31] వ క్లాజులో రయితు చెట్లను నాటఁగల సందర్భములను తెలిపితిమి. పరిష్కరింపఁబడిన బిల్లులో, (ఇజెక్టుమెంటు) వెడలగొట్టువిషయములో ప్రతీకారమునకు నిబంధనలేదు. ఆసంగతిలో ఆవిషయము ముఖ్యమయినదిగా నుండియుండును. అది యుండునట్లుగానే చెట్లు నాటుటను ఒక అభివృద్ధిపనిగా భావించి యుంచుటచేత సంకటములు కలుగును. అట్టి అభివృద్ధిపని చేయుటకుండు హక్కు విషయమును బట్టియే కాకుండ, శిస్తును ఎక్కువచేయుటకు భూస్వామికుండు హక్కునుబట్టి కూడ ఆ సంకటములు కలుగునుగాన వానిని తొలఁగించుటకు మేము కోరుచున్నాము.

ఇప్పుడు చెప్పినట్లు ఈబిల్లులో వెడలఁగొట్టినమీఁదట ప్రతీకారమునకుగాను నిబంధనలులేవు గనుక (f) సబ్ హెడ్డు అనావశ్యకమనితోఁచి దానిని కూడ విడిచిపెట్టితిమి.

(5) † [(2)]. ''భూస్వామి''.—ఈనిర్వచనము గొప్ప సంకటములు కలుగఁజేసినది.

అసలు సబ్ హెడ్డులో, బిల్లుయొక్క కార్యములకొఱకు భూస్వాములు అని యెన్నఁబడు ఉత్పన్నమైన హక్కుగల మనుష్యులను వివరించి యుండుటకు బదులుగా ''ఆతనిద్వారా యైనను అతనిననుసరించియైనను హక్కుకలిగియుండునట్టి ప్రతి మనుష్యుఁడును'' అను సాధారణ వాక్యమును ఉంచితిమి.

భూస్వాములని యెన్నవలసినట్టి సర్కారు ఉద్యోగస్థులవిషయములో, మధ్యవర్తులుగా లేక సివిల్‌కోర్టువారి యుత్తరువులననుసరించి భూమినిస్వాధీనమందుంచుకొని యుండు వారిని, వారి విషయమై సివిల్ ప్రొసీజర్‌కోడు 33 వ, 36 వ అధ్యాయములు చాలినంత నిబంధించి యున్నవిగనుక, వారిని మేము విడిచిపెట్టితిమి.

* 26 వ సెక్షన్. † 3 (5) వ సెక్షన్.

ఈ సబ్ హెడ్డులో చేరిన వివరణములో మేము కొన్ని
మసోదా సవరణలు చేసితిమి.

(6) * [(6)] ''భూమి ఖామందు,'' అనుమాటను వ్యవసాయము నిమిత్తము భూమిని పన్నుకు ఇచ్చుటయందు నిగాయుంచి మేము నిర్వచించితిమి. ఈమాటలో తమ భూమిని పన్నుకిచ్చునట్టి గవర్న్మెంటు గ్రామము యొక్క రయితులును, ఒకయెస్టేటులోని ఖానిగీభూముల ఖామందులును చేరుదురని విశదపర్చితిమి.

(9) † [క్రొత్తది] ''ఖానిగీ భూమి''.—ఈ నిర్వచనము క్రొత్తది. [142] ‡ క్లాజులోనినిర్వచనమునే యెత్తి చెప్పుచున్నది.

(10) $ [(5)] ''సాగుబడి కాఁదగిన పోత్తు భూమి.''— ఈనిర్వచనములో ''భూమి''అనెడిమాటకు, సాగుబడి కాఁదగిన అనెడి మాటను చేర్చియున్నాము. అందువలన మినహాయింపఁబడినవి పోను తక్కినయావత్తుభూమి అని అర్థమగును. అది సాగుబడి యగునదిగానులేక సాగుబడి కాఁదగినదిగాను, సాగుబడి చేయుటకు వస్తుతః అశక్యము కానిదిగాను, ఉండవచ్చును. నిర్వచనమును విశదపఱుచుటకుఁగాను, అసలు సబ్ హెడ్డులోవలె భూస్వాముల ఖానిగీ భూమితోసహ సముదాయపు భూములను చెఱువుగర్భములను స్పష్టముగా మినహాయించితిమి. చెఱువు గర్భములమీఁది జమీందారులహక్కులు ఆక్రమింపబడునని భయమునుకనపర్చిరి. 18, ¶ [8] క్లాజుకుమేము చేర్చినదానిని కూడ చూడుము. నవుకరీ మరతు చెల్లుచుండునంతవఱకును, నవుకరీమరతుమీఁద పెట్టుకొనియుండు భూములనుకూడ మినహాయించితిమి.

11 ** (8) ''పన్ను''; (12) †† [(10)] ''రెవిన్యూపాలము''.— ఈ నిర్వచనములలో కొద్ది మసోదా సవరణలుచేసితిమి.

* ఆక్టులో దీనిని తీసివేయడమైనది. † 3 (10) వ సెక్షన్. ‡ 152 వ సెక్షన్, $ 3 (16) వ సెక్షన్. ¶ 20 వ సెక్షన్. ** దీనిని ఆక్టులోవదలివేయబడినది. †† 3 (12) వ సెక్షన్.

(13) * [క్రొత్తది] ''రెవిన్యూ ఆఫీసరు''.—మాచేత సవరింపఁబడినట్లుండు బిల్లుయొక్క యితర భాగములలోని అక్కఱలను బట్టి యీనిర్వచనము క్రొత్తగా ఉంపఁబడినది.

(15) † [(3)] ''రయితు''.—ఈనిర్వచనములో 'అనుభవించుచుండు' అను మాటకుఁ బదులుగా 'అధీనముతో పెట్టుకొని యుండు' అనుమాటలను ఉంచితిమి. 'అనుభవించుచుండు' అను మాటను ఉంచినయెడల కేవలము వ్యవసాయదారుఁడుకూడ చేరునని అర్థము చెప్పినను చెప్పుదురు. ఈనిబంధన అనావశ్యకమని వదలిపెట్టఁబడినది.

(16) ‡ [(14)] ''శిస్తు''.—నిర్వచనములో నుండి (c), (d) సబ్ హెడ్లను, శిస్తుతో చెల్లించవలసిన ప్రదేశపు సెస్సులు, చార్జీలు, ఇంక అటువంటి వానిని, అధీనభూమిని అనుభవించుటవలన ఆక్టు ననుసరించి చెల్లించఁగల పైకములును, మేముతీసివేసి, ఉద్దేశించిన చట్టములో వీనికిసంబంధించిన క్లాజుల ననుసరించి వానిని రాఁబట్టుకొను కార్యములకును ఇంక కొన్ని కార్యములకును మాత్రము అది శిస్తు అని తెలిపితిమి. ఇదిగాక (1) ఏచట్టమునుబట్టిగాని శిస్తుగా రాఁబట్టుకొఁదగిన పైకమును, (2) కంచె రుసుములు, మచిలీ పన్నులు అడవి హక్కులు—వీనికిఁగాను రయితుతనహోదానుబట్టి చెల్లించవలసియున్న పైకములును, (3) ఇనాందారుఁడు తన హోదానుబట్టి భూస్వామికి చెల్లించవలసి యున్న క్విట్ రెంటును, చేరునట్లుగా ఈసబ్ హెడ్లను పెంచి వ్రాసితిమి. ఈకడపటి విషయములో, ఆక్టు ననుసరించి క్విట్ రెంటును రాఁబట్టుకొను హక్కుచేత, ఇనాందారుఁడు అచ్చవలసిన వానికయి ఇనాందారుని రయితు మీఁద గాని లేక ఆరయితుయొక్క అధీన భూమిమీఁదఁగాని భూస్వామి చర్య జరుపుటకుహక్కు కలుగదని మేమునిబంధించితిమి.

(17) $ [(11)] ''సంతకముచేసిన''.—ఈనిర్వచనములో మేముఒక మసోదా సవరణచేసితిమి.

(18) § [క్రొత్తది] ''తహసీల్దారు''దీని నిర్వచనములో డెపుటీ తహసీల్దారును చేరునట్లుగా ఇది క్రొత్తగా ఉంపఁబడినది.

* 3 (13) వ సెక్షన్. † 3 (15) వ సెక్షన్. ‡ 3 (11); శిస్తు అనుపదమును తీసివేసి ''పన్ను'' అనుదానిని వుపయోగించినారు. $ 3 (17) వ సెక్షన్. § 3 (18) వ సెక్షన్.

[2 వ అధ్యాయము.]

2 వ అధ్యాయము.

సాధారణపు హక్కులు.

ఈ యధ్యాయముయొక్క అసలు క్లాజులు ఈక్రింది రీతిగా న్యాయమైన క్రమములో మరల ఏర్పాటు చేయఁబడినది—[4], [5], [12], [7], [16], [14], [15], [6], [10], [13], [8], [9,] ఇప్పుడు 7 *, 14 †, 15 ‡ గా లెక్కింపఁబడిన క్లాజులు క్రొత్తవి.

5, $ [5] వ క్లాజు-మరల మసోదా చేయఁబడినది. సేకరింపఁబడిన ధాన్యముతో సంబంధించినంతవఱకు, భూస్వామియొక్క మొదటి చార్జి యయినది, రయితు యొక్క సంరక్షణలోఁగాని అధీనమందుగాని ఉండునట్టియు, అధీన భూమిమీఁదఁగాని కళ్లముమీఁదఁగాని లేక అటువంటి తావులలోఁగాని పొలములలోనైనసరే యింటి ఆవరణమునకు లోపలనైన సరే ఉంపఁబడినట్టియు, ఫలితముమీఁదనే యుండునట్లు మట్టుపఱిచితిమి. ఈ మట్టుపఱుచుట నార్త్ వెస్ట్ ప్రావిన్సెస్, బెంగాలు,-వీనిలోని జప్తునుగుఱించియున్న చట్టమును అనుసరించియున్నది. [101] వ క్లాజులో చెప్పఁబడి సవరింపఁబడిన బిల్లులో విడిచివేయఁబడినదాని (2) వ సబ్ క్లాజు చెప్పుచున్నది.

6 § [12] వ క్లాజు.—సాగుబడి కాఁదగిన పొత్తు భూమిని అనుభవించుటవలన భూస్వామి పైకము పుచ్చుకొనుట చేత అట్టి పైకము చెల్లించిన మూఁడు మాసములలోఁగా (ఇజెక్టుమెంటు) వెడలఁగొట్టుటకు వ్యాజ్యెము తెచ్చిననేతప్ప, అతఁడు అనుభవపు హక్కు కలుగఁజేసినట్లు ఎన్నబడునని నిబంధించుచు ఒక వివరణమును మేము దీసితో చేర్చితిమి.

ఈ క్లాజుకు ఇంకను ఈ క్రింది ముఖ్యమైన (రిసర్వేషన్సు) నిలుపుదలలను చేర్చితిమి:—

(1) పశువులను మేపుకొనుట కయిన కరారునుబట్టి బంజరు భూమిమీఁద చేరనిచ్చుట లేక అడవికిఁగాను అని సద్భావముతో నిలిపియుంచినట్టి భూమియందు హంగామిగా వ్యవసాయము చేసికోవచ్చుననెడి కరారునుబట్టి చేరనిచ్చుట. ఈ మాత్రముచేతనే రయితుహోదా కలుగదు.

* 8 వ సెక్షన్. † 16 వ సెక్షన్. ‡ 17 వ సెక్షన్. $ 5 వ సెక్షన్. § 6వ సెక్షన్.

(2) తనసొంత కర్చుతో బంజరుభూమిని వ్యవసాయ యోగ్యముగాఁ జేసిన భూస్వామి, అట్లుచేసిన తేదిమొదలు ఇరువది సంవత్సరములవఱకు అనుభవపు హక్కులు కలుగకుండ కరారు మూలముగా ఆఁపవచ్చును.

ఇదిగాక, యేమనుష్యునైనను భూమిమీఁద చేరనిచ్చిన మీఁదట గనులు త్రవ్వు హక్కులను నిలుపుకొనుటకు భూస్వామికిఁ గల యే హక్కునైనను ఈ సెక్షనులో నుండున దేదియు బాధించదని నిబంధించుచు, ఒక సబ్ క్లాజును చేర్చితిమి. ప్రెసిడెన్సిలో నన్ని భాగములలోను గనులు త్రవ్వు హక్కులనుగుఱించి చట్టము ఇట్టిదని చెప్పఁజాలము. ఈ బిల్లులో ఆవిషయమునుగూర్చి చట్టము చేయుటకు ప్రయత్నింపఁగూడదనియు లేక భూస్వామియందుఁగాని రయితునందుఁగాని యుండఁగల యేహక్కులను గాని బాధింపఁగూడదనియు మేము తలఁచుచున్నాము.

7 వ * [క్రొత్త] క్లాజు.—ఇది క్రొత్తది. ఇది, 1885 వ సంవత్సరపు బెంగాలు ఆక్టుయొక్క 22 వ సెక్షనులోవలె, రయితుయొక్క అధీన భూమిని భూస్వామి కొనుట చేతఁగాని లేక వేఱువిధముగా రయితు బాధ్యత భూస్వామికి చేరిపోవుటచేతఁగాని సాగుబడి కాఁదగిన పొత్తుభూమిని ఖానిగీ భూమిగా మార్పదనియు, భూస్వామి దానివిషయమై అట్లు వ్యవహరించుటకు శక్తి కలుగఁజేయదనియు, ఒక సిద్ధాంతమును నిబంధించుచున్నది. భూస్వామి స్వాధీనములో పెట్టుకొని యుండునంతవఱకు, దానిని తనసొంత కూలిపనితో ఖానిగీ భూమిగా సాగుబడి చేయవచ్చును. అయినను ఆప్రకారము తనకు స్వాధీనమయిన భూమియొక్క వ్యవసాయమునకు ఏ మనుష్యునిఁ గాని చేరనిచ్చిన యెడల అట్లు చేరిన మనుష్యుఁడు రయితుకుఁగల హక్కులను పొందును. వేఱే యే విధిగాని, కాలక్రమేణ ఎస్టేటు నంతయును లేక దానిలో గొప్ప భాగములను నిజముగానో, అబద్ధముగానో సంపాదన మూలముగను, ట్రాన్స్ఫర్ల మూలముగను బాకీలకయి విక్రయించునపుడు కొనుటమూలముగను, వదలివేయుటల మూలముగను, ఇంకను ఇటువంటి వాని మూలముగను ఖానిగీ భూమిగా మార్చుకొనుటకు, భూస్వామికి వీలుకలుగఁజేయును. ఆవిధ

* 8 వ సెక్షన్.

ముగా అనుభవపు హక్కులు పుట్టగల రయితి లేక సాగుబడి కాఁదగిన పొత్తు భూమియనెడి లక్షణము వానికి లేకుండ పోవును. అందువలన ఇప్పుడు ఆలోచనయందుండు చట్టముయొక్క ఉద్దేశము చెడును.

ఈక్లాజు రయితును భూస్వామియు కాకుండ మూఁడవ పార్టీల హక్కులను కాపాడు చున్నది.

ద్రవ్యము పుచ్చుకొని చేసిన రయితి హక్కుల ట్రాన్స్ఫర్లు ఈ బిల్లు ప్రథమములో ప్రకటింపకముందు, కొన్ని యుండిన వని మాకు తెలిపినందున ఈ క్లాజు వానికి ప్రయోగింపకుండ మినహాయించితిమి. అయినను, అట్టి ట్రాన్స్ఫర్లు బాకీలకుఁగానైన విక్రయమువలనకాకుండ ఉండవలయును. దీని ప్రకటన తేది 1898 వ సం॥ జూలై నెల 1 టి తేదిగా భావించుకొంటిమి. దాయమువలన హక్కులో హక్కు చేరిపోవు సంగతులను కూడ మినహాయించితిమి.

8, * [7] వ క్లాజు:—మరల మసోదా చేయఁబడినది.

9, † [16] క్లాజు:—ఈక్లాజు ముందుండినట్లు, గ్రామములో విరుద్ధముగా వాడుక యుండిననే తప్ప అనుభవపు హక్కులను ట్రాన్స్ఫరు చేయవచ్చు నని తెలిపి యుండినది. ఈ రాజధానిలో సాధారణముగా అనుభవపుహక్కులు ట్రాన్స్ఫరు చేయవచ్చు ననెడి విషయము కడచినయొక శతాబ్దముగా అంగీకరింపఁబడినది. ఉత్తర జిల్లాలలోని కొన్నియెస్టేట్లలో పరాధీనము చేయుటకు జమీందారుయొక్క విధ్యుక్తమైన అంగీకారమును రయితు పొందువాడుక జరుగుబాటులో ఉండెను. తుదకు జమీందారు అంగీకారము ఇయ్యకుండుటకు తనకు హక్కు ఉన్నదను వాడుక నిస్సందేహముగా ఉండుచుండెను. మేము చక్కఁగా యోచించిన మీఁదట మొదట తేఁబడిన రీతిగా బిల్లులో నుండు మినహాయింపును అటులనే ఉంచుట అనావశ్య మని మేము తలఁచుచున్నాము. ఇదిగాక, లార్డ్ వెన్లక్ గారి ప్రభుత్వమందు తయారుచేసిన మసోదాబిల్లులోను రాస్ దొరగారిచే తయారు చేయఁబడిన అంతకు తర్వాతి మసోదాలోను ఉండినట్లుగానేమేము ఈక్లాజును ఊరక మరల ఉంచితిమి. సూచింపఁబడిన యెస్టేట్లలోని యీవాడుక అంగీక

* 9 వ సెక్షన్. † 10 వ సెక్షన్.

రింపఁబడమిచే జమీందారిహక్కులు వస్తుతః చెడవు లేక వానికి విరోధము కలుగదు. మఱేమనఁగా, భూస్వామికి అధీనభూమిమీఁద మొదటి చార్జి యిచ్చుటకు బిల్లు ఉద్దేశించి యున్నది గనుక, పరాధీనముచేయుటకు రయితుకు నిరాటంకమయిన హక్కుగలదని చెప్పుటచేత శిస్తు రాఁబట్టుకొనుటకు భూస్వామికి కలుగచేసిన ఆధారము మఱింత హెచ్చు చున్నది.

11, * [15]వ క్లాజు.—బిల్లులో నుండు రీతిగా ఈక్లాజు మాయభిప్రాయములో న్యాయమని చెప్పఁగలిగినదానికంటె అధికమైన హక్కులను రయితుకు కల్పించుచున్నది. తన యధీన భూమిలోని చెట్లను, భూస్వామియొక్క మామూలు హక్కులకు లోఁబడి, ఉపయోగపర్చుకొనుటకును, అనుభవించుకొనుటకును, వాని నఱుకుటకును రయితుకుహక్కు కలదని చెప్పడము చాలునని మేము తలఁచుచున్నాము. ఈ క్లాజు 10, † [14] వ క్లాజుతో కూడ చదువవలయును.

12, ‡ [6] వక్లాజు:—ఇది కొన్ని మసోదా సవరణలతోమరల ఏర్పాటు చేసిన అసలు 6 వ క్లాజులోని (1) మొదలు (3) వఱకుండు సబ్ క్లాజులు. ముందు (1) టి సబ్ క్లాజుగా నున్న (3) వ సబ్ క్లాజులో ఈక్లాజుయొక్క పూర్తిలాభమును రయితు పొందుటకు రయితు చేయు అభివృద్ధిపని తన కర్చుచేతనే అయి యుండవలయు ననుటను మేము విశదీకరించితిమి. అభివృద్ధిపనిచేకలిగినట్టి పైర్లవిలువలోని వృద్ధివలన, లేక పైరుయొక్క స్వభావములో కలిగిన మార్పాటువలన. భూస్వామి యొక్కవ శిస్తు పొందుటకు హక్కు లేదనుటను స్పష్టముగా తెలిపితిమి.

13, $ [6] వ క్లాజు:—[6] వ క్లాజుయొక్క (4)వ సబ్ క్లాజు మరల సవరించి వ్రాయఁబడినది. కలెక్టరు ఉత్తరువు ఆఖరు వుత్తరువు అను విషయముతో సంబంధించిన క్లాజులోని భాగము బిల్లుయొక్క చర్యాభాగములో చేర్చినందున ఇచ్చట విడిచిపెట్టఁబడినది.

14, వ § [క్రొత్త] క్లాజు.—ఇది క్రొత్తది. పబ్లిక్ ఆఫీసరు అభివృద్ధి పనులను రిజిష్టరు చేయువిషయముతో సంబంధించిన బెంగాలు టెనెన్సీఆక్టు యొక్క 80 వ సెక్షనులోని నిబంధనలు ఇందు ఉన్నవి. రిజిష్టరుచేయక నిరాకరించినమీఁద అప్పీలుకోసమైప్రొసీజరును షెడ్యూలులోనిబంధించితిమి.

* 12వ సెక్షన్. † 11వ సెక్షన్. ‡ 13వ సెక్షన్. $ 15వ సెక్షన్. § 16వ సెక్షన్.

15, వ *[క్రొత్త] క్లాజు.—ఇదికూడ క్రొత్తది. అధీన భూమికి సంబంధించిన అభివృద్ధిపని విషయమై దొరకఁదగిన రుజువును కలెక్టరుచేతరెకార్డు చేయించుకొనుటకు భూస్వామికి లేకరయితుకు వీలు కలుగఁజేయుచున్నట్టి, అదే ఆక్టు 81 వ సెక్షనుయొక్క నిబంధనలు ఇందు ఉన్నవి. అట్టిరెకార్డు తదనంతరము వచ్చెడి చర్యలలో రుజువుగా అంగీకరించ వలయునని తెలిపియున్నది.

16, † [10] వ క్లాజు.—సర్కారు ఇరిగేషన్ పనుల విషయములో భూస్వామి చేయవలసిన కార్యమును నిర్ధారణ చేసినదానిని విడిచిపెట్టి [10] వ క్లాజును కొంచెముమరల సవరించి వ్రాయడమయినది—ఈ సర్కారు ఇరిగేషన్ పనుల విషయము చాలినంతగా 7 [8] వ అధ్యాయములో వ్యవహరింపఁబడియున్నది.

18, ‡ [8] వ క్లాజు.—లోకల్ గవర్నమెంటువారు క్రమపఱుచునట్టి విధులను చేయుటతో సంబంధించిన [9] వ అసలు క్లాజులోని (1) టి సబ్ క్లాజును ఈ క్లాజులో ఇమిడ్చితిమి. (పర్మనెంట్ సెటిల్‌మెంటు) శాశ్వత ఫయిసలాయితి తదనంతరము తనయెస్టేటు భూములలోనుండి సముదాయపు కార్యములకొఱకు భూస్వామియిచ్చిన భూములకు భూస్వామికిఁగల అనంతరపు వారసత్వమును అంగీకరించుచు, ఒక వివరణము చేర్పఁబడినది. చెఱువు గర్భములోని భూములమీఁద భూస్వాములకుఁ గల యిప్పటిహక్కులకు ఈ క్లాజు ప్రయోగపడకుండ కూడ స్పష్టముగా మినహాయించితిమి.

19, $ [9] వ క్లాజు.—ఇది 1905 సంవత్సరపు మదరాసు లాండ్ ఎంక్రోచ్మెంటు ఆక్టులోని చర్యా సంబంధమైన నిబంధనలను విస్తారముగా వ్రాయుటకు బదులుగా ఆయాక్టులోని నిబంధనలను సూచించుచు మరల ఏర్పాటుచేసి సంక్షేపించి వ్రాసిన అసలు [9] వక్లాజు.

[3 వ అధ్యాయము].

'పాయకారీ రయితులు' అని పేరిడఁబడిన యీ యధ్యాయము విడిచిపెట్టబడినది. [17] వ క్లాజులో ఉదహరింపఁబడిన కారణములనుబట్టి పాయకారి రయితును వెడలఁగొట్టు విషయమును, గుత్తయొక్క షరతులనుబట్టి

* 17 వ సెక్షన్. † ఆక్టులోదీనినివదలివేయబడినది. ‡ 20 వ సెక్షన్. $ 21 వ సెక్షన్

సివిల్ కోర్టులవారు తీర్మానించుటకు వదలిపెట్టుచుము గనుక [17] వ క్లాజు అనావశ్యమని తోఁచుచున్నది. [18] వ క్లాజు 14 వ అధ్యాయమునకు మార్పబడినది.

[4 వ అధ్యాయము 19-36 క్లాజు.]

3 వ అధ్యాయము.

[4 వ అధ్యాయము 19-36 క్లాజు.]

రయితులు చెల్లించవలసిన శిస్తుయొక్క రేట్లనుగుఱించి సామాన్య నిబంధనలు.

ఈ యధ్యాయములోని క్లాజుల క్రమమును మరల ఏర్పాటు చేయడమయినది.

21, వ * [క్రొత్త] క్లాజు.—ఇది క్రొత్తది. ఇది 20 వ క్లాజుకువెంబడిగా వచ్చుచు, వ్యవసాయమునకు క్రొత్తగా చేరనిచ్చిన రయితు చెల్లించవలసిన శిస్తును ఏ సిద్ధాంతమువలన తీర్మానించవలయునో ఆసిద్ధాంతమును తెలుపుచున్నది. మాయభిప్రాయములో (స్టాండర్డు) దిట్టము ఏదనఁగా చుట్టుప్రక్కల అటువంటి అనుకూల్యములు గల అటువంటి నేలలకు ఉండు రేటు; ఇరుపార్టీలలో ఏపార్టీగాని దరఖాస్తు పెట్టుకొన్నమీఁదట కలెక్టరు ఏ రేటు యుక్తమైనదో న్యాయమైనదో తీర్మానించవచ్చును.

22, † [31] వ క్లాజు.—ఇది యించుమించుగా అంతయు క్రొత్తది. (1), (2) సబ్ క్లాజులు సాధారణముగా "క్లియరెన్స్ కౌల్లు" అని చెప్పఁబడువానికి, అనఁగా రయితు బంజరుభూమిని శుద్ధపర్చుటచేత లేక వ్యవసాయమునకు లాయఖుగా చేయుటచేత లేక తోఁపులను లేక చెట్లను నాటుటచేత పూర్తి శిస్తుకంటె తక్కువశిస్తును తీసికొనునట్లు రయితుతో భూస్వామి ఒడంబడికచేసికొను సంగతులకుఁగాను నిబంధన చేయుచున్నవి. అట్టి సంగతులలో, పట్టాలోని లేక కౌలులోని షరతులు జరుపునంతవఱకును పట్టాకాలము ముగియునంతవఱకును అనుకూలమైన రేట్లకంటె ఎక్కువలేకుండ శిస్తు చెల్లించుటకు రయితుకు హక్కు ఉండును. ఆదేవర్గములో ఆక్టు ప్రారంభించుటకు పూర్వము చేయఁబడిన కరారును అనుసరించి బహుమానము లేక అప్పు ఇచ్చుటచేత రయితు అనుకూలమైన శిస్తు రేటును చెల్లించుచు అధీనము కలిగియుండు విషయములను మేముచేర్చితిమి. అట్టి వ్యవహార

* 25 వ సెక్షన్. † 26 వ సెక్షన్.

ములు సంభవించుచున్న వని మాకు తెలియవచ్చుచున్నది. ఆక్టు తేదికి పూర్వము సంభవించిన సంగతులలో కష్టమును తొలఁగించుటకు ఈ నిబంధనను చేసితిమి. అయినను ఆ తేదికి తర్వాత చేయఁబడిన అట్టి కాంట్రాక్ట్ల విషయములో ఆధీన భూమిమీఁద చెల్లించవలసిన శిస్తును బాధించెడి యట్టి వ్యవహారములు ఈబిల్లులో అంగీకరింపఁగూడ దనియు, వానిని సాధారణమైన సివిల్ కోర్టులో ఋణములు వగైరాల విషయముగా వ్యవహరింపఁబడుటకు వదలిపెట్టవలెననియు, మేము తలఁచితిమి. గనుక అట్టి కాంట్రాక్ట్లకు మేము నిబంధించ లేదు.

ఈక్లాజుయొక్క (3)వ సబ్ క్లాజులో బిల్లుయొక్క అసలు [31]వ క్లాజు ఇమిడియున్నది. అయినను, ఇం. లా. రి., 2 మదరాసు, 80 వ పుటలోని తీర్పునకు అనుగుణముగా, భూస్వామి హిందువు లేక మహమ్మదీయుఁడుగా నుండుటనుబట్టి తన చరాస్తి వగైరాలచట్టమును అనుసరించి తనకుఁ గల పరాధీనముచేయు హక్కులకు లోఁబర్చి, తన తర్వాతి వాని పక్షముగా ఈ నిలుపుదలచేసితిమి. తర్వాతి వానిని బంధించెడి యట్టి పరాధీనములు అనేకములుకలవు; ఉదాహరణము - పెండ్లి సమయములందు చేయఁబడు అనుకూలమైన గ్రాంట్లు లేక చావుతరుణమందు చేయఁబడు దానములు.

23, * [61] వక్లాజు—ఇది బిల్లు తేఁబడిన రీతిలోనుండు [61] క్లాజు.

24, † [19] వ క్లాజు.—ఇది, మిక్కిలి కొంచెపు సవరణతో యుక్తమైన దనియు, న్యాయమైన దనియు, ఊహింపవలసినట్టి ప్రస్తుతమందుండు శిస్తు, 'చట్టముప్రకారముగా' అప్పుడు చెల్లించవలసిన శిస్తుగా భావించవలె నను గూఢమైన అర్థమును విశదీకరించెడి అసలు [19] వ క్లాజు.

26 వ ‡ [క్రొత్త] క్లాజు.—ఇది క్రొత్తది. బెంగాలు, యునైటెడ్ ప్రావిన్సులు,—వీనిలోవలె పర్మనెంటు సెటిల్మెంటు కాలమునుండి మార్పాటుకాని శిస్తుచెల్లించుచు హక్కుగల తమకు ముందటివారలగుండ ఆధీనమందుంచుకొనియుండు రయితులకు ఎక్కువ పన్ను విధించకుండ వారిని కాపాడుటకు ఉద్దేశించియున్నది. ధరలు ఎక్కువైన కారణముచేత పన్ను హెచ్చించ

* 27 వ సెక్షన్. † 28 వ సెక్షన్. ‡ ఆక్టులో ఈ సెక్షన్ వదలి వేయబడినది.

వలెననెడి దావాలనుండి మాత్రమె యీరక్షణము రయితులు పొందుదురు. కడచిన యిరువది సంవత్సరములకు శిస్తు ఒకేవిధముగానుండిన దను సాక్ష్యముచేత పర్మనెంట్ సెటిల్మెంటు కాలమునుండి శిస్తుమార్పాటు కాలేదనెడి (2) వ సబ్ క్లాజులో నుండు ఊహ అయినది 1885 వ సం॥పు బెంగాలు టెనెన్సీ ఆక్టులోని 50 వ సెక్షనులోను, 1881 వ సం॥పు నార్త్ వెస్టర్న్ ప్రావిన్సెసు రెంటు ఆక్టులోను ఉండెడి విధినుండి అవలంబింపఁబడెను. సదరు విధి న్యాయమైన ఋజువు విధిగా మాకు తోఁచుచున్నది.

27, * [22] వ క్లాజు—ఈక్లాజులో కొన్ని స్వల్పమై పదసంబంధమైనట్టి మార్పులు చేసినదేకాకుండ, (3) వ సబ్ క్లాజును మరల మసోదావ్రాసి, 26 వ క్లాజులో చెప్పఁబడియుండు సిద్ధాంతమునకు అనుకూలముగా నొక నిబంధనను చేర్చితిమి.

28, † [23] వ క్లాజు.—సబ్ క్లాజు (a) ను మేముసవరించితిమి. ఇంతకు ముందుండినట్లుగా ఈ సబ్ క్లాజు కలెక్టరు సగటు ధరలుపోల్చి చూచునపుడు అట్లుపోల్చు కార్యముకొఱకు వ్యాజ్యమునకు చేరికగా పూర్వపు పది సంవత్సరకాలముతో ఏవేతే పది సంవత్సరముల కాలమునైనను తీసికో నిచ్చుచున్నది. పోల్చుటకు తీసికొనునట్టి గతకాల పరిమాణము, దావాదాఖలుచేయుటకు పూర్వము చేరికగా నున్న యిరువది సంవత్సరములతో ముగియునట్టి పది సంవత్సరముల కాలపరిమాణముగా నుండవలయును అని యింకను స్పష్టముగా నిబంధించితిమి.

ముఖ్యమైనట్టి ఆహారసంబంధపు పైర్లు ఇట్టివని తీర్మానించుటకయిన విధులను చేయుటకు గవర్న్మెంటువారికి అధికారము నిచ్చు (f) సబ్ క్లాజులోని నిబంధనను 199, ‡ [172] వ క్లాజుకుమార్చితిమి.

29, $ [24] వ క్లాజు.—ముందుండినట్లుగా (a) సబ్ క్లాజు భూస్వామిచేసిన అభివృద్ధిపని "పూర్తిచేయఁబడి" రిజిస్టరయి యుండిననేతప్ప అట్టి అభివృద్ధి కారణమునుబట్టి కలెక్టరు పన్ను హెచ్చింపకుండ ఆపెను. అభివృద్ధిపని పూర్తిగా ముగియకమునుపు దానిచే ఉద్దేశింపఁబడ్డకార్యము జరగ

* 30 వ సెక్షన్. † 31 వ సెక్షన్. ‡ 215 వ సెక్షన్. $ 32 వ సెక్షన్.

వచ్చును. (కాఁబట్టి) సబ్ క్లాజులోనుండి ''పూర్తిచేయఁబడి '' అనుమాటలను విడిచిపెట్టితిమి.

30 * [25] వ క్లాజు ఈక్లాజు--సర్కారు అభివృద్ధిపనికి తగులు కర్చును భూస్వామిమీఁద గవర్న్మెంటువారు కట్టుటచేత రయితుయొక్క శిస్తును ఎంతమట్టుకు న్యాయముగా హెచ్చించవచ్చునో దానిని నిశ్చయించుటలో, కలెక్టరు, భూస్వామి సొంతముగా చేసిన అభివృద్ధిపనివలన పన్ను హెచ్చును తీర్మానించుటకయి యింతకు ముందుండు క్లాజునుబట్టి యేసలహాలు కలవో అటువంటి సలహాలయందు నిగా ఉంచవలె నని కోరఁబడి యుండెను. అయినను ఆవిషయములో భూస్వామియొక్క యిష్టము ఏది లేనందున, సదరు అభివృద్ధిపని రయితునకు మేలు చేయునుగనుక, ఆయుద్దేశము నెఱవేఱినను నెఱవేఱకపోయినను, పైకము చెల్లించుభారమును భూస్వామి రయితుమీఁద మోపడము న్యాయమే యని మేము తలఁచుచున్నాము. కావున దాని కనుగుణముగా ఈ క్లాజు సవరింపఁబడినది.

32 † [27] వ ఈ క్లాజు.--అసలు [22] వ క్లాజులోని నిబంధనను దీనికి చేర్చితిమి.

33, ‡ [28] వ క్లాజు.--ఇంతకు ముందుండినట్లుగా ఈక్లాజు పన్ను హెచ్చుకోసమైన డిక్రీని కొన్ని సంగతులలో అయిదు సంవత్సరములకంటె మించకుండ కొంచెకొంచెముగా అములుజరిగించుటకు నిబంధనచేసియున్నది. గవర్న్మెంటువారుచేసిన అభివృద్ధిపని కారణమునకయి కర్చు భూస్వామిమీఁద కట్టఁబడినందున పన్ను హెచ్చుకు ఉత్తరువయిన సంగతులకు ఈ నిబంధన ప్రయోగించ కూడదు అని యెంచితిమి. కావున దాని కనుగుణముగా ఈ క్లాజుయొక్క ప్రయోగమును మట్టుపర్చితిమి.

34, $ [29] వ క్లాజు.--ఇంతకు ముందుండినట్లుగా ఈ క్లాజు, ధరలు హెచ్చిన వను కారణమునుబట్టి పన్ను హెచ్చించుటకు పదునైదు సంవత్సరములకాలములోగా ఒకసారికంటె ఎక్కువగా మరల మరల వ్యాజ్యెములు తెచ్చు హక్కును ఘాధించెను. మేము ఈ కాలపరిమాణమును ఇరువది

* 33 వ సెక్షన్. † 35 వ సెక్షన్ ‡ 36 వ సెక్షన్. $ 37 వ సెక్షన్.

సంవత్సరములకు హెచ్చించితిమి. భూస్వామికిని రయితుకును గల సంబంధములకు మాటిమాటికి సంకటపర్చఁగూడదు. సర్కారు రయితువారి ప్రదేశములలో రెవిన్యూ సెటిల్మెంట్లు ముప్పది సంవత్సరముల కాలమునకై యుండును. మొత్తముమీఁద ఎస్టేట్లలో, ధరలవిషయమైన పన్ను హెచ్చు దావాలలో ఒక టొకటికి మధ్య యిరువది సంవత్సరములకాలము గడవవలయును అని మేము తలఁచుచున్నాము.

(2) వ సబ్ క్లాజులోని సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షను మాటలకు బదులుగా ఆ సెక్షనును ఊరక పేర్కొని యున్నాము.

35, * [30] వ క్లాజు.--సబ్ క్లాజు (1) (d) లో చేసిన మార్పు తప్ప తక్కినమార్పులు ముఖ్యముగా మసోదాసవరణలే. చొక్కలింగము కేసులో హైకోర్టువారి జడ్జిమెంటు తేదికి తర్వాత ఏరయితుయొక్క శిస్తు అక్రమముగా హెచ్చింపఁబడెనో ఆ రయితు ఆకారణమునుబట్టి శిస్తునుతగ్గించుమని ధరఖాస్తుచేసికొనుటకు వీలుకలుగఁజేయుటకు ఈక్లాజు ఉద్దేశింపఁబడినది. ఇప్పుడు ఆ తేది తర్వాత ఇంతదీర్ఘకాలమైన పిమ్మట, ఎక్కువగా నున్నవని చెప్పఁబడు శిస్తులనన్నిటిని 1871 వ సంవత్సరమునకు పూర్వమున్న సందర్భములను ఆలోచించి విమర్శించుటకై హక్కు కలిగించడము అసపేక్షితమని మేము దలఁచుచున్నాము. ఈ యాలోచనను కడపటి పదిసంవత్సరములకు ప్రయోగపర్చుట చాలునని యెంచెదము. గనుక [(1) (d)] సబ్ క్లాజు అట్లు సవరింపఁబడినది.

కలెక్టరు, ధరలనుబట్టి యుక్తమై న్యాయమైన తగ్గింపును నిశ్చయించుటలో, పన్ను హెచ్చును నిశ్చయించునట్టి అదేవిధమైన సంగతిలో నిబంధించియుండు విధులనే సగటుధరలను పోల్చిచూచుటకొఱకును ప్రయోగించుకోవలయునని తెలిపెడి యొక నిబంధనను (2) వ సబ్ క్లాజుకు చేర్చితిమి.

అసలు [32] వ క్లాజు చర్య విషయమైన 16, † 15 వ అధ్యాయముతో సంబంధించిన బిల్లులోని భాగమునకు మార్పఁబడి అక్కడ 180 వ క్లాజుగా అగపడుచున్నది.

* 38 వ సెక్షన్. † 15 అధ్యాయము.

36, * [33] క్లాజు.--ఈ క్లాజు ఈ విషయమును కలెక్టరు నెదుట దరఖాస్తు మూలముగా కాకుండ వ్యాజ్యెము మూలముగా తెచ్చునట్లు దాని సవరించి వ్రాసితిమి. వ్యాజ్యెము రెండు సారాంశములను తీర్మానించును, అవి యేవనఁగా (1) ద్రవ్య రూపముగా మార్పు చేయవలయునా అనుటయు, (2) మార్పు చేయవలసినయెడల, ధాన్యరూపమైన శిస్తుకు బదులుగా పైకమెంత చెల్లించవలయును అనుటయు. మొదటి విషయములో అప్పీలు కలెక్టరువద్దనుండి జిల్లా కలెక్టరునకును పిమ్మట రెవిన్యూబోర్డునకును తీసుకపోవలసినట్లుగా బిల్లులో ఇఁకముందు మేము నిబంధించితిమి. రెండవ విషయములో మేము ఉద్దేశించు అప్పీలు సివిల్‌కోర్ట్లకు చేసికోవలసినది. దానివలన కలిగిన సవరణగా (2) సబ్ క్లాజు విడిచిపెట్టఁబడెను. ద్రవ్యరూపమగు మార్పుదావాలతో సెటిల్‌మెంటు ఆఫీసరు వ్యవహరించుటకు 11, [13] వ అధ్యాయములో నిబంధించియున్నాము గనుక సెటిల్‌మెంటు ఆఫీసరుకు చేయఁబడిన సూచనను ఉంచుకోవడము అనావశ్యకము. ఇతరముఖ్యమైన మార్పులు [4] వ సబ్ క్లాజులో అగపడుచున్నవి. అది ప్రస్తుతము(3)వ సబ్ క్లాజు. దాని (a), (b) సబ్ క్లాజులు వేఱుచోటికి మార్పఁబడినవి. (c) (d), (e) సబ్ హెడ్లు విడిచిపెట్టఁబడినవి. సవరింపఁబడిన బిల్లుయొక్క (a) సబ్ హెడ్డులో, భూస్వామిచే, ‘‘ వాస్తవముగా పుచ్చుకోఁబడిన ’’ శిస్తును బట్టి లెక్కవేయఁగూడదనియు ‘‘బాకీయేర్పడ్డ’’ మొత్తమునుబట్టి లెక్కవేయవలయుననియు మేము సలహా యిచ్చుచున్నాము. అసలు మాటలచేత వాస్తవముగా చెల్లింపఁబడిన పైకము న్యాయముగా భూమి భరించఁగల శిస్తుకు అత్యుత్తమమైన రుజువుగా నున్నందున సదరు మధింపు దానికే ప్రయోగపడునట్లు ఉద్దేశింపఁబడినది. కాని, శిస్తు ఏ విధముచేతను అన్యాయముగా లేకుండి వాస్తవముగా చెల్లింపఁబడని సంగతులలో ఈ మార్పుయొక్క విధి భూస్వామి విషయమందు అన్యాయమయి ఉండును. నిర్వచనమువలన శిస్తు అనఁగా శిస్తుయొక్క చట్టపు సమ్మతమైన రేటు. గనుక బాకీయేర్పడ్డ శిస్తు అనుమాట యెక్కువ న్యాయముగా తీర్మానించఁగల మాటయనియెంచి బదులుగా నుంచితిమి. ఇదిగాక ఏ పది సంవత్సరముల

* 40 వ సెక్షన్.

కాలపు శిస్తును మదింపు వేయవలయునో ఆ కాలమునుండి, గవర్న్మెంటు వారు కరువు సంవత్సరములు అని ప్రకటించిన వానిని తీసివేసితిమి.

(c), (d), (e) సబ్ హెడ్డులలోని సలహాలు (b) సబ్ హెడ్డుక్రింద చాలినంతగా వ్యవహరింపఁబడు నని మేము తలఁచుచున్నాము గనుక వానిని విడిచిపెట్టితిమి.

37, * [34] వ క్లాజు.--అధీన భూమిలో విస్తీర్ణమందలి మార్పును బట్టి శిస్తు కుదుర్చుకొనుటకు భూస్వామికి లేక రయితుకు హక్కు కలుగఁజేయుటకుఁగాను, ఈ క్లాజులో స్పష్టమైన మాటలచేత సదరు మార్పునకు రుజువయినది వస్తుతః కొలుచుటచేతనే గలిగెడిరుజువుగా ఉండవలయుననుట ఆవశ్యకమని తోఁచలేదు. వాస్తవమయిన విస్తీర్ణము యొక్క కొలతలు రెకార్డుచేయక, వాస్తవమైన విస్తీర్ణముకంటె వేఱె స్టాండర్డ్లు--అనఁగా, విత్తనపు గింజలు ఇంతపట్టుననుట, మొదలయినవి--శిస్తు కట్టుటకు ఆధారముగా వాడుకలో అవలంబింపఁబడిన సంగతులు ఉండవచ్చును, గనుక, (1) (a), (1) (b) సబ్ క్లాజులనుండి ‘కొలతవలన నేర్పడునట్టి’ అను మాటలను విడిచిపెట్టితిమి.

శిస్తునే మార్చుటకు ముందు కలెక్టరు ఉత్తరువు కావలయుననికోరెడి అసలు (35] వ క్లాజుయొక్క ఉత్తరభాగమును (2) వ సబ్ క్లాజుగా ఉంచితిమి. అయినను అది వివాదపుసంగతులలో మాత్రము ప్రయోగపడునట్లు చేసితిమి.

39, † [36] వ క్లాజు.--అధీన భూమియొక్క విస్తీర్ణము మాఱుటవలన శిస్తు మార్పును తీర్మానించుటలో నిగా ఉంచవలసిన సలహాలను నిర్ణయించునట్టి యీ క్లాజులో, మేము అనేక మసోదా సవరణలు చేసితిమి. (b) కి వ్యతిరేకమగు సంగతులకుఁగాను నిబంధించుటకు క్రొత్తదైన (2) (c) సబ్ క్లాజును చేర్చితిమి. అసలు (2) (c) సబ్ క్లాజును, (b), (c) రెంటికి ప్రయోగపడునట్లు ‘వివరణముగా’ మార్చితిమి. మా యభిప్రాయములో 2 (b), (c) సబ్ క్లాజుల ననుసరించి యుండు అనుభవము యొక్క విశేషలక్షణ విషయమునుగుఱించి భూస్వామి అంగీకరించిన విధమును తీర్మా

* 42 వ సెక్షన్. † 44 వ సెక్షన్.

నించుటలో వివాద రహితమైన అనుభవకాలమున ఒక అంశముగా గ్రహించుటకంటె కొంచెము అయుక్తముగా స్వతంత్రించిన ఆలోచనకుఁ దగినవిషయముగా నున్నట్లు అది యెన్నఁబడుచున్నది.

[4], [5] సబ్ క్లాజులను వేఱు స్థలమునకు మార్చితిమి. ఇందులో మొదటి దానికి (ఇప్పుడు (5) వ సబ్ క్లాజు) అర్థము చక్కఁగా విశదమగునట్లు దాని మరల మసోదా చేసితిమి.

బిల్లుయొక్క తాత్పర్యములో ఉదాహరణముగా, భూస్వామి లేక రయితు పన్ను హెచ్చించుటకు లేక పన్ను తగ్గించుటకు దరఖాస్తు చేసికొనుటకుఁ గల హక్కును మట్టుపర్చునట్టి యే నిబంధనలనైనను బాధించునట్లుగా ఈ క్లాజునుబట్టి చేయఁబడిన శిస్తు మార్పయినది పన్ను హెచ్చు కాదనియు లేక పన్ను తగ్గింపు కాదనియు, తెలుపుచు 1887 వ సంవత్సరపు పంజాబు టెనెన్సీ ఆక్టుయొక్క 28 (4) సెక్షనునుండి ఒక నిబంధన యెత్తుకొని యీ క్లాజుకు (6) వ సబ్ క్లాజుగా చేర్చితిమి.

○ 40, * [60] వ క్లాజు అయినది అసలు 60 వ క్లాజు. బిల్లులోని యీ యధ్యాయము దానికి మిక్కిలి సరియైన చోటు అని ఈ యధ్యాయమునకు కొన్నిమసోదా సవరణలతో అది మార్పఁబడినది.

[5 వ అధ్యాయము]. 4 వ అధ్యాయము.

పట్టాలు, ముచ్చిలికాలును.

ఈ యధ్యాయముయొక్క క్లాజుల క్రమమును
మరల ఏర్పాటుచేసి వ్రాసితిమి.

41, వ † [క్రొత్త] క్లాజు.--ఇది అసలు 56 వ క్లాజులో ఊహింపఁదగినటువంటి ప్రస్తుతపు చట్టముయొక్క యొక ముఖ్యమైన స్టేట్ మెంటుగా వుంపఁబడినది. ఇది, ఆక్టుయొక్క యితర నిబంధనలకు లోఁబడిజరుగుచుండెడి యే రెవిన్యూ సంవత్సరమునకైనను పట్టాను తీసికొనుటకు రయితుకుఁ గల హక్కును తెలుపుచున్నది.

* 45 వ సెక్షన్. † 50 వ సెక్షన్.

43, * [56] వ క్లాజు.—ఈ క్లాజులోని మసోదాను బాగుపఱిచితిమి. పట్టాలు ముచ్చిలికాలు పొంది ఒక సంవత్సరమునకంటె ఎక్కువ కాలము అయినయెడల, వెంబడి వచ్చు రెవిన్యూ సంవత్సరారంభమువఱకు ఏక్రొత్త పట్టాగాని అమలులోకి రాఁగూడదని ఒక నిబంధనను చేర్చితిమి. పార్టీలకు వుండు సంబంధములకు తటాలున కలిగెడి మార్పులవలన నష్టములురాకుండ తప్పించుటకు ఈ నిబంధన వుద్దేశింపఁబడినది.

44, † [52] వ క్లాజు.--ఇంతకు ముందుండినట్లుగా, ఈ క్లాజునుబట్టి పట్టా ముచ్చిలికాలు పరస్పరమును పుచ్చుకొన్ననే తప్ప లేక సరియయిన పట్టా యియ్యవచ్చిననే తప్ప, శిస్తును రాఁబట్టుకొనుటకు వ్యాజ్యెము మూలముగా చర్యలు జరిపించకుండ భూస్వామిని ఆటంక పర్చుచున్నది. ఇది కష్టము కలుగఁజేయవచ్చును. గనుక భూస్వామియొక్క చర్యలు 6 వ [6 వ, 7 వ] అధ్యాయము ననుసరించి అధీనభూమిని జప్తు చేయుట లేక విక్రయించుట మూలముగా నయిన సంగతులకు ఈ క్లాజు ప్రయోగపడునట్టు మట్టుపఱుచుచున్నాము. కాఁబట్టి (1) టి సబ్ క్లాజును అట్టె సవరించితిమి. 2 వ సబ్ క్లాజు మరల మసోదా చేయఁబడినది. పట్టా కొంతమట్టుకే సరిగానుండు సంగతులలో కూడ అది సరిగా నుండునంతవఱకు భూస్వామికి (సమ్మరీ) సులువైన పరిహారములు వుండవచ్చునని విశదపఱుచుటకుఁగాను ' చాలమట్టుకు ' అను మాటకు బదులుగా 'అసంపూర్ణముగా' అను మాటను వుంచితిమి.

45, ‡ 53 వ [క్లాజు].—జప్తు నోటీసు నిచ్చుటకు 68 $ [63] వ క్లాజులో నిబంధించిన విధములలో ఏ విధమున నయినను పట్టాను ఇయ్యవచ్చునని ముఖ్యముగా నిబంధించితిమి. ఖుద్దున ఇచ్చుట తఱుచుగా కష్టము గనుక ప్రత్యామ్నాయముగా పట్టా యిప్పించుటకు సదరుసవరణ భూస్వామికి వీలు పడుచున్నది.

కలెక్టరు మూలముగా ఇప్పించుటకు చేసికొను దరఖాస్తు ప్లెయింటువలె సంతకము కలిగి నిరూపణయయి యుండవలెను. దానితోఁగూడ, పట్టాను ఇప్పించుటకు తగులు కర్చుకోసమై పైకము ఇయ్యవలయును.

* 52 వ సెక్షన్. † 53 వ సెక్షన్. ‡ 54 వ సెక్షన్. $ 78 సెక్షన్.

46, * [57]వ క్లాజు.--ఈ క్లాజుయొక్క కడపటి వాక్యము 48 [59] వ క్లాజులో ఇమిడ్చి యున్నది.

48, † [59]వ క్లాజు.--ఇది మరల మసోదా చేయఁబడినది.

[4 వ అ., 37 నుండి 51 వఱకు క్లాజులు.]

5 వ అధ్యాయము.

శిస్తు చెల్లించుటయును, శిస్తు బాకీయును.

50. మొదలు 66 వఱకుండు ‡ [37 మొదలు 51 వఱకు] క్లాజులను "శిస్తు చెల్లించుటయును, శిస్తు బాకీయును" అను పేరితో వేఱె అధ్యాయముగా చేసితిమి.

50 51, $ [37] వ క్లాజులు.--అసలు 37 వ క్లాజును, ఆవశ్యకమైన మసోదా సవరణలతో రెండు క్లాజులుగా వేఱుపర్చితిమి. అసలు క్లాజుయొక్క (2) వ సబ్ క్లాజును ఇక్కడ విడిచిపెట్టి ఆవిషయమును 6 [7, 8] వ అధ్యాయములో వ్యవహరించితిమి.

52 ¶ [38] వ క్లాజు.--నూటికి ఒకటికి మించని రేటువంతున అనుటకు మాఱుగా నూటికి ఒకటివంతున అని నిర్ణయముగా నిర్ధారణ చేయవచ్చు నని మేము తలఁచుచున్నాము.

54 ** [40] వ క్లాజు.--సదరు క్లాజునందు కోరఁబడిన వివరణములు ఒక రసీదులో ముఖ్యముగా ఉండని పక్షమున, అందులకు విరుద్ధమైన రుజువు ఏర్పడువఱకును, సదరు రసీదు పూరాగా చెల్లింపఁబడిన చీటిగా ఊహింపఁబడు నని బంగాళాలోను యునైటెడ్ ప్రావిన్సెసులోను ఉండు విధిని అనుసరించి (2) వ సబ్ క్లాజును చేర్చియున్నాము. సదరు క్లాజులో ఉదాహరింపఁబడినట్లు భూస్వామి రసీదులో యావత్తు వివరణములను నమూదు చేయవలయునని క్లాజులోకోరి యుండలేదు గాని "భూస్వామి ఉదాహరింపఁగల" వివరములను మాత్రము నమూదు చేయవలయును అనియున్నది. అందువలన అతఁడు నెఱవేర్చలేని విషయమేమియును అతనికి విధింపలేదు. రయితు తఱుచుగా చదువు లేనివాఁడు గనుక భూస్వామియైనను లేక అతని యేజెంటైనను రయితునకు ఇచ్చునట్టి రసీదులు తప్పైనవి గాక సరిగా నుండునట్లు రక్షకములు ఉండడము అత్యావశ్యకము. సవరింపఁబడిన యొక రసీదుఫారమును విధించుటకు లోకల్ గవర్న్మెంటు వారికి అధికారము కల్పించినాము.

57, * [43] వ క్లాజు.--ఇది సవరింపబడినది. భూస్వామియొక్క శిస్తులను పుచ్చుకొనుటకుఁగాను గ్రామ హెడ్మనును ఏజెంటుగా నియమించుట న్యాయము కాదని తోఁచెడిని. సాధారణముగా భూస్వామికి ఒక గ్రామమున ఆఫీసు ఉండును; లేనిపక్షమున, ప్రతిగ్రామమునకును ఉచితమైన దూరములో ఆఫీసుకై యేదైనను ఒక అనుకూలమైన స్థలమును సదరు భూస్వామి యేర్పఱుచుకొనవలెను; ఈదూరము అసలు క్లాజులో నుండు లాగున మూఁడు మైళ్లు కాక 5 మైళ్లుగా నుండవచ్చునని తలఁచెదము.

58, † [44] వ క్లాజు.--భూస్వామికి టెండరుచేయు మొత్తము "పూర్తిమొత్తము" అని చెప్పవలసిన దనుట అనావశ్యకము గనుక (1)(a) సబ్ క్లాజును కొంచెము సవరించితిమి. అది వివాదాంశమై యుండవచ్చును. సబ్ క్లాజుయొక్క కడపటి భాగములో చెప్పఁబడినట్లు, రయితు సదరు పైకమును అప్పటికి బాకీపడిన పూర్తి మొత్తముగాను ధరావతుచేయును.

61, ‡ [47] వ క్లాజు.--చెల్లింపఁ బడవలసిన మొత్తమునుండి మనియార్డరు కమిషనును వజా చేసికొనుటకుఁగాను మరల మసోదాచేసిన (2) వ సబ్ క్లాజులో నిబంధన చేసితిమి.

63, $ [49] వ క్లాజు.--"సరియైన కాలమునందు" కాక మఱి యెప్పుడైనను ఫలితమునుగాని లేక మహసూలునుగాని తీసికొని పోవుపక్షమునను లేక దాని విషయములో సదరు "ప్రదేశమునందలి వాడుకకు విరుద్ధముగా" జరిగించిన పక్షమునను, పంట సమృద్ధిగా పండినదను దురభిప్రాయమును కలిగించునట్టి మాటలను (4) వ సబ్ క్లాజులో వదలిపెట్టితిమి. రయితునకు ప్రమాదమైన హానిని కలిగించునట్టియు లేక అతని నష్టమునకు కారణముగా ఉపయోగింపఁబడు నట్టియును అయినట్టి మామూళ్లు "సదరు ప్రదేశములోని వాడుకలు" అనునెపమున వ్యాపించియున్నవి. అవి

* 55 వ సెక్షన్. † 57 వ సెక్షన్. ‡ 59 మొదలు 76 వరకుండు సెక్షన్లు.
$ 59, 60 సెక్షనులు. ¶ 61 వ సెక్షన్. ** 63 వ సెక్షన్.

* 66 వ సెక్షన్. † 68 వ సెక్షన్. ‡ 71 వ సెక్షన్. $ 73 వ సెక్షన్.

యేవనఁగా, జమీందారుని యేజెంటు తీరికగా తనికి చేయుటకు అవకాశము కలుగు వఱకును తనమహసూలును ఊడ్పు కళ్లమునందు రయితు ఉంచియుండవలయునని లేక ఫలితమును కోయకుండ నిలుపవలయునని చెప్పనట్టివి. అందువలన మహసూలు లేకఫలితము ఆలస్యమునుబట్టి యీమధ్య నష్టమయి పోవచ్చును. ఫలితమునుకోయుటకుగాని లేక ప్రోగుచేయుటకుఁగాని ఆరంభించుటకు మునుపే భూస్వామికి తగినంతకాలములో సమాచారమును రయితు అంపఁజేసినట్లయిన చాలు నని అభిప్రాయపడెదము.

64,* [50]వ క్లాజు.--ముందటి క్లాజులోని(4)వ సబ్ క్లాజు ననుసరించి సంపూర్ణమైన ఫలితమును గుఱించి నిర్ణయించు విషయమయినట్టి దరఖాస్తును కలెక్టరువ్యవహరించుటకై ఒక చిన్న నిబంధననుచేర్చితిమి.

సదరు నిబంధనలో ఆలోచింపఁబడినట్లు మతింపు వేయువఱకుఁగాని పంపకము చేయువఱకుఁగాని మహసూలును కదలించకుండ నిషేధించు విషయమై కలెక్టరునకు అధికారము ఇచ్చునట్టి (2) వ సబ్ క్లాజును ఈ క్లాజునుండి వదలి పెట్టితిమి. పొలమునుండిగాని లేక ఊడ్పు కళ్లము నుండిగాని ఫలితమును మహసూలును తీయక నిలిపి యుంచునట్లు ఏర్పడినపక్షమున, సదరు ఫలితమునకును మహసూలునకును గొప్పనష్టము కలుగవచ్చును.

65, † [51] వ క్లాజు.—ఇది నార్త్ వెస్టు ప్రావిన్సెస్ ఆక్టు తాలూకు 106 వ సెక్షనును అనుసరించి మరల మసోదా చేయఁబడినది. అసలు క్లాజులో చెప్పఁబడిన చర్యభ్రమింపఁజేయునదిగాను సరియయిన క్రమములో లేకుండ లోపముతోను ఉన్నది. వివాదము కలుగు విషయములో, 63, ‡ (4) [49 (4)] వ క్లాజు ననుసరించి పూర్ణమైన ఫలితము ఏది అని కలెక్టరు నిర్ణయింపవలసిన సంగతిలో కూడ నిబంధించి యున్నాము.

66, § [క్రొత్త] వ క్లాజు.—ఇది క్రొత్తది. మహసూలు ఉండు స్థలమునందుఁగాని అధీన భూమియందుఁగాని అవార్డుచేయు ఆఫీసరును అస్సెసరులును ప్రవేశించుటకు అవశ్యమైన అధికారములను ఈ క్లాజు కల్పించుచున్నది.

* 74 వ సెక్షన్. † 75 వ సెక్షన్. ‡ 73 వ సెక్షన్. § 76 వ సెక్షన్.

[6,7 వ అధ్యాయము.]

6 వ అధ్యాయము.

వ్యాజ్యెము చేసిగాని, చరాస్తినైనను లేక అధీన భూమినైనను జప్తుచేసి విక్రయించిగాని, శిస్తును రాఁబట్టుకొనుట.

67 * [62] వ క్లాజు.—భూస్వామియొక్క జప్తునుండి మినహాయింపఁబడిన వస్తువులకు ''రయితువలనఁగాని వ్యవసాయదారునివలనఁగాని చేర్చిపెట్టఁబడిన యెరువు'' అను దానిని చేర్చియున్నాము. బాకీలకుఁగాను డిక్రీమూలముగాఁ జేయఁబడిన విక్రయములలో ఈ మినహాయింపును అంగీకరించితిమి. (క్రిందవచ్చు 179 † (h) వ క్లాజును చూడుము).

68, ‡ [63] వ క్లాజు.—భూస్వామి జప్తుచేయఁదగిన కాలమునుగుఱించి వదలిపెట్టియున్న దానిని భర్తీచేసితిమి. 1865 వ సంవత్సరపు మదరాసు 8వ ఆక్టుయొక్క రెండవ సెక్షనులో తెలుపఁబడిన యిప్పటి చట్టము ననుసరించి అది ఒక సంవత్సరకాలమని యేర్పాటుచేసితిమి. జప్తుదారుఁడు భూస్వామియొక్క న్యాయమయిన అధికారమును పొందిన యేజెంటుగా ఉండవచ్చుననియుకూడ నిబంధించితిమి.

73, $ [68] వ క్లాజు.—దీని మరల మసోదా చేసితిమి. జప్తు చేయఁబడిన పంట నైనను మహసూలు నైనను దాని సొంతగాని యధీనమునందు ఉంచక జప్తుచేయువాని యేజెంటువశములో ఉంచవలయునని విశదపఱిచితిమి.

76, § [71] వ క్లాజు.—జప్తుదారుఁడు జప్తుచేయఁబడిన పశువులను పోషించుటకుఁగాను అయ్యెడి కర్చును అసలు క్లాజులో చెప్పఁబడినట్లు సొంతగానియొద్దనుండి రాఁబట్టుకొనక యెవ్వరి అశ్రద్ధవలన ఈ జప్తు జరిగినదో అట్టి పైకము చెల్లించని రయితువద్దనుండి రాఁబట్టుకొనుటకు జప్తు దారునికి వీలు కలుగునట్లు ఈక్లాజును సవరించితిమి.

77, ** [72] వ క్లాజు.—జప్తును విడుదలచేయుటకు చెల్లింపఁబడు, మొత్తములో, ఆపిమ్మట అచ్చుకొనవలసిన వడ్డీయును కర్చులునుచేరవలయును. గనుక ఆప్రకారమే సదరు క్లాజును సవరించితిమి.

* 77 వ సెక్షన్. † 192 వ సెక్షన్. ‡ 72 వ సెక్షన్. $ 83 వ సెక్షన్. § 86 వ సెక్షన్. ** 87 వ సెక్షన్.

79, * [74] వ క్లాజు.—5 వ క్లాజు విషయమునుబట్టి చూడఁగా ఈ క్లాజుయొక్క మొదటి భాగము అనావశ్యముగా నున్నందున దానిని వదలిపెట్టితిమి.

80 †, [75, 76] వ క్లాజులో [75,76] క్లాజులు చేరియున్నవి. చరాస్తిని దగాగా మఱియొకరిపరము చేయుటయే యీక్లాజు ముఖ్యముగా యోచించుచున్నదని విశదపఱిచితిమి.

81 ‡ [క్రొత్త] వ క్లాజు.—ఇది క్రొత్తది. 79, * 80 † [74, 75, 76]వ క్లాజులనుబట్టి యొక ఉత్తరువు ద్వారా నష్టపడినవాఁడు సివిల్ కోర్టులో నష్టి నివారణకయి దావా చేసికోవచ్చును.

85 ¶ [80] వ క్లాజు.—జప్తు చేయఁబడిన ఆస్తిని విక్రయించుటకై జప్తుదారుని దరఖాస్తుచేరినమీఁద జరుపవలసిన చర్యయయినది, పైకము చెల్లించక తప్పిపోయినవానికి ఆ దరఖాస్తును అంద చేయునట్టి విధమును గుఱించి కాలమునుగుఱించి స్వల్పముగా మార్చఁబడినది. మఱియు అది ప్రకటనచేయు తేదికిని విక్రయించు తేదికిని మధ్య తక్కువ లేకుండ వారము రోజుల అవకాశము ఉండునట్లు నిబంధించుచున్నది.

86 § [81] వ క్లాజు.—జప్తును ఆక్షేపించుటకై వ్యాజ్యెమును దాఖలు చేయుటనుగుఱించి వ్యవసాయదారుని యొక్కయు పైకము చెల్లించక తప్పిపోయిన రయితుయొక్కయు హక్కు సవరణచేయఁబడిన సదరు క్లాజులో అంగీకరింపఁబడియున్నది. మఱియు 79, 94, [74, 88] వ క్లాజులను బట్టి విక్రయమును నిలిపిపెట్టు విషయమును గుఱించి వదలిపెట్టియున్న దానిని సదరు క్లాజు భర్తి చేయుచున్నది.

88, ** [82] వ క్లాజు.—ఇది [82]వ అసలు క్లాజుయొక్క కడపటి భాగము.

89, †† [83] వ క్లాజు.—[2] వ సబ్ క్లాజుయొక్క కడపటి వాక్యము అనావశ్యమని వదలిపెట్టఁబడినది. 68 [63] వ క్లాజులో నిర్ణయింపఁబడిన సంవత్సరములోఁగా జప్తు చేసిన పక్షమందు పంటను జప్తుచేయుకాలమునకు మితము ఏర్పర్చుటకు ఏ నిబంధనయు విధింపఁబడలేదు.

* 89 వ సెక్షన్. † 90 వ సెక్షన్. ‡ 91 వ సెక్షన్. ¶ 92 వ సెక్షన్. § 96 వ సెక్షన్. ** 98 వ సెక్షన్, †† 99 వ సెక్షన్.

92 * [86] వ క్లాజు.—రెండవ విక్రయమున తగిలెడి నష్టమునకుఁగాను సివిల్ కోర్టులో నష్టినివారణ కోరుకొనుటకై పార్టీని స్వేచ్ఛగా వదలిపెట్టునట్లుగా క్లాజు సవరింపఁబడినది. కలెక్టరునెదుట దాఖలయిన దావాలో తప్పిపోయిన కొనుగోలుదారుని వద్దనుండి రాఁబట్టఁబడిన పైకమును వినియోగింపవలసిన పద్ధతిని కూడ చెప్పియున్నాము.

96 † [90] వ క్లాజు.—విక్రయపు పైకమును వినియోగింప వలసినవిషయమయి, అసలు క్లాజులో వివరింపఁబడిన చర్యకు మాఱుగా నార్త్ వెస్ట్ ప్రావిన్సెస్ అక్టుయొక్క 138వ సెక్షనులోని చర్య మిగుల స్పష్టముగాను వివరముగాను ఉండుటచేత దీనినే అనుసరించితిమి. సదరు ఆక్టులో నుండునట్లు విక్రయపుపైకములో రూపాయకు ఒక అణా చొప్పున విక్రియపు కర్చులను నిర్ణయించితిమి. విక్రయము జరిపించు ఆఫీసరు నిర్ణయించునట్లు జప్తుదారుడు తన కర్చులను పుచ్చుకోవలయును. మిగతను బాకీని తీర్చుటకై వినియోగించి మిగిలినపైకమును ఎవరి ఆస్తి జప్తుచేయఁబడినదో ఆమనుష్యునికి ఇచ్చివేయవలయును. జప్తుదారునికి తగిలిన కర్చులను విక్రయము జరిపించు ఆఫీసరు ఒప్పకొనుటను గుఱించి లేక రద్దుచేయుటను గుఱించి కలెక్టరునకు అప్పీలు చేసికొనవచ్చును.

97 ‡ [91] వ క్లాజు.—ఈ క్లాజుయొక్క అసలు మాటలకు మాఱుగా సివిల్ ప్రొసీజర్ కోడులోని 292 వ సెక్షనుయొక్క వాక్యములను ఉంచితిమి.

98 § [92] వ క్లాజు.—నార్త్ వెస్టర్న్ ప్రావిన్సెస్ ఆక్టుయొక్క 147 (1) వ సెక్షనును బంగాళా ఆక్టుయొక్క 137 (2) వ సెక్షనును అనుసరించి [92] వ క్లాజు మరల మసోదా చేయఁబడినది. అందువలన ఎవరి ఆస్తిని భూస్వామి జప్తు చేసెనో అట్టి భూమిఖామందుకు చేరికయిన పాయకారిరయితునకు సంబంధించిన హక్కు, అనఁగా జప్తును తప్పించుటకుగాను అతఁడు చెల్లించిన యే మొత్తమునైనను తన పన్నునుండి మినహాయించుకొను హక్కు, రక్షింపఁబడుటయే కాక, లోపాయకార్ల వరుసలోని యావన్మందికిని అట్టి సంరక్షణ కలుగును.

99 $ [93] వ క్లాజు.—తగాదా కలుగునట్టి విషయములో సివిల్ కోర్టువారి జప్తుకంటె భూస్వామి జప్తుకు ప్రాధాన్యమును చూపెడి యీ

* 102 వ సెక్షన్. † 106 వ సెక్షన్. ‡ 107 వ సెక్షన్. § 108 వ సెక్షన్. $ 109 వ సెక్షన్.

నిబంధన యయినది కొన్ని సంగతులకు మాత్రము చెల్లునట్లు మట్టుపఱుపఁబడి యున్నది. అవి యేవనఁగా వివాదలో నున్న సొత్తు, 5 (1) వ క్లాజు ప్రకారము భూస్వామికి మొదటిచార్జి గల పంటలుగానుండు సంగతులు. ఇతరమైన ఆస్తిని దేనినైనను జప్తు చేసియు అటాచ్మెంటు చేసియు ఉన్నట్టయిన, ఆ విషయము సివిల్ ప్రొసీజర్‌కోడు 272 వ సెక్షనుయొక్క నిబంధనల ప్రకారము తీర్పు కావలయు నని తలఁచెదము. అట్లే యీ క్లాజును సవరించితిమి.

[94] వ క్లాజు.—సాధారణమైన సివిల్ చట్టములో ఒక జామీనుదారునిమీఁద తెచ్చు వ్యాజ్యమునుగుఱించి కావలసినంతవఱకు విధింపఁబడి యుండుటచేత ఈ క్లాజును వదలి పెట్టితిమి.

[97] వ క్లాజును కడపటి అధ్యాయమునకు మార్చి 199 * [172] వ క్లాజులో చేర్చితిమి.

101. † [98] వ క్లాజు.—చరాస్తి విషయమున ఇంతకు పూర్వపు అధ్యాయములో చెప్పియున్న పరిహారము లన్నియు ముగియువఱకును భూస్వామి భూమిపై పోఁగల తనహక్కును నిలిపిపెట్టవలెనను నిబంధనను వదలి పెట్టితిమి. అట్టి ఆస్తినుండి తమ బాకీలను రాఁబట్టు కొనుటలో తఱుచుగా అనేక కష్టము లున్నవనియు, వేఱువేఱైన కుటుంబములు ఒకటిగా నివసించుటచేత వారి ఆస్తిని భేదించి కనుఁగొనుట అశక్య మనియు, భూస్వామి కాదని రుజువుపర్చఁజాలని దావాలు కల్పింపఁబడు ననియు, ఇటువంటివి మఱికొన్ని చిక్కు లున్నవనియు, రయితుయొక్క సొంత సొత్తులమీఁద జరిపించు చర్యకు నష్టములును కర్చులును విశేషముగా నున్నవనియు, భూస్వాముల సంఘమువారు కనుపఱిచిరి. అధీనభూమిమీఁద మొదటిచార్జిని ఈ చట్టము వలన తమకు కలుగఁజేయ నుద్దేశించియున్నదే దానిలాభమును పూర్తిగా చెందనీయక సదరు నిబంధన హానిచేయు ననియు వారుచూపి యున్నారు. ఈ కారణములవలనను, బంగాళాలోను నార్త్‌వెస్ట్ ప్రావిన్సెసులోను భూస్వామి తన్నకు పరిహారము నేదైనను కోరుకొనవచ్చునను విషయమును గ్రహించియు, సదరు నిబంధనను వదలిపెట్టుటకు నిశ్చయించితిమి.

* 215 వ సెక్షన్. † 111 వ సెక్షన్.

102, 103, * [99] వ క్లాజులు.—ప్రత్యక్షముగా భూస్వామివలనఁగాక కలెక్టరుద్వారా విక్రయమునకుఁగాను నోటీసును అంద చేయించవలయు నని తలఁచి సదరు ముఖ్యమైన విషయములో ఈ క్లాజును మార్చితిమి. ఇందువలన నోటీసు అందిన దని అబద్ధపుమాటలు (భూస్వామి) చెప్పకుండ సొమ్ము చెల్లింపకపోయిన రయితుకు కొంతమట్టుకు రక్షకము కలుగును. ఇట్టి మార్పును జరుగుబాటుకు తెచ్చుటకయి, నోటీసుకు నాలుగునకళ్లు కలెక్టరుకు పంపవలయు ననియు, 1864 వ సంవత్సరపు మదరాసు రెవిన్యూ రికవరి ఆక్టు తాలూకు 25.వ సెక్షనుప్రకారము రెవిన్యూ విక్రయపు నోటీసులను అందచేయు విషయములో అమర్పఁబడియుండు విధమునకును షరాలకును అనుగుణముగా నోటీసులను ప్రత్యక్షముగాఁగాని ప్రత్యామ్నాయముగాఁగాని అందించవలెననియు, నిబంధించితిమి. కాని, పైకము చెల్లింపక తప్పిపోయిన వానికి అధీనభూమికి 10 మైళ్లలోఁగా వాసస్థలము లేని పక్షమందు అధీన భూమిలో ప్రసిద్ధమైన భాగమందు ఒక నకలును తగిలించి ప్రత్యామ్నాయముగా నోటీసును అందచేయ్యవలెను అని నిర్ణయించితిమి. నోటీసును అంద చేసిన తేదిని భూస్వామికి తపాలద్వారా తెలుపుటకు ఒక క్రొత్తక్లాజు (103) † లో నిబంధించి యున్నది.

ఇటువంటియొక సవరణకై 68 ‡[63] వ క్లాజులో చెప్పఁబడినకారణముల ననుసరించి, ఈయధ్యాయములో భూస్వామి చర్య జరిగించుటకు కావలసిన కాలమును, బాకీ ఉన్న రెవిన్యూసంవత్సరముయొక్క అంతము నుండి ఒకసంవత్సరము అని మట్టుపఱిచితిమి.

104—114, § [100] వ క్లాజులు.—బాకీకిఁగాను జప్తుచేయఁబడిన చరాస్తి విషయములో దాని విక్రయమున్కై యేర్పడియున్నట్టి విధులనుబట్టి విక్రయమును జరపవలయు నను నిబంధననువదలిపెట్టి [100] వ అసలు క్లాజును మరల మసోదా చేయడమైనది. కలవరపఱుచునట్టియు ఏ విధములోను యుక్తము కానట్టియు అయిన యీ నిబంధనకు మాఱుగా అనుసరించవలసిన చర్యలను వివరించుచు 104 మొదలు 114 § వఱకు క్రొత్తక్లాజులను ఉద్దేశించితిమి. 103 వ క్లాజుప్రకారము తనకు సమాచారము అందిన 45

*112, 113 వ సెక్షన్. † 113 వ సెక్షన్. ‡ 78 వ సెక్షన్. § 114-124 వ సెక్షన్.

రోజులలోగా పైకము చెల్లించుటకు తప్పిపోయినవాఁడు వ్యాజ్యెము దాఖలు చేయని పక్షమునందును, వ్యాజ్యెము దాఖలై అతనిపక్షమున డిక్రీ అయి నప్పుడు డిక్రీ తేదికి 15 రోజులలోఁగాను, భూస్వామి (105వ* క్లాజు) విక్రయ మునకు దరఖాస్తు పెట్టుకొనవలెను. విక్రయము జరిపించుటకై ఒక ఆఫీసరును నియమించుటకు నిబంధనచేయఁబడియున్నది (106 వ క్లాజు) †. అతఁడు ఒక ఉత్తరువుద్వారా (107 వ క్లాజు) ‡ విక్రయమునకై తేదిని స్థిరపఱిచి దానిని ప్రకటింపవలయును. సదరు ప్రకటనయొక్క తేదినుండి విక్రయపు తేది కనీసము 30 రోజులుఉండవలెను. ఆ ప్రకటనలో దావాకు సంబంధించిన యావత్తు విషయములును ఉండవలయును. అధీన భూమియుండు గ్రామములోఁగాని లేక జనులు చేరునట్టి దగ్గఱ ప్రదేశములోఁగాని విక్రయమును వేలము మూలముగా జరుపవలయును. భూస్వామి అనుమతిలేకయే (లాటు) భాగముగాని ఒక రెవిన్యూపాలమునకంటె తక్కువగా నుండఁగూడదు (109, $ 110 § వ క్లాజులు). విక్రయము ఒక పర్యాయమే నిలిపిపెట్టవచ్చును (111 వ §§ క్లాజు). మొదటి లాటువేలములో వేసివేయుటకు పూర్వము రయితు వడ్డీతోను కర్చుతోను బాకీని చెల్లించునెడల, విక్రయమును నిలుపవలయును **(112 వ క్లాజు). విక్రయపు పైకమును చెల్లించుటను గుఱించియు కొనిన వానికి సర్టిఫికేటు ఇచ్చుటను గుఱించియు వానికి స్వాధీనముచేయు విషయమును గుఱించియు సాధారణ నిబంధనలు చేయఁబడినవి (113, 114 వ క్లాజులు). ††

[101] వ క్లాజు.—5 §§§ వ క్లాజును అనుసరించి [101] వ క్లాజును వదలి పెట్టితిమి.

116, *** [103] వ క్లాజును మరల సవరించి వ్రాసి కడపటి రెండు బంతులను 110. వ క్లాజుకు మార్చితిమి.

117 ††† [104] వ క్లాజు.—జప్తు చేయఁబడిన సొత్తుయొక్క విక్రయపు పైకమును వినియోగించుటకు విధింపఁబడిన పద్ధతి ననుసరించి విక్రయము చేయఁగా వచ్చినపైకమును కర్చు పెట్టవలె ననిమాత్రము నిబంధిం

* 115 వ సెక్షన్. † 116 వ సెక్షన్. ‡ 117 వ సెక్షన్. $ 119 వ సెక్షన్. §120 వ సెక్షన్. §§ 121వ సెక్షన్, ** 122 వ సెక్షన్. †† 123, 124వ సెక్షన్. §§§ 5 వ సెక్షన్. *** 126 వ సెక్షన్. ††† 127 వ సెక్షన్.

చుటకు మాఱుగా విశదమైన విధులు ఉండవలయు నని తలంచి బంగాళా టెనెన్సి ఆక్టుతాలూకు 169 వ సెక్షనులో విధింపఁబడినవిధులను కొంచె మెచ్చు తక్కువగా గ్రహించితిమి.

118 * [105 (2)] వ క్లాజు.—112 † వ క్లాజును అనుసరించి అసలుక్లాజుయొక్క మొదటి సబ్ క్లాజు అనావశ్యమై యున్నది. బంగాళా ఆక్టు తాలూకు 171 వ సెక్షనును అనుసరించి రెండవ సబ్ క్లాజును మరల సవరించి, బాధ్యత గల యేమనుష్యుఁడు బాకి చెల్లించివేయునో ఆమనుష్యునికి కలిగెడు హక్కుల విషయముగా అసలు క్లాజులో వదలిపెట్టఁబడిన అంశములను పూర్తి చేసితిమి. చెల్లించినమొత్తము అధీన భూమిపై నూటికి 12 వంతున వడ్డీసహా అప్పుగా ఎంచఁబడు ననియు, సదరు క్లాజునుబట్టి కలిగెడు మొదటి చార్జీలును శిస్తును తప్ప యితరమైన యావత్తు చార్జిలకంటె ప్రాధాన్యత యుండు ననియు సదరు ఆక్టులో నున్నట్లు నిబంధించితిమి.

119 ‡ [106] వ క్లాజు, లోపాయకారి రయితులవరుసలో యావన్మందికి ప్రయోగపడుటకయి 98 § [92] వ క్లాజులో వలె ఒక నిబంధనను చేర్చియున్నాము.

121 $ [108] వ క్లాజు మరల సవరించి వ్రాయఁబడినది. వడ్డీ, కర్చులు, దండగతోసహా బాకీని చెల్లించినమీఁదట విక్రయపు తేదికి 30 రోజులలోఁగా అధీనభూమియొక్క విక్రయమును రద్దుపఱుపవచ్చు నను హక్కును, చెల్లించక తప్పిపోయినరయితు సదరుక్లాజునుబట్టి కలిగియున్నాఁడు. మఱియు అట్టి హక్కు విక్రయముతో నిలిచి పోఁగలిగినట్టి బాధ్యత గలవాని సదరు అధీనభూమిలో కెవనికైనను చెందునట్లు చేసితిమి. భూస్వామికి చేరవలసిన మొత్తమునందు ఏ యే యంశములు చేరవలయునో వానిని కూడ స్పష్టపఱిచితిమి.

122 ¶ వ [క్రొత్త] క్లాజు.—ఇది క్రొత్తది. శిస్తులబాకీలకుఁగాను డిక్రీల అములు జరిపించి చరాస్తిని, స్థిరాస్తిని అటాచ్మెంటు చేసి విక్రయము చేయు విషయమైమాత్రము 6 [6, 7] వ అధ్యాయమునందలి నిబంధనలకు సదరు క్లాజు ప్రయోగపడుచున్నది.

* 128 వ సెక్షన్. † 122 వ సెక్షన్. ‡ 129 వ సెక్షన్. § 108వ సెక్షన్. $ 131 వ సెక్షను. ¶ 132 వ సెక్షన్.

123 * వ [క్రొత్త] క్లాజు.—ఇది క్రొత్తది. ఈ యధ్యాయమును అనుసరించియైనను లేక డిక్రీ అములు జరిపించియైనను బాకీలకుఁగాను అధీనభూమిని విక్రయించుపక్షమందు, అట్టి విక్రయమునకు ఉత్తరువు ఇచ్చుటకు ముందే, చెల్లించక తప్పిపోయినవాఁడు రెండు నెలల కాలమునకు మించకుండ అప్పు తీర్చుటకును, రయితు జామీను ఇచ్చుటకును, కలెక్టరు అవకాశము కల్పించుటకై అధికారము పొంది యుండ వలయు నని అభిప్రాయపడెదము. సదరు కాలమును విధిమూలముగా ఎక్కువచేయునట్టి అధికారము లోకల్ గవర్న్మెంటువారికి నిలిపిపెట్టడ మయినది. సదరు క్లాజు మధ్య పరగణాల టెనెన్సి ఆక్టుతాలూకు 84 (2) వ సెక్షనును అనుసరించియున్నది.

124 † [37] వ క్లాజు.—[37 (2)] వ అసలు క్లాజునకు మాఱుగా ఈక్లాజు ఉన్నది. భూస్వామి భూమిశిస్తును చెల్లించుటను గవర్న్మెంటువారు ఆఁపి యుంచినపుడు, రయితుయొక్క శిస్తును (భూస్వామి) వసూలు చేయకుండ ఆఁపి యుంచవలె నని అసలుక్లాజు నిబంధించుచున్నది. కాటకపు సమయమందును మఱియు నేదైన నొకె విపరీతమైన ఆపద సంభవించునపుడును శ్రమనివారణ చేయుటయే సదరు క్లాజుయొక్క భావము. దేశములో విశేషించి ఆపద సంభవించు సమయమున వ్యవసాయదారుల క్షేమమును కోరి, వారికి శ్రమనివారణ చేయుటకయి అధికారరూపమయిన యొక పద్ధతి నవలంబింపవలయు నని యిండియా గవర్మెంటువారు ఆలోచించియున్న దానిని కొనసాగించుటకై అసలు బిల్లులో పైక్లాజు చేర్పఁబడెను. భూస్వామి చెల్లింపవలసినదై యుండి ఆఁపియుంపఁబడిన పేష్కస్తి దామాషాకు సమానముగ రయితులు తనకుచెల్లించవలసిన శిస్తులో దామాషాను వసూలుచేయకుండ భూస్వామి ఆఁపియుంచవలె నని అసలు క్లాజులో ఏర్పడి యుండెను. జమీందారు చెల్లించవలసిన భూమిశిస్తునకును తత్కాలపు పన్నులకును ప్రత్యక్షమైన సంబంధము కలిగినట్టి యెస్టేట్లు హంగామీ సెటిల్ మెంటులో నున్నపుడు ఆయెస్టేట్ల విషయమందు ఈ విధి వర్తింపవచ్చును. అయినను, ఈ రాజధానిలో, 100 సంపత్సవముల పర్యంతము జమీందార్ల యెస్టేట్లు యావత్తును కార్యతః పర్మనెంటు సెటిల్ మెంటుక్రింద ఉన్నవి గనుక

* 133 వ సెక్షన్. † ఆక్టులో యీ సెక్షన్ వదలి వేయబడినది.

పేష్కస్తి రయితు చెల్లించవలసిన శిస్తుమొత్తములో ఒక స్వల్ప భాగమయి యున్నది. కాఁబట్టి సదరు విధి ననుసరించి జమీందారుని పేష్కస్తిలో నూటికి మిగుల స్వల్పమైన మొత్తమును తగ్గించి ఆఁపి యుంచినను ఆ విధముగనే తన రయితుయొక్క శిస్తును కూడ ఆఁపి యుంచి నట్లయిన వ్యవసాయపు వచ్చుబడిలో అతనికి అత్యధికముగా తగ్గిపోవును. అట్టి గొప్ప నష్టమునకు కారణ మగునట్లు భూమిశిస్తును ఆఁపి యుంచుటకు ఏ జమీందారుఁడును ఒప్పుకొనఁడు. ఈ సందర్భములలో (తాను చెల్లించవలసిన భూమిశిస్తును) ఆఁపి యుంచు విషయమై జమీందారుఁడు గవర్న్మెంటువారికి దరఖాస్తు పెట్టుకొనునని గ్రహించుటకు వీలులేనందున సదరు క్లాజును పూర్తిగా మరల మసోదా చేసితిమి. (1) (5) వ సబ్ క్లాజులను మినహాయించి 1887 వ సంవత్సరపు పంజాబు టెనెన్సి ఆక్టు తాలూకు 30 వ సెక్షనును, నార్త్ వెస్ట్ ప్రావిన్సెస్ ఆక్టు తాలూకు 51 వ సెక్షనును కొంచెము హెచ్చుతక్కువగా అనుసరించి శిస్తును ఆఁపి యుంచుటకును ముజరా యిచ్చుటకును సదరు క్లాజు నిబంధించుచున్నది. చేయఁదలఁచిన శ్రమనివారణ కలిగించుటకై, రయితుయొక్క శిస్తును ఆఁపి యుంచుటకుఁగాని ముజరా యిచ్చుటకుఁగాని రయితునకు హక్కు గవర్న్మెంటువారి కార్యమువలన కలుగవలెను. రయితులకు సదరు క్లాజును అనుసరించి శిస్తు తగ్గింపఁబడునపుడు భూస్వామికి గవర్న్మెంటువారు పేష్కస్తి లేక భూమిశిస్తును తగ్గింపవలయునని 5 వ సబ్ క్లాజులో నిబంధించి భూస్వామియొక్క ప్రతీకారమునకైన హక్కును అంగీకరించుచున్నాము. సదరు తగ్గింపు 1884 వ సంవత్సరపు మదరాసు లోకల్ బోర్డ్సు ఆక్టులో లెక్కింపఁబడినట్లు తగ్గింపబడిన శిస్తు, ఎస్టేటుభూమియొక్క సంవత్సరపు పన్నుకిమ్మతుకు ఎంతదామాషాగా నున్నదో అంత దామాషాగానే తగ్గింపఁబడిన పేష్కస్తి యయినను లేక భూమిశిస్తు అయినను భూస్వామియొక్క యావత్తు పేష్కస్తికి లేక భూమిశిస్తుకు ఉండవలయును. సదరు ఆక్టుయొక్క కార్యములకొఱకు ఎస్టేటులోని భూములయొక్క వాస్తవమైన పన్ను కిమ్మతులను మదింపు వేయుటకయి ఈ యాక్టు నిబంధన చేయుచున్నది.

నీళ్లుపాఱుచుండిన అధీనభూమికి పాఱుదల మూలాధారము తప్పిపోయినపుడు భూస్వామి శిస్తులను ముజరా యియ్యడము ఎస్టేటులో స్థాపిత

మైన ఆచారముగా నున్నపుడు (5 వ) సబ్ క్లాజునుబట్టి భూస్వామి చేయఁ గలిగిన యేవిధమైన దావాను కడపటి 7 వ సబ్ క్లాజు విఘ్నము చేయు చున్నది.

[8 వ అధ్యాయము.] 7 వ అధ్యాయము.

(ఇరిగేషన్ వొర్కులను) నీటిపాఱుదల పనులను మరమ్మతు చేయుట.

125, 126, 127 * [109, 110, 111] వ క్లాజులు.—భూస్వామి మరమ్మత్తుచేసి కాపాడుచుండుటకు బద్ధుఁడై యుండు (వొర్కు) పని విషయములో నీటిపాఱుదల (వొర్కుకు) పనికి మరమ్మతుచేయవలసిన పనిని ఈ యధ్యాయము ననుసరించియే జరిగించవలయు నని స్పష్టపఱుచుటకుఁగాను ఈ క్లాజులలో ముఖ్యమైన సవరణలు చేయఁబడినవి. భూస్వామి ఆలాగు జరిగించుటకు బద్ధుఁడగునా కాఁడా అను అంశము [127 † (111) వ క్లాజు] డిస్ట్రిక్టు కలెక్టరునెదుట విచారింపఁబడవలసినది అని యొక స్పష్టమైన మున్ముందటి సారాంశముగా చేసి యున్నాము. కలెక్టరు ఈ యంశమున తృప్తిచెంది, మరమ్మత్తు చేయనిపక్షమందు ఫిర్యాదుచేయు రయితుల భూములయొక్క నీటిపాఱుదలకు విశేషించి భంగము కలుగు ననియు, ఇంకను — క్రొత్తగా నుండునది యేది యన—వొర్కునందు కనఁబడు బలహీనస్థితి రయితుల యొక్క అక్రమ కార్యములచేతఁగాని కుడి మరమ్మత్తు జరిపించుటకు ఉపేక్ష చేసినందువలనఁగాని కలుగలేదనియు, కలెక్టరునకు ఋజువైనచో, అప్పటికి భూస్వామిమీఁద ఉత్తరువు జారీచేయఁబడును. ఈ క్లాజులయొక్క అసలు నిబంధనలపై కలిగిన ముఖ్యమైన యాక్షేపణలను పై రక్షకములు తొలఁగించి వేయు నని తలఁచెదము.

128 ‡ [112] వ క్లాజు.—కొంత గవర్న్మెంటువారికిని కొంత యెస్టేటునకును సంబంధించిన వొర్కును మరమ్మతు చేయుటకు తగిన కర్చులను పంచిపెట్టుటనుగుఱించి యీ క్లాజు తెలుపుచున్నది. ప్రత్యేకమైన చార్జి లేకుండ వొర్కునుండి నీటిపాఱుదల చేసికొనుటకు అర్హమైన యెస్టేటు యొక్క విస్తీర్ణము ననుసరించి సదరు ఎస్టేటువారు అచ్చుకొనవలసిన పైకము, అంచనా వేయఁబడునని విశదపఱిచితిమి.

---

* 135, 136, 137 వ సెక్షన్. † 137 వ సెక్షన్. ‡ 138 వ సెక్షన్.

129, 130, 131 * [113, 114, 115] వ క్లాజులు. — భూస్వామి మరమ్మతు చేయుటకు నిరాకరించినట్టి లేక ఉపేక్షచేసినట్టి యే వొర్కును బాగుచేయించుటకయి సమ్మతించు రయితులకు 127 † [111] వ క్లాజును అనుసరించి కలెక్టరు అధికార మిచ్చెనో ఆవొర్కును మరమ్మతు చేయుటకు తగిలిన కర్చులను రాఁబట్టుకొనుటకైన నిబంధనలు గల యీ క్లాజుల యొక్క (స్కీము) పద్ధతినికొంత మార్చితిమి. కర్చులను రాఁబట్టుటకై యొక యుత్తరువును పొందుటకు రయితులు కలెక్టరునకు తర్వాత దరఖాస్తు పెట్టుకొనునపుడు, వొర్కునకు లోఁబడిన భూమిని పెట్టుకొన్న రయితులందఱి యొద్దనుండి సదరు కర్చులు రాఁబట్టవలె నని మాత్రము బిల్లులో ముందుండినట్లు 129 ‡ [113] వ క్లాజునందు నిర్ణయింపఁబడి యున్నది. రేటుప్రకారము దానిని పంచి పెట్టడము కలెక్టరు పని. అయినను, తాను కర్చులు చెల్లించుటకు భూస్వామికి మొదట అవకాశము ఇయ్యవలయు నని మేము నిబంధించితిమి. భూస్వామి మరమ్మతునకు తగిలిన అధికమైన కర్చులను గుఱించిగాని లేక మరమ్మతు జబ్బుగా నుండుటను గుఱించిగాని ఆక్షేపించిన పక్షమున సదరు ఆక్షేపణలు విచారింపఁబడి తీర్పు చేయఁబడును. భూస్వామికి ఇట్టి యవకాశమును కల్పించుట న్యాయముగా నున్నది. ఏల యనఁగా, 131 § [115] వ క్లాజులో నిర్దిష్ట ప్రకారము రయితుల శిస్తులనుండి చేయఁబడు వజాల మూలముగా తుదకు భూస్వామిమీఁద ఫూచి యేర్పడుచున్నది. చెల్లింపఁబడక నిలిచిన మొత్తములమీఁద నూటికి ఆఱువంతున వడ్డి కట్టవలయు నని నిబంధించితిమి.

131 § [115] వ క్లాజు.—నీటిపాఱుదల కానందులకు రెకార్డు చేయఁబడిన రేటు దొరకనపుడు, నీటిపాఱుదల యగుటకు తగిలెడి రేటునకును, కానందునకు తగిలెడి రేటునకును, భేదమును నిర్ణయించుటను గుఱించి విధియేమియు చేయఁబడనందువలన అసలు క్లాజునందు లోపముండెను. గ్రామములోఁగాని, సమీపమందుండు గ్రామములలోఁగాని సమానమైన విధమును అనుకూల్యములును గల మెట్టభూములపై నిర్ణయింపఁబడిన రేట్లను అను

---

* 139, 140, 141 వ సెక్షన్లు. † 137 వ సెక్షన్. ‡ 139 వ సెక్షన్.
§ 141 వ సెక్షన్.

సరించి కలెక్టరు సదరు రేటును నిర్ణయింప వలయునని యీ సంగతిలో నిబంధించితిమి.

[9 వ అధ్యాయము.] 8 వ అధ్యాయము.

న్యాయవిరుద్ధమైన సెస్సులు.

133, * 134 † [117] వ క్లాజులు.—అసలు క్లాజును ఈ రెండు క్లాజులుగా సవరించి చేసితిమి. బంగాళా ఆక్టు తాలూకు 75 వ సెక్షనులో నుండు పరిభాషను 134 వ క్లాజులో విశేషముగా అనుసరించితిమి. మఱియు రయితును అన్యాయముగా నిర్బంధించి పైకము తీసికొనిన భూస్వామియొద్దనుండి రాఁబట్టు కొనవలసిన జుల్మానా విషయములో మార్పు కలిగించితిమి. ఆలాగు అన్యాయముగా నిర్బంధించి వసూలు చేయఁబడిన మొత్తమునకు పదిరెట్లకు మించనట్టి మొత్తమునకు మాఱుగా, 100 రూపాయలకు మించనట్టి యొక నిర్ణయమైన మొత్తముగాను, లేక సదరు అన్యాయపు నిర్బంధమువలన తీసికొనఁబడిన మొత్తముగాని విలువగాని రెట్టించఁగా అది 100 రూపాయలకు మించినప్పుడు సదరు మొత్తముయొక్క లేక విలువయొక్క రెట్టింతలకు ఎక్కువకాని మొత్తముగాను, మార్చితిమి. జుల్మానా విషయములో ఒక నిర్ణయమైన మొత్తమును ఏర్పఱిచితిమి. ఏలయనఁగా, అన్యాయమైన నిర్బంధనల వలన తీసికొనఁబడిన పైకమును ధనరూపముగా అంచెనా వేయుటకు అనేకవిషయములలో వీలులేకయును లేక సాధ్యము కాకయును ఉన్నది. మఱియును ఇట్లు అన్యాయముగా తీసికొను మొత్తములు ఎంత సంకటమును గలిగించినను రయితులు సాధారణముగా తమ భూస్వామిని ఎదిరించుటకు ఇష్టమును సామర్థ్యమును లేనివారుగా నున్నారు. విడివిడిసంగతులలో సదరు క్లాజులో ముందున్నట్లు విధింపఁబడిన జుల్మానా భూస్వామి చెల్లించుటకు సాధారణముగా మిగుల స్వల్పమైన మొత్తముగా నుండును గనుక అది భూస్వామిని అఁపఁజాలదు. ఆ జుల్మానా బంగాళా ఆక్టులో 200 రూపాయలుగాను, పంజాబు, మధ్య పరగణాలలో 500 రూపాయలుగాను ఉన్నది.

---

* 143 వ సెక్షన్. † 144 వ సెక్షన్.

("శిస్తు" యొక్క నిర్వచనము) గల 3 (16) * వ క్లాజులో 133, † 134 ‡ [117] వ క్లాజులను, ఏ క్లాజుల కార్యములకయి "శిస్తు" అనుదానిలో, అసలు శిస్తు కాకుండ చట్టమును అనుసరించియు లేక చట్టపు బలిమి గల వాడుకను అనుసరించియు చెల్లింపవలసిన లోకల్ పన్నులు, సెస్సులు, రుసుములు చేరియున్నవో ఆ క్లాజులతోఁగూడ చేర్చితిమి.

[11 వ అధ్యాయము].

వదలుకొనుటను గుఱించిన రెండు క్లాజులను అధీనభూములయొక్క ఉపభాగములకు సంబంధించిన క్లాజులతో చేర్చుటకు నిలిపి, (ఇజెక్టుమెంటు) వెడలఁగొట్టు విషయమైన నిబంధనలతో తర్వాతి అధ్యాయములో (10 వ అధ్యాయము) ప్రత్యేకముగా ఉంచి యున్నాము.

[12 వ అధ్యాయము.] 9 వ అధ్యాయము.

అధీన భూములను ఉపభాగములుగా చేయుటయు, ట్రాన్స్ఫరు చేయుటయు.

135 § [121] వ క్లాజు.—రయితుయొక్క అనుభవపు హక్కును ట్రాన్స్ఫరు కాఁగల విషయమై 9 $ [16] వ క్లాజులో చెప్పియుండు దాని అనుసరించి యీ క్లాజులో మార్పు చేయడమైనది. అధీన భూమిని తోడి భాగస్థులు పంచుకొనుటకయి ప్రత్యేకముగా నిబంధనలు చేసియున్నాము. భూస్వాముల సంఘముయొక్క సలహాను అవలంబించి, ట్రాన్స్ఫరు విషయములో భూస్వామియైనను లేక అతని అనుమతిని పొందియైనను క్రొత్త విభాగములకు శిస్తును పంచిపెట్టవలెనని నిబంధించి యున్నాము. మఱియు సదరు పంచుటలో కలహమైనను ఆలస్యమైనను జరిగినయెడల కలెక్టరే విభాగము చేయవలయు ననియు (2 వ సబ్ క్లాజు) నిబంధించితిమి. రెవిన్యూ పొలములు తఱుచుగా మిక్కిలి విస్తీర్ణమయి యుండుటచేత మెట్టభూమి 5 ఎకరాలకంటెను, మాగాణి భూమి ఒక ఎకరాకంటెను, తక్కువకాని ఉపభాగమును అంగీకరించవలయు ననియు (1) వ సబ్ క్లాజులో నిబంధించితిమి. సదరు వ్యవహారమునకు సంబంధించిన పార్టీలు ఉపభాగముల విషయమై ప్రత్యేకమైన యొడంబడిక చేయుమని భూస్వామిని ఉమ్మడిగా అడిగిననే

---

* 3 (16) వ సెక్షన్. † 143 వ సెక్షన్. ‡ 144 వ సెక్షన్. § 145 వ సెక్షన్. $ 10 వ సెక్షన్.

తప్ప అతఁడు అట్లు చేయుటకు బద్ధుఁడు కాఁడని 136 * వ క్లాజుయొక్క (2) వ సబ్ క్లాజులో ఇప్పుడు స్పష్టముగా చెప్పఁబడియున్నది. మఱియు నోటీసు ఇయ్యబడిన సంవత్సరమునకు మఱుసటి రెవిన్యూ సంవత్సరమునుండి ట్రాన్స్ఫరయినభాగముల పట్టాలు అమలులోనికివచ్చు నని తెలిపెడి సంగతికూడ సదరు క్లాజులో చేర్పఁబడియున్నది.

136, * 137 † [122] వ క్లాజులు.—(122) వ అసలు క్లాజు రెండు క్లాజులుగా విభజింపఁబడినది. విక్రయము, దానము, సెటిల్మెంటు, అను వానికి మరణశాసన పూర్వక దానమును, పరివర్తనమును చేర్చుచు, రయితు చేసిన యావత్తు ట్రాన్స్ఫర్లు చేయునట్లుగాను, మఱియు డిక్రీ మూలముగా జరిగింపఁబడిన విక్రయములను విక్రయపు సర్టిఫికేటు హాజరుపఱిచి తెలుపు లాగున సివిల్ కోర్టువారి యుత్తరువు మేరకు జరిగింపఁబడిన ట్రాన్స్ఫర్లను సదరు ఉత్తరువు నకలుద్వారా భూస్వామికి తెలియచేయవలె నని నిబంధించుటకును, [122] వ క్లాజు సవరణ చేయఁబడినది. అధీన భూములు అత్యధికముగా హెచ్చి పోకుండుటను గుఱించి యుండు 135 ‡ [121] వ క్లాజులో విధింపఁబడిన షరతులను పెట్టిపెట్టియే అట్టి ట్రాన్స్ఫర్లను సదరు క్లాజులోని నిబంధనలకు లోఁబర్చితిమి. భూస్వాముల సంఘమువారి సలహాను అనుసరించి మొదటి వాక్యములో "వారిద్దఱిలో నొకఁడైనను" అను మాటలను వదలి పెట్టితిమి. ట్రాన్స్ఫరు విషయమైన పార్టీలలో ఒకని విజ్ఞాపన ప్రకారము ప్రవర్తించుట క్షేమము కాదు; పార్టీలు నోటీసు ఇచ్చువఱకును ట్రాన్స్ఫరు చేయువాఁడయినను, తోడి భాగస్థుఁడైనను, భూస్వామికి శిస్తు చెల్లించుటకు లోఁబడవలెనని నిబంధించి ఆ ప్రకారమే (122 వ) క్లాజులోని (4 వ) సబ్ క్లాజును వదలిపెట్టితిమి. ట్రాన్స్ఫరు చేయించుకొనినవాఁడని పొరపాటుగా ఎవనిపై గాని భూస్వామి దావా తెచ్చినయెడల, పొరపాటుయొక్క ఫలముగా మాఱునష్టికై వచ్చెడు వ్యాజ్యమునుండి ఆ భూస్వామి తప్పించుటకు ఈ సబ్ క్లాజులోని నిబంధనలు సహాయపడ వని చూపఁబడి యున్నది.

138 § (123) వ. క్లాజు.—ఇందు ఆస్తిని భాగించుకొను తోడి భాగస్థుల విషయమైన నిబంధన చేర్పఁబడియున్నది.

* 146 వ సెక్షన్. † 147 వ సెక్షన్. ‡ 145 వ సెక్షన్. § 148 వ సెక్షన్.

[11 వ అధ్యాయమును, 12 వ అధ్యాయములో 124 నుండి 126 వఱకుండు క్లాజులును.]

10 వ అధ్యాయము.

వదలుకొనుటయును, (ఇజెక్టుమెంటు) వెడలఁగొట్టుటయును.

139 *[119] వ క్లాజు.—రయితు ఉంచుకొనిన భాగము క్రొత్త అధీనభూమిగా ఉండవలెననియు, సదరు భూమికి, వదలుకొను నోటీసు ఇచ్చెడి సంవత్సరమునకు వెంబడి వచ్చు రెవిన్యూ సంవత్సరమునకు ఒక క్రొత్త పట్టాయును, ముచ్చలికాయును పరివర్తనము కావలయు ననియు ఈ క్లాజులో తెలిపియున్నాము. గనుక క్రొత్త అధీనభూమిపై క్రమమైన శిస్తు పంపకమును నిర్ణయించుటకు భూస్వామికి వీలు కలుగును. నష్టి కట్టి యిచ్చుటకు భూస్వామి కలెక్టరునొద్ద దావా తేవచ్చు నని ఉదాహరించి రెండవ సబ్ క్లాజులో నిబంధించి యున్నాము.

140 † [120] వ క్లాజు.—భూస్వామికి అప్పగింత నోటీసు ఇచ్చు విషయమై తహసీల్దారుకు దరఖాస్తు పెట్టుకొనుటకు రయితుకు ఏప్రిలు నెల 15వ తేదివఱకు వ్యవధి యిచ్చుటకై ఈక్లాజును కొంచెము మార్చితిమి. 139* [119] వ క్లాజులో నిర్ణయింపఁబడిన ఆఖరు రోజువఱకును తాను అంగీకరించక పోవడమును తెలుపకుండ భూస్వామి ఆలస్యము చేయవచ్చును గనుక రయితుకు ఇంకను కొంతకాలము కావలసి యుండును.

141 ‡, 142 §, 143 $ [124, 125, 126] వ క్లాజులు.—అక్రమ ప్రవేశము చేయువానిని వెడలఁగొట్టుటకైనట్టి నిబంధనలను, తక్కిన నిబంధనలనుండి వేఱుచేయుటకై, వెడలఁగొట్టు విషయమైయుండు అసలు క్లాజులను మరల సవరించి వ్రాసితిమి. సదరు క్లాజులు ఈ క్లాజుల కొడపట చేర్పఁబడి యున్నవి.

అధీన భూమిలో లోహాదులను త్రవ్వి యెత్తినను, రాళ్లు త్రవ్వియెత్తినను సదరు భూమియొక్క వ్యవసాయసంబంధమైన మూల్యము ముఖ్యముగా క్షీణించును గనుక అట్లు త్రవ్వియెత్తువిషయము, (ఇ) అను (సబ్ హెడ్డు) ఉపశీర్షిక యందు కార్యతః చేర్పఁబడి యున్నందున [124] వ క్లాజు

* 149 వ సెక్షన్. † 150 వ సెక్షన్. ‡ 151 వ సెక్షన్. § 152 వ సెక్షన్. $ 153 వ సెక్షన్.

నుండి (I) (b) సబ్ క్లాజును వదలిపెట్టితిమి. సాధారణముగా భూస్వాములును అట్లు వదలిపెట్టుటను ఇష్టపడుదు రని గ్రహించుచున్నాము.

142 * [125] వ క్లాజు.—భూమిని దుర్వినియోగము చేసిన రయితు విషయములో వానిని వెడలఁగొట్టుట తప్ప వేఱె కార్యము [126] వ అసలు క్లాజులో లేదు. ఇది అనావశ్యముగా క్రూరముగా నున్నదని తలచెదము. మఱియు కొంతగడువులోపల నష్టమును చక్కపెట్టగలిగినయెడల చక్కపెట్టుటకును, లేక తగుమైన ప్రతీకారము కల్పింపఁగలిగినయెడల ధనరూపముగా ప్రతీకారము ఇచ్చుటకును రయితునకు అవకాశము కల్పించుటకై కలెక్టరునకు అధికారము ఇయ్యవలె నని తలఁచి ఆప్రకారమే నిబంధన చేసియున్నాము. నార్త్ వెస్టర్న ప్రావిన్సెస్ ఆక్టుయొక్క 65 వ సెక్షనులోను, బంగాళా ఆక్టుయొక్క 155 వ సెక్షనులోను అట్టి లాభము చూపఁబడి యున్నది.

బాధ్యతలేకుండ భూమిని ఆక్రమించువానిని లేక అక్రమముగా అక్రమించువానిని వెడలఁగొట్టుటకు నిర్ణయించిన 143 † [124 (2)] వ క్లాజుకు, భూమి ఒక రయితుయొక్క అనుభవమునందున్నయెడల ఏమి శిస్తు చెల్లించవలసి యుండునో ఆ శిస్తును భూస్వామి రాఁబట్టుకొనుటకై సాధ్యమగునట్లుగా ఒక నిబంధనను రెండవ సబ్ క్లాజుగా చేర్చియున్నాము.

[13 వ అధ్యాయము.] 11 వ అధ్యాయము.

సర్వే, హక్కుల రెకార్డు, శిస్తుల సెటిల్మెంటును.

144 ‡, [131] వ క్లాజు.—(జాయింటు) ఉమ్మడి భూస్వాములు ఉన్న పక్షమున, సదరు జాయింటు భూస్వాములతో ఒకరైనను లేక యెక్కువమందయినను సర్వేకును హక్కుల రెకార్డుకును దరఖాస్తు పెట్టుకొనుటకు సాధ్యమగునట్లు చేసితిమి. జాయింటు భూస్వాములలో కొందఱు సదరు దరఖాస్తులో చేరుటకు ఉద్యుక్తులు కాకపోయినప్పటికిని లేక ఉపేక్ష చేసినప్పటికిని ఒక జాయింటు భూస్వామి సర్వేవంటియు హక్కుల రెకార్డువంటియు లాభకరమైన కార్యమునకయి దరఖాస్తు పెట్టుకొనుటకు అవకాశ మిచ్చుట న్యాయ

* 152 వ సెక్షను. † 153 వ సెక్షను. ‡ 164 వ సెక్షను.

మని కనుపడుచున్నది. యావన్మంది తోడి భాగస్థుల సమ్మతిని పొందువిషయములో కొన్ని సమయములలో మిక్కిలి కష్టము సంభవించుచున్నది. అట్టి దరఖాస్తును అంగీకరించుటకును లేక నిరాకరించుటకును గవర్న్మెంటు వారికి ఎపుడును అవకాశము కలదు. 160 * [141] వ క్లాజు ననుసరించి సదరు కార్యములకు తగిలిన కర్చులను పంచిపెట్టుటయందు కూడ గవర్న్మెంటువారు తమకు పూర్తిగా యుక్తమని యుక్తాయుక్తవివేచనతో ఇచ్ఛా తోఁచునట్లుగా ప్రవర్తింపనగును. 133 † వ అసలు క్లాజుయొక్క నిబంధనలు (1) (a) సబ్ క్లాజులో ఇమిడియున్నవి గనుక సదరు క్లాజును వదలిపెట్టితిమి. (b), (d) సబ్ క్లాజుల నిబంధనలను ఒకే సబ్ క్లాజులో ఉంచితిమి.

(3) వ సబ్ క్లాజులో నీటిపాఱుదల విషయమయిన హక్కులకుఁ గల సాధారణ సూచనను, మిక్కిలి వివరించివ్రాసిన భాషలో మరల వ్రాసి అందులో (a) వ్యవసాయకార్యములకు రయితులు నీళ్లు ఉపయోగించుకొను విషయములోను, (b) నీటి పాఱుదల వొర్కులకు మరమ్మతుచేసి కాపాడుచుండు విషయములలోను, రయితుయొక్కయు భూస్వామియొక్కయు హక్కులను బాధ్యతలను గుఱించి రెకార్డు ఉండవలయు నని మార్చి ఉంచితిమి.

145 ‡[132] వ క్లాజు.—"కొన్ని లేక యావత్తు వివరములను" అను మాటలను ఉపయోగించుటచేత, ఏయే వివరములను రెకార్డు చేయవలయునో ఆవిషయమునందు లోకల్ గవర్న్మెంటువారు తమకు యుక్తమని తోఁచునట్లుగా జరుపుటకు అధికారమిచ్చియున్నాము,

భూమి సాగుబడిలో ఉండఁగా రయితు లేని పక్షమున, (b) సబ్ హెడ్డులో అనుభవదారుని పేరు నమూదు చేయవలయును.

ఈ క్రింది సబ్ క్లాజులు క్రొత్తవి.—(d) సబ్ క్లాజులో భూమికి నీటి పాఱుదల అగుచున్నదా లేదా లేక సదరు భూమి "తోఁట" ప్రదేశమయినదా అనుటనుగురించి; (e) సబ్ క్లాజు, శిస్తు, నిర్ణయమయిన శిస్తా అనుటనుగుఱించి (h) సబ్ క్లాజు, హెచ్చుచుండునట్టి శిస్తు వివరములను గుఱించి; (j) సబ్ క్లాజు, నీటి పాఱుదల హక్కులను గుఱించి;—తక్కిన సబ్ క్లాజులలోని సవరణలు స్పష్టముగా వివరింపఁబడియున్నవి.

* 180 వ సెక్షను. † 143 వ సెక్షను. ‡ 165 వ సెక్షను.

146 * [134] వ క్లాజు.—మొదటి రెకార్డుయొక్క మసోదాను ప్రకటించుకాలము గవర్న్మెంటువారి విధులప్రకారము నిర్ణయింపఁబడవలె నని వదలి పెట్టితిమి. ఒకే పర్యాయము యావత్తు విస్తీర్ణమునకును రెకార్డు ప్రకటించుట అనావశ్యమని విశదపఱుచుటకు (3) వ సబ్ క్లాజును చేర్చితిమి.

147 † [135] వ క్లాజు.—హక్కుల రెకార్డు క్రమముగా తయారు చేయఁబడిన దని మిగుల సులభముగా రుజువుపఱుచుటకు వీలు ఉన్నందువలన, సదరు హక్కుల రెకార్డు అధికమైన ప్రామాణికమైనదిగాను విస్తారముగా ప్రయోజనకరముగాను ఉండవలయు నను తలంపుతో ఈక్లాజును మరల సవరించి వ్రాసితిమి.

148—155 ‡ [136], [138] వ క్లాజులు.—ఈ యధ్యాయముయొక్క యీభాగము అంతయును సవరించి విస్తరించి వ్రాసితిమి. మాకు సూచింపబడినట్టి బిల్లులో, శిస్తుల ఫయిసలాయితీకి సంబంధించిన [136], [138] రెండు క్లాజులు మాత్రము ఉండెను. శిస్తుయొక్క రేట్లను క్రమపఱుచుటకయి లేక నిశ్చయించుటకయి సదరు బిల్లులో నున్నట్టి యితర నిబంధనల ననుసరించి యుక్త మగునట్టియు న్యాయ్య మగునట్టియు శిస్తును నిర్ణయింపవలయు నని సదరు క్లాజుల నిబంధనలలో ఆజ్ఞాపింపఁబడి యున్నది. తర్వాత (సెట్లింగ్) నిర్ణయించు ఆఫిసరు తీర్పులమీఁద చేయఁబడు అప్పీళ్లను విచారించుటకు గవర్న్మెంటువారు స్పెషల్ కలెక్టర్లను నియమింపవలయుననియు ([138] వ క్లాజు) నిబంధన చేయఁబడియున్నది. శిస్తును నిర్ణయించుటలోను, సెటిల్మెంటు రెకార్డును తయారుచేసి దానిని హక్కుల రెకార్డులో చేర్చుటలోను రెవిన్యూ ఆఫిసరుకు ఇచ్చునట్టి సలహాల విషయముగాను, సెటిల్మెంటు రెకార్డులోని నమూదులమీఁద చేయఁబడిన యాక్షేపణలను అప్పీళ్లను విచారించుటయందు వివరమైనచర్యను నిర్ణయింపని విషయముగాను, సదరు నిబంధనలలో లోపములు ఉన్నవని తలంచెదము.

ఈనిబంధనలను అనుసరించి శిస్తుయొక్క (సెటిల్మెంటును) నిర్ణయమును పొందుటకు ఒంటరి రయితునకు వీలులేదని [136] వ క్లాజులో ఒక

* 166 వ సెక్షన్. † 167 వ సెక్షన్. ‡ 168 లగాయతు 176 వఱకు సెక్షన్లు.

ముఖ్యమైన మార్పును చేసితిమి. గ్రామములో నుండు అధీనభూమియొక్క మొత్తపు విస్తీర్ణములో పాతికకు తక్కువ కానట్టి భాగము గలవారే దరఖాస్తు పెట్టుకొనవలయు నని ఉద్దేశించుచున్నాము. జెనరల్ సెటిల్మెంటు యొక్క అనుకూల్యము, సదరు ప్రదేశపు సామాన్యమయిన రేట్లను నిర్ణయించు సెటిల్మెంటు ఆఫిసరుకుఁ గల అనుభవమును, జ్ఞానమునుబట్టి యుండును. ఒంటరి రయితు విషయములో పట్టానుబట్టి దానితో సమానముగ శిస్తును నిర్ణయింపవచ్చును.

శిస్తును నిశ్చయించు విషయమందును లేక యుక్త మగునట్టియు న్యాయ్య మగునట్టియు రేటును నిర్ణయించు విషయమందును, 1898 వ సంవత్సరమున సవరింపఁబడినట్టి బంగాళా ఆక్టు III వి అనుసరించిన 1885 వ సంవత్సరపు బంగాళా ఆక్టు తాలూకు 105 వ సెక్షనులోని సమాన మైన క్లాజులను గ్రహించి, [136] వ క్లాజునకు క్రొత్తగా (3), (4) సబ్ క్లాజులను చేర్చియున్నాము. ఈ సబ్ క్లాజులవలన రెవిన్యూ ఆఫిసరు పార్టీలకు రాజీచేయుటకును, వారి యాలోచనకై యుక్తమైన రేట్లను చెప్పుటకును వీలు కలుగుచున్నది.

బంగాళా ఆక్టుతాలూకు 104 E మొదలు 104 J వఱకుఁ గల సెక్షన్లలోని నిబంధనలను కొంత సంగ్రహించియు కొంతసరిపఱిచియు ఈ క్రింది క్రొత్తక్లాజులు (149-155 క్లాజులు) * ఏర్పఱిచితిమి. ఈ క్లాజులు (149)† సెటిల్మెంటు రెకార్డులోని నమూదులమీఁద చేయఁబడిన యాక్షేపణలను విచారించుటకును; (150) ‡ ఈ రెకార్డును హక్కుల రెకార్డుతో దృఢపఱిచి ఐక్యపఱిచి మరల ప్రకటించుటకును;(151) § ఆక్షేపణలను గుఱించి రెవిన్యూ ఆఫిసరు చేసిన తీర్పులవిషయమై పైవిచారణ కర్తలగు రెవిన్యూ అధికారులకు అప్పీలు చేసికొనుటకును, సంబంధించిన చర్యాకార్యములకు నిబంధించుచున్నవి. రెవిన్యూబోర్డువారు పునర్విమర్శచేయుటకు విశేషాధికారము నిచ్చియున్నాము (152) ¶.

* 169 లగాయతు 176 వరకు సెక్షన్లు. † 169 వ సెక్షన్. ‡ 170 వ సెక్షన్. § 171 వ సెక్షన్. ¶ 172వ సెక్షన్.

153 * [క్రొత్త] వ క్లాజు.—భూస్వామికిని రయితునకుఁ గల సంబంధము చెల్లదనియు-భూమికి శిస్తు చెల్లింపవలయు ననియు-శిస్తు మినహాయించియో లేక అనుకూలమైన యొడంబడికల ననుసరించియో సదరు భూమి పెట్టుకోఁబడుచున్నదనియు,-భూమికి నీరు పాఱుచున్నది యనియు లేక పాఱుదల లేదనియు-మొదలయిన కొన్ని యుదాహరింపఁబడిన కారణములనుబట్టి రెకార్డులోని యొక నమూదువలన అన్యాయము పొందిన మనుష్యుఁడు సివిల్ కోర్టులో వ్యాజ్యెము దాఖలుచేయు హక్కును ఈ క్లాజు మూలముగ నిలిపిపెట్టియున్నాము. ఈ యధ్యాయములో సామాన్యమైన సిద్ధాంత మేమనఁగా శిస్తు రేట్లకు సంబంధించిన అంశములను రెవిన్యూ అధికారులు తీర్పుచేయునట్లుగాను, తక్కిన విషయము లన్నియు సివిల్ కోర్టులో పరిష్కారము కావలసినట్లుగాను ఏర్పడియున్నది,

154 † [క్రొత్త] వ క్లాజు—హక్కుల రెకార్డును సెటిల్మెంటు రెకార్డుతో కూడ మరల ముద్రించిన తర్వాత అప్పీలుమీఁదఁగాని పునర్విమర్శనముమీఁదఁగాని చేయఁబడిన తీర్పులను రెకార్డులో నమూదుపఱిచి సదరు రెకార్డుయొక్క భాగముగా గ్రహింపవలయు నని యీ క్లాజులో నిబంధన చేయఁబడియున్నది.

155 ‡ [క్రొత్త]క్లాజు.—మీఁద వివరింపఁబడినట్లు, అప్పీలుయొక్కయు వ్యాజ్యెముయొక్కయు హక్కునకు లోనై, నిర్ణయింపఁబడిన శిస్తు నమూదయినపుడు అది స్థాపితమై యుండును అని ఈ క్లాజులో నిబంధింపఁబడియున్నది.

157 $ [137] వ క్లాజు.—శిస్తులయొక్క జెనరల్ సెటిల్ మెంటును తయారుచేయుటకు లోకల్ గవర్న్మెంటువారు ఆజ్ఞాపించునట్టి ముఖ్యమైన విషయములలో ముందుండు క్లాజుల నిబంధనలను ప్రయోగింపవలయు నని చేసితిమి.

158 § [140] వ క్లాజు.—దీనిని మరల మసోదా చేసితిమి.

159 ** [క్రొత్త] ప క్లాజు.—ఇది క్రొత్తది. బంగాళా ఆక్టుతాలూకు 111 A సెక్షనునుండి యెత్తుకోఁబడినది. హక్కుల రెకార్డును తయారుచేయుటను గుఱించి జారీచేయఁబడిన యుత్తరువులను సివిల్ కోర్టు వారు ఆక్షేపించుటకును, 148 * మొదలు 151* వఱకుండు క్లాజులప్రకారము నిర్ణయింపఁబడిన శిస్తు రెకార్డులో నమూదు, చేసినదాని దిద్దుటకుఁగాను వ్యాజ్యెమును పట్టుటకును ఈ క్లాజులవలన నిషేధము కలిగినది. నమూదువలన హాని కలిగి స్వాధీనమందుండెడి యే హక్కునైనను నిర్ధారణ చేయుటకై స్పెసిఫిక్ రిలీఫ్ ఆక్టు ననుసరించి తేఁబడిన వ్యాజ్యెములు మినహాయింపఁబడినవి.

160 † [141] వ క్లాజు.—ఎస్టేటులో అనుకూలమైన యొడంబడికల మీఁద భూమిని పెట్టుకొన్నవారు రెకార్డునకు తగిలెడు కర్చులను అచ్చుకొనుటకై వారిని ఇందులో చేర్చుటకు ఈ క్లాజు కొంచెము సవరింపఁబడినది.

161 ‡ [క్రొత్త] వ క్లాజు.—ఇది క్రొత్తది. రయితు నిర్ణయమైన రేటు మేరకు భూమిని పెట్టుకొని యుండలేదని హక్కులరెకార్డులో నమూదు చేసినపుడు, 20 ఏండ్లవిషయమై 26 వ క్లాజులోని ఊహ యెంతమాత్రము చెల్లదని, బంగాళా ఆక్టు తాలూకు 115 వ సెక్షనును అనుసరించి యీ క్లాజు ప్రకటించుచున్నది.

[14 వ అధ్యాయము.] 12 వ అధ్యాయము.

భూస్వామియొక్క (ఖానిగీ) సొంతభూమి.

166§ [146] వ క్లాజులోని తేదిని మార్చుటతప్ప, ఈ యధ్యాయమునందలి క్లాజులలో ముఖ్యమైన సవరణలు ఏమియు చేయలేదు. పన్నయి భూమిగా లేక సొంతభూమిగా సదరు భూమి నిర్దేశింపఁబడి గుత్తకు ఇయ్యఁబడినదా యను నంశమును గుఱించి దర్యాప్తు చేయవలసిన తేది సదరు క్లాజులోవలె 1871 గా ఏర్పఱుపఁబడెను. ముందే వివరింపఁబడిన కారణములను అనుసరించి సదరు తేదిని 1898 వ సంవత్సరము జూలై నెల 1 టి తేదిగా మార్చితిమి.

[10 వ అధ్యాయము.] 13 వ అధ్యాయము.

కట్టడములకొఱకును, ఇతరకార్యములకొఱకును, భూసంపాదనము.

167 ¶ [118] వ క్లాజు.— ఈ యధ్యాయము ననుసరించి గనులు త్రవ్వి వానిలో పని జరుపుటకు ఎవనిభూమి సంపాదింపఁబడెనో ఆరయితునకు

* 173 వ సెక్షన్. † 174 వ సెక్షన్. ‡ 176 వ సెక్షన్. $ ఆక్టులో యీ సెక్షన్ వదలి వేయబడినది. § 178 వ సెక్షన్. ** 179 వ సెక్షన్.

*168 మొదలు 171 సెక్షన్లు. † 180 వ సెక్షన్. ‡. ఆక్టులో యీ సెక్షన్ వదలి వేయబడినది. § 185 వ సెక్షన్. ¶ 186 వ సెక్షన్.

ఖనిజములయందు హక్కు ఉండునెడల అట్టి హక్కులకుఁగాను ప్రతీకారమును పొందుటకు వానికిఁ గలహక్కును తెలుపుచు, క్లాజుయొక్క మొదటి పారాయొక్క కడపటి రెండుబంతులను వేఱె నిబంధనగా మేము మరల వ్రాసితిమి. రయితు అట్టి హక్కును కలిగి యుండనపుడు దానిని కలిగించడము ఈక్లాజుయొక్క యుద్దేశముకాదు.

[3 వ అధ్యాయము, 18 వ క్లాజు, 12 వ అధ్యాయము, 127 మొదలు 130 వఱకుండు క్లాజులు.]

* 14 వ అధ్యాయము.

భూమిఖామందును, పాయకారి రయితును.

168 † [18] వ క్లాజు అసలు 18 వ క్లాజును ఈ యధ్యాయమునకు మార్చి దానిని మరల మసోదా చేసితిమి. అతఁడు పాయకారిరయితు వద్ద వ్రాఁతమూలమైన గుత్తను పుచ్చుకొన్నయెడల పన్నుబాకీలను రాఁబట్టుకొనుటకై యీ బిల్లు ననుసరించి ఒక భూమిఖామందు ఉపయోగించుకోఁ గలిగినట్టి పరిహారములను మేము వివరముగా వ్రాసితిమి.

172 ‡ [130] వ క్లాజు.—ఈ క్లాజును మేము మరల మసోదా చేసి, తొలఁగింపబడిన పాయకారీరయితు తనకు అధీనము కలుగఁజేయవలయు నని సివిల్ కోర్టుకు దరఖాస్తు పెట్టుకోఁదగిన కాలమును ఒక నెలనుండి మూఁడు నెలలకు హెచ్చించితిమి. ఒకనెల చాల తక్కువ యని మేము తలఁచితిమి.

173 § [క్రొత్త] వ క్లాజు.—ఇది క్రొత్తది. ఇది భూమియందు విక్రయపుహక్కు పాయకారి రయితుకు ఉండినయెడల, ఈ యధ్యాయము ననుసరించి భూమిఖామందుకు కలుగఁజేసిన సమ్మరీప్రాసెసుచే పాయకారిరయితును తొలఁగించకుండ ఆఁపుటకు ఉద్దేశించి యున్నది. అట్టిసంగతిలో భూమిఖామందు పాయకారి రయితుయొక్క చరాస్తిని జప్తుచేటయుచేత లేక 6 [6, 7] వ అధ్యాయము ననుసరించి అతని హక్కును విక్రయించుటచేత, లేక సివిల్ కోర్టులో క్రమమైన వ్యాజ్యముచేత తన కార్యమును సాగించుకోవచ్చును.

* ఆక్టులో యీ అధ్యాయము తీసివేసినారు. † 134 వ సెక్షన్. ‡ 161 వ సెక్షన్. § 162 వసెక్షన్.

[16 వ అధ్యాయము.]

15 వ అధ్యాయము. *

కరారును, మామూళ్లును.

ఏ హక్కులనుబట్టి రయితు తానుగా కరారు చేసికొనఁజాలఁడో ఆ హక్కులకు, వ్యవసాయపు విలువను చెడఁగొట్టనంతవఱకు రయితు తన కిష్టము వచ్చినట్లు తనభూమిని వాడుకొనుటకు హక్కును, ద్రవ్య రూపమైన శిస్తుమార్పునకు దరఖాస్తు పెట్టుకొనుటకు హక్కును, తన అధీనభూమిని విడిచిపెట్టుటకు హక్కును, చేర్చితిమి. భూస్వామికిని రయితుకును గల కరారులో నుండనదేదియును రయితును ఆక్టుయొక్క నిబంధనల కనుగుణముగా కాకుండ వేఱువిధముగా భూమినుండి తొలఁగించుటకు భూస్వామికి హక్కు కలుగఁ జేయదనియు కూడ తెలిపితిమి.

[165] వ క్లాజు.—ఇది విడిచిపెట్టఁబడెను. " ఇంటి ఆయకట్ల "కుఁగాను వేఱే యేనిబంధనగాని చేయుట ఆవశ్యక మని మేము తలఁచలేదు. సాధారణముగా వ్యవసాయదారులును రయితులును, † 18 [8] వ క్లాజులో నిబంధింపఁబడినట్లు సముదాయపు గ్రామసత్తములో వాసము చేయుదురు. అధీనభూమిమీఁద దానితో సంబంధించిన కార్యములకు కావలసిన కట్టడములను కట్టుటకు రయితుకుఁ గల హక్కు 12 ‡ [6] వ క్లాజులో అంగీకరింపఁబడినది.

[15 వ అధ్యాయము.]

16 వ అధ్యాయము. §

(జూరిస్డిక్షను) విచారణాధికారమును, చర్యయును.

రయితులును భూస్వాములును వారి హోదాలనుబట్టి వారికి కలుగు వ్యాజ్యములలోను చర్యలలోను విచారణాధికారమును ఎవరికి ఇయ్యవలెనో అట్టి న్యాయాధికార్ల విషయములో అసలుబిల్లుయొక్క స్కీము నంతయును మార్చి వ్రాసినట్లు ముందే వివరించితిమి. అన్నివ్యాజ్యములలోను కలెక్టరును అసలు విచారణాధికారపు కోర్టుగా నుంచుచు, అతని తీర్మానముమీఁద డిస్ట్రిక్టు కోర్టునకు అప్పీలు చేసికొనుటకు నిబంధించితిమి. అక్కడనుండి సాధారణ

* 14 వ అధ్యాయము. † 20 వ సెక్షన్., ‡ 13 వ సెక్షన్. § 15 వ అధ్యాయము.

వ్యవహారరీతిలో హైకోర్టునకు అప్పీలు ఉండును. హైకోర్టువారి రివిజినల్ విచారణాధికారము బాధింపఁబడకయే యుండును. ఒక రెవిన్యూ ఆఫీసరు ప్రథమమున వ్యవహరించు దరఖాస్తుల విషయములో, డిస్ట్రిక్టు కలెక్టరునకు అప్పీలును రెవిన్యూబోర్డునకు రెండవ అప్పీలును విధించితిమి. అయినను కొన్ని సంగతులలో డిస్ట్రిక్టు కోర్టునకు అప్పీలు చేసికో నిచ్చితిమి.

ఈ యధ్యాయమునకు, శిస్తును హెచ్చించుటకు లేక తగ్గించుటకు తెచ్చిన వ్యాజ్యెములలో రయితులను (జాయింటు) ఉమ్మడిగా చేయుట్లు నిబంధించెడి అసలు [32] వ క్లాజును మార్చితిమి. అట్టి ఉమ్మడి దావాలను వేఱుగా విచారించుట మిక్కిలి తగియుండిన యెడల అట్లు విచారించుటకు కలెక్టరుకు అధికారము నిచ్చుచు [32] వ క్లాజుతో సంబంధముకల క్రొత్త (185) * వ క్లాజును మేము చేర్చితిమి.

175 † [147, 148]వ క్లాజు.—వ్యాజ్యెములయొక్కయు దరఖాస్తుల యొక్కయు జాబితాలను, ప్రతిదాని కెదురుగా అసలు విచారణాధికారము, అప్పీలు విచారణాధికారము గల కోర్టుయొక్క తప్సీళ్లు చూపుచు, చూచుకొనుటకు మిక్కిలి అనుకూలముగా నుండు నని షెడ్యూలుగా వ్రాసితిమి. సదరు షెడ్యూలైనది A భాగముక్రింద ప్రథమమున కలెక్టరు విచారింపఁదగిన వ్యాజ్యెములను, B భాగముక్రింద కలెక్టరుచేగాని లేక వేఱే రెవిన్యూ ఆఫీసరుచేఁగాని పరిష్కరింప వలసిన దరఖాస్తులను, ప్రతి సంగతిలోను అప్పీలు ఏకోర్టుకు లేక అధికారికి చేసుకోవలయునో ఆ కోర్టును లేక అధికారిని, తెలుపుచున్నది. షెడ్యూలు ప్రతి సంగతిలోను చెల్లించవలసిన రుసుమును, వ్యాజ్యెమునకు లేక దరఖాస్తుకు కాలావధిని తెలుపుచున్నది. షెడ్యూలు వివరముగానే వ్రాయఁబడి యున్నది గనుక దాని తప్సీళ్లను ఇక్కడ వివరించుట అనావశ్యకము. అన్ని వ్యాజ్యెములలోను ముందు వివరించినట్లె అప్పీలు డిస్ట్రిక్టు కోర్టుకును, రెండవ అప్పీలు హైకోర్టుకును, కలదు.

దరఖాస్తుల విషయములో అప్పీలు సాధారణముగా డిస్ట్రిక్టు కలెక్టరునకు చేసికోవలయును. అయినను కొన్ని సంగతులలో డిస్ట్రిక్టుకోర్టుకు అప్పీలు చేసికోవచ్చును. అప్పీలు డిస్ట్రిక్టు కలెక్టరుకు చేసికోవలసిన విషయములో,

* 198 వ సెక్షన్. † 187 వ సెక్షన్.

తనతీర్మానము రెండు సంగతులలో తప్ప ఆఖరుదై యుండును. ఆరెండుసంగతులేవనఁగా (a) 13 * వ క్లాజునుబట్టి అభివృద్ధిపని చేయుటకు హక్కు వివాదములో నుండడము, (b) 36 † [33] వ క్లాజునుబట్టి ద్రవ్య రూపమగు శిస్తు మార్పును నిరాకరించవలయునా లేక ఇయ్యవలయునా అను విషయము. ఈ విషయములలో రెవిన్యూబోర్డుకు రెండవ అప్పీలు చేసికోనిచ్చితిమి. 11(13)వ అధ్యాయము ననుసరించిన సెటిల్మెంటు ప్రొసీడింగ్సు విషయములో అసలు అప్పీలు విచారణాధికారముల విషయమై స్పష్టముగా విధింపఁబడియున్నది గనుక షెడ్యూలులో తప్సీళ్లుగా వ్రాయలేదు.

179 ‡ [159] వ క్లాజు.—అసలు క్లాజులో విచారణాధికారము ఏ రెవిన్యూ ఆఫీసర్లకును కోర్టులకును ఉన్నదో ఆ రెవిన్యూ ఆఫీసర్లయొక్కయు కోర్టులయొక్కయు చర్యను లోకల్ గవర్న్మెంటువారు చేయువిధులు క్రమపర్చునట్లు ఉండెను. అప్పీలు విచారణాధికారము సాధారణముగా క్రమమయిన సివిల్కోర్టులకు ఇప్పుడు ట్రాన్స్ఫరు చేయఁబడినది గనుక, అన్ని వ్యాజ్యెములలోని, అప్పీళ్లలోని, ఇతర ప్రొసీడింగ్సులలోని చర్యకు సివిల్ప్రొసీజర్కోడు ప్రయోగపడుటకు మేము నిబంధించితిమి. బెంగాలు, నార్త్ వెస్ట్ ప్రావిన్సెస్ టెనెన్సీ ఆక్టులను అనుసరించుచు, అనుభవమువలన అనావశ్యకమని తోఁచిన కోడులోని కొన్ని సెక్షన్లయొక్కయు అధ్యాయముల యొక్కయు అములును ఖండితముగా మినహాయించితిమి. అట్లు సంగ్రహము చేయఁబడిన చర్య యయినది భూస్వాములకును రయితులకును ఈ పద్ధతి ననుసరించి కలుగఁ గలవిషయములను తీర్మానించుటకొఱకు చాలునని మాకు తోఁచుచున్నది. ఇదిగాక సాధారణముగాను లేక ఏదైన ఒక విశేషమైన తరగతి దావాలలోను, హైకోర్టువారికి కోడులోని యితర భాగముల అములును మినహాయించ వచ్చునని లేక వానిని సవరణలతో ప్రయోగింప వచ్చునని తోఁచినయెడల అట్లు చేయుటకు హైకోర్టువారికి అధికారము కలుగఁజేసితిమి (187 వ క్లాజు) §.

181 ¶ [160] వ క్లాజు.—ఇది ఆక్టుయొక్క నిబంధనలు అనుసరింపఁబడ లేదని రయితు మొరపెట్టుకొను సంగతులు చేరునట్లుగా కొంచెము సవ

* 15వ సెక్షన్. †40 వ సెక్షన్. ‡192వ సెక్షన్. §202వ సెక్షన్. ¶194వ సెక్షన్.

రింపఁబడినది. ఈ నెపమునుబట్టి ఆలస్యమును పితలాటమును సూచించెడి మొరలు రయితు చేసికొనును గనుక, కలెక్టరు, వేఱువిధముగా చేయుటకు కారణములు తనకు అగపడిన సంగతులలో తప్ప, బాకి ఉన్నదని ఒప్పుకొన్న మొత్తము ముందుగా కోర్టులో చెల్లించిననే తప్ప, అట్టి మొరను విచారణ లోనికి తీసికోకుండ నిరాకరించ వలయును.

186 *[క్రొత్త] వ క్లాజు.—ఇది క్రొత్తది. ఇది అజ్ఞానముచేతనో లేక అక్రమముగా బలవంత పెట్టబడిన మీఁదటనో చేసికొన్న ఒడంబడికలవలన నుండియు, రాజీలవలననుండియు, రయితును కాపాడు నుద్దేశము గల ఒక ముఖ్యమైన నిబంధనను చేయుచున్నది. శిస్తును హెచ్చించుటకు లేక శిస్తును తగ్గించుటకు అయిన వ్యాజ్యెములను విచారించు కోర్టునకు, అక్రమమై అన్యాయమైన యే రాజీనిగాని అలక్ష్యపెట్టుటకును, అది అయుక్తముగాను అన్యాయముగాను ఉండునెడల దాని అమలు జరిపించకుండ నిరాకరించుటకును, వీలు కలుగఁజేయుటకు సలహా యిచ్చుచున్నది.

188 †[క్రొత్త] వ క్లాజు.—ఇది క్రొత్తది. భూస్వామికిని రయితుకును కలుగు చర్యలలోను వ్యాజ్యెములలోను హక్కుల రెకార్డులోని పద్దులకు చూపవలసిన ప్రాముఖ్యతను ఇంకయు స్పష్టముగా నిర్వచించడము దీని యుద్దేశము. మిక్కిలి కర్చుచేసి, దీర్ఘముగా విచారణచేసి రెకార్డు తయారు చేయఁబడినది. గనుక దానిలోని పద్దులకు తగిన గౌరవము చూపుట సరియైనవిషయము.

190 ‡ [152] వ క్లాజు.—రెవిన్యూ బోర్డువారియొక్కయు డిస్ట్రిక్టు కలెక్టరుయొక్కయు (రివిషనల్) విమర్శనాధికారములను ఇంకయు స్పష్టముగా నిర్వచించుటకై మరల సవరించి వ్రాయఁబడినది.

193 § [156] వ క్లాజు.—కలెక్టరు తన సబ్ డివిజనల్ విచారణాధికారములోఁగాని లేక యితరమైన ప్రదేశ విచారణాధికారములోఁగాని లేనట్టి స్థలములో కూర్చుండి విచారించుటకు తనకుఁ గల అధికారవిషయమై కలిగిన సందేహమును నివర్తించుటకుఁగాను ఒక సబ్ క్లాజును చేర్చితిమి.

* 199వ సెక్షన్. † 203 వ సెక్షన్. ‡ 205 వ సెక్షన్. § 209 వ సెక్షన్.

17వ అధ్యాయము.]

17 వ అధ్యాయము*.

కాలావధి.

195 † [167] వ క్లాజు.—లిమిటేషన్ ఆక్టులోని యే సెక్షన్లు అములులో లేకుండ చేయబడెనో ఆ సెక్షన్లకు 19,20 సెక్షన్లను చేర్చితిమి. ఈ సెక్షన్ల ప్రయోగమునకు నార్త్ వెస్ట్ ప్రావిన్సెస్ ఆక్టుచే భంగమాయెను. భూస్వాములయొక్కయు రయితులయొక్కయు తారతమ్య స్థితిని నిగాయుంచి చూడఁగా, దావాను లేక హక్కును ఒప్పుకొనెడి యొక వ్రాఁతచేఁగాని వడ్డి చెల్లించుటచేఁగాని లేక ఒకభాగము చెల్లించుటచే గాని కాలావధిపరిమాణములను మరల కలుగఁ జేయడము లేక హెచ్చించడము అపాయకరమని తలఁచుచున్నాము. ఈ నిబంధనలవలన అక్రమ లాభము పొందినను పొందుదురనుట స్పష్టము. ఇదిగాక భూస్వామికిని రయితునకును కలుగు సందేహవిషయములు దీర్ఘకాలమువఱకు అట్లె ఉంచడము అనుచితము.

[18 వ అధ్యాయము.]

18 వ అధ్యాయము‡.

అనుబంధములు.

196 § [168] వ క్లాజు. శిక్షలు—సబ్ క్లాజు (1) (a) ను సవరించితిమి. జప్తులో కేవలము అక్రమమును, అది మోసముచే జరిగిననే తప్ప, నేరముగా భావించి శిక్షింపఁగూడదు. గనుక ఒక సవరణ అట్లు చేయఁబడినది. ఏ భూమిమీఁద ఒకఁడు అక్రమముగా ప్రవేశించినందుకు దానినుండి వెడలఁగొట్టఁబడెనో ఆభూమికి మరల పట్టుదలతో వచ్చిన యెడల వాని విషయములో నేరపు శిక్షను నిబంధించెడి యొక సబ్ హెడ్డును చేర్చితిమి.

[171] వ క్లాజు.—ఏజంట్లు—భూస్వామియొక్క నిర్వచనమును బట్టి యీక్లాజు అనావశ్యకమని విడిచిపెట్టితిమి. ఏజెన్సీ విషయమునకు సాధారణమయిన చట్టము ప్రయోగపడవచ్చును.

199 $ [172] వ క్లాజు.—ఆక్టు ననుసరించి విధులు—ఈక్లాజును వేఱుగా వ్రాసి, అసలు క్లాజులోని తఫ్సీళ్ల హెడ్లచోట్లలో కొన్ని సాధారణ

* 16 వ అధ్యాయము. † 211 వ సెక్షన్. ‡ 17 అధ్యాయము. § 212 వ సెక్షన్. $ 215 వ సెక్షన్.

నిబంధనలను చేర్చితిమి. బిల్లులో మేముచేసిన సవరణల విషయమునకు కావలసిన క్రొత్తహెడ్లను కూడ ఉంచితిమి. విధులను చేయుటకు రెవిన్యూబోర్డువారికి అధికారమునిచ్చు [173] వ క్లాజును విడిచిపెట్టితిమి. అన్నివిధులు ప్రదేశ గవర్న్మెంటువారు చేయవచ్చును.

5. ఇప్పుడు మేము సవరించినట్లుగా ఉండు బిల్లును చట్టముగా జారీ చేయుటకు సిఫారసు చేయుచున్నాము.

జి. ఎస్. ఫార్బ్స్.
పి. ఎస్. శివస్వామి అయ్యర్
జె. పి. వాలిస్.
ఎల్. ఎ. గోవిందరాఘవ అయ్యర్.
జె. ఎన్. అట్కిన్సన్.
ఎచ్. బ్రాడ్లీ.
ఎమ్. హామిక్.
1906 వ సం॥ ఏప్రిల్ నెల 10 వ తేదీ. సి. ముత్తుకుమారస్వామి మొదలియార్.*

ఈ క్రింది షరాలకు లోనయి నేను రిపోర్టులో సంతకము చేసితిని:—

7 † వ సెక్షను.—భూస్వామి శిస్తు బాకీలకుఁగాను చేయఁబడిన విక్రయములో కాకుండ వేఱు విధముగా వెల యిచ్చి కొన్నటువంటి సాగుబడి కాఁదగిన పొత్తుభూమి, 1898 వ సంవత్సరము జూలై 1 టి తేదికి పూర్వము కొనఁబడి యుండినపక్షమున, అతని ఖానిగీభూమి అగుచున్నదను సిద్ధాంతమును మనము అవలంబించితిమి. 1898 వ సంవత్సరమునకు పూర్వము కొన్నవానికి మాత్రమే ఆ సిద్ధాంతమును ప్రయోగించుటకు నాకు కారణమేదియును అగపడలేదు. ఈ కొనడమైనది క్రొత్త ఆక్టుకు ముందు జరిగినను లేక వెనుక జరిగినను భూమిని ఖానిగి భూమినిగా వ్యవహరించుటకు భూస్వామికిఁ గల హక్కును సమానముగా మన మంగీకరించవలయును. భూస్వామి తన యెస్టేటులో సాగుబడి కాఁదగిన పొత్తు భూమినంతయుకొన శక్తిగలిగి దానిని

* అనంగీకారపు షరాకు లోనై సంతకము చేయబడినది. † 8 వ సెక్షన్.

ఖానిగీభూమిగా మార్చుకొను నసెడి భయమయినది, ముఖ్యముగా పన్నుకుఁగానైన విక్రయములలో కొన్నభూములు అట్లు ఖానిగీ భూములగునని మనము ఒప్పలేదు గనుక ఉత్తభ్రమయే యని నేను తలఁచుచున్నాను.

22 * వ సెక్షను.—భూస్వామి వెలపుచ్చుకొని, రయితును అనుకూలమైన శిస్తు రేటుమీఁద భూమిని అధీనమం దుంచుకో నిచ్చునట్టి ఒక కరారు చేసికొన్నయెడల, తన కరారునకు విరుద్ధముగా ఎక్కువ రేటు గల శిస్తు విధించుటకు సెలవీయగూడదు. ఆక్టు ప్రారంభమైన పిమ్మట భూస్వాములు కరార్లు చేసికొన్నయెడల అట్టి కర్లాకు విరోధముగా ప్రవర్తింపనిచ్చుటకు కారణము లేదు.

27 † వ సెక్షను.—ఆక్టు ప్రారంభమయిన తర్వాత ధాన్యరూపమైన శిస్తును ద్రవ్యరూపముగా మార్చఁగల సంగతులలో తప్ప, ధరలు హెచ్చినవను కారణమునుబట్టి శిస్తు హెచ్చించనీయఁ గూడదు. భూస్వామి చెల్లింపఁగల పేష్కస్తి ఒక నిర్ణయమైన మొత్తము. భూస్వామికి చెందెడుపన్ను అయినది, పర్మనెంటు సెటిల్మెంటపుడు తనభాగమునకై బహుశః నిలువఁగలదని యెన్నఁబడిన మొత్తమును మిక్కిలి మించి యున్నది. భూస్వామి చెల్లించఁగల పేష్కస్తి యెంతమాత్రము హెచ్చింపఁదగి యుండదు. వాస్తవమైన లేక ఊహించుకొన్న దొరతనపుహక్కుల యందు నిగా కలిగియు, సర్కారుకర్చుల ఉపయోగమునకును, గవర్న్మెంటువారు అపుడపుడు రెవిన్యూను హెచ్చించుచుండు రయితువారి ప్రదేశముల విషయమునకును, భూస్వామి సొంతబొక్కసములు నిండించుకొని తన యిష్టప్రకారముగాను సొంతకార్యముల కొసమును వినియోగించు కొఁదగినట్లు పన్నులు హెచ్చుచేసెడి జమీందారీల విషయమునకును, సామ్యము లేదు. ధరలనుబట్టి శిస్తు హెచ్చింపఁబడదు అను నమ్మకముతో అనేక అధీనభూములు కొనఁబడినవి. ఇప్పుడు ఈ కారణమునుబట్టి పన్ను హెచ్చించ నిచ్చుట మిక్కిలి అన్యాయముగా నుండును. సిద్ధాంతానుసారముగా, ఆక్టు అయిన తర్వాత ద్రవ్యరూపముగా మార్చు సంగతిలో తప్ప, ధరలనుబట్టి పన్నును తగ్గించుటకూడ సరియైనది కాదని నా యభిప్రాయము. పన్నును తగ్గింపఁజేసికోవడము సాధ్యమగు

* 26 వ సెక్షన్. † 30 వ సెక్షన్.

సనెడి విషయమునుబట్టి కలుగఁ గల లాభము, హెచ్చించుటచే కలుగఁ గల చెఱుపును కొట్టివేయునని చెప్పుటకు వీలులేదు. ఎందు కనఁగా, హెచ్చించడము చాలమట్టుకు వాస్తవమైయుండగా, తగ్గించు సంగతి వాస్తవ మగుట బహు అరుదు.

32 * వ సెక్షను.—శిస్తును హెచ్చించుటకును, తగ్గించుటకును, ద్రవ్యరూపముగా మార్చుటకును, నిబంధనలు బహు ప్రయాసతో ఏర్పఱిచితిమి గనుక, కలెక్టరు ప్రవర్తించడమునకు ఏర్పాటుచేసిన సాధారణాంశములతోనిమిత్తము లేకుండ అతనిబుద్ధిని ఇష్టానుసారముగా ఉపయోగించుటకు నిబంధించుచు చపలగుణమునకు అవకాశము కల్పించుట అవశ్యము కాదు, ఉచితమును కాదు.

36 † వ సెక్షను.—శిస్తు ధాన్యరూపముగా చెల్లింపఁబడి ఒక నిర్ణయమైన మొత్తముగా ఏర్పడి యుండునపుడు, ఏపార్టియొక్కగాని యిష్టమునకు విరోధముగా శిస్తును ద్రవ్యరూపమయిన మార్పును నిర్బంధించుటకు ఆవశ్యక మేదియు లేదు. భూస్వామికి, తన యుపయోగార్థమును, తనసిబ్బందికి జీతమిచ్చుటకును, తన హవాలాలో నుండు దేవస్థానములకు సత్రములకు కావలసిన వానిని సర్బరాచేయుటకును, విశేషధాన్యము కావలసి యుండును. ధాన్యమును కొలుచుకొను విషయములోను లేక దానికి ధరకట్టు విషయములోను భూస్వామి రయితును మోసము చేయుననెడి అపాయము, రయితు తన ధాన్యమును అమ్మునట్టి ధాన్యవ్యాపారుల విషయములోకంటె తక్కువే.

157 ‡ వ సెక్షను.—జనసామాన్యముయొక్క దిట్టము కొఱకు లేక ప్రదేశముయొక్క క్షేమముకొఱకు అవశ్యమని తలఁచినపుడెల్లను శిస్తుల నన్నిటిని నిర్ణయించుటకు ఒక రవిన్యూ ఉద్యోగస్థుని అజ్ఞాపించుటకు ప్రదేశ గవర్నమెంటువారు విశేషాధికారమునుతామే యుంచుకొనుట బొత్తిగా అనావశ్యకమును అపాయకరమును అయి యున్నది. చట్టముచేత నిబంధింపఁబడిన సాధారణ పరిహారములు చాలకయుండి, అట్టి అధికారములను చేలాయించవలసి వచ్చినప్రమేయములు పూర్వముండినట్లు నేను ఎఱుఁగను. టెనెన్సీ

* 32 వ సెక్షన్. † 40 వ సెక్షన్. ‡ ఆక్టులో యీ సెక్షన్ వదలి వేయబడినది.

ఆక్టులో ఈ నిబంధన కలిగిన బెంగాలులో అది అనుపయోగముగా నున్నదని నాకు తెలియవచ్చు చున్నది. ఆయధికారమును చెలాయింపమి నిబంధనయొక్క ఫలప్రయోజనమునకు మిక్కిలి గొప్పసాక్షిగా నున్నదని చెప్పుచున్నారు. తఱుచుగా తప్పుగా ఉపయోగింపఁబడునట్టి యీవాదము సరియయినది కాదు. అనావశ్యకమైన యే చట్టమునుగాని న్యాయమని చెప్పుటకు ఆవాదమును ఉపయోగించవచ్చును. ఈనిబంధన భూస్వాముల మనస్సులో అధికభయమును తప్పక కలుగఁజేయును, మఱియువారు ప్రదేశ ఉద్యోగస్థులయొక్క, కలహకారులయొక్క, దయకు పాత్రులు కావలసి యుండును. ప్రదేశ గవర్నమెంటువారు ఈ విశేషాధికారము చెలాయించడము అవశ్యమని వారికి తోఁచినప్పుడే, ఈ క్లాజునుబట్టి చెలాయింతురని గట్టిగా చెప్పవచ్చును. అయినను ఎక్సెక్యుటివ్ ఉద్యోగస్థుల రిపోర్టులు ఎపుడో పూర్తిగా ప్రకటింపఁబడునవి కావునను, ఆ రిపోర్టులనుబట్టి గవర్నమెంటువారు పనిజరప వలసియుండును కావునను, గవర్నమెంటువారు తెలియకయే తప్పుదారిలో పోవలసివచ్చుననెడి అపాయము ఉన్నది.

పి. ఎస్. శివస్వామి అయ్యర్.

ఈ క్రింది షరాలకు లోనయి సిలెక్టు కమిటీవారి రిపోర్టులో సంతకము చేయుచున్నాను:—

(1) శిస్తును రాఁబట్టుకొనుటకయి యున్న యీ బిల్లులోని నిబంధనలను శిస్తు తాలూకు ఇజారాదారుఁడు చెల్లించవలసిన పైకములకు ప్రయోగించు నిమిత్తము అట్టి పైకములను శిస్తుగా గ్రహింపవచ్చు నని నేను అభిప్రాయపడుచున్నాను. ఇప్పు డుండెడు బిల్లు ప్రకారము, రయితు బాకీగా నుండు శిస్తును ఇజారాదారుఁడు బిల్లుయొక్క నిబంధనలను ప్రయోగించి రాఁబట్టుకొనవచ్చును. ప్రస్తుతపు చట్టములో ఒక యెస్టేటుయొక్క ఖామందు శిస్తు తాలూకు ఇజారాదారుని మీఁద చర్య జరిగించుటకు వీలై యుండునట్టి నిబంధనను ఈ బిల్లునుండి తీసివేయు సంగతి యే చెఱుపుగాని సదరు చట్టమువలన కలిగి యున్నదని నేను నమ్మఁజాలను.

(2) రయితుల స్వాధీనమునం దుండెడు భూములు వారి తప్పు కాకుండ ఏకారణమువల్ల నైనను సాగు చేయఁబడని సంగతులలో వారిని శిస్తు చెల్లింపవలసినది లేకుండ హక్కు కల్పించునట్టి వాడుకల నన్నిటిని, గ్రామములోని పసరిక పొలములమీఁదను తను గ్రామములకు చేరికగానుం డెడు అడవులమీఁదను మఱియు అట్టి యితరమయిన విషయములలోను వారికిఁ గల హక్కుల్లను గుఱించిన వాడుకల నన్నిటిని, గౌరవించుటకై బిల్లులో ఏర్పాటు చేయవలసి యున్నది.

(3) భూస్వామి సాగుబడి కాఁదగిన పొత్తు భూమిని ఒక రయితు వద్దనుండి 1898 వ సంవత్సరమునకు తర్వాత కూడ వెలకు కొనుగోలు చేయునట్టి సంగతులకు బిల్లుయొక్క 7 * వ క్లాజు లోని 4 వ సబ్ క్లాజు ప్రయోగపడునట్లు చేయుటకు అగత్యము లేదని తలఁచుచున్నాను. అట్టి సంగతులలో, రయితువద్ద భూమిని కొనుగోలు చేసెడి విషయములో సాహుకారు వంటి యే మనుష్యునికన్నను భూస్వామియొక్క స్థితి యేల బీడుగా ఉండవలయునో నాకు తెలియలేదు. భూస్వామి యెస్టేటు నంతను క్రమేణ సొంత నేల క్రిందికి తెచ్చుకొనున న్నయెడల, అట్టి ప్రమేయము ఎన్నఁడును జరుగునది కాదని నాకు తోఁచుచున్నది; ఏల యనఁగా, భూమిని నిండు ధరకు కొనుగోలు చేసెడి సంగతులకు మాత్రమే సదరు నిబంధనను ప్రయోగించవలసినది కాదు. అట్టి ప్రమేయము కలిగినను, భూస్వామి తానట్లు పొందెడి జేనడేసి నేలకును రొక్కముగా సొమ్మిచ్చుచున్నాఁడు గనుక దాని విషయమై యెందుకు చింతింపవలయునో తెలిసినది కాదు.

(4) శాశ్వత ఫయిసలాయితీకి ముందు సముదాయపు కార్యముల కని యేర్పాటు చేసి యుంచిన భూములు అట్టి కార్యములకు కావలసి యుండనపుడు, బిల్లుయొక్క 18 † వ క్లాజులో అవి భూస్వామికి చెంద కూడదని అభిప్రాయపడి యుండుప్రకారము ఏల అతనికి మరల చెందకూడదో నా మనస్సునకు దృఢపడలేదు.

* 8 వ సెక్షన్. † 20 వ సెక్షన్.

(5) ధాన్యమే కావలసినటువంటి దేవస్థానములు మొదలయినవానికి శిస్తు చెల్లింపవలసి యుండు సంగతులలో, భూస్వామియును రయితును కలిసి దరఖాస్తు పెట్టుకొన్న మీఁదటనే ద్రవ్యరూపమయిన మార్పునకు ఉత్తరు వీయవలయు నని నాకు తోఁచుచున్నది.

(6) శిస్తు వసూలును నిలిపిపెట్టునట్లు ఉత్తరువుచేయు సంగతులలో పేష్కస్తి వసూలును నిలిపిపెట్టుటకు 124 * వ క్లాజులో నిబంధన యేదియు చేసి యుండలేదు. 124 * వ క్లాజు అవశ్యక మని తోఁచలేదు. ఆక్లాజులో యోచించియుండు సంగతులలో, భూస్వామి ఆయాసంగతికి తగినట్లు సాధారణముగా శిస్తును ముజరా యైనను నిచ్చును లేక నిలిపియైన పెట్టును. భూస్వామి అది తప్పకుండ చేసితీఱవలయు నని చట్టముద్వారా విధించుటవలన, భూస్వామికిని రయితునకును గల పరస్పరానురాగము చెడునేగాని దానివలన ఎట్టి లాభమును కలుగదు.

(7) 157 * వ క్లాజు బొత్తిగా అనావశ్యకమని తోఁచుచున్నది. దానివలన కలుగఁ గలదని యెంచెడి మేలు, శిస్తుయొక్క సెటిల్మెంటును గుఱించి బిల్లులో నుండెడి యితర నిబంధనలవలన కలుగఁ గలదు; మఱియు ఆక్లాజులో, బిల్లుయొక్క తక్కిన నిబంధనలలో ఇమిడి యుండని భాగము సర్కారువారికి ప్రబలమైన నిరంకుశాధికారము నిచ్చుచున్నది.

(8) కాలనిర్ణయశాసనముయొక్క 19, 20, సెక్షనులలోని నిబంధనలను ఈ బిల్లు ననుసరించిన చర్యలకు ప్రయోగపడకుండ చేయుటకు తగినంత కారణమేదియు నాకు కనుపడలేదు.

(9) బిల్లులో, భూస్వామి తనరయితుమీఁద విశేష వ్యాపకము కలవాఁడై యుండుటనుబట్టి రయితు తనకు న్యాయముగా నున్నట్టి యేకరారును గాని సదరు భూస్వామితో చేసికొనఁగల స్థితిలో ఉండునట్లు ఎంచఁగూడదనుభావము పాదుకొని యున్నది. ఈ రాజధానిలో రయితుకు అధీనపు హక్కు ఏర్పడి యుండు కొన్ని భాగములలో, రయితునకంటె జమీందారునకే రక్షకము కావలసి యున్నట్లు నమ్ముచున్నాను. బిల్లులో నిర్వచించినట్లుగా నున్న

* ఆక్టులో యీ సెక్షన్ వదలి వేయబడినది.

సాగుబడి కాఁదగిన పొత్తుభూమిని స్వాధీనము చేసిన రయితు లందఱికిని ఇప్పుడు బిల్లువలన అధీనపు హక్కు ఏర్పడుచున్నందునను, ఇదిగాక రయితులకు లాభకరముగా నుండఁగల మఱికొన్ని నిబంధనలు కూడ ఉన్నందునను, బిల్లుయొక్క 174 * వ క్లాజులో ఉన్న బహుదూరవ్యాప్తి గల నిబంధనవంటి నిబంధనను ఏర్పఱుచుట అనగత్యమని యెంచెదను. కరారు,అములు చెల్లాయింపఁదగినదని రుజువు చేసెడి భారము భూస్వామిమీఁద మోపినయెడల ఆ సంగతికి సంబంధించిన యంశములకు సమాధానము తగినంతమట్టుకు ఏర్పడును.

ఎల్. ఏ. గోవిందరాఘవ అయ్యర్.

ఈ క్రింది షరాలకు లోనై రిపోర్టులో సంతకము చేయుచున్నాను:

కమిటీవారి రిపోర్టును పూర్ణముగాఁగాని దానిలోని ముఖ్యాంశములనుగాని నేను అంగీకరింపఁ జాలనందులకు చింతించుచున్నాను. ఆలోచన సభలోనికి తెచ్చినట్లుగా నున్న బిల్లులోఁ గల మూలసిద్ధాంతములు నా మనస్సునకు విరుద్ధముగా నున్నవి; కమిటీవారిలో అనేకులు, ఆ సిద్ధాంతముల ననుసరించి యేర్పఱుపఁబడిన నిబంధనలను ఏమి చేయక అట్టె వదలివేసి సదరు సిద్ధాంతములను సామాన్యముగా అంగీకరించినదేగాక కొన్ని సంగతులలో వానిప్రయోగమును ఇంకను వ్యాపింపఁజేసిరి.

బిల్లునందలి సిద్ధాంతములవిషయములోను నిబంధనల విషయములోను సామాన్యముగా నాకుఁ గల అభిప్రాయముల విషయమున ఘనత వహించిన నాతోడి సభ్యుల ఆదరణ నాకు లేదన్న విషయము నేను మఱవలేదు దీనికి సమాధానము హిస్ ఎక్సెలెన్సి వైసిరాయిగారు ఈ మధ్య అయోధ్యలోని తాలూకుదార్ల విజ్ఞాపన పత్రికకు బదులు చెప్పునపుడు సెలవిచ్చిన మాటల వలన తెలియ నగును. వారు తమయభిప్రాయములను తెలుపునపుడు చెప్పినదేమనఁగా: ''కలకత్తాలో చెప్పినానుగదా— నేనును భూస్వామిగా నుండుటనుబట్టి, మీమీఁద మోపియున్న అనేకములైన జవాబుదారీల లక్షణమును ఎఱిఁగినందున మీయందు నాకు పూర్ణానుతాపము కలదు. భూస్థితుల నిర్వాహముతో ఏమి సంబంధము లేనివారు, భూమిస్వామ్యమునకు అనుబంధమయి

* 187 వ సెక్షన్.

యేర్పడియుండు జవాబుదారీలను నెఱవేర్చు కష్టము ఇట్టిదని తెలిసికొనుటకు పాయికముగా అసమర్థులుగా నున్నారు; కాని, ఆ కష్టము లేవియున్నను, భూస్వామికిని పాయకారిరయితునకును, రయితునకును తాలూకుదారునకును ఉండవలసిన స్నేహభావమువలనను, వారిలో నొకరికి అనుకూలమైనది మఱియొకరికిఁ గూడ అనుకూలమైనదనియు ఒండొరుల సాయముచేతనే సామాన్యాభివృద్ధి కలుగఁ గలదనియు తెలిసియుండుటవలనను, ప్రతిదేశమందును కార్యసాధన మగునని నేను నమ్ముచున్నాను.''

వైసిరాయిగారు తెలిపినటువంటి మహాభిప్రాయప్రకారము, భూస్వామియొక్క ప్రతిస్వాతంత్ర్యమును లేక హక్కును రయితునకు భారముగాగాని లేక హానిగాఁగాని ఉండక వానికి ప్రత్యక్షముగాఁగాని గూఢముగాఁగాని లాభకరముగా నుండు ననెడి విషయము ఇప్పుడు గ్రహింపఁబడియున్న దానికంటె మఱింత చక్కఁగా గ్రహింపఁబడి యుండియుండిన మేలుగా నుండును. ఇదిగాక, ప్రజలలో ముఖ్యమైన రెండు తెగలవారికిఁ గల ముఖ్యమైన హక్కులను పూచీలను ప్రథమతః నిర్ణయించుటకై సర్కారువారు చట్టమేర్పఱుచుటకు పూనుకొనునట్టి ప్రస్తుతపు సంగతివంటి యే సంగతిలోనైనను, నిజస్థితులను లాభాలాభముల పారంపర్యాభివృద్ధిని తగినంతమట్టుకు యోచించి చూడకయే, భావగర్భితమైన అభిమానములును కారణసహిత తర్కములును తెలుపుటవలన చాల మట్టుకు అనేకమందికి అభిప్రాయము అటువంటిదిగానే యేర్పడ వచ్చునని నేను చెప్పఁగలను. ప్రస్తుతపు సంగతిలోని స్థితి యే మాత్రము కష్టమైనది కాక పోలేదు. ఏలయనఁగా ఈ భూసంబంధమైన చట్టము వరుసగా అనేక గవర్నర్ల హయాములలో సర్కారువారిచే యోచింపఁబడుచుండినదే గాక వారు ఎవరెవరికి అభిప్రాయార్థము పంపిరో అట్టి ప్రముఖులును యోచించుచుండిరి. దానివిషయమై జరిగిన చర్చ యంతయు, లార్డ్ ఆంటిల్ గారు యుక్తముగా చెప్పినట్లుగానే, ''తీర్పు కాకుండ భేదాభిప్రాయములతో నిండి కలవరపెట్టదగిన రెకార్డు'' గా నున్నది. అట్లున్నను, కమిటీలోని తక్కినవారి యభిప్రాయములతో పొందక సాహసించి భేదపడుటలో నా యభిప్రాయములు, ఈరాష్ట్రముయొక్క భూమి షరతులనుగుఱించి యిప్పటి

వఱకును మిక్కిలి ప్రామాణికులగు వారు చెప్పిన యభిప్రాయములతో పొందిక పడి యున్న వను సంగతిమాత్రము నన్ను ఓదార్చుచున్నది.

మొదటినుండి ప్రస్తుతపు బిల్లును గుఱించి చెప్పఁబడిన ఉద్దేశము ఏ మనఁగా తత్కాలమందుండెడి హక్కులను నిర్ణయించుటయే గాని క్రొత్త వానిని కల్పించుట కాదు అని చెప్పఁబడ్డది. ఉద్దేశములయు కారణములయు వివరణములో, ''జమీందారి రయితుయొక్క హోదా యీ రాజధానిలో ఎప్పుడును బొత్తిగా క్షీణించి పోలేదు'' అనియు ''హైకోర్టువారు ఇటీవల చేసిన తీర్పుల చేతనే ఖాయపఱుపఁబడి యున్నది'' అనియు చెప్పఁబడియున్నది; మఱియు హిస్ ఎక్సెలెన్సి లార్డ్ ఆంటిల్ గారు ఆతీర్పులను ''చట్టముగా మార్చి దృఢపర్చుటయే'' బిల్లుయొక్క ఉద్దేశ మనిచెప్పిరి. బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ఆనరబిల్ ఫార్బ్స్ దొరగారు చెప్పిన దేమనఁగా ''బిల్లుయొక్క సిద్ధాంతములలో క్రొత్తదిగాని ముందున్నదానిని బొత్తిగా మార్చివేయునదిగాని యేదియు లేదు. ఈవిషయమును గుఱించి యేమాత్రమైన యథార్థ జ్ఞానము గల వారందఱును అంగీకరించి యున్నట్లుగా ఇరు తెగల వారి వాస్తవమైన హక్కులను పూచీలను అనుసరించి యీ సిద్ధాంతములు ఏర్పఱుపబడి యున్నవి.'' బిల్లులో ''క్రొత్తవైనట్టిగాని ముందున్న వానిని బొత్తిగా మార్చివేయునట్టిగాని'' మార్పులు చేయకుండ ముందు ఉన్నట్టి హక్కులను నిర్ణయించెడి యుద్దేశమును చెప్పినప్రకారము నెఱవేర్చి యుండినట్లయినను, లేక న్యాయస్థానముల తీర్పులను చట్టముగా దృఢపర్చుటకు మాత్రమే యత్నించి యుండినట్లయినను, లేక సిలెక్టు కమిటీవారు బిల్లు విషయమై నిర్దేశింపఁబడిన యుద్దేశమునుండి తొలఁగి పోవక దానినే అనుసరించి యుండినట్లయినను, ఈ రిపోర్టును నిరాక్షేపముగా అనుమోదించుటకు నాకు లేశమైనను అనుమానము ఉండియుండదు. కాని, యిఁకముందు చూపఁబోవునట్లు వాడుకనుబట్టి యేర్పడిగాని న్యాయస్థానములద్వారా నిర్ణయింపఁబడిగాని ఉన్నట్టి హక్కులను సంరక్షించుటకు యత్నించను లేదు, తత్కాల స్థితులకు హానికరములుగా నుండెడి గొప్ప మార్పులు చేయకుండ మానను లేదు. కాఁబట్టి నేను భిన్నాభిప్రాయుఁడనై యున్నానని వినయపూర్వకముగా తెలుపవలసి యున్నది. అయినను, అట్లు చేయుటలో, బిల్లులోని ప్రసిద్ధమైన

సిద్ధాంతములను వాని ననుసరించి చేయఁబడిన ముఖ్యమయిన నిబంధనలను మాత్రమె యిపుడు గమనించెదను. వివరమయిన అంశములపై ఆలోచన సభలో బిల్లును గుఱించి ముందు యోచింపఁబోవు తరుణములో సవరణలను గుఱించి చెప్పుకొనెదను. నేను చర్చింపఁదలఁచిన యంశములు ఈ క్రింద వివరింపఁబడినవి:—

I. అధీనపు హక్కు.
II. బంజరు భూములు, వదలివేసిన భూములు, అప్పగించిన భూములు.
III. భూస్వాములు కొనుగోలు చేసిన, లేక వేఱువిధముగా చట్టపు సమ్మతమయిన ట్రాన్స్ఫర్లద్వారా పొందిన, భూములు.
IV. సముదాయపు భూములు.
V. అభివృద్ధి పనులు.
VI. భూస్వాములును రయితులును కరారులు చేసికొనుటకు స్వాతంత్ర్యము.
VII. శిస్తును హెచ్చించుటయు, తగ్గించుటయు.
VIII. శిస్తును ద్రవ్యరూపముగా మార్చుట.
IX. శిస్తు నిర్ణయము.
X. శిస్తు వసూలును ముజరా యిచ్చుటయు, నిలిపిపెట్టుటయు.
XI. వివిధాంశములు.

I.—అనుభవపు హక్కు.

''సాగుబడి కాఁదగిన పొత్తుభూమి'' అనుమాటను చెఱువు గర్భములు, సముదాయపు భూములు నౌకరి వరతు భూములు తప్ప, భూస్వామి ఖానిగీభూమి కానట్టి యితర భూమి అంతయు అని 3 * వ క్లాజు 10 వ సబ్ క్లాజులో నిర్వచించి, సాగుబడి కాఁదగిన పొత్తు భూమిని ఇప్పుడుంచుకొనియున్నట్టి లేక యిఁకమీఁద ఉంచుకొనుటకు అంగీకరింపఁబడునట్టి ప్రతి రయితును తన అధీన భూమిలో ఖాయమైన అనుభవపు హక్కు కలిగి

* 3 (16) వ సెక్షన్.

యుండు నని 6 వ క్లాజులో బిల్లు సర్వ సాధారణముగా నిబంధించుచున్నది. (1) పశువులను మేపుటకుఁగాను కరారు చేసికొని యిచ్చిన బంజరు భూముల విషయములో, (2) వాస్తవముగా అడవికిఁగానే భూస్వాములు ఉంచుకొని, వ్యవసాయ సంబంధమయిన పైర్లను తాత్కాలికముగా పెట్టుకొనుటకు కరారు చేసికొని యిచ్చిన భూములవిషయములో, (3) భూస్వామి తాను సాగుబడికి తెచ్చిన తేదినుండి యిరువది సంవత్సరములవఱకు, అట్లు తెచ్చిన భూముల విషయములోను, కొద్ది మినహాయింపులు చేసి యున్నవి. ఇదిగాక 9 * వ క్లాజులో అనుభవపు హక్కు వంశ పారంపర్యగా రాఁదగినది అనియు రయితు ట్రాన్స్ఫరు చేయఁదగినది అనియు ప్రకటితమయినది.

ఇదియే బిల్లుయొక్క (స్కీము) ఏర్పాటు కంతయు ఆధారమైనట్టియు రయితుకోసము నిబంధించిన స్వాతంత్ర్యములలో అనేకములకును ఆధారమైనట్టియు, ముఖ్యమైన హక్కు అని సర్వత్ర ఒప్పుకోవలసినది గదా. పైరీతిగా చెప్పఁబడిన హక్కునకు, ఎవనికైన తోఁచెడి మొదటి ఆక్షేపణ యేమనఁగా, ప్రస్తుతమం దుండు శాసనరూపమైనట్టియు న్యాయాధికారులు చేసినట్టియు చట్టముయొక్క ఆధారముతో చేయఁబడి ప్రస్తుతమం దుండెడి కరార్లను కొట్టివేయునట్లుగా, పైని దృఢముగా చెప్పిన ముఖ్యమైన హక్కు జరిగిపోయిన కాలమునకును ప్రయోగపడునట్లు సదరు క్లాజుచేయుచున్నది. సర్వసామాన్యముగాను ఖాయముగాను ఉండునట్లు ఉద్దేశింపఁబడిన అనుభవపు హక్కు ఏమాత్రమయినను నిలువఁదగినదే యని తీర్మానింపఁబడిన యెడల, సదరు నిబంధనయయినది బిల్లు చట్ట మగు తేదినుండి మాత్రము అములులోనికి వచ్చునట్లు చేయవలయును. ఆ నిబంధనయొక్క యోగ్యతల విషయమయి యోచించునపుడు. సదరు హక్కును అట్లు సర్వ సామాన్య మని నిర్ధారణ చేయుటకు సాధకముగాని ఆధారముగాని యేమియు లేదని నేను వినయ పూర్వముగా తెలుపవలసియే యున్నది. వేఱె యే ప్రావిన్సులోను అది అంగీకరింపఁబడలేదు. బెంగాలుకు అట్టి నిబంధనను చట్టమురీతిగా చేయుటకు ఇండియా గవర్నమెంటువారు ఉద్దేశించిన ఉద్దేశమును, ఇద్దఱు స్టేట్

* 10 వ సెక్షన్.

సెక్రిటరీలు (లార్డ్ హార్టింగ్టను, లార్డ్ కింబర్లి) స్పష్టముగా కొట్టివేసిరి. 1893 వ సంవత్సరములో మదరాసు గవర్నమెంటువారు ఈ రాజధానిలో చట్టమునకు ఆధారముగా దానిని ఒప్పుకొన మనిరి (1893 వ సంవత్సరము అక్టోబరు నెల 10 వ తేది గల, 890 రెవిన్యూ నంబరు గల గ. ఆ. 15 మొదలు 17 వఱకుండు పారాలు). మదరాసు హైకోర్టువారు ఒప్పుకొన్నట్లు పొరపాటుగా దృఢముగా చెప్పఁబడ్డప్పటికిని వారు దానిని ఒప్పుకొననే లేదు. పైని చెప్పిన అధికారులు ఉద్దేశించిన హక్కును ఒప్పుకోక నిరాకరించుచు వారిచ్చిన యే కాభిప్రాయమునకు కారణము ఏమనఁగా, ఈ దేశములో రెండు వేర్వేఱు విధములుగా ఏర్పడిన రయితులు-అధీనపు రయితులు, అనాధీనపు రయితులు—అని అన్నిచోట్లను ఉన్నారని వారు స్పష్టముగా ఎంచియుండిరి. 1881 వ సంవత్సరములో ఇండియా గవర్నమెంటువారు పాయకారి రయితు హోదాకుబదులుగా భూములయొక్క తరగతుల యేర్పాటును అనుభవపు హక్కుయొక్క అంగీకారమునకై ఆధారముగా తీసికొనుటకును, ప్రస్తుతపు బిల్లులోని "సాగుబడికాఁదగిన పొత్తు భూమి" కి ఈడుగా నున్న "రయితి" భూమికి యావత్తుకు కొద్ది మినహాయింపులతో ఆ హక్కును చేస్పుటకును, ఉద్దేశించినపుడు, స్టేట్ సెక్రిటరి (లార్డ్ హార్టింగ్టన్) గారు ఇండియా గవర్నమెంటుకు వ్రాసిన 1882 వ సంవత్సరపు ఆగష్టు నెల 17 వ తేది గల ఉత్తరములో ఇట్లు చెప్పిరి.—"మొట్టమొదట, మీ యుద్దేశము, బెంగాలులోనే కాదు ఇండియాలో అనేక భాగములలో నుండు ప్రజల భావములలోను ఆచారములలోను పాదుకొనియుండెడు భేదమును, అనఁగా, కాఁపురమున్నట్టి లేక నిలకడగానున్నట్టి వ్యవసాయదారునికిని కాఁపురముండనట్టి లేక నిలకడ లేనట్టి వ్యవసాయదారునికిని గల భేదమును, కొట్టివేయుచున్నది. రయితులకు వారి పూర్వీకపు స్థితిని హక్కులను తిరుగ ఇచ్చుటయే మీ దృఢమైన ఉద్దేశముగా నుండునపుడు, ఇది విపరీతముగాను అసపేక్షితముగాను ఉన్నదని నాకు తోఁచుచున్నది."

మదరాసు గవర్నమెంటువారు పైనిచెప్పిన 1893 వ సంవత్సరపు గవర్నమెంటు ఆర్డరులో ("బిల్ కమిటీ" యను కమిటీవారు తయారుచేసిన మసోదా టెనెన్సి బిల్లుమీఁది రెవిన్యూబోర్డువారి రిపోర్టును విమర్శించుచు)

స్టేట్ సెక్రిటరిగారియొక్క పైఁజెప్పిన అభిప్రాయమును పూర్తిగా అవలంబించి, "స్వానుదారుని ఖానిగీ భూములు కానట్టి యితర భూముల విషయములో, అనుభవముగల పాయకారీ రయితులకును అనుభవము లేని పాయకారీ రయితులకును గల భేదమును కొట్టివేయునట్టి బోర్డువారిచే సిఫారసు చేయఁబడిన స్కీము భూస్వామి విషయములో అధర్మముగాను అనుచితముగాను ఉండుననియు, పాయకారీ రయితతికములను అన్నిటిని ఒక్క అనుభవపుపాయకారీ రయితుయొక్క హక్కులలో ఇమిడ్చి వారి విషయములో భూస్వాములను కేవలము పన్ను పుచ్చుకొనువారినిగా చేసి అందువల్ల వారు భూస్వాములుగా నుండుటవలన కలిగెడు ఉపయోగమును తగ్గించు" ననియు ఎంచిరి. అయినను, ఎస్టేట్లలోని సాధుకరీతిగా అనుభవము లేని రయితులతో పాటి అనుభవము గల రయితులును ఉన్నారనుటను అంగీకరించి, గవర్న్మెంటువారు ప్రతిపాయకారి రయితతికమునకు అనుభవపు హక్కు చేరియుండుననని కోర్టువారు ఊహించవలయుననునట్టియు, భూస్వామి అది లేదని చెప్పు ప్రతి విషయములోను అట్లు లేదనుటను రుజువు చేయుభారము భూస్వామిదిగా చేయవలయు ననునట్టియు, 1882 వ సంవత్సరపు కమిటీయొక్క స్కీమును అంగీకరించి యీ ప్రకారము చెప్పిరి. "రుజువుచేయు భారమును పాయకారి రయితునుండి తొలఁగించి భూస్వామి మీఁద ఇట్లు మోపడము సరి యయినదిగాను క్రమమైనదిగాను ఉన్నది; ఇది ఫామిన్ కమిషన్ వారిచే సిఫారసుచేయఁబడిన విషయములలో ఒకటియయి యున్నది; ఈ మార్పువల్ల విశేష ఫలము కలుగుటయే గాక రయితునకు మిక్కిలి గొప్ప రక్షకము కలుగుచున్నది. అట్టి హక్కులను తీర్మానించుటలో రుజువుచేయు భారము మిక్కిలి ముఖ్యమైన విషయము. ఈ రుజువుచేయు భారమును ఒకనిమీఁద నుండి మఱి యొకనిమీఁద మోపుటవలననే ప్రస్తుతమునందుండు పాయకారీ రయితులలో చాలమందికి అనుభవపు హక్కు సిద్ధించునని గవర్న్మెంటువారు నిస్సందేహముగా తలఁచుచున్నారు.

పైని చెప్పిన మసోదా బిల్లు విషయమై అటు పిమ్మట చర్య యేదియు జరగక పోయినను, మదరాసు హైకోర్టువారు దానిననుసరించి నిబంధింప నుద్దేశించిన దానిని చేసి గవర్న్మెంటువారి యిష్టమును క్రియతః నెఱవేర్చిరి.

ఆ న్యాయస్థానమువారు, విరుద్ధముగా కరారుగాని లేక విశేషమైన ఆచారముగాని ప్రదేశాచారముగాని ఉన్నట్లు రుజువు లేనప్పుడు, రయితు తన బాకీని చెల్లించుచుండు నంతవఱకు తన భూములను అనుభవించుటకు హక్కు కలిగియుండుననియు, అట్లు చెల్లించుటకు తప్పిపోయినను లేక యితరవిషయములో తప్పిపోయినను చట్టమువలన నిబంధించి యుండుచర్య జరిగించియే రయితు వెడలఁగొట్టబడవలె ననియు, ఆఖరుగా విధించియున్నారు (ఇ. లా. రి., 20 మదరాసు. 299 వ పుట) ఇదిగాక, ఒక రయితును వెడలఁగొట్టుటకు ఆ రయితు భూమిని భూస్వామివద్దనుండి పొందినాఁడని రుజువుచేయుటమాత్రమే చాలదనియు, బంజరు భూములలో లేక వదలిపెట్టఁబడిన భూములలో రైతులను ప్రవేశింప నిచ్చునప్పుడు సదరు రైతులు, అధీనములోనున్న జమీందారీ భూములను అంతకు ముందు అనుభవించుచుండినవారు ఏ షరతులతో అనుభవించిరో ఆషరతులతోనే వారును అనుభవించవలయుననెడి యుద్దేశముతో అట్లు ప్రవేశింప వచ్చుచున్నారని సాధారణముగా ఊహించుకొనవలసి యుండుననియు, అయినను అట్టి మామూలు విషయము తన యెస్టేటులో లేదనిగాని, తనకును రయితుకును దానికి విరుద్ధముగా ఒక కరారు కలదనిగాని రుజువుచేసి అట్టి ఊహను పోఁగొట్టుటకు భూస్వామి అర్హుఁడై యుండుననియు, వారు విధించిరి.

పై సందర్భములనుబట్టి ప్రస్తుతపు చట్టము హైకోర్టువారి తీర్మానమును,—అనఁగా అధీనభూమియయినది "అనుభవపు" అధీనభూమి యని ఊహింపవలయు ననుటయు, భూస్వామి కాదను నెడల, దానికి విరుద్ధముగా విశేషమైన యాచారముగాని ప్రదేశాచారముగాని లేక కరారుగాని ఉన్నదని రుజువుపఱ్చి ఆయూహను పోఁగొట్టుటకు స్వతంత్రుఁడై యుండుననుటయు,—మించిపోఁగూడ దని నేను సిఫారసు చేసెదను. దీనివల్ల, ప్రస్తుతపు విషయమును అమోదించువారు ఆధారముగా ఎన్నునట్టి నాడుక రూపమైన హక్కులన్నియు ఏమాత్రము చెడకుండ నిలుచును. ప్రస్తుతపు బిల్లుయొక్క ఉద్దేశములనియు కారణములయు వివరణములో, "విరుద్ధమయినది చూపునంతవఱకు ప్రతిరయితుకును వాని యధీనభూమిలో నంతకు వానికి అనుభవపుహక్కు కలదని ఊహించవలయును" అని తెలుపఁబడినది, మఱియు అసలు

మసోదా చేసినప్రకారముగా నుండెడు 12 వ క్లాజుయొక్క మార్జిను లోనిపరా యయినది, ఆ క్లాజులోని మాటలు, ఒక ఊహకంటె కొంచెము ఎక్కువగా విధించినట్లు తెలిపినను, ఈ యభిప్రాయమునే స్థిరపఱిచినది. కాని, కమిటివారు సవరించినట్లుండు బిల్లులోని 6 (1) వ క్లాజు, సదరు హక్కు సర్వసామాన్యమనియు, స్వతంత్రించు వర్తించునదనియు తెలుపుచుసందేహ నివర్తి చేసివేసెను.

భూమిని అధీనమందుఁగల ప్రతిమనుష్యుఁడును మహసూలులో నొక మామూలు భాగమును గాని లేక దానికి తుల్యమయిన దానినిగాని చెల్లించునంతవఱకు ఆభూమిని తన యధీనమందుంచుకొని యుండుటకు హక్కు కలిగి యుండుననుటకు ఈ దేశములో సామాన్యమైన చట్ట మున్నదని చెప్పఁబడుచున్నది. అట్లు చెప్పుటకు ఆధారముగా, భూమి దున్నినవానికే సొంతము అన్నట్టి మనుధర్మశాస్త్రములోని యొక ప్రాచీన శ్లోకము చెప్పుచున్నారు. అట్టి పురాతన సూత్రములు వ్యవహారములో, హిందూ. మహమ్మదీయ ప్రభువుల కాలములోను, వారికి వెనుక వచ్చిన బ్రిటిష్ గవర్నమెంటువారి కాలములోను భూమిసంబంధమైన చట్టమునకు ఆధారముగా ఎప్పుడును అంగీకరింపఁబడలేదని అభిప్రాయపడునట్టి బేడెన్ పవల్ వంటి ప్రామాణికుల అభిప్రాయములను సూచించకయే, విపులార్థ ప్రయోగము కలదిగా స్థాపింపబడ్డ అనుభవపు హక్కు అయినది ఎవరికైన అన్వయించునేని, అది మొట్ట మొదట వచ్చి నేలకొన్నవారికిని లేక వారి సంతతివారికిని మాత్రమే అన్వయించును అని సదరు సిద్ధాంతములనుబట్టి చూపఁగలను. ఇతర ప్రావిన్సులలో దీనిననుసరించియే చట్టము ఏర్పాటుచేయ బడినట్లు స్పష్టముగా కనుపడుచున్నది. అయినను బెంగాలులోను నార్త్‌వెస్ట్ ప్రావిన్సులోను అనుభవములేని రయితులు అనుభవపు హక్కు పొందుటకు అనుకూలములు కలిగింపఁబడియున్నవి. ఈ రాజధానిలోని అనేకమైన యెస్టేట్ల విశేష సందర్భముల ననుసరించి అనేకమైన దక్షిణ జిల్లాలలో అనుభవపు హక్కు సాధారణముగా నుండఁగా, ఉత్తరజిల్లాలలో అది అరుదుగాఁగాని లేక బొత్తిగా లేకయే గాని ఉన్నది. ఈ విషయమునుబట్టి చూడఁగా, ఒక పార్టీకన్నను ఇంకొక పార్టికి అనుకూలమగునట్లుగా రాజధాని కంతకును ప్రయోగ పడునట్లు చట్ట సంబంధమైన

యొక సిద్ధాంతమును విధించుటకు వాదయుక్తమైన కారణము లేనట్లగపడినను రయితునకు అనుకూలముగా చెప్పఁబడిన విషయముల కన్నిటికంటె హెచ్చైనదిగా నుండెడు హైకోర్టువారియొక్క విధానములను అములుజరుపుటకు నేను ఏయాక్షేపమునుచేయను. అయినను, ప్రతివ్యాజ్యెములో నీ విషయము సాక్ష్యమునుబట్టి తీర్మానింపఁ బడవలసినట్లు వదలినయెడల, వ్యాజ్యెముల కుండఁగూడని యవకాశము కలుగునని తోఁచినపక్షమున, ముందు గవర్న్మెంటువారు కోరినమీఁదట 1898 వ సంవత్సరపు టెనెన్సీ బిల్లును గూర్చి యొక ముఖ్యమైన యాదాస్తును, అప్పుడు మదరాసు అఫిషియేటింగ్ ప్రధాన జడ్జీ హోదాలో, షెప్పర్డు దొరగారిచే, అనుభవములో నుండు అధీనభూములను అనుభవములో లేని అధీనభూములనుండి ఒకేసారిగా వేఱు పఱచుటకుఁగాను, తెలియఁజేయఁబడిన పద్ధతిని జ్ఞప్తిచేసెదను, అతఁ డిట్లుచెప్పెను:—జమీందారి ప్రదేశములలో, భూమియందు శాశ్వతమైనహక్కుల నార్జించినవారిస్థితిని బలపఱుచుటకు చట్టపునిర్మాణమావశ్యకమనుట నిస్సంశయము. ఈవిషయములోను మఱికొన్నివిషయములలోను 1865 వ సంవత్సరపు చట్టములోని లోపములు చాలకాలముగా ఒప్పుకొనఁబడియున్నవి. జమీందారిని కల్పించుటకు పూర్వమే భూమికి హక్కు కిలిగియున్న రయితులను, ఇటీవల పాయకారీలుగాఁ చేర్చుకొనఁబడిన రయితులను, ఒకేస్థితియం దుంచుట కోరఁదగిన యంశమా యనుట అదివేఱె విషయము. . . . . . . ఇక్కడ స్థితిని, 1885 వ సంవత్సరపు అక్టునుగూర్చి యోచించుచున్న కాలములో బంగాళములో నున్న దానివంటిదిగాక మిక్కిలి వేఱుగా నున్నదని యొప్పుకొనవలసిన దని నేను తలఁచుచున్నాను. అచ్చట, ఉన్నచట్టమును సవరణ చేయవలసి యుండెను : ఇచ్చటనో, చట్టమేదియు దాని ననుసరించి నడుచుకొనుటకు ఇదివఱలో ఏర్పడి యుండనందున, కడచిన ముప్పది సంవత్సరముల కాలములో వ్యాజ్యెములలో ప్రసిద్ధపఱుపఁబడిన చట్టపు ఆధారముమీఁదచేసికొనఁబడిన కరారులను రద్దు చేయుటకుఁగాను, అనుభవదార్లలో రెండు తరగతులను ఒకటిని మఱొకటిగా భ్రమపడునట్లుగా చేయు టకుఁగాను, సిద్ధాంతరూపమైన చట్టపువిధులను నూతనముగా కల్పించునట్లు ఉద్దేశింపఁబడినది. చిరకాలముగ నుండు రయితునకును జమీందారునకును న్యాయముగ నుండఁ

గలందులకై, పైనిచెప్పిన రెండుతరగతుల అనుభవదార్లను వేఱుపర్చవలయును. 1865 వ సంవత్సరమున నీ (తరగతులకుఁగల) భేదమును వదలిపెట్టవలె ననెడి యభిప్రాయము లేదనుట, ఆగష్టునెల 16 వ తారీఖు గల జాబునుండి యెత్తిన భాగమువలన విశదమగుచున్నది. (ఈయాద్దాస్తు నేను వ్రాయ నారంభించిన తర్వాత క్రోలుదొరగారు ఆజాబు నకలొకటి దయచేసి నాకుఁ బంపిరి); ఏల యనఁగా ఆజాబులో, వంశపరంపరగా నుండునట్టి లేక అచ్చటనే కాఁపుర ముండునట్టి రయితులకును, భూస్వామి యిష్టముమీఁద నుండునట్టి పాయకారీలకును తారతమ్యము చూపఁబడి యున్నది. ఇప్పటికిని. ఈరాజధానిలో కొన్ని ప్రదేశములలో మాత్రమే, అదియు కొన్ని జమీందారీలలోనే, పరంపరగా నుండురయితుయొక్క స్థితి మాఱిపోయియున్నదని నాకు తెలియ వచ్చుచున్నది. ఏడిస్ట్రిక్టులలో అట్టి రయితుల స్థితి కిదివఱకెన్నఁడును బాధకములేకుండ అనుకూలమైన చర్యయుండెనో ఆచర్యకంటె వేఱె చర్యను, పైజెప్పఁబడినట్టి డిస్ట్రిక్టులలో నుండు రయితుల విషయములో అవలంబింప వలయు నని నాకుఁ దోఁచుచున్నది. . . . . . . అనేక సంవత్సరములుగ తమ యనుభవములో భూములున్నను, ఇజారాదారులకంటె నెక్కువ హోదా లేకయు, అట్టి యెక్కువ హోదా తమకు గలుగు నను నాశయయిన లేకయు తమకు పూర్వమునుండి వంశపారంపర్యముగా వచ్చెడు రయితుల నుండి తమహక్కులను ఏవిధముచేతనైనను బొందనట్టియు, రయితులు ఒక జమీందారీలో నుండవచ్చును. . . . .

దీనికి విరుద్ధముగా, వాస్తవముగా పూర్వమున్న రయితులకు న్యాయమైనవారసులయ్యును, ఇటీవల పాయకారీల స్థితి నంగీకరించునట్లు ప్రేరేపింపఁబడిన రయితులును ఉండవచ్చును. వీరి పక్షమున మాత్రమే సంరక్షణార్థమైన చట్టపు నిర్మాణముకంటె హెచ్చుగా నేదైన న్యాయముగ నడుగవచ్చును. ఈ యభిప్రాయముతో, రాజధాని కంతటికిని ఉపయోగించునట్లుగా ఏర్పఱుపఁబడిన బిల్లుయొక్క II, III, IV, XII అధ్యాయములలో గొప్పభాగమును, ఇదివఱకే నేను చూపినట్లు సంరక్షణాను రూపమైన క్లాజులను, తీసివేసి, మన పారంపర్యముగా వచ్చు రయితుల హక్కులు ఏవిషయములలో ఆక్రమింపఁబడినవో ఆ విషయములకు ఒక ప్రత్యేకపు అధ్యాయములో లేక IX వ

అధ్యాయములో ప్రత్యేకపు క్లాజులలో నిబంధించి, యేదయిన నొక నిర్దిష్ట ప్రదేశ విషయములో ఆలోచనసభలోని గవర్నరుగారు తమకు యుక్తానుసారముగా (నిబంధించినదానిని) ప్రయోగపర్చునట్లు, ఏర్పాటు చేయవలెనని కోరుచున్నాను. ప్రస్తుతముండు అనుభవదార్ల విషయములో వారి హక్కు కరారువలననే గలిగినదా లేక 1871 సంవత్సరమునకు బూర్వము వంశపారంపర్యముగ వచ్చు రయితులుగా భూమిని ఉంచుకొనియుండిన పూర్వీకుల నుండి గలిగినదా యని తెలిసికొనుటకును, వెనుకటి విధమైనదిగ నున్నయెడల దానికి విరుద్ధముగనుండు ఏలాటి కరారునైన రద్దుచేయుటకు కోర్టువారి కధికార మిచ్చుచు నొకన్యాయ సంబంధమైన విచారణ చేయుటకా యధ్యాయములో విధింపఁబడవలయును. ఈ పద్ధతి యవలంబింపఁ బడినయెడల, బిల్లు మొత్తముమీఁద పూర్వమున్నదానిని బొత్తిగా మార్చునట్టి స్వభావము కలది యని చెప్ప సాధ్యము కానేరదు : ఏలయనఁగా, ఆ ప్రత్యేకపు అధ్యాయమును లేక క్లాజులను, వానిపని తీరిన వెనుక, రద్దుచేయవచ్చును.

షెప్పర్డు దొరవారిచే పై విధమున సిపారసు చేయఁబడిన విచారణయయినది, బిల్లులోని అధీనపు వాక్కునుగుఱించి వివాదపడుచున్న యెస్టేట్లలో 144 మొదలు 147 క్లాజులనుబట్టి సర్వేకును హక్కుల రెకార్డును తయారు చేయుటకును నిబంధించునట్టి యీ బిల్లుయొక్క స్కీములో చేరియుండుట బాగుగానుండవచ్చు నను విషయమును గమనించినయెడల, సదరు విచారణ సాధ్యమయినదిగానే యగపడును. ఇంకొక ముఖ్యమయిన విషయము గమనించవలసి యున్నది. శాశ్వత ఫయిసలాయితి కాలమప్పుడు మిరాసీ హక్కు ఉండిన డిస్ట్రిక్టులలో, మిరాసిదారులు అప్పుడు జమీందారి భూములను కొనిరి. ఆ డిస్ట్రిక్టులలోని వ్యవసాయదారులు వారియిష్టము ననుసరించిన పాయకారి రయితులయి యుండిరి. జమీందారి హక్కునుమిరాసి హక్కును కల్పుకొనిన జమీందారులు, తమ యధీనపు హక్కులను పోఁగొట్టుకొనినవారలుగా ఎప్పటికిని చెప్పఁబడఁజాలరు. ఏలయనఁగా వాస్తవముగా అనుభవించు చున్నవారు సదరు జమీందారుల యిష్టము ననుసరించిన పాయకారీ రైతులయి యుండిరి. ఈసందర్భమును ఆనరబిల్ ఫార్బ్సు దొరవారు బిల్లును

సభలో ప్రవేశపెట్టినపుడు చెప్పిన మాటలలో ఒప్పుకొని యున్నారు. నేను చెప్పిన అంశమును సూచించుచు, వారు (ఈ క్రిందివిధమున) నుడివిరి:—

"జమీందారి హక్కులను కొనిన మిరాసిదారు విషయము ఆనరబిల్ ముత్తుకుమారస్వామి మొదలారిగారు సూచించినపుడు, వారు హెచ్చు తక్కువగా ఇట్టి అసంగతమునే చూపిరి. అట్టి సందర్భములో కొనుగోలుదారుఁడు రయితుగాను భూస్వామిగాను ఉండును. ఆభూములును వానియింటి దొడ్డిభూములుగా ఉండును. తనయెస్టేటులోని రయితుయొక్క హక్కును సంపాదించుకో నీయకుండ జమీందారుని ఈ బిల్లు ఆటంకపఱుచు, నప్పటికిని, రయితు ఏమో తనభూములకు జమీందారుఁడుగా కావచ్చును." మిరాసీ-జమీందారి భూములు విశేషముగానున్నట్టి చెంగల్పట్టు డిస్ట్రిక్టులో ఈ రీతి ననుసరించిన సంగతులు జరుగు చున్నవి. జమీందారునకు బొత్తిగా మిరాసి హక్కు లేనప్పుడు, ఎస్టేటు సామాన్యమయిన వెల యుండును. గ్రామములోని మిరాసి హక్కులో ఆతనికి ఒక భిన్నమయినభాగ ముండినయెడల, ఆ మిరాసి హక్కులోని భాగమునకుఁగాను, ఆయెస్టేటు జాస్తి వెల గలిగియుండును. గ్రామములోని మిరాసి హక్కు యావత్తును ఆతనిది గానే యుండునెడల (జమీందారి హక్కునకు ఉమ్మడి అధీనదారు లుండునపుడు తప్ప, డిస్ట్రిక్టులో అంతటయును ముఖ్యముగా ఈ తీరుననే యున్నది) ఎస్టేటుయొక్క వెల అంతకంటె మించి యుండును. బిల్లులోని యిప్పటి నిబంధన యీ అమూల్యమైన హక్కును అంగీకరించ లేదు (7 వ క్లాజును చూడుము), ఏలయనగా, ఇఁకమీఁద, మిరాసీ హక్కు గల జమీందారుఁడు తన హక్కులు అన్నిటిని ఒక గుంపుగా విక్రయించఁ బోయినచో, కొనుగోలు దారుఁడు జమీందారునియొక్కయు రయితుయొక్కయు మొత్తపు హక్కును తనలో ఐక్య పర్చుకొనుటవలన తనకు రయితు హక్కు నిలిచిపోవును కాఁబట్టి, జమీందారి హక్కుమాత్రము ఎంత వెల అగునో అంతకంటె హెచ్చు వెల యిచ్చుటకు సమ్మతించఁడు, గనుకమిరాసీహక్కు ఉన్నందువలన ఎస్టేటుకుఁగలిగిన హెచ్చు నెల పోనే పోవును. అంతకంటె విశేషమయినది యేమనఁగా, ఆ నిబంధనలో ఒక వైపరీత్య మున్నది. జమీందారి హక్కు సంతయునుకొన్న పక్షములో కొనుగోలుదారుఁడు అనుభవపు హక్కును పోఁగొట్టుకొనును,

దానిలో నొక భిన్నభాగమును మాత్రము కొన్నచో అట్లు పోఁగొట్టుకొనక తప్పించుకొనును. ఈసందర్భముల స్థితి యెట్లు తేలుచున్నదనఁగా, 1898 వ సంవత్సరమునకు ముందు జరిగిన ట్రాన్స్ఫర్ల విషయమై 7 వ క్లాజుయొక్క 4 వ సబ్ క్లాజులో ఉద్దేశింపఁబడిన రక్షణము ఉండినప్పటికిని, ఆచరణలో జమీందారుడో లేక కొనుగోలుదారుఁడో, మిరాసీ లేక అనుబవపు హక్కు అనెడి అమూల్యమయిన సొత్తును పోఁగొట్టుకొను చున్నాఁడు.

II. బంజరు భూములు, అప్పగించిన భూములు, వదలివేసిన భూములు.

ఉద్దేశములయొక్కయు కారణములయొక్కయు స్టేటుమెంటు, "జమీందారి సెటిల్మెంటువలన సాగుబడి భూముల విషయములో కలిగిన స్వామ్యపు హక్కులకంటె జాస్తి హక్కులు బంజరు భూములవిషయములో కలుగ లేదు" అని, ఖచితముగా చెప్పుచున్నది. ఇట్లు చెప్పుటకు బొత్తిగా ఆధారము లేదనియు స్థాపించుట సాధ్యముకాదనియు నేను విన్నవించుకొనుచున్నాను. బేడెన్ పవల్ గారు [బ్రిటిష్ ఇండియా లాండ్ సిస్టెంసు, 1 టి వాల్యూమ్, 230 వ పుటలో] "బంజరు నెడల లేక అనాధీన భూములయెడల దొరతనము వారికిఁ గల హక్కును గుఱించి ఎప్పుడును సంశయము కలుగ లేదు" అనియును, [అదే పుస్తకము 236-వ పుటలో] అట్టిభూమి "ప్రభువుయొక్క అధికారము క్రింద నేయుండి, వారికి ఇష్టము వచ్చినట్టుగా ఇయ్యఁబడి, టూకీగా అది దొరతనమువారి సొత్తై" అనియును, [అదే పుస్తకము,236-వ పుటలో] "అన్ని బంజరు భూముల విషయములో దొరతనమువారి కుండు నిస్సందేహమయిన హక్కును బ్రిటిష్ గవర్నమెంటువారు నిలుపుకొనిరి" అనియును, చెప్పుచున్నారు. శాశ్వత ఫయిసలాయితీ బట్టి యీభూములు "ఏ జాస్తి శిస్తు గాని లేకుండ జమీందారులకు శాశ్వతముగా ఇచ్చివేయఁబడినవి" (అయిదవ రిపోర్టు, 2 వ వాల్యూమ్, 324 వ పుట.)

గవర్నమెంటుక్రింద కేవలము ఇజారాదారులుగా నుండినవారు తప్ప, పర్మనెంటు సెటిల్మెంటు కాలమప్పుడు ఉండిన జమీందారులు పర్మనెంటు సెటిల్మెంటుకు సంబంధములేకయే స్వతంత్రముగా. తమ యెస్టేటులలోని బంజరు భూములకు సొంతగాండ్రుగా నుండిరి; కాఁబట్టి సదరు సెటిల్మెంటు చేసినది యేమనఁగా సదరు భూములలో వారి కుండు హక్కులను స్థిరపఱిచి

వేసెను. అంతకు ముందు ఉన్నటువంటియు అప్పుడు క్రొత్తగా ఏర్పఱుపఁబడినట్టియు ఇతర జమీందారులకు (ఇజారాదారులు), గవర్నమెంటువారు, అట్టి భూములలో తమకు నిస్సందేహముగనున్నట్టి హక్కును ట్రాన్స్‌ఫరు చేసిరి. పర్మనెంటుసెటిల్‌మెంటు కానప్పుడు "జాగీరు" (చెంగల్పట్టుజిల్లా) లోని యెస్టేట్ల విషయమై సాధారణ విక్రయపు షరతులు, "భూములను(ఎస్టేట్లను) కొనుగోలు చేయువారందఱును గవర్నమెంటువారు కుల్లుమీఁద భూమి ఖామందు హోదాలో చెలాయించుచున్నట్టి ప్రభుత్వాధికారమును పొందుదురు" అని తెలియఁజేసి యున్నవి. [(18) వ షరతును చూడుము]. పర్మనెంటు సెటిల్‌మెంటునుబట్టి బంజరు భూములలో శాశ్వతపు హక్కులుకల్పింపఁబడిన విషయము ఎట్లు చెలామణి అగుచుండినదో ఎట్లు తత్కాలములో భావింపఁబడినదో ఆ సంగతి, యీ క్రింది షరతులతో ఇజారాదారులు వ్రాసి యియ్యవలసిన కవులు నమూనాను నిర్ణయించునట్టి, 1808 వ సంవత్సరము మేనెల 25 వ తేది గల రెవిన్యూ బోర్డువారి (రెసొల్యూషను) తీర్మానము ద్వారా తెలియవచ్చుచున్నది. ఆ షరతులు—"మీరు (ఇజారాదారు) సాగుబడి భూములకు సర్వేవలన ఏర్పడిన దానికంటె హెచ్చుతీరువను అడుగకుండుటకు సమ్మతించ వలసినది, దానికి ప్రతికారముగా అన్ని బంజరు భూములను సాగుబడి చేయుటకు మీరును రైతులును ఏ విధముగా ఒకరితో నొకరు ఒడంబడుదురో అట్టి యేర్పాటు మీరు వారితో చేసికొనుటకై మీరు స్వేచ్ఛగా ప్రవర్తింప నగునని నిర్ధారణచేయడమైనది." ఇందునుబట్టి బంజరు భూముల మీఁద తీర్వకు పరిమితి యేమియు విధించలేదు. సెటిల్‌మెంటు కాలమప్పుడు (ప్రోప్రయటర్లకు) స్వానుదార్లకు కల్పింపఁబడిన బంజరుమీఁది హక్కులు అప్పు డప్పుడు న్యాయస్థలములలో అంగీకరింపఁ బడియున్నవి. 1834 వ సంవత్సరములో ప్రివికౌన్సిలువారు బంజరు భూముల విషయములో తమకు యుక్తానుసారముగా కరారులను చేసికొనుటకు స్వానుదార్లకు అధికారమిచ్చినట్టి 1802 వ సంవత్సరపు 30-వ రెగ్యులేషను 15 వ సెక్షను యొక్క వాస్తవార్థప్రకారము, స్వానుదారుఁడు తనకు యుక్తానుసారము, బంజరును సాగుబడికాని భూములను పరాధీనము చేయఁగలుగునని తీర్పు చెప్పిరి (నీలాద్రిరావు వెంకటపతిరాజు; 3 నాప్, 23). ఇంతకు ముందుగా

చెప్పఁబడినప్రకారము, మదరాసు హైకోర్టువారు, భూస్వామియొక్క యుద్దేశమును గుఱించి ఆక్షేపణార్హమయిన యూహకు లోనయి గుత్తనుగుఱించి కాలపరిమాణము వగైరాల విషయములో తన సొంత షరతుల మీఁద బంజరు భూములను సాగుబడికి విడుచుటకు భూస్వామికి హక్కు కలదని ఒప్పుకొని యున్నారు. 1852 వ సంవత్సరములో రెవిన్యూ బోర్డువారికిని తమకును జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములలో మదరాసు గవర్నమెంటువారు ఈ యభిప్రాయమునే అంగీకరించియున్నారు. (స్లోన్స్ జుడిషల్ అంఢ్ రెవిన్యూకోడు, 164 వ పుట). ఇంతకు ముందు (14 వ పారాలో) సూచింపఁబడిన 1893వ సంవత్సరపు గవర్నమెంటు హుకుములో, మదరాసు గవర్నమెంటు వారు, భూస్వామియొక్క సొంత భూమినుండి సాగుబడి కాఁదగిన బంజరును తొలఁగించుటవలన, "పర్మనెంటు సెటిల్మెంటు కాలములో భూస్వాములకు గవర్నమెంటువారు ఇచ్చిన బంజరు భూములలోని హక్కులు రద్దు అగును గనుక" వానికి అన్యాయము గలుగు ననియును, రయితువారీ ప్రదేశములలోని బంజరు భూములను ఫైసల్ చేయు విషయములో గవర్నమెంటువారు తమకు ఎట్టి నిర్బంధములను కల్పించుకొనక, శిస్తు చెల్లించుటకు మాత్రము లోఁబర్చి అట్టి భూములను ధారాళముగా అనుభవించుకొనుటకు ఉత్తరువు ఇచ్చుచుందురనియును, మఱియును షుమారు వానిని వెలకు విక్రయింతురనియును, చాల కాలమునకు పూర్వము గ్రామ సముదాయములవారికి సదరు భూములలో ఉండియున్నట్టి దేవయిన సముదాయపు హక్కులోనిభాగము, అనఁగా ఇప్పుడు దరఖాస్తు విధులనుబట్టి ఆయా స్థలములలో నివసించెడు దరఖాస్తుదారులకు ఇయ్యఁబడిన ప్రాధాన్యమైన హక్కుల రూపముగా నిలిచియున్న సదరు భాగమైనది, అభిమాన పూర్వముగా మాత్రమే ఇయ్యఁబడుచున్నదనియును, చూపుచు బంజరు భూములలో భూస్వామి కుండు హక్కులను మట్టుచేయుట యుక్తముగా నుండదని చెప్పి, పర్మనెంటు సెటిల్మెంటప్పుడు బంజరు భూములను ఇచ్చుటనుగుఱించి పైని సూచింపఁబడిన అయిదవ రిపోర్టులోని వాక్యమును తమతీర్పునకు ఆధారముగా ఉదాహరించిరి.

ఈ బిల్లును సభలోనికి తెచ్చునపుడు ఆనరబిల్ ఫార్బ్స్ దొరగారు ఇండియా గవర్నమెంటు వారి జాబులోనుండి ఒగ భాగమును చదివినది నేను

మఱచిపోలేదు. ఇండియా గవర్నమెంటు వారుచెప్పిన దేమనఁగా: "పర్మనెంటు సెటిల్మెంటువలన జమీందారులకు బంజరు భూముల విషయములో తమ యిష్ట ప్రకారముగా ప్రవర్తించుటకుసంపూర్ణమైన హక్కు ఇయ్యఁబడినదను అభిప్రాయమును ఇండియా గవర్నమెంటువారు అంగీకరించుటకు ఉద్యుక్తులై యుండలేదు. ఈ యంశము బెంగాల్ టెనెన్సీ ఆక్టు పుట్టు సందర్భములో పూర్తిగా చర్చింపఁబడినది. దానివలన బెంగాల్ పర్మనెంటు సెటిల్మెంటప్పుడు అధీనపు హక్కులకు ఎడమియ్యని ఖామూర్ లేక సీర్ భూములలో బంజరు చేరలేదను అభిప్రాయము తేలెను. మదరాసులోని పర్మనెంటు సెటిల్మెంటుకు సంబంధించిన విధులును రెగ్యులేషనులును బంగాళములో నున్నవానికి భిన్నములుగా నున్న సందర్భములలో రయితుల హక్కులను బాధ్యతలను మఱింత జాస్తిగా కాపాడునవిగా మాత్ర ముండెను. ఈ విషయమునుగుఱించి, 1793 వ సంవత్సరపు 8 వ బెంగాల్ రెగ్యులేషనుయొక్క 37, 39 సెక్షనులను, మదరాసులోని భూముల పర్మనెంటు సెటిల్మెంటు విషయములో కలెక్టర్లకు జారీ చేయఁబడిన ఉత్తరువులయొక్క 25, 34 పారాలను, చూతురని కోరుచున్నాను. ఈ యుత్తరువులయొక్క 27 పారాను ఆధారము చేసికొని పర్మనెంటు సెటిల్మెంటు వలన జమీందారులకు బంజరు భూములలో పరిపూర్ణమయిన హక్కులు ఇయ్యఁబడిన వని చెప్పు అభిప్రాయమునకు ఆ పారా యెడమియ్యనట్టు కనఁబడుచున్నది. ముందు చెప్పఁబడిన పరాలను గమనించిన యెడల, ఆ పారాయొక్క నిజమయిన యర్థము, జమీందారులు ముఖ్యముగా తమ లాభము నిమిత్తము అట్టి భూములకు ఏర్పడియుండు రేట్లప్రకారము, ఒప్పుకోబడియుండు దేశాచారములకు లోఁబడి, కౌలు కిచ్చుటకు వారికి అధికారము ఇయ్యఁబడినట్లు కనఁబడుచున్నది. భూమి ఖామందుయొక్క యింటి దొడ్డిలో అనుభవపు హక్కు పెరగకుండ ఆటంకపర్చుటకు ఇండియా గవర్నమెంటు వారికి ఏ యాక్షేపమును లేదు. కాని, బంజరు భూముల విషయములో చేయఁబడెడి యట్టి యేలాటి సలహాను వారు దృఢముగా ఆక్షేపించుచున్నారు. బంజరుమీఁద అనుభవపు హక్కు వృద్ధికాకుండ తొలఁగించుట దేశాచారమునకు వ్యతిరిక్తముగను ప్రజలయెడ అవలంబించవలసిన పద్ధతికి విరుద్ధముగను ఉండునని వారు భయపడుచున్నారు." ఈ వాక్యమంతయును చదువఁగా,

అందులో కేవలము నొక్కి చెప్పడముతప్ప అంతకంటె జాస్తిగా ఏదియు నాకగపడలేదు, బెంగాల్ టెనెన్సీ బిల్లును సుప్రీము కౌన్సిలువారు ఆలోచించుచుండినప్పుడు ఆయంశమునుగుఱించి జరిగిన చర్చలలో ఈ విషయమును విశదపఱుచునట్టివి యేవియును నాకు దొరకలేదు. ఇండియా గవర్నమెంటువారు బెంగాలులోని లోయర్ ప్రావిన్సుల 1793 వ సంవత్సరపు 8 వ రెగ్యులేషనులోని 37, 39 సెక్షనులను సూచించుచున్నారు. వానిని చదివి చూచినయెడల, అవి, అంతకు ముందే అనుభవించుకొనఁబడిన జమీందారులయొక్క సొంత భూములకుమాత్రమే సంబంధించినట్లు అగపడుచున్నవిగాని ఊహించి చూచినను కూడ బంజరు భూములకు సంబంధించినవిగా అగపడలేదు. తర్వాత మదరాసు పర్మనెంటు సెటిల్మెంటునుగుఱించి కలెక్టర్లకు జారీచేయఁబడిన యుత్తరువులలోని 25, 34, పారాలు సూచింపఁబడియున్నవి. సదరు 25 వ పారా, అంతకు పూర్వమే జమీందార్లచే కలుపుకొనఁబడినట్టి సొంత భూములను గుఱించినదిగాను, అంతకు పూర్వమే వారి నౌకర్లును అనుచరులును ఉంచుకొనియున్న భూములనుగుఱించినదిగాను ఉన్నది. 34 వ పారా, నేలలో స్పష్టమయిన స్వత్వము లేకుండ సర్కారు బాకీని చెల్లించుచుండు సంతవఱకును అనుభవపు హక్కు గలిగియుండు రయితుయొక్క సాధారణపు హక్కులను స్వాతంత్ర్యములను గుఱించినదిగానున్నది. సదరు ఉత్తరువులలో మఱియొకచోట బంజరు భూములనుగుఱించి స్పష్టముగా చేయఁబడిన విరుద్ధ నిబంధనలుండఁగా, ఈ పారా ఆబంజరు భూములనుగుఱించిన దనుట, నిరూప్యవిషయమును నిరూపించినట్లుగా భావించుటయే యగును. ఈసందర్భములలో, ఇండియా గవర్మెంటువారిచే చేయఁబడిన సూచనలు కేవలము విషయాంతరములనియును, జమీందారులకు బంజరు భూములను శాశ్వతముగా ఇచ్చుటనుగుఱించి స్పష్టమయిన భాషలో తెలిపెడు ఆ యుత్తరువులలోని 27 వ పారాకు వారు చెప్పిన యర్థము కొంచెమైనను తగియుండ లేదనియును, నేను విన్నవించుచున్నాను. ఇండియాగవర్నమెంటువారియొక్క లీలవంటి హేతు వాదమును ఆధారము చేసికొని, యీ విషయమును గుఱించి బాగుగా తెలిసినవారియొక్క స్పష్టమగు అభిప్రాయములను త్రోసివేయుట కష్టము. బెంగాలులో బంజరు భూముల మీఁద జమీందారునికిఁ గల హక్కులను

గుఱించి పూర్వము బెంగాలులో ఛీఫ్ జస్టిసుగా నుండిన సర్ రిచ్చర్డ్ గార్తు గారు, 1880 వ సంవత్సరము జనవరి 8 వ తేది గల ఒక యాదాస్తులో (ఈక్రింది విధముగా) చెప్పియున్నారు:—"పర్మనెంటు సెటిల్‌మెంటు ననుసరించి చట్టపు నిర్మాణకర్తలు జమీందారులను (మన ప్రస్తుతకార్యమునకు అనావశ్యకమగు కొన్ని నిర్బంధములకు లోఁబర్చి), తమ అనాధీనభూమిని తమకు యుక్తమని తోఁచునట్టి యే షరతులమీఁదనైనను రయితులకు విడుచు విషయములో స్వేచ్ఛగా వదలిపెట్టిరి. ఆ విషయములో వారికి ఇంగ్లాండులో భూమి ఖామందులకు ఎంత స్వేచ్ఛ కలదో అంత స్వేచ్ఛ కలిగి యుండెను. వారు భూమిని విడుచునట్టి షరతులు కరారు విషయమయినవి. (రయితుల విషయములోఁగాని భూమి విషయములోఁగాని) సరపరా యయినది గిరాకి ననుసరించి యుండు నను సిద్ధాంతము ఈ షరతులను సాధారణముగా క్రమపర్చి మార్చుచు వచ్చెను. (కలకత్తా గెజెట్, 1880వ సంవత్సరము జూలై 21 వ తేది, 386 వ పుట)."

డాక్టరు ఫీల్డ్ దొరగారు, (లాండ్ హోల్డింగు) భూమిని అధీనములో కలిగియుండుటను గుఱించి వారు వ్రాసినగ్రంథములో 556 వ పుటయందు (ఈ క్రింది తీరున) చెప్పుచున్నారు. "పర్మనెంటు సెటిల్మెంటు జరిగినది మొదలుకొని, లోయర్ ప్రావిన్సెస్ అఫ్ బెంగాలులో జరుగుచుండునట్టి పన్ను హెచ్చించుటనుగుఱించిన పద్ధతిని తెలిసికొనుటకై, రెండు సందర్భములను గ్రహించి మనస్సునందుంచుకొనవలసి యున్నది. ఈ సందర్భములలో మొదటిది యేది యనఁగా, పర్మనెంటు సెటిల్మెంటప్పుడు, సాగుబడికాఁదగిన భూమిలో, లార్డు కార్న్‌వాలిసుగారు మూఁడవ భాగమనియును, ఇతరులు సగభాగమనియును, కొందఱు మూఁటిలో రెండు పాళ్లనియును, ఉజ్జాయింపుగా చెప్పియున్నట్టి విశేషభాగము బంజరుగా నుండెను; బహుశః అది యెప్పుడును వేఱెవిధముగా ఉండినది కాదు. జమీందారులు ఈ భూములను తమకు ఇష్టమయిన షరతులప్రకారము (సెటిల్) శిస్తు నిర్ణయించుటకు నిస్సందేహముగా హక్కు గలిగియుండిరి. బ్రిటిష్‌వారి ప్రభుత్వముతో ప్రారంభించినటువంటి నెమ్మదియగు కాలములలో జనసంఖ్య వృద్ధి యయి గొప్ప భూభాగములు త్వరలో వ్యవసాయయోగ్యములుగా చేయఁబడి సాగుబడిక్రింద తేబడినవి."

మదరాసులో ఇట్టి హక్కులవిషయమయి ప్రివికౌన్సిలువారి యభిప్రాయము ఇంతకు ముందే సూచింపఁబడినది.

ఇట్టి ప్రామాణికాభిప్రాయము లుండునప్పుడు, పైని పలుమాఱు సూచింపఁబడిన 1893 వ సంవత్సరపు గవర్న్మెంటు హుకుములో విశదీకరింపఁబడినట్టి ముందటి మదరాసు గవర్న్మెంటు వారి రూఢి యభిప్రాయమునకు అనుగుణముగా, ఇప్పటి మదరాసు గవర్న్మెంటువారు, ఇండియా గవర్న్మెంటువారి కేవల మూర్ఖ సిద్ధాంతమును వినయముతో అనుసరించుటకు మాఱుగా పైని సూచింపఁబడినట్టి అనేక ప్రామాణికాభిప్రాయములను, జమీందారి ప్రదేశములలోను గవర్న్మెంటు రయితువారీ ప్రదేశములలోను ఒక శతాబ్దమునకంటె అధికముగా అవలంబింపఁబడుచున్నట్టి ఆచారమును, గమనించి చూచి తమయొక్క సిద్ధాంతమును మరల ఆలోచింప వలసినదిగా ఇండియా గవర్న్మెంటువారిని అడిగియుండినయెడల, అది తృప్తికరముగా నుండి యుండును. అట్లు చేసియుండినయెడల మిక్కిలి ముఖ్యమయిన హక్కుల విషయములో న్యాయము కలిగియుండును. కాఁబట్టి బంజరు భూములను గుఱించిన విషయము ఇండియా గవర్న్మెంటు వారు మరల ఆలోచింపవలసిన విషయమనియును, అవశ్యకమయినచో ఇండియా స్టేట్ సెక్రెటరిగారికి రెఫరెన్సు చేయవలసిన విషయ మనియును, నేను వినయపూర్వకముగా మనవి చేసికొనుచున్నాను.

తరువాత, అప్పగించినట్టియు వదలివేసినట్టియు భూముల విషయములో, పైని సూచింపఁబడిన 1893 వ సంవత్సరపు గవర్న్మెంటు హుకుము (15 వ పారా) వానిని బంజరు భూములవంటి స్థితిలోనే యుంచి, స్వానుదారుఁడు అట్టి భూములను కొన్ని సంవత్సరములకాలమునకు పన్నుకు విడుచుటకు అధికార మియ్యఁబడకుండుటకు ఏ కారణము లేదని చెప్పుచున్నది. ఇంతకు పూర్వమే సూచింపఁబడిన హైకోర్టువారి తీర్పు కూడ వానిని అదే విధముగా భావించుచున్నది. ఈ విషయమును గుఱించిన వాదమును నేను ఇంకను పెంచి చెప్పను; ఏలయనఁగా, కమిటీవారికి రిఫర్ చేయఁబడిన కాగిత

ములలో నొకటగు లాండ్ హోల్డర్సు అస్సోసియేషన్‌వారు బిల్లును గుఱించి గవర్న్మెంటువారికి పంపుకొనిన విన్నపములో ఈ విషయము సొంతముగా చర్చింపఁబడియున్నది. మఱియును కమిటీవారి చర్చలలో వానిస్థితిని ఆక్షేపించునట్టి దేదియును నాకు కనుపడలేదు. స్వానుదార్లకు బంజరు భూములలోను, అప్పగించునట్టి వదలివేసినట్టి భూములలోను ఉండు హక్కు ముఖ్యమయిన హక్కుగా నున్నది; మఱియును, అది వారు పర్మనెంటు సెటిల్మెంటప్పుడు చెల్లించుటకు ఒప్పుకొనిన నిర్ణీతమైనట్టియు మార్చఁగూడనట్టియు పేష్కస్తీకిఁగానైన ప్రతిఫలములో నొక భాగముగా నుండెను. బంజరు భూములవిషయమును ఈ బిల్లులో వ్యవహరించుట, పర్మనెంటు సెటిల్మెంటును బట్టి భూస్వాములయెడ గవర్న్మెంటువారి యొడంబడికలను ఉల్లంఘనము చేసినట్లుగా నేను తలఁచుచున్నాను.

C *వ క్లాజు(3) వ సబ్ క్లాజులో. భూస్వామి తన సొంతకర్చుతో వ్యవసాయయోగ్యములుగా చేసినట్టి బంజరుభూముల విషయములో కూడ, అట్లు వ్యపసాయయోగ్యములుగా చేయఁబడిన తేది లగాయతు ఇరువది సంవత్సరములలోపల మాత్రమే అనుభవపు హక్కు కలుగకుండ ఆటంకపఱుపఁగలఁడని నిబంధించుటవలన, భూస్వామి బంజరుభూములలో తన హక్కులను పోఁగొట్టుకొనుటకుఁగల ప్రమేయమును కమిటీవారు ఇంకను హెచ్చు చేసియున్నారు. వ్యవసాయయోగ్యములుగా చేయఁబడిన భూమిలో భూస్వాములు తమ స్వామ్యపు హక్కును ఇరువది సంవత్సరముల అంతమందుఁగాని లేక అట్టి విషయములో ఎప్పుడైననుగాని వదలుకోవలసినయెడల వారు అట్లు వ్యవసాయయోగ్యముగా చేయుటకు ఏలాటి ప్రోత్సాహమును ఉండదు గనుక, అట్టి సందర్భములలో భూములను వ్యవసాయయోగ్యములుగా చేయు పనియే యుండదు. కాఁబట్టి భూస్వాములు ఇప్పుడు న్యాయస్థానముల తీర్పులనుబట్టి హక్కు కలిగి యుండులాగున, వారు అట్టి యేభూములనైనను తమ యిష్టానుసారముగా సొంతభూములుగా మార్చుకొనుటకు అనుజ్ఞ యిచ్చుట న్యాయమని మనవి చేసికోఁబడుచున్నది.

* 6 వ సెక్షన్.

కమిటీవారి చర్చలలో ఆనరబిల్ ఫార్బ్సు దొరగారు, భూస్వామి బంజరును, అప్పగించిన లేక వదలివేసిన భూములను సాగుబడి చేయుటకు రయితులను ప్రవేశపెట్టునపుడు (ప్రిమియము) బహుమానమును లేక వెలను పుచ్చుకొనుటకు గవర్న్మెంటువారికి ఆక్షేపములేదని చెప్పినది, నేను ఇచ్చట ఒప్పుకొనవలసి యున్నది. అట్టి విషయము ఉద్దేశింపఁబడినయెడల, దానిని గుఱించి బిల్లులో స్పష్టమగు నిబంధన యుండవలెను. కాని, భూస్వామికి అట్లిచ్చెడి స్వాతంత్ర్యము కొంచెమైనప్పటికిని, అనుభవములో అది ప్రయోజనము లేనిదిగా నుండునని చెప్పనగును, ఏల యనఁగా, అధీనభూములు బాకీకిఁగాను విక్రయమునకు తేఁబడినపుడు రయితులు చేయులాగుననే, రయితులందఱును ఒకటిగాచేరి, సాగుబడి చేయుటకు ప్రవేశపెట్టుటకుఁగాను దమ్మిడీయయినను మూల్యముగా ఇయ్యమని చెప్పి, భూస్వాములు లొంగకుంటె విధిలేదు గనుక దరఖాస్తుదారులను వాస్తవముగా తేరకు ప్రవేశపెట్టవలసి యుండునట్లుగా చేయుదురు; మఱియు ఆకారణమునుబట్టి భూస్వాములును అట్లు తేరకు ప్రవేశపెట్టుట నిశ్చయము; భూస్వామి, అట్టిభూములను అన్నిహక్కులతోడ తన సొంత సాగుబడిలోనికి తీసికొనుటకుఁగాని, లేక వానికి కరీదుకట్టి అమ్ముటకుఁగాని, అర్హుఁడని ఒప్పుకొనఁబడి యుండఁగా, అట్టి భూములను, తాను ఉద్దేశింపఁబడిన అధీనదారుఁడును సమ్మతించు షరతులతోడ పన్నుకు విడుచుటకు స్వాతంత్ర్యము ఎందుకొఱకు ఇయ్యఁగూడదో తెలిసికొనుటకు కష్టముగా నున్నది.

III.—చట్టపు సమ్మతమైన ట్రాన్స్ఫర్లవలన కొనఁబడిన లేక ఆర్జింపఁబడిన భూములు.

కమిటీవారిచే సవరింపఁబడినట్లుగా నుండెడుబిల్లుతాలూకు 7 * వ క్లాజులో, అనుభవపుహక్కు ఐక్యమై యుండుటను గుఱించి విధింపఁబడియున్నది. అసలు బిల్లుకు చేర్పఁబడిన యీ యంశము వాస్తవముగా అపాయకరమైనదిగా నున్నది. ట్రాన్స్ఫరు వలనఁగాని పారంపర్యముగా వచ్చుటవలనఁగాని, లేక మఱి యేవిధమునఁగాని భూస్వామికి ఏ భూమియందైనను అనుభవపుహక్కు కలిగినపక్షమున, సదరు హక్కు వర్తింపదని యీక్లాజు

* 8 వ సెక్షన్.

నిబంధించుచున్నది. 1898 వ సంవత్సరము జూలై నెల మొదటి తేదికి ముందు విక్రయమూలముగా జరిగిన ట్రాన్స్‌ఫర్లకును, దాయమువలన కలిగిన ట్రాన్స్‌ఫర్లకును మాత్రమే సదరుక్లాజు వర్తింపదు. పై తేదికిముందు విక్రయమూలముగా జరిగిన ట్రాన్స్‌ఫర్లలో కూడ, శిస్తు బాకీలకుఁగాను చేయఁబడిన విక్రయములకు రక్షకము లేకున్నది. వెనుక చెప్పినట్టి యీ విక్రయములు, రెవిన్యూ ఆఫీసర్ల నెదుట వ్యవహారములు జరిగినమీఁదట ఒక సర్కారు ఆఫీసరుయొక్క పై విచారణకు లోఁబడి సాధ్యమైనపక్షమున గ్రామస్థు లందఱి యెదుటను బహిరంగముగాను ప్రత్యక్షముగాను జరుగు చున్నవని తెలిసియుండియు ఆ విక్రయములు ఏల పూర్తిగా నిర్ణయింపఁబడి యున్నవో తెలియకున్నది.

సదరు బిల్లులోని నిబంధనవలన భూస్వాములకు స్పష్టమైన న్యాయము లేదనునట్లుగా తేలుచున్నది. ఏలయనఁగా, చట్టమునకు వెలియై యుండక సర్కారువారికి అత్యంత విధేయుఁడై యున్న కాఁపు హక్కులు పొందుటకు అర్హుఁడై యుండఁగా అట్టిహక్కులను భూస్వాములు ఆర్జించుటకును కలిగి యుండుటకును అనర్హులై యున్నారు. వేలపు విక్రయములందు అధీనభూములను విక్రయమునకు కొనుటవలనఁ గలిగిన యధీనపు హక్కులను స్వాధీనపఱచుకొని యనుభవించుటకు భూస్వామికి వేలులేని పక్షమున, వానికి వాస్తవముగా ముఖ్యమయిన యనుకూలము కలుగునని మిక్కిలి శ్లాఘింపఁబడీ శిస్తు బాకీలకుఁగాను రయితుయొక్క అధీనభూమిపై విధింపవచ్చునని బిల్లులో ప్రకటింపఁబడియున్న ఆ మొదటి చార్జి కూడ అనేకవిషయములలో నిష్ప్రయోజనముగా ఉండక తప్పదు; ఏలయనఁగా, అధీనభూమిని భూస్వామి కొన్న పక్షమున, సదరుభూమిలో అధీనపు హక్కును పొందుటకు భూస్వామికి వీలుండదు గనుక బాకీలకుఁగాను జరుగు విక్రయములలో గ్రామస్థులందఱును ఒకటిగా చేరి పాటపెట్టకుండఁ జేయుటకు ప్రోత్సాహ పఱిచినట్లే అగుచున్నది. ఎందు కనఁగా భూస్వామియే భూములను కొనవలసివచ్చునని, తాము అంతకు ముందే ఉంచుకొని యున్నభూములను ఏ యొడంబడికల ప్రకారము ఉంచుకొని యున్నారో ఆ యొడంబడికల ప్రకారమే చట్టముమేరకు తమలో కొంగఱిని వ్యవసాయము చేయనిచ్చుటకు భూస్వామి

బద్ధుఁడై యుండుననియు, గ్రామస్థులకు తెలిసియున్నది. ఇట్లుండుటవలన భూస్వామి తన బాకీని ఎట్లు రాఁబట్టుకొనుచున్నాఁడని అనుకోవచ్చును. తన న్యాయవ్యవహారములు ఫలప్రదములు కానప్పుడు సదరు కష్టము ఎంతో అంతవిశేషముగానే యుండి అదే విధమైనయిబ్బంది యిపుడును కలుగును. బంధువులను ఆశ్రితులను కాపాడుటకును, లేక దానముచేయుటకును, నౌకరీ మాన్యముల రూపముగా తన సిబ్బందులకు జీతము లిచ్చుటకును భూస్వామికి భూమి యవశ్యముగా కావలసివచ్చును. ఈ కడపట చెప్పిన మాన్యములు నుఱియొక సందర్భమున బిల్లులో అంగీకరింపఁబడి యున్నవి. అయినను, అతఁడు భూములను కొనఁగానే (అనఁగా వాస్తవములో వానియందుఁ గల యనుభవపు హక్కులను కొన్నట్లు ఏర్పడును.) ఆ హక్కులు నిలిచిపోయినపక్షమున, అట్టి విషయములలో అతనికి ఆధార మేమున్నది? విక్రయమూలముగా భూములను సంపాదించుటకు భూస్వామికి అవకాశ మిచ్చిన యెడల, అతఁడు ఎస్టేటు నంతయును లేక దానిలో చాలభాగమును ఆక్రమించుకొనునని గవర్న్మెంటువారు భయపడుటకు కారణ మేమాత్రమును లేదు. ధనమును లాభార్థముగా వినియోగించుకొనువారు మఱివ్యవహారమును వలనుపడనపుడు మాత్రమే కడపటి యోచనగా భూమిని కొందురు గనుక, ఏ భూస్వామియైనను మీఁద చెప్పఁబడిన కారణములకు తనకు అగత్యము కావలసినదానికంటె ఎక్కువగా భూములను కొనుటకు ఇష్టపడఁడని అందఱును చక్కఁగా నమ్మవచ్చును భూస్వామి తన యధీనమందుండు ధనమును ఇంకనుఎక్కువలాభములు కలుగునట్లుగా వినియోగపఱుచుకొనుటకు అనేకములైన మార్గము లున్నవి. వానిని విశదీకరించెదను. మిక్కిలి తక్కువ రకపు మాగాణియొక్క క్రయము ఎచ్చటఁగాని ఎకరాకు 75 రూపాయలకు తక్కువగా నుండదు. సదరు మొత్తముమీఁద నూటికి 12 వంతున ఎల్లప్పుడును రాఁగల వడ్డి సంవత్సరమునకు 9 రూపాయలు. ఉగావత్తు అధీన భూముల నుండియు అతనికి శిస్తు వచ్చుచున్నది గనుక సదరు భూమిని అతఁడు కొనకన్నో శిస్తుకుఁగాను అతనికి తక్కువ రేటు చొప్పున చూచినను 6 రూపాయలు వచ్చును. కాఁబట్టి, భూమిని కొనినయెడల సదరు భూమినుండి 9 రూపాయలును, 6 రూపాయలును, అంతు 15 రూపాయలైనను లేక అంతకన్న హెచ్చుగా నయినను వచ్చిననే తప్ప; అతఁడు దానిని కొనుటకు ఉద్దే

శింపఁడు. అత్యధికముగా పన్ను వసూలుచేసినను, కడపటి రకపు మాగాణి భూమిలో ఒక యెకరాకు ఎచ్చటనయినను 15 రూపాయలకంటె ఎక్కువగా వచ్చునా ? ఇంకను విలువ గల భూమిని భూస్వామి కొనిన పక్షమున, అతనికి వచ్చు ఆదాయము ఇంతకన్నను తక్కువగా నుండును. ఎందు కనఁగా సదరు భూమిపై ఎక్కువ పైకము వినియోగింపవలసి వచ్చును. ఆ పైకము మీఁద ఎక్కువ వడ్డీ వచ్చును. భూమిపై యెంత హెచ్చుపన్ను వసూలు చేసినను సదరు వడ్డీమొత్తము భూస్వామికి ఎంతమాత్రమును రాఁజాలదు. ఈ స్థితియే అన్నిచోట్లను సర్వసాధారణముగా వ్యాపించియున్నది. వర్తకమునకు సంబంధించిన పంటలు పండునట్టి డెల్టాప్రదేశములలోని భూములు మిగుల శ్రేష్ఠమయినవి గనుక ఆలోచనయందుండు హక్కులను ఐక్యపఱుచుటకై సంబంధించిన చట్టమునకు వర్తింపవు. మఱియు భూస్వామికి మాత్రమే యిట్టి ప్రతిబంధకము కల్పించుటవలన అసలు వ్యవసాయదారునికి లాభ మేమియును లేదు. రయితు అయినను లేక సాహుకారు అయినను అట్టి హక్కును కొని పొందుటకు తగియున్నాఁడు. అతఁడు భూమిని వట్టి పాయకారి రయితులకు గుత్తకు ఇచ్చి యెక్కువగా పన్ను వసూలుచేయుటకు అతనికి అధికార ముండును. భూస్వామి కొనినను సరే లేక మఱియెవరైనను కొనినను సరే అధీనపు హక్కునకు సంబంధించిన యితర స్వతంత్రములు కూడ అదేవిధముగా నిలిచిపోవును. ఇంతకు ముందు ఉండిన హక్కును కొనుటకును పొందుటకును భూస్వాములకు శక్తియున్నందువలన, వారు అధిక విస్తీర్ణమయిన భూమిని ఆక్రమించుకొనిరను విషయము నిదర్శనముద్వారా రుజువుపడలేదు. ఇఁక ముందు సాంతగాండ్రు కాఁగోరువారు ఎవ్వరును భూములను కొనుటకు కోరరు.

మఱియును, (1898 వ సంవత్సరము జూలై 1టి తేదికి) తర్వాత విలువ పుచ్చుకొని చేసిన ట్రాన్స్ఫర్లు అమలులోనికి రాఁగూడదనుటలో (4వ సబ్ క్లాజు) ఏమి విశేషమో దాని కనుఁగొనుట కష్టము. 1898 వ సంవత్సరపు బిల్లుకు పూర్వమయినటువంటి ట్రాన్స్ఫర్ల రక్షణార్థమై అందులో నిబంధించియున్నట్లు చెప్పఁబడలేదు. అట్లుండినపక్షమున దానికి తర్వాత ఏదయిన బిల్లు జారియయినపుడు అందులోనుండు సదరుబిల్లులోని నిబంధనవంటి నిబంధనను

బట్టి లాభము పొందుటకై ఆ మధ్యలో భూస్వాములు ఖానిగీగా క్రయపఱచుకొని, భూములు గట్టిగా పట్టుకొనియుండిరని వాదించుటకు వీలు కలుగవచ్చును. ఇదిగాక ఏదోయొక అనర్థమును గుఱించి లేక నిషేధింపవలసిన దానిని గుఱించి చట్టమును చేయుటకు ఉద్దేశించి, దూరముగనో లేక దగ్గఱనో ఉండు నొక పూర్వపు తేది మొదలుకొని ఆ చట్టము అమలులోనికి రావలెనని, అందుకు కారణముగా సదరు చట్టపునిబంధన లేకుండినను ఈ విషయమును గుఱించి చట్టముచేయుటకు ఆ తేదిలో ఆలోచింపఁబడినది అయినప్పటికిని నెఱవేఱలేదని చెప్పడము విశదమయిన లేక వివేక యుక్తమయిన నీతిగా లేదు. సిద్ధాంతపు చట్టమునకు భూతకాలమునందును ప్రయోగము కలుగఁజేయుట స్పష్టముగా ఆక్షేపణీయము. ప్రస్తుతపు విషయములో సాధారణ సిద్ధాంతమునుండి తొలఁగుట న్యాయమని చెప్పుటకు ఏ కారణమును అగపడలేదు.

దీనిని ముగించుటకు ముందు, ఈ నిబంధనకు సహాయముగా చేయఁబడిన ఒక సలహాను గుఱించి ప్రస్తావించెదను. భూస్వామి క్రియతః భూమిని అమ్ముటకు అర్హుఁడై యుండునని చెప్పుచున్నారు. ఏలయనఁగా, భూమిని సాగుబడిచేయుటకయి ఒక మనుష్యుని కిచ్చుటకు పూర్వము తాను ప్రీమియమును లేక వెలను తీసికొనఁగలఁడు. ఇది కొనఁబడిన భూమిని బంజరు భూమిని సమముగాచేయుచున్నది. అనుభవదారుఁడగుటకు ఉద్దేశించియుండువాఁడు ప్రతివాఁడును, తనతోడిగ్రామస్థుల సాయముచేత భూస్వామిని ఒక మూలపెట్టి, ధరలేకయే తాను భూమిని పొందఁగలిగినపుడు తాను వెలను ఇయ్యనే యియ్యఁడు గనుక, భూస్వామి ఆలస్యము లేకుండ, బంజరు భూములను కొద్దివెలకో లేక వెలయేదియు పుచ్చుకొనకయో విడుచునని నిరీక్షించవచ్చును. అన్నివిషయములు యోచించినంతలో కొనఁబడిన భూములను 7 * వ క్లాజు ప్రయోగమునుండి మినహాయించవలెను.

IV.—సముదాయపు భూములు.

18 † వ క్లాజయినది, అందులో వివరించిన సముదాయపు భూములు డిస్ట్రిక్టు కలెక్టరుయొక్క ఉత్తరువులు లేకుండ సముదాయపు కార్యములు

* 8 వ సెక్షను. † 20 వ సెక్షను.

కానట్టి యితర కార్యములకు ఇయ్యఁగూడదనియు, పర్మనెంట్ సెటిల్ మెంటుకు తర్వాత భూస్వామి సముదాయపు కార్యముల కని వేఱుగా ఉంచిన యే భూమిగాని, యే సముదాయపు కార్యములకైనను ఇఁక నక్కఱ లేదని కలెక్టరునకు తోఁచినపుడు అది భూస్వామికి మరల చెందుననియు నిబంధించుచున్నది. వాస్తవస్థితి యేమనఁగా, పర్మనెంటు సెటిల్ మెంటు తేదిని ఉండిన సముదాయపు భూములన్నియును జమీందారుల స్వాత్తులో చేర్పఁబడియుండినవి. "లాఖిరాజి భూములుమాత్రము 1802 వ సంవత్సరపు 25వ రెగ్యులేషను 4 వ సెక్షను ననుసరించి గవర్నమెంటువారు నిలిపిపెట్టుకొనిరి. ఆనరబిల్ ఫార్బ్స దొరగారు ఆలోచనసభలో ఈ బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు చేసిన యుపన్యాసములో సముదాయపు భూములు "లాఖిరాజి" భూములే యని రూఢిగా చెప్పిరి. ఈ యభిప్రాయమునకు బొత్తిగా ఆధారమే లేదు. విల్సను గ్లాసరీలో "లాఖిరాజి" భూములు "ఏదో ఒక కారణమును బట్టి సర్కారుకు ఫలితమునందేభాగమును ఇయ్యవలసినది లేకుండ మినహాయింపఁబడిన భూములు" అనియు "పోరంబోకు" లేక సముదాయపు భూములు "రెవిన్యూ చెల్లింపఁదగినవిగ నుండి సాగుబడికి పనికి రానివయి సారవంతము కాని వగుటచేత శిస్తు చెల్లించవలసినది లేకుండ మినహాయింపఁబడినటువంటి యెస్టేటులోని లేక గ్రామములోని భూభాగములు, లేక బంజరు భూమి, బండ, నీళ్లు, అడవి, నివేశనము మొదలగునవి" అనియు, "పట్టణము దగ్గఱనుండు సముదాయపు భూమి" అనియు, "కొన్ని హద్దులకు బయట లేక ఆవలనున్న యే చోటైనను" అనియు చెప్పియున్నది. గనుక "లాఖిరాజి" భూము లనుటకు గుఱు తేమనఁగా భూములవల్ల ఫలితము రావలెను; మఱియు ఆఫలితములోని భాగము లేక దానికి సమానమయిన మొత్తము సర్కారుకు చెల్లించవలసినది లేకుండ ఒక విశేష కారణమునుబట్టి మినహాయింపఁ బడి యుండవలెను. కాని, సముదాయపు భూములు జనోపయోగార్థము ఉంపఁబడి యుంటున్నవి; అవి ఫలిత మియ్యడము లేదు లేక ఇయ్యఁజాలవు. సర్కారుకు లేక సర్కారుస్థానములో నుండు స్వానుదారునికి ఏదిగాని చెల్లించ వలసినపూచి యేదియు లేనందున, సదరు భూములు, (శిస్తు) చెల్లించవలసినది లేకుండ మినహాయింపఁబడిన వని చెప్పుటకు వీలులేదు. పైని చెప్పఁబడిన

ఆనరబిల్ ఫార్బ్స దొరగారి స్టేటుమెంటులో అంత రర్థమగునట్లుగా ఈ రెండు విధములైన భూములు పూర్తిగా ఒకటి కొకటికి సంబంధము లేక భేదించి ఒకదానిపేరు ఒకటికి చెల్లక యున్నది. పర్మనెంట్ సెటిల్ మెంటు జరిగినపుడు ఉండిన సముదాయపు భూములతోడ భూస్వాములు, సెటిల్ మెంటుకు తర్వాత వృద్ధి యగుచున్న ప్రజలకు కావలసిన వానిని సర్బరా చేయుటకును, ఇతర కారణములను బట్టియును, ఇంకయు భూములు చేర్చిరి. ఇప్పటివఱకు భూస్వాములు అన్నివిధములైన సముదాయ భూములమీఁదను వారే అధికారమును చెలాయించుచున్నారు. సముదాయపు కార్యములకు అక్కఱ లేనపుడు, లేక అట్టికార్యములకు ఇతర భూములు ఇచ్చినప్పుడు, ఈ భూములు భూస్వామికి మరల చెందుచుండెను. గవర్నమెంటువారు, భూస్వాముల యెస్టేట్లలో సదరు సముదాయపు భూములు అన్నియును భూస్వామి తన యిష్టప్రకారము చేయుటతో జోక్యము కలుగఁజేసికొనకుండ రెవిన్యూ ఉద్యోగస్థులను మాటిమాటికి నిషేధించియున్నారు. అయినను, ఏకారణముచే నయినను, గవర్నమెంటువారు అట్టి భూములమీఁది యధికారమును కలెక్టరునం దుంచవలయునని యిప్పుడు తలఁచునెడల, అట్టి యధికారమును సెటిల్ మెంటుకు పూర్వపు సముదాయ భూములవిషయములలో మాత్రము వహింపవచ్చునని ఉత్తరువుచేయవచ్చును. కాని, సెటిల్ మెంటుకు తర్వాత విడువఁబడినట్టి భూముల విషయములో, అట్లు విడిచిన భూస్వామిగే యావత్తు అధికారము కలిగి యుండవలయును. గనుక నేను నొక్కి చెప్పునది. యేమనఁగా, ఈ రెండువిధములయిన (సెటిల్ మెంటుకు పూర్వపు, సెటిల్ మెంటుకు తర్వాతి) భూముల విషయములోను, భూమిని తిరుగఁబొందవలసిన హక్కు భూస్వామికే ఉండవలయును. (అవశ్యమని తోఁచిన యెడల) సెటిల్ మెంటుకు పూర్వపు సముదాయ భూములమీఁది అధికారము అయినది, అవి భూస్వామి స్వాత్తులోని భాగ మని భూస్వామికి ఇచ్చివేయఁబడినపుడు, గ్రామస్థుల సముదాయపు హక్కులకు లోఁబడిగే అవి ఇచ్చివేయఁబడిన వను నొక సాధ్యమైన కారణమునుబట్టి కలెక్టరునందు ఉంచవచ్చును. గవర్నమెంటువారు ఆహక్కులను కాపాడు అధికారమును ఇంతవఱకు వారికి లేదని చెప్పినను ఆ యధికారమును వారు ఇప్పుడు కోరవచ్చును.

V.—అభివృద్ధి పనులు.

ఈ శీర్షిక క్రింద, అధీన భూమిలో భూస్వామియు రయితును ఒకే అభివృద్ధిపనిచేయ నుద్దేశించు నెడల ఆ పనిచేయుటకు రయితునకే మొదటి హక్కు ఉండునని క్లాజు*12 (2) విధించుచున్నది. అట్లుచేయడము, భూస్వామి అభిప్రాయప్రకారము(పర్మనెంటు సెటిల్మెంటు) శాశ్వత ఫయిసలాయితీనిబట్టి అతనికి కలుగఁజేయఁబడియున్నట్టియు,(బేడెన్ పవల్,1 వాల్యూమ్, 235, 236 పుటలు చూడుము) ఇప్పటి వఱకును అతఁడు అనుభవించుచున్నట్టియు, ప్రాధాన్యపు హక్కులకు లోపము కలుగును. ఇది అట్లుండఁగా, బిల్లుయొక్క ఇంకొక నిబంధన [క్లాజు 12 (3)] ననుసరించి, రయితు తాను సదరు అభివృద్ధిపని చేసియున్న కారణమునుబట్టి, ఆ భూమియొక్క ఉత్పత్తి అధిక మగుట చేతనైనను పెట్టెడి ప్రైర్ల స్వభావము మారుటచేతనైనను పొందఁగల లాభము అట్టి భూస్వామికి శాశ్వతముగా ఏమాత్రము లేకుండ చేయవచ్చును గనుక యీ నిబంధనవలన భూస్వామికి కష్టము కలుగును. ఈ లాభమును భూస్వామి, శాశ్వతఫయిసలాయితీకి పూర్వమునుండియు, గవర్న్మెంటువారు 1850 వ సం॥ దాదాపువఱకు, రయితువారి ప్రదేశములలో ఎట్లు పొందుచుండిరో అట్లే, యెల్లప్పుడును పొందుచు వచ్చెను. అయినను యీ చిక్కునుతీర్చుటకై యీ బిల్లును ఆలోచించు తరుణమందు ఒక నిబంధన కమిటీవారిచే చేర్పఁబడెను.అది యేమనగా—అభివృద్ధియొక్క లాభము పొందుటకు హక్కు గలిగి యుండఁగలందులకై, అభివృద్ధికిఁగానైన కర్చులలో చెరిసగము భూస్వామి అచ్చుకొనుటకు అతనికి అనుమతి యియ్యవలసినది. అయినను ఆనిబంధన అటుపిమ్మట తీసివేయఁబడినది. ప్రాధాన్యము రయితునకుచూపవలసినదేయని నొక్కిచెప్పు నెడల, ఆ నిబంధనను మరల విధించవలెనని నేను సలహా యిచ్చుచున్నాను. అతఁడు చేయ నుద్దేశించిన యభివృద్ధిపని, పొత్తు లేక ఖానిగీ చెఱువునకు వచ్చునీటి సరపరాను అడ్డగించినయెడలఁగాని, భూస్వామికి సంబంధించిన మఱివేఱే యే యిరిగేషను వొర్కుకైన నాటంకము కలిగించు నెడలఁగాని, భూస్వామికి సంబంధపడి యిదివఱకే యున్నట్టి వొర్కునుండి నీటిని లాగు నెడలఁగాని, యితరత్ర భూస్వామి కిదివఱకున్న హక్కుల కాటంకము గలిగించు నెడలఁగాని,

* 13 వ సెక్షన్.

అట్టి అభివృద్ధిపని రయితు చేయనశక్తుఁ డగునట్లు ఒక నిబంధనను 3 వ క్లాజు (4) (e) ఉపక్లాజుకు చేర్పవలెనని కూడ నేను సలహా యిచ్చుచున్నాను. ఇదేవిధమైన కట్టుబాట్లు రయితులు చెఱువులను కట్టుకొను విషయమై రయితువారీ ప్రదేశములలో ఉన్నవి. (7 వ నంబరుగల బోర్డువారి స్టాండింగు ఆర్డరు చూడుము.)

3 వ క్లాజుయొక్క (14) (f) ఉపక్లాజులో ఉదాహరింపబడిన హంగామీ (వొర్కులు) పనులు మొదలైనవానిని అభివృద్ధి పనుల పట్టీలోనుండి వదలి పెట్టుటకై మొదటిబిల్లులో నుండిన నిబంధనను విడిచిపెట్టినందులకుఁ గూడ నేను ఆక్షేపించవలసి యున్నది. అట్లువిడిచి వేయుటచేత, రయితు చేసిన అభివృద్ధిపనులమీఁద పన్ను వేయ గూడదను మాయ సిద్ధాంతము న్యాయమైన హద్దులను మించి పోవునట్లుగాను భూస్వామికి మిగుల నష్టి గలుగునట్లుగాను వ్యాపించును. దాని నీవిధముగ నుదాహరింపవచ్చును. సముద్రతీరమున నుండు పల్లెలలో టెంకాయచెట్లు పాతునట్టి రయితు కొన్ని అణాల ఖర్చుతో హంగామిగా నొక బావిత్రవ్వి చెట్లను పెంచవచ్చును, ఆ బావి రెండు సంవత్సరములలో పూడిపోవచ్చును. వాడుక ప్రకారము 10 లేక 15 సంవత్సరములవఱకు అనఁగా చెట్లు ఫలింపనారంభించు నంతవఱకు చెట్లకు భూస్వామి శిస్తువేయడము లేదు గనుక భూస్వామి, చెట్లమీఁదశిస్తు వేయునప్పటికి ఆబావి యుండకపోవచ్చును. ఈమధ్యకాలములో, శిస్తుపంట వారిగా నుండుటఁజేసి పంట లేనందువల్ల, శిస్తు చెల్లించడము లేదు. ఈ విధమైన బావులవంటి హంగామీ (వొర్కులు) పనులను మొదటి బిల్లులో వలె మినహాయించక పోయినయెడల, తన యభివృద్ధివలననే చెట్లు ఎదిగినవను కారణమును బట్టి చెట్లు పెట్టిన రయితు శిస్తు అడిగినపుడు ఇయ్యనని చక్కఁగ నాక్షేపించ వచ్చునుగదా.

అధీనభూమి మీఁద కట్టడములు కట్టుట భూమిని వ్యవసాయమునకై ఉపయోగపఱచుట గాని వ్యవసాయముయొక్క ఉద్దేశమును వృద్ధిపఱచుట గాని కాకపోవుటను బట్టి క్లాజులో నిర్వచింపఁబడినట్లు అభివృద్ధి పనిగా నంగీకరింపఁ గూడ నందు వలన, నేను (d) ఉపశీర్షికను గూడ తీసివేయఁగోరెదను. ఆ ఉపశీర్షిక నట్లేయుంచు నెడల, సదరు అధీన భూమిని నివసిం

చుటకుఁగాని వస్తునిర్మాణపు పనులకుఁగాని తగిన స్థలముగా మార్చుటకిచ్చిన యనుమతిగా ఆ నిబంధనను అన్వయింపకుండ చేయుటకై, "అధీన భూమి యొక్క అనుకూలమైన లేక లాభకరమైన ఉపయోగమునకు లేక అనుభవమునకుఁగాను" అనుమాటలకు బదులు "వ్యవసాయపు పనులకుఁగాను" అనుమాటలను నేను ఉంచుదును. అందువలన ఏ కాలమందైనను వదలిపెట్టినపుడు అధీన భూమి బొత్తిగా ఉపయోగపడకుండ పోవును.

VI.—భూస్వామికిని రయితునకును కరారు విషయమునఁ గల స్వతంత్రత.

174 * వ క్లాజు, భూస్వామితో రయితు చేసికొన్న కరారులోఁ జెప్పఁబడిన కొన్ని యేర్పాటులు చెలామణి కాక యుండునని నిబంధించుచున్నది. ఇదియొక సిద్ధాంతరూపమైన నిబంధన ; మఱియు ఈ యాక్టుజారీయగుటకు పూర్వము చేయఁబడిన కరారుల విషయమై కూడ ఈ క్లాజును చెల్లుబడి కల్పించడము చట్టపు రీత్యా ప్రత్యక్షముగ అక్షేపార్హమయినదియే గాక యీ విషయమందలి సందర్భములనుబట్టి అములు నెఱవేర్పఁగూడనిదిగా కూడ ఉన్నది. 1865 సంవత్సరపు ఆక్టుకు పూర్వముండిన కారార్లు దానికి తర్వాత కూడ చెల్లుచు వచ్చెను. మదరాసు హైకోర్టు వానిని పూర్తిగ నంగీకరించినది. ఇది వఱకుండు కరారులు, ఇదివఱకు అములులోనుండెడి శాసనరూపమైన చట్టమునుగాని న్యాయాధికారులచేఁ జేయఁబడిన చట్టమును గాని అనుసరించి యుండు నంతవఱకు, అట్టి చట్టమును అనుసరించియు ఆ చట్టమును నమ్మియు చేయఁబడినట్లు గ్రహింప వలసియున్నది. అట్టి కారారుల విషయములో నిర్బంధములు ఏర్పఱిచిన యెడల, నష్టపడిన పార్టీకి ప్రతికారమేమియు లేకయే, న్యాయమైన హక్కులును బాధ్యతలును స్పష్టముగా భంగమగును. నిబంధనలన్నియు రయితునకు అనుకూలము చేయునవిగా నున్నందున, ప్రతి విషయములోను భూస్వామి మాత్రమె నష్టపడువాఁ డగును. ఏకపక్షావలంబముగానే యున్న యీ నిబంధనకు జరిగిన కాలమునకు కూడ కల్పించిన ప్రయోగమును తీసివేయవలసినదని నాకోరిక.

* 187 వ సెక్షన్.

మఱియు, సాధారణముగా బలాత్కారము వలనఁగాని ముందుయోచన లేమి మొదలయిన దుర్బలమగు కారణముల వలనఁగాని కరారులుచేసికొన్న పార్టీలు మోసపోకుండ సాధారణమైన చట్టములోని అనేక రక్షణార్థమైన నిబంధన లుండఁగా కరారులు కూడ ననుటచేత ఈ క్లాజు విపరీతమైన స్వభావముగలదిగా నున్నది. నాకు తెలిసినంతవఱకు, రయితును భూస్వామియు అసమానస్థితి గలవారగుదురనెడి వాదమునకు వాస్తవములో ఆధారము ఏమియు లేదు. 1905 సంవత్సరము నవంబరు 16 వ తారీఖుగల మదరాసు భూస్వాముల సంఘమువారు గవర్న్మెంటువారికి పంపుకొన్న మనవి అర్జీలో ఈ ప్రసంగము నాయభిప్రాయములో చాలినంతవఱకు చర్చింపఁబడి ఖండింపఁబడి యున్నందున ఆచర్చ యంతయు నేనిచ్చట మరల చెప్ప నక్కఱలేదు.

వివిధమైన ఉపక్లాజులనుబట్టి రయితు కరారుచేయుటకు శక్తి చాలనివాఁడని చెప్పఁబడిన విషయములనుగూర్చి, వానిలో ననేక విషయములయందు రయితు చక్కఁగ తానాలోచన చేసిచేయునట్టి కరారు నంగీకరించక పోవుట ధర్మము గాదని నేను చెప్పుదును. ఏలయనఁగా, కరారులో, తనకు ప్రతీకారరూపమగు లాభములు చాలమట్టుకు కలుగునెడల రయితు తనహక్కులను వదలుకొనుటకు తగినవాఁడై యుండును. ఆవిషయములను గుఱించి రయితుయొక్క కరారులను రద్దుచేయడమును న్యాయమనిపించుటకు ఆవిషయములలో చేరినది యేదియు లేదు. ఉదాహరణముగా, 27 * వ క్లాజునుబట్టి హెచ్చు శిస్తునకుఁ గాని 36 † వ క్లాజునుబట్టి ద్రవ్యరూపముగా శిస్తును మార్చుటకుఁగాని అడుగనని భూస్వామి ఒప్పుకొని, కరారుప్రకారము (భూస్వామియు, రయితును) వారు ఎప్పుడుగాని మాఱని తక్కువ రేటు గల ధాన్యపు శిస్తునకు ఒప్పుకొన్న యెడల, రయితు తనకు వాస్తవమగు హాని యేమియు లేకుండ, 35 ‡ వ క్లాజునుబట్టి శిస్తు తగ్గింపును అడుగకుండునట్లు కరారు చేసికొనవచ్చును గదా. అదేవిధముగానే అధీనభూములలో మంచి నేలలకును, చెడ్డ నేలలకును, మధ్యస్థమయిన నేలలకును ఒకేవిధమయిన రేటుగాని, అధీన భూములకు మొత్తము మీఁద నొక మొత్తము శిస్తుగాని, నిర్ణయింపఁబడినపుడు, రయితు

* 30 వ సెక్షన్. † 40 వ సెక్షన్. ‡ 38 వ సెక్షన్.

తన అధీనభూమిలో నొకభాగమును అప్పగించకుండునట్లు ఒడంబడిక చేసికొనవచ్చును గదా. ఇట్టి యుదాహరణములను పెంచ నక్కఱలేదు.

ఇంకొక విషయమున కరారుచేయుటకుఁ నిండు స్వాతంత్ర్యము ఇయ్యవలసి యుండఁగా, భూస్వామికిని రయితునకును ఆ స్వాతంత్ర్యము ఇయ్యఁబడకున్నది. ఇది * 20, 27 † క్లాజులనుబట్టి యున్నది. వానిలో దావాచేసియే హెచ్చు శిస్తును పొందవలసిన దని నిబంధన చేయఁబడినది. పార్టీలు తమలో తాము సరిపఱుచుకొని ఒడంబడునట్లు ఈ విషయమును మిక్కిలి న్యాయముతోను, సౌకర్యముతోను విడిచిపెట్టవలెనని నేను నొక్కి చెప్పుదును. మొట్టమొదట, ఒకరికొకరు సమ్మతించి ఒడంబడిక చేసికొనుటచే వ్యాజ్యములు తొలఁగింపఁగలిగి యుండఁగా, ఈ క్లాజులు పార్టీలను భావతః వ్యాజ్యములలో దిగు మనుట మంచి యుద్దేశముగ నుండనేరదు. రెండవది, బంగాళము, నార్త్ వెస్టు ప్రావిన్సస్, టెనెన్సీ ఆక్టులక్రింద శిస్తుహెచ్చు విషయమయి కొన్ని నియమములతోడ కరారు చేయుటకు స్వాతంత్ర్యము కల్పింపఁబడియున్నది. మూఁడవది, యీ విషయమున రయితు సొంత లాభమునకుఁగాను విశేషమయిన సామర్థ్యముతో చర్చించుకొనుటకు చాలియుండునట్టి సంగతి బంగాళము టెనెన్సీ ఆక్టును చేసిన కాలములో సుప్రీమ్ కౌన్సిలులో నొక ప్రసిద్ధుఁడైన మెంబరైన గతించిన ఆనరబిల్ సర్ గ్రిఫిత్ ఏవాన్సుగారు చక్కఁగా వర్ణించినదానికంటె సరళముగా ఈ విషయమును చెప్పఁజాలను. అందులో అతఁడు రయితుయొక్క సామర్థ్యమును గూర్చి చర్చించియున్నాఁడు. అతఁడిట్లు చెప్పెను:—''రయితు బాగుగా గ్రహించి తనకు ముఖ్యముగ నావశ్యకమని తలఁచెడి విషయ మేదేనొకటె యుండినయెడల, అది 'నార్కు' లేక బీగా ఒకటింటికి తాను చెల్లించవలసిన రేటు. అతఁడు చక్కఁగ గ్రహించి, అతనికి మిక్కిలి అక్కఱ గలిగినట్టి విషయ మిది యొక్కటియే. ఎదురాడఁజాలనని తాను తృప్తిపొందిననే తప్ప, శిస్తుహెచ్చును అతఁడు ఒప్పుకొనునట్లు చేయడము కష్టతమము. శోధనార్థమైన వ్యాజ్యములును, తనపొరుగువాని వ్యాజ్యపు పర్యవసానమును గమనించి చూచుటచేతనే, న్యాయస్థానమునకుఁ

* 24 వ సెక్షన్. † 30 వ సెక్షన్.

పోవుటకంటె తనయెదురు పార్టీతో ఒడంబడుట తనకేలాభమని తాను తృప్తి పొందుచున్నాఁడు. వ్యాజ్యమువలన తనకు నాశము గలుగునని తెలిసికొన్న రయితును తన మేలైన యోచనకు విరుద్ధముగా నడుచుకొమ్మని నిర్బంధపెట్టుట అతనికి దయచూపినట్లు అగపడుచున్నదేగాని వాస్తవముగా అది క్రూరమైన కార్యమే. ఈ విషయములలో కరారు చేయుటకు రయితు కధికారమియ్యనియెడల, ఏ విషయములలో నతఁ డధికారము గలిగి యుండవలెనో తెలియుట కష్టము. ఈలాటి నేవిధమైన నిబంధన కవకాశము గలుగఁజేయుటకు, మనము ఆంగ్లేయు లిచ్చటికి వచ్చినపుడు రయితు కుండిన తెలివికంటె ఇపుడు తక్కువ తెలివి గల దశలో రయితు ఉండునట్లుగా నూఱు సంవత్సరముల ఆంగ్లేయ ప్రభుత్వమువలన తటస్థించినదని నేను నమ్మను. తనకంటె నధిక శక్తి గలవానితో కరారుచేయుటలో నతనిని సంరక్షించుటకై అది యుద్దేశింపఁబడినది నేను చక్కఁగా నెఱుఁగుదును. అయినను ఈవిషయములో ఇది సంరక్షణ యని భ్రాంతి పడుటయేగాని హాని మిక్కిలి నిజముగాఁ గలుగుచున్నది యని నేగు తలఁచుచున్నాను.''

VII.—శిస్తును హెచ్చించుటయును, తగ్గించుటయును.

ఈ విషయములతో సంబంధించిన క్లాజులు 20 నుండి 35* వఱకు ఉండునవి.

అధీన భూమియొక్క శిస్తు లేక శిస్తురేటు, పర్మనెంట్ సెటిల్‌మెంటు తేదినుండి మార్పఁబడ కుండినయెడల, ధరలు హెచ్చినవను కారణమునుబట్టి, పన్ను హెచ్చించడము క్లాజు 26. † (2) ననుసరించి నిషేధింపఁబడియున్నది. అదేవిధముగా అట్లు మార్పఁబడకుండి, ధరలు తగ్గినందుచేత శిస్తును తగ్గించకూడదని పై నిషేధముతో పాటి ఒక నిషేధము లేదు. అట్టి సంగతిలో, నార్త్ వెస్ట్ ప్రావిన్సస్ ఆక్టు [సెక్షను 40 (2)] శిస్తును తగ్గించుటకు సెలవియ్యలేదు. ప్రస్తుతపు బిల్లులో భూస్వామి విషయములోను రయితు విషయములోను ఒకేవిధముగా వ్యవహరింపక భేదముగా వ్యవహరించుటకు ఇది మఱియొక నిదర్శనము. దీనిని న్యాయమని చెప్పుట కేదియు స్పష్టముగా అగపడలేదు. మఱియు చుట్టుప్రక్కలనుండు భూములమీఁది ద్రవ్యరూపమయిన

* 24 మొదలు 38 వరకు సెక్షనులు. † ఆక్టులో యీ సెక్షన్ వదలి వేయబడినది.

శిస్తు, 36 * వ క్లాజు ననుసరించి శిస్తు మార్పును తీర్మానించుటలో నొకశోధన లక్షణముగా ఏర్పఱిచియుండుటచే, శిస్తును ద్రవ్యరూపముగా మార్చుటవలన క్రియతః శిస్తు తగ్గును గనుక పర్మనెంట్ సెటిల్‌మెంటు కాలమునుండి మార్పఁబడని ధాన్యరూపమైన శిస్తు అములులోనుండిన చోట్లలో సదరు శిస్తు మార్పు నిషేధింపఁబడను లేదు.

ఇంకను, అదే శిస్తు లేక దాని రేటు ఇరువది సంవత్సరములకాలముగా ఒకేమాదిరిగా ఉండు విషయము, అట్టి శిస్తు లేక దాని రేటు పర్మనెంట్ సెటిల్‌మెంటు కాలమునుండి అదే విధముగా వచ్చిన దనెడి ఊహ కలుగుటకు రుజువుగా తీసికోఁబడినది. ఈ యూహ బెంగాల్ టెనెన్సీ ఆక్టులోనుండి చేకొనఁబడినది. నార్త్ వెస్ట్ ప్రావిన్సెసు టెనెన్సీ ఆక్టులో అట్టి ఊహను గుఱించి నిబంధించి యుండలేదు. మార్పుచెందని శిస్తు అయినది (దీనికి భూస్వామియొక్క ఔదార్యముగాని లేక అజాగ్రతతోఁ గూడిన లేక అసమర్థతతోఁ గూడిన నిర్వాహముగాని కారణముగా నుండవచ్చును) శిస్తును హెచ్చింపఁబడఁ గూడ దను నొక సంకేతమైన విధికి ఆధారమైయుండునపుడు ఇంకొక ఊహరూపమైన సంకేత విషయమును చేర్చుట యెంతటి క్రమమైనదో తెలిసినదికాదు. ఈ ఊహయొక్క ఫలము ఏమిగా నుండుననఁగా, శిస్తు రేట్ల జోలికి పోలి ఉండుటకు న్యాయముగా బద్ధులు కాకపోయినను ఇరువది సంవత్సరములు అట్లు శిస్తు రేట్ల జోలిపోకుండిన దయాళులైన భూస్వాములు నష్టపడునట్లు చేయుటయును. ఆ కాలములో అప్పుడపుడు శిస్తును మార్చుచు హెచ్చించుచుండిన చెడ్డ భూస్వాములకు లాభము కలుగునట్లు చేయుటయును, అగును. పర్మనెంట్ సెటిల్‌మెంటు తేదినుండి శిస్తు మాఱలేదనుటను నిరూపించుట అత్యావశ్యక మనునట్టి నార్త్‌వెస్ట్ ప్రావిన్సెసులో అములులో నుండెడి విధిని అవలంబించుట మేలుగనుండును.

27 † వ క్లాజునకుండు నిబంధన అదే విధముగా ఆక్షేపార్హముగనున్నది. అది, శిస్తు ''శాశ్వతముగా నిర్ణయింపఁబడియుండు'' నెడల, ఆశిస్తు హెచ్చింపఁబడఁదగియుండ దని చెప్పుచున్నది. ''శాశ్వతముగా నిర్ణయింపఁబడుట'' అనువాక్యము నిర్వచింపఁబడలేదు. 2 వ సబ్‌క్లాజు ననుసరించి

* 40 వ సెక్షన్. † 30 వ సెక్షన్.

శిస్తు హెచ్చింపఁగూడ దనుటకు కారణముగా చెప్పిన (యంశము), అనఁగా పర్మనెంట్ సెటిల్‌మెంటు తేదినుండి మార్పఁబడని శిస్తు' అని, సదరు వాక్యమునకు అర్థము చెప్పఁబడ లేదు. నాతోడి సభికులు కొందఱు, చర్చలు జరిగినకాలమందు, ఎంతకాలమునకైన మార్పఁబడని శిస్తు, కోర్టువారి యిష్టానుసారము శాశ్వతముగా నిర్ణయింపఁబడిన శిస్తుగా అన్వయింపఁ బడఁదగియుండవలయు నని అది స్వతంత్రించిన నిబంధన ఉండవలయు నని వాదించిరి. హెచ్చింపఁబడ కుండ తప్పించుటకై నిర్ణయింపఁబడిన శిస్తుగా వ్యవహరింపఁదగినట్లుగా, పర్మనెంట్ సెటిల్‌మెంటు నుండి మార్పఁబడని శిస్తు విషయమును గుఱించియును, ఆఱు సంఘత్సరములవంటి లేక యెనిమిది సంవత్సరములవంటి యేదైన తక్కువ కాల పరిమాణమునకు మార్పఁబడని శిస్తు విషయమును గుఱించియును, ఏకాలమందె రెండు నిబంధనలను ఉంచుకొనుటకంటె ఎక్కువ కలవరమును కలుగఁజేయునది వేఱొకటి యుండదు. ఈ నిబంధన ఫలితార్థములో హాని కలుగఁజేయక మానదు గనుక దానిని తీసివేయఁవలెను.

27, * 35 † వ క్లాజులనుబట్టి (శిస్తు) హెచ్చించుటకును తగ్గించుటకును వ్యాజ్యెములు నిబంధింపఁబడి యున్నవి. ధరలు హెచ్చిన వను కారణమునుబట్టి (శిస్తు) హెచ్చించుటకై వ్యాజ్యెము తెచ్చుటకు వ్యాజ్యెమునకు ముందు ఇరువది సంవత్సరములకు లోఁగా (శిస్తు) హెచ్చింప వచ్చునని గాని లేక కూడదనిగాని డిక్రీ చేయఁబడియుండిన యెడలఁగాని లేక శిస్తు ద్రవ్యరూపముగా మార్పఁబడి యుండినయెడలఁగాని, అట్టి వ్యాజ్యెము పట్టఁబడ దని ప్రకటింపఁబడి యుండఁగా, (శిస్తు) తగ్గించుటకు తేఁబడు వ్యాజ్యెముల విషయములో అట్టి యే యాటంకముగాని నిబంధించి యుండలేదు. దీని వలన తప్పక కలుగు ఫలిత మేమనఁగా, రయితు ఇష్టము వచ్చినప్పుడెల్ల (శిస్తు) తగ్గించుటకు తెచ్చెడి వ్యాజ్యెములచేత భూస్వామి బాధపడుచుండును.

అసలు బిల్లులోను బెంగాల్ టెనెన్సీ ఆక్టులోను నిబంధించి యుండులాగున (శిస్తును) హెచ్చించుటకు వరుసగా వ్యాజ్యెములను తెచ్చుటకుఁగా

* 30 వ సెక్షన్. † 38 వ సెక్షన్.

నైన హక్కుయొక్క కాలావధిని ఇరువది సంవత్సరములనుండి పదునైదు సంవత్సరములకు తగ్గింపవలయును. ఈకాలావధి నార్త్ వెస్టు ప్రావిన్సులలో ఇంకను తక్కువగా నున్నది.

(శిస్తు) హెచ్చింటను వ్యాజ్యెముద్వారా మాత్రమేసాధ్యముగాచేయు నట్టి నిబంధనను గుఱించి కరారు చేసికొనుటకు స్వాతంత్ర్యము అను శీర్షిక క్రింద నేను చర్చించి యున్నాను. అచ్చట బిల్లుయొక్క పద్ధతియైనది, భూస్వామియు రయితును తమలో తాము సమాధానముగా సరిపెట్టుకొనుట కును కరారు చేసికొనుటకును బదులుగా వ్యాజ్యెమును కల్పించునదిగా నున్న దని నేను చూపించి యున్నాను.

29 *వ క్లాజు (4) వ సబ్ క్లాజు, భూస్వామి తాను అభివృద్ధిపనిచేసిన కారణమును బట్టి (శిస్తు) హెచ్చింపవలయునని కోరినయెడల, రయితుకు కలుగఁగల కష్టమును తొలఁగించుటకుఁ గాను పరిష్కారమయిన రక్షణములు నిబంధింపఁబడి యుండి యున్నప్పటికిని, అట్టి హెచ్చు (శిస్తు)ను భరించుటకు ఆ భూమియొక్క సారమును లేక శక్తిని గుఱించి తీర్మానము చేయు ఆఫీసరు ఆలోచించ వలసినట్టుగా ఇంకొక ఉత్తరువు కూడ చేయఁబడి యున్నది. (శిస్తు) హెచ్చించుటకు అసలు ఊహనుబట్టి నేలయొక్క ఫలమిచ్చు సారము హెచ్చినదను కారణము చెప్పఁబడియుండఁగా, హెచ్చు (శిస్తు)ను భరించుటకు శక్తిలేమిడిని గుఱించి కల్పింపఁబడిన షరతు గోచరింపక యున్నది. ఇంతకంటె అపాయకర మయినది యేదియనఁగా, సందర్భములను బట్టి అయుక్తమయినట్టియు, అన్యాయమైనట్టియు శిస్తుహెచ్చుకు కలెక్టరు డిక్రీ చేయ కూడదని నిషేధించునట్టి 32 – వ క్లాజులోని నిబంధన. (శిస్తును) హెచ్చించుటకుఁగాను డిక్రీయిచ్చుటకును ఇయ్యకుండుటకును ప్రవర్తించు విషయమైన సర్వకారణములును సూత్రముల రూపముగా పూర్తిగా నిబంధింపఁబడియుండియును అట్లు చేయుటకు కలెక్టరుకు యుక్తమని తోఁచునట్లు ప్రవర్తింపవచ్చునని యుందువలన వాస్తవముగా ఏర్పడుచున్నది. ఇంకను డిక్రీ యిచ్చు ఆఫీసర్లు, నిబంధింపఁబడి యుండు విధానము ననుసరించిగాకుండ తమ మనసు పోయినట్లు లేక పక్షపాతముగా ప్రవర్తింతురను అపాయము కూడ

* 32 వ సెక్షన్.

ఉన్నది. ఈ నిబంధన (శిస్తు) హెచ్చించు విషయములో చాలమట్టుకు సంశయాస్పదముగా నుండుటవలన, అభివృద్ధి పనులుచేయ పూనుకొనుటకు భూస్వామికి ఏ మాత్రము ప్రోత్సాహము ఉండదు.

కడపట, ''వారమ్'' శిస్తు హెచ్చింపఁబడుటకు తగదని చెప్పు 25 * వ క్లాజు క్రింద, ధాన్యరూపముగ నిర్ణయమై యుండు శిస్తు కూడ చేర్పఁబడి యున్నదని సూచింప వలసి యున్నది. ఈ విధమయిన శిస్తు కొంతవఱకు ద్రవ్యరూపమగు శిస్తును పోలి యున్నది. అట్టి శిస్తు విషయములో ద్రవ్యరూపమగు శిస్తు విషయములో వలె, హెచ్చు ఎందుకు చేయఁగూడదో కారణము తెలియ లేదు. ధరలు హెచ్చుటవలన హెచ్చు ఏమియు ఉండకూడదు. కాని, అభివృద్ధి పని విస్తీర్ణము హెచ్చుట వగైరాలవంటి యితర కారణములను బట్టి, అట్లు హెచ్చు చేయఁదగినది సర్వవిధముల న్యాయమని తెలియ వచ్చుచున్నది. విస్తీర్ణము తగ్గుట, వగైరాలను బట్టి కూడ అట్టి శిస్తుయొక్క తగ్గుకలుగవచ్చును. ఈ విధమయిన శిస్తును హెచ్చింపఁదగినశిస్తుల పట్టిలో చేర్చుటవలన, అట్టి శిస్తు కలిగియుండునట్టి అధీన భూములను వృద్ధిచేయుటకు భూస్వామికి ఒక ప్రేరేపకము కలుగును ; కాని, యీ ప్రస్తుతపు నిబంధనను అనుసరించి అట్టి దేదియును కలుగదు.

VIII.—శిస్తును ద్రవ్యరూపముగా మార్చుట.

36 † వ క్లాజులో చెప్పఁబడిన తరగతులయొక్క శిస్తును భూస్వామి గాని రయితుగాని కోరినప్పుడు ఒక నిర్ణీతమైన ద్రవ్యపుశిస్తుగా మార్చుటకు అది నిబంధించుచున్నది. ఈవింతయైన నిబంధన చేయుటకు కారణములు, భూస్వామికిని రయితునకును కలహములలో పర్యవసించు ఘర్షణములు గాని భూస్వామియొక్క ఉద్యోగస్థులు చేయు అక్రమములచేతను ఆలస్యముచేతను గలుగు కష్టములుగాని సంభవించ వచ్చు ననుటచేత సదరు నిబంధన యావశ్యకమైనదని చెప్పఁబడినది. అట్టికారణము లున్నవనియు, వానిని మఱి యొకవిధముగా సవరింప సాధ్యముకాదనియు అనుకొన్నను, ఒక విధముగాఁ గాని మఱియొక విధముగాఁగాని ధాన్యమును విభాగించుటయందు లేక పంచిపెట్టుటయందు మాత్రమే వాని కెడము గలుగును. ఒక నిర్ణయమైన ధాన్యపు

* 29 వ సెక్షన్. † 40 వ సెక్షన్.

శిస్తు చెల్లించునపుడు, పంపకముగాని విభాగముగాని యక్కఱలేదు. మఱియు పార్టీలు ఒకరి నొకరుసంధింపను అక్కఱలేదు. ఈ విషయములో, ఒక పార్టీ కోరికమీఁదనే శిస్తు ద్రవ్యరూపమైన శిస్తుగా ఏల మార్పఁదగి యుండవలెనో కారణములేదు. గనుక అట్టి శిస్తును ద్రవ్యరూపముగా మార్చుట పొసఁగదు.

మఱియు, శిస్తు నిర్ణయించుటలో శిస్తును ద్రవ్యరూపముగా మార్చు ఉద్యోగస్థుల ప్రవర్తనార్థము చేయఁబడిన రెండు విధులలో మిక్కిలి కలత గలిగించెడి అంశ మొకటి చేర్పఁబడి యున్నది. 3 (b) ఉపక్లాజుక్రింద, సదరు ఉద్యోగస్థుఁడు ద్రవ్యరూపమైన శిస్తును విధించునపుడు, అదే గ్రామములోఁగాని చుట్టుప్రక్కలనుండు గ్రామములలోఁగాని యిదే విధమును అనుకూల్యములును గలిగిన భూమికి విధింపఁబడి యుండు ద్రవ్యపుశిస్తును గమనింపవలసినట్లు ఉత్తరవుచేయఁబడి యున్నది. ఊహింపఁగలిగిన యేన్యాయకారణములను బట్టి అట్టి శిస్తు ఒక శోధనపరిమాణముగా నుండఁగలదు ? శిస్తు ద్రవ్యరూపముగా మార్పఁబడినపుడు, భూస్వామి తాను ఆ తేదివఱకు తీసికొనుచుండిన దానికి సరియైన ద్రవ్యపుశిస్తును పొందుటకు హక్కుగలవాఁడయి యుండును. చుట్టుప్రక్కల నుండు అధీన భూముల మీఁద తక్కువగా ద్రవ్యపుశిస్తు వేయుటకు నూఱు కారణములు చేరవచ్చును ఆశిస్తు తక్కువగా నుండుటనుబట్టి, బహుశః అనాదిగా నుండుచున్న ధాన్యపుశిస్తుకు సమానమయిన ద్రవ్యపుశిస్తును తగ్గించుట న్యాయము కానేరదు. శిస్తును ద్రవ్యరూపముగా మార్చుటలో శిస్తును ఒక విధముగానుండు దానిని మఱియొక విధముగా మార్చుటతోఁ కూడ దానిని తగ్గించడమును ఉద్దేశించి యుండిననే తప్ప, బిల్లులో ఈ విధి యుండనే యుండ కూడదు.

శిస్తును ద్రవ్యరూపముగా మార్చు విషయమునకు అనుకూలముగ ఎంత చెప్పఁబడినను, వారము (కోరు) శిస్తుకు నిస్సందేహములైన లాభములు లేవని చెప్ప సాధ్యము కాదు ; మఱియు వాస్తవముగా, ఈ దినమువఱకు, ద్రవ్యపు శిస్తులను నిర్ణయించుటలో కలుగు కష్టముల నన్నిటిని నివారించఁ గల యొక గొప్పసాధనముగా సదరు వారము శిస్తు ఎన్నఁబడి యున్నది. రెంటు రికవరీ ఆక్టు 11 వ సెక్షను కూడ అదే నివారణసాధనమును చూపుచున్నది. ప్రస్తుతపు బిల్లులో కూడ వారము (కోరు) శిస్తు ఒక పరిమాణముగా సూచింపఁ

బడి యున్నది. (32 * వ క్లాజు చూడుము). ఇంకయు, అది (మఱియే సాయము లేకయే) తనకు తానే హెచ్చుతగ్గులు సరిపర్చుకోఁ గలిగియున్నది. అది (కోరు)భూమి ఫలించినప్పుడు మాత్రమే, ఫలితము యొక్క దామాషా ప్రకారమును శిస్తు చెల్లింపఁబడునదిగా నుండటచేత, పంటయో లేనప్పుడుగాని కొద్దిపంటమాత్రమే యున్నపుడుగాని శిస్తు చెల్లింపవలసి యుండుకష్టము రైతునకు లేకున్నది. శిస్తు హెచ్చించుట, తగ్గించుట, అను కలవరములు దానికి సంబంధించి యుండవు. ద్రవ్యపు శిస్తు చెల్లించవలసి యుండునెడల, రయితు అప్పిచ్చు సాహుకారు నాశ్రయించవలసి యుండును. కాని, యీ వారము శిస్తు విషయములో అటు ఆశ్రయించవలసినది లేదు. మఱియు, అప్పిచ్చు సాహుకారి సాహాయము కోరుటచేత సదరు సాహుకారి యొక్క జాస్తి వడ్డీ బేరమునకు రైతు తన పంటను యావత్తు దత్తము చేయవలసిన వాఁడగును.

మఱియు, ఈ విషయమున భూస్వామి బొత్తిగా అలక్ష్య పఱుపఁగూడని వాఁడుగా నుండునెడల, అతని యవసరముల ననుసరించి ఫడుచు కొనుటచేత రయితుకు ప్రతికూలము లేని పక్షమున, అతని యక్కఱలను గూడ కొంచెము ఆలోచింపవచ్చును. భూస్వాములు, తమ సిబ్బందులకును, తమ్ము నమ్మి యుండు సంసారములకును (భోజనమునకు) జరపవలసి యుండుటయే గాక, తమ నిర్వాహములో దేవస్థానములు, సత్రములు, వీనివంటి గొప్ప మతోద్ధారమైన శాలలను ధర్మశాలలను సాధారణముగాఁ గలిగి యున్నారు. వానిని పోషించుటకు గొప్ప ధాన్యపురాసులు కావలసి యున్నవి. ఉద్దేశింపఁబడిన పద్ధతిప్రకారము, వారు ధాన్యముకొనవలసి యున్నది, వారట్లు కొనఁబోయినపుడు, రయితులకు అప్పిచ్చు సాహుకారులు ముందు మించి ధాన్యమును తమ స్వాధీనము చేసికొని బజారున తామే ధాన్యమును అమ్మకము చేయువారయి ధరలను హెచ్చింతురు కాఁబట్టి వారికి ధాన్యము కొనుటలో కష్టము ఉండును.

ధాన్య విభాగము మొదలగు విషయములను గూర్చి ప్రస్తుతమందుండు పద్ధతికి విరుద్ధముగా చెప్పఁబడిన కష్టములు తొలఁగింపఁ గూడనివి కావు. భూస్వాముల ఉద్యోగస్థులు చేయునట్లు చెప్ప బడిన అక్రమములను గాని

* 35. వ సెక్షను.

అడ్డంకి కలుగఁజేయు యుక్తులనుగాని చాలినంతవఱకు నివారించుటకు బిల్లులో నిర్బంధించు సట్టివియు, శిక్షా విషయమైనట్టియు, నిబంధనలు అనేకము లున్నవి. సూచింపఁబడిన మహా కష్టములను నివారించుటకు గవర్న్మెంటు వారికి విశేష సామర్థ్యమును కలదు. అవి విశదముగ పలుమాఱు కలుగ కుండుటచేత అప్రసిద్ధములై యున్నవి.

శిస్తు మార్చుట యావశ్యకమైన యెడల, పైని విశదీకరించిన కష్టములతో సంబంధపడక యుండు నిర్ణయమైన ధాన్యపు (శిస్తు)గా వారము (కోరు)ను మార్చుటకేమి యాక్షేపమున్నది? మార్చడము ద్రవ్య శిస్తుగా మాత్రమే ఏల ఉండవలయును? మఱియు, అవి యన్నియు అట్లుండగా, ఫలిత ములో డ మాఱునట్టి రేట్ల ప్రకారము చెల్లింపఁబడు ద్రవ్యపు శిస్తునే నిర్ణయమయిన ద్రవ్యపు శిస్తుగా నేల మార్చవలయును? ఈ ప్రశ్నములు యోచింపఁదగియున్నవి.

శిస్తును ద్రవ్యరూపముగా మార్చు విషయమై యున్న యీ ప్రచండమయిన నిబంధన గవర్న్మెంటువారిచే శ్రద్ధతో నాలోచింపఁబడఁదగి యున్న దని నాకు తోఁచుచున్నవి. అయినను, భూస్వామియు, రయితును ఆ విషయమున కలిసి ఒప్పుకొని జాయింటుగాను దరఖాస్తు చేసికొన్నపుడు శిస్తును ద్రవ్యరూపముగా మార్చుటకు నేను ఆక్షేపించునట్లు [illegible] యుండదుగాక.

IX.—శిస్తుయొక్క (సెటిల్‌మెంటు) నిర్ణయము.

148 మొదలు 159 * వఱకుఁ గల క్లాజులు ఈ విషయమునకు సంబంధించి యున్నవి. భూస్వామియైనను లేక నిర్ణీతమయిన దామాషా సంఖ్య గల రయితులైనను దరఖాస్తు పెట్టుకొన్నమీఁదట (148 † వ క్లాజు), హక్కుల రెకార్డును తయారుచేయునట్టి రెవిన్యూ ఆఫీసరు శిస్తు రేట్లను నిర్ణయించుటకు అధికారమును పొంది యున్నాఁడు. అతఁడు నిర్ణయించిన తర్వాత, పై రెవిన్యూ ఆఫీసరునకైనను లేక యీవిషయమై గవర్న్మెంటువారిచే విధిమూలముగా ప్రత్యేకముగా అధికార మియ్యఁబడినట్టి లేక నిర్ణయింపఁబడినట్టి అధికారికైనను అపీలు చేసికొనుటకు నిబంధింపఁబడియున్నది. రెవిన్యూ బోర్డువారు పునర్విమర్శ చేయుటకుఁగూడ నిబంధన చేయఁబడి యున్నది. సదరు

* 168 మొదలు 179 వరకు సెక్షనులు. † 168 వ సెక్షను.

రెవిన్యూ ఆఫీసర్ల ఉత్తరువులవలన న్యాయము పొందని యే మనుష్యుఁడయినను సివిల్ కోర్టులో వ్యాజ్యెమును దాఖలు చేయుటకును నిబంధన యేర్పడియున్నది.

ఇది కేవలము అనావశ్యకమయిన నిబంధన యని చెప్పక విధిలేదు. హక్కుల రెకార్డులో అధీన భూములకు సంబంధించిన అనేక ముఖ్యమయిన విషయములు రిజిస్టరు చేయఁబడుచున్నవి. తక్కిన అంశములు కాక, తయారు చేయు తేదిలో చట్టముప్రకారము చెల్లింపవలసిన శిస్తుయొక్క రేట్లను గుఱించియు సదరు రెకార్డు తెలుపుచున్నది. ఆ రేట్లు భూస్వామియొక్క లేక రయితుయొక్క అభిప్రాయములకు అనుగుణముగా ఉండని పక్షమున, ఆ యిద్దఱిలో ఏపార్టీకిగాని పరిహారము కలుగక పోదు.—ఒక పార్టీ (శిస్తును) హెచ్చు చేయుటకును మఱియొక పార్టీ (శిస్తును) తగ్గించుటకును బిల్లుయొక్క నిబంధనల ననుసరించి దరఖాస్తు పెట్టుకొనవచ్చును. మఱియు, హక్కుల రెకార్డు కేవలము ఊహింపఁదగిన రుజువుగా నుండఁగా, పై శిస్తు నిర్ణయమును అందులో చేర్చుటకు ఉద్దేశింపఁబడినది ఆ శిస్తు నిర్ణయము మాత్రమే. పరిష్కారమై పోయిన విషయముగా చేయఁబడినది.

మఱియు 153* వ క్లాజులో నిబంధింపఁబడి యుండు వ్యాజ్యెమన్ననో, అందు చెప్పఁబడియుండు విషయములకు మాత్రము చెల్లుచున్నది. అవి శిస్తుయొక్క రేట్లనుగుఱించినవి కావు. పరిహారము ఏదయినను ఉండిన యెడల, అది దేనికి లేకపోయినను ఈ విషయమునకు ఉండవలయును. 153వ క్లాజులో చెప్పఁబడి యుండు విషయములందుఁగాక తక్కిన వానిలో సివిల్ కోర్టుకు అప్పీలు లేకున్నది. సాధారణముగా కొంచెము ముఖ్యమైన ప్రతివిషయమునందుఁ గూడ రయితులును భూస్వాములును సివిల్ కోర్టుకు అప్పీలు చేయుటకు పూనుకొందురు. అట్లుండఁగా, అప్పీలు విచారణాధికారము గల సివిల్ కోర్టులవారు విచారింపఁదగిన విషయములనుండి శిస్తు (సెటిల్‌మెంటును) నిర్ణయ విషయమును తీసివేయుట వాస్తవమైన లోపమైయున్నది. ఈ యధ్యాయమును అనుసరించి రెవిన్యూ ఆఫీసరు చేసిన తీర్పులు, శిస్తు

* 173 వ సెక్షను.

(సెటిల్‌మెంటును) నిర్ణయమునకు సంబంధించినవిగా నుండునప్పుడు డిస్ట్రిక్టు కోర్టులకును హైకోర్టుకును అప్పీలు చేయఁదగినవిగా నుండవలయును.

148 * వ క్లాజు తాలూకు (2) వ సబ్ క్లాజు ప్రకారము శిస్తు నిర్ణయించు ఆఫిసరు "శిస్తు రేట్లను హెచ్చు చేయుటకును, తగ్గించుటకును, మార్పుటకును, లేక నిశ్చయించుటకును" సదరు ఆక్టులోని యావత్తు నిబంధనల ననుసరించి నడుచుకొనవలసి యున్నాఁడు. మఱియు ఈ విషయములందు డిస్ట్రిక్టు లేక డివిజనల్ ఆఫిసర్లు చేయు తీర్పులమీఁద డిస్ట్రిక్టు కోర్టులకును హైకోర్టుకును అప్పీలు చేసికొనుటకు బిల్లులోని తక్కిన నిబంధనల ప్రకారము నిబంధన నేర్పడి యున్నది, ఇట్లుండగాఁ శిస్తు నిర్ణయమునుగుఱించిన యీ యధ్యాయములోని నిబంధనలు, జుడిషల్ కోర్టులకు చేసికొన్ను సదరు అప్పీళ్లను వాస్తవముగా అంపివేయుటయందును, బిల్లులో ఇతరత్ర కలుగఁజేయఁబడి యుండెడు సదరు కోర్టులయొక్క రక్షకము లేకుండ తీసి వేయుటయందును, అసంగతముగా ప్రవర్తించుచున్నవి.

157 † వ క్లాజు ఇంతకన్న నెక్కువ క్రూరమైనది. దానిప్రకారము, ఈ యధ్యాయము ననుసరించి హక్కుల రెకార్డును తయారు చేయునట్టి రెవిన్యూ ఆఫిసరునకు, పార్టీలవద్దనుండి దరఖాస్తు ఏమియు లేకయే గవర్న్మెంటువారి ఉత్తరవునుబట్టి శిస్తులు నిర్ణయించుటకును అధికార మీయఁబడి యున్నది; అంతకంటె విశేష మేమనఁగా, అప్పుడు చెల్లింపఁబడు శిస్తులు ఆ యాఫిసరు అభిప్రాయములో "అయుక్తమయినవిగాను అన్యాయమైనవిగాను" ఉన్నపక్షమున, ఆక్టునందు నిర్ణయింపఁబడి యున్నట్టి లేక అట్లు నిర్ణయింపఁబడి యుండనట్టి యే కారణములనుబట్టియైన సదరు శిస్తులను తగ్గించుటకును అతనికి అధికార మీయఁబడి యున్నది. గనుక యీరివిన్యూ ఆఫిసరు ఎంత తక్కువ అనుభవము కలవాఁడై యుండినను, శిస్తు ఎంతగా ఉండవలయునో అను విషయమును స్వతంత్రముగా తీర్మానింపఁదగిన వాఁడుగ ఏర్పడుచున్నాఁడు. ఏల యనగా, సదరు ఆక్టుయొక్క నిబంధన లేవి యును అతనిని బాధింపవు గనుక అతఁడు తన అభిప్రాయముప్రకారమే నడుచుకొనవలసినవాఁడై యుండును.

* 168 వ సెక్షన్. † ఆక్టులో దీనిని వదలివేయడమైనది.

రెవిన్యూ బోర్డువారు పైని ఉదహరింపఁబడిన 1893 వ సంవత్సరపు గవర్న్మెంటు ఆర్డరులో గవర్న్మెంటువారిచే విమర్శింపఁబడినట్టి తమ 1892వ సంవత్సరపు రిపోర్టులో అదేవిధముగా సలహా చెప్పినప్పుడు గవర్న్మెంటువారు (22 వ పారాలో) ఇట్లు చెప్పిరి.—పన్నుయొక్క రేట్లు సాధారణముగా ఎక్కువ యైనవిగా నున్న వను విషయమును తీర్మానించు పని హక్కుల రెకార్డును తయారుచేయుటకు పూచీదారుఁడయిన సబార్డినేటు ఆఫీసురుకు వదలవలయు ననియే ఉద్దేశింపఁబడినట్లు స్పష్టముగా ఏర్పడుచున్నది. గొప్ప సామర్థ్యమును విశేషమయిన వివేచనమును, నిష్పక్షపాతమును, ప్రదేశపు జ్ఞానమునుగుఱించి యెక్కువ జ్ఞానమును, కలవాఁడు తప్ప తక్కినవారెవ్వరును పైని చెప్పినట్లు తీర్పుచేయ నేరరు. ఈ "సెటిల్‌మెంటు" వలన భూస్వామికి కష్టమును వాస్తవమయిన అన్యాయమును కలుగుట సహజమయి యుండడమే గాక, అది ఆరంభ దశయందు కేవలము అతృప్తిగా జరుపఁబడును, మఱియు అది నిర్వహణకాలమందు కొంచెము హెచ్చు తక్కువగా అసమర్థుఁడయి యుండెడు నొక సబ్ డివిజనల్ ఆఫీసరుచే అతని మనసుకు వచ్చినట్లు జరుపబడునదిగా ఏర్పడును.

గనుక మొట్టమొదట రెవిన్యూ ఆఫిసరు శిస్తును నిర్ణయించుటకొఱకైన యీ నిబంధనలను బొత్తిగా తీసివేయవలయునని నేను నొక్కి చెప్పుదును. తుదకు, 157 * వ క్లాజులో నిబంధించి యుండునట్లు గవర్న్మెంటువారు ఉత్తరువు చేసినమీఁదటనైనను శిస్తును నిర్ణయించుటకొఱకైన నిబంధనలను తీసివేయవలయు నని నొక్కి చెప్పుదును. శిస్తు నిర్ణయించుటకొఱకైన నిబంధనలు ఉంచవలె నని తీర్మానింపఁబడునెడల, సివిల్ కోర్టులకు అప్పీళ్లు అభ్యంతరము లేక చేసికొనుటకు చట్ట మేర్పాటు చేయవలయును.

X. శిస్తు ముజరాయును, శిస్తును నిలిపియుంచుటయును.

పైవిషయమునకై 124 * వ క్లాజు నిబంధించుచున్నది. ఇది వాస్తవముగా ఒక క్రూరమైన క్లాజు. అసలు బిల్లు (37 † వ క్లాజు)లో శిస్తును నిలిపియుంచు విషయము మాత్రము చెప్పఁబడినది. కమిటీవారు ముజరాను చేర్చి

* ఆక్టులో దీనిని వదలివేయుడమైనది. † 42 వ సెక్షన్.

దానిని మఱింత వృద్ధిపర్చిరి. ఈ నిబంధన నార్తు వెస్టు ప్రావిన్సెస్, పంజాబు, (చట్టముల) నుండి గ్రహింపఁబడునట్లు చెప్పఁబడినది. సెంట్రలు ప్రావిన్సెస్ ఆక్టులోకూడ ఇది యున్నది. ఆ ప్రావిన్సులకును ఈ రాజధానికిని గమనించ వలసిన తారతమ్య మేమనఁగా, ఈ రాజధానిలో నుండు ఎస్టేట్లు అన్నియును, మొత్తముకు శాశ్వత పైసలాయతి అయిన యెస్టేట్లయి యుండఁగా, తక్కిన ప్రావిన్సులలో నుండునవి హంగామీగా పైసలాయతి అయినవి. అక్కడ భూస్వాములు సర్కారువారికి చెల్లించు రెవిన్యూ లేక పేష్కష్టు తాను ప్రాయకారి రయితులవద్దనుండి పుచ్చుకొను పన్నుతో సంబంధించి యుండును. ఒక సెటిల్ మెంటు యొక్క కాలపరిమాణములో ఎస్టేట్లకు కల్గుగు భూమ్యుత్పత్తిలతో మఱుసటి సెటిల్ మెంటుయొక్క కాలపరిమాణము సంబంధించి యుండును. మఱియును భూస్వామియును గవర్న్మెంటువారును చేసికొన్న యేర్పాట్ల ననుసరించి, భూస్వామి రెవిన్యూ ఉద్యోగస్థులయొక్క జాగరూకత గల విచారణక్రిందను రక్షణముక్రిందను శిస్తును విధించి దానిని వసూలు చేసికొనును. కాని, యీ రాజధానిలో పర్మనెంటు సెటిల్ మెంటుచే నిర్వహింపబడు భూస్వాములు సుభిక్షకాలములోను కరువు సంవత్సరములలోను కలకాలమునకై నిర్ణయింపఁబడిన పేష్కష్టును చెల్లించుటకు గవర్న్మెంటువారితో, శాశ్వతమైన కరారు చేసికొనియున్నారు. గనుక భూస్వాములు రయితుల వద్దనుండి తమ న్యాయమైన శిస్తును రాఁబట్టుకొనుటలో గవర్న్మెంటువారు జోక్యపడుటకు అధికారము లేదు. అదృష్టవశాత్తుగా కలిగెడి హాని వృద్ధుల వలన (పేష్కష్టువిషయముగా) గవర్న్మెంటువారి దయ ఏమాత్రమయిన కోరుటకు వారికి హక్కు ఉండదు, (గవర్న్మెంటువారు, ఇప్పటివఱకు, పేష్కష్టును వసూలు చేయువిషయములో వారికి కలిగిన మహాదౌర్భాగ్యములను ఏకరీతిగా ఉపేక్షించియే యుండిరి). మఱియు ఏవైన కిస్తీ డిమాండ్లవిషయములో ముజరా ఇచ్చుటచేతను వసూలుచేయక నిలిపియుంచుటచేతను రయితుల విషయములో దయచూపుటకు భూస్వాములు చట్టపురీతిగా బద్ధులు కారు, అయినను ఈ విషయములో ఔదార్య యుక్తమైన క్షమాపణలు అపరూపములు కావని చెప్పవచ్చును. పై చెప్పినరీతిగా శాశ్వతఫయిసలాయతి అయిన యెస్టేట్లకును హంగామీగా ఫయిసలాయితి అయినయెస్టేట్లకును

వ్యత్యాసము చూపుటలో, శాశ్వత ఫయిసలాయితి అయినస్వామ్యములు గల యెస్టేట్లు గల బంగాళాదేశపు టెనన్సి ఆక్టు, ఈనిబంధనలను సిఫారసుచేసిన ఫామిను కమిషనువారి 1880 వ సంవత్సరపు రిపోర్టు తర్వాత జారి అయినప్పటికిని, సదరు ఆక్టులో శిస్తు ముజరానుగుఱించి శిస్తు నిలిపియుంచుటను గుఱించి యున్న సదరు నిబంధనలు లేకపోవడమువలన నా వాదము బలపడు చున్నది. ఇట్టి సందర్భములలో కలెక్టరు గవర్న్మెంటు ప్రతినిధిగా, శాశ్వత ఫయిసలాయితి అయిన యెస్టేటులోని యే భాగములోఁగాని శిస్తుయొక్క యే భాగమైనను ముజరా యియ్యవలసినట్లు లేక వసూలు చేయక నిలుపవలసినట్లు ఆజ్ఞాపించుట, గవర్న్మెంటువారును భూస్వామియును యథావిధిగా చేసికొన్న కరారుకు కేవలము కారణము లేకుండ భంగము కలుగఁజేసినట్లు ఎన్నవలసినదే యుండును. ఈ విషయమై నిష్ఫలముగా చట్టము ఏర్పఱుచుచు వచ్చిన సంవత్సరములలోను అసలు బిల్లు ముసోదా చేయునపుడును, గవర్న్మెంటువారు శిస్తు ముజరానుగుఱించి తలఁచినట్లు అగపడలేదు. వెనుకటి (అసలు) బిల్లులో ఏ సందర్భములను బట్టియయినను, భూస్వామికి పేష్కష్టిని వసూలు చేయక నిలిపియుంచెడి అనుగ్రహము చూపినపుడు, అతడు రయితులవద్దనుండి దామాషా ప్రకారము శిస్తును వసూలుచేయక నిలుపవలెనని మాత్రము నిబంధించి యున్నది. బిల్లును సవరించి పరిపర్చడములో సిలెక్టు కమిటీవారు ఆయుత్తరువును కొట్టివేసి, పూర్వము నిబంధించియుండిన ప్రకారము పేష్కష్టు వసూలును ఈడుగా నిలుపవలసినది లేకయే, శిస్తు వసూలును బలవంతముగా నిలిపించడమును యత్నించినదేకాక, ఆ దామాషా ప్రకారమైన పేష్కష్టు ముజరా యను పూరా తక్కువైన ప్రతీకారముతో కలెక్టరు ఇష్టానుసారము బలవంతముగా భూస్వామి ముజరా యిప్పించుటకు నిబంధించుచు అతఁడు చెడునట్లుగా కూడ చేసినట్లాయెను. పన్ను వసూలు చేయక నిలుపడమువలన భూస్వామికి వచ్చు ఆదాయము హంగామీగా తగ్గునట్లు భావమేగుచుండఁగా, (అట్లు తగ్గుట బహుశః వాడుకలో, ఖాయమై పోవునట్లేర్పడినను) అసలు ఊహా ప్రకారము ముజరా అయినది చాలినంత లేక న్యాయమయినంత ప్రతీకారము లేకుండ భూస్వామికి మిక్కిలి యెక్కువగా ఖాయమయిన నష్టిని కలుగఁజేయుచున్నది. ఎందు కనఁగా గవర్న్మెంటు

వారు శిస్తు అంతయు లేక దానిలో ఒకభాగమును వదలిపెట్టునట్లు భూస్వామిని బలవంతపర్చుచు, తాను వదలిపెట్టుకో వలసివచ్చిన దానిలో ఒక భాగమును మాత్రము, పేష్కస్తిలో ముజరా రూపముగా భూస్వామికి ఇచ్చుచున్నారు. మిగత యెంతో అగ్రంతవఱకు, రయితుల లాభార్థము గవర్న్మెంటు వారు భూస్వామివద్దనుండి పైకము తీసికొనుచున్నారని చక్కఁగా చెప్పవచ్చును. గవర్న్మెంటువారు ద్రవ్యము సంపాదించుటకు మితిలేని ఉపాయములు వారికి ఉన్నవి గనుక వారు శిస్తు ముజరా ఇయ్యఁగలరు. అట్లు ముజరా యిచ్చుటలో వారు ప్రజల యభిప్రాయమునకు మాత్రము లోఁబడియుందురు. కాని, మితమయి, తక్కువైన ద్రవ్యసంపాదనోపాయములు గల భూస్వామి, తాను ముజరా యియ్యఁగలిగినను ఇయ్యలేక పోయినను, ప్రజల యభిప్రాయమును ఆదరించి కాకుండ కలెక్టరు ఇష్టానుసారముగా, ముజరా యిచ్చుటకు బలవంతపెట్టఁబడుచున్నాఁడు. భూస్వామి శిస్తులో ఎంత ముజరా యిచ్చుటకు బలవంతపెట్టఁబడునో ఆ మొత్తమంతయు గవర్న్మెంటువారు పేష్కస్తిలో ముజరా యిచ్చుటకు తయారుగా నున్ననే తప్ప, ముజరాను గుఱించిన నిబంధనను బిల్లునుండి తీసివేయవలసినది. శిస్తు వసూలు చేయక నిలిపియుంచు విషయమును గూర్చి కూడ, వసూలు చేయక నిలిపి యుంపఁబడిన శిస్తులో రాఁబట్టుట యసాధ్యమైనదానికి చెల్లు ఇచ్చుటకును, అట్టి రాఁబట్టుట యసాధ్యమైన బాకీలను పేష్కస్తిలో ముజరా యిచ్చుటచేతనైనను లేక మఱియొక విధముననైనను సడపట భర్తీచేయుటకును, భూస్వామి కొక అభయము ఉండడము న్యాయమే యని నేను ఒప్పుకొనుచున్నాను. గవర్న్మెంటువారు ఏ నీతి కారణములను బట్టిగాని భూస్వామిని తనకు రావలసిన ఆదాయములను వదలిపెట్టుమని నిర్బంధపెట్టినపుడు (భూస్వామి పలుమాఱు చేయు చొప్పున, తానే యిష్టపడి ముజరా యిచ్చునట్టిగాని వసూలుచేయక నిలుపునట్టిగాని విషయములయందు కాదు) గవర్న్మెంటువారు న్యాయముగా భూస్వామికి అతఁడు వదలిపెట్టునంతకు భర్తీ చేయవలెనని నేను వినయముతో వాదించుచున్నాను.

ఈ శీర్షిక క్రింద ఇంకొకమాట చెప్పెదను. అది (7) వ ఉపక్లాజును గుఱించినది. అందులో నీటిసరఫరాయొక్క ఆధారము నిలిచి పోయినప్పుడు ఆ

ప్రాంతపు రివాజును బట్టి భూస్వామియిచ్చు ముజరాల విషయములో గవర్న్మెంటువారు ఏభాగమును ఇయ్య నక్కఱ లేదని ఉన్నది. అట్టి రివాజు ఏదియు లేదు. భూస్వామి దయఁదలఁచి ముజరా లిచ్చిన విషయములలో, చట్టపు బలము గలిగి చెలాయింపఁదగిన రివాజును ఆ[illegible]ము చేసికొని దావాలను స్థాపింపఁబూనుటకే యీ నిబంధన సాయపడును. ఇంకను ఈ సబ్ క్లాజు గవర్న్మెంటువారి పేచీ లేకయే భూస్వామికిని రయితునకును జరుగు వ్యవహారములకు సంబంధించి యున్నపుడు, గవర్న్మెంటువారిచే ఉత్తరువు చేయఁబడి నిర్బంధింపఁబడిన ముజరాలను గూర్చి యీ క్లాజు వ్యవహరించడము చూడఁగా ఈ నిబంధన అనావశ్యముగా నున్నది. ఈ సబ్ క్లాజు ఎందుకు చేర్పఁబడినదియు నాకు తెలియకున్నది. ఏలయనఁగా, ముజరా యిచ్చుటను గుఱించి చెలాయింపఁదగిన రివాజు ఉన్నదని పరోక్షముగా సూచించుటకు మాత్రము అది యుద్దేశింపఁబడినదని అనుకోఁజాలను.

XI.—వివిధాంశములు.

1. 3*వ క్లాజు(16)వ సబ్ క్లాజు:—(a)ఇనాం రిజిస్టరులలో "ఒక పంట యినాం" తరగతిలో చేరి యున్న యినాం భూమిలో రెండవ పంట పెట్టుటకుఁగాను తీసికొనఁబడిన నీటికి అయ్యెడి (చార్జి) తీరువ, శిస్తుయొక్క నిర్వచనములో చేరియున్నదా లేదా యనుట సందేహము. ఈనిర్వచనము పైని చెప్పఁబడిన తీరువకు కూడ అన్వయించునట్లుగా ఇప్పటికంటె విశదముగా నుండవలెను.

(b) మేత రుసుములకు, చేపపన్నులకు, అడవి హక్కులకు, రయితు తన హోదాలో చెల్లించ వలసిన మొత్తములు, రాఁబట్టుకొను కార్యముల కొఱకై, శిస్తు అను మాటలో చేర్పఁబడి యున్నవి. ఈ నిబంధన "రయితు తనహోదాలో" చెల్లించవలసిన మొత్తములకు మాత్రము ఎందుకు పట్టు పఱుపవలసినదో నాకు తెలియలేదు. ఈ రుసుములు రయితు కానివాఁడును చెల్లించవలసి వచ్చును. అట్టివిషయములలో వానిని రాఁబట్టుకొనుటకు సులువయిన ఉపాయము చెప్పఁబడ లేదు. మేతరుసుములు వగైరాలు, ప[illegible]ంటు

* 3, 11 వ సెక్షన్.

సెటిల్మెంటప్పుడు, ఒక రయితుచేఁగాని లేక మఱి వేఱె యెవనిచేఁగాని చెల్లింపవలసినవి యెస్టేటుయొక్క ఆస్తిలో చేర్పఁబడెను. ఈ సబ్ హెడ్డులోని, "రయితు తనహోదాలో," అనుమాటలకు బదులుగా "మనుష్యుడు" అను మాటను ఉపయోగించుటకు ఇష్టపడి యున్నాను.

(c) నేను "వివరణమును" తీసివేయ ఇష్టపడుచున్నాను. ఇజారాదారుఁడు చెల్లించు పైకములు "శిస్తు" అనుమాటలో చేర్పవలెను. ప్రస్తుతము 1865 వ సంవత్సరపు 8 వ ఆక్టులో, సమ్మరి ప్రోసెస్సుల మూలముగా వానిని రాఁబట్టుకొనుటకు నిబంధించునదిగా న్యాయస్థలములలో అన్వయింపఁబడినది అనేకమయిన యెస్టేట్లలో, స్వానుదార్లు కొన్ని నిర్దిష్టమయిన భూముల యొక్క రెవిన్యూలను ఇజారాయిచ్చుట, అనాది మామూలుగాను ఉన్నది. అట్టి ఇజారాదారుల వద్దనుండి తమ బాకీలను సులువుగా రాఁబట్టుకొనుటకు స్వానుదార్లకు సౌకర్యములు ఇయ్యనందున, దానిని రాఁబట్టుకొనుటకుఁగాను వారు సివిల్ కోర్టులకు పోవలసినట్లు తటస్థించిన యెడల ఆ నడుమంత్రపువారు రయితులవద్దనుండి శిస్తును రాబట్టుకొని, స్వానుదార్లకు ఇయ్యకుండ కాలము జరుపుదురు. స్వానుదార్లు తమ యెస్టేటులనుండి శిస్తు పొందకయే పేష్కస్తిని చెల్లించవలసినవారుగా నుందురు. పైని చెప్పిన సౌకర్యములు భూస్వాములు కలిగి యుండుటవలన రయితులకుఁ గాని లేక యెవరికిఁగాని యేలాటి యిబ్బందియును కలుగక పోవడమే కాక భూస్వామికి వాస్తవమగు కష్టము తొలఁగింపఁబడును.

II. 63*వ క్లాజు:—(a) మహసూలు మదింపు వేయుటనుగుఱించి విభాగమునుగుఱించియున్న నిబంధనలు, ఈ విషయములలో ప్రస్తుత ముండునట్టి చట్టమును ఆచారమును చాలవఱకు మించిపోయి, భాగించుకోవడము లేక వారము పద్ధతి యే యెస్టేట్లలో ఉన్నదో అట్టి యెస్టేట్ల భూస్వాములకు చాలకష్టమును కలిగించునట్టివిగా ఎన్నఁబడుచున్నవి.

(b) 4 వ సబ్ క్లాజులో నిబంధింపఁబడిన శిక్షయయినది, మోసము చేయునట్టి రయితులకు తగినంత భయకారిగా నుండుటకు, పూర్తిపంటకు

* 73 వ సెక్షన్.

రెండింతలుగా ఉండవలెను. 4 వ సబ్ క్లాజులోని శిక్షా నిబంధన, చుట్టు ప్రక్కల భూములలో అత్యంత పూర్ణమయిన పంటకంటె తీసికొని పోఁబడిన పంట జాస్తిగా నుండునపుడు, భూస్వామియొక్క హక్కులను రక్షించదు స్వానుదార్ల యెస్టేటులలో, సాధారణముగా జరుఁగునట్లుగా, రయితులలో కట్టుబాటు ఉండినయెడల చుట్టుప్రక్కల భూములలోని పూర్తి పంటను నిష్కర్ష చేయుటకు కష్టముగా నుండును, కాఁబట్టి యితర విషయములలో కూడ చాల రక్షణము ఉండదు.

(c) ఒక అధీనభూమియొక్క మహసూలును మదింపువేయక ముందు లేక విభాగము చేయుటకు ముందు తీసికొని పోకుండ భూస్వామిగాని లేక యతని యేజెంటుగాని ఆటంకపఱుచుట 196 (c) క్లాజునుబట్టి శిక్షార్హమయినదిగా చేయఁగూడదు. ఏల యనఁగా మహసూలును, భూస్వామియు, రయితును, పంచుకోవలసినపుడు, తీసికొనిపోఁబడు సొత్తులో భూస్వామికి ఉమ్మడి హక్కు ఉన్నది. మఱియును, తనసొంతసొత్తును కాపాడుకొనుటకును, దానిని అక్రమముగా తీసికొనిపోకుండ ఆటంకపఱుచుటకును ప్రతిమనుష్యునకు ఉండునట్టి న్యాయసూత్రములలో నొక సూత్రము భూస్వామికి
అట్లు తీసికొనిపోవడము ఆటంక పఱుపఁగూడనియెడల, 63 * వ
సబ్ క్లాజులో నిబంధించి యుండు ప్రకారము ఎఱుక చేయుటకు ఉద్దేశమేమి? తన సొత్తును, దొంగిలించుకొని పోవుటతో సమానమగు కార్యములను చేతులు కట్టుకొని చూచుచుండవలసిన అవమానమును అతఁడు అనుభవించవలె నని యుద్దేశింపఁబడియుండదు గదా. 1864 వ సంవత్సరపు 2 వ రెవిన్యూ రికవరీ ఆక్టుయొక్క 51 వ సెక్షను, రయితువారీ భూములలో పంటను తీసికొని పోకుండ గవర్నమెంటు ఆఫీసర్లు ఆటంకపఱుచుట చట్టపు సమ్మతమయిన పనిగా విధించుచున్నది.

III. 139 † వ క్లాజు.—ఒక యధీనభూమియొక్క శిస్తు, ఒకటిగా చేర్పఁబడిన మొత్తముగాఁగాని, మిలోని వేఱు వేఱు భాగములమీఁద విధింపఁబడు రేట్లయొక్క సగ యుండునపుడు, వదలుకోఁబడిన

* 73 వ సెక్షన్. † 149 వ సెక్షన్.

భాగముమీఁదను నిలుపుకోఁబడిన భాగముమీఁదను శిస్తును పంచిపెట్టునని అధీనభూమిని (సబ్ డివిజను) ఉపభాగము చేయుసంగతిలోవలెనే, భూస్వామి చేయువలయును. ఒక అధీనభూమిలో ఒకటిగా చేర్పఁబడిన శిస్తు గల లేక ఒకేరేటు శిస్తుగల మాగాణీ భూములు మెట్టభూములుగాని, లేక వేఱువేఱు రకముల భూములుగాని ఉండవచ్చును. అట్టి సందర్భములలో అధీనభూమిలోని కొంతభాగమును వదలుకొనుటను బొత్తిగా నిషేధించవలయును, లేక పైని చెప్పఁబడినషరతు ప్రకారము వదలుకోవచ్చునని సెలవీయవలయును. అధీనభూమిలో కొంతభాగమును వదలుకొనుట యిండియాలోని యే టెనెన్సీ ఆక్టులనుబట్టియు అంగీకరింపఁబడలేదు.

IV. (a) (ప్రొసీజరు) చర్య అను శీర్షిక క్రింద, B షెడ్యూలులోని 18వ పద్దునుబట్టి చేయఁబడు అప్పీళ్లు, డిస్ట్రిక్టుకోర్టునెదుట చేయవలసినదిగా నేను చెప్పుచున్నాను. ఏల [illegible] నగా [illegible] ...ను గుఱించిన అంశములకు సంబంధ... [illegible] ...లు చట్టపు సంబంధముగా, లేక చాలాకాల... [illegible] ...సంగతి సందర్భములను గుఱించి దస్తావేజుల [illegible] ...యు ...క్ష్యపువిషయముగా, విచారించవలసి

(b) 180... [illegible] ...టివారిచే మొట్టమొదట చేర్పఁబడినట్టి యీక్లాజు బొత్తి... [illegible] ...దానివలన కరారులమూలమునను, రాజీల మూలమున కోర్టుకు వెలుపల (... [illegible] ...)దారులు తమ వివాదములను పరిష్కరించుకొనకుండ అనుభ... [illegible] ...పు. వివాదములను తీర్మానము చేసికొనుటకు వ్యాజ్యమే పరిహారము... [illegible] ...నట్లు చేసి, పార్టీలు యుక్తాయుక్తములను యోచించుటకు బదులుగా కోర్టువారు యోచించునట్లు చేసెడి పద్ధతి వాస్తవముగా విపరీతమయినదిగా నుండును. ఏల యనగా, దానివలన తమకు తామే సాయము చేసికోవలెననుబుద్ధి తగ్గి ఏ యుపద్రవములనుండి కాపాడుటకుఁగాను అదియుద్దేశింపఁబ... [illegible] అట్టియుపద్రవములే కలుగును.

సి. ...రస్వామి మొదలియార్.

...19వ సెక్షన్.

అధ్యాయము 3.—రయితులు చెల్లిం... నిబంధనలు.
అధ్యాయము 4.—పట్టాలును ము...
అధ్యాయము 5.—శిస్తును చెల్లించుట...
6.—శిస్తుకు వ్యాజ్యముచేసి...

END OF
TITLE